# గానకళ


## సంగీత మాసపత్రిక

సంపాదకులు : మునుగంటి శ్రీరామమూర్తి



ఏప్రియల్ 2000

సంవత్సర చందా రూ. 125/-






సద్గురు సంగీత సభ, రాజమండ్రి 8వ వార్షికోత్సవంలో క్లారినెట్ విద్వాంసులు శ్రీ సుందరపల్లి సూర్యనారాయణమూర్తిని సన్మానిస్తున్న నాద సుధార్ణవ శ్రీ అన్నవరపు రామస్వామి. ఇందు వై. హరిహరనాథ్, వై. సాయి శ్రీనివాస్ కూడా ఉన్నారు.



నెల్లూరులో బహుళ పంచమి తృతీయ వార్షికోత్సవాల సందర్భంగా శ్రీ ఇలపావులూరి కామేశ్వరరావును సంగీత సమ్రాట్ శ్రీ ఎం.ఎస్.బాలసుబ్రహ్మణ్య శర్మ. డా. ప్రపంచం సీతారాం సన్మానించిన దృశ్యం. నిర్వాహకుడు శ్రీ డి.వి. సురేష్‌రావు ప్రక్కన ఉన్నారు.



గుంటూరులోని ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల 28వ వార్షికోత్సవంలో శ్రీ పి.నందకుమార్ వయొలిన్, సోలో కచేరీకి సర్వశ్రీ టి.వి. ప్రసాద్ మృదంగం, పి.ఎస్.ఫల్గుణ్ కంజీర, టి.చంద్రపాల్‌రాజు ఘటం, ఎం.హరిబాబు డోలుతో సహకారమందించారు.



తిరుపతిలోని ఎస్.వి.మ్యూజిక్ కాలేజీలో పురందరదాసారాధనమ్‌లో శ్రీమతి ఎన్.సి.శ్రీదేవి, కుమారి వి. వెంకటరాణి యుగళగానం. శ్రీ ఎం.శశిభూషణరావు వయొలిన్, శ్రీ కె.భాస్కర్ మృదంగం.



హైదరాబాదులో జరిగిన వాగ్గేయకారోత్సవంలో సుప్రసిద్ధ హరికథకులు శ్రీ కోట సచ్చిదానంద శాస్త్రికి సన్మానం. ఎడమ నుండి సర్వశ్రీ కె.ఎస్.ఆర్.బాలకృష్ణశాస్త్రి, డా. నైషధం ప్రభాకరరావు, సన్మానితులు.




ముంబయిలో జరిగిన జ్ఞానానందతీర్థ 11వ ఆరాధనోత్సవంలో శ్రీమతి జయభారతిని (సికందరాబాదు) 'దేవగాన సుధాప్రపూర్ణ' బిరుదు జ్ఞాపికతో సత్కరిస్తున్న శ్రీమతి, శ్రీ ఓగిరాల రామకృష్ణ.

ఆ లో న నా థ్ న


# గానకళ

సంగీత మాసపత్రిక



గౌరవ సంపాదకులు
డా॥ ఆవంత్స సోమసుందర్

సహాయ సంపాదకులు
శ్రీ ధర్మాల వెంకటేశ్వరరావు, ఎం.ఎ.,
శ్రీ మునుగంటి వెంకట్రావు, ఎం.ఏ.,
శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, బి.ఎస్.సి.,

అసోసియేట్ ఎడిటర్స్
సంగీత సామ్రాట్
శ్రీ ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ
శ్రీ సి.ఎన్.రంగస్వామి
(ఛార్టర్డ్ అకౌంటెంట్, విజయవాడ)



సంపుటి - 38 ఏప్రియల్ 2000 సంచిక - 11


***ఈ సంచికలో.....***


నీ వల్ల గుణదోషమేమి
- శ్రీ ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యులు

శ్రీమతి సూరి సావిత్రి - శ్రీమతి పి. రాజేశ్వరిరావు

మృదంగం మధుబాబు మధురిమలు -

శ్యామశాస్త్రి - డా॥ పోలేపద్ది రాధాకృష్ణమూర్తి

సంస్కృత భాషలో హరికథలు
- శ్రీ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు

ద్విభాషా హరికథ కళాకారుడు
శంభయ్యాచార్య - డా॥ యల్లాప్రగడ మల్లిఖార్జునరావు

సంగీత సభల కార్యకలాపాలు - 'విహారి'

భద్రాద్రి రాముని భద్రత - వేమూరి రామలక్ష్మి


ముఖచిత్రం

భారతీ గానసభ, అమలాపురం వారి సంగీతోత్సవాలలో శ్రీమతి మండ సుధారాణిని "గానకళా భారతి" బిరుదంతో సత్కరిస్తున్న డా॥ అనంతలక్ష్మి. ఈ సందర్భంగా శ్రీమతి సుధారాణి గురువుగారు శ్రీ ఇవటూరి విజయేశ్వరరావు గారిని కూడా సత్కరించారు. ఈ చిత్రంలో శ్రీ రేకపల్లి శ్రీనివాసమూర్తి, శ్రీ గొర్తి లక్ష్మీనరసింహమూర్తిలను చూడవచ్చు.


★ గానకళ సంవత్సర చందా రూ. 125/- ★

★ అమెరికాకు ఇంగ్లండుకు ఎయిర్ మెయిల్ 10 డాలర్లు ★



సంపాదక వర్గం :
డాక్టర్ శ్రీపాద పినాకపాణి
శ్రీ కొమాండూరి శేషాద్రి, ఎం.మ్యూజిక్
శ్రీ టి.కె.యల్. నరసింహాచార్యులు
శ్రీ పి.వి.ఎస్.శేషయ్యశాస్త్రి
శ్రీ బుర్రా సీతారామశాస్త్రి
శ్రీ తాతపూడి వెంకట సుబ్బరాయశాస్త్రి
శ్రీ మండా కృష్ణమోహన్
శ్రీ కె.వి.బ్రహ్మానందం
శ్రీ కె. సత్యనారాయణరావు
శ్రీ పోరూరి లక్ష్మీ నరసింహారావు
శ్రీ వాసా గోపీనాధరావు
శ్రీ మైలవరపు శ్రీనివాసు

సారధ్య సంఘం :
కళాప్రపూర్ణ డా॥ ఎస్.టి. జ్ఞానానందకవి
శ్రీ జోస్యుల సూర్యనారాయణ
శ్రీ రెబ్బాప్రగడ వెంకటరాజేశ్వరరావు, ఎం.ఏ.,బి.ఎల్.,
శ్రీ ధూళిపాళ శివరామకృష్ణశర్మ భాగవతార్
శ్రీ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం, ఎం.ఏ., (మ్యూజిక్)
శ్రీ ఎం.అచ్యుత రామయ్య
శ్రీ రేగిళ్ళ సుబ్బారావు
శ్రీ ఎన్.వి.రమణ
శ్రీ కె.వి.వి.ఎస్.ఎన్.మూర్తి
శ్రీ జి.వి. సుబ్బరాయశర్మ
శ్రీమతి పిచ్చుక సీతామహలక్ష్మి

# "నీ వల్ల గుణదోషమేమి"

శ్రీ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు

2000 - ఫిబ్రవరి గానకళలో శ్రీమతి భమిడి కమలాదేవిగారు "నీవల్ల గుణదోషమేమి" అనే శీర్షికతో నన్నుసవరింపజూచిన వ్యాసం చూచాను. ఏదయినా ఒక విమర్శకు దిగేటప్పుడు ప్రమాణ పరతంత్రముగా ఉండవలసియుండుట సాధారణ విషయము. సంగీత రత్నాకరంలో ప్రబంధ ప్రకరణంలో ప్రాసలను గూర్చి చర్చించబడినది. తరువాతి గేయ ప్రబంధములన్నియు అలక్షణముతోనే నడచినవి. పురందర దాసుల వారు తాము రచించిన ఒక పదంలో యతి ప్రాసాదుల నియమమును ఉగ్గడించారు. అన్నమయ్యగారు ఆ లక్షణములను అక్షరాల పాటించినారు. క్షేత్రజ్ఞుడు పాటించెను. ఈ ప్రాసను ఒక్క జయదేవుడు మాత్రమే పాటింపలేదు. ఆయన రచనలలో ఆదిప్రాసను పాటింపకపోవుటలో సంస్కృతము దేశభాష కాకపోవుట ఒక కారణము కావచ్చును. అయినను నారాయణ తీర్థులు, ముత్తుస్వామి దీక్షితులు దేశ భాషలకు విధి విహితమయినప్రాస నియమమును తప్పనిసరిగా పాటించిరి. సదాశివబ్రహ్మేంద్రులు కూడా పాదాది ప్రాసను పాటింపక యతి నియమమును పాటించిరి. పాదాది ప్రాసను పాటించుట "కర్నాట పద్ధతి" అని సంగీత రత్నాకరము. కర్నాట శబ్దమునకు ఆంధ్ర, తమిళ, కన్నడ, మలయాళములు అర్థము. ఈ భాషల పద్యగేయ ప్రబంధములన్నీ పాదాది ప్రాసను పాటించి నడుస్తాయి. త్యాగయ్యగారు ఈ విధిని తప్పనిసరిగా పాటించినట్లు ఆయన కృతులన్నీ సాక్ష్యం ఇస్తాయి. ఆయన శ్రీరంజని కృతిలో "యతి విశ్రమ సద్భక్తి విరతి" అని ఒక లక్షణాన్ని ఉట్టంకించారు. యతి అని చెప్పినప్పుడు అది ప్రాసకు కూడా ఉపలక్షణము అని శాస్త్ర మర్యాద. ఈ లక్షణములను ఆయన తిరస్కరింపలేదు. ఈ సాధారణ నియత ధర్మమును బట్టి "నా మనసునా ప్రేమ" అనేది అతకదు అనేది ఛందోధర్మము. దానికి కమలాదేవిగారు స్వరసమయిన భావమున్నదని భావించినారు. తప్పు కాదు. త్యాగయ్యగారి వంటి చెయ్యి తిరిగిన వాగ్గేయ కారుడు ఆ భావమును సలక్షణంగానే మలచ గలుగుతాడు. రమ్యమయిన భావం కోసం లక్షణాన్ని తృణీకరిస్తాడు అని భావించుట క్షోదక్షమం కాదు. ఇంతకంటే ఎక్కువ వ్రాయుట అనవసరము. ఆనందవర్ధనాచార్యులు చెప్పినట్లు మాది 'వైపశ్చితి అయిన దృష్టి' మరియు కమలాదేవిగారు వ్రాసిన భావములను కొంత పరిష్కరింపవలసి యున్నది. ఒకటి మాత్రం తప్పదు. ఆమె "మనమేవ కారణం మనుష్యాణాం బంధస్య" అనే ఒక శ్లోక ఉదహరించారు. అది తప్పు. ఇట్లుండవలెను. "మనఏవ మనుష్యాణాం కారణం బంధ మోక్షయోః" అని ఉండాలి. సరిగా రాని శ్లోకమును వ్రాయకపోతే నేమి? కమలాదేవిగారు నన్ను క్షమిస్తారు.

ఒక విషయము. కమలాదేవిగారు అనుమతించిన ఆ రెండు లైనులు ఆచరణములో సమతను కూడా భంగపరచుచున్నవి. సంగీతపరంగా కూడా అతుకు అగుచున్నది. మాకు అట్లు అగుపించుట లేదు అంటే మేము చేయునది లేదు. "సంతః పరీక్ష్యాన్యతరద్భజంతే" అనే కాళిదాస సూక్తియే మాకు శరణ్యము.

మరి "నా మనసు నా ప్రేమ" మనే అధికభాగమెట్లు వచ్చినదో ఊహింపవలసియుండును. "నీ వల్ల గుణదోషమేమి" అనే ఈ కృతిలో తనతనయ ప్రసవ వేదన కోర్వలేకుంటే అనయ అల్లునిపైన అహంకార పడనేల అనే చరణము ఒకటి ఉన్నది. ఇది "ఏ జన్మమున" అనే చరణముతో పోల్చి చూస్తే అసమగ్రముగా (పరిమాణమునకు తోచును) ఇది కాక ఇంకొక చరణమున్నది. "తన బంగారము మంచిది గానప్పుడు బత్తునననేల" అనే అర్థముతో అది పూర్తిగా గుర్తులేదు కాని దాని పరిమాణము కూడా పూర్తిగా లేదని గుర్తు. ఇవి ఇలా ఉండగనే అయ్యగారికి ఇంకొక చరణము స్ఫురించినది. అది "నా మనసు నా ప్రేమ నన్నలయించితే" అనేది. తరువాత సాగలేదు. ఇంతవరకు అరగొరగా శిష్యులు గ్రంథంలో ప్రక్కన చేర్చి వేసారు. తరువాత అయ్యగారి శ్రద్ధ దీనిని పట్టించుకోకపోయి ఉండవచ్చు. రచయితలకు ఇట్టి పరిస్థితులు ఒకప్పుడు ఎదురగుట సహజము. అది అలా వెళ్ళిపోయింది. అందుచేతనే ఈ కృతి కొన్ని గ్రంథముల కెక్కలేదు. కొంతమంది (కొద్దిమంది) గాయకులు దానిని దీనిని కలిపి "ఏజన్మ" అనే చరణంలో కలిపి పాడేసారు. ఇంత ఆలోచన గాయకులకుండక పోవుట కూడా సహజము. పై అధిక పదములోని స్వారస్యాన్ని నేను గ్రహించలేకపోయినట్లు కమలాదేవిగారు భావించుట పొరపాటు. ఇంతకుముందు నేనూహించినది కూడా స్థితగతి చింతనమును పట్టే కాని స్వారస్యము నర్థము చేసుకొనలేక కాదని కమలాదేవి గారికి మరీ మరీ మనవి చేసుకుంటున్నాను.

(ఇంతటితో ఈ వివాదం ముగిసింది)

సంపాదకుడు

## శ్రీమతి సూరి సావిత్రి

శ్రీమతి సూరి సావిత్రి జననం 1931 సంవత్సరం జూలై 28వ తేదీన. పుట్టినది విజయవాడలోనైనా చదువు, సంగీతము గుంటూరులో వారి అమ్మగారి కృషితో జరిగినవి. గురువుగారు చదలవాడ సుబ్బయ్యగారు. ఆ రోజులలో ప్రముఖ వయోలిన్ వాదకులలో వారొకరు. వారు మదరాసు ఆలిండియారేడియోలో కూడా ప్రోగ్రామ్స్ ఇచ్చేవారు.

జైపూర్ మహారాజా విక్రమదేవవర్మగారు గుంటూరు వచ్చినప్పుడు వారి వయొలిన్ వాద్యం విని సంతోషించి వెండికప్పు బహూకరించారు. 1948లో సావిత్రిగారి వివాహం సూరి శోభనాద్రిగారితో జరిగింది.

చెప్పి, అతడి నాశీర్వదించి కాశీకి వెళ్ళాడు. అయుప్పయ్య తంజావురాధీశ్వరులైన ప్రతాపసింహుడి (1739-1762) చేత, రెండవ తులజాజి (1762-1787) చేత గౌరవించబడిన విద్వాంసుడు. కర్ణాటక సంగీత ప్రపంచంలో బహుళ ప్రచారాన్ని పొందిన 'విరిబోణి' వర్ణాన్ని (భైరవి రాగం, అటతాళం) రచించింది ఇతడే!

శ్యామశాస్త్రి గురువచనానుసారం ఆదియప్పయ్యతో స్నేహాన్ని ప్రారంభించాడు. అప్పటికి ఆయుప్పయ్య వయస్సు ఏభై సంవత్సరాలకు పైబడి వుంటుంది. శ్యామశాస్త్రి వయస్సు పద్ధెనిమిది సంవత్సరాలు మాత్రమే! శ్యామశాస్త్రి కామాక్షీ భక్తుడు కనుక ఆదియప్పయ్య అతడి నాప్యాయంగా 'కామాక్షీ! అని పిలిచేవాడు.

శ్యామశాస్త్రికి తాంబూలం నమిలే అలవాటుండేది. ఒక రోజున అతడు తాంబూలం నములుతూ ఆదియప్పయ్యతో మాట్లాడు తుండగా అ తాంబూల రసం పొరపాటున ఆదియప్పయ్య శాలువామీద పడ్డది. జరిగిన దానికి శ్యామశాస్త్రి బాలా బాధపడి అతనికి క్షమాపణ చెప్పుకొన్నాడు. ఒక పాత్రతో నీరు తెచ్చి ఆ వస్త్రాన్ని శుభ్రం చేయబోయాడు. ఆదియప్పయ్య అతడిని వారించి తాను చాలా కాలంగా కామాక్షీ దేవి అనుగ్రహం కోసం వేచి వున్నానని, అది ఈరోజు ఈ రూపంలో లభించిందని, అది తన అదృష్ట విశేషమని సంతోషంగా పలికాడు. భగవదనుగ్రహం వలన శ్యామశాస్త్రి అర్థిక పరమైన ఇబ్బందులను ఏనాడూ ఎదుర్కోలేదు. తన తండ్రికి మహారాష్ట్ర మహారాజు లిచ్చిన మాన్యాదులతో శ్యామశాస్త్రి జీవితం 'వినాదైన్యేన జీవనం' అన్నట్లుగా హాయిగా గడిచి పోతుండేది. విశ్వనాధయ్యర్ మరణానంతరం శ్యామశాస్త్రి బంగారు కామాక్షి ఆలయానికి అర్చకుడై ఆ దేవీ సేవలోనే కాలం గుడుపుతుండేవాడు. ఆ రోజులలో బొబ్బిలి కేశవయ్య అనే సంగీత విద్వాంసుడుండేవాడు. అతడనేక సంస్థానాలకు వెళ్ళి అక్కడి విద్వాంసుల నందరినీ జయించి భూలోక చాపచుట్టి అనే బిరుదును పొందాడు.

కేశవయ్య రెండవ శరభోజీ ఆ స్థానానికి వచ్చి సంగీత విద్యలో తనతో పోటీ పడగల సమర్థులెవరైనా వుంటే ప్రయత్నించ వచ్చునని, పోటీలో తాను ఓడినట్లయితే తానింతవరకు విద్వాంసులను జయించి వారి నుండి పొందిన జయపత్రాలను, అభరణాదులను విజేత కిచ్చివేస్తానని, ఒకవేళ అవతలి వ్యక్తి ఓడినట్లయితే ఓటమి నంగీకరిస్తూ తనకు జయ పత్రికనీయ వలసిందని సవాలు చేశాడు. శరభోజీ అస్థాన విద్వాంసులెవరూ అందుకు సాహసించలేకపోయారు. వారందరు శ్యామశాస్త్రి వద్దకు వెళ్ళి కేశవయ్యతో తలపడి తంజావూరు ప్రతిష్టను కాపాడ వలసిందిగా ప్రార్థించారు. శ్యామశాస్త్రికి ఇటువంటి పోటీలు బలప్రదర్శనలు వ్యక్తిగతంగా ఇష్టం లేక పోయినప్పటికీ అస్థాన ప్రతిష్ట దృష్ట్యా అందుకంగీకరించాడు.

పోటీకి ముందు రోజు సాయంత్రం శ్యామశాస్త్రి కామాక్షీదేవి సన్నిధికి వెళ్ళి చింతామణి రాగంలో 'దేవి బ్రోవ సమయమిదే..' అనే కీర్తనను పాడాడు. చింతామణి సమస్త సంపదలను వరాలననుగ్రహించే దివ్యమణి, అందువల్లనే సంగీత కదన రంగానికి వెళుతున్న శ్యామశాస్త్రి ఈ రాగంలోని కీర్తనను పాడాడు. శ్యామశాస్త్రి కృతులలో ఈ ఒక్క దానిలో మాత్రమే అనుపల్లవి లేదని శ్రీ పి. సాంబమూర్తి అన్నారు. 'This is the only Kriti of his without an Anupallavi' (Great Composers -I. Page 97) కానీ త్రివేణి పబ్లిషర్స్ వారు నా వెతలు తీర్చి కరుణించవె శంకరి కామాక్షి' అనే భాగాన్ని అనుపల్లవిగా ముద్రించారు. (పుట. 38) ఈ విషయాన్ని గురించి శ్రీ ఇలపావులూరి కామేశ్వరరావు గారు నాకు ఈ విధంగా తెలిపారు. ఈ కీర్తనలో అనుపల్లవి లేని మాట వాస్తవమే! నా వెతలు తీర్చి అనే భాగం పల్లవిలోని రెండవ పంక్తి. విద్వాంసులు గానం చేస్తుండగా వింటే సామాన్య శ్రోత గూడా దాన్ని పల్లవిలోని భాగంగానే గుర్తించ గలుగుతాడు. ఈ రాగంలో విస్తరణకు ఎక్కువ అవకాశం లేదనే విషయాన్ని శ్యామశాస్త్రి అనుపల్లవి జోలికి వెళ్ళకుండా స్పష్టం చేశాడు. పాలఘాట్ కె.వి. నారాయణ స్వామి గారిచ్చిన ఈ కీర్తన గ్రామ్‌ఫోను రికార్డు దీనికి ప్రమాణం 'శ్రీ కామేశ్వరరావు గారు నాకు వ్రాసిన ఉత్తరం ది. 15-5-1989)

మఱునాడు ఉదయం శ్యామశాస్త్రి అర్చనాది కార్యక్రమాలను పూర్తి చేసుకొని రాజా స్థానానికి వెళ్ళాడు. పోటీ ప్రారంభమైంది. ప్రప్రధమంగా కేశవయ్య ఒక రాగాన్ని తీసుకుని, దాని అలాపనతో తానాన్ని పాడుతూ భిన్నభిన్న జాతుల గతులను శీఘ్ర విలంబనాదులను బహు క్లిష్టమైన సంచారాదులను ప్రదర్శించి, అదే రాగాన్ని ఆలపించ వలసిందిగా శ్యామశాస్త్రిని కోరాడు. శ్యామశాస్త్రి కేశవయ్య ఊహించని అనేక ఎంత ఎంత సొగసులను ఆ రాగానికి సమకూర్చి అవలీలగా పాడాడు. ఈ విషయంలో కేశవయ్య శ్యామశాస్త్రి ఆధిక్యాన్ని అంగీకరించాడు. తర్వాత వారిద్దరు ఒకరి తర్వాత ఒకరు ప్రశ్నలేసే విధంగా మొత్తం మూడు ప్రశ్నల నడగటానికి ఓప్పందం కుదుర్చుకున్నారు. మొట్టమొదటి ప్రశ్నగా శ్యామశాస్త్రి మీరు శాస్త్రీయంగా పాడగలరా? అని ప్రశ్నించాడు. కేశవయ్య పాడగలనన్నాడు. శ్యామశాస్త్రి ఐతే తలనెంత మాత్రమూ కదిలించ కుండా ఒక తానాన్ని పాడి వినిపించండి అని అడిగాడు. తానాన్ని పాడేటప్పుడు శిరశ్చాలనం చేయగూడదని శాస్త్రం చెబుతున్నది. కానీ అ విధంగా పాడట మసాధ్యం. ఈ విషయం తెలిసి నప్పటికీ కేశవయ్య ప్రయత్నించి విఫలుడయ్యాడు., మొదటి ప్రశ్నకు సంబంధించి కేశవయ్య తన ఓటమి నంగీకరించాడు. రెండవ ప్రశ్నగా కేశవయ్య సింహ నందన తాళంలో ఒక పల్లవిని పాడి దానిని పాడ వలసిందిగా శ్యామశాస్త్రిని కోరాడు. అతడు దాని నవలీలగా పాడాడు. కేశవయ్య రెండవ ప్రశ్నకు సంబంధించి తన ఓటమి నంగీకరించాడు.

మూడవ ప్రశ్నగా శ్యామశాస్త్రి శరభ నందన తాళంలో ఒక పల్లవిని పాడి దానిని తిరిగి పాడవలసిందిగా కేశయ్యను కోరాడు. హిరణ్యకశిపుని వధించిన అనంతరం నరసింహస్వామి అతని రక్తాన్ని తాగి భీకరంగా గర్జించాడు. ఆ గర్జన విని దేవతాలోకం భయ భ్రాంతమైంది.

భర్తగారి ఉద్యోగరీత్యా తిరిగిన చోటల్లో అంధ్రసంఘాలలో శ్రీమతి సావిత్రి వయొలిన్ వాయించడం జరిగేది. దుర్గాపూర్ అసోసియేషన్‌లో నీలం సంజీవరెడ్డిగారు కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు ఆయన సమక్షంలో వాయించి మెప్పు పొందడం జరిగింది.

కలకత్తాకి వచ్చిన కొత్తలో ఆంధ్ర అసోసియేషన్‌లో వి.వి.గిరిగారు వైస్ ప్రెసిడెంట్‌గా వచ్చినపుడు వీరభద్రరావుగారి ఆధ్వర్యంలో నేపా పద్మగారితో కలిసి ఆర్కెస్ట్రాలో పాల్గొనడం జరిగింది.

జనవరి 1971వ సం.లో వారి భర్తగారు స్వర్గస్తులవడం వీరికి పెద్ద షాక్. అది త్రిప్పుకోవడానికి కొన్ని యేళ్ళు పట్టింది. పెద్ద కుమారుడు శ్రీ సూరి పట్టాభిరామ్ సహకారంతో బాధ్యతలన్నీ పూర్తిగా నెరవేర్చుకుని 1982 నుంచి పూర్తిగా సంగీతంలో మనసు లగ్నం చేసి అన్ని అసోసియేషన్‌లలో పాల్గొనడం జరిగింది.


అనుకోకుండా ఒకరివల్ల కళామండలం తంగమణికుట్టి ఆస్థానంలో చేరడం జరిగింది.ఆమెతో కలసి (నట్టువాంగంలో) ఆమె శిష్యురాండ్రు తూములూరి సిస్టర్స్ డ్యాన్సు ప్రోగ్రాం ప్రక్కన హైదరాబాదు ప్రపంచ మహాసభలలో పాల్గొని వారిచ్చిన సర్టిఫికేట్ తీసుకున్నారు.

కుట్టితో కలకత్తాలో అన్ని హాల్స్‌లో (కళామందిరంతో సహా) వాయించడం, టి.వి.లో ప్రత్యక్ష ప్రసారం, యామినీ కృష్ణమూర్తిగారి ప్రక్కన వాయించడం జరిగింది. (రవీంద్ర సదన్‌లో)

60సం. వయసు నుంచి ఆరోగ్యం మెల్లగా క్షీణించడం వల్ల క్రమంగా స్టూడెంట్లను, బయటి ప్రోగ్రాంలనూ కూడా తగ్గించుకోవాల్సి వచ్చింది. రేడియో ఆడిషను 1976లో వచ్చినప్పటికీ కుటుంబ బాధ్యతల వల్ల వెళ్ళలేక పోయారు.

## మృదంగం మధుబాబు మధురిమలు

శ్రీ వై.పి.ఎస్. మధుబాబు, మృదంగం ఆర్టిస్ట్, విశాఖపట్నం. ఇండో - శ్రీలంక యూత్ ఎక్చేంజ్ ప్రోగ్రామ్ - 2000 మ్యూజిక్ కొరకు (మృదంగం) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంపిక చేసి స్పాన్సర్ చేసినది. ఈ ఇండో-శ్రీలంక యూత్ ఎక్చేంజ్ ప్రోగ్రామ్ - 2000 కొరకు భారతదేశం నుండి 15 మందిని ఎంపిక చేసినారు. ఈ ప్రోగ్రామ్‌ను ఇండియన్ ఫౌండేషన్ ఫర్ గ్లోబల్ ఎడ్యుకేషన్, బెంగుళూరు వారు నిర్వహించారు.



శ్రీలంకలో యూత్ ఎక్చేంజ్ ప్రోగ్రామ్ 14-02-2000 నుండి 25-02-2000 వరకు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీలంకలో టెలివిజన్‌లో ప్రత్యక్ష ప్రసారం మరియు సిలోన్ బ్రాడ్ కాస్టింగ్ రేడియో (శ్రీలంక రేడియో)లో మృదంగ లయ విన్యాసాలు జరిగినవి.

కొలంబోలో నేషనల్ యూత్ సర్వీస్ కౌన్సిల్‌లో మరియు కెండీ మ్యూజిక్ కాలేజిలో మృదంగ లయ విన్యాసాలు జరిగినవి. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు మృదంగం కొరకు 7,500/- రూపాయలను బహూకరించారు.

మధుబాబు గురువుగారు ప్రసిద్ధ మృదంగ విద్వాంసులు వి. కమలాకర్‌గారు.

## శ్రీ రంగనాయకి, సంగీత లక్ష్మిల యుగళగానం

ఇటీవల కాకినాడలో గాంధీనగర్ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం వారు ఘనంగా నిర్వహించిన లక్ష కోటి తులసి అర్చన కార్యక్రమాలలో భాగంగా వర్ధమాన గాయనీమణులు శ్రీ రంగనాయకి, సంగీతలక్ష్మిల గాత్ర యుగళం జరిగింది. స్వామి వారిపై అనేకమైన కీర్తనలను సొంపుగా గానం చేసారు వీరు. వీరికి శ్రీ కె.వి. రాఘవాచార్యులు వయొలిన్‌పై, శ్రీ పెదగంధం సత్యనారాయణ మృదంగంపై సహకరించారు. దేవస్థాన ప్రధానార్చకులు కళాకారులందరిని ఉచితరీతిన సత్కరించారు.

## సద్గురు సంగీత సభ, రాజమండ్రి

ఆధ్వర్యంలో 26-3-2000న 6-30 నుండి 7-30 ని॥వరకు శ్రీమతి ఆకొండి సత్యవతి కాకినాడ గాత్రము, 7-45 నుండి 8-45 గం.వరకు శ్రీ యం.వి. రంగాచార్యులు కాకినాడ వేణువు, ప్రక్క వాద్యాలు

శ్రీ వి. శ్రీరామచంద్రమూర్తి, కాకినాడ వయొలిన్, శ్రీ పి. విద్యాసాగర్, రాజమండ్రి మృదంగం కచేరీలు జరిగాయి.

శ్రీమతి ఆకొండి సత్యవతి మనవియాలకింప రాదటే, నళిన కాంతి రాగంలో పాడి మెయిన్ అయిటమ్‌గా ఖరహరప్రియ రాగంలో చక్కని రాజమార్గము పాడి శ్రోతలను ఆనంద పరచినారు. వీరిది శ్రావ్యమైన గాత్రము, చక్కని శాస్త్రీయమైన బాణీ. వీరు ప్రముఖ గాత్ర విద్వాంసులు శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు మాతృమూర్తి శ్రీ యుతులు యం.వి. రంగాచార్యులు హంసధ్వనిలో వాతాపి, జగన్మోహిని రాగంలో శోభిల్లు సప్తస్వర, మొదలగు కీర్తనలు వాయించి శ్రోతలను బాగా ఆకట్టుకున్నారు. వీరి వాద్యము సునాదంగా ఉండి సుమధురంగా ఉన్నది. రెండు కచేరీలకు కూడా శ్రీరామ చంద్రమూర్తిగారు చక్కటి వయొలిన్ సహకారం అందించారు. శ్రీ పి. విద్యాసాగర్ మృదంగ సహకారం చాలా అనుగుణంగా ఉంది.

## కొవ్వూరు ఫ్యాక్టరీ క్లబ్బులో సంగీత కచేరీలు

ఎస్.ఎస్.ఎస్. సాహితీ సంఘ వార్షికోత్సవ సందర్భంగా, కర్ణాటక గాత్ర కచేరీలు జరిగాయి. ఏప్రియలు-1న శ్రీమతి కేశిరాజు శారద కచేరీలో హిమాద్రి సుతే (శ్యామశాస్త్రి) కీర్తన ఈమెకు మంచి భవిష్యత్తు వున్నదనిపించింది. 2న శ్రీమతి ఓరుగంటి శైలజ, గానలహరిలో నగుమోము హైలైటు, 3న శ్రీమతి వేలూరి లక్ష్మీతులసి "శంభో మహదేవ" (త్యాగరాజ) అద్భుతంగా గానం చేసారు. శ్రీ కె.వి.రాఘవాచార్యులు వయోలిన్, శ్రీ కె. రమేష్ మృదంగంతో చక్కని సహకారం అందించారు.

**-ఆర్.వి. రాజేశ్వరరావు, గానకళ విలేఖరి**

వారతనిని శాంతింప జేయలేక పోయారు. ఆ సమయంలో పరమేశ్వరుడు సింహ ముఖమూ, ఎనిమిది పాదాలూ కలిగి వున్న శరభ పక్షి రూపాన్ని ధరించి నరసింహునిలో వున్న రాక్షస రక్తాన్ని పీల్చి వేసి అతడిని శాంతింప చేశాడు.

ఈ శరభనందన తాళం ఒక అవృతానికి 19 1/2 మాత్రలను, 79 అక్షర కాలాలను తీసుకొంటుంది. ఇందులో 24 అంగాలున్నై. ఈ తాళం సంగీత ప్రపంచానికి అపరిచితమైనది. దీనిని శ్యామశాస్త్రి సృష్టించి వుండవచ్చును., లేదా సంగీత స్వామి వద్ద నేర్చుకొని వుండవచ్చును. కేశవయ్య ఈ శరభనందన తాళాన్ని కనీసం ప్రారంభించలేక పోయాడు. తన ఓటమి నంగీకరించాడు., తను సంపాదించిన జయ పత్రిక లన్నింటిని శ్యామశాస్త్రికి సమర్పించాడు. శ్యామశాస్త్రి సాధించిన ఈ విజయంతో అతని కీర్తి చంద్రికలు సుదూర తీరాలకు వ్యాపించినై. అతని విజయ పతాకలు సంగీత గగనంలో రెపరెప లాడినై. ఇది అతనికి గొప్ప గుర్తింపును, ప్రఖ్యాతిని సమకూర్చింది. శ్యామశాస్త్రి రాజాశ్రమ రాజ సన్మాన విముఖుడు. నాగపట్టణంలో అప్పుకుట్టి అనే నాట్యాచార్యుడుండే వాడు. అతడు గొప్ప సంగీత విద్వాంసుడు. అతనికి అహంకార మెక్కువ. ఒక పర్యాయం శ్యామశాస్త్రి కార్యంతరం మీద నాగ పట్టణానికి వెళ్ళాడు. అక్కడి విద్వాంసులతనిని కలుసుకొని అప్పుకుట్టి ప్రవర్తనను గురించి వివరించి అతడికి తగిన శాస్తి చేయవలసిందిగా కోరారు. శ్యామశాస్త్రి అందు కంగీకరించాడు.

నీలాయతాక్షి అమ్మవారి ఆలయంలో సభ ఏర్పాటైంది. పండితులు, విద్వాంసులు పౌరులనేకులు ఆ సభకు వచ్చారు. అప్పుకుట్టి ఓడిపోయినట్లయితే అతని గౌరవ చిహ్నాలయిన తంబుఱను తాళాలను శ్యామశాస్త్రికి ఇచ్చేట్లుగాను, శ్యామశాస్త్రి ఓడిపోయినట్లయితే అతడు సన్యాసాశ్రమం స్వీకరించేట్లు గానూ పెద్ద మనుష్యుల వద్ద ఒప్పందం కుదిరింది. ఆ పోటీలో అప్పుకుట్టి పరాజయాన్ని పొంది తన తంబుఱను, తాళాలను శ్యామశాస్త్రికి సవినయంగా సమర్పించి నాగ పట్టణాన్ని వదిలి, మైసూరుకు వెళ్ళి రాజాశ్రయాన్ని పొందాడు. అతడు శ్యామశాస్త్రి వైదుష్యాన్ని గురించి మైసూరు మహారాజు వద్ద బహుధా ప్రశంసించి, మైసూరులో గొప్ప సన్మానాన్ని జరిపించటానికి అతని చేత అంగీకరింప జేశాడు. ఒక రోజున అప్పుకుట్టి తంజావూరుకు వచ్చి, మైసూరు మహారాజా వారు అతనికి సన్మానం చేయటానికి ఉత్సాహ పడుతున్నారని చెప్పి, అతడిని మైసూరుకు ఆహ్వానించాడు. అప్పుకుట్టికి తన పట్ల గల అభిమానానికి శ్యామశాస్త్రి చాల ఆనందించి, తనకు రాజ సన్మానాలను పొందే ఉద్దేశ్య మెంత మాత్రమూ లేదని అతనికి నచ్చ చెప్పి పంపాడు.

త్యాగరాజు, ముత్తుస్వామి దీక్షితుల జీవితాలలో లాగానే శ్యామశాస్త్రి జీవితంలోనూ కొన్ని అద్భుతాలు జరిగినై. శ్యామశాస్త్రి శాపానుగ్రహ సమర్థుడు. ఒక రోజున శ్యామశాస్త్రి తన స్నేహితుడైన అన్నా కుట్టి అయ్యర్‌ను వెంట బెట్టుకుని తంజావూరులోని మనోజియప్ప వీధిలో నడిచి వెళుతున్నాడు. ఆ వీధిలో ద్రౌపది అమ్మవారి ఆలయానికి ఎదురుగా మందుగుండు సామాగ్రి అమ్మే దుకాణ మున్నది. ఆ దుకాణం యజమాని శ్యామశాస్త్రిని చూసి అతనికి బాధ కలిగే విధంగా చాలా హీనంగా మాట్లాడాడు. ఆ మాటలను విన్న శ్యామశాస్త్రి తన స్నేహితునితో బహుశ ఇతనికి చివరి రోజులు దాపురించినై కాబోలు. ఈ విధంగా మాట్లాడుతున్నాడు అని చాలా ప్రశాంతంగా అన్నాడు. ఒక అరగంట గడిచిన తర్వాత ఆదుకాణంలో అగ్ని ప్రమాదం జరిగి అందులోని వస్తువులన్నీ తగులబడి పోయినై. యజమాని ఆ మంటలలో బడి కాలిపోయాడు. శ్యామశాస్త్రి తన పనిని ముగించుకొని అదే వీధి గుండా తిరిగి వస్తూ ఆ దృశ్యాన్ని చూసి చాలా బాదపడ్డాడు.

శ్యామశాస్త్రికి జ్యోతిష శాస్త్రంలో మంచి ప్రజ్ఞ ఉన్నది. ఒక రోజున శ్యామశాస్త్రి తమ ఇంటి ముందున్న అరుగు మీద కూర్చొని ఇరుగు పొరుగు వారితో ఏదో మాట్లాడుతున్నాడు. ఆ సమయంలో ఒక వ్యక్తి వారింటి ముందుగా నడిచి వెళుతున్నాడు. అతనిని చూడగానే శ్యామశాస్త్రికి అతని భవిష్యత్తు గోచరించింది. వెంటనే శ్యామశాస్త్రి అతడిని పిలిచి ఇంకొక ఎనిమిది రోజులలో నీ జీవితం ముగియ బోతున్నది. జాగ్రత్త పడు అని సూచించాడు. ఎనిమిది రోజుల తర్వాత శ్యామశాస్త్రి చెప్పిన విధంగానే ఆ వ్యక్తి మరణించాడు.

శ్యామశాస్త్రికి ఒక స్నేహితుడుండేవాడు. అతడొక సారి ఎవరో ఒక జ్యోతిష్కుడికి తన జాతక చక్రాన్ని చూపించి, తన భవిష్యత్తును చెప్ప వలసిందిగా కోరాడు. అతడా చక్రాన్ని పరిశీలించి అతనికి త్వరలోనే మృత్యువు సమీపించ బోతున్నదని చెప్పాడు. దాని కతడు చాలా భయపడి శ్యామశాస్త్రి వద్దకు వచ్చి ఆ జ్యోతిష్కుడు చెప్పిన దుర్వార్తను వివరించి అతనికి గూడా తన జాతక చక్రాన్ని చూపించాడు. శ్యామశాస్త్రి దానిని పరిశీలించి 'ఆ జ్యోతిష్కుడు చెప్పింది పొరపాటు. నీకు పూర్ణాయుర్దాయమున్నది' అని ఖచ్చితంగా చెప్పాడు. ఆ వ్యక్తి సంతోషంతో శ్యామశాస్త్రికి నమస్కరించి ధైర్యంగా ఇంటికి వెళ్ళాడు. శ్యామశాస్త్రి చెప్పిన మాట సత్యమైంది.

శ్యామశాస్త్రికీ త్యాగరాజుకీ మధ్య మంచి మైత్రి వుండేది. త్యాగరాజు కీర్తనలలో జనాకర్షణ శక్తి వున్నదని శ్యామశాస్త్రి వాటిని ప్రశంసిస్తుండేవాడు. శ్యామశాస్త్రి తరచుగా తిరువైయార్‌లోని త్యాగరాజు గారి గృహానికి వెళుతుండేవాడు. అదే విధంగా త్యాగరాజు గూడా శ్యామశాస్త్రి గారి ఇంటికి వస్తుండేవాడు. వారిద్దరు సంగీత శాస్త్రాన్ని గురించి వారి వారి కీర్తనలను గురించి గంటల తరబడి మనస్సులు విప్పి మాట్లాడుకొనేవారు.

శ్యామశాస్త్రికి ముత్తుస్వామి దీక్షితుల వారితో కూడా మంచి పరిచయమున్నది. శ్యామశాస్త్రి పట్ల దీక్షితుల వారికి గురు భావముండేది. వీరిద్దరు గూడా తరచుగా కలుసుకొంటూ తమ తమ కృతులను గురించి ముచ్చటించుకొనే వారు. వీరిద్దరి మైత్రి వలన కర్ణాటక సంగీత ప్రపంచానికి గొప్ప మేలు సమకూరింది. ఈ విషయమై శ్రీమతి విద్యాశంకర్ గారు ఈ విధంగా అన్నారు...'The Association

of Dikshitar and Sastry forms one of the most fascinating chapters in the history of south Indian Music' (Shyama Sastry, Page 23)

క్రీ.శ. 1827వ సంవత్సరంలో శ్యామశాస్త్రి గారి భార్య మరణించింది. దీనితో అతడు బాగా క్రుంగి పోయాడు. శ్యామశాస్త్రి బంధు మిత్రులతడి నెనేక విధాలుగా ఊఱడించారు.

శ్యామశాస్త్రి పరిస్థితి రాజాస్థానానికి తెలిసింది. తంజాపురాధిపతి వెంటనే ముత్తుకృష్ణన్ అనే చిత్రకారుడిని పిలిపించి 'శ్యామశాస్త్రి చిత్రాన్ని చిత్రించుకొని రావలసింది'గా ఆజ్ఞాపించాడు. ముత్తుకృష్ణన్ వెంటనే శ్యామశాస్త్రి గారింటికి వెళ్లి అతని ముఖాన్ని చిత్రించి అతనికి చూపించాడు. శ్యామశాస్త్రి ఆ చిత్రాన్ని చూసి అతడి నాశీర్వదించాడు. చిత్రంలోని మిగిలిన భాగాన్ని ముత్తుకృష్ణన్ తర్వాత పూర్తి చేశాడు. 6×8 అంగుళాల పరిమాణంలో వున్న ఆ చిత్ర మిప్పటికీ శ్యామశాస్త్రి గారి వారసుల యింట్లో కుటుంబధనంగా వుంటున్నది.

భార్య మరణించిన నాటి నుండి శ్యామశాస్త్రి మౌనంగా కాలం గడపసాగాడు.

వ్యయ నామ సం॥ర (క్రీ॥శ॥ 1827) మకర మాసశుక్ల దశమి నాడు శ్యామశాస్త్రి తన కుమారుడైన సుబ్బరాయశాస్త్రిని తన వద్ద కూర్చొండ బెట్టుకొన్నాడు. అతని కుడి తొడ మీద తన తలపెట్టి పడుకొన్నాడు. 'తన కంత్య కాలం సమీపించిం'దని అతనికి తెలిసి, 'కర్ణమంత్రాన్ని జపించవలసింది'గా కోరాడు. అతడు ఆ మంత్రాన్ని జపిస్తుండగా శ్యామశాస్త్రి దేవీ మంత్రాన్ని స్మరిస్తూ తుది శ్వాసను విడిచాడు.

త్యాగరాజు ముత్తుస్వామి దీక్షితులకు లాగా శ్యామశాస్త్రికి చెప్పుకో దగినంత సంఖ్యలో శిష్యసంతతి లేదు. శ్యామశాస్త్రికి కుమారులిద్దరు పంజుశాస్త్రి. సుబ్బరాయశాస్త్రి, సుబ్బరాయశాస్త్రి, శ్యామశాస్త్రి జీవిత చరిత్రను వ్రాసి సంగీత ప్రపంచానికి మహోపకారం చేశాడు. ఇతడు తండ్రికి తగిన తనయుడు. తండ్రి వద్ద త్యాగరాజు వద్ద సంగీతాన్ని అభ్యసించాడు. వాగ్గేయకారుడుగా గూడా ప్రఖ్యాతి నొందాడు. ఇతడు ముత్తుస్వామి దీక్షితుల రాగచ్ఛాయలనూ త్యాగరాజు సంగతులనూ శ్యామశాస్త్రి తాళ పద్ధతులను అవగాహన చేసుకొని తన సొంత బాణీలో రచనలు చేసి గొప్ప వైలక్షణ్యాన్ని సాధించాడు. ఇతడు యూరొపియన్ బ్యాండ్ మ్యూజిక్ సభ్యసించి అందులో కృతులు వ్రాశాడు. తన కృతులలో కుమార అనే పదాన్ని ముద్రాపదంగా ప్రయోగించాడు.

సుబ్బరాయశాస్త్రికి సంతానం లేదు. అందువలన అతడు తన అన్న పంజుశాస్త్రిగారి కుమారుడైన అన్న స్వామిశాస్త్రిని దత్తత తీసుకొన్నాడు. అన్నస్వామిశాస్త్రి సంస్కృత భాషా ప్రవీణుడు. వయొలిన్ విద్వాంసుడు. ఇతడు కృతులతో బాటుగా కొన్ని వర్ణాలు దరువులను గూడా వ్రాశాడు. 'పాలించు కామాక్షి......' మధ్యమావతి), 'పాహి శ్రీగిరిరాజ సుతే.....' (ఆనందభైరవి) అనే శ్యామశాస్త్రి కృతుల కితడే చిట్ట స్వరాలను రచించి వాటికి సాహిత్యాన్ని గూడా జతపరిచాడు. ఇవి 'స్వర సాహిత్య' మనే పేరుతో ప్రచారంలో వున్నై. శ్యామశాస్త్రి కృతులకివి ఒక ప్రత్యేకతను సమకూర్చివై.

ఈ తండ్రి కుమారులు - సుబ్బరాయశాస్త్రి, అన్నస్వామిశాస్త్రి - జంటగా వయొలిన్ వాదనం చేస్తుండే వారు. అన్నస్వామిశాస్త్రికి చాల మంది శిష్యులున్నారు. వారిలో గోవిందన్, కృష్ణపిళ్లె అనే నాదస్వర విద్వాంసులిద్దరు ప్రముఖులు. వీరు శ్యామశాస్త్రి కుటుంబీకుల కృతులను ప్రచారం చేశారు. శ్యామశాస్త్రి శిష్యులలో దాసరి అనే నాదస్వర విద్వాంసుడు, అలసూరు కృష్ణయ్యర్, పొరంబూరు కృష్ణయ్య మొదలైన వారు ప్రముఖులు. వీరందరు శ్యామశాస్త్రి కృతులను ప్రచారంలోకి తేవటానికి కృషి చేసి కృతకృత్యులైనారు.

## సంస్కృతభాషలో హరికథలు

-శ్రీనల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు

హరికథ అనే కళ ప్రస్తుతం ఈ వివరింపబోయే రూపంలో ఉన్నది. కథకుడు లేక కథకురాలు వాయులీన మృదంగం సహకారాలతో, తదుచితమైన ఆహార్యముతో తొలుత కూరుచుండి ఇష్టదేవతా ప్రార్థనాదికము పద్యములతో, గేయములతో చేసి తదుపరి నిలువబడి చెప్పదలచిన కథను చెప్పడం. ఈ ప్రక్రియలో పద్యములు, పాటలు, తోహరాలు, కావ్యపురాణాది శ్లోక ప్రస్తావం, మధ్య కథాగమనంలో కొంత హాస్యం, కొంత నాట్యం ఈ విధంగా నడుస్తుంది. అంటే కథకునకు పై విషయములలో పెద్ద పాండిత్యం లేకపోయినా తరతమ భేదాలతో కొంత పరిచయం ఉంటున్నది. ఈ హరికథారూపం యక్షగానం అనే ఒక ప్రబంధంలో నుంచి ఆవిర్భవించినది అని చెప్పవచ్చు. "మృత్యుంజయ విలాసము" అనే యక్షగాన ప్రబంధం తెలుగు సాహిత్యంలో చాలా గొప్పది. ఇంకా కొన్ని ఉన్నాయి. ఈ యక్షగాన ప్రబంధమే మన హరికథకు మూలము.

కాలక్రమంలో తెలుగులో హరికథా ప్రబంధ రచయితలలో శ్రీ మదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు గారిది చాలా ప్రముఖ స్థానం. వారికంటె పూర్వులయిన బాగేపల్లి రామాచార్యులు వంటివారు. వారి సమకాలికులును అయిన బాలాజీదాసు వంటివారు కొంతమంది ఉన్నారు. అయినా నారాయణదాసుగారి బహుముఖ పాండిత్యమే ఆయనను పితామహుని చేసి నది. వారి తరువాత వారిలో పెద్దింటి సూర్యనారాయణ దీక్షిత భాగవతార్, పరిమి సుబ్రహ్మణ్యంగారు వంటివారు కొందరున్నారు. పై వారు లోకంలో సుపరిచితులే! వీరుకాక మా నాయనగారు శ్రీమత్తిరుమల నల్లాన్ చక్రవర్తి సంపత్కుమార జగన్నాథ తిరు వేంకటాచార్యులుగారు రామాయణ, భారతభాగవతాదులు పెక్కు హరికథా రచనలు తెలుగులో చేశారు. వీరు సంస్కృతాంధ్రబాషలలో మీమాంసాది శాస్త్రములలో పెద్ద పాండిత్యం కలిగి రెండు భాషలలో చాలా మృదుమధుర ప్రౌఢ విచిత్ర కావ్యాలు రచించారు. పండితులతో ప్రౌఢవాదాలు చేసి పైచెయ్యి అనిపించుకొన్నారు.

ఇక సంస్కృత హరికథలు, ప్రాచీన రచనలు జయదేవ మహాకవి యొక్క "గీత గోవిందం" నారాయణ తీర్థుల 'కృష్ణలీలా తరంగిణీ' ఈ హరికథా స్వరూపానికి చెందినవే, అయితే ఈ రెండిటినీ హరికథలు అని ఎవరును వ్యవహరించటం లేదు. భక్త బృందగానంలో అభినయ నృత్యాలలో, పాటకచ్చేరీల చివరిభాగంలో ఇవి చోటు చేసుకొన్నాయి. లీలా తరంగిణి గేయాలు ఆరభట్ వృత్తితో, గీత గోవిందంలోని గేయాలు కైశికీవృత్తితోను నడిచాయి. తరంగిణిలోని గేయరచన తెలుగుకవిత్వపు ఛందస్సును అనుసరించిన యతిప్రాసలతో ఉంటుంది. గీత గోవిందంలోని అష్టపదులు పద్ధడి ఛందస్సుతో అంత్యప్రాస నియమంతో ఉంటాయి. తరంగిణీ, వ్యాస భాగవత దశమ స్కంధాన్ని అనుసరించి కృష్ణ జననం మొదలు రుక్మిణీ కల్యాణం వరకు గల సన్నివేశాలతో కూడి ఉంటుంది. దీనిలో పాత్ర ప్రావేశికధ్రువ (దరువు) కథను నడిపే సూత్రధారుని వాక్యములు, ధ్రువలు, సంభాషణ ధ్రువలు ఉండి కూచిపూడి యక్షగాన ప్రదర్శనకు అనువయిన పద్ధతి ఉంటుంది. దీని ప్రదర్శనలో బహుపాత్రల అవశ్యకత ఉన్నది. గీత గోవిందంలో రాధాకృష్ణులు. ఒక సఖి మూడు పాత్రలతో కథ నడిచిపోయింది. కృష్ణలీలాతరంగిణిలో జ్ఞాన భక్తులతోడి అద్వైతస్థితి, ప్రతిపాదింప బడుతుంది. గీత గోవిందం శృంగార రసపూరితం. గీత గోవిందం జయదేవుని స్వకపోల కల్పితం అయిన మహాకావ్యం. కవిగా జయదేవునిది పై చెయ్యి అనక తప్పదు, హరికథకులు సంస్కృత భాషలో హరికథ చెప్పగలిగి చెప్పదలచితే పై రెండిటిని దీని పద్ధతిలో మలచుకోవచ్చును. నే నిచ్చినది పై ప్రబంధముల సూక్ష్మ వివరణము మాత్రమే. ఇదే విధంగా త్యాగయ్యగారి నౌకాచరితము, ప్రహ్లాద భక్తి విజయము. గేయ నాటికలు అని పరిశోధకులు అన్నా హరికథా రూపం వాటికి దిద్దవచ్చు, ఈ రెండు తెలుగువి.

కృష్ణలీలా తరంగిణీ, గీత గోవిందం, తరువాత సంస్కృత భాషలో అటువంటివి స్వాతి తిరునాళ్ రచించిన కుచేలోపాఖ్యానం. అజామిళోపాఖ్యానం ఉన్నాయి. గీత శంకరం అని ఒకటి వున్నట్లు విన్నాను.

ప్రస్తుతకాలానికి వస్తే నారాయణదాసుగారి "హరి కథామృతం" సంస్కృత హరికథ. ఇది దాసుగారి సంస్కృత భాషా పాండిత్యానికి నికషోపలం అయిన రసభరిత హరికథాకావ్యం. కృష్ణ జననాది రుక్మిణీ కల్యాణ పర్యంతకథ. ఇది రచించిన ఉద్దేశ్యమే హరికథగా చెప్పటకు కనుక దానికి పర్వవిధములా తగిఉన్నది. ఇది ఏకోణంలో చూచినా పెద్ద ఎత్తున ఉంటుంది. నే నొకపర్యాయం నారాయణ దాసుగారి ఉత్సవాలలో నేతిలక్ష్మి నారాయణగారి కోరికమేరకు శ్లోకాలు పాటలు హరికథామృతంలోనివి తీసుకొని తెలుగులో కథాప్రవచనం చేశాను. ఇది తక్కిన హరికథలకు అందుబాటు లోనికి రాదు అంటే క్షంతవ్యుడను. అయితే ఇది కావ్యంగా శోభిల్లటానికి ఎప్పుడును అభ్యంతరం ఉండదు.

తరువాత మా నాయనగారు ఊరికే విలాసంగా 'మోహినీరుక్మాంగదం' అనే పేరుతో సంస్కృత హరికథ రచించారు.

ఇక స్వవిషయానికి రావలసి వచ్చినది. సుమారు 3 సంవత్సరాల క్రింద కపిలేశ్వరపురం దొరవారు మహారాజశ్రీ ఎస్.బి.పి.బి.కె. సత్యనారాయణరావు గారు (కపిలేశ్వరపురం సర్వారాయ హరికథా పాఠశాలా సంస్థాపకులు) తమ పాఠశాలలో తెలుగు హరికథకురాలుగా ఉత్తీర్ణురాలయిన కుమారి డి. ఉమామహేశ్వరి చేత సంస్కృతభాషలో హరికథలు చెప్పించవలెనని ఉద్దేశ్యంతో, ఉజ్జయినీ కాళిదాస పీఠంలో కాళిదాస కావ్యాలను సంస్కృత హరికథగా చెప్పితే మంచిదని "మాలవికాగ్నిమిత్రం" రచరించమని నన్ను కోరినారు. నేను అంతకుముందు తెలుగుతోబాటు కొన్ని సంస్కృతకావ్యాలు, ఒక నాటకం కొన్ని కృతులు తెలుగులో రెండు మూడు హరికథలు రచించి ఉన్నాను. శ్రీ దొరవారి అజ్ఞమేరకు నేను మాలవికాగ్ని మిత్రం రచించి ఇచ్చాను. వారు చెప్పిన తరువాత, అధమ పక్షం నేను రచించి యివ్వటానికి 3 నెలలయినా పడుతుంది. అని ఏప్రియల్‌లో వారు నాకు పురమాయించారు. ఉజ్జయినిలో ఉత్సవాలు నవంబరులో నేను వారికి 5 రోజులలోనే రచించి ఇచ్చాను. శ్రీ దొరవారు అశ్చర్యానందాలకు లోనైనారు. ఇది నా సంస్కృత హరికథా రచనకు అవతరణిక.

నేను మాలవికాగ్ని మిత్రం రచించటానికి ముందు ఒక సంఘటన జరిగింది. 1983 ప్రాంతంలో పొడూరు వాస్తవ్యులు శ్రీ రాంపల్లి శ్రీరామచంద్రమూర్తిగారు తెలుగు పండితులుగా రిటైరయి కపిలేశ్వరపురం హరికథాపాఠశాలలో ఒకరి శెలవలో సంస్కృతో పాధ్యాయులుగా చేరారు. వీరికి సంస్కృతంతో కొంత పరిచయం ఉన్నది. సంగీతంతో ఎట్టి పరిచయమును లేదు. ఆ సమయంలో శ్రీ సత్యనారాయణరావుగారు సంస్కృత హరికథను ఎవరిచేతనైనా రచింపజేసే అభిప్రాయంలో ఉన్నారు. కాని ఎవరు దీనికి సమర్థులు? అనే ఆలోచనలో ఉన్నారు. అప్పుడు శ్రీరామచంద్ర మూర్తి గారు తాము రచిస్తామని దొరవారికి చెప్పి నాదగ్గరకు వచ్చారు. చివరకు ఏమయితేనేమి శ్రీరామచంద్ర మూర్తిగారు రచయితగా నేను కించిత్ కించిత్ పరిష్కర్తగా, సలహాదారుగా, అభయప్రదాతగా కాళిదాస కుమారసంభవం సంస్కృత హరికథగా బయటకు వచ్చింది. అయితే నా పరిష్కారాలు శ్రీరామమూర్తి గారి శైలిలోనే జరిగినవి.

కాని నేను గుహలోనే ఉండిపోయాను. నేను పరిష్కరించిన గేయాలకు ఫణితిని కూర్చి స్వరలిపి కూర్చి కూడా పంపించాను. కాని ఆ పాఠశాల సంగీత శాఖకు అది చేరలేదు. చివరకు ఎట్లో అది ఉమామహేశ్వరి కూర్పించుకొని, కూర్చుకుని ఉజ్జయినిలో కథాగానం చేసింది. లోగడ గానకళలో కుమారసంభవం దీక్షితదాసుగారి రచనగా వ్రాయబడి వున్నది. అది సరికాదు. ఏమయినా శ్రీరామచంద్రమూర్తిగారిది. మాలవికాగ్ని మిత్రం నాది. మాలవికాగ్ని మిత్ర రచనకు ముందు శ్రీ సత్యనారాయణరావుగారికి నా విషయం తెలియదు. కొన్ని కారణాలచేత నేను కుమారసంభవ విషయం తెలియపరచవలసి వచ్చింది. అప్పుడు వారు నా విషయం తెలిసి మొదట మాలవికాగ్ని మిత్రం హరికథగా నాచేతవాయించటం జరిగింది. నా రచన బాగా వున్నదని నేను భావించాను. కాని "పండితులు మెచ్చువరకు నా

ప్రయోగమును సాధువని తలచను" అనే కాళిదాస సూక్తిని బట్టి కపిలేశ్వరపురంలో ఉన్న పండితుల సమక్షంలో మాలవికాగ్ని మిత్రం నేను వినిపించాలి అని కోరాను. శ్రీ దొరవారు దానికి తగిన ఏర్పాటు చేశారు. బ్రహ్మశ్రీ తంగిరాల బాలగంగాధర శర్మగారు, వెంపరాల పరబ్రహ్మశాస్త్రిగారు, బి. కృష్ణమూర్తిగారు విని చాల ఆనందించారు. విశేషించి బాల గంగాధరశర్మ గారు కాణాదపాణినీ యాది బహుశాస్త్రములయందు పండితులు సహృదయులును.

వీరు శ్రీ దొరవారి వేదపాఠశాలకు కులపతులు, వైదికాధికారులు. వీరి పరిచయము నాకు చాల ఆనందం కలిగించినది. శ్రీ దొరవారు పారితోషికము ఎంత అని శెక్రటరీ ద్వారా నన్ను ప్రశ్నించిరి. నాకు తెలియదు అని అన్నాను. వారే ఆలోచించి, సగౌరవము, ఉచితము అయిన రీతిలో నన్ను సత్కరించారు. తరువాత ఆ కథను ఉజ్జయినిలో ప్రదర్శింపబోయే ముందు దొరవారు నన్ను హైదరాబాదు పిలిపించి ఉమామహేశ్వరికి శిక్షణ ఇప్పించారు. ఫిడేలు మృదంగాలతో సహా ఈ శిక్షణ జరిగింది.

అంతకు ముందు శాకుంతలం, శంకరాచార్య చరితం దీక్షితదాసుగారి చేత వ్రాయించారు. అవి కాలక్రమంలో వచ్చాయి. శిక్షణభారం దీక్షితదాసు గారు పెట్టుకోలేదు. శ్రీరామచంద్రమూర్తిగారు అసలే నిర్భరులు, తోచిన విధంగా ఉమామహేశ్వరే వాటిని కూర్చుకొన్న దనుకుంటాను. ఆ హరికథా పాఠశాల సంగీత శాఖవారి సహాయం ఉండవచ్చు కూడా. ఏది ఏమైనా శ్రీ దొరవారి ఆశయానుసారంగా ఉమామహేశ్వరి అసిధారావ్రతంగా సంస్కృత హరికథలు అభ్యాసం చేసి వాటిని పలుతావులలో చెప్పి కీర్తి ప్రతిష్టలు గడించటం చాల సంతోషకరము, నన్ను పట్టిన శ్రీ దొరవారి అనుగ్రహం నన్ను వదలలేదు. గతించిన రెండు సంవత్సరాలలో వారి ఆజ్ఞ మేరకు నేను కాళిదాస మేఘ సందేశం, వాల్మీకి రామాయణం అనుసరించి ఏడు రోజులకు సరిపడే రామాయణ కథలు, జయదేవ చరితం, రచించటం జరిగింది. ఉమామహేశ్వరి 1989 నవంబరులో ఉజ్జయినిలో, డిసెంబరులో మదరాసు సంగీత ఎకాడమీలోనూ "జయదేవ చరితం" చెప్పడం జరిగింది. రెండు చోట్లను పండితులు నా రచనా విధానాన్ని చాలా కొనియాడినట్లు శ్రీ దొరవారు తెలిపినారు. అంతేకాక మదరాసువారు వచ్చే సంవత్సరం నా చేతనే "త్యాగరాజ చరితం" సంస్కృతంలో వ్రాయించి చెప్పించాలని శ్రీ దొరవారికి సూచించటం. వారు నాకు చెప్పటం, నేను "త్యాగరాజ చరితం" 1990 ఫిబ్రవరి చివరి వారంలో సంస్కృతంలో రచించి సిద్ధం చెయ్యటం కూడా జరిగింది. ఏతావతా నేను ఇప్పటికి పదకొండు సంస్కృత హరికథలు చేసినట్లు, ఎప్పటికప్పుడు శ్రీ దొరవారు నా నుండి ఋణవిముక్తులవుతూనే ఉన్నారు. ఈ హరికథలన్నిటికీ (త్యాగరాజ చరితం తప్ప) నేను ఉమామహేశ్వరికి పాటలు పాడి శిక్షణ ఇవ్వడం వాక్యాలు తగిన ఉచ్చారణాదులతో అనిపించడం, పాటలు టేపు రికార్డు చేసి ఇవ్వడం జరిగాయి. తగిన శ్రద్ధాభక్తులతో ఉమామహేశ్వరి వాటిని అభ్యసించినది. అభ్యసిస్తున్నది. నన్ను చాలామంది ఒక ప్రశ్నవేస్తూ ఉంటారు. "ఆచార్యులుగారూ! మీకు గాత్రపాటలోనూ, ఫిడెలు వాద్యంలోనూ పేరెన్నికగన్న శిష్యవర్గం ఉన్నది. సంస్కృతంలోనూ, హరికథా కథనంలోనూ శిష్యులున్నారా?" అని నేను నిన్న మొన్నటివరకూ లేరు అని చెప్పవలసివచ్చినది. నాకు ఉమామహేశ్వరి వలన ఆలోటు తీరినదని భావిస్తున్నాను. ఉమామహేశ్వరి నిజానికి హరికథలో కపిలేశ్వరపురం సర్వారాయ హరికథా పాఠశాలలోని హరికథాధ్యాపకులవలన శిక్షణ పొంది ఉత్తీర్ణురాలయినది. కాని సంస్కృత హరికథా ప్రచారం తలపెట్టిన శ్రీ సత్యనారాయణ రావు గారి వలన నాయందు గురుభావం కలిగిన ఉమామహేశ్వరి వలన నా ఆశయసిద్ధి తలవని తలంపుగా చేకూరినది. ఎంత వారికయినా "గురు లేక ఎటువంటి గుణికి తెలియబోదు" అనికదా త్యాగరాజ సూక్తి. ఇక్కడ ఒక విషయం చెప్పవలసి ఉన్నది. 1989 డిసెంబరులో మదరాసు మ్యూజిక్ ఎకాడమీలో నేను రచించిన సంస్కృత రామాయణం నుంచి కొన్ని గేయ ఘట్టాలు వినిపించాలని కుతూహలంతో నేను వారికి వ్రాశాను. ఇట్టిది నేను ఎన్నడూ చేయనిది. ఎకాడమీవారు నా Application చెత్తబుట్టలో వేశారు. నాకు సమాధానం కూడా వ్రాయలేదు. తలవని తలంపుగా నేను రచించిన "జయదేవ చరితం"ను ఉమామహేవ్వరి ద్వారా వారు వినవలసి వచ్చినది. నాకూ ఆనందంగానే వున్నది.

కర్మం చాలక కాళిదాసు వచ్చి నా కావ్యం వినండి అని, వాల్మీకి వచ్చి నా రామాయణం వినండి అని, త్యాగరాజస్వామి వచ్చి నా గానం వినండి అని అంటే ఈ సమాజంలో తిరస్కరింపబడుదురేమో? కాని నా కొక సంతోషం ఉన్నది. అలనాడు నన్నయాదులకు తాంబూల మిచ్చి రాజరాజనరేంద్రులు గ్రంథములు రచించినపుడు అనిరి. శ్రీ సత్యనారాయణ రావు గారి వలన నాకు అట్టిస్థితి కొంతవరకు ఏర్పడినది.

దీనిలో అనేకానుభవాలు. నా సంస్కృత హరికథా రచనను పండితులు విని ఏ మందురో అని తలచి ఒక చోట ఒక సమావేశం ఏర్పాటు చేశాను. అందులో సంగీత విద్వాంసులున్నారు, సంస్కృత పండితులున్నారు, ప్రత్యేకించి ఆ కార్యకర్తలు ఒక పండితుని తీసుకొని వచ్చారు. తరువాత కార్యకర్తలు నా ప్రవచనాన్ని గూర్చి ఆయనను నాలుగు మాటలు మాట్లాడమన్నారు. ఆయన సంస్కృతంలో పాపం ఏవో ఇతరములు మాట్లాడి విరమించారు. కనుక సంస్కృతం వచ్చినా వారు చదువుకొన్న వాక్యాలు కాక వేరే చిన్న వాక్యం కూడా అర్థంకాని కొందరుంటారు అని తెలిసిన విషయం మరొకసారి ధ్రువం అయింది. ఆ సభలో సమావేశం అయిన సంగీత విద్వాంసులు మాత్రం రసాన్ని అనుభవించారు. పెక్కుమంది పండితులు ఆనందపడిన వేరుతావులు కూడా కలవు. కొవ్వూరు సంస్కృత కళాశాలలో నేను రచించిన సుందరకాండనుంచి ఒక ఘట్టాన్ని సంస్కృతంలోనే రెండు గంటలు కథాకాలక్షేపం చేశాను. కథా కథన వాక్యాలు వల్లన చేయటం పెట్టుకోలేదు. అప్పటికప్పుడే వాక్య కల్పనలు చేశాను. భాషాపాండిత్యం లేకపోతే వల్లెవేసి కంఠస్థం చేసి వప్పజెప్పి రాక తప్పదు. కొవ్వూరులో పండితులే కనుక శ్రోతలు ఆవర్జితులయ్యారు. విజయవాడలో ఒక గానసభవారు ఉమా

మహేశ్వరిచే "కుమార సంభవం" చెప్పించారు. శ్రోతలలో కీ॥శ॥ పాటిబండ సుందరరావుగారు నేను మాత్రమే పండితులం. సుందరరావుగారు సంస్కృత భాషలో కథ చెప్పే ప్రయత్నమే చాలా మెచ్చతగినది. అని సభలో మాట్లాడినారు. కొంతమంది మాకు తెలియలేదన్నారు. కొంతమంది తెలిసినట్లు నటించారు. అయితే దీనికి గీటురాయి ఎక్కడ? అంటే భాషాపరంగా ఉజ్జయిని, మన సంగీతపరంగా మదరాసు. ఇందులోనూ నాకు విప్పలేని ముడి ఉంది. ఏమంటే ఇంకొకరి కుమార సంభవము బాగా వుందన్నారు. నా "జయదేవ చరితము బాగా వుందన్నారు. ఏది ఏమైనా శ్రీ సత్యనారాయణరావుగారి పవిత్రమైన ఆశయం నెరవేరుతూనే వున్నది.

ఇక నా రచనలను గురించి కొంచెం.

మాలవికాగ్ని మిత్రం నా సంస్కృత హరికథలలో ప్రథమరచన. మేఘ సందేశం రెండవ రచన.

మొదటిదానిలో ఆసాంతం కథ అంతా నడపాలి. పాత్రలు, వైవిధ్యాన్ని చూచుకుంటూ తదుచితంగా పాటలూ, మాటలూ నడపాలి. పాటకు మంచి సంగీత సాహిత్యాల ఎత్తుగడ స్ఫురించాలి. నా అన్ని రచనలలోను దైవానుగ్రహంవల్ల ఆ బిగువు కుదిరింది. ఇక మేఘ సందేశం విరహార్తుడైన ఒక యక్షుడే పాత్ర. మేఘుడు శ్రోత. దానికి తగిన పద్ధతిలో అదీ కుదిరింది. ఏ కథ అయినా గంటన్నరకు తగ్గకుండా రెండు గంటలకు మించకుండా ఆసాంతం, సజీవంగా, రసభరితంగానూ వుండాలి. ఇది నా ఆదర్శం ఒకవేళ భాష తెలియని వాళ్ళకయినా పాటల అపాత మాధుర్యాన్ని పాటించాను. ప్రతి కథకు ప్రార్థనాదులు, ప్రస్తావగేయం, దానిలో కొద్దిగా నా విషయం వుంటుంది. తోహరాలతో కలిపి సుమారు ఇరువది పాటలు, పదునైదు శ్లోకములు వుంటవి. కాళిదాస, వాల్మీకుల మూలంలో వారి శ్లోకములే కథలో ప్రసక్తములు చేశాను. ప్రస్తావం మాత్రం నేను రచించిన శ్లోకములే. మన ఆంధ్ర హరికథలలో తోహరాలే వుంటాయి. నేను ప్రయాగ సంగమేశ్వర శాస్త్రిగారి కథావిధానంలో వున్న "పంచపదులు" అనే ఒక గేయ ఫణితిని కూడా ప్రవేశ పెట్టాను. వాటికి సంగమేశ్వర శాస్త్రిగారు వేసే తాళపద్ధతిని కూడా ఉమామహేశ్వరికి చెప్పాను. గేయ రచనలలో నేను యతిప్రాసాంత్య ప్రాసాది నియమములు పాటించుకుంటూ, నియమం కోసం రమ్యత చెడకుండా, ధార కుంటుపడకుండా రసభావౌచిత్యములు చూచుకుంటూ రచించాను. కవిత్వం "భోజనం దేహి రాజేంద్ర" అన్నట్లుండకూడదు. "మాహిషంచ శరచ్చంద్ర చంద్రికాధవళం దధి"వలె నుండాలి. అని నా ఆదర్శం ఇకపోతే వాక్యములు వినగానే అర్థం కావాలి. అని శ్రీ బాలగంగాధర శర్మగారి సలహా, ఆ పద్ధతిలో వాక్యరచన కొంత పేలవం అవుతుంది. నిజమే, పాట సహకార వాద్యాల వల్ల కొంత స్పష్టంగా వినబడకుండానే వెళ్లిపోతుంది.వాక్యం పలికేవాళ్లకు తేలికగా వుండాలి. వినే శ్రోతలకు కూడా వెంటనే అవగాహన కావాలి. కాని నా వాక్యానికి ఈ స్వభావం కొంచెం తక్కువ. ఇది నా అసామర్థ్యంకాదు. సంస్కృత వాక్య రచనలో దండాన్వయం వలెకాక పదముల పౌర్వాపర్యంలో ఒక అందం వున్నది. అటువంటి వాక్యరచన నా కిష్టం. ఇంకా "పశ్యతి స్త్రీః" అనిన దానికి ఏ అర్థమో "విలోకయతి సుందరీ" అన్నా అదే అర్థం. మొదటిది సాధారణంగా వుంటుంది. రెండవది రమ్యంగా వుంటుంది. వెంటనే ఎదటివానికి స్ఫురించకపోయినా రెండవ దానివంటి వాక్యపద్ధతి మీద నాకు మమకారం. ఒక అహంకారం కూడా వుంది. మొదటి తరగతి వాక్యం ఎవడయినా వ్రాయవచ్చును నేనే వ్రాయాలా?" అని. ఏది ఏమైతేనేమి నేను కొంత దిగి మరీ వాక్యం పేలవం కాకుండా, విస్తృతం కాకుండా చూచుకుంటూ రచించాను. శ్రీ బాలగంగాధర శర్మగారి ఉద్దేశ్యం కూడా పేలవంగా ఉండాలనికాదు. నేను ఒక సౌకర్యం కలిగించాను. విసంధిగా సంస్కృత వాక్యాలను ఎడమవైపు పేజీమీద వ్రాసి సరిగా అదే పదానికి సరియైన సూటిలో తెలుగు అర్థం కుడివైపు పేజీ మీద వ్రాశాను. దీనివలన అభ్యాసకులకు అవగాహనా కలుగుతుంది. శ్రమ తగ్గుతుంది. ఈ పని చేసినది నేనొక్కడినే. దీనివలన అభ్యాసకులకు సంస్కృత భాషా పరిచయం కూడా కలుగుతుంది. ఈ విషయాలటుంచి నేను రచించిన కథలనుండి కొన్ని విషయాలను ఉదాహరిస్తాను.

రామాయణ కథా అవతారికలో శ్రీ ఎస్.బి.పి.బి.కె. సత్యనారాయణరావు గారిని గూర్చి చెప్పాచూ మధ్యలో -

శ్లో॥ మాం విజ్ఞాయ కథానిబంధనచణం గీర్వాణ వాణ్యామపి। ప్రత్యగ్ర ప్రతిభాన సుందరకథా నిర్మాణ ధర్మాత్మకం । సంగీత స్వరమాధురీ విలసితం విద్వన్మనోరంజనం । గైర్వాణ్యాం క్రియతాం ప్రబంధత తిరిత్యాదిష్టవాన్ స ప్రభుః ॥

**-: వాల్మీకి స్తుతి :-**

శ్లో॥ శ్రీరామనామ మకరంద నిషేవయా య
ద్వా గ్వైఖరీ మధురతాభరితా జనానాం
అంతః ప్రవిశ్య పరనిర్వృతి మాతనోతి
ప్రాచేతసాయ నమ ఉక్తి రథీయతేస్మై ॥

**- : పాదుకా పట్టాభిషేక కథా ప్రారంభమున రామస్తుతి : -**

శ్లో॥ మూర్ధాభిషేకే కతమో విశేషః
పాదాభిషేకేచ కియాన్ విశేషః
ఇతీవ మత్వాదృతపాదుకాభి
షేకం ప్రపద్యే పరమం పుమాంసం ॥

ఈ విధంగా రామాయణ కథలో కొన్ని శ్లోకాలు రచించటం జరిగింది. సముద్రం దాటగలనని హనుమంతుడు విజృంభించు పాట. దీనిలోని సొబగు తెలుస్తూనే ఉంటుంది.

**కల్యాణి - ఆది.**

ప॥ తరిష్యామి సా । గరం శృణుత వా ।
నరా ఇదానీం । పరాక్రమం మే గరుత్మంత
మను । కరోమి <u>తరసా</u> । స్మరామి పితృదం ।
బరం విహా<u>యసి</u> ॥

చ॥ ధరామపి సము । ద్ధరామి తూర్ణం ।
కరిష్యామి భూ । ధరాంశ్చ చూర్ణం
పరిభ్రమిష్యా । మి రత్న సానుం
పరౌజసాధి । క్కరోమి భానుం ॥

ఇంకా కొన్ని చరణాలిట్లే ఉన్నాయి.

కవులు చేసిన వీరకృత్యమును వర్ణించు ఒక తోహరా. ఇందు యతి ప్రాసలు, అంత ప్రాసలు పాటించవలసిన నియమం ఉంది. మాత్రా నియమం ఉంది. ఇది భాషమీద, భావంమీదా బాగా అధికారం కలవాడే సమర్థంగా నిర్వహిస్తారు. మాత్రలు సరిపడినా కుంటు ఉండకూడదు.

-ః తోహరా ః -

చైత్య పాకారతోరణాదీన్ - జఘ్నుః కపయో వృకాన్-ని
పాత్య పురయామానుః పరిఖా - భ్రామయంతో విపక్షాన్
యుద్ధమందు తొలిచూపులో రాముడు
రావణునిట్లు నిలువరించుచున్నాడు. దీనికి ఆరభటీవృత్తి పాటింప బడినది.

-ః కేదారగౌళ - ఆది ః-

ప॥ తిష్ఠ తిష్ఠ దనుజాధమ! రే - పా
పిష్ఠ! క్షోదిష్ఠ! నేదిష్ఠ! మృత్యుదేవతాయాః ॥
అ॥ సుష్టు కపిషు దర్శితాం పరాక్రమ
నిష్ఠాం రమ్మయ మయి తవ ప్రేష్ఠాం ॥

ఈ పాటలు నేను వాల్మీకి పదములను తీసుకొని కూర్చలేదు. భావమును తీసుకొని కూర్చినవే.

ఇక "జయదేవ చరితం". ప్రార్థన శ్లోకం ఒకటి

శ్లో॥ శ్రీరాధికా ప్రణయ పంజర కీరరాజః
యోగీశ హృద్విమల నందన కల్పభూజః
లీలావశా ద్విధృతగోప కిశోరభావః
చిత్తే మమ స్థితి మియా త్పరవాసుదేవః ॥

జయదేవ కవి గీత గోవింద కథను మధ్యలో వుంచి ఆ మహాకవి పూర్వాపర చరిత్రను పూర్తిగా రచించటం జరిగింది. కథాగమనంలో సుమారు 15 శ్లోకాలు కూడా రచించాను. కవితా ప్రాగల్బం ఊరుకోనివ్వదు.

జయదేవుడు పద్మావతీ పాణిగ్రహణం చేశాడు. అంతవరకు మన్మథ వికారములేని అతని మనస్సున మన్మధుడు ప్రవేశించాడు. దానికి ఒక రమ్యోత్ప్రేక్ష చేశాను.

శ్లో॥ పద్మావతీ కరసరోజని పీడనేన
క్రుద్ధ స్సరోజవిశిఖ స్సహసా విరాసీత్
స్వీయే పకర్తు రపకర్తు మివాంతరంగే
కాలం నిరీక్ష్య జయదేవకవే ర్విశుద్ధే ॥

ఆ చరిత్రమునే ఒక సంస్కృత కావ్యముగా నిబంధిస్తే భావ శబలితములైన పెక్కు శ్లోకములు రచింపవచ్చును. హరికథా ప్రసక్తములుగా కొద్దిగానే రచించాను.

పతి రూపమున వాసుదేవుని దర్శించిన పద్మావతిని కొనియాడు జయదేవుని వాక్యము.

-ః ధన్యాసి - ఝంప ః-

ప॥ ధన్యాసి దయితే - త్వ । మన్యాదృశీ వాసి ॥
అ॥ ధన్యాసి శ్రీనంద । తనయ సం దర్శనాత్
ధన్యోహ మపిదేవి । తావక స్పర్శనాత్ ॥ధ॥
చ॥ ఔచిత్య రహితమితి । యదహం న లిఖితవాన్
స్వీచకారైతత్తే । గోచరో భగవాన్ ॥ధ॥

దీనికి తగిన మార్దవం దీని కున్నది. ఈ విధంగా రసభావౌచిత్యాములతో, సంగీత సాహిత్యాల సామరస్యంతో రచనలు సాగించాను. జయదేవుని చరిత్రను కథలో బింకం సడలని ఒక పద్ధతిలో సాగించాను. వార్ధక్యం చేత గంగా స్నానానికి వెళ్ళలేని జయదేవుని పెరటి బావిలో గంగ ప్రవేశించినది. దాని నిట్లూత్ప్రేక్షించాను.

శ్లో॥ సకల జనపునానాం గీత గోవింద గంగాం
విమలరస తరంగాం వాహయిత్వా స్వభారం
లఘయతి జయదేవే హార్దభావం వహన్తీ
తదుప సదనకూపం ప్రావిశ ద్యుప్రవన్తీ॥

పరిశుద్ధ జలతరంగములు (రాధాకృష్ణ శృంగార రసతరంగములు) గలిగి సమస్త జనులను పావనము జేయు గీత గోవిందమనెడి గంగను ప్రవహింపజేసి తన బరువును తగ్గించిన జయదేవుని యెడ ప్రేమతో అతని ఇంటి బావి యందు గంగ ప్రవేశించినదట. స్థాలీ పులాకన్యాయముగానే ివి ఉదాహరిస్తున్నాను.

దీనితో చివరకు నన్ను గురించి కొంత చెప్పుకొని దాని నిట్లు సమర్థించుకున్నాను.

శ్లో॥ "వాణీం కాణభుజిం" ఇతి ప్రభృతిభిః ప్రజ్ఞావబోధిః స్వయం
వ్యాఖ్యాను స్వనిరూపణే కృతధియః శ్రీమల్లి నాథాదయః
స్తూయంతే నతునాద్రియంత ఇతి మత్వాZZత్మస్థితిం కిం చన
వ్యాచక్షాన మముం గుణై కరసికాః మాం క్షన్తు మభ్యర్థయే ॥

ఇవి జయదేవ చరితంలోని సూక్ష్మములు. ఇక త్యాగరాజ చరితంలోకి వెడదాము.

ప్రస్తావగేయం

-ః ఖరహరప్రియ = ఆది ః-

ప॥ త్యాగరాజ చరితం - శ్రూయతాం
అంజసా శ్రుతిహితం - విపశ్చితాం ॥
అ॥ అగమాదినుత గాంధర్వకళా
యోగసహిత భక్తియోగ మహితం ॥

చ॥ వ్యాసోనైగమ చర్చయా
వాల్మీకి ర్మృదుకవితయా - కమ
లాసనో బ్రహ్మవిద్యయా - గానో
పాసనయా నారద ఇతి విశ్రుత ॥త్యాగ॥

ఇంకొక చరణం ఉంది. త్యాగరాజ బాల్యము వర్ణించు శ్లోకం.

శ్లో॥ పితా యదా దేవగృహం ప్రవిశ్య ।
పూజావిధం ప్రారభతే తదానీం ।
తత్రోపవిష్ట స్తదవే క్షమాణః
రోమాంచతి ధ్యాయతి నిర్వృణోతి ॥

-: త్యాగరాజాదర్శము :-

శ్లో॥ యశో ధనం రాజసభా ప్రవేశః
ఆలాపనం శ్రోతృజనానుమోదః
ఏతే నమే తోషకరా అసర్వ
రత్నవ్యయో మా భవతా తృణాయ ॥

ఇంకా నేను దీనిలో ఒక చమత్కారం చేశాను. త్యాగరాజ తెలుగు కృతులను అదే రాగంలో, అదే తాళంలో సంస్కృతీకరించాను. కాకపోతే ప్రాస స్థానంలో అవసరానుగుణంగా కొద్దిమార్పు ఉంటుంది. "నీభక్తి భాగ్యసుధా" అనే జయమనో హరికృతికి సంస్కృతీకరణం.

-: జయమనోహరి = రూపకం :-

ప॥ తవ భక్తి సుధాంబునిధౌ॥ప్లవతాం జన్మైవజన్మ ॥
అ॥ భువనస్య భరోన్వేషాం । దివిషదాం భూ - దివిషదామపి ॥
చ॥ అగమోక్త కర్మభిర్గ ॥ తాగతాది యాతనాః
రాగరసిక - త్యాగరాజ ॥ భాగదేయ - అప్రమేయ ॥తవ॥

ఇట్లే సుమారు 20 కృతులు సంస్కృతీకరింపడినవి.

"రామా నీయెడ ప్రేమరహితులకు" అనే ఖరహర ప్రియకృతికి సంస్కృత శ్లోకం.

శ్లో॥ రామః త్వదంఘ్రి ప్రణయే దరిద్రాః
కథం నుతే నామరసం (రుచిం) విదన్తి ।
స్త్రీ వేషధారీ పురుషోయది స్యాత్
సాధ్వీ చరిత్రం కథ మన్యసాధ్యం ॥

ఇటువంటి శ్లోకాలు సరళంగా నడవ వలసి వున్నది సాక్షాత్కారం వర్ణించే శ్లోకం దాని ఎత్తులో ఉండాలి.

-: మొదటి సాక్షాత్కారం వర్ణించు శ్లోకం :-

శ్లో॥ నీలజీమూత సచ్ఛాయం కాంచనాంబరశోభితం
మకుటాంగద మాణిక్య నీరాజిత దిగంతరం
శరచాపధరం నవ్యవనమాలా విరాజితం
చంద్రికాధవళస్మేర ప్రసన్నవదనాంబుజం
లక్ష్మణానుగతం షోడశాబ్దం లావణ్యసాగరం
శ్రీరామం కలయామాస త్యాగరాజ స్తదాముదా ॥

తక్కిన సాక్షాత్కారాల వర్ణన ఇంకొక విశిష్ట మార్గంలో నడిచింది. ఈ విధంగా స్థాలీపులాక న్యాయంగా నేను రచించినవాటి విమర్శ నేనే చేసుకొనవలసి వచ్చినది.

ఈ విధంగా నేను శుభభావనలు భావించి సంస్కృత హరికథలు రచించుటకు ప్రేరకులయిన మహారాజశ్రీ యస్.బి.పి.బి.కె. సత్యనారాయణరావు దొరవారికి నేను కృతజ్ఞుడను. నాయందు నిగూఢంగా ఉన్న శక్తి బయటపడుటకు వారు కారకులు గదా! చి॥ ఉమామహేశ్వరి సంస్కృత హరికథలు చెప్పాలి. దానికి రచయిత కావాలి. అది లేకపోతే ఇది లేదు. మణికి వలయం కావాలి. వలయానికి మణి కావాలి. మణి ఖచితం అయిన వలయాన్ని ధరించి భరించే హస్తం కావాలి. ఆ హస్తం శ్రీ దొరవారు, నేను 25 సంవత్సరాల క్రింద త్యాగరాజ నౌకాచరితాన్ని సంస్కృతీకరించి దానినే నేను చాలాచోట్ల హరికథగా చెప్పాను. (తెలుగులో) దాని విషయం తెలిసి కీ॥శే॥ డాక్టర్ రాఘవన్‌గారు (మదరాసు) నాకు వ్రాసి తెప్పించుకొని ఢిల్లీ సంస్కృత ఎకాడమీ వారి షాణ్మాసిక పత్రిక అయిన "సంస్కృత ప్రభ"లో 1970లో ప్రచురించినారు. రాఘవన్ గారు ఆ పత్రిక సంపాదక వర్గంలో ఒకరు. అయితే నౌకా చరితంలో నేను ఒక్కపాట తప్ప అన్ని త్యాగరాజ గేయాలను శ్లోకరూపంలోనే అనువదించాను. ఆ శ్లోకాలనే తాలబద్ధం చేసి పాడేవాడిని. రాగాలు కూడా మార్పే. రచించినవి అచ్చులోకి రావాలంటే అది ఒక పెద్ద వ్యధ. శ్రీ రాంపల్లి రామచంద్రమూర్తిగారు తమ ఏకైక అభిమాన పుత్రిక అయిన "కుమార సంభవం" సంస్కృత హరికథను రెండు సంవత్సరాల క్రింద తిరుమల తిరుపతివారి ద్రవ్యంతో దాదాపు ప్రప్రథమ సంస్కృత హరికథా రచయితగా అచ్చులోకి తెచ్చి వెలుగు చూపిరి. నాకు అట్టి ప్రయత్నం దుష్కరం. మీదుమిక్కిలి ఇప్పటికి నా రచనలు ఈ రూపంలో పదకొండు అయ్యాయి. ఇక అచ్చు దేనికి? సంస్కృతంలో హరికథలు చెప్పువారుండరు. "కాలోహ్యయం నిరవధిః" అనుకొన్నా నేను రచించిన పాటలు నేను శిక్షణ ఇవ్వవలసిన పరిస్థితిలో ఉన్నాయి. నా రచనలు సాధ్యమైనంత ఉదాత్తత జోడించి రచించినా, రెండు గంటల వ్యవధిలో కథగా పూర్తి ఆగుటకు అనువుగా రచించుటలో నాకు దైవ మిచ్చిన కవితా ప్రతిభకు ఇవి దర్పణములుకావు. ఇక తక్కిన వాటిని వేరే చెప్పనక్కరలేదు. ఇక తిరుమలవారిని అర్థిస్తే "మందః కవియశః ప్రార్థీ" అన్నట్లు అపహాస్యము పాలు కావలసివచ్చునేమో? (నా కా భయం లేదనుకోండి) కనుక నేనొక పనిచేశాను. సుమారు ఏడు సంవత్సరాల క్రింద నేను రచించిన "మృత సంజీవనం" అను సంస్కృత నాటకాన్ని అచ్చు వేయించుడని శ్రీ యస్.బి.పి.బి.కె. సత్యనారాయణ రావుగారిని 1990 జనవరిలో కోరితిని. వారు వెంటనే దయచేసి అంగీకరించిరి. నే నీ నాటి వరకు ఆ ప్రతిని శుద్ధ ప్రతిచేసి వారికి పంపలేకపోయితిని. ఈనాడు కాకాపోయినా రేపటి కది తథ్యము. ఒకవేళ నేను రచించిన సంస్కృత హరికథలు ఉత్తరోత్తరా అచ్చుకెక్కవలసివస్తే "కృష్ణలీలా తరంగిణి"

"గీత గోవిందం" ప్రబంధాల ఛాయలలో నిలువ వచ్చునని నే ననుకుంటాను. స్వాతి తిరునాళ్ ప్రబంధాలకు పైన ఉండవచ్చును. తదుపరి పండితులు ప్రమాణము.

(మార్చి, ఏప్రియల్ 90 గానకళ సంచికల నుండి పునర్ముద్రణం)

## ద్విభాషా హరికథ కళాకారుడు శంభయాచార్య

డాక్టర్ యల్లాప్రగడ మల్లికార్జున రావు

వినిమెచ్చి మనసిచ్చే మనిషుంటే కవిత్వం వెల్లువవుతుంది. సంగీతం సముద్రంలా ఉప్పొంగుతుంది. నృత్యాభినయం మహోత్తుంగ తరంగంలా మారి అపాంతం ఆనందంలో ముంచెత్తుతుంది. తమస్సు నుంచి ఉషస్సులోకి లోకాన్ని నడిపించే శక్తి కళలకు ఉంది. సర్వ కళల సమాహారమైన హరికథకు ఈ శక్తి మరింత ఎక్కువగా ఉందన్నది అందరూ అంగీకరించే విషయమే. కేవలం తెలుగు భాషలోనే కాక, హిందీ భాషలో కూడా రసవత్తరంగా హరికథా గానం చేస్తూ ప్రశంసలందుకుంటున్నారు. తుర్లపాటి శంభయాచార్య భారతీయ సంస్కృతికి ఆధ్యాత్మిక తత్వ ప్రచారానికి సామాజిక చైతన్యానికి తనదైన కలంతో, గళంతో ప్రజలలో రక్తి కట్టించే త్రిభాషా విద్యావేత్త, ద్విభాషా హరికథకుడు తుర్లపాటి శంభయాచార్య, గుంటూరు జిల్లా యడ్లపాడు మండలం గణేవుని వారి పాలెంలో శిల్పాగమ పండితుడైన రత్తయ్యాచార్య కనకమహాలక్ష్మిలకు జన్మించారు. చిన్నతనంలోనే విద్యతో పాటు కళలపై ఆసక్తి కూడా పెంచుకున్నారు. ప్రాథమిక విద్యాభ్యాసం తర్వాత తెనాలిలో కళాశాల విద్యను అభ్యసించి ఆంధ్ర, ఆంగ్ల, హిందీ భాషలలో పట్టభద్రుడైనారు. తాను ఆర్జించిన జ్ఞానాన్ని పదిమందికి పంచుతున్న శంభయ్యాచార్య హిందీ ఉపాధ్యాయుడుగా వృత్తి నిర్వహించి ఇటీవల పదవీ విరమణ చేశారు. కళలపై అభిలాషతో నాటకాలు వేయడం ప్రారంభించారు. గద్య, పద్య గేయాత్మకమైన ఒక కథను సంగీత, నృత్య, వాద్య సమ్మేళనం చేసి కథాకథనం చేయడాన్ని అలవరచుకున్నారు. ఈ ప్రక్రియకు హరికథా కళను సాధనంగా ఎంచుకున్నారు. జాతీయ సమైక్యత, సమతలను చాటి చెప్పాలనే లక్ష్యంతో హిందీ భాషలో కూడా హరికథలు చెప్పటం మొదలు పెట్టారు. రెండు భాషలలోనూ హరికథా గానం చేసి పండిత, పామరుల అందరినీ మెప్పించగలిగారు. ఈయన సులభశైలిలో షిరిడీ సాయిబాబా, వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర, రామాయణ, మహాభారత కథలు అనర్గళంగా గానం చేసి భారతదేశం అంతటా ప్రశంసలందుకున్నారు. తెలుగువారి సంస్కృతిని దేశం అంతటా చాటి చెప్పారు. తన విద్యా గురువులు కొమాండూరు వీర రాఘవాచార్యులు, బోయపాటి నాగేశ్వరరావు, డా॥ జి.వి. కృష్ణారావు, శార్వరి, బాలచంద్ర ఆప్టే, వేమూరు రాధాకృష్ణమూర్తి, హరికథా గురువు తెల్లాకుల వెంకటేశ్వర గుప్తా, తదితరుల ఆశీస్సులు తనను పెద్దవాడిని చేశాయంటున్నారు. ఆయన, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర రెడ్డి స్వగ్రామం లద్దగిరి ఆస్థానంలో రామదాసు ఉత్సవాల సందర్భంగా పలువురు విద్యావేత్తలు, ప్రముఖుల సమక్షంలో సువర్ణ హస్త కంకణ సన్మానం పొందారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా॥ సి. నారాయణరెడ్డి జాతీయ హిందీ మహాసభల సందర్భంగా గోవాలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, మాజీ స్పీకరు పిడతల రంగారెడ్డి, సినీనటులు ఎస్.వి. రంగారావు, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, నాట్యావధాని ధారా రామనాధశాస్త్రి తదితరుల చేత విశేష ప్రశంసలందుకున్నారు. క్విట్ ఇండియా, మహాత్మాగాంధీ చరిత్రను హరికథగా రూపొందించి హిందీ భాషలో గానం చేశారు.

కళలను పరి రక్షించుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉన్నదని సాహిత్య పరిజ్ఞానానికి, సంగీతాన్ని జోడించి నాట్య, నటనారీతుల సమ్మేళనంతో చెప్పే హరికథ అంతరించి పోకుండా కాపాడుకోవాలని ఆయన అంటారు.

దక్షిణ భారత హిందీ ప్రచార సభలో రాష్ట్ర భాష ప్రవీణ ప్రచారక్ పట్టా పొందిన ఈయన అలహాబాద్‌లో సాహిత్యరత్న బిరుదు పొందారు. హైదరాబాద్, చిత్తూరు, వినుకొండ తదితరచోట్ల హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేసి ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఆంధ్రదేశంలోని ప్రముఖ దేవస్థానాలలో రేడియో, టీ.వీ.లలో పలుమార్లు హరికథలు చెప్పి ప్రశంసలందు కున్నారు. 'సౌందరనందం' మహాకావ్యం ఆధారంగా భగవాన్ బుద్ధ హరికథను తయారుచేసి, గానం చేసి కరుణ శ్రీ వంటి ప్రముఖుల అభినందనలు అందుకున్నారు. ప్రతి కళకు ఒక స్వయం ప్రతిపత్తి, స్వరూప ప్రతిపత్తి, స్వరూప స్వభావాలు ఉంటాయని వాటిని ఆరాధనా భావంతో అభ్యసించి ప్రచారం చేయటం కళాకారుల ధర్మం అని ఆయన అంటున్నారు. హరికథ అంటే అతుకుల బొంతగా రూపొందించి తాత్కాలిక లాభాన్ని పొందే కళా సాధనంగా వాడుకోవడం మంచిది కాదంటున్నారాయన.

తెలుగులో హరికథ చెప్పటం అంటే కొంత సులువుగా ఉంటుందని, హిందీలో సూరదాస్, కబీర్ వంటి మహానుభావుల రచనలన్నింటినీ క్షుణ్ణంగా చదివి ఉంటేకానీ కథ రక్తి కట్టించలేమని ఆయన అన్నారు. హరికథ ద్వారా సమాజంలో ఉండే చెడును పోగొట్టి అందరినీ మంచి మార్గంలో నడిపించటానికి కృషి చేయవచ్చని ఆయన అంటున్నారు. ప్రేక్షకుడి మనసుకు సూటిగా హత్తుకుని సందేశాన్ని ఇవ్వగల శక్తి హరికథకు ఉందని శంభయాచార్య అంటున్నారు. ఈ కళా ప్రక్రియకు ప్రజాదరణ తగ్గకుండా చూస్తూ కళను బ్రతికించాలన్నదే తన లక్ష్యంన్నారు. విశ్వమానవ సమైక్యతను చాటి చెప్పే విధంగా హరికథ చెప్పినందుకు విశ్వగురు పీఠాధిపతి విశ్వయోగి విశ్వంజీ 'విశ్వ సంకీర్తనా చార్య' బిరుదుతో ఆయనను సత్కరించారు.

కేవలం తాను హిందీ, తెలుగు భాషలలో హరికథలు చెప్పటమే కాక తన తోటి కథకులను కళాకారులను ప్రోత్సహించి సత్కరించటం

కోసం ఒక కళాకారుణ్ణి తన పేరున ప్రతి సంవత్సరం ఘనంగా సత్కరిస్తున్నారు.

ఈయన హరికథా గానంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పే గ్రంథాలను కూడా రచిస్తున్నారు. ప్రస్తుతం నల్లపాడు హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసముంటున్నారు.

(కళా కౌముది నుంచి)

## వీణావాణి శ్రీవాణి విన్యాసాలు

"కుమారి ఎస్. శ్రీవాణి, వీణా ఆర్టిస్ట్, విశాఖపట్నం. ఇండో - శ్రీలంక యూత్ ఎక్ఛేంజ్ ప్రోగ్రామ్ - 2000 మ్యూజిక్ కొరకు (వీణ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంపిక చేసి స్పాన్సర్ చేసినది. ఈ ఇండో - శ్రీలంక యూత్ ఎక్ఛేంజ్ ప్రోగ్రామ్ - 2000 కొరకు భారతదేశం నుండి 15 మందిని ఎంపిక చేసినారు. ఈ ప్రోగ్రామ్‌ను ఇండియన్ ఫౌండేషన్ ఫర్ గ్లోబల్ ఎడ్యుకేషన్, బెంగుళూరు వారు నిర్వహించారు.

శ్రీలంకలో యూత్ ఎక్ఛేంజ్ ప్రోగ్రామ్ 14-02-2000 నుండి 25-02-2000 వరకు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీలంకలో టెలివిజన్ లైవ్‌కాస్ట్ (Live Programme) మరియు సిలోన్ బ్రాడ్ కాస్టింగ్ (శ్రీలంక రేడియో)లో వీణ కచేరీలు జరిగినవి.

కొలంబోలో నేషనల్ యూత్ సర్వీస్ కౌన్సిల్ లో మరియు కెండీ మ్యూజిక్ కాలేజీలో వీణ కచేరీలు జరిగినవి. ఇందుకు మృదంగ సహకారం కొరకు శ్రీ వై.పి.ఎస్. మధుబాబు గారిని ఎంపిక చేశారు.

ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు వీణ కొరకు 9,500/- రూపాయలును బహుకరించారు". మరియు ప్రభుత్వం వారు వీణను బహుకరించారు.

## చి॥ విద్య నాట్య వికాసం

ఇటీవల నాగపూర్‌లోని South Central Zone Cultural Centre వారు నిర్వహించిన Yuva Utsav లో కుమారి విద్య, కూచిపూడి విభాగంలో మొదటి స్థానం సంపాదించి, Merit Certificate పొందడం జరిగింది. ఈ కార్యక్రమం కర్ణాటకలోని బెలగాంలో జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వపు సాంస్కృతిక విభాగం, నిర్వహించిన పోటీల్లో (Hydrabadలో) పాల్గొని, కూచిపూడి విభాగంలో మొదటి స్థానం సంపాదించి, రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడానికి అర్హత సంపాదించడం జరిగింది. అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి కార్యక్రమంలో పాల్గొనవలసి ఉన్న పరీక్షల కారణంగా హాజరుకావడం జరగలేదు. మార్చినెలలో హైదరాబాద్‌లోని "కళాసాగర్" వారు నిర్వహించిన డాన్స్ ఫెస్టివల్‌లో ప్రదర్శన ఇచ్చి ప్రేక్షకుల, పాత్రికేయుల మెప్పు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణ తీర్థుల "కలయ యశోదే" అన్నమయ్య కీర్తన "వచ్చెను అలివేలు మంగ" ఊత్తుకాడు వెంకట సుబ్బయ్య "తిల్లానా" మున్నగునవి విజయవంతంగా ప్రదర్శించడం జరిగింది.

మే నెల 24వ తేదీన బొంబాయిలో 'సుర్ సింగార్' వారి యువ ఉత్సవంలో కుమారి విద్యను ఆహ్వానించారు.

## భద్రాచల రామదాసు కథాగాన సప్తాహము

హైదరాబాద్, కొత్తనల్లకొండ రామాలయములో శ్రీ కొణికి సత్యనారాయణరావు (కార్యదర్శి శ్రీరామ గానసభ) 15-3-2000 నుండి 21-3-2000 వరకు సప్తాహ దీక్షతో "భద్రాచల రామదాసు" కథాగాన సప్తాహము, నిర్వహించిరి. ఈ కార్యక్రమములో భద్రాది) క్షేత్రమహిమ; పురాణగాధలు దాశరధీ శతకమందలి 50 పద్యములు, రామదాసు కీర్తనలు 25 చరణములే, శ్రీరామనీనామమేమిరుచిరా మరియు సందర్భానుసారముగా, త్యాగరాజు, తూము నరసింహదాసు అన్నమాచార్య, నారాయణ తీర్థయతీంద్ర విరచిత తరంగములు, గానము చేయుచు, సుదీర్ఘ సంగీతోపన్యాసములు గావించిరి. ఇంకనూ భగవద్గీతలోని శ్లోకములు, కృష్ణ కర్ణామృత శ్లోకములు, పోతన భాగవత పద్యములు, రాగయుక్తముగా పాడి శ్రోతల నానందింపజేసిరి. ఈ వారం రోజులు శ్రోతలు అధిక సంఖ్యలో హాజరై, శ్రవణముచేసి, ప్రశంసించిరి. చివర రోజున ప్రవచన కార్యక్రమ నిర్వాహకులు శ్రీ సత్యనారాయణరావు దంపతులను నూతన వస్త్రములతో, పుష్పమాలలతో సత్కరించిరి.

## చదలవాడకు శ్రద్ధాంజలి

భీమవరం పట్నానికి చెందిన - సంగీత కుటుంబంలో పుట్టిన ప్రముఖ వయొలిన్ విద్వాంసులు శ్రీ చదలవాడ సత్యనారాయణ హైద్రాబాదులో కనుమూసారన్న వార్త స్థానిక సంగీత విద్వాంసులకు - సంగీత సభా నిర్వాహకులకు విచారాన్ని కల్గించింది.

శ్రీ సత్యనారాయణ భీమవరం వారు కావడం గర్వకారణం. సంగీత సరస్వతి పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారి శిష్యులుగా - ఎందరినో సంగీత విద్వాంసులుగా తీర్చి దిద్దిన కులపతిగా - త్యాగరాజ భక్త సభకు రెండు దశాబ్దాల కాలం ఆస్థాన విద్వాంసులుగా వ్యవహరించారని త్యాగరాజ భక్త సభ కార్యదర్శి శ్రీకారుమూరి వెంకటేశ్వరరావు 25-3-2000 ఉదయం 10 గంటలకు కిరాణా మర్చంట్ అసోసియేషన్ భవనంలో జరిగిన సంతాప సభలో శ్రీ సత్యనారాయణకు నివాళి సమర్పించారు.

ప్రముఖ గాయని కుసుమకుమారి శ్రీ సత్యనారాయణగారి కుమార్తె. ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీ ఎం. సత్యనారాయణ ప్రసంగిస్తూ - కళాకారుల కుటుంబంలో జన్మించి - కళాకారునిగా యెదిగి - ఎందరో సంగీత విద్వాంసులకు చక్కని వయొలిన్ సహకారమందించిన ప్రతిభావంతులని - వారి మరణం సంగీత లోకానికి ఆశనిపాతమని తమ సానుభూతిని ప్రకటించారు. ఈ సంతాపసభలో శ్రీ గన్నాబత్తుల పెదతాత, శ్రీమతి దుర్గాంబ భాగవతారిణి - శ్రీ కొచ్చర్ల రామకృష్ణ - శ్రీ వింజరపు రామకృష్ణ - శ్రీ కాపవరపు సుబ్బారావు - శ్రీ చంద్రా భట్ల రమణబాబు - శ్రీ చిటికల కుమారస్వామి - శ్రీ చెరుకువాడ వెంకట రామయ్య ప్రభృతులు పాల్గొని తమ నివాళి సర్పించారు.

## హే రామ్!

మన కందరికీ చిరపరిచితులు సహృదయులు గరిగిపాటి శ్రీరామ మూర్తి గారు స్వర్గస్థులైనారనే వార్తను మన గానకళలో చదివి నిర్ఘాంత పోయాను.

1983లో నేను రీసెర్చిలో చేరినప్పుడు 'త్యాగరాజశత వార్షికోత్సవ సంచిక' వారి వద్ద ఉన్నదనే విషయాన్ని ఎట్లాగో తెలుసుకొని "ఒకసారి ఆ పుస్తకాన్ని నాకు పోస్టు ద్వారా పంపించండి. చదివి భద్రంగా తిరిగిమీకు పంపుతాను అని ఉత్తరం వ్రాస్తే వారు నాకు తిరిగి సమాధానం వ్రాశారు. వీలు చూసుకొని మీరే మా రామచంద్రపురానికి రండి. మీ ఇష్టం వచ్చి నన్నినాళ్ల మా ఇంట్లో వుండండి. గౌరవంగా చూసుకొంటాం. నిదానంగా చదువుకొని కావలసింది వ్రాసుకోండి. అంతేగాని పుస్తకాన్ని ఎవరికైనా సరే! పంపను గాక పంపను. లోగడ ఎవరికో పంపాను. చాలా కాలం తర్వాత అది అబ్బిక బ్రాహ్మడి విస్తరిలాగా తిరిగి వచ్చింది. నిర్మొహమాటం, సూటిదనం, మాటకరకుదనం, మనసుమెత్తన - ఇవన్నీ అయనగారిలో మనకు స్ఫుటంగా కనబడుతూంటై.

శ్రమ పడకుండా వచ్చిన ఏ పైసానైనా ఆయన తీసుకొనే వాడు కాదు. నేనేదో వ్యాసాలు జిరాక్స్ కాపీల కోసం వారికి పైకం పంపితే అందులో కొంత మిగిలింది. దాన్ని నాకు తిరిగి పంపేవరకు నిద్ర పోలేదాయన.

'గానకళ'లో నా రచన ఏది వచ్చినా శ్రీరామమూర్తిగారు స్పందించే వారు. ప్రశంసలు, సవరణలు, సూచనలు చేస్తూనే ఉండేవారు. అదీ ఎంతో సున్నితంగా.

శ్రీ రామమూర్తి గారు మంచి కవి, రచయిత, విమర్శకుడు. సూక్ష్మదృష్టి గలవారు. తాను సత్యమనుకొన్న దాన్ని గట్టిగా చెప్పగలరు. విషయం తప్పు అనిపిస్తే ఎంతటి పెద్దలనైనా, ఎంతటి ప్రాచీనులనైనా సవరించటానికి వెనుకాడరు.

వారు వితరణ శీలి. ఉత్తమ కళాకారులనెంతో మందిని అప్యాయంగా పురస్కరించి సంతోషించే వారాయన. ఆ పురస్కారం వెనుక అయన హృదయంలో వున్న కళాభిమానం మనకు కనిపిస్తుంటుంది.

నా పట్ల ఎంతో అభిమానాన్ని ప్రదర్శించే శ్రీరామమూర్తిగారి నిర్యాణ వార్త నాకు చాలా బాధను కలిగించింది. వారి ఆత్మకు శాంతిని కలిగించవలసిందిగా భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

- డాక్టర్ పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి, నరసరావుపేట.

## ఆనందలహరి, హైదరాబాదు

వారు 4-3-2000 మహాశివరాత్రి నాడు తమ 12వ వార్షికోత్సవము సంస్థ కార్యదర్శి శ్రీమతి జోస్యుల కమలా సుబ్బారావు యింటి వద్ద వైభవోపేతముగ జరుపుకొనిరి. సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి కర్షకం రంగాచారి జ్యోతిని వెలిగించిరి. సంస్థ సహాయ కార్యదర్శి బి. సరోజినీదేవి స్వాగత వచనాలు పలికి సంస్థ ఉద్దేశము మరియు కార్యక్రమముల గురించి సూక్ష్మముగ వివరించిరి. అటు పిమ్మట సంగీత కార్యక్రమం శ్రీమతి కర్షకం రంగాచారి కచేరీ తరువాత లలిత స్వరావళి సంస్థ సభ్యులు శ్రీమతులు శశికళ, లక్ష్మి, మైధిలి, సరోజిని శ్రీరామగానసభ కార్యదర్శి శ్రీకొణికి సత్యనారాయణ రావు వారి సతీమణి శ్రీమతి కె.ఎస్.ఎల్. సరోజిని, రాగమంజూష సంస్థ సభ్యులు శ్రీమతులు రాజ్యలక్ష్మి, శాంత, రాజేశ్వరి, సరస్వతీ సంగీత పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. శ్రీనివాస శర్మ. వీరందరు భక్తి సంగీతం గానం చేసిరి. శ్రీమతులు డా॥రేణుకాదేవి డా॥ కుసుమకుమారి, లీల, సుధ, కె. శ్రీ లక్ష్మి సరోజిని, జె. కమలాసుబ్బారావు, బి. సరోజినీదేవి, సీతా మాలక్ష్మి వీరందరు భక్తి గీతాలు గానం చేసిరి.

ఈ సంగీత కార్యక్రమానికి వయొలిన్‌పై శ్రీమతులు పి. ప్రభావతి మరియు జె. కమలా సుబ్బారావు మృదంగంపై శ్రీ కె. సాయి శ్రీనివాస్, శ్రీ ఎస్. సోమయాజులు, చిరంజీవి పి. విజయకృష్ణ, హార్మోనియంపై శ్రీమతి బి. సరోజినీ దేవి సహకరించిరి. విజయవంతంగా కార్యక్రమం ముగిసింది.

## మాన బహుళ పంచమి

25-3-2000న "శ్రీ సరస్వతీ సంగీత విద్యాలయం" ఆధ్వర్యంలో జరుగగా పంచరత్న కీర్తనలు విద్యాలయ ప్రిన్సిపాల్ "స్వరనిధి" పోపూరి శ్రీనివాస శర్మ (ఈ బిరుదుని మార్చి నెల 18వ తేదీన సుందరయ్య కళా నిలయం, బాగ్ లింగంపల్లిలో బల్లెం వేణుమాధవ్ అర్ట్ థియేటర్స్ వారు ప్రదానం చేసారు). మరియు విద్యార్థినీ విద్యార్థులు కలసి గానం చేసారు. తరువాత తేజశ్విని; కావ్య, మధు త్యాగరాజ కృతులుగానం చేయగ నళిని వీణపై, ప్రకాష్ మృదంగంతో సహకరించారు. ముఖ్య అతిధి శ్రీ టి.కె.వి. రాఘవన్ మాట్లాడుతూ పంచరత్న కీర్తనలు వేదాల సారమని అభివర్ణించారు. ఈ కార్యక్రమంతో శ్రీ పి. శంకరశర్మ, శ్రీమతి కిరణ్మయి శ్రీనివాస్; వి. శ్రీనివాసమూర్తి; లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్లులో "శివానందగురు యువజన సంగీత నృత్యోత్సవాలు"

సద్గురు కె. శివానందమూర్తి (భీష్మ) గారి ఆశీస్సులతో వరంగల్లులో ఫిబ్రవరి 25 నుండి 29 తేదీవరకు ఐదురోజులపాటు యువజన సంగీత నృత్యోత్సవాలు పి.వి.యస్. శేషయ్య శాస్త్రి మరియు టి. గోపిచంద్ గార్ల అధ్వర్యంలో జరిగాయి.

మొదటి రోజు జరిగిన కర్ణాటక గాత్ర సంగీత కచేరిలో కుమారి పంతుల రమ (విశాఖపట్నం) "హంసనాదం" మరియు "మోహన' రాగాల్లో మధురమైన అలాపనలు "బంటురీతి కొలు" మరియు "ఎవరురా" అనే త్యాగరాజ కీర్తనలకు విస్తారమైన స్వరకల్పనలను చేసి 'సింధుభైరవి' రాగంలో 'రామచంద్రప్రభు' అనే స్వాతి తిరునాళ్ కీర్తనతో ముగించారు. రెండో రోజు డి. శ్రీనివాస్ (హైద్రాబాద్) గారు వీణ కచేరిలో 'గంభీరవాణి' రాగంలో 'సదా మదిం తలతు' అనే త్యాగరాజ కీర్తన 'కాఫీ' రాగంలో తానం మూడు తంత్రులపై ఒకేసారి వాయించు త్రిభిన్న పద్ధతిలో ప్రతిభావంతంగా వాయించగా వీరికి మృదంగంపై డి.ఎస్.అర్.మూర్తి (హైద్రాబాద్) సహకరించారు. తదనంతరం జరిగిన కర్ణాటక గాత్ర కచేరీలో కుమారి యం.వి.

నాగలక్ష్మి, నాటి రాగంలో 'పవనాత్మజా గచ్ఛ' అనే ముత్తుస్వామి, దీక్షితుల కీర్తన 'నీరోష్ట' రాగంలో 'రాజరాజరాధితే' అనే ముత్తయ్య భాగవతార్ కీర్తన (మధ్యమం మరియు పంచమ స్వరాలు రెండు వర్జంగా ఉండే అపూర్వ రాగం) దేశ్‌రాగంలో 'ఓ రఘువీరా' అనే కీర్తనలను రంజకంగా పాడారు. వీరికి వయులిన్‌పై యం.వి.యన్. ప్రసాద్ (హైద్రాబాద్) మృదంగంపై బి.వి.యన్. ప్రసాద్ (విజయవాడ) గారలు సహకరించారు.

మూడవ రోజు శ్రీమతి వి. అనురాధ (హైద్రాబాద్) వేణుగానం శ్రీమతి ఎ. యోషహిందుస్థాని గాత్ర కచేరీలు శ్రోతలను ఎంతగానో అలరించగా నాల్గవ రోజు ప్రాత కృష్ణమూర్తిగారు (విజయనగరం) తన కర్ణాటక గాత్ర కచేరీలో 'బేగడ' 'పూర్వీకళ్యాణి' రాగాల్లో ఆలాపనలు మరియు 'నీవేరా కుల ధనము' 'పరలోకసాధనము' అనే త్యాగరాజ కీర్తనలను పై రాగాల్లో సంప్రదాయ శైలిలో పాడారు.వీరికి వయులిన్‌పై శ్రీ పి. నందకుమార్ (గుంటూరు) మరియు మృదంగంపై శ్రీ యన్. కిరణ్ కుమార్ (విజయవాడ) సహకరించారు. తదనంతరం స్థానిక విద్వాంసురాలు కుమారి డి. వర్ధని తన గాత్ర కచేరీలో 39వ మేళకర్త 'నాగనందిని' రాగంలో 'సత్తలేనిదినము' అనే త్యాగరాజకీర్తన మరియు నగరంలోనే మొదటి సారిగా పంచనట పల్లవిని పాడి శ్రోతలను మెప్పించగా వీరికి వయులిన్‌పై శ్రీమతి బి.వి. దుర్గాభవాని (విజయవాడ) మరియు మృదంగంపై శ్రీ కె. సద్గురు చరణ్ ఘటంపై శ్రీ పుల్లేటికుర్తి వెంకటరమణమూర్తి సహకరించారు.

చివరి రోజు వి. దయాసాగర్ (మంథని) గారి హిందుస్థాని గాత్రకచేరి అనంతరం శ్రీ రాంప్రసాద్ మరియు రవికుమార్ (మల్లాది సోదరులు) గార్ల కర్ణాటక యుగళ గాత్ర కచేరి జరిగింది. "అరభి" రాగంలో "నాదసుధారసంబిలను" అనే త్యాగరాజ కీర్తనకు చక్కని స్వరకల్పన, "షణ్ముఖ ప్రియ" రాగంలో "పలు విచారములేల" "వలజి" రాగంలో "కందర్ప జనక" అనే అన్నమాచార్య కీర్తనలను మనోహరంగా గానం చేసి "రాగేశ్రీ" రాగంలోని లాల్‌గుడి జయరామన్ తిల్లాన తో ముగించారు.

గానకళ గౌరవ ప్రతినిధి - డా॥ వి. తిరుపతయ్య.

## తణుకులో 62వ త్యాగరాజస్వామి ఆరాధన సంగీతోత్సవములు

స్థానికి శ్రీరామకృష్ణ సేవా సమితిలో 24th ఫిబ్రవరి నుండి 1st మార్చి వరకూ సంగీతోత్సవములు స్త్రీల ఆధ్వర్యంలో వరుసగా రెండో సంవత్సరం కూడా జయప్రదంగా జరిగినవి.

ఫిబ్రవరి 24న కలైమామళి శ్రీమతి ఎం. చంద్రశేఖర్ ఫ్లూటు (చెన్నై కచ్చేరి ఆద్యంతం రసవత్తరంగా సాగింది. ఈమె ప్రఖ్యాత ఫ్లూటు విద్వాంసులు సిక్కిల్ సిస్టర్స్ కుమార్తె శ్రీమతి రాధావిశ్వనాథన్ కోడలు.

రీలిగౌళి వర్ణం సభను ఆదిలోనే రక్తికట్టించింది. బాగా ప్రాచుర్యంలో ఉన్న కృతులు వాయించడం శ్రోతలకెంతో ఆనందాన్ని కూర్చింది. అభేరిరాగ కృతి 'నగుమోము' కచ్చేరీకి హైలైట్. అందు స్వరకల్పనా ప్రతిభ అమోఘం. వైలెన్‌తో సహకరించిన శ్రీ ఎన్.హెచ్. భాస్కర్, మృదంగ సహకారమందించిన శ్రీ కె.ఎస్. శివకుమార్, ఘటంతో శ్రీ పుదుకోల్యటై ఎన్. రామచంద్రన్ గారలు కూడా పోటా పోటీగా వాయించి సభికులను అలరించారు.

25th న శ్రీమతి విజయలక్ష్మి సుబ్రహ్మణ్యం (చెన్నై) సాంప్రదాయమూ, లాలిత్యం నిండిన గాత్రంతో చక్కని సంగీతాన్నందించారు. కల్యాణి రాగాలాపన, విధి చాలసుఖమా కృతిపాడి నిరవల్, స్వరకల్పనలు ఎంతో మధురంగా గానం చేశారు. అంతకు ముందు చాలా కాలం తర్వాత చక్కని కాంభోజిరాగం వినిపించారు. ఎవరి మాట - కృతి శ్రోతల నెంతగానో అలరించింది. పరిణితి చెందిన కొమూండూరి కృష్ణమాచార్యులు గారి వైలెన్ సహకారం అద్భుతం సహకారమే అయినా, స్వరకల్పనలో, రాగ ప్రస్థారంలో వారి హాయి గొలిపే శైలి ప్రత్యేకంగా శ్రోతలను ఆకట్టుకుంది. చి॥ కోటిపల్లి రమేష్ మృదంగంతో, సుబ్బారావ్ (చెన్నై) ఘటంతో సహకారాన్నందించారు.

26న శ్రీమతి ఆలమూరి సుధరాణి గాత్ర కచ్చేరిలో తెనుగు తనం, శాస్త్రం, గాత్ర సౌలభ్యం, వీరి కచ్చేరీకి వన్నెతెచ్చినవి. రాగ ప్రస్థారంలోనూ, స్వరకల్పనలోనూ చక్కని ప్రతిభ చూపించారు. ముఖ్యంగా వీరి దురిత కాల ప్రయోగాలు చాలా రంజకత్వాన్ని కల్గచేశాయి. వీరికి శ్రీ కె. కృష్ణమాచార్యుల గారి వైలెన్ కె. రమేష్ మృదంగ సహకారం చక్కగా అమరినవి. చి॥ శ్రీనివాస గోపాలన్ (HYD) మోర్సింగ్ కచ్చేరి కి అదనపు హంగును కూర్చింది.

28న శ్రీమతి రాధా పద్మనాభన్ (HYD) గారి గాత్ర కచ్చేరి. శ్రీ గణనాధం భజామ్యహం-వినాయక ప్రార్థనతో మొదలై "నన్నువిడచి కదలకురా (రీతిగౌళ)" కృతి పాడారు. భక్తి యుక్తంగా త్యాగరాజ కృతులు, ఉత్సవ సంప్రదాయ కీర్తనలూ పాడారు. వీరికి చి॥ శ్రీనివానగోపాలన్ మృదంగం, శ్రీ కృష్ణమాచార్యులు వైలెన్ సహకారాన్నం దించారు. ఘటం శ్రీ సుబ్బారావ్ వాయించారు.

29న శ్రీ అయ్యగారి శ్యామసుందర్ (విజయవాడ) వీణా వాద్య కచ్చేరి జరిగింది. శ్రీ ఎం.ఎల్.ఎన్. రాజు మృదంగంతో శ్రీ హరిబాబు ఘటంలో సహకారాన్నందించారు. చాలా కాలం తర్వాత తణుకులో వీణ కచ్చేరి జరగడం అందర్నీ ఆనందపరచింది. అద్యంతం ఆహ్లాదపూరితంగా జరిగిన వీణా వాదన అందరికీ సంతృప్తినీ, సంతోషాన్ని కల్గించింది.

అంతకు ముందు తణుకు లయన్స్ క్లబ్ వారు శ్రీ శ్యామసుంథర్ గారి కీ వారి సతీమణి శ్రీమతి జయలక్ష్మి గారికీ సన్మానంచేసి శ్యామసుందర్ గారికి "వీణారాగనిధి" అనీ, శ్రీమతి జయలక్ష్మి గారికి - "వీణా నాదా మృత వర్షిణి" అనే బిరుదములతో సత్కరించారు.

చివరి రెండు రోజులూ అన్నమాచార్య సంకీర్తనం జరిగింది. టి.టి.డి.ఎ. ప్రాజెక్టు నుండి వచ్చిన శ్రీ బాలకృష్ణ ప్రసాద్ (29న) పాడిన రోజున జనం హాలుపట్టలేదు. ప్రజలలో అన్నమయ్య సంకీర్తనకు పండిత పామర భేదం లేకుండా ఎంతో అరాధన ఉంది. మరునటి రోజు శ్రీమతి జయంతి సావిత్రిగారు అన్నమయ్య సంకీర్తనలు గానంచేశారు. చివరగా కార్యదర్శి శ్రీమతి భమిడి కమలా దేవి వందన సమర్పణతో వారం రోజుల కార్యక్రమాలు ముగిసినవి.

## సాయి ముంగిట బాలకృష్ణ ప్రసాద్ గానం

1వ తేదీ శ్రీ బాలకృష్ణ ప్రసాద్ తణుకు సమీప గ్రామమైన పాలంగి శ్రీ షిర్డీశాయినాధుని దేవాలయంలో ఉదయం 7.30కు అన్నమయ్య సంకీర్తనం చేశారు. సూర్యోదయ సమయాన భక్తి గానం మనసును అలౌకిక స్థితికి చేర్చింది. దాదాపు గంటపైగా సాగిన గానం, అప్పటికప్పుడు పోగు బడిన భక్తులకు వీనుల విందై ఆనందాన్నిచ్చింది.

## సంగీత విద్వత్ సభ సభ్యునికి అవార్డు ప్రదానం

సంగీత విద్వత్ సభ కాకినాడ- కార్యవర్గ సభ్యులు డా॥ డి.వి. రాఘవరావు వృత్తి రీత్యా వ్యవశాయ శాస్త్రవేత్త. వీరు ప్రస్తుతం వ్యవసాయ పరిశోధన స్థానం, అంబాజీపేటలో కొబ్బరి మీద పరిశోధనలు జరుపుతున్నారు. వీరు ఉద్యానవన పంటలలో పరిశోధన విభాగంలో అనేక ఫలజాతులపై చేసిన ఉత్తమ పరిశోధనలకు గాను, ఇటీవల ఆం॥ప్ర॥ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు "ఉత్తమ వ్యవసాయ పరిశోధన శాస్త్ర వేత్త అవార్డు"ను 1999 సం॥గాను అందజేసారు. ఫిబ్రవరి 15వ తేదిన జరిగిన యూనివర్శిటీ స్నాతకోత్సవంలో, గవర్నర్ శ్రీ రంగరాజన్ నుండి యీ అవార్డును స్వీకరించారు.

గానకళ యాజమాన్యం డా॥ రాఘవరావును అభినందిస్తున్నది.

-సంపాదకుడు.

## ఇంజనీరింగు అమ్మాయి ఇంపైన నాట్యరవళి

జె.ఎన్.టి.యు. ఇంజనీరింగు కాలేజీ, కాకినాడ కాలేజీడే సెలిబ్రేషను 25-3-2000న మొదటి సంవత్సరం (ఎలక్ట్రికల్) విద్యార్ధిని కుమారి మంత్రి గ్రడ సాయి చైతన్య, అమె గురువు సుప్రసిద్ధ నాట్యచార్యుడు శ్రీ ఎస్. కృష్ణకుమార్ నిర్వహణలో 'శివాష్టకం' అనే అంశం అత్యంత రమణీయంగా నర్తించింది. హావ భావాలు, పదనర్తనం అందరినీ అలరించాయి. కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ॥ అజ్జరపు శ్రీరామారావు నర్తకిని ప్రశంసించగా, యూనివర్శిటి వైస్ చాన్సలరు ప్రొ॥ వెంకట్రావు రెడ్డి మెమొంటోను బహూకరించారు.

కుమారి సాయీ చైతన్య ప్రొ॥ మంత్రి ప్రగడ రామకృష్ణ ఎం.టెక్ అసోసియేట్ ప్రొఫెసర్ జి.ఐ.ఇ.టి రాజమండ్రి గారి కుమార్తె. తల్లి శ్రీమతి ఆదిలక్ష్మి (రాష్ట్ర భాషా ప్రవీణ).

## వాసా గోపీ నాథరావు ఆకాశవాణి, టి.వి. కచేరీలు

ఆంధ్రప్రాంత కేంద్రాలు రిలే చేసే ఆదివారం వుదయం 8.30 నుండి 9.30 సంగీత సభకు, 6-5-2000న టీవిలో సా॥ 5.30 నుండి 6.30 వరకు ప్రసారానికి రికార్డింగులు జరిగాయి.

## నెల్లూరులో బహుళ పంచమి

సద్గురు శ్రీ త్యాగరాజస్వామి వారి 37వ ఆరాధన 24-3-2000న షిర్డి సాయీబాబా మందిరంలో వైభవంగా జరిగింది. కళాకారులెందరో పాల్గొన్నారు. కన్వీనరు శ్రీ డి.వి. సురేష్ రావు (సంగీతజ్ఞులు)

## సంగీత స్రవంతి, కాకినాడ

నిర్వహణలో, సరస్వతీ గానసభ, కాకినాడ వారి సౌజన్యంతో 26-2-2000న శ్రీ ప్రఖ్యా అంజనేయ శాస్త్రి గాత్ర కచేరీకి శ్రీ యు. శ్రీహరి ప్రసాద్ వయొలిన్ శ్రీ పి. రవీంద్ర మృదంగంతో సహకరించారు. కచేరీ రసవత్తరంగా సాగింది.

## కాకినాడలో శ్రీ త్యాగరాజస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ

24-2-2000న రిజర్వ్ పోలీసు లైను ప్రక్కన కృష్ణమందిరమందు (అయ్యప్పస్వామి ఆలయం వద్ద) స్వామి వారి పాలరాతి విగ్రహం డా॥ కె. విశ్వనాధం, విజయకుమారి గారలు ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఉదయం 9గం॥ నుండి రాత్రి 9గం॥ వరకు స్వామి వారి కీర్తనల అఖండ గానం, సంగీత విదుషి శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి నిర్వహణలో జరిగింది. సమారాధన పెద్దఎత్తున చేసారు.

## శ్రీ సంగమేశ్వర సంగీత సమాఖ్య, పిఠాపురం

నిర్వహణలో 11-3-2000న శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీమతి అనూరాధా సురేష్ కృష్ణమూర్తి గాత్ర కచేరీ జరిగింది. ఈమె కె.వి. నారాయణ స్వామి గారి కుమార్తె, సంప్రదాయ సిద్ధమైన, భావయుక్తమైన వీరి గానానికి శ్రీ కొమాండూరి వెంకటకృష్ణ (శేషాద్రి గారి కుమారుడు, సమతుల్యమైన సహకారాన్నందించారు.

ఇంత చక్కని కచేరీని పిఠాపురం లాంటి చిన్న పట్టణంలో ఏర్పాటు చేసిన నిర్వాహకుల నభినందించవలసి వుంది.

## లయ వేదిక, విజయవాడ ఆవిర్భావం

6-4-2000న ప్రారంభింపబడింది. సభకు శ్రీ పెమ్మరాజు సూర్యరావు అధ్యక్షులు శ్రీ సి. రాఘవాచారి. ముఖ్య అతిధి, జ్యోతి ప్రజ్వలనం శ్రీ దండమూడి రామ్మోహనరావు, వక్తగా శ్రీ అయ్యగారి శ్యామసుందర్‌ను ఆహ్వానించారు.

లయ విన్యాసంలో శ్రీముళ్లపూడి శ్రీరామమూర్తి మృదంగం, శ్రీ పారుపల్లి సుబ్బరాయ ఫల్గుణ్ కంజిర, శ్రీ భూనురుపల్లి వెంకటేశ్వర్లు, ఘటం ఏర్పాటు చేసారు.

శ్రీమతి దండమూడి సుమతీ రామమోహనరావు వ్యవస్థాపక అధ్యక్షురాలు. నూతన ఒరవడిని చూపిన నిర్వాహకులు అభినందనీయులు.

## వయొలిన్ విద్వాంసుడు శ్రీ నందకుమార్ వివాహం

చి॥ పెరవలి నందకుమార్ (లెక్చరర్, ప్రభుత్వ సంగీతకళాశాల, గుంటూరు) వివాహం చి॥సౌ॥ శ్రీదేవితో 9-4-2000 ఉదయం పొన్నూరులోని లయన్స్ క్లబ్ కళ్యాణ వేదికలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గురుదేవుల సంగీతాశీస్సుల కార్యక్రమం శ్రీ అన్నవరపు రామస్వామి, శ్రీ యల్లా వెంకటేశ్వరరావు గారలు .నూతన దంపతులకు గానకళ శుభాశీస్సులందజేస్తున్నది.

- సంపాదకుడు.

## శ్రీ త్యాగరాజ గానసభ పాలకొల్లు రజతోత్సవం

25సంవత్సరాలుగా, చాలా ఏళ్లు, నెలవారీ గానసభలు, సంగీతోత్స వాలు, రాష్ట్రస్థాయి సంగీత పోటీలు నిర్వహించడమే గాక 4 సంవత్సరాలు సంగీత శిక్షణా తరగతులు నిర్వహించారు. సుప్రసిద్ధ విద్వాంసులెందరో యీ సభలో పాల్గొన్నారు. 1980లో వీరు

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీతో సంయుక్తంగా 4 రోజులు నృత్యోత్సవాన్ని నిర్వహించారు. సంస్థ అవిర్భవంనించీ శ్రీ ఈరంకి సూర్యనారాయణ గారు వారి బృందంతో ఎనలేని సేవచేసారు, చేస్తున్నారు. రజతోత్సవాలను 2000 జూన్ 4నుండి వారం రోజులు జరపడానికి నిర్ణయించారు. ఈ సందర్భంగా సావనీరును విడుదల చేస్తున్నారు.

ఈ సందర్భంగా కొందరు ప్రముఖులను సన్మానించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలియవస్తున్నది. ఉత్సవాలు అత్యంత శోభాయమానంగా జరగాలని గానకళ యాజమాన్యం అభిలషిస్తున్నది.

- సంపాదకుడు

## గానకళకు విరాళాలు

శ్రీ కోకారాఘవరావు (అడ్వకేటు, కళాకారుడు) హైదరాబాదు రూ. 200/- శ్రీ తుర్లపాటి శంభయ్యా భార్య (హరికథకులు) గుంటూరు రూ. 200/- శ్రీ బి.హెచ్.ఎల్.వి. రాధాకృష్ణమూర్తి - మచిలీపట్నం - రూ. 175/- శ్రీ పి.వి. రవణమూర్తి (అసిస్టెంటు లెక్టరరు, మృదంగం) హైదరాబాదు రూ. 150/- ఎన్. మీనాక్షి గారు (లెక్చరరు ఇన్ వయొలిన్) హైదరాబాదు రూ. 150/- డా॥ వి. తిరుపతయ్య (ప్రొ॥ Dept of Botany, Warangal రూ. 150/-, ప్రిన్సిపాల్ ఎస్.వి. కాలేజి ఆఫ్ మ్యూజిక్, డాన్సు - తిరుపతి రూ. 150/- అందజేసారు. వారందరికి కృతజ్ఞతలు-సంపాదకుడు. (విరాళమందించిన వారి పేరు పొరపాటున ప్రచురణగాకపోతే మా దృష్టికి తేవలసిందిగా కోరుచున్నాను,

-సంపాదకుడు.

## కర్నూలు సోదరుల కచేరీ పరంపరలు

కర్నూలు సోదరులుగా వ్యవహరించబడుతున్న శ్రీ ఎస్.వి. రమణమూర్తి, పి.బి.పి. శ్రీనివాసుల యుగళ గానం రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ రవీంద్రభారతి, హైదరాబాదులో నిర్వహించిన త్యాగరాజోత్సవాలలో చేసారు. దర్బారు, భైరవి రాగాలలోని అంశములు ప్రధానంగా ఆలపించారు. అనంతపురంలో జరిగిన త్యాగరాజోత్సవాలలో ముఖారి, శంకరాభరణం ప్రధానాంశములుగా భాసించాయి.

విజయవాడలోని త్యాగరాజోత్సవాలలో అఠాణా, అసావేరి రాగాలలోని కృతులు అందరినీ అలరించాయి. సహకారాలు - వయొలిన్ సర్వశ్రీ ఎం.వి.ఎన్. ప్రసాద్, కొమాండూరి వెంకట కృష్ణ, వి. నరసింహస్వామి - మృదంగం కె. రాఘవేంద్ర ప్రసాద్, మొదలి మురళీకృష్ణ, ఎస్. కిరణ్ కుమార్ వాయించారు. మన రాష్ట్రంలో యువతలో యుగళ గానం చేసేవారు బహు తక్కువగా వున్నారు. ఈ యువ జంట పలుచోట్ల పాడాలనే ఆసక్తితో వున్నారు. సభలవారితో సహకరించగలరు.

శారదా ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల, కర్నూలులో వీరు లెక్చరర్లుగా పని చేస్తున్నారు.

## వయొలిన్ విద్వాంసులు శ్రీ తాతపూడి వెంకట సుబ్బరాయ శాస్త్రికి సన్మానం

గీతా విద్యాలయ, అమలాపురం ఆరవ వార్షికోత్సవ సందర్భంగా 1-4-2000న ఆఫీసర్స్ క్లబ్‌లో శాస్త్రి గారికి డా॥ కె.వి. ధన్వంతరి నాయుడు సన్మానం గావించారు. పలువురు సంగీతాభిమానులు శాస్త్రిగారిని అభినందించి గౌరవించారు. ప్రముఖులు సుబ్బరాయశాస్త్రి గారి ప్రతిభాపాటవాలను, గుణ గణాలను ప్రస్తుతించారు.

## నాయని సుబ్బారావు శతజయంతి వుత్సవాలు

ఏప్రియల్ 2న హైదరాబాదులో రవీంద్ర భారతిలో పెద్దఎత్తున జరిగాయి. అ రోజు ఉదయం శ్రీ కోకా రాఘవరావు ఆహ్వానం పలుకగా ఆచార్య సి. నారాయణరెడ్డి అధ్యక్షతన నాయని వారి జ్ఞాపకాలు, కవిత్వపఠనం, కవి సత్కారం జరిగాయి. సాయంకాలం జరిగిన సభలో శతజయంతి సంచికావిష్కరణ, నాయని వారి గ్రంథాల ఆవిష్కరణ మరియు నాయని సుబ్బారావు గారు వ్రాసిన పాటల కచేరీ జరిగాయి.

## తూ॥గో॥ జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో ఉగాది వుత్సవం

శ్రీ విక్రమనామ ఉగాది సందర్భంగా ఉదయం శ్రీ పసుపులేటి వెంకటరమణ (ఆకాశవాణి కళాకారులు) నాదస్వర కచేరీతో కార్యక్రమం ప్రారంభమైంది. పంచాంగ శ్రవణం, వేదపఠనం, కవిసమ్మేళనం జరిగాయి.

సాంస్కృతిక మండలి అధ్యక్షులు శ్రీ సతీష్‌చంద్ర (కలక్టరు) స్వయంగా పాల్గొన్న యీ కార్యక్రమంలో ప్రముఖులెందరో విచ్చేసారు. సమాచారశాఖలోని ఉన్నతోద్యోగులు వారి పరివారం చక్కని ఏర్పాటులు గావించారు.

జిల్లా పరిషత్ హాలులో యీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

## బెంగుళూరులో అథర్వణ వేద వర్క్‌షాప్

వేదాధ్యయన కేంద్ర ఆధ్వర్యంలో డా॥ సి.ఎల్. ప్రభాకర్ (హెడ్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్ అఫ్ సేంస్క్రిట్, నేషనల్ కాలేజీ, బెంగుళూరు) నిర్వహణలో వరల్డ్ అసోసియేషన్ ఫర్ వేదిక్ స్టడీస్ ఏంజిల్స్ (యు.ఎస్.ఎ) వారిశాఖ సహకారంతో ఏప్రియల్ 29, 30వ తేదీలలో కుచలాంబ సాంస్కృతిక మందిర, రాగిగుడ్డ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, జయనగర్, బెంగుళూరులో ఏర్పాటు చేశారు.

## త్యాగరాజ నారాయణ దాస సేవా సమితి, రాజమండ్రి

వారి 49వ వార్షికోత్సవాలు 8-3-2000 నుండి 22-3-2000 వరకు జరిగాయి. ఇందు సంగీత కచేరీలు, హరికథలు, నాట్యం మున్నగు కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. వివరాలు అందిన వెంటనే విపులంగా ప్రచురించగలం.

## శ్రీ కొమాండూరి శేషాద్రి - శ్రీ కె.వి. కృష్ణల వయోలా యుగళం

పై సంస్థలో 12-3-2000న అనితర సాధ్యంగా జరిగింది. తండ్రీ, తనయులు యిచ్చిన మొదటి వయోలా కచేరీ యిది. వాయించిన వారికి, విన్నవారికీ గూడా పూర్తి సంతృప్తినిచ్చిన కచేరీ యిది. బాహుళ్యంగా వయోలా యుగళ కచేరీలు చేయడానికి వీరు సంసిద్ధులైవున్నారు. శ్రీ కొమాండూరి శేషాద్రి యిపుడు శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్య కళాశాల, తిరుపతికి ప్రిన్సిపాలుగా వచ్చారు. కర్నూలు

కళాశాలలో ప్రిన్సిపాలుగా పనిచేస్తున్న శేషాద్రి గారిని తిరుపతి దేవస్థానం వారు కోరి తెచ్చుకున్నారు.

### శ్రీ త్యాగరాజ నారాయణదాస ఆరాధనవుత్సవసంఘం, అనకాపల్లి

వారి 19వ ఆరాధనోత్సవాలు 8-3-2000 నుండి 12-3-2000 వరకు జరిగాయి. ఇందు శ్రీమతులు వి. లలితా చంద్రశేఖర్, ఓరుగంటి శైలీశ్వరి సంగీత కచేరీలు, కె. ఇందిరాబాలహరికథ మున్నగు కార్యక్రమాలు జరిగాయి.

సహకారాలు - సర్వశ్రీ కె.వి.ఎస్. ప్రసాద్ వయొలిన్, జి. వెంకట్రావు, డి. అనంత్ మృదంగంతో సహకరించారు.

### డా॥ పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి రేడియో ప్రసంగం

28-3-2000న "సంగీత కృతులలో సాహిత్యపు సొబగు" అనే అంశంపై వీరి ప్రసంగం ఆకాశవాణి, విజయవాడ కేంద్రం నుండి ఉదయం 7-15నిముషములకు ప్రసారమైంది. ఉత్కంఠభరితంగా సాగిన వీరి ప్రసంగంలో "సంగీతానికి సాహిత్యం" ఎంత అవసరమో స్థిరీకరించడమైంది. సంగీత, సాహిత్యాలను వేరువేరుగా చూడాలనే వాదన చేసే వారిని బహుధః ఒప్పించేలా వుంది వీరి ప్రసంగం.

డా॥ పోలేపెద్ది రాధాకృష్ణ మూర్తి గారు నరసరావు పేట జూనియర్ కాలేజీలో లెక్చరరుగా పనిచేస్తున్నారు. 'గానకళ'లో వీరి వ్యాసాలు రసజ్ఞులగు పాఠకుల ప్రశంసలు పొందుతూనే వున్నవి.

### భారతీ కళా విహార, గుడిలోవ

పై సంగీత పాఠశాల 7వ వార్షికోత్సవం ఏప్రిల్ 2వ తేదీన వైభవంగా జరిగింది. 1992లో ప్రారంభమైన ఈ పాఠశాల ఎంతో ప్రగతి సాధించిందని పాఠశాల నిర్వాహకులు, శ్రోతలు, అతిధులు ప్రశంసించారు.

ఆంధ్ర విశ్వకళా పరిషత్ రసాయన శాస్త్ర ఆచార్యులు, విజ్ఞాన విహార కార్యదర్శి డా॥ జి. నాగేశ్వర రావు అధ్యక్షతన వారు జ్యోతిని వెలిగించటంతో సభ ప్రారంభమయింది. వార్షిక నివేదిక సమర్పణ తరువాత ముఖ్య అతిధి ప్రసిద్ధ గాయని శ్రీమతి అరుంధతీ సర్కార్ తమ సందేశం లో విద్యార్థులందరు సంగీతం నేర్చుకోవాలనీ, అది చదువుకు ఆటంకమని ఒక్కమన రాష్ట్రంలోనే భ్రమపడుతున్నారని తెలిపి సంగీతం యొక్క ఘనతను వివరించేరు. ప్రధానవక్త ప్రొ॥ విశ్వేశ్వరం శ్రీమతి సర్కార్ గారి మాటలను బలపరుస్తూ సంగీత సాధన యొక్క ఆవశ్యకత వివరించేరు.

తరువాత పాఠశాల నిర్వహించిన వివిధ సంగీత సాంస్కృతిక పోటీలలో నిర్వహించిన వివిధ సంగీత, సాంస్కృతిక పోటీలలో విజేతలకు 45 బహుమతులను ముఖ్య అతిధి అందచేసి ఆశీర్వదించేరు.

తరువాత కుమారి కె. శివజ్యోతి వ్యాఖ్యానంతో సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు సర్వజనరంజకంగా జరిగేయి. వీటిలో స్వాగత గీతం, అభినయగీతాలు, దేశభక్తి గీతాలు, దైవ భక్తిగేయాలు, శాస్త్రీయ గాత్ర సంగీతం, వీణ మృదంగ గోష్ఠి, లయ విన్యాసం, ఏకాంక నాటిక చోటు చేసుకొన్నాయి.

వీటిలో చి॥లు సి.హెచ్. త్రినాధనాయుడు, ఎం. శివరామకృష్ణ, ఎం. గీత, ఎ. సౌమ్య, ఆదిత్య శ్రీరామ్, అభిషేక్, హారిక, జె. వంశీ ఆదర్శ్, బి. శ్రీధర్, జె. సాయిరామ్, ఎ. గాయిత్రి, ఎన్. శ్రీనిజ, డి. సునంద, బి.సృజన, కె. హిమబిందు, కె. శిరీష, కె. గీతామృతా, ఎం. కల్యాణి శ్వేత, ఎ. అలేఖ్య, కె. ప్రత్యూష, వి. వ్యర్ణ, డి. దివ్య, ఎస్. రవికిరణ్, డి. మదన్, సరితాశర్మ, సి.హెచ్. వి.వి. ఉషామణి, కె. శివజ్యోతి, ఎన్. లలిత, ఎస్. మంగతాయరు పాల్గొన్నారు. వీరికి వయొలిన్ సహకారం శ్రీ టి.వి. భాస్కర్, శ్రీ టి. అంజనీ కిశోర్‌లు, వీణ సహకారం ఎ. సిందూర్, సందీప్తా మహితా, బి. సౌజన్య, మంగతాయారు మృదంగ సహకారం చి॥లు డి. కృష్ణచైతన్య, డి. మదన్, జె. మనిరామ్, కె. గౌతమ్, పి. శ్రీహర్షగుప్త, బి. రాజేంద్ర, బి. కార్తీకులు, వి. కల్యాణ అభిజిత్‌లు తబలా శ్రీ టి.వి.రమణమూర్తి, సితార్ శ్రీ ఎన్. వాక్పతి రాజులు సహకార వాద్యం అందించేరు.

కార్యక్రమాలలో చివరి అంశంగా విద్యార్థినులు చి॥లు బి. ప్రణతి, టి. సమీర, ఆర్. నీలిమ, కె. రమశ్రీతలు నటించిన సంగీత ఏకాంకిత 'సక్కూబాయి' అందరినీ అలరించి ప్రత్యేకత సంతరించుకుంది అలాగే సి.హెచ్. ఆదిత్య శ్రీరామ్ చేసిన శాస్త్రీయగానం, డి. మదన్ చేసిన 'బడిపంతులు' ఏక పాత్రాభినయం సునాద వినోదిని రాగంలో విద్యార్థులు వినిపించిన దేశభక్తి గేయం 'ఈ పుడమినాతల్లి' అందరి మన్ననల నందుకున్నాయి. గాయకుడు ప్రసిద్ధ మృదంగ విద్వాంసుడు శ్రీ వంకాయల నరసింకః యీ సంస్థకు ప్రిన్సిపాల్‌గా వుండటం ముదావహం.

### భారతీకళావిహార, గుడిలోవలో విక్రమ ఉగాది వేడుక

ఉగాది ఉత్సవాన్ని సంగీత పాఠశాలలోని భారతి కళావేదికపై 5వ తేదిని ముచ్చటగా విద్యార్థులు నిర్వహించారు. నాటి సమావేశానికి టెక్కలి వాస్తవ్యులు విజ్ఞాన వయోవృద్ధులు శ్రీ ఎన్. త్రినాధ చౌదరి అధ్యక్షత వహించి, వారి అమూల్య సందేశాన్నిచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ వంకాయల నరసింహం విక్రమనామ సంవత్సర ప్రత్యేకతను, ఉగాది ప్రాధాన్యతను వివరించారు. తరువాత డాక్టర్ సి.హెచ్.ఆదిత్య శ్రీరామ్ గాత్ర కచేరి చి॥ డి. మదన్ మృదంగ సహకారంతో జరిగింది. ఈ మృదంగ విద్యార్థి 'బడి పంతులు' ఏకపాత్రాభినయం చేసి హాస్యపు జల్లులు కురిపించారు. చివరిగా బి. ప్రణతి, టి. సమీర, బి.నీలిమలు సక్కుబాయి నాటకంలో ఒక ఘట్టం ప్రదర్శించారు.

### షష్టిపూర్తి సంగీత విభావరి

ప్రముఖ వ్యాపారవేత్త శ్రీమేళ్ళ చెర్వు వీరాంజనేయులు షష్టిపూర్తి మహోత్సవ సందర్భంగా నరసరావుపేట పిఎన్‌సికెఆర్ కళాశాల ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో శ్రీ జొన్నల గడ్డ శ్రీరామమూర్తి సంగీత కచేరి జరిగింది. శ్రీ మూర్తి అన్నమయ్య కీర్తనలను గానం చేశారు. చి॥ మాజేటి మానస గూడా పాడారు. శ్రీ శ్రీనివాస్ తబలా మీద, శ్రీ చంద్రశేఖర్ కంజిరా మీద వారికి సహకరించారు.

-డా॥ పోలేపెద్ది

### బాపట్లలో త్యాగరాజోత్సవాలు

శ్రీ (భావపురి) బాపట్ల శ్రీభావన్నారాయణ స్వామి వారి ఆలయ

31.3.2000 నుండి 8.4.2000 వరకూ అత్యంత వైభవంగా జరిగినవి. మొదటి రోజున కుమారి నడింపల్లిదివ్య, వి.సాయి ప్రతిమ, జె.జె. కృష్ణమానస్వి, ఎ.యోగానంద్, టి.పార్వతి, ఎం. శశిమాధురి, ఎం. రాఘవందన, జి. గాయత్రి, జి.ఎ.లక్ష్మి, వీణావాదనం, గాత్ర కచేరీలు రెండోరోజు శ్రీమతి ఎల్.వి. సుబ్బారావు, శ్రీమతి నడింపల్లి పద్మావతి, వీణావాదనం తోనూ, కుమారి వి.ఎస్.ఎస్. అన్నపూర్ణ గాత్ర సంగీతం తోనూ సభను అలరింప చేసిరి. మొదటి,రెండు రోజుల కార్యక్రమాలకు శ్రీ ఎస్.కోటేశ్వరరావు వాయులీన సహకారం, శ్రీ వై. సుబ్బారావు మృదంగ సహకారం చేసినారు.

మూడవ రోజున కుమారి ఎ. సమీరజ, టి.వి.నిర్మల కూచిపూడి నృత్యప్రదర్శన జరిగినది. వారు ప్రదర్శించిన అష్టపది తరంగం, మొరలైన అంశాలు రసజ్ఞుల మెప్పును పొందినవి. శ్రీ పసుమర్తి శ్రీనివాస్ నట్టువాంగం చేయగా శ్రీ ఎస్. నరసింహ శర్మ మృదంగంపైన శ్రీ ఎస్. కోటేశ్వరరావు వాయులీనంపైన సహకరించారు. అదే రోజు రాత్రి శ్రీ బి.వి. సుబ్రహ్మణ్య శర్మ వేణుగానం హృద్యంగా జరిగినది. శ్రీ వి. శ్రీరామ చంద్రమూర్తి వాయులీన సహకారం, శ్రీ ఆర్.వి.ఎస్.ఎస్.ఎస్.ఆర్.కృష్ణన్ మృదంగ సహకారం ప్రతిభావంతంగా చేశారు.

నాలుగవ రోజు రాత్రి శ్రీమతి మండ సుధారాణిని 'గానకళా భారతి' బిరుదుతో సభ సన్మానించింది. ఆమె గురువు శ్రీ ఇవటూరి విజయేశ్వరరావును మార్దంగికుడు శ్రీ ఎం. శ్రీధర్‌ను సభ కాశ్మీర్ శాలువతో సన్మానించింది. అనంతరం జరిగిన సభలో శ్రీమతి సుధారాణి రామనీ సమాన, నినువిన, మొదలైన కీర్తనలు, శంకరాభరణం రాగం తానం పల్లవి, ప్రతిభావంతంగా పాడి రసజ్ఞుల మెప్పును పొందారు.

ఐదవరోజున శ్రీ మోదుమూడి సుధాకర్ గాత్ర కచేరీలో అంగారకమాశ్రయ, ఏమి చేసితేనేమి, మొదలైన కీర్తనలు పాడి సభను రంజింప చేసినారు. వీరు పాడిన సురటి తోడి రాగ ప్రస్తారాలు అలరించినవి. శ్రీ ఎన్.సి.మాధవ వాయులీనంపైన, శ్రీ వంకాయల వెంకట రమణ మృదంగంపైన సహకరించారు. ఆరవరోజు రాత్రి మద్రాస్‌కు చెందిన శ్రీ బి.కణ్ణన్ వీణావాదనం జరిగినది. రేవతి, హిందోళ, రాగ ప్రస్థారాలు స్వర విన్యాశాలు ప్రతిభావంతంగా సాగినవి. సింహేంద్ర మధ్యమ రాగంలో రాగానంతరం పల్లవి హృద్యంగా సాగినది. శ్రీ వంకాయల వెంకటరమణ ప్రతిభావంతంగా సహకారం చేసినారు.

ఏడవరోజున రాత్రి మద్రాస్‌కు చెందిన శ్రీ యు.సి రాజు, ఆర్. నాగమణిల మాండలిన్ యుగళ కచేరీ రసజ్ఞులను అలరించింది. అనురాగములేని, దుడుకు గల, మొదలైన కీర్తనలు రసజ్ఞుల మెప్పును పొందినవి. శ్రీ నైవేలి వెంకటేశ్వరన్ మృదంగ సహకారం చేశారు. ఎనిమిదో రోజు రాత్రి మద్రాస్‌కు చెందిన పాలక్కాడ్ ఆర్. రాంప్రసాద్ గాత్ర సంగీత కచేరీ అత్యంత ప్రతిభావంతంగా సాగినది. నినువినా, కలిగి యుంటే కదా, మున్నగు కీర్తనలు చోటు చేసుకున్నవి. ముఖ్యంగా పూర్వి కళ్యాణి, ఆరభి, రాగ స్వర ప్రస్థారాలు సభను రంజింప చేసినవి. వయస్సుకు మించిన గానం చేసిన శ్రీ రాంప్రసాద్‌ను శ్రోతలు అభినందించినారు. శ్రీ అంపోలు మురళీకృష్ణ, శ్రీ మహాదేవు లక్ష్మీనారాయణ రాజు వాయులీన మృదంగ సహకారములతో సభను మరింత రక్తి కట్టించినారు.

తొమ్మిదవ రోజు అనగా చివర రోజున మద్రాస్‌కు చెందిన శ్రీ గణేష్, కుమరేష్ సోదరుల వాయులీన యుగళ కచేరీ అత్యంత మధురంగా ప్రతిభావంతంగా సాగినది. రారమా ఇంటిదాకా, భజన చేయరాదా! మొదలైన కీర్తనలు చోటు చేసుకున్నవి. కాంభోజి రాగం తానం పల్లవి విశేషంగా ఆకట్టుకున్నది. శ్రీ మహాదేవులక్ష్మి నారాయణ రాజు మృదంగ సహకారం శ్రీ ఎస్. హనుమంతరావు ఘట వాద్య సహకారం ప్రతిభావంతంగా చేసినారు.

అనంతరం ముగింపు సభలో మొదటి రెండు రోజులు పాల్గొన్న బాలయువ కళాకారులకు జ్ఞాపికలు ప్రసంసా పత్రాలు శ్రీ గణేష్,కుమహేష్‌ల చేతుల మీదుగా అందించడం జరిగింది. శ్రీమతి బెండపూడి లక్ష్మి కమలకు శ్రీ ఆర్. వెంకటరమణ మూర్తికి ఉత్తమ శ్రోత జ్ఞాపికలను సభ అందించింది.

శ్రీ భారతీగానసభ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి శ్రీ రేకపల్లి శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ సంగీతం కచేరీల్లో విన్న అనుభూతి, ఆనందం రేడియో ద్వారా, టి.విల ద్వారా వినేటప్పుడు కలగదని, పిల్లల్ని కూడా తల్లిదండ్రులు కచేరీలకు తీసుకువచ్చి వారిలో కళాభిమానాన్ని చిన్నతనం నుండి కలుగజేయాలని కోరారు.

-గానకళ ప్రత్యేక విలేఖరి, నల్లా నరసింహమూర్తి

## గాయత్రీ మహిళా సంగీత సన్మండలి, గుంటూరు

అధ్వర్యంలో సిద్ధేశ్వర పీఠ ఓంకార క్షేత్రంలో, మార్చి 27వ తేదీ డాక్టర్ శ్రీమతి టి. సూర్యకాంతం, శ్రీమతి డి. కామేశ్వరి గారల గాత్ర యుగళం నిర్వహింప బడింది. మోహన-పాహిమాం, ఆరభి-శ్రీ సరస్వతీ - మున్నగు కీర్తనలు గానం చేసేరు. ప్రధానాంశంగా శ్రీమతి సూర్యకాంతం గానం చేసిన కళ్యాణి రాగాలాపన ఎందుకోనీ మనసు - కీర్తన స్వరకల్పన - సంగీత రసజ్ఞులను ఆకట్టుకొన్నది. శ్రీమతి కె. రాజేశ్వరి కళాకారులకు జ్ఞాపికల నందచేసారు. శ్రీమతి ధారా సరోజిని గాయత్రి సంగీత సన్మండలి తరపున సంగీతాభిమానులు ఉదారులు ఐన రాజేశ్వరి గారికి జ్ఞాపికను బహూకరించారు. శ్రీ ఎల్. జయరామ్ వయొలిన్ శ్రీ అవ్వారి విశ్వనాథం మృదంగం కచేరీని మరింత రక్తి కట్టించింది.

## భద్రాది రాముని భద్రత
## (శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక వ్యాసం)

-వేమూరి రామలక్ష్మి, బి.ఎ

భారతదేశంలో దేవాలయాలకు ఒక విశిష్ట స్థానం వుంది. బాహ్యదృష్టికి అవి ఒక మతానికి ప్రతీకలు. కాని పరిశీలనా దృష్టితో చూస్తే అందులో భారతీయ సంస్కృతి, ధీశక్తి, మేధాశక్తి కనబడుతుంది. శతాబ్దాల నాటి దేవాలయాలలో చరిత్ర కందిన కథలు, అందని కథలూ కూడా ఎన్నో వున్నాయి. వేద పండితులు, కవులు, గాయకులు,విద్వాంసులు, కళాకారులకు దేవలయాలు ఆటపట్టు. వేదఘోషలతో, కవిగాయకుల కవితాగానాలతో, నాట్యకారుల కాలిగజ్జెల సవ్వడులతో దేవాలయ ప్రాంగణాలు, పరిసరాలు ప్రతి

"అడుగుదాటి కదలనియ్యను-నా-కభయమియ్యక నిన్ను విడువను గడువు తప్పిన నేను యిక బహు-దుడుకు తనములు సేయదు నిను" అని చనువుగా తన ఆరాధ్యదైవమును నాలుగు మాటలతో బెదిరించి, యింకా వూరుకోకుండా శర చాపముల శక్తి దప్పెనా-నీ శౌర్యము జలధిలో జొచ్చెనా - కరుణ మాని పైకము దెమ్మని భక్త వరుల బాధింప నీ ధైర్య మెక్కడికి బోయె అని రాముని శౌర్య ధైర్యములనే ఎద్దేవాచేసి, యింకా వూరుకోకుండా నన్ను బ్రోవమని చెప్పవే- సీతమ్మతల్లీ అని అమ్మ దగ్గర మొరపెట్టుకున్నాడు. ఇంక భక్తపాలన రాముని తక్షణ కర్తవ్యం అయింది. సంచులనిండా వరహాలు తీసికొని లక్ష్మణుడు వెన్నంటి రాగా, భద్రగిరి నుండి బయలుదేరి, గోల్కొండలోని తానీషా వారి మందిరము లోనికి వెళ్లి, తమ పేర్లు రామోజీ, లక్ష్మోజీలుగా చెప్పి, తానీషా వారికి సొమ్ము చెల్లించి, యిచ్చిన సొమ్ముకు రసీదు కూడా తీసికొన్నారు. ఋణ విముక్తుడైన గోపన్న రామదాసుగా భద్రాచలానికి తిరిగి వచ్చి, తన శేష జీవితాన్ని రామచంద్రుని కీర్తిస్తూ గడిపేదు.

గోపన్న గారి వలన తనకు దైవసాక్షాత్కారం లభించినందుకు తానీషా వారు అమితంగా ఆనందించి, రామదాసు గారి అచంచల భక్తి విశ్వాసములకు అబ్బురపడి, ప్రతి సంవత్సరము శ్రీరామనవమి రోజున భద్రాదిలో జరిగే సీతారాముల కళ్యాణానికి సకల ప్రభుత్వ లాంఛనములతో మేలి ముత్యాలను తలంబ్రాలుగా పంపించి, భక్తి విశ్వాసములకు మతాలు అడ్డుగోడలు కావని నిరూపించేవాడు. ఆ విధంగా భద్రాచలానికి, గోల్కొండకు నడుమ హిందూ ముస్లింలకు రామదాసు వారధిగా నిలచాడు.

18వ శతాబ్దములో భద్రాచల రామాలయం యొక్క చరిత్ర తిరిగి పునరావృతం అయింది. క్రీ.శ. 1769లో భద్రాలచంపై ముస్లింలు దాడి చేసి, అలయం, వూరు కూడా ధ్వంసం చేసినట్లు చరిత్రలో తెలుస్తోంది. లింగన పౌత్రుడు, పెద్దన పుత్రుడు, కౌండిన్యస గోత్రుడైన చల్లా పేరయ్య శాస్త్రిగారు వ్రాసిన "భద్రగిరి శతకము" మరికొన్ని వివరముల నందిస్తోంది. "సర్వధారియని పేరి సంవత్సరము నందు ధంసా"కు వెఱచి యిద్దరికి వచ్చి పోలవరంబులో బొలుపొంద నయిదేండ్లు వనవాన మొనరించి వనరుతోడ.... విజయ సంవత్సరంబున విజయముగను - భద్రగిరి కేగితే యయ్యె భద్రముగను" అని శతకంలో పేరయ్య శాస్త్రి గారు వ్రాసిన దానిని బట్టి, సర్వధారి సంవత్సరములో "ధంసా" అను నతడు దాడులు చేసినట్లు ఆధారాలు కనబడుతున్నాయి. నిజానికి "ధంసా" అనేది ఒక వ్యక్తి యొక్క పేరు కాదు. 'విధ్వంసము' 'ధ్వంసము'గా మారి, మన్య ప్రాంత గిరిజనుల వుచ్ఛారణా దోషముల వలన "ధంసా"గా మారిన పదము. ఇది వారు ఇబ్రహీం ఖానునకు పెట్టిన పేరు. ఇతడు క్రీ.శ. 1710-1782 మధ్యకాలములో జీవించినట్లుగా తెలుస్తోంది. గోల్కొండను పాలించిన అసఫ్ జాహీ వంశములో రెండవ ప్రభువైన, నిజాం అలీఖాన్ కాలంలో నున్న ఒక జాగీర్దారు. ఇతడు మతోన్మాది. మదాంధుడు హిందూ దేవాలయములను ధ్వంసము చేయడం, హిందువులను హింసించడం యితని ఏకైక లక్ష్యం. ఇతడు చేసిన విధ్వంసములకు భయపడిన భద్రాచల అలయ పూజారులు సీతారాముల ఉత్సవ విగ్రహాలు, అభరణాలు, ధన సంపదను తీసికొని అడవులలోకి పారిపోయి, పోలవరం దగ్గర ఐదు సంవత్సరాలు అజ్ఞాత వాసం చేసారు. చక్రవర్తి ప్రతినిధులు నిజాం పాలకులు, ఫ్రెంచి వారు, అంగ్లేయ వర్తకులు, నిజాం పాలకులు, జమీందారులు, ఫ్రెంచి వారు, అంగ్లేయులు ఈ విధంగా ఒకరితో నొకరు యుద్ధములు చేస్తూ వుంటే, ఉత్తర సర్కారు జిలాల్లలో క్షణక్షణం పాలనా వ్యవహారములు మారిపోయి అస్తవ్యస్తమైన రోజులు, దేశభక్తి, భగవద్భక్తి, ఆత్మాభిమానం గల జమీందార్లు, తిరుగుబాట్లు చేస్తూ వుండేవారు. అటువంటి రోజులలో సూర్యవంశ క్షత్రియులైన పూసపాటి రాజులు జమీందారులుగా, మన్నె సుల్తానులుగా విజయనగరం పాలన చేస్తున్నారు.

"The Rajah of Vizianagaram obtained 'Gajapathy' title by right conquest after the battle of 'Nandipur' in the Northern circars in 16th century.

"The decendants of Madhava Vara were subjected to Sultan "Kuli" of Golconda in 1512 and under the 5th king of that line an ancestor of the present ruler of Vizianagaram was made Subhadar of the Northenr cirkars. The emporer Aurangzeb confirmed the subhadar in his office and gave him a two edged Sword which is still in the coat of arms of the family".

జుల్ ఫికర్ గ్రహీత పూసపాటి సీతారామచంద్రరాజు యొక్క ముని ఘనుమడు దత్తుడు. చిన్న విజయరామరాజు/విజయరామ గజపతి 2 (1748-1794) అమితమైన ధైర్య సాహసములు కలిగిన రాజు. ఇతని దివాను సీతారామరాజు. పోలవరం జమీందారైన రామదేవుతో కలసి, వీరు ఉత్సవ విగ్రహములను, అభరణములను తిరిగి భద్రాచల ఆలయమునకు చేర్చారు. తదాదిగా పూసపాటి రాజులు అలయ సముద్ధరణలలో పాలు పంచుకొన్నారు. తరణి వంశజుడైన శ్రీరామ చంద్రుని సేవలో తరించిన " తరణి వంశజులు" విజయనగర గజపతి ప్రభువులు. రామదాసు గారు చేయించిన ఆభరణములు మహమ్మదీయుల హస్తగతం కాకుండా యీనాటికీ నిలచి వున్నాయి.

రాజులు మారినా, సుల్తానులు గతించి వైభవం చెరిగిపోయినా, పర్దా'లు కొన్నాళ్లు పాలన సాగించినా, కాలగతులకు నిలచి, మత సహనానికీ, మేధా సంపత్తికి ప్రతీకగా, ఆంధ్రుల ఆరాధ్య దైవానికి నెలవుగా, భద్రగిరిపై రామభద్రుని ఆలయం భద్రంగా వుండి, శుభ దృక్కులను నాలుగువైపులా సారిస్తూ రామదాసు కీర్తనలను ప్రసారం చేస్తూనే వుంది.

అలనాటి నిజాం పాలకులు ప్రారంభించిన సంప్రదాయాన్ని యీనాటి స్వతంత్ర భారతంలోని గోల్కొండ పాలకులైన ముఖ్యమంత్రి వర్యులు శ్రీరామనవమికి మేలి ముత్యాల తలంబ్రాలు భద్రాద్రికి సకల లాంఛనములతో తీసికొని వచ్చి, ఆ సీతారాముల ఆశీస్సులను పొందుతున్నారు. భద్రాద్రి ఆలయానికి పురాణ, స్థల పురాణ, చారిత్రికమైన యిన్ని రకముల కథలున్నాయి. యింకా మనకు తెలియని కథలు వున్నాయేమో! మరి!

(అనేక పుస్తకాల ఆధారంగా యీ వ్యాసం వ్రాసాను. వారందరికీ నా కృతజ్ఞతలు)



చైతన్య మహిళా మండలి, హైదరాబాదు వారు
పంచరత్న సేవ గావిస్తున్న దృశ్యం




గాయత్రీ సంగీత మహిళా సన్మండలి, గుంటూరు నిర్వహణలో డా. శ్రీమతి టి. సూర్యకాంతం, శ్రీమతి డి. కామేశ్వరి గాత్ర యుగళం. శ్రీ ఎల్.జయరాం వయొలిన్, శ్రీ అవ్వారి విశ్వనాథం మృదంగం.



సద్గురు శ్రీ త్యాగరాజ ఆరాధన, బండార్లంకలో జరిగిన సందర్భంగా బృందగానంలో పాల్గొన్న (ఎడమ నుండి) ఎం.ప్రసాద్, పి. సీతామహలక్ష్మి, ఎ.సత్య, పి.భవాని, ఎ.నందాదేవి, ఆర్.సీతాలక్ష్మి, శ్రీ టి.వి. సుబ్బారాయశాస్త్రి వయొలిన్, శ్రీ పి.విద్యాసాగర్ మృదంగం. శాస్త్రిగారి శిష్యులు కూడా వయొలిన్‌తో సహకరించారు.



రాష్ట్రస్థాయి పోటీలలో ప్రథమ బహుమతి రూ. 5000/- విలువ గల గోల్డు కోయిన్ డా. సి.నారాయణరెడ్డి గారి ద్వారా అందుకుంటున్న కుమారి ఆర్.వి.యస్. రాగమయూరి (గుంటూరు)




శ్రీ ఎస్.కృష్ణకుమార్ శిష్యురాలు కుమారి సాయి చైతన్య (B.Tech., Ist Year) ఇంజనీరింగు కాలేజి, కాకినాడ వార్షికోత్సవంలో నాట్యం చేసిన దృశ్యం.




బెల్గాం (కర్నాటక)లో జరిగిన యువ ఉత్సవ్‌లో ఎన్నికై నర్తించిన కుమారి జి.విద్య (విశాఖ)

PRINTED BOOK

Regd. No.5956 **GANAKALA** Regd. H/KD - 7



తిరుపతి ఎస్.వి.సంగీత కళాశాలలో పురందరదాసారాధనలో
గానం చేసిన డా. కె.వరదరంగన్ (బెంగుళూరు)
శ్రీ గోవిందస్వామి వయొలిన్ శ్రీ చెలువ రాజస్వామి మృదంగం.



తిరుపతి ఎస్.వి.సంగీత కళాశాలలో సమతా సంగీత
దినోత్సవంలో పాల్గొన్న శ్రీ పాండురంగ పరాశే - సితార్
(హిందుస్తానీ) శ్రీ కె.వి.రామానుజం - వేణువు (కర్నాటక) శ్రీ
గోవిందరాజన్ మృదంగం, శ్రీ బాలాజీ తబ్లా.



చైతన్య భారతి, చీరాలలో స్వామి వారి ఆరాధనోత్సవాలలో శ్రీ
[illegible] యస్. కృష్ణ గానానికి శ్రీ పాలపర్తి నాగేశ్వరరావు
[illegible] శ్రీ ఇలపావులూరి పినాకపాణి మృదంగం.



భారతీ గానసభ, అమలాపురం వారి ఉత్సవాలలో శ్రీ గణేష్, శ్రీ
కుమరేష్‌ల వయొలిన్ యుగళం, శ్రీ ఎం.ఎల్.ఎన్. రాజు
మృదంగం, శ్రీ ఎస్.హనుమంతరావు ఘటం.

Edited, Published & Owned by
**MUNUGANTI SRIRAMAMURTY,**
Rangaiahnaidu Street, Kakinada - 533 001
(PHONE : 0884 - 373616)

*Book Printed at*
**SRINIVASA OFFSET PRINTERS**
KAKINADA - 533 001. Ph : 373196, 368259

To
D.No. Dr N. Ramanathan
New - 35 Old 18
IV 15 Main Road
Raja Annamalaipuram

CHENNAI
600028

# గానకళ

## సంగీత మాసపత్రిక

సంపాదకులు : మునుగంటి శ్రీరామమూర్తి



మే 2000

సంవత్సర చందా రూ. 125/-





భారతీ గానసభ, అమలాపురం వారి ఉత్సవాలలో
గానం చేసిన శ్రీ పాలక్కాడ్ ఆర్. రాంప్రసాద్,
సహకారాలు శ్రీ అంపోలు, శ్రీ రాజు



భారతీ గానసభ, అమలాపురంలోనే శ్రీ యు.పి. రాజు
కుమారి ఆర్. నాగమణి మాండలిన్ యుగళ కచేరీ



ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల, మంథని వార్షికోత్సవంలో జుగల్
బందీ చేసిన శ్రీ మోదుమూడి సుధాకర్ (కర్నాటక)
శ్రీ సి.హెచ్. రామచంద్రమూర్తి (హిందుస్థానీ) సహకారాలు శ్రీ జె.
శ్రీనివాసమూర్తి వయొలిన్, శ్రీ వి. దయాసాగర్ హార్మోనియం, శ్రీ జి.
కృష్ణమూర్తి మృదంగం, శ్రీ టి.జైకిషన్ తబ్లా, శ్రీ ఎ.శ్రీనివాస్ ఘటం.



విజయవాడలో "లయవేదిక" అనే సంస్థను జ్యోతి
ప్రజ్వలనంతో ప్రారంభిస్తున్న ప్రఖ్యాత మృదంగ విద్వాంసులు
శ్రీ దండమూడి రామమోహనరావు. ప్రక్కన విశాలాంధ్ర
సంపాదకులు శ్రీ సి.రాఘవాచారి గలరు.

# శ్రీ గానకళ
## సంగీత మాసపత్రిక


గౌరవ సంపాదకులు
డా॥ అవంత్స సోమసుందర్

సహాయ సంపాదకులు
శ్రీ ధర్మాల వెంకటేశ్వరరావు, ఎం.ఎ.,
శ్రీ మునుగంటి వెంకట్రావు, ఎం.ఎ.,
శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, బి.ఎస్.సి.,

అసోసియేట్ ఎడిటర్స్
సంగీత సామ్రాట్
శ్రీ ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ
శ్రీ సి.ఎస్.రంగస్వామి
(ఛార్టర్డ్ అకౌంటెంట్, విజయవాడ)



సంపుటి - 38 మే 2000 సంచిక - 12


ఈ సంచికలో......


గానకళకు 38 ఏళ్ళు నిండాయి - సంపాదకుడు

కేసెట్ను వివరాలు - 'పుష్యమి'

పుస్తక సమీక్ష - "భారద్వాజ"

సితార్ విద్వాంసులు పండిట్ రవిశంకర్‌తో ముఖాముఖి - శ్రీ వి. ముకుంద శర్మ

మహా వాగ్గేయకారుడు అన్నమాచార్యులు - శ్రీ ద్వారం భావనారాయణ

త్యాగరాజు - డా॥ పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి

సంగీత సభల కార్యకలాపాలు - 'విహారి'


ముఖచిత్రం
టోకియో (జపాన్)లోని బుదోకన్ మార్షల్ ఆర్ట్సు హాలులో వార్షిక "సుజూకీ మెథడ్ మాస్ కాన్సర్టు"లో - ప్రఖ్యాత పాఠశాలకు చెందిన 3000 మంది విద్యార్థులు - పెద్దలగు వయొలినిస్టులతో కలసి పాల్గొన్న వాద్య సమ్మేళనం.
(ఖలేజ్ టైమ్స్ - దుబాయి - పత్రిక సౌజన్యంతో)

★ గానకళ సంవత్సర చందా రూ. 125/- ★

★ అమెరికాకు ఇంగ్లండుకు ఎయిర్ మెయిల్ 10 డాలర్లు ★


సంపాదక వర్గం :
డాక్టర్ శ్రీపాద పినాకపాణి
శ్రీ కొమాండూరి శేషాద్రి, ఎం.మ్యూజిక్
శ్రీ టి.కె.యల్. నరసింహాచార్యులు
శ్రీ పి.వి.ఎస్.శేషయ్యశాస్త్రి
శ్రీ బుర్రా సీతారామశాస్త్రి
శ్రీ తాతపూడి వెంకట సుబ్బరాయశాస్త్రి
శ్రీ మండా కృష్ణమోహన్
శ్రీ కె.వి.బ్రహ్మానందం
శ్రీ కె. సత్యనారాయణరావు
శ్రీ పోరూరి లక్ష్మీ నరసింహారావు
శ్రీ వాసా గోపీనాధరావు
శ్రీ మైలవరపు శ్రీనివాసు

సారధ్య సంఘం :
కళాప్రపూర్ణ డా॥ ఎస్.టి. జ్ఞానానందకవి
శ్రీ జోస్యుల సూర్యనారాయణ
శ్రీ రెబ్బాప్రగడ వెంకటరాజేశ్వరరావు, ఎం.ఎ.,బి.ఎల్.,
శ్రీ ధూళిపాళ శివరామకృష్ణశర్మ భాగవతార్
శ్రీ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం, ఎం.ఎ., (మ్యూజిక్)
శ్రీ ఎం.అచ్యుత రామయ్య
శ్రీ రేగిళ్ళ సుబ్బారావు
శ్రీ ఎన్.వి.రమణ
శ్రీ కె.వి.వి.ఎస్.ఎన్.మూర్తి
శ్రీ జి.వి. సుబ్బరాయశర్మ
శ్రీమతి పిచ్చుక సీతామహలక్ష్మి

## మే 2000తో గానకళకు 38 ఏళ్ళు నిండాయి

ఎన్నెన్నో ఒడిదుడుకుల్ని తట్టుకుంటూ, అతి పవిత్రంగా భావిస్తూ (ప్రకటనల కోసం ఎన్నడూ చూడలేదు-వాణిజ్య పరంగా ఆలోచించ లేదు) బాధలన్నిటికీ నాలో నేను దిగమింగుకుంటూ పత్రికను వదిలి పెట్టకుండా యీ రోజు వరకు నిర్వహించుకుంటూ వచ్చాను. దానికి కొంత స్థిరత్వం వచ్చిందని సంతోషిస్తూ, జాతీయ అంతర్జాతీయ ఖ్యాతిని చూసి ఆనందిస్తున్న తరుణంలో-అనుకోని శారీరక రుగ్మతలు, పరంపరగా నాపైన వచ్చి పడ్డాయి. వయసా 76 సంవత్సరాలు. గుండెకు సంబంధించిన సమస్య, లివర్‌కు మరో యిబ్బంది - ఇవి రెండూ చాలవన్నట్టు కంటి చూపు మందగించడం - ఇది కొన్ని లక్షల మంది వృద్ధులలో ఏ ఒక్కరికో వచ్చే ఎ.బి.ఎమ్ అనే వ్యాధి. దీనికి మందూ లేదు, ఆపరేషనూ లేదు. క్రమేణా చూపు పోవడమే ఈ వ్యాధి అంతిమ లక్ష్యం. దైవ నిర్ణయాన్ని ఎవరు కాదనగలరు? తుది శ్వాస వరకు పత్రిక నడపాలని వుబలాట పడ్డనాకు ఈ పరిస్థితే కలత పరుస్తోంది. కళ్ళు కనబడని స్థితిలో, బ్రతికి వుండీ పత్రిక నడపలేని స్థితి వస్తే - ఆమాట వూహించు కుంటేనే వ్యాకులత చెందుతున్నాను. జీవితం గురించి నాకెన్నడూ బాధ లేదు- 'జాతస్య మరణం ధృవం' అనే దానిని అలవోకగా తీసికోగలిగిన ధైర్యస్థైర్యాలు నాకెప్పుడూ వున్నాయి. బ్రతికుండగా పత్రిక ఆగిపోతే మాత్రం తట్టుకొనే శక్తి నాకు లేదు.

సంగీత పత్రిక నిర్వహణ అంటే మాటలతో పని కాదు. ఎంతో పలుకుబడి, తగిన పరిజ్ఞానం, సహనం, తీరిక ఇంకా ఇంకా ఎన్నెన్నో చాలా కావాలి. నా తర్వాత ఇది కొనసాగే అవకాశాలు ఎంత మాత్రం లేవు. ఎంతో యోచన చేసి తరచి తరచి అనుభవ సిద్ధంగా చెబుతున్న మాట యిది. సరే! జరిగినంత కాలం జరుగుతుంది. నా శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. చేయి దాటిపోయే పరిస్థితులు వస్తే నే చేయగలిగింది ఏమీ లేదు.బాధాతప్త హృదయంతో వ్రాస్తున్న మాటలివి. ఇన్నేళ్ళుగా పత్రికను ఆదరించిన చందాదారులకు, సంపాదక, సారధ్య సంఘ సభ్యులకు, చేదోడు వాదోడుగా వున్న వ్యాసకర్తలకు, ముద్రాపకులకు, ఇతర విధాల సహకరించిన వారందరికి నా కృతజ్ఞతా పూర్వక అభినందనలు అందజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

- సంపాదకుడు

## అన్నమయ్య భావామృతం కేసెటు మధురిమలు

సుప్రసిద్ధ నర్తకి, నటి (బాలల రామాయణం "సేవ" ఫేం) కుమారి స్మితామాధవ్ (శ్రీమతి, శ్రీ పి.కె. మాధవ్-ఫైనాన్సు డైరెక్టర్ ఎన్‌ఎఫ్‌సిఎల్ కుమార్తె) చక్కని గాయని గూడా. ప్రతిష్టాత్మకమైన సంగీత విద్వత్సభ, కాకినాడలో వరుసగా ఆమె రెండు సంవత్సరాలు సంక్రాంతి గాన సభలలో సంగీత కచ్చేరీలు చేసి పలువురి మెప్పు పొందారు. ఈమె శ్రీ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం ఎం.ఏ (మ్యూజిక్) శిష్యురాలు. వీరి వద్ద చక్కని శిక్షణ పొందిన యీమె అనేక సంగీత సభలలో కచేరీలు చేసారు. అంతేగాక వీరు ఒక చక్కని కేసెటు ఇచ్చారు. ఈ విషయం తెలియగానే కాకినాడ సంగీత విద్వత్సభ వారి సంక్రాంతి గాన సభలలో ఆమె కచేరీ జరుగుతున్న తరుణంలోనే సుమారు 50 కేసెట్లు అమ్ముడు పోయాయి. నిజంగా ఆమె కేసెటు అంతగా బాగుంది. 14 ఏళ్ళ వయస్సున్న ఆమె పాటలో ప్రౌఢత్వం వెల్లివిరిసింది. ఎ వైపు పాడిన వాటిలో శ్లోకం, ఇప్పుడిటు-రేవగుప్తి, పొడగంటి-మోహన, వీణ వాయించెనే-అభేరి, భారకుడు-కళ్యాణి- బి వైపు హరినామము-జాన్‌పురి, బ్రహ్మకడిగిన-ముఖారి, నారాయణతే-బేహగ, వినరో భాగ్యము-శుద్ధధన్యాసి, ఎత్తరే ఆరతులు-సురటి-ఒక దాని కొకటి మించి రక్తిగా, భావస్ఫోరకంగా, సాహిత్య విస్పష్టతతో, ప్రౌఢ గాయనిగా తీర్చిదిద్ది విరాజిల్లాయి.

సంగీతం ఈమె గురువు గారు శ్రీ వైదుర్య బాలసుబ్రహ్మణ్యం గారు కూర్చగా హేమాహేమీలు వాద్య సహకారం అందించడం విశేషం- పుదుక్కోటై ఆర్. రామనాధన్ గారి వాద్య సారధ్యంలో శ్రీ ప్రపంచం సీతారాం-వేణువు, పుదుక్కోటై ఆర్ రామనాధన్, శ్రీ కొక్కొండ సుబ్రహ్మణ్య శర్మ వయొలిన్ శ్రీమతి సరస్వతీ వాసుదేవ్-వీణ, శ్రీ ఎం. సుధాకర్-మృదంగం, శ్రీ జయకుమార్ ఆచార్య (సైడ్ ఎఫెక్టు) తెలుగు వ్యాఖ్యానం డాక్టర్ జె. చెన్నయ్య, ఎక్స్‌పర్ట్ గైడెన్సు శ్రీ కామిసెట్టి శ్రీనివాసులు-రేవగుప్తరచన-గురువు గారే! ఈ కేసెటుపైన వచ్చిన ఆదాయం సుఖశాంతి కల్చరల్ సెంటర్, రోడ్ నెం. 82, జూబ్లీ హిల్సు, హైదరాబాదు-33కు జమ చేయబడును. ఈ కేసెట్ ప్రవేశ పెట్టిన వారు శ్రీ కె.ఎస్.రాజు (ఛైర్మన్ నాగార్జున గ్రూపు)

## రామభక్తి సామ్రాజ్యం-భక్తిరస ప్రధాన కేసెటు

బహుముఖ మేధావి శ్రీ కోకా రాఘవరావు - కళాపీఠాన్ని నిర్వహిస్తున్నారు. వీరికి త్యాగరాజస్వామి రచనలంటే ఎనలేని గౌరవం, భక్తీ వున్నది. వీరికేసెటు వింటే రెండు భావాలు తప్పక గలుగుతాయి. ఒకటి ఔత్సాహిక గాయకులు గూడా నిస్సంకోచంగా కేసెటు విడుదల చేయవచ్చు. రెండు-రాగం, నెరవు, స్వరం బెడద లేకపోయినా భక్తి పారవశ్యంతో-సాహిత్య ప్రాధాన్యతతో స్వామి వారి కీర్తనలు ఆత్మానందానికే గాక-ఆ ఆనందాన్ని పలువురికీ పంచి పెట్ట ప్రయత్నించ వచ్చును. అనే అభిప్రాయము గలుగుతుంది. వీరు స్వామి వారి ఆరాధనలలో చాలా పెద్ద విద్వాంసుల సహకారంతో కచేరీలు చేసారు. సర్వశ్రీ ద్వారం సత్యనారాయణ రావు, పి. కుప్పుస్వామి, సి.వి.వి. శాస్త్రి, ధర్మాల వెంకటేశ్వర రావు, నేమాని సోమయాజులు, పుల్లేటి కుర్తి రామారావు, పి. వెంకటరమణ, ఘంటశాల సత్యసాయి, బి.ఎల్.నరసింహం శ్రీవాసా గోపీనాధరావు 'లెక్చరరు, ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల, హైదరాబాదు వీరికి సహగానం అందించడం మరో విశేషం.

ఇంత సంగీత చరిత్ర గల కోకా రాఘవరావు గారు సంగీత రసజ్ఞుల, మిత్రుల కోరిక మేర త్యాగరాజ స్వామి కీర్తనలు (కేవలం సాహిత్యం

మాత్రం) 2 కేసెట్లు ఇచ్చారు. వీటిలో ప్రారంభ శ్లోకాలు 2, రామభక్తి సామ్రాజ్యం, మేలుకోవయ్యా, రారమాయింటిదాక, హెచ్చరికగా రార, వందనము, శ్రీరామపాదమా, ఏలనీ దయరాదు, ఉయ్యాల లూగవయ్యా, జోజోరామ, పలికిహార తిరె, శ్రీ గణపతిని, రామనన్ను, సీతాపతే, చలమేలరా, నినువినా నామదెందు, సరససామదాన, నగుమోగు గనలేని, శ్రీరఘువీర, అలకలల్ల లాడగ, పవమాన సుతుడు సాహిత్య ప్రాధాన్యంగా పాడి వినిపించారు. ఈ కృతులు పుస్తక రూపంలో గూడా ప్రచురించారు. వెల రూ. 20/- కేసెటు, దొరకు చోటు కోకా రాఘవరావు కళాపీఠం, సరస్వతీ నిలయం, హైదర్‌గూడా మెయిన్‌రోడ్, హైదరాబాదు . ఫోన్-3229123. కేసెటు ఖరీదు ఒకటి రూ. 45/-.

## పుస్తక సమీక్ష

వైజయంతి : చేయి తిరిగిన రచయిత్రి, గాయని, బహుసన్మాన గ్రహీత, శ్రీమతి ళల్లూరి శ్రీదేవి ఎనమండుగురు వాగ్గేయకారుల జీవిత విశేషాలావిష్కరించిన వైజయంతీ మాల యీ పుస్తకం - ఇందు అన్నమాచార్యులు, రామదాసు, జయదేవుడు, త్యాగరాజు, దీక్షితులు, శ్యామశాస్త్రి, క్షేత్రయ, పురందర దాసులు గురించి ముఖ్యమైన ఘట్టాలను ఎంపిక చేసి విషయ వివరణ గావించారు.

జయదేవుని గురించి వ్రాస్తూ తన గీతాల్లో కావ్యమర్యాదను కాపాడుకుంటూనే ఇహపరాలకు ఎంతో ఉపయోగపడే తీరున రచన సాగించాడు. లౌకికత్వం కనబరుస్తూనే ఆధ్యాత్మిక చింతనకు పుపక్రమించారు. జయదేవులు అంటారు.

క్షేత్రయ్య గురించి ప్రస్తావించిచపుడు "అతని పదం ఒక్కటి పూర్తిగా అభ్యసించిన వారికి ఆపదంలో ప్రయోగించిన రాగం పూర్తిగా వశమౌతుంది. ఆ గాయకుడు ఆ రాగం మీద సాధికారాన్ని సంపాదించు కొనగలడు" అని వ్రాసారు.

అన్నమయ్య విషయంలో "అన్నమాచార్యుల సంకీర్తనలు శృంగార రసోపేతమైన దీప కళికలు, మచ్చుతునకలు- దేనికదే ఒక కలికి తురాయి. ఒకో పదం ఒకో ముత్తెం. ఒకో అక్షరం ఒకో వజ్రం అంటారు. ఇదే విధంగా అందరి గురించి స్పష్టమైన అవగాహనతో రసవత్తరంగా మలచి మనకు అందించారు. సంగీతజ్ఞులు సంగీత ప్రియులందరు తప్పక చదవ వలసిన పుస్తకం యిది.

టి.టి.డి. వారి ఆర్థిక సహాయంతో ముద్రింప బడిన డెమ్మి 1/8 సైజులో 220 పేజీల ముచ్చటైన పుస్తకం వెల రూ. 90/- ప్రతులకు - శ్రీమతి కె. శ్రీదేవి, కేర్‌ఆఫ్ శ్రీ కె. మురళీకృష్ణ- ఎ-2, పి అండ్ టి క్వార్టర్స్, సర్దార్ పటేల్ రోడ్ సికందరాబాదు. ఫోన్ - 7843344.

## క్షేత్ర భారతం

భారతదేశంలోని అనేక రాష్ట్రాలలో వున్న దేవాలయాలు-వాటి వివరాలు సంపుటీకరణ జేసిన పుస్తకం యిది. దీనిని కూర్చిన వారు శ్రీమతి గోటేటి గౌరీ సరస్వతి ఎమ్.ఎ., వీరు స్వయంగా దర్శించి సేకరించి విశేషాలే పెక్కులు ఇందు వుండటం విశేషం. వాటన్నిటిని ఓపికతో క్రోడీకరించి టి.టి.డి. వారి ఆర్థిక సహకారంతో యీ పుస్తకాన్ని ఉత్కంఠ భరితంగా వెలువరించారు. 1/8 డెమ్మిలో 183 పేజీలున్న యీ గ్రంథం వెల రూ. 60/- విశాలాంధ్ర వారి అన్ని షాపులలోను ఇవి దొరకును. దైవచింతన, క్షేత్ర దర్శనాభిలాష గలిగిన వారందరూ తప్పక యీ పుస్తకాన్ని చదవడానికి ఇష్టపడతారు.

జి. గౌరీ సరస్వతి గారి విలాసం - 3-6-769 హిమాయత్‌నగర్ - హైదరాబాదు - 29.

## తులసీరామ కథాసుధ (ప్రథమ భాగము)

ద్విభాషా హరికథా ప్రచారకులు, హిందీ పండితులు శ్రీ తుర్లపాటి శంభయ్యా చార్య బి.ఏ రామచరిత మానస్ గో స్వామి తులసీదాస్ రచన చదివిన కొద్దీ ప్రేరణ పొందారు. వారి రామాయణ ఘట్టాలను కొన్నిటిని తెలుగులోకి అనువదించగా, వనితాజ్యోతి ఆంధ్రప్రభ మున్నగు పత్రికలలో ప్రచురణ జరిగాయి. ఆ స్పందనతో వీరు పై గ్రంథాన్ని పాదుకా పట్టాభిషేకం వరకు ప్రథమ భాగంగా ప్రచురణ గావించారు. తులసీదాస స్వామి భావాలను అతి మనోహరంగా వీరు అనువదించడమే గాక 'హిందీలో వారు వ్రాసిన కొద్ది కొద్ది భాగాలను గూడా ప్రచురించి హిందీ రాని వారికి గూడా ఉత్సాహం గలిగించారు. తుర్లపాటి వారి కృషి బహుధః శ్లాఘనీయమైంది. తులసీదాను మనోగత భావాలను తెలుసుకోవడానికి యీ పుస్తకం ఎంతైనా వుపకరిస్తుంది.

1/8 క్రౌన్ సైజులో 74 పేజీలు గల యీ పుస్తకం ఖరీదు రూ. 10/- ప్రతులకు-తుర్లపాటి శంభయ్యా చార్య - అన్నపూర్ణా నిలయము - ఎల్.ఐ.జి. - 125 హౌసింగు బోర్డు కాలనీ - గుంటూరు-5. ఫోన్ : 243676.

## సత్కళావాహిని కాకినాడ వారి అనితర సేవా నిరతి

భక్తి సంగీత సంస్థగా ఎనలేని సేవచేస్తూ, వారిదైన సుందర భవనాన్ని 15 లక్షల ఖర్చుతో ఎన్ఎఫ్‌సిఎల్ రోడ్డులో నిర్మించి కాకినాడలో గర్వ కారణమైన రీతిలో కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి కూడా పొందారు. ఇదంతా ఒక ఎత్తయితే - మరో మహత్తర కార్యక్రమాన్ని ఎవరూ వుహించని రీతిలో నిరంతరంగా, యిటీవల కొన్నేళ్ళుగా వీరు కొనసాగిస్తున్నారు. అదేమంటే- ఎవరి ఇంటనైనా విపత్తు ఏర్పడితే (ఎవరైనా పరమ పదిస్తే) వెంటనే సత్కళావాహిని వారి బృందం అక్కడకు చేరుకొని, అదేచోట ప్రక్కనే కూర్చుని భక్తి సంగీతాన్ని ఆలపిస్తున్నారు. ఇలా సేవాకాలం నిర్వహించడానికి కనీసం 25 మంది ముందుకొచ్చారు.

వారమని కాని, వర్జమని కాని, తిధి అని గాని పట్టించుకోకుండా క్షణాల మీద అక్కడకు చేరుకుంటున్నారు. పుట్టుట గిట్టుట కొరకే అనేవేదాంత వాక్యాన్ని అలవోకగా తీసుకొని ఆదర్శంగా నిర్వహిస్తున్నారు. అందరి మెప్పును పొందుతున్నారు. అయితే ఇలాంటి కార్యక్రమానికి అంగీకరించే చోటకే వీరు వెడుతున్నారు. అక్కడక్కడ

అపశృతులు వినిపిస్తే వదలి వేస్తున్నారు. అలాంటి సందర్భాలు బహు అరుదు.

దీనివల్ల రెండురకాల మేళ్ళు జరుగుతున్నవి. ఒకటి - అక్కడ భక్తిమయమైన, భక్తి పరమైన వాతావరణమే తప్ప మరోటి కనిపించడం లేదు. వినిపించడం లేదు. ఆ వాతావరనాన్ని ఛేదించి విలాపాలు విన రావటం లేదు. హిందూ సమాజంలోని లౌకిక, బాహ్య, సామాజిక చిహ్నాలు - సంయమనం పాటించ దలచుకొన్న వారిని గూడా ఏదో విధంగా ఏలాగోలాగ ఏడిపించే అసహజ ప్రయత్నాలకు, అవసరం మించిన పరామర్శలకు యీ భక్తి రంజని కార్యక్రమం అడ్డు కట్టగా నిలుస్తోంది. అందరూ సంయమనం పాటించ గలిగేలా పునాదులు వేస్తోంది. అసలిలాంటి కార్యక్రమం చేయాలనే తలంపు వచ్చినందుకు సత్కళావాహిని సభ్యులను ఎంతగానో అభినందించాలి. ఇలాంటి కార్యక్రమాలకు వెళ్ళుటకు ప్రోత్సాహన్నిస్తున్న మగ వారినీ ఈ సందర్భంగా కొనియాడాలి. శ్రీ ఇ.వి. కృష్ణమాచార్యులు సృజనాత్మకత గల వారు. వారి ఆలోచనలే విభిన్నంగా వుంటాయి. దానికి తోడు వారి కుటుంబ సభ్యుల సహకారం గూడా ఎనలేనిది. వారు ఎంచుకొన్న బృంద సభ్యులూ అలాంటి వారే! అధ్యక్షురాలు కె. రత్నకుమారి గారు, కార్యదర్శి సరోజిని గారు అందుకు ప్రతీకలు. కబుర్లు చెప్పడం వేరు. కార్యసాధన చేసి చూపడం వేరు. వారందరిని హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను.

-సంపాదకుడు

## గ్రీష్మతాపంలో పన్నీటి జల్లు
## రాధా వెంకటాచలం మనోహర గానం

14-5-2000న సంగీత స్రవంతి కాకినాడ వారు సరస్వతీ గాన సభ సౌజన్యంతో ఏర్పాటు చేసిన రాధా వెంకటాచలం గారి గాత్ర సంగీత కచేరీ అద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. ఢిల్లీ విశ్వ విద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసరుగా (కర్నాటక సంగీతం) పని చేస్తున్న వీరు సుప్రసిద్ధ గాత్ర విద్వాంసులు శ్రీ టి.ఆర్. సుబ్రహ్మణ్యం శిష్యురాలు. నూటికి నూరు పాళ్ళు వారి పోకడలు ఆకళింపు చేసుకొని, తనదైన బానీని జత చేసికొని పాడే వీరితీరు యువతకు మార్గదర్శకం. బెహాగ్ రాగవర్ణంతోనే (వారి గురువు గారి రచన) శ్రోతలను ఆకట్టుకొన్నారు వీరు. మోహన రాగంలో చక్కని ప్రస్తారంతో స్వరం ఎందుకో బాగ తెలియదు అనే త్యాగయ్య గారి అపురూప కీర్తన, బృందావన సారంగ రాగంలో "కమలాప్తకుల" దేవ గాంధారి రాగంలో మరో అపురూప కీర్తన - రాగ ప్రస్తారం ఇవన్నీ ఒక ఎత్తు అయితే శంకరాభరణం రాగం ప్రధాన అంశంగా తీసుకొని అందు పల్లవి సుస్వర నాదమే జీవము - సదా శివుని దలచుతో కానడ, ద్విజావంతి, సురటి రాగాలు మేళవించి, ఆలపించి -చక్కని విన్యాసంతో, వివిధ నడకలతో, గతులతో పల్లవిని సుసంపన్నం చేసారు. ఇక్కడే తని విన్యాసం పి. సతీష్‌కుమార్ అద్భుతంగా వాయించారు మృదంగం మీద. శ్రీ కొమాండూరి కృష్ణమాచారి వయోలిన్ సహకారం హృద్యంగా సాగింది. గ్రీష్మతాపం విపరీతంగా వున్న యీ రోజు సంగీత ప్రియులకు సేద తీర్చింది రాధా వెంకటాచలం గారి కచేరీ.

అంతకు ముందు వర్ధిష్ణు కళాకారిణి పి. అంజనీ శ్యామల వీణా వాదనం చి॥ ఎం.ఫణికుమార్ మృదంగంతోను, చి॥ ఆర్.జయదేవ్ ఘటంతోను ముచ్చటగా సాగి మురిపించింది.

## తెనాలి శ్రీ సీతారామ గానసభ

అధ్వర్యంలో వార్షికంగా జరిగే శ్యామశాస్త్రి, తాగ్యబ్రహ్మల జయంత్యుత్సవాలు స్థానిక లక్ష్మీప్రసాద్ కళ్యాణ మండపంలో ఈనెల 5న ఆరంభింపబడి 12వ తేదీన పరి సమాప్తమైనాయి. తెనాలి శాసన సభ్యురాలు గోగినేని ఉమ ముఖ్య అతిధిగాను తెనాలి మున్సిపల్ ఛైర్మన్ యడ్ల గంగాధరరావు జ్యోతి ప్రజ్వలన తోను ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆరోజు గాత్రకచ్చేరి చేసిన టి. కృష్ణ (మద్రాసు) మ్యూజిక్‌లో పిహెచ్.డి చేయటం గమనార్హం. ఈ యువగాయకునికి సంగీతంలో మంచి భవిష్యత్తు ఉందనడంలో సందేహం లేదు. సంగీత ప్రపంచానికి సుపరిచితులైన డా॥ టి.లోకనాధ శర్మ గారికి ఈయన తనయుడైన కారణంగా కూడ యీయన సంగీత విద్యలో ముందడుగు నిశ్చయంగా వేయగల్గుతాడు. 6వ తేది 8వ తేది గానం చేసిన టి. సూర్యకాంతం, దేశిరాజు కామేశ్వరి (గుంటూరు), టి.కె. సరోజ టి.కె.ఎల్. సుజాత (విజయవాడ) గార్ల కచ్చేరీలు శ్రోతలకు వీనుల విందు చేశాయి. 7వ తేదీన జరిగిన ధూళిపాళ శివరామకృష్ణ శర్మ హరికధా కార్యక్రమం జనరంజకంగా సాగింది. 9వ తేదీన త్యాగరాజ స్వామి వారి ఉపచార కీర్తనలు సంగీత విద్వాంసురాలు వి.యస్.లక్ష్మీరావు తన శిష్యుల సహకారంతో నిర్వహించారు. అదే రోజు చల్లపల్లి సీతారామశాస్త్రి గారి గాత్ర కచ్చేరి జరిగింది. 10వ తేది త్యాగరాజ స్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహింప బడ్డ పూజాది క్రతువులువానిలో పాల్గొన్న గాయక, గాయనీ మణుల భక్తి శ్రద్ధల్ని ప్రతిబింబింప చేశాయి. అనంతరం త్యాగరాజ పంచరత్న కీర్తనలు బృందగానం చేశారు. కుమారి పంతుల రమన(విశాఖపట్నం) గాత్రకచ్చేరి 11వ తేదీన జరిగింది. ఈమె తన గాత్ర మాధుర్యంతో, సుశిక్షితమైన విద్వద్ధర్మంతో రసికులను రంజింప చేసింది. పంతువరాళి రాగాలాపన, దానిలో పాడిన శివశివయన రాదా అనే త్యాగరాజ కీర్తన ప్రత్యేక అంశంగా ప్రస్తారించారు. ఈమె ప్రధానాశంగా చేపట్టిన శంకరాభరణం విస్తృత రాగాలపన ఆరాగంలో పాడిన 'సరోజ దళనేత్రి అనే శ్యామశాస్త్రి కీర్తన, చరణంలోని సామగాన వినోదిని అనే చోట గాయని చేసిన నెరవు, స్వరకల్పనలు శ్రోతల్ని మిక్కిలిగా ఆకర్షించాయి. ఆఖరు రోజైన 12వ తేదీన డా॥ ములుకుట్ల బ్రహ్మానంద శాస్త్రి త్యాగబ్రహ్మకీర్తనలలోని నిగూఢ తత్వాన్ని సోదాహరణంగా విశదీకరించిన తీరు అనన్యసాధ్యం. గానానికి బాణి వున్నట్లు ప్రసంగానికి కూడ శైలి వుంటుంది. వీరి భాషణ భాషాపుష్టితో, భావోద్వేగంతో, అనర్గళంగా ప్రవహించి శ్రోతల్ని మంత్రముగ్ధుల్ని చేస్తుందనటంలో అతిశయోక్తి లేదు. వీరు ప్రవచిస్తూ, సూచించిన

మేరకు త్యాగరాజ కీర్తనలను గానం చేసిన శ్రీమతి ఇందిరా కామేశ్వర రావు, ఆమె శిష్యురాలు ఎం. రాధిక అభినందనీయులు. ఈ కార్యక్రమం రెండు విధాలుగా శ్రోతలకు ప్రయోజనం సమకూర్చింది. ఒకటి బ్రహ్మానంద శాస్త్రి గారి ప్రవచన మాధుర్యం, రెండు ఇందిర కామేశ్వర రావు గారి గాన ప్రావీణ్యం

చివరిగా సభాకార్యదర్శి టి.పి. శాస్త్రి గారి వందన సమర్పణతో కార్యక్రమాలు ముగిశాయి.

## నల్లగొండలో వాగ్గేయకార ఉత్సవాలు

కళ మానవ జీవితానికి పారమార్థిక ప్రయోజనం కలిగిస్తుంది. భౌతిక సౌఖ్యాల కతీతమైన మానసిక ఆనందాన్ని కలిగించటంలో కళలు ప్రాధాన్యత వహిస్తాయి. అని గీతా విజ్ఞాన సమితి అధ్యక్షులు శ్రీ కె. చిన వెంకటొరెడ్డి గారుఓ సభలో అన్నారు.

శ్రీ అన్నమాచార్య సంకీర్తనా ప్రచార సమితి వారి 221వ కార్యక్రమంగా మంగళవారం నాడు స్థానిక రామాలయంలో ఏర్పాటయిన వాగ్గేయకార ఉత్సవాల సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ఉత్సవాలను ప్రారంభించారు. మొదటి రోజున తిరుపతి పద్మావతీ విశ్వవిద్యాలయ సంగీత విభాగ అధిపతి, తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసులు, ప్రసిద్ధ వేణువాద్య విద్వాంసులు శ్రీ ప్రపంచం సీతారాం గారి వేణుగాన సభ జరిగింది. వారు హంసధ్వని, అభేరి శంకరా భరణం రాగాలను విస్తరింప జేసి, హృద్యంగా వినిపించిన తీరు శ్రోతలను ఆనంద పరిచింది. శ్రీ బి.యస్. నారాయణన్ వయోలిన్ తోను, శ్రీ నేమాని సోమయాజులు మృదంగంతోను, శ్రీ యన్.సి. రఘునందన్ ఘటంతోను సహకరించి కార్యక్రమాన్ని రక్తి కట్టించారు.

తొలుత సమితి కార్యదర్శి డా॥ ఏ. శ్రీరంగాచార్య కార్యక్రమ పరిచయం చేశారు. డాక్టర్ ఆర్. రాంబాబు ఆహ్వానం పలుకగా శ్రీ ఆంజనేయులు కళాకారులను సభకు పరిచయం చేశారు. ముఖ్య అతిధి శ్రీ కె. చినవెంకట్ రెడ్డి కళాకారులను శాలువాలతో, జ్ఞాపికలతో సన్మానించారు. యూనివర్సల్ గిఫ్ట్ ఆర్టికల్స్ అధినేత శ్రీ రవీంద్రాచారి ప్రత్యేకంగా తయారు చేసిన త్యాగరాజ జ్ఞాపికలను కళాకారులకు బహూకరించారు. త్యాగరాజ జయంతిని పురస్కరించుకుని రూపొందించిన ఈ కార్యక్రమం కుమారి కె. శ్రీదేవి ప్రార్ధనతో ప్రారంభమయింది. సమితి అధ్యక్షులు శ్రీ ముడుంబై పురుషోత్తమా చార్యుల వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

రెండవ రోజున జరిగిన 'అన్నామాచార్య గాన వాహిని కార్యక్రమంలో హైదరాబాదు మహబూబియా జూనియర్ కళాశాల ఆంగ్ల ఉపన్యాసకురాలు శ్రీమతి బాలాత్రిపుర సుందరి గారు అన్నమయ్య కీర్తనలను మధురంగా ఆలపించారు. దేవదేవం భజే, కులుక కనడవరో వంటి ప్రసిద్ధ కీర్తనలను ప్రశంసనీయంగా గానం చేశారు. శ్రీ బి.ఎస్.నారాయణన్ వయోలిన్ తోను, శ్రీ ఆర్. శ్రీరామచంద్ర మూర్తి మృదంగంలోను, శ్రీ ఎన్. మల్లేశం రిథమ్స్ తోను సహకరించారు. రంగస్థల, సినీ నటులు శ్రీ జి. సత్యం వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమ సమర్పకులు అయిన మారుతి ఎంటర్‌ప్రైజెస్ అధిపతి శ్రీ బి. శంకరయ్య కళాకారులను సన్మానించారు. సమితి సభ్యులు శ్రీమతి ఎన్.సి. జానకీరామనాధన్ జ్ఞాపికా ప్రదానం చేశారు. డా॥ ఆర్. రాంబాబు వందన సమర్పణతో సభ ముగిసింది.

మూడవ రోజున జరిగిన "వాగ్గేయకార సంగీత సభలో స్థానిక సంగీత విద్వాంసులు శ్రీ ఎం. అప్పలాచార్య, డా॥ ఎ. శ్రీరంగాచార్య, శ్రీ ఎం. పురుషోత్తమాచార్య వాగ్గేయకారుల రచనలను మృదు మధురంగా ఆలపించి శ్రోతల నానంద పరిచారు. జయదేవ, అన్నమయ్య, పురందర దాసు, క్షేత్రయ్య, నారాయణ తీర్థ, రామదాసు, త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి, పట్నం సుబ్రహ్మణ్యం అయ్యర్, మైసూర్ వాసుదేవాచార్య, తూము నరసింహదాసు అనే పన్నెండు మంది వాగ్గేయకారుల రచనలను పాడి, శ్రోతలను రంజింప చేసారు. డా॥ వి.సునీల్ ఈ వాగ్గేయకారుల జీవిత విశేషాలను సభకు క్లుప్తంగా పరిచయం చేశారు. శ్రీ కె.ఎల్.ఎన్. మూర్తి వయోలిన్ తోను, శ్రీ ఆర్.ఎస్.ఆర్. మూర్తి మృదంగంతోను, శ్రీ ఎం.లక్ష్మీనారాయణ రిథమ్స్ తోను సహకరించారు. కార్యక్రమ సమర్పకులైన దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ శ్రీ వెంకటేశ్వర్లు కళాకారులను ఘనంగా సన్మానించారు. సమితి సభ్యులు శ్రీ డి. అమమరేందర్ రావు జ్ఞాపికా ప్రదానం చేశారు. తొలుత శ్రీ ఎ.ఎస్.ఆర్. ఆంజనేయులు కళాకారులను సభకు పరిచయం చేయగా చివరలో ఎం. రఘురాములు వందన సమర్పణ చేశారు.

## వైభవంగా ముగిసిన జయంత్యుత్సవాలు

మచిలీపట్నం : గత 35 సంవత్సరాలుగా మచిలీపట్నం శ్రీ త్యాగరాజ సంగీత విద్యాపీఠం వారు అత్యంత భక్తి శ్రద్ధలతో సంగీత జగద్గురువు శ్రీ త్యారాజ స్వాముల వారి అరాధన మరియు జయంత్యుత్సవాలు జరుపుచు సంగీతాభిమానుల అదరాభిమానాలు చూరగొనుట జగద్విదితమే. దేశంలో పేరెన్నిక గన్న గొప్ప గొప్ప విద్వాంసుల గానసభలు ఏర్పాటు చేయడం మాత్రమే గాక కొత్తగా కచేరీలు ప్రారంభించిన ఎంతో మందికి అవకాశములు కల్పించి ప్రోత్సహించిన ఎంతో మందికి అవకాశములు కల్పించి ప్రోత్సహించి - ఈనాడు ఆంధ్రదేశంలో వారు గొప్ప కళాకారులుగా రూపు దిద్దుకొనుటకు కారణమై శ్రీ త్యాగరాజ సంగీత విద్యాపీఠం పలు సంగీత సభలకు మార్గదర్శకమైనది.

మే 7,8,9 తేదీలు శ్రీ త్యాగరాజ సంగీత విద్యాపీఠం వారు నిర్వహించిన జయంత్యుత్సవాలు ఒకప్రత్యేకతను సంతరించుకొని మచిలీపట్నం సంగీతాభిమానులకు ఒక మధురానుభూతిని కలిగించినవి.

7వ తేది సాయంకాలం శ్రీమతి బి. సరస్వతి, శ్రీమతి వి.కృష్ణవేణిల గాత్ర యుగళం జరిగింది. శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుల వారి యొద్ద సంప్రదాయ సిద్ధంగా విద్యనభ్యసించిన వీరి కచేరీ ఎంతో హృద్యంగా సాగింది. మధ్యమావతి రాగాలాపన చేసి, పాలించు కామాక్షి అను కీర్తన పాడి శ్రోతలను మంత్ర ముగ్ధులను చేశారు.

శహన వర్ణంలో ప్రారంభించిన వీరి కచేరీలో లతాంగి, లలిత రాగాలు ఎంతో సునాయాసంగా సోదరీమణులు ఆలపించి శ్రోతలపై పన్నీటి వర్షం కురిపించారు. ఆర్. దినకర్ వయోలిన్‌పై బి.వి.యస్. ప్రసాద్ మృదంగంపై యం.విజయకుమార్ ఘటంపై సహకరించి కచేరికి ఎంతో నిండుతనం కలిగించారు. 8వ తేది సాయంకాలం బరహంపూర్ వాస్తవ్యులు చి॥మారెళ్ళ కార్తీక్ తన గాత్ర మాధుర్యంతో పాటు, వయోలిన్ వాయించి సభను రంజింప చేశాడు. తరువాత త్యాగరాజ సంగీత పీఠ విద్యార్థి వి. మహేష్ గాత్ర కచేరి జరిగింది. ఆ తరువాత శ్రీ త్యాగరాజ కౌముది అను ప్రత్యేక కార్యక్రమం జరిగింది. గాంధి కస్తూరిబా సంగీత నృత్య కళాశాల నిర్వహించిన ఆ నూతన ప్రక్రియలో శ్రీమతి నూలి వెంకట లక్ష్మీదేవి వ్యాఖ్యాతగా శ్రీమతి మానూరి వెంకట రమణ సీత, శ్రీమతి దశిక నాగపద్మిని గాయనీ మణులుగా వ్యవహరించారు.

9వ తేది సాయంకాలం జరిగిన కుమారి టి.కె.సరోజ గాత్ర కచేరి ఈ జయంత్యుత్సవ సభలకు మంచి ముగింపు కలిగించింది. చి॥ సరోజ రంజని రాగంలో పాడిన దుర్మార్గ చరాధముల దొరనీవనజాలరా అను కీర్తన, తోడి రాగంలోని కొలువమ రెగదా అను త్యాగరాజ స్వామి వారి కీర్తనలు శ్రోతలను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. ఈ తరువాత శ్రీ త్యాగరాజస్వామి వారి పంచరత్న కీర్తనల బృందగానంతో ఉత్సవాటు జయప్రదంగా ముగిశాయి. ఈ త్యాగరాజ విద్యాపీఠం వారి కృషి సంగీతాభిమానులు ప్రశంసించారు.

## సితార్ విద్వాంసులు
## పండిట్ రవిశంకర్‌తో ముఖాముఖి

- శ్రీ వి. ముకుందశర్మ

భారతీయ సంగీత ధరణిలో ఘనచరిత్ర, ఉజ్వల వర్తమానం, భావిదార్శికత, కలగలసి ఓ విరాడ్రూపంగా భాసిల్లుతున్న విద్వన్మణిని క్రీగంటి చూపుతో అవగతం చేసుకోవాలంటే అది గగనకుసుమం లాంటి ప్రయత్నమే అవుతుంది. అటువంటి వారిని సమగ్రంగా పరిచయం చెయ్యాలనే ఆలోచనే సాగర తీరాన నిలబడి దాని గహన సీమాంతరాలను చూడాలనే యత్నం. అయినప్పటికీ మనసు ఊరుకోక కొంతవరకైనా అవగాహన చేసుకోవాలనే తపన ఈ సంగీత కళాపయోనిధిని దోసిట పట్ట బోవటం.

అటువంటి తపనలోని క్షణికం పండిట్ రవిశంకర్ గారితో ఈ ఎదుర్కోలు సన్నాహం. వీరిని భారతీయ సంగీత రాయబారిగా ఎందరో పలుమార్లు కొనియాడారు. ఈమద్యనే సుబ్బిరామిరెడ్డి కళాపీఠం సహస్రాబ్ది జీవిత ప్రతిభా పురస్కారం (Subbirami Reddy Kala Peetham Lifetime Millemiuums Distinction Award) అందుకోవటానికి విశాఖ నగరానికి విచ్చేసిన సందర్భంగా వారు యిచ్చిన ఈ ముఖాముఖి కార్యక్రమం.

ముకుంద శర్మ : పండిట్ జీ! నమస్కారం! (ము.శ) :

పం.రవిశంకర్ (ర.శం) : నమస్కారం!

ము.శ: ఎంత అసమాన ప్రతిభ! సితార్ విద్వాంసులుగా ఒకసారి నేలచుట్టి భారతీయ సంగీత సరిహద్దులను భూగోళం నలుమూలలా వ్యాపింప జేసారు. గ్రామఫోను రికార్డులనేకమిచ్చారు. సింఫనీ వయోలిన్ విద్వాంసులు యహూదీ మెనూహిన్‌తో కలసి సంగీత ప్రదర్శనలు ఇచ్చారు. మరొక ప్రక్క సంగీత దర్శకులుగా "సారే జహాసే అచ్ఛా" మొదలికొని "కాబులివాలా" చిత్రం, ఇంకా మరెన్నో వాటికి సంగీతాన్ని సమకూర్చి జాతీయ , అంతర్జాతీయ పురస్కారాలను అందుకున్నారు. అంతే గాక రచయితగా, సంగీతాధ్యాపకులుగా కూడా బహుధా మన్ననలందుకున్నారు. "ప్రీమియం ఇంపీరియల్ ఆర్ట్స్ అవార్డు", "జూలియట్ హోలిస్టర్ అవార్డు", "ద పోలార్ మ్యూజిక్ ప్రైజ్", అలాగే అత్యుత్తమ పౌరపురస్కార మైనటువంటి భారతరత్న, ఫ్రాన్స్ దేశపు "కోమోంద లా లేజియోదోనా"లను మీరందుకున్నారు. ఇటువంటి అచలాగ్రస్థితిలో ఈ క్షణం మీకెలా అనిపిస్తున్నది?

ర.శం. : ఈ స్థితికి కారణభూతులైన నా గురువర్యులకు, ఆ పరమాత్మకు సర్వదా కృతజ్ఞుడిని.

ము.శ : జీవిత గమనంలో ప్రతీ ఒక్కరూ ఆటుపోట్లను ఎదుర్కోవలసి వస్తూంటుంది. అటువంటివి మీరేమైనా ఎదుర్కోవలసి వచ్చిందా?

ర.శం. : అనూహ్యంగా వుండవచ్చు గానీ, నేనూ జీవితంలో నిమ్నోన్నతాలను చాలా చూడవలసి వచ్చింది. ఒక విధంగా కళాకారుడిగా స్థిరపడడానికి ఎక్కువ సమయం పట్టలేదు. అందుకు నేను అదృష్టవంతుడిగా భావిసున్తాన్నాను. సితార్ వాదకునిగా 1939లో ప్రదర్శనలు ప్రారంభించాను. అప్పటి నుంచి విజయవంతంగా ప్రదర్శనలిస్తూ వచ్చాను. ఇతర కళాప్రక్రియలను కూడా చేపట్టాలని నృత్యనాటికలకు దర్శకునిగా నృత్యరీతులను సమకూర్చడం, సంగీత దర్శకుడిగా "డిస్కవరీ ఆఫ్ ఇండియా" మొదలైన వాటికి సంగీత రూపకల్పన చేయడం జరిగింది. వీటన్నిటికి చాలా వ్యయప్రయాసలకు గురి కావలసి వచ్చింది. చాలా ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది. తథాపి చక్కని విజయాన్ని పొంద గలిగాను.

ము.శ. : మీరు బాల్యంలోనే పాశ్చాత్య సంస్కృతీ ప్రభావితులవడం వల్ల ప్రాచ్యదేశ సంగీతాన్ని వెలుపల నుండి చూడగలిగారు. అలాగే భారతీయులవడం వలన మన సంగీతాన్ని లోపల నుండి చూడ గలిగారని నేననుకుంటాను. మీరు నాతో ఏకీభవిస్తారా?

ర. శం : "ప్రాచ్యదేశ సంగీత"మన్న మాట నేనంగీకరించను. ప్రాచ్చదేశమంటే మధ్యతూర్పు ప్రాంతమనవచ్చు. జపాన్ కావచ్చు. మరేతర తూర్పుదేశ సంగీతమవచ్చు. భారతీయ సంగీతం మాత్రం నాకు మీరన్నట్టుగా చిన్నప్పుడు నేను ఐరోపా దేశాలలో ఉండడం వలన కొంత వరకు భారతీయ సంగీతంపైన గౌరవాభిమానాలు ఎక్కువగా కలగడం మాత్రం జరిగింది.

ము.శ : వర్తమాన సంగీతంలో ఈ మధ్యవస్తున్న 'ఫ్యూజన్ మ్యూజిక్' అనే మిశ్రమ సంగీత రీతుల పట్ల పెరుగుతున్న ఆదరణ చూసి మీరు

ఆందోళన వ్యక్త పరిచారు. ఈ తరం యువత శాస్త్రీయ సంగీతపు సొగసులను అవగాహన చేసుకోలేక పోతున్నదని కూడా వాపోయారు. కాని మీ సోదరులు, అతులిత నాట్యకళాకారులు అయిన ఉదయశంకర్ భారతీయ నృత్య రీతులలో ఒక విప్లవాన్ని తీసుకొచ్చారు. మిశ్రనాట్యరీతికి మనదేశంలో పునాది వేసారు. సంపూర్ణంగా ఏ ఒక్క శాస్త్రీయ రీతిని ప్రతిబింబింప జేయని ఓ మిశ్రమ నాట్యరీతిని రూపొందించి ప్రసిద్ధి కెక్కారు. మీరు కూడా లండన్ సింఫనీ వాద్యబృందంతో కలిసి ప్రయోగాలు చేసారు. అటువంటప్పుడు ఈ మిశ్రమ సంగీతధోరణి కూడా అటువంటి సృజనాత్మక పరిణతిగా ఎందుకు గుర్తించ కూడదు?

ర.శ : మీ సందేశం నివృత్తి చేస్తాను. "మిశ్రమం" అన్నమాటకి ఈ నాటి వాడుకను బట్టి చూస్తే అందులోనుండి కొంత, ఇందులో నుండి కొంత సంగ్రహించిన, సంకరమైన "కాక్టైల్" లా ధ్వనిస్తుంది. మీరు నా సోదరుని గురించి ప్రస్తావించారు గనుక ఆయన గురించి కూడా వివరిస్తాను. ఆయన అనుసరించిన రీతిని 'మిశ్రమం' అనడానికి వీలులేదు. ఆయన దాదాపు 60 శాతం కథాకలి నుంచి కొంత కొంత భరతనాట్యం, మణిపురి ఇంకా ఇతర జానపద నాట్యరీతుల నుంచి, భారతదేశ నలుమూలలలోని ఆదివాసుల నృత్యరీతుల నుంచి సంతాల్, భిల్, ఖోల్, ఇలా కేవలం భారతీయత కలిగిన రూపాలనే తీసుకున్నారు. అంతే గాని పాశ్చాత్య నాట్యరీతులను గాని ఆధునిక నాట్యాన్ని గాని సమ్మిశ్రమం చేసి ప్రాచుర్యం చేయడానికి ఎంత మాత్రం ప్రయత్నించ లేదు. ఆయన ప్రప్రథమంగా ప్రదర్శనకి కొత్త ఆకృతినిచ్చారు. అజంతా, ఎల్లోరా, మహాబలిపురం, కోణార్క్ మొదలైన శిల్పాల నుండి ఆహార్యాన్ని గ్రహించి ఏ విధంగా జనరంజకంగా ప్రదర్శించాలో చూపారు.

ఒక మూసలో పోసిన విధంగా కాకుండా వైవిధ్యమైన అంశాలను పురాణాల ఉండీ, జానపద నాట్యరీతుల నుండి అలాగే ప్రాంతీయ నృత్యప్రక్రియల నుంచి స్వీకరించి అంశాలకు తగిన విధంగా లైటింగును ఏర్పాటు చేస్తూ కార్యక్రమ వ్యవధిని కూడా దృష్టిలో వుంచుకుని ప్రేక్షకులు ఆనందించేలా కార్యక్రమం రూపొందించే వారు కానీ వారిని అలసటకి గురి చేసేవారు కాదు. ఐతే దురదృష్ట వశాత్తూ వారినింతవరకూ ప్రభుత్వాధికారుల నుంచి విమర్శకుల వరకూ ఎవరూ సరిగా అవగాహన చేసుకో లేకపోయారు. ఈరోజు ఏ నృత్య ప్రదర్శన చూసినా ఆయన బాణీచాయలు కనిపిస్తూనే వుంటాయి. ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని ప్రదర్శనను రూపకల్పన చేయడం అన్న ఆలోచనకు బీజం వేసింది మా అన్నయ్యగారే. ఈ సంవత్సరం డిశంబరు 8వ తేదీన వారి శతజయంతిని జరుపుకుంటాం.

నేను కూడా 60, 65 సంవత్సరాల క్రితం కచేరీలు ప్రారంభించినప్పటి నుండి శ్రోతలు మెచ్చే విధంగా కచ్చేరీలు చేయడానికి చాలా పంథాలను మార్చుకోవలసి వచ్చింది. ఎక్కువ మంది శ్రోతలున్నప్పుడు జనాదరణ పొందిన రాగాలనే ఎంచుకొనేవాడిని. కేవలం సంగీత రసజ్ఞుల కోసం అయితే సంప్రదాయం నుంచి ఒక్కింత కూడా తొణకకుండా శాస్త్రబద్ధంగా ప్రదర్శనలు ఇచ్చేవాడిని.

మీరు సింఫనీ గురించి ప్రస్తావించారు. నేనిచ్చిన రికార్డులు వింటే మీకే తెలుస్తుంది. వాద్యాలు పాశ్చాత్యమైనవి అయినప్పటికీ సంగీత రచన మాత్రం పూర్తిగా మన రాగ తాళాల ఆధారంగానే కూర్చాను. అంతే కాని ఈనాడు ప్రాచుర్యంలో వున్న పాశ్చాత్య బాణీని గాని, మార్గాన్ని గాని, ఎటువంటి డ్రమ్ బీట్సు గాని ఉపయోగించ లేదు.

ము.శ : మీరనేది మీరు చేసిన రచనలన్నీ భారతీయ సంగీత స్రవంతుల సంగమమే గాని పాశ్చాత్య మిశ్రం కాదంటారు?

ర.శం : మీరెలాగైనా పిలవండి. ఇప్పటి మిశ్రమ సంగీతం ఒక్కొక్కప్పుడు ఆసక్తి కరంగానే వుండొచ్చు గాని దీని వెనుక ఎంతో ప్రతిభ దాగి వున్నా, ఆ రికార్డులు అమ్మకంలో చేసే గమ్మత్తులు చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. యువత వీటివల్ల ఎంత ప్రభావితులైయ్యారంటే వారి వారి మాతృభాషలైన హిందీ, తమిళ్, తెలుగు, వగైరాలలోకి కూడా సంక్రమించి ఈ రిథమ్ దద్దరిల్లుతూంది. ఏ సంగీతాన్నైనా ఆదరించడం తప్పనను గాని దానితో బాటు సాంప్రదాయ శాస్త్రీయ సంగీతం పట్ల కూడా అభిరుచి పెంచుకుని ఆదరించ గలిగితే బాగుంటుందంటాను.

ము.శ : ప్రశంశకు తగిన ప్రతిభా, పరిశ్రమా ఉన్నప్పటికీ ఈనాటి యువశాస్త్రీయ సంగీత కళాకారులకు తగినంత గుర్తింపు రావడమూ లేదు. దీనికి కారణం వారికి పండిట్ రవిశంకర్, పండిట్ బాలమురళీకృష్ణలంత 'చతురత' లేకపోవడం వల్లనంటారా?

ర.శం : దానికి నేనంగీకరించను. ఉత్తరాది వారుకానీయండి, దక్షిణాది వారు కానీయండి నేటి యువతరంలో ఎంతో సామర్ధ్యం, నైపుణ్యం కనిపిస్తూంది నాకు. ఐతే తేడా ఎక్కడుందంటే కొంతమంది సరిగా పరిపక్వం చెందకుండానే గుర్తింపు కోసం అర్రులు చాచుతున్నారని పిస్తుంది. త్వరితంగా పాశ్చాత్య దేశాలలో గుర్తింపు కోసం తహతహలాడుతన్నారు. అదే వారి అభివృద్ధికి ఆటంకం అవుతున్నదని పిస్తుంది. దాన్ని మినహాయిస్తే నేటి యువత సామర్ధ్యం నాకెంతో సంతోషాన్ని కలిగిస్తూంది.

ము.శ : మీ కుమార్తె అనుష్కను మంచి సితార్ కళాకారిణిగా చేసారు. ఆమె పండిట్ రవిశంకర్ కుమార్తె నుంచి విదుషీమణి అనుష్కగా పరిణతి చెందడానికి ఎంతకాలం పట్టవచ్చునంటారు?

ర.శం : అదామె సుకృతం మీద ఆధారపడి వుంది. నేను కాని మరెవరు గాని ఏమీ చెప్పలేరు. అద్భుతమైన కళాకారిణిగా రాణించడానికి కావలసిన ప్రతిభ ఆమెవద్ద వున్నది. ఆమెకింకా వయసు పద్దెనిమిది సంవత్సరాలు మాత్రమే. మరికొంత కాలంలో ఆమె స్థిరపడగలదని ఆశిస్తున్నాను. ప్రార్ధిస్తున్నాను.

ము.శ : మీకు అకాశవాణితో ప్రగాఢమైన అనుబంధం వుంది. అకాశవాణిలో వాద్యబృంద నిర్వహణకు నాంది పలికిన వారు మీరు. భారతీయ వాద్యాలతో కూడా పాశ్చాత్య రీతిగా వాద్యబృందాన్ని

---

హరి "నందకాంశ" మని ప్రస్తుతి పొందిన అన్నమాచార్యుల వారు అటువంటి మహనీయులు, ఆంధ్ర వాగ్గేయకారులలో ఆద్యులు

ఏదైన రచన "సంగీత రచన"గా అర్హత, గుర్తింపు పొందాలంటే అది రాగ, తాళ నిర్దేశితమై ఉండాలి. కనీసం ఆ రెండింటిలో ఒకటైనా నిర్ణీతం కావాలి. అప్పుడే అది సంగీత రచనగా ఆమోదింప బడుతుంది. అన్నమాచార్యుల వారికి పూర్వమే కృష్ణమాచార్యుల వారి సింహగిరి నరహరి తాళగంధి గేయాలు వచన రూపంలో ఉండి, పాటగా పాడుకునే సౌలభ్యం కూడా కలిగి ఉంది. ఐనప్పటికీ కూడా రాగతాళ నిర్దేశితం కాకపోవడం వల్ల అవి సంగీత రచనలుగా గుర్తింపు పొందలేక పోయాయి. రాగి రేకులపైన చెక్కించిన అన్నమాచార్యుల సంకీర్తనలకు పైన రాగాలు పేర్కొనబడి ఉండటం వల్ల అవి సంగీత

అన్నమాచార్యుల యొక్క, వారి వంశీయుల యొక్క చరిత్రను, సంకీర్తనలను తిరుమల శ్రీ వేంకటేశ్వరుని దేవాలయ ప్రాంగణంలో అన్నమయ్య భాండాగారంలోభద్రపరచబడిన అమోఘ, అమూల్య అన్నమయ్య సంకీర్తన పద సంపదను వెలుగులోనికి తెచ్చి లోకానికి వెల్లడించిన ఘనత ప్రదానంగా కవి, పండిత, పరిశోధక, విమర్శక శిరోమణి కీ॥శే॥ వేటూరి ప్రభాకర శాస్త్రి గారికి చెందుతుంది. కాగా, ఆ సంకీర్తనలను పరిశీలనాత్మకంగా శోధించి, సంస్కరించి, తమ నిశిత వ్యాఖ్యానాలతో తెలుగు వాఙ్మయ సౌభాగ్యాన్ని మరెంతో సుసంపన్నం చేసిన మహనీయుల్లో పరిష్కర్తలు రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ గారు, వేటూరి ప్రభాకర శాస్త్రి గారు అర్చకం ఉదయగిరి శ్రీనివాసా చార్యులు గారు, గౌరి పెద్ది రామసుబ్బ శర్మగారు, బి. విజయ రాఘవాచార్యులు

గురించి రామసుబ్బ శర్మ గారు నిశితంగా చర్చించారు. పరిశీలన సందర్భంగా సమర్ధనీయంగాను, సరసంగాను వారు చేసిన కొన్ని వ్యాఖ్యానాలు అటు కోవిదులకు, ఇటు రసికులకు ఆనందోల్లాసాలను కలిగించేవిగా ఉన్నాయి. వారి విశేష కృషికి వాఙ్మయలోకం ఎంతో ఋణపడి ఉంది. ఇక, సంగీత విషయంలో అన్నమయ్య సంకీర్తనలన్ని లోతుగా పరిశీలించి, వాటి విశేషాల్ని స్పష్ట పరచటమే గాక, తమ అమేయ సాహిత్య, సంగీత వైదుష్యంతో విశిష్ట భావుకతతో అత్యంత ఔచిత్యంతో కొన్ని ఆధ్యాత్మ సంకీర్తనలకు మొట్టమొదటిగా సొగసైన శాస్త్రీయ సంగీతపు తొడుగు అలంకరించిన ఆచార్య రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు చిరస్మరణీయులు, సర్వదా వందనీయులు. ఇంతవరకు, అన్నమాచార్యులు వాగ్గేయకారకత్వంలో మాతువుకు చెందిన కొన్ని విశేషాలు మనవి చేసాను. ఇప్పుడు వారు వినియోగించిన సంగీతములోని కొన్ని విషయాలు మనవి చేస్తాను.

15, 16 శతాబ్దాల కాలం నాటి వాడైన అన్నమాచార్యులు, తనకు దాదాపు 300 యేళ్ళకు ముందటివాడైన పాల్కురికి సోమనాధుడు పండితారాధ్య చరిత్రలో పేర్కొన్న 100కు పైన ప్రాచీన రాగాల్లో రెండు పదుల వరకు తన సంకీర్తనలలో వినియోగించేరు. అటు పిమ్మట ప్రచారంలోకి వచ్చిన రాగాలను కొన్నింటిని వినియోగించేరని కూడా సంగీత, సాహిత్య ప్రజ్ఞానిధులు శ్రీమాన్ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మగారు, శ్రీ బాలాంత్రపు రజనీ కాంతరావు గారు చేసిన పరిశోధన వల్ల వెల్లడైంది. ఇక, అన్నమాచార్యుల జీవిత చరిత్ర గాని, వారి వంశాన్ని గురించిన సమాచారం - అంతటికి వారి చిన్న మనుమడు తాళ్ళపాక చిన్నన్న వ్రాసిన ద్విపద కావ్యమే ఎలా ముఖ్యాధారమైందో. అలాగే, వారి సంగీతం గురించి తెలుసుకోవడానికి ముఖ్యంగా రాగి రేకులపైన చెక్కించిన రాగాల పేర్లే ఆధారమౌతున్నాయి. నిజానికి ఆ రాగాల్లో ప్రాచీనము, అతి ప్రాచీనము అయిన కొన్ని రాగాలు కాల గతిని వాడుకలోంచి పోవడం వల్ల వాటి లక్షణాలు ఏ గ్రంథములోనూ వివరించబడి ఉండక పోవటం వల్ల, ఆయా రాగాల స్వరూప స్వభావాలు ఈనాటి సంగీతజ్ఞుల ఊహకు అందడం లేదు. అదలా ఉండగా, ఆ రాగాల్లో కొన్ని ఈ నాటికి వాడుకలో ఉన్నప్పటికీ కూడా ఆ సంకీర్తనలు ఏ సంగీత స్వరూపంలో గానం చేయబడినవో తెలియరాలేదు. వంశ పారంపర్యంగా గాని, శిష్యపరంపరలో గాని వాటి గానరీతి చిరకాల ప్రచారానికి నోచుకొనక పోవడం అత్యంత దురదృష్టకరం.

రాగిరేకుల్లోని సంకీర్తనలపైన పేర్కొన్న రాగాలను బట్టి పరిశీలిస్తే ఆహిరి సామంతం రాగాలలోని సంకీర్తనలను ఒక్కొక్క దానిలో వందకు పైగా ఉన్నాయి. వాటిలో ఎక్కువగా వినియోగించబడిన రాగాలలో శంకరాభరణం, శ్రీరాగం, ముఖారి, కంబోజి మొదలు, ప్రస్తుతం వాడుకలో ఉన్న ధన్యాసి, మాళవ గౌళ, రామక్రియ, వసంత, బౌళి మలహరి, కుంతల వరాళి హిందోళ వసంత, సావేరి నాదనామ క్రియ, రీతిగౌళ, మధ్యమావతి దేవగాంధారి, మాళవి, కేదార గౌళ, మొదలైన రక్తి రాగాలున్నాయి. ఇవి కాకుండా నాట, గౌళ, ఆరభి, వరాళి, శ్రీరాగాల వంటి ఘనరాగాలు కూడ వుండడం ముదావహమైన విషయం.

కొండమలహరి, అబాలి, అమర సింధూ, ముఖారి పంతురాయగౌళ, నారణి, దేశాళం వంటి అపూర్వ రాగాలు ఆయన వినియోగించినట్టు కనపడుతోంది. వాటిలో చాలా వరకు ఆనాటికి ప్రచారంలోని దేశీయ రాగలనే భావించ వచ్చు. అన్నమాచార్యుల వారి సంకీర్తన యొక్క రచనా స్వరూపం, సాధారణంగా పల్లవి, తర్వాత నాలుగేసి పాదాలు గల 3 చరణాలు ఉంటాయి. అన్నమాచార్యులు 32 వేల ఆధ్యాత్మ శృంగార సంకీర్తనలు రచించగా సుమారు 14 వేలు లభించాయి. అందులో అత్యధిక భాగం తెలుగులోను, సుమారు వంద సంకీర్తనలు సంస్కృతంలోను రచించినట్లు తెలుస్తోంది.

భక్త్యావేశ ప్రధానంగా, ఆశువుగా వెలువడ్డ రచనలు గనుక, త్యాగరాజస్వామి రచనాకాలం నాటికి రాగాలు నిండుగా వికసించిన సంగీత స్థాయికి చేరని దశ గనుకనూ అన్నమాచార్యుల సంకీర్తనలు కొన్ని జానపద సంగీత రీతులను స్ఫురిస్తూనూ, కొన్ని చోట్ల మధ్యమధ్య సాహిత్యం ద్రుత కాలపు పరుగులతోనూ ఎక్కువగా భజన గేయాల్లో కనిపించే రీతి, చైతన్య స్ఫూర్తితోనూ వుంటాయి. అనంతకృష్ణ శర్మవర్యులు సెలవిచ్చినట్టు, ఆ సంకీర్తనలలో సంగీత ప్రయోగ దృష్టి కంటే సాహిత్యభావ ప్రకటనమే ప్రధానంగా వుంటుంది. అదే విధంగా సంగీతపు వరుస (ట్యూన్) కూడా నాటి జానపద గీతాల్లోనూ ఆరాగతాళాల..మాదిరిగా దరువుల్లో మాదిరిగానే పాడుకొని వుండవచ్చును. తాళ విషయంలో కూడా సాహిత్యంలోని యతి, ప్రాసల ఆధారంలోనూ, అక్షరాల నిడివిని బట్టి నిర్ణయించిన తాళాల్లో సామాన్యంగా వాడుకలో వుండే ఆది, మిశ్రచాపు, రూపకం, ఖండచాపు తాళాల్లో సంకీర్తనల రచన సాగింది. ప్రజానీకానికి అన్నమయ్య సంకీర్తనల్లోని ఆధ్యాత్మిక, నైతిక, భక్తి ప్రబోధకాలైన పద కవితా సంపదను పరమ పవిత్రంగా భావించి అనేక రూపాల్లో అనేకానేక కార్యక్రమాల ద్వారా దేశవిదేశాల్లో విరివిగా ప్రచారం చేస్తూ అన్నమయ్య సంకీర్తనలను ప్రఖ్యాతులైన సంగీత విద్వాంసులు, విదుషీమణులు మొదలు యువకులు, ఉత్సాహ వంతులు, వర్ధిష్ణు గాయనీ గాయకుల చేత గాన ప్రదర్శన లేర్పాటు చేసి కేసెట్స్ రికార్డింగ్ చేయించి స్వరపరచిన సంకీర్తనలు సంగీత లిపి (నొటేషన్)లో ముద్రింపించి శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వారి సంపూర్ణ సహకారంతో అద్భుతమైన కృషి చేస్తున్నారు. శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు వారు అందుకు ఎంతైనా ప్రశంసనీయులు.

చివరగా, అన్నమయ్య సంకీర్తనలకు సంగీతపు కూర్పు చేసే వారికి ఒక మనవి. సాధ్యమైనంత వరకు అన్నమాచార్యుల వారు పేర్కొన్న రాగాల్లో, ఆయా సంకీర్తనల సాహిత్య భావానికి అనుగుణంగా ధాతుకల్పన చేయగలరని నా ఆకాంక్ష. అలాగే సంగీత విద్వాంసులు ఈ సంకీర్తనల గానం చేసేటప్పుడు మితి మీరని పాండిత్యాన్ని మాత్రమే ప్రకటిస్తూ భక్తి భావస్ఫోరకంగా గానం చేయవలసిందని

మనవి చేస్తున్నాను. ఈ సూచనలోని విశుద్ధ అంతర్యాన్ని గ్రహించ గలరని నా వేడుకోలు.

(విశాఖ మ్యూజిక్ అకాడమీ వారి సౌజన్యంతో)

## ఉగాదికి కొత్తపల్లి వందన గానం

సంగీత కళా సమితి, విశాఖ అధ్వర్యంలో కర్ణపేయంగా జరిగింది. అరుదుగా వినిపించే 'రఘుప్రియ' రాగంలో 'హిమగిరి కుమారి' అనే దీక్షితార్ కృతిని మరి కొన్నిటిని రమ్యంగా పాడి. ముఖ్యాంశంగా ఎవరి మాట విన్నావో అన్న కాంభోజి రాగ కీర్తనలో రాగాలాపన, నెఱవల్ స్వరకల్పనలతో కుమారి వదన విశాఖనగరం గర్వించదగ్గ ఒక యువ వర్ధిష్ణు కళాకారిణిగా సభను అలరించింది. శ్రీ డి.ఎస్. ప్రకాశరావు వాయులీన సహకారం ఆద్యంతం కడు రమ్యంగా సాగగా, శ్రీ వంకాయల వేంకటరమణ తని ఒక ప్రత్యేక ఆకర్షణగా నిల్చి సభను ఒక పతాక స్థాయికి తెచ్చి సహృదయ రంజనం గావించింది.

-డా. పేరాల

11.3.2000న సంగీత జనకులం విశాఖ అధ్వర్యంలో నెలలోని ప్రతి రెండవ శనివారం సంగీత సభా కార్యక్రమం నిర్వహింప బడుతుంది. మార్చినెల కార్యక్రమం ఐ. రామారావు గారి గాత్ర సంగీత సభ. శ్రీ డి.ఎస్. ప్రకాశరావు వయోలిన్, శ్రీ కె. సుబ్రమణ్యం మృదంగం. కొద్దిపాటి రాగాలాపనలోనే ఒక ఆర్ద్రత చూపిన జయంతశ్రీలో మరుగేలరా ఓ రాఘవా బాగున్నది. ప్రధాన అంశంగా పంతువరాళి తీసుకుని, విస్తారమైన ఆలాపన, స్వరకల్పనలతో పాడిన శివశివ యనరాదా కృతి సభ్యుల కరతాళ ధ్వనులనందుకుంది. మరాకొన్ని అంశముల నాలపించి కచేరీ ముగించెను.

## సౌందర్యలహరి, విశాఖ

తిరుమల తిరుపతి దేవస్థానముల వారి "ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు" వారి ఆధ్వర్యమున "సౌందర్యలహరి" (విశాఖ) వారి స్థానిక సహకారంతో శ్రీ లక్ష్మీజయంతి మహోత్సవములు మార్చి 20, 21 తేదీలలో కళాభారతి ఆడిటోరియంలో వైభవంగా జరిగాయి. అవధాన సరస్వతి పేరాల భరత శర్మగారి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన మొదటి రోజు కార్యక్రమంలో ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ మేడసాని మోహన్ స్వాగతోపన్యాసం చేసిన సభలో శ్రీ జెఎస్‌వి ప్రసాద్ ఐఎఎస్ విశాఖ జిల్లా కలెక్టరు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. విశాఖ రేంజి ఐ.జి ఆఫ్ పోలీస్ శ్రీ రావులపాటి సీతారామారావు ఐ.పి.ఎస్. అధ్యక్షులుగానూ, విశాఖ కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ కె. దుర్గాప్రసాద్ ఐపిఎస్ ప్రత్యేక అతిధిగాను పాల్గొన్నారు. శ్రీమతి టి.కె. చూడామణి (టివి మరియు ఎఐర్ ఆర్టిస్ట్) ఆధ్యాత్మిక ప్రసంగం ఆలోచనామృతమూ, ఆపాత మదురమూ అయి శ్రోతలను భక్తిరస వాహినిలో ఓలలాడించింది. అనంతరం జరిగిన గాత్ర సంగీత సభలో శ్రీ జి. బాలకృష్ణ ప్రసాద్ బృందము (అన్నమాచార్య ప్రాజెక్టు, తిరుపతి శ్రీ రెడ్డి రాజా-వయోలిన్ శ్రీ ఎన్.పి. గణేశ్ మృదంగం శ్రీ దేవదాస్-రితమ్స్) అన్నమయ్య కీర్తనలు రమ్యంగా ఆలపించారు. గాయకుడు బాలకృష్ణ ప్రసాద్ మెత్తని కంఠంలోంచి జాలువారడంతో సభ సంగీత సాహిత్యాల సమ్మేళనమై ఒక 'దివ్య ప్రబంధంగా' భాసించింది.

రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా శ్రీమతి కరి తిరువేంగళమ్మ (హైదరాబాదు) గారి ఆధ్యాత్మిక ప్రసంగం ఆధునిక కవుల 'కోటబుల్ కోట్స్' విళాయించి పసందుగా సాగింది. అనంతరం శ్రీమతి కుసుమా తాండవ కృష్ణ లక్ష్మీ అవతార ప్రాశస్త్యం వివరించారు. తరువాత జరిగిన సభా కార్యక్రమం శ్రీ రావులపాటి సీతారామారావు ఐపిఎస్ (I.G. of Police Visakha Range) వారి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిధిగా పాల్గొన్న శ్రీ పివిఆర్‌కె ప్రసాద్ ఐఎఎస్ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు పుట్టు పూర్వోత్తరాలను విశదీకరించారు. అనంతరం శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యస్వామి వారి దివ్యభక్తి ప్రసంగ తరంగాలతో కళాభారతి ఒక వ్రజకులమయింది. ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు తరపున శ్రీ భాష్యం అప్పలాచార్య స్వామి వారికి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శేషవస్త్ర ప్రసాదములు మరియు 'సౌందర్యలహరి' సంస్థచే సువర్ణ కంకణ ధారణ' సత్కారము జరిగాయి. ఈ దివ్య సన్నివేశం చూచిన విశాఖ ప్రజ 'జన్మధన్యత గాంచెన్' అనుకుంది. శ్రీ వరదరాజులు గారి కంపీరింగ్ రెండు రోజుల సభలకు చందన శ్రీ గంధమై అలరింది. సౌందర్యలహరి మానేజింగ్ ట్రస్టీ శ్రీమతి రమాసత్యం 'సౌందర్యలహరి సభ్యులు సభా నిర్వహణలో పాలు పంచుకున్నారు. నాటి సభలో శ్రీ మానాప్రగడ శేషసాయి (రిటైర్డు ప్రిన్సిపాల్ సంస్కృత కళాశాల, విజయనగరం) వారి అభినందన పద్యాలు నిందాస్తుత్యో లంకార శోభితమై రాగరంజితమై ఈ సభకు ఒక భువన విజయ శోభను చేకూర్చాయి. ఎంతో వ్యయ ప్రయాసలతో కూడిన కార్యక్రమం చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలు చేపడుతున్న సౌందర్యలహరి కార్యక్రమాలు ఉత్సాహ వంతులకు ఆదర్శ ప్రాయములు.

## విశాఖ మ్యూజిక్ అకాడమీ మరియు ఆంధ్రా యూనివర్సిటీ కల్చరల్ ఫోరమ్

31.3.2000న శ్రీమతి భువనా సుబ్రహ్మణ్యన్ గాత్ర కచ్చేరీ ఎ.యు. అంబేద్కర్ అసెంబ్లీ హాలులో జరిగింది. ఈ సభకు ఎ.యు. రిజిస్ట్రార్ ఆచార్య జె.ఎమ్.నాయుడు గారు ముఖ్య అతిధిగా విచ్చేసారు. అవధాన సరస్వతి శ్రీ పేరాల భరతశర్మ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించగా డాక్టర్ కందర్ప విశ్వనాధ్ కళాకారులను పుష్ప గుచ్ఛాలతో సత్కరించారు. బిలహరిలో హృద్యమైన ఆలాపనతో శ్రీబాల సుబ్రహ్మణ్యాయ మనోహరంగా సాగింది. పాలించు కామాక్షి (మధమావతి) మెయిన్ ఐటమ్‌గా విస్తారమైన ఆలాపన, నెఱవు స్వర కల్పనలతో శాస్త్ర పాండిత్యం, భావ పరిణతి కలిసిన ఒక భావస్ఫూర్తితో సాగింది. ఆచార్య రామలింగశాస్త్రి గారి సమీక్ష విజ్ఞాన దాయకంగా ఉంది. విజ్ఞత, సంప్రదాయం ఉంటూ 'తనది' అన్న ఒక మనోధర్మం కలిగిన గాయని శ్రీమతి భువనా సుబ్రహ్మణ్యం అన్నారు. శ్రీ వి. శ్రీకిరణ్ వాయులీన సహకారం సమయోచితంగా వున్నదన్నారు. అలాగే చక్కని లయ పోషణలో చల్లగా హాయిగా అమరింది జి. వేంకటావు గారి మృదంగ సహకారం అంటూ ఒక చక్కని సమీక్ష నందించారు. విశాఖ మ్యూజిక్ అకాడమీ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. రామ లింగశాస్త్రి

-డా. పేరాల

# త్యాగరాజు

డా॥ పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి

సీ॥ వ్యాసుడెవ్వడు వేదవాదంబులందున
    మృదువాక్య సరణి వాల్మీకి ఎవడు?
వైరాగ్యమున మునివరుడైన శుకుడెవ్వ?
    డతిభక్తి యుక్తి ప్రహ్లాదుడెవడు?
సాహిత్యమున పద్మసంభవుండెవ్వడు?
    నారదుండెవడు గానంబునందు?
శ్రీరామ కీర్తనా సారపానము చేత
    శితాంశుధరుని మించినది ఎవడు?

తే॥ అతని, సీతమా రామ బ్రహ్మాభిధాన
గర్భ కలశవారాశి రాకా శశాంకు
భవ్య కాకర్ల వంశాబ్జ పద్మ హితుని
త్యాగరాజును భజియింతు మనవరతము.

కర్ణాటక సంగీత త్రిమూర్తులలో ఒకరైన శ్రీ త్యాగరాజ స్వామి వారిని ప్రస్తుతిస్తూ, వారి శిష్యులైన శ్రీ వాలాజపేట వేంకట రమణ భాగవతార్ వ్రాసిన 'వ్యాసో నైగమ చర్చయా...? అనే శ్లోకానికి నేను, మా మిత్రులు డా॥ చేరెడ్డి మస్తాన్ రెడ్డిగారు కలిసి చేసిన అనువాదమిది.

(వివరాలకు : నా వ్యాసం, 'తం త్యాగరాజం భజే' గానకళ - మాసపత్రిక - జూన్ 1993)

మహాప్రభు చైతన్యులవారన్నట్లుగా దక్షిణ భారత నంగీత సంప్రదాయంలో త్యాగరాజు ఉన్నత పదవి నలంకరించినవాడు. సోక్రటిస్ బోధలలోని జ్ఞాన తత్త్వం, బుద్ధదేవుని ప్రవచనాలలోని ఆర్ద్రత, కరుణ తత్పరత, క్రీస్తు మహాశయుని ప్రేమ తత్త్వం, ఉపనిషత్ గీతల సారం, వాగతీతమైన సంగీత మాధుర్యం అతని కీర్తనలలో తొణికిసలాడుతుంటై. అటు ప్రాచీన కాలంలోగానీ, ఇటు ఆధునిక కాలంలో గానీ, అతని కీర్తనలకు సాటిరాగల కీర్తన లుద్భవించలేదు.

త్యాగరాజు పూర్వీకులు నేటి ప్రకాశం జిల్లా ఆర్ధవీడు మండలంలోని కాకర్ల గ్రామ వాస్తవ్యులు. ఆ గ్రామ నామమే వారి గృహనామంగా వ్యవహృతమౌతున్నది. కాకర్లవారు ములికినాటి బ్రాహ్మణులు. భారద్వాజ గోత్రికులు. ఆపస్తంబ సూత్రులు. కృష్ణయజుశ్శాఖీయులు. వీరి మాతృభాష తెలుగు.

త్యాగరాజు ప్రపితామహుడు పంచనద బ్రహ్మం. వీరికి సదాశివ బ్రహ్మం, సదానంద బ్రహ్మం, సచ్చిదానంద బ్రహ్మం, బాలబ్రహ్మం, గిరిరాజ బ్రహ్మం అని ఐదుగురు కుమారులు కలిగారు. గిరిరాజ బ్రహ్మానికి ఐదుగురు కుమారులు. వారిలో రామబ్రహ్మ మొకడు. రామబ్రహ్మంగారి భార్య సీతమ్మ. వీరికి పంచాపగేశుడు, రామనాథబ్రహ్మం, త్యాగరాజు అని ముగ్గురు కుమారులు కలిగారు. పంచాపగేశుడికి జపేశుడని నామాంతరమున్నది.

ఆనాడు దేశంలో ఏర్పడిన అరాచక పరిస్థితులు కారణంగా అనేక కుటుంబాల లాగానే పంచనద బ్రహ్మంగారి కుటుంబం కూడా తెలుగు సీమను విడిచి తంజావూరు మండలంలోని తిరువారూర్ గ్రామం చేరుకున్నది. ఆ గ్రామానికి 'నగర దేవత' ఆ వూరి శివాలయంలో నెలకొన్న పరమేశ్వరుడు. అతనికి త్యాగేశుడని పేరు. సీతమ్మ రామబ్రహ్మం గార్లు ఆ త్యాగేశుడిని సేవిస్తున్న రోజులలో అతని వరప్రసాదంగా వారికి ఇద్దరు కుమారుల తర్వాత సర్వజిత్ నామ సంవత్సర చైత్ర బహుళ దశమి సోమవారం నాడు (క్రీ.శ. 4-5-1767) ఒక కుమారుడు కలిగాడు. వారతనికి త్యాగరాజు అని ఆ శివుడి పేరే పెట్టుకొన్నారు.

క్రీ.శ. 1774వ సం॥లో త్యాగరాజు తండ్రి రామబ్రహ్మం సప్తస్థానోత్సవాల సందర్భంగా భజన కార్యక్రమాన్ని నిర్వహించడానికి తిరువారూర్‌కి దగ్గరలోనే ఉన్న తిరువైయార్ అనే గ్రామానికి వెళ్ళాడు.(తిరు-ఐ-ఆర్ అంటే కొలనూరు, కొదమురుతి, కావేరి, పెట్టార్, పెన్నార్ అనే పవిత్రమైన ఐదు నదుల చేత పరివేష్టించబడి ఉన్న గ్రామం. దీనికి పంచనదక్షేత్రమని కూడా పేరు). రామబ్రహ్మానికి ఆ గ్రామ వాతావరణం బాగా నచ్చింది. తరువాత కొన్నాళ్ళకు అతడు తిరువారూర్‌ను వదిలి సకుటుంబంగా తిరువైయార్‌కు వెళ్ళాడు. ఆ కాలంలో తంజావూరును పరిపాలిస్తున్న రెండవ తులజాజి మహారాజు (క్రీ.శ. 1762-1787) తిరుమంజన వీధిలో వారికొక గృహాన్నిచ్చాడు.ఆ విధంగా రామబ్రహ్మం గారి కుటుంబం తిరువైయార్‌లో స్థిరపడ్డది.

తిరువైయార్‌లో ఒక సంస్కృత పాఠశాల ఉన్నది. అచ్యుత నాయకుడి (క్రీ.శ. 1580 - 1600) మంత్రి ఐన గోవింద దీక్షితులు దాన్ని స్థాపించాడు. త్యాగరాజు ఆ పాఠశాలలో చేరి నాలుగు సంత్సరాల పాటు తెలుగు సంస్కృతం ఖగోళం చరిత్ర గణితం మొదలైన వాటిని చదివాడు. అతనికి ఎనిమిదవ యేట ఉపనయనం జరిగింది.

సీతమ్మ రామబ్రహ్మం ప్రతిరోజూ తమ ఇంట్లో పూజలు, భజనలు నిర్వహించేవాళ్ళు. త్యాగయ్య వాటి వలన ప్రభావితుడైనాడు. బాల్యంలోనే అతని హృదయంలో భక్తి బీజారోపణ జరిగింది. త్యాగరాజుకు పురందరదాసు (క్రీ.శ. 1484-1564), భద్రాచల రామదాసు (క్రీ.శ. 1620-1688) కీర్తనలు, జయదేవుడి (క్రీ.శ. 12శ.) అష్టపదులంటే చాలా ఇష్టం. వాళ్ళ అమ్మ వాటిని రోజూ పాడి వినిపించేది. బమ్మెర పోతన (క్రీ.శ. 1400-1470) భాగవతమతనికి నిత్యపారాయణ గ్రంథం.

త్యాగరాజుకు చిన్నతనం నుండి సంగీతం పట్ల మంచి ఆసక్తి ఉండేది. రామబ్రహ్మమతడి సంగీతాసక్తిని గుర్తించి శొంఠి వేంకట సుబ్బయ్యగారి కుమారుడు, తంజావూరు ఆస్థాన సంగీత విద్వాంసుడైన శొంఠి వేంకట రమణయ్య గారి వద్ద శిష్యుడిగా చేర్పించాడు. ఏకసంథాగ్రాహి

ఐన త్యాగరాజు ఒక్క సంవత్సర కాలంలోనే గురువుగారి వద్ద నేర్చుకోవలసిన విద్యనంతటినీ నేర్చుకొన్నాడు. త్యాగరాజు వీథి బడిలో చదువుకునే రోజులలోనే చిన్న చిన్న కీర్తనలను గోడల మీద వ్రాస్తుండేవాడు. రామబ్రహ్మం వాటిని రామేశశాస్త్రి, భాష్యం కృష్ణ శాస్త్రి వంటి విద్వాంసులకు చూపిస్తుండేవాడు. 'నమో నమో రాఘవాయ...' అనే దివ్య నామ సంకీర్తన అతని మొదటి రచన.

ఒకరోజు రామకృష్ణానంద స్వామి అనే పరివ్రాజకుడు తిరువైయార్‌కు వచ్చి త్యాగరాజును కలుసుకొని అతనికి రామ షడక్షరి మంత్రాన్ని అంగన్యాస కరన్యాసపూర్వకంగా ఉపదేశించాడు. (సర్వేషు రామ మంత్రేషు, మంత్రరాజ ష్షడక్షరః.....షడక్షరస్య మాహత్మ్యం, శివో జానాతి తత్త్వతః - రామరహస్యోపనిషత్తు, పంచమాధ్యాయం). త్యాగరాజు రోజుకు సుమారు ఒక లక్ష పాతికవేలు చొప్పున తనకు ముప్పై ఎనిమిదవ యేడు వచ్చేసరికి తొంభై ఆఋకోట్ల రామ నామాన్ని జపించాడు. దానితో అతనికి శ్రీరామ సందర్శన భాగ్యం లభించింది.

(రామకృష్ణానంద స్వామి త్యాగరాజుకు ఉపదేశించింది రామనామమే ఐవుంటుంది. ఎందువల్లనంటే రామ షడక్షరి మంత్రాన్ని జపించడానికి ఆ కాలం చాలదు. కష్టం. రామనామమైతే కాలం సరిపోతుంది గానీ, స్వామి ఉపదేశించింది రామషడక్షరి, త్యాగరాజు జపించింది రామనామం కావటం సముచితం కాదు. కనుక ఆయన ఉపదేశించింది, ఈయన జపించింది రామనామమే! అని శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుల వారు నాతో అన్నారు. వారితో నా ముఖాముఖి. ది. 28-6-1998)

త్యాగరాజు మాతామహుడు వీణ కాళహస్తి అయ్యర్. (ఇతడు త్యాగరాజుకు ఏమవుతాడు? అనే విషయమై విమర్శకులలో భిన్నాభిప్రాయాలున్నై.) ఇతడు గొప్ప సంగీత విద్వాంసుడు. అనేక సంగీత గ్రంథాలను రచించినవాడు. త్యాగయ్య వాటినన్నింటినీ శ్రద్ధగా చదివాడు. వాటి పఠనంలో అతనికి సంగీతానికి సంబంధించి అనేక విషయాలు బోధపడినై. దానితో బాటుగా అసంఖ్యాకంగా సందేహాలు కూడా కలిగినై. ఆ సమయంలో రామకృష్ణానంద స్వామి మరల త్యాగరాజు వద్దకు వచ్చి అతడిని పంచ నదీశ్వరాలయంలోకి తీసుకుని వెళ్ళి నారదోపాస్తి మంత్రాన్ని ఉపదేశించి వెళ్ళాడు. ఆ మంత్రోపాసన జరుగుతుండగా ఒకరోజున ఒక బ్రాహ్మణుడు త్యాగరాజస్వామి వారింటికి వచ్చి అతనికి కొన్ని గ్రంథాలున్న మూటనిచ్చి 'కొంచెంసేపట్లో తిరిగి వస్తా'నని చెప్పి వెళ్ళాడు. కానీ ఎంతసేపటికీ రాలేదు. దానితో సందేహం వచ్చిన త్యాగరాజు ఆ మూటను విప్పి చూసాడు, అందులో స్వరార్ణవం, నారదీయం అనే సంగీత గ్రంథాలు రెండు ఉన్నై. త్యాగరాజుకు ఇంతకుముందు కలిగిన సందేహాలన్నీ ఈ స్వరార్ణవ పఠనంతో సూర్యకాంతికి మంచులాగా విడిపోయి సంగీతశాస్త్రంలోని మెలకువ లనేకం కరతలామలకమైనై. త్యాగయ్య అతడిని సాక్షాత్తు నారద మహర్షిగానే భావించాడు.

శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తులవారు ఈ గ్రంథాన్ని గురించి నాతో ఈ విధంగా అన్నారు. 'స్వరార్ణవమనే పేరుతో సంగీత గ్రంథమేదీ ఈ నాటికీ మనకు లభించలేదు. త్యాగరాజస్వామి 'స్వరరాగ సుధారస...' అనే శంకరాభరణ కీర్తనలో రజత గిరీశుడు నగజకు తెలిపిన స్వరార్ణవ మర్మములు విజయము గల త్యాగరాజు కెరుకే విశ్వసించి తెలుసుకో మనసా! అంటూ స్వరార్ణవమనే పదాన్ని ప్రయోగించాడు. అక్కడ ఆ పదానికి సంగీత సముద్రమనే అర్థంగానీ అదొక గ్రంథం పేరు కాదు. ఆ గ్రంథాన్ని నారదుడు త్యాగరాజుకిచ్చాడనే విషయం సత్యదూరం. (వారితో నా ముఖాముఖి. ది. 17-5-1985)

త్యాగరాజుకు పద్నాలుగవ ఏట తండ్రి, పదిహేనవ యేట తల్లి మరణించారు. అన్నగారైన రామనాథబ్రహ్మం అంతకు ముందుగానే మరణించాడు. త్యాగయ్యకు పద్దెనిమిదవ ఏట వివాహం జరిగింది. ఆమె పేరు పార్వతి. వివాహానంతరం ఐదు సంవత్సరాలకామె మరణించింది. తర్వాత త్యాగరాజు - పార్వతి ఇంతకు ముందు చేసిన సూచన ననుసరించి ఆమె చెల్లెలైన కమలను వివాహం చేసుకొన్నాడు. (త్యాగరాజు భార్యల పేర్లను గురించి విమర్శకులలో భిన్నాభిప్రాయాలున్నాయి.)

త్యాగరాజు వద్ద సంగీతాన్ని అభ్యసించడానికి పలుచోట్ల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు వచ్చేవారు. త్యాగరాజు తన శిష్య బృందాని కుచితంగానే అన్న వస్త్రాదుల నిచ్చి విద్య నేర్పేవాడు.

త్యాగయ్య ప్రతిరోజూ ఉదయం కావేరీనదీ స్నానం, దేవతార్చన కాగానే శిష్య సమేతంగా భిక్షాటనానికి వేళ్లేవాడు. ఆ వచ్చిన సంభారాలతో ఆరోజు గడిచేది. (త్యాగరాజు అన్నపానాదులకు బాధపడుతూ యాచకుడులాగా భిక్షాటనకు వెళ్ళేవాడు కాదు. పూజా సాంప్రదాయంలో భక్తులు ప్రతిరోజూ భిక్షాటన చేసి ఆ వచ్చిన ధాన్యం మొదలైన వాటితో పదార్థాలు తయారుచేసి వాటిని భగవంతుడికి నివేదన చేయటం ఒక పద్ధతి. త్యాగరాజు ఆ సంప్రదాయాన్ని అనుసరించి శిష్య సమేతంగా భిక్షాటనకు వెళ్ళేవాడు. ఆ విధంగా అతడు గౌరవప్రదంగానే జీవించాడు. అని పద్మవిభూషణులు డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణగారు నాకు వివరించారు. వారితో నా సంభాషణ. ది. 16-5-1988)

త్యాగరాజు తన జీవికకు ఏ మానవుడినీ యాచించేవాడు కాదు. రాజాధిరాజులు పంపిన కానుకలను సైతం స్వీకరించేవాడు కాదు. తంజావూరు పరిపాలకుడైన రెండవ శరభోజీ మహారాజు (క్రీ.శ. 1798-1833) త్యాగరాజు సద్గుణ సంపదను గురించి విని అతనిని సన్మానిద్దామని భావించి విఫల మనోరథుడైనాడు. త్యాగరాజు తన సంగీత విద్యను ముక్తికి సాధనంగా భావించాడు తప్ప భుక్తికి సాధనంగా వాడుకోలేదు. పాడితే రాముడి కోసమే పాడాడు తప్ప రాజుల కోసం గాని, వారిచ్చే ధన కనక వస్తు వాహనాదుల కోసం గాని పాడలేదు.

త్యాగరాజు ప్రవర్తన గుణదరిద్రుడైన జపేశుడికి గిట్టలేదు. రాజాదరణ

కోసం ప్రయత్నించవలసిందిగానూ, కనీసం వారి గుర్తింపును తిరస్కరించకుండానైనా ఉండవలసిందిగానూ బోధించాడు. కాని ప్రయోజనం లేకపోయింది. జపేశుడు పట్టిన పట్టును విడువకుండా అతడి ననేక విధాలుగా బాధపెట్టాడు. అతడి దుష్ప్రవర్తన త్యాగరాజు నిత్యమూ పూజించుకొనే రామ పంచాయతనాన్ని కావేరీ నదిలో పారవేసేంత వరకు వెళ్ళింది. కాని త్యాగరాజు ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాలేదు. తాను పడుతున్న అవమానాలనన్నింటినీ ఆ రాముడికే విన్నవించుకుని ఊరట చెందాడు. జపేశుడు దమ్మిడీ సంపాదన లేని తన తమ్ముడనీ అతడి కుటుంబాన్నీ పోషించడం 'నైవేద్య నష్టి' అని భావించి తమ ఆస్తిని రెండు భాగాలు చేసి అతని భాగమతనికి ఇచ్చి వేసాడు. త్యాగరాజు అదంతా దైవ నిర్ణయమే! అని భావించి తన మార్గంలో తాను జీవించసాగాడు.

త్యాగరాజుకు సమకాలీనులైన పండితులు, విద్వాంసులతని పట్ల మంచి గౌరవాభిమానాలను ప్రదర్శించేవారు. శ్యామశాస్త్రి అప్పుడప్పుడు తన రచనల నతనికి వినిపిస్తుండేవాడు. వారిద్దరి మధ్య పరస్పర గౌరవభావముండేది. భక్తి కీర్తనలనేకం వ్రాసిన తూము నరసింహదాసు క్రీ.శ. 1821లో త్యాగరాజును దర్శించి అతడిని కొనియాడుతూ రెండు పద్యాలు చెప్పాడు. వారణాసి వాస్తవ్యుడు, ప్రసిద్ధ హిందూస్థానీ విద్వాంసుడైన గోపీనాథ భట్టాచార్య తిరువైయార్‌కి వచ్చి త్యాగరాజు దర్శనం చేసుకొని అతని కీర్తనలను విని ఆనంద పరవశుడైనాడు. తిరువాన్కూరు మహారాజు స్వాతి తిరుణాళ్ (క్రీ.శ. 1813-1846) గొప్ప వాగ్గేయకారుడు. అతడు త్యాగరాజును చూడాలని ప్రయత్నం చేసాడు. కాని రాజకీయ పరిస్థితులనుకూలించని కారణంగా అతడిని చూడలేకపోయాడు.

త్రిభువకం స్వామినాథయ్యర్ అనే ఆయన ఒక వీధి నాటక బృందానికి నాయకుడు. ఆనందభైరవి రాగాలాపనలో పేరు పొందినవాడు. ఒక పర్యాయమతడు తిరువైయార్‌లో ఒక వీధి నాటకాన్ని ప్రదర్శిస్తూ 'మధురా నగరిలో చల్లనమ్మ బోదు........' అనే కీర్తన ఆనందభైరవి రాగంలో అత్యద్భుతంగా పాడాడు. దాన్ని విన్న త్యాగరాజతనిని గొప్పగా ప్రశంసించాడు. తనను ప్రశంసించిన వ్యక్తి త్యాగరాజని తెలుసుకున్న అతడు 'ఆనంద భైరవి రాగాన్ని తమకు ధారాదత్తం చేయవలసింది'గా అతడిని ప్రార్థించాడు. త్యాగరాజు అందుకంగీకరించాడు. అప్పటి నుండి త్యాగరాజు ఆ రాగంలో కీర్తనలను వ్రాయలేదు. ఆ రాగాన్ని పాడలేదు. శిష్యులకు నేర్పలేదు. అంతకుపూర్వమతడు ఆ రాగంలో మూడు కీర్తనలను మాత్రమే వ్రాసాడు. రామ రామ నీవారము, అనే దివ్యనామ సంకీర్తన, క్షీరసాగర విహారా..... అనే ఉత్సవ సంప్రదాయ కీర్తన, నీకే తెలియకపోతే...అనే కీర్తన.

త్యాగరాజు జీవితంలో మానవాతీతమైన సంఘటనలు కొన్ని జరిగినై. పుదుక్కోట సంస్థానంలో జ్యోతిస్స్వరూపిణి రాగాలాపన చేసి ప్రమిదలోని వత్తిని వెలిగేలా చేయటం, పుత్తూరులో 'నా జీవాధారా...అనే బిలహరి రాగకీర్తన పాడి శేషయ్య అనే మరణించిన వ్యక్తినీ బ్రతికించడం, తిరుపతిలో 'తెర తీయగ రాదా...అనే గౌళిపంతు రాగకీర్తనను పాడి వేంకటేశ్వర స్వామి వారి గర్భాలయ ద్వారానికి అర్చకులు వేసిన తెరను తొలిగేలా చేయడం వంటివి వీటిలో కొన్ని. (వివరాలకు : నా వ్యాసం, త్యాగరాజు జీవితంలో జరిగిన అద్భుత సంఘటనలు, సమాలోచన - పక్షపత్రిక, ఫిబ్రవరి, 1987)

త్యాగరాజుకున్న శిష్య సంపద చాలా గొప్పది. అతని శిష్యులలో వీణ కుప్పు అయ్యర్, సుబ్బరామ శాస్త్రి, మానాంబు చావడి సుబ్బు అయ్యర్, వాలాజుపేట వేంకట రమణ భాగవతార్, మొదలైన వాళ్ళు కృతికర్తలు గానూ, ఉమయాల్‌పురం కృష్ణభాగవతార్, సుందర భాగవతార్, అతని సోదరులు, గోవింద శివన్, సభాపతి శివన్, తంజావూరు రామారావు, తిల్లస్థానం రామ అయ్యంగార్, లాల్‌గుడి రామయ్య మొదలైన వాళ్ళు గాయకులుగానూ ఖ్యాతి నొందారు. త్యాగరాజుకు వేదశాస్త్రేతిహాస జ్యోతిషమంత్ర శాస్త్రాలలోనూ మంచి ప్రావీణ్యమున్నది. కుంభకోణం అరావముద అయ్యంగార్ మొదలైన వాళ్ళు అతని వద్ద జ్యోతిష మంత్ర శాస్త్రాలు నేర్చుకొని రాణించారు.

త్యాగరాజు తన జీవిత ఉత్తరార్ధంలో తిరువత్తియూరు, కోవూరు, నాగులాపురం, తిరుపతి, పుత్తూరు, కంచి, వాలాజపేట, శ్రీరంగం, నాగపట్టణం, ఘటికాచలం మొదలైన పుణ్య క్షేత్రాలను పర్యటించాడు.

త్యాగరాజుకు కమల వలన ఒక కుమార్తె కలిగింది. ఆమె పేరు సీతాలక్ష్మి. త్యాగరాజు ఆమెను అఖిలాండపురం కృష్ణస్వామి అయ్యర్ కిచ్చి వివాహం చేసాడు. వారికి త్యాగరాజన్ అనే కుమారుడు కలిగాడు. ఇతడు గురువమ్మ అనే అమ్మాయిని వివాహం చేసుకుని తన ముప్ఫయ్యవయేట నిస్సంతుగా మరణించాడు. దీనితో త్యాగరాజు కుటుంబం వారసులెవరూ లేకుండా పోయింది. కాని అతని సంగీత కుటుంబవారసులు - జ్ఞానపుత్రులు, జ్ఞాన సంతతి - శిష్య ప్రశిష్యులతో లెక్కకు మిక్కిలిగా ఉన్నారు. అతని కీర్తిని దిగంతాల వరకు వ్యాపింపచేస్తూ అతనికి అమరత్వాన్ని కల్పిస్తున్నారు.

త్యాగరాజు ద్వితీయ కళత్రం కమల అతనికి డెబ్బై ఎనిమిదవ ఏట మరణించింది. అప్పటి నుండి అతని జీవితంలో ఆధ్యాత్మికంగా గణనీయమైన మార్పు వచ్చింది. అతనికి సన్యాసాశ్రమం స్వీకరించాలనే సంకల్పం కలిగింది. ఈ కాలంలోనే జపేశుడి ప్రవర్తనలో అత్యాశ్చర్యకరమైన పరివర్తన వచ్చింది. అతడు తాను చేసిన తప్పులకు పశ్చాత్తప్త హృదయుడైనాడు. త్యాగరాజు పట్ల ఆత్మీయతాభావంతో మెలగసాగాడు.

పరాభవ నామ సంవత్సర పుష్య శుక్ల ఏకాదశినాడు త్యాగరాజు తన శిష్యవర్గమంతటినీ తన వద్దకు పిలిపించుకొన్నాడు. శహనరాగంలో 'గిరిపై నెలకొన్న.....' అనే కీర్తనను పాడి, "పుష్య బహుళ పంచమినాడు ఇక్కడ ఒక విశేషం జరుగుతుంది. ఒకరోజు ముందుగా మీరందరు తప్పకుండా రండి' అని చెప్పాడు. వారు త్యాగరాజు వద్ద సెలవు తీసుకుని తమ తమ నివాసాలకు వెళ్ళి, ఆ రోజుకు తిరిగి త్యాగరాజ సన్నిధికి వచ్చారు.

పుష్య బహుళ చతుర్థినాడు అతడు తన శిష్యులనందరినీ తన వద్ద కూర్చుండబెట్టుకుని సంగీతం ద్వారా భక్తిని ప్రచారం చేయండి. సంగీతానికి చరమలక్ష్యం భక్తి. అని తన అంతిమ సందేశాన్ని ఇచ్చాడు. ఆరోజు బ్రహ్మానందేంద్ర స్వామి త్యాగరాజుకు సన్యాసదీక్ష ననుగ్రహించి యోగపట్టనామంగా 'నాద బ్రహ్మానంద స్వామి' అని నామకరణం చేసాడు.

పరాభవనామ సంవత్సర పుష్య బహుళ పంచమి (క్రీ.శ. 6-1-1847). (కొందఱు రచయితలు ఈ పరాభవ నామ సంవత్సరాన్ని ప్రభవగా వ్రాసారు. క్రీ.శ. 1847కి సరియైన తెలుగు సంవత్సరం పరాభవ. అంతేగాని ప్రభవ కాదు. ప్రభవ 1867. ఇంగ్లీషు లిపిలో ఈ రెండు సంవత్సరాలకు గల రూప సామ్యం - PARABHAVA, PRABHAVA వారు ఈ పొరపాటు పడటాని కవకాశం కల్పించి ఉండవచ్చును. PARABHAVAలో నుండి మొదటి A జారిపోయినా PRABHAVA అవుతుందని మనం గమనించాలి). ఆ రోజు నాదబ్రహ్మానందస్వామి - త్యాగరాజు పద్మాసనస్థుడై కూర్చొని వాగధీశ్వరి రాగంలో పరమాత్ముడు వెలిగే...అనే కృతిని, మనోహరి రాగంలో పరితాపము గని....' అనే కృతిని పాడి, రామనామ ధ్యానం చేస్తూ యోగసమాధిలోకి వెళ్ళాడు. కొంతసేపటికి అతని బ్రహ్మరంధ్రాన్ని ఛేదించుకుంటూ ఒక మధురనాదం వెలువడింది. దాని వెంట ఒక దివ్య తేజస్సు ఆయన శిరోభాగం నుండి వెలువడి అంతరిక్షంలోకి ప్రయాణించి అదృశ్యమైంది. శిష్యులతని భౌతికకాయాన్ని కావేరీ నదీతీరంలో సమాధి చేసారు.

కర్ణాటక ప్రాంతానికి చెందిన బెంగుళూరి నాగరత్నమ్మ అనే ఆవిడ గొప్ప విదుషీమణి. త్యాగరాజు శిష్యుడు వాలాజపేట వేంకట రమణ భాగవతార్. అతని శిష్యుడు వాలాజపేట కృష్ణస్వామి భాగవతార్. అతని శిష్యుడు బెంగుళూరి మునిస్వామప్ప. అతని శిష్యురాలు బెంగుళూరి నాగరత్నమ్మ. ఆ విధంగా త్యాగరాజ సంగీత సంప్రదాయానికి చెందిన ఈమె ఈ త్యాగరాజ సమాధి మీద ఒక గర్భ మండపాన్ని కట్టించింది. దీనిని బృందావనం అంటారు. ఆమె తన ఆస్తినంతటినీ ఈ పుణ్యకార్యానికే వినియోగించింది.

ఈ బృందావన నిర్మాణ కార్యక్రమం ది. 27-10-1921న ప్రారంభమైనది. ది. 7-1-1925న అక్కడ త్యాగరాజ విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. జపేశుని సంతతి వారే ఇప్పటికీ అక్కడ నిత్యపూజాది కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. 1907వ సంవత్సరంలో త్యాగరాజ వర్ధంతి రోజున నృసింహ భాగవతులు, పంజు భాగవతులు ఫిడేల్ గోవిందస్వామి మొదలైన వారు త్యాగరాజ ఆరాధనోత్సవాలను ప్రారంభించారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరము తిరువైయార్‌లో బృందావనం వద్ద ఈ ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి.

ఈ బృందావనం సంగీత విద్వాంసులకొక గొప్ప యాత్రాస్థలంగా వ్యాప్తి చెందింది. సంగీతంలో ప్రవేశమున్న ప్రతి విద్వాంసుడు తాము కచేరీలు చేయబోయే ముందు, లేదా తమ జీవితంలో ఒక్క పర్యాయమైనా ఈ బృందావనానికి వెళ్ళి త్యాగరాజ కృతులను పాడి ఆ సంగీత తపస్వి పట్ల తమకు గల భక్తి ప్రపత్తులను వెల్లడించు కొంటున్నారు.

## వయొలిన్ కళాకారిణి "సూర్యకాంతం"కు సత్కారం

ఆధ్యాత్మిక కళారంగాలకు సమన్వయ కృషిసల్పుతున్న సత్కళా వాహిని, (భక్తి రస సంగీత సంస్థ) వ్యవస్థాపక సభ్యురాలు, పలు సంగీత సంఘాల సభ్యురాలు, ప్రోత్సాహకురాలు శ్రీమతి మర్ల సూర్యకాంతంకు ఉగాదినాడు NFCL రోడ్‌న గల సత్యభాస్కర్ "సీతారత్నం చౌదరి కళావేదిక"పై ఘన సన్మానం జరిగింది. సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి మాట్లాడుతూ సూర్యకాంతం సంస్థకు మాతృమూర్తి అని, వీరి భర్తగారు స్వర్గీయ వెంకట శాస్త్రి తహసీల్దార్‌గా పనిచేసి "సూర్యకాంతం" సంగీతాభివృద్ధికి ఎంతో ప్రోత్సాహించేవారని, వయొలిన్, గాత్రంతో పలు సంస్థలో పేరు పొందారన్నారు. గానకళ సంపాదకులు శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి మాట్లాడుతూ సత్కళా వాహిని ఎంతో అభివృద్ధి చెందిన సందర్భములో వ్యవస్థాపక సభ్యురాలిని గౌరవించుకోవడం అభినందింపదగినదన్నారు. సత్కళా వాహిని కార్యదర్శి శ్రీమతి గేదెల సరోజని మాట్లాడుతూ నవ్యాంధ్ర మహిళామండలి, లేడీస్ క్లబ్ వంటి మహిళా సంస్థలలో సభ్యత్వం కలిగిన సూర్యకాంతంను సత్కళావాహినిలో సత్కరించుకోవడం అదృష్టమన్నారు. సత్కళావాహిని తరపున శ్రీమతి బంగారు సత్యవతి నూతన వస్త్రాలను, అధ్యక్షురాలు శ్రీమతి కోర్పు రత్నకుమారి మెమెంటోను అందించగా పలువురు సభ్యులు సూర్యకాంతంను పూలతో ముంచెత్తారు. తనకు ఘన సత్కారానికి కృతజ్ఞతగా శ్రీమతి సూర్యకాంతం సమాధానమిస్తూ సత్కళావాహిని 20 సంవత్సరాలలో అంచెలంచెలుగా ఎదిగి కళామందిరం నిర్మించి ఖ్యాతి గడిస్తూ సత్కార్యములు చేస్తూ తనకు కూడా అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ధన్యజీవి "ఆకెళ్ళ సరోజని"

ప్రముఖ న్యాయవాది సంగీత విద్వాంసులు శ్రీ ఆకెళ్ళ ప్రభాకర మూర్తి (కాకినాడ) ధర్మపత్ని ఆకెళ్ళ సరోజని దేవి అకాల మరణం పలు సంస్థలకు, అభిమానులకు తీరని లోటని, సంస్మరణ సభలో శ్రీ ఇ.వి. కృష్ణమాచార్యులు అన్నారు. ఆమెకు ఇటీవల జరిగిన సంగీత నీరాజన స్మృత్యంజలి కార్యక్రమాన్ని ఆయన నిర్వహిస్తూ స్వర్గీయ సరోజనిని మాతృమూర్తిగా, ఆత్మబంధువుగా పేర్కొంటూ నాలుగు గోడల మధ్య ఒక చక్కని ఆదర్శ మహిళగా జీవనం సాగించి ఎందరెందరికో మాతృమూర్తిగా ప్రేమాప్యాయతలను పంచారన్నారు. ఆమె పేరిట శాశ్వత ట్రస్టుకు తనవంతు వెయ్యినూట పదహార్లు ప్రకటించారు. శ్రీ టి. సత్యన్నారాయణమూర్తి, అత్తగారుగా కంటే మాతృమూర్తిగా ఆమె ఆదరణ ఎంతో పొందామని సరోజని మెమోరియల్ ట్రస్టుగా మంచి జరగాలని ఆకాంక్షించారు.

సత్కళావాహిని కార్యదర్శి శ్రీమతి గేదెల సరోజని మాట్లాడుతూ ఆమె దివ్యస్మృతికి పట్టణంలోని నాలుగు ప్రముఖ సంస్థలు, రామకృష్ణ మిషన్, సత్కళావాహిని, శ్రీరామ సమాజము, బ్రాహ్మణ సేవా సంఘంకు ఆర్థిక సహాయాన్ని అందించిన శ్రీ ఆకెళ్ళ ప్రభాకరమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు. సరోజని సత్కళావాహిని ట్రస్టుగా సహకరించిన శ్రీ గాడేపల్లి సుబ్రహ్మణ్యం శ్రీమతి అంకాల వసుంధరలను ఆమె అభినందించారు. గంటకు పైగా సంగీత నీరాజనంలో 'రామ నామ' గోవిందనామ గీతాలలో 50 మందికి పైగా బృందం సంగీతాంజలి ఘటించారు. శ్రీ ఎ. శివప్రసాద్ భక్తి గీతాలు ఆలపించారు. శ్రీ యుతులు మునుగంటి శ్రీరామమూర్తి, పి.యస్.ఆర్.కె. తిమ్మాజీరావు, కె.వి.ఆర్. మోహన్, శ్రీమతులు కోర్పు రత్నకుమారి, మల్లవరపు సరోజనమ్మ, లక్ష్మీ పి. మానరమ్మ, డా. పి. జగదీశ్వరి తదితరులు ఘనంగా నివాళులర్పించారు. శ్రీమతులు లక్ష్మి, మణి, రాజిల మంగళ నీరాజనంతో వేదనాద నినాదాల మధ్య "ధన్య జీవి సరోజనికి" శ్రద్ధాంజలి ఘటించారు.

## రాగమయూరి అభ్యుదయ పరంపర

10 జనవరిన టి.టి.డి. దేవస్థానం అన్నమాచార్య ప్రాజెక్టు అన్నమయ్య సంకీర్తన పోటీలలో ద్వితీయ బహుమతి 9 జనవరిన సంగీత సాహిత్య కళానిధి శ్రీమాన్ ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యుల వారి 60 సంవత్సరాల కళా జీవిత షష్టి పూర్తి సందర్భంగా తను, ప్రణవ్, కౌశిక్, గాయత్రి, సుజాత కలసి ఆచార్యులవారి స్వీయ రచనలు గానం చేసారు.

27న త్యాగరాజోత్సవాలలో విజయవాడ, గుంటూరులలో తల్లి సూర్యలక్ష్మి గారితో కలసి పాడారు.

ఫిబ్రవరి 27న విశాఖపట్నంలోచి. రుద్రాభట్ల శ్రీధర్ వివాహం సందర్భంగా పాంబీచ్ హోటలులో రాగమయూరి సంగీత కచేరీ జరిగింది. చి. వి.శ్రీకరణ్ వయొలిన్‌పైనా చి. ఆర్.కృష్ణన్ మృదంగంపైనా సహకరించి రక్తికి ఎంతగానో తోడ్పడ్డారు. శ్రీమతి ఇందిరా కామేశ్వరరావు, ప్రొఫెసరు వి. రామలింగ శాస్త్రి మున్నగు పెద్దలు నాదమయూరిని ఆశీర్వదించి చక్కని భవిష్యత్‌ను అకాంక్షించారు.

### సంగీత స్రవంతి, కాకినాడ

వారి నెలవారీ కార్యక్రమం, సరస్వతీ గానసభ వారి సౌజన్యంతో 24-4-2000న సీనియర్ సంగీత విదుషీమణి శ్రీమతి అద్దాల లలితాదేవి గాత్ర కచేరీ సంప్రదాయంగా, పట్టుగా సాగి సంగీత ప్రియుల నలరించింది. శ్రీ అల్లంరాజు సోమేశ్వరరావు వయొలిన్, డా. సి.హెచ్.టి. శశికాంత్ మృదంగంతో సహకరించి కచేరీకి చక్కని శోభను చేకూర్చారు.

### "జనస్పందన" పత్రికకు 'గానకళ' జేజేలు

అనితర సాధ్యంగా అల్లుకుపోయిన 'జనస్పందన' దినపత్రిక అపూర్వ రీతిలో ప్రథమ వార్షికోత్సవం జరుపుకొన్న శుభ సందర్భంగా - గానకళ నిర్వాహక వర్గం తమ శుభాకాంక్షలను అందజేసున్నది.

## గానకళకు విరాళం

శ్రీ కె.వి. బ్రహ్మానందం (లెక్చరర్ ఇన్ వోకల్ - జి.పి.ఆర్. ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల, విజయవాడ) గానకళకు రూ. 200/- విరాళమందించారు.

వారికి మా కృతజ్ఞత.

సంపాదకుడు

## ఆంధ్రప్రదేశ్ సంగీత సభల సంఘ సమావేశం

గుంటూరులో 25-6-2000 ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమగును. 1/13లోని శ్రీనివాస కళ్యాణమంటపము నందు జరుగును. కార్యవర్గ సభ్యులే కాక కళాకారులు కూడా పాల్గొంటున్న ఈ ముఖ్య సమావేశంలో, సంగీత సభల, కళాకారుల సమస్యలు చర్చించి సముచిత తీర్మానములు చేయబడును.

ఇదివరలో ఈ సంస్థ తీసుకున్న నిర్ణయాలు, తీర్మానాలు సత్ఫలితాలు ఇచ్చిన సంగతి సంగీత లోకానికి తెలుసు.

ఈ సమావేశంశ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం గుంటూరు వారి సౌజన్యంతో జరుగుతుందని కార్యదర్శి శ్రీ కె.వి.ఎం.రావు (రాగసుధ, రాజమండ్రి) తెలుపుతున్నారు.

### ఆకాశవాణి, యక్షగానాలలో శబరిగిరీష్

రతీకల్యాణంలో చంద్రుడుగాను, శచీపురందరంలో ఇంద్రుడుగాను శ్రీ శబరిగిరీష్ పాల్గొన్నారు. ఇవి వరుసగా 11-4-2000 మరియు 29-5-2000 తేదీలలో ప్రసారం చేసారు.

### శంకర జయంతిలో సంగీత కచేరీ

8-5-2000న కాకినాడ సూర్యకళామందిరంలో శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం వారి నిర్వహణలో శ్రీమతి చావలి సూర్యకుమారి కచేరీ రసవత్తరంగా సాగింది. శ్రీ వి.శ్రీరామచంద్రమూర్తి, శ్రీ వి.శ్రీనివాస్ చక్కగా సహకారం అందజేసారు.

### గీతా ఆర్ట్స్ థియేటర్సు, హైదరాబాదు

వారు సంగీత కచేరీలను దేవాలయాలలో నిర్వహించి, ప్రాచీన కళావైభవాన్ని పునఃప్రతిష్ఠ చేయాలని కంకణం కట్టుకున్నారు. అందుకనుగుణంగా 4-3-2000 నుండి 10-3-2000 వరకు వేర్వేరు దేవాలయాలలో వరుసగా శ్రీమతి రాధాపద్మనాభన్, డా. నూకల చిన సత్యనారాయణ, శ్రీమతులు లలితా, హరిప్రియ (హైదరాబాదు సోదరీమణులు) శ్రీ కొణికి సత్యనారాయణరావు సంగీత ప్రవచనం, శ్రీ బి. రవిగణేష్, శ్రీ ఎన్. రామమూర్తి, శ్రీ పప్పు చంద్రశేఖర్ వీణ కచేరీ ఏర్పాటు చేసారు.

### గానకళ చందాలు

చందా ముగిసిన తర్వాత 2 నెలలు వరకు 'గానకళ' పంపి చూస్తాము. అప్పటికీ చందా అందకపోతే పత్రికను పంపుట నిలిపి వేస్తాము. చందా తిరిగి పునరుద్ధరణ జరుగుతుందో, లేదో తెలియని పరిస్థితిలో,

పెట్టుబడిగా పత్రిక పంపలేము. సర్క్యులేషన్‌ను దృష్టిలో ఉంచుకొని రిమైండర్లు కూడా పంపదలచుకోలేదు.

- సంపాదకుడు

## త్యాగరాజ జయంతికి అఖండ గానం

సుప్రసిద్ధ సంగీత సంస్థ సరస్వతీ గానసభ, కాకినాడ వారి నిర్వహణలో పట్టణ కళాకారులచే, కళాప్రియులచే నిర్వహింపబడుతున్న త్యాగరాజ సేవా సమితి వారి సౌజన్యంతో 7-5-2000న ఉదయం 7-30గంటల నుండి రాత్రి 10-30 వరకు 15 గంటలు ఏకధాటిగా జరిగిన అఖండ గానంలో సుమారు 125 మంది కళాకారులు పాల్గొని స్వామివారికి సంగీత నీరాజనాన్ని భక్తి శ్రద్ధలతో సమర్పించుకొన్నారు.

సరస్వతీ గానసభవారు చక్కటి ఏర్పాటులు గావించి అందరి మన్ననలు పొందారు. ప్రారంభంలో సరస్వతీ గానసభ కార్యదర్శి శ్రీ రేపాక సుబ్బారావు, త్యాగరాజ సేవా సమితి అధ్యక్షులు శ్రీ రాయవరపు మృత్యుంజయరావు ఈ కార్యక్రమ విశిష్టతను ప్రస్తుతించారు. సమితి కార్యదర్శి శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి స్వాగతం పలికారు.

వేదికపై నిర్వహణ సారధ్యం సర్వశ్రీ మునుగంటి వెంకటరావు, రాయవరపు సీతారామాంజనేయులు, డా. డి.వి. రాఘవరావు, వి. శ్రీరామచంద్రమూర్తి వహించారు.

పంచరత్న కీర్తనల బృంద గానం శ్రీ అల్లంరాజు సోమేశ్వరరావు నిర్వహణలో సీనియరు విద్వాంసులు, వర్ధిష్ణు కళాకారులు, ఔత్సాహిక కళాకారులు సుమారు 60మంది పాల్గొనడం విశేషం. సరాసరి చూస్తే కళాతృష్ణ హెచ్చిందని, ప్రతిభ పెరిగిందని ద్యోతకమైంది.

## శ్రీ త్యాగరాజ ఆరాధనా గాన సంఘం 11వ వార్షికోత్సవం

9-5-2000న త్యాగరాజ స్వామివారి విగ్రహ సన్నిధిని (రిజర్వు పోలీస్ లైనులో) కాకినాడలో విజయవంతంగా జరిగింది. ఉదయం సంగీత పోటీలు జరిగాయి. సాయంకాలం జరిగిన సభలో సర్వశ్రీ యం.వి. సుబ్రహ్మణ్యశాస్త్రి, మునుగంటి శ్రీరామమూర్తి ప్రసంగించగా ఆచంట సర్వేశ్వర దక్షిణామూర్తి అధ్యక్ష ప్రసంగంలో స్థాపకులు శ్రీ గాదె సుబ్బారావును కొనియాడారు. మూలనిధికి సుమారు 11వేల రూపాయలు సేకరించినట్లు తెలిపారు. అనంతరం శ్రీ అల్లంరాజు సోమేశ్వరరావు గాత్ర కచేరీకి శ్రీ యు. శ్రీహరిప్రసాద్ వయొలిన్ శ్రీ పెదగంధం సత్యనారాయణ మృదంగం, శ్రీ కె.ఎస్.ఆర్. పవన్‌కుమార్ కంజిరాతో సహకరించారు.

అనంతరం వైయక్తికంగా కళాకారులు తలా ఒక కీర్తన పాడారు. వాయించారు.

ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది. నగరం నలుమూలలా సంగీత కార్యక్రమాలు జరగడం ముదావహమైన విషయమని గానకళ సంపాదకులు శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి వ్యాఖ్యానించారు.

## సితార్-వీణ జుగల్ బందీ

స్థానిక కళాభారతి ఏసి ఆడిటోరియంలో విశాఖ మ్యూజిక్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యాన చిగురించిన వసంతం లాంటి సితార వీణ జుగల్ బంది జరిగింది. ఏప్రియల్ 9న ఇన్‌కమ్‌టాక్స్ కమీషనర్ శ్రీ డి. చక్రవర్తి ఐఆర్ఎస్, ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సభ ప్రారంభించారు. కుమారి అనుపమ భగవత్ (యుఎస్ఎ) సితార్ బోహాల శంకర ప్రకాష్ (విశాఖ) వీణల జుగల్ బందీకి శ్రీ నితిన్ మిట్టా (హైదరాబాదు) తబలా శ్రీ పి. సతీష్ (ఎయిర్ విజయవాడ) మృదంగ సహకారం హంసధ్వని, దేశ్, కళ్యాణి, సింధుభైరవి రాగాలలో తీసుకున్న అంశాలతో యువకళా కారులిద్దరూ అరుదెంచిన విక్రమానికి వసంత శోభను వెల్లి విరియించారు. హంసధ్వని రాగం, ఆలాపన, నెఱవు స్వరకల్పనల్లో కర్ణాటక శైలి!, దేశ్‌లో హిందుస్థానీ బాణీ! కళ్యాణిలో అటు ఉత్తర ఇటు దక్షిణ భారత సంగీత సంప్రదాయాల మేలి(మి) కలయిక కలనేతగా అల్లిన స్వరాల జల్లులు! రాగాల పవనాలు! నలుగురు యువకిశోరాలు వేదికపై! సంగీతానికి ఎల్లలు లేవని ఎలుగెత్తి చాటారు. వారి చేతల్లోని విద్య విశేషాలు ప్రాణ ప్రతిష్ట చేసుకున్న గంధర్వులై! అనుపమమై శంకర ప్రసాదమై 'సందేశ్' 'మిట్టాయి' గాపాకాన పడి కళ్యాణానంద రాగమాలికల్ని వెలయించిన కచ్చేరీని సంగీత జనకులపతి శ్రీ ఐవిఎల్ శాస్త్రి గారు 'శాస్త్ర పద్ధతిని' కళాకారులు ఆవిష్కరించిన తీరు తెన్నులు వివరిస్తూ ఒక చక్కని సమీక్ష చేసారు. జుగల్ బందీకి ఆ కిందటి రోజు ముగిసిన ఏషియాడ్ క్రికెట్ మాచ్‌తో పోలిక చెప్తూ స్వర కల్పనల ధృతినీ గతినీ రన్స్‌గా అభివర్ణించినపుడు సభ కరతాళ ధ్వనులతో నిండిన ఆమోదాన్ని తెలిపింది.

-డా. పేరాల

## వసుంధరాదేవి గారి గానం

స్థానిక సద్గురు బ్రహ్మ రామదూత ఆలయ కమిటీ వారి నిర్వహణలో (మదురానగర్) 8.4.2000న శ్రీమతి ఎస్. వసుంధరాదేవి గాత్ర సంగీత సభ జరిగింది. వాయులీన సహకారం శ్రీ కొమండూరి కృష్ణమాచార్యులు, మృదంగం శ్రీ వంకాయల వేంకట రమణ, సహకార గానం శ్రీమతి ఓ.ఎన్.ఎస్. నాగశైలేశ్వరి, శ్రీరామనవమి ఉత్సవాలలో (25వ సంవత్సరం) భాగంగా ఏర్పాటైనది ఈ సభ

విస్తారమైన ఆలాపనతో భావ స్ఫోరకమైన, ఆర్తి నిండిన లతాంగి రాగాలాపనతో మరి వేరే దిక్కెవ్వరు అన్న కృతి పట్టుగా సాగింది. 'శ్రీమతి వసుంధర- దాశరథీనీ ఋణము దీర్పతరమా' హైలెట్. శ్రీ కొమండూరి కృష్ణమాచార్యుల వారి వాయులీన సహకారం మెత్తదనాన్ని అందిస్తూ తన్మయంగా సాగింది. వంకాయల వేంకట రమణ మృదంగానిదొక ప్రత్యేకమైన భాష. గంటి నరసింహం గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

-డా. పేరాల

## పంతుల రమ గానం

మధురానగర్ (విశాఖ) శంకరమఠం కళ్యాణ మండపంలో కుమారి పంతుల రమ గాత్ర సంగీత సభ 10.4.2000న జరిగింది. వయోలిన్ శ్రీ ముట్నూరి శ్రీనివాస నరసింహ మూర్తి, మృదంగ శ్రీ వంకాయల

వేంకట రమణ. శ్రీ శంకరాచార్య స్వామి పరంగా ఫణిరాజులు తలలూచే ధృతితో నాగస్వరావళిలో శ్రీ శంకర గురు వరంచింతయామి అన్న కృతిని గానం చేయడం విశేషం. శ్రీ విద్యా దీక్షితుడైన ఒక నాద యోగికి శ్రీకాంతి మతియైన శంకరయువతి హైమావతీ రాగస్వరూపిణిగా సాక్షాత్కరించిన వైనం గోచరమయింది. హైమావతి, శంకరాభరణ రాగాలాపనకు సహకారంలోనూ, ఇతర అంశాలలోను శ్రీ ఎమ్.ఎస్. నర్సింహ మూర్తి వాయులీనం కమనీయంగా సాగింది. శ్రీ వంకాయల వేంకటరమణ మృదంగతని రమణీయం!.

డా. పేరాల

## ముగ్గురు ఇంజనీరింగు విద్యార్థినీ విద్యార్థుల కచేరీ

17.4.2000న స్థానిక యోగ గణపతి మ్యూజిక్ సర్కిల్ ఆధ్వర్యంలో కుమారి డి. పల్లవి గాత్ర సంగీత సభ జరిగింది. శ్రీ వేదుల శ్రీ కిరణ్ వయొలిన్, శ్రీ కె. రాంకుమార్ మృదంగం ముగ్గురూ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థులవడం సంగీతంపై యువతరానికి ఉన్న ఆసక్తికి ఒక నిలువుటద్దం.

చేత: శ్రీ బాలకృష్ణం (ద్విజావంతి) మాజానకి (కాంభోజి) ప్రధానాంశాలుగా చేపట్టి చక్కని రాగాలాపన, మంచి స్వరకల్పన, నేర్పుతున్న గురువును సదా స్మరిస్తున్నట్లున్న ధ్యాన ముద్రతో చక్కగా పాడారు కుమారి పల్లవి. ఈమె కుమారి పంతుల రమగారి శిష్యురాలు. శ్రీ వేదుల శ్రీకిరణ్ వయొలిన్ సహకారం బాగుంది. శ్రీ కిరణ్, శ్రీ ఎమ్.ఎస్. నర్సింహ మూర్తి శిష్యుడు. శ్రీ కె. రాంకుమార్ శ్రీ వంకాయల వేంకట రమణ శిష్యుడు. రాంకుమార్ తని ముచ్చటగా ఉంది. 'సౌదామని' హాలులో జరిగిన ఈకచేరీ 'యువత'ది. గురువులు, శిష్యుల కచ్చేరీ వినడానికి వచ్చి వారిని ఆశీర్వదించడం ఒక హృద్యమైన దృశ్యంగా భాసించింది. నాటి సభకు శ్రీమతి ఎమ్. సుధారాణి విచ్చేసి చివరి వరకూ ఉండి కళాకారులను అభినందించారు. సంగీత జ్ఞానము మీద యువతరం, భక్తిని ఇంతగా ప్రోత్సహించిన యోగ గణపతి మ్యూజిక్ సర్కిల్ వారు అభినందనీయులు.

-డా. పేరాల

## వంశీ ఆర్ట్స్ థియేటర్స్ ఉగాది పురస్కార గ్రహీత శ్రీమతి వి. కృష్ణవేణి

సంగీత కుటుంబీకులైన శ్రీ విష్ణుభట్ల శ్రీరామచంద్రమూర్తి శ్రీమతి లలిత గార్ల కుమార్తె వి. కృష్ణవేణి 1970లో జన్మించారు. ప్రాథమిక సంగీతాభ్యాసం తన తల్లి గారి వద్ద నేర్చుకుని ప్రముఖ విద్వాంసులైన శ్రీమాన్ యన్.సి.హెచ్.కృష్ణమాచార్యుల వద్ద వైలెన్ అభ్యసించి సంగీత కచేరీల ద్వారా మేటి కళాకారిణిగా గుర్తింపు లోకి వచ్చారు. వైలెన్ సోలో, ప్రక్క వాయిద్యం వాయిస్తూ అనేక మంది ప్రముఖ విద్వాంసులకు, దేశంలోని ముఖ్య సభల వారికి ఈమె సంగీత సేవలందిస్తున్నారు. వైలెన్ వాద్యంతోనే గాకుండా గాత్ర సంగీత కచేరీలను ఈమె సోదరి శ్రీమతి బి. సరస్వతి, విజయవాడ ఆకాశవాణి నిలయ విద్వాంసురాలు)తో కలసి అనేక చోట్ల తమ పాండిత్యం ద్వారా శ్రోతల్ని ముగ్ధులను గావిస్తున్నారు. ఈమె గాత్రం, వైలెన్, వీణలలో త్రిబుల్ డిప్లమాలను పొందటమే గాక పట్టభద్రురాలు కూడా! 1990 సంవత్సరంలో ఆకాశవాణి సంగీత పోటీలలో ప్రథమ బహుమతి అవార్డు గ్రహీత. 3 సంవత్సరాలపాటు కేంద్ర ప్రభుత్వ స్కాలర్ షిప్‌ను పొందారు. సౌత్ సెంట్రల్ కల్చరల్ జోన్ తరపున అనేక చోట్ల కచేరీలు చేసి మన్ననల నందుకున్నారు. అతి చిన్న వయసు నందే 'ఎ' గ్రేడ్ వయొలినిస్ట్‌గా ఆకాశవాణి ద్వారా సంగీత సమ్మేళన కార్యక్రమాలలో పాల్గొన్నారు.

సంగీతానికి పెద్దపీట వేసిన మద్రాసు నగరంలో ఈమెకు మంచి గుర్తింపు లభించింది. దేశంలోని అనేక ముఖ్య పట్టణాలలో గాత్ర సంగీత కచేరీల ద్వారా, వైలెన్‌సోలో, ప్రక్క వాద్య కళాకారిణిగా ప్రసిద్ధి చెందుతూ ఈ నాటి తరంలో ముందుకు దూసుకు వస్తున్న జంత్రగాత్ర విదూషి శ్రీమత వి. కృష్ణవేణి, ప్రస్తుతం విజయవాడ జి.వి.ఆర్ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో వైలెన్ అధ్యాపకురాలిగా పని చేస్తున్నారు. నమ్రత, పెద్దలయందు గౌరవ భక్తి భావం, శాంత, సరళ స్వభావం మొదలగు సలక్షణములను కలిగి, సంగీత రంగంలో పట్టుదలతో, విశేష ఆసక్తితో, సూక్ష్మగ్రాహియై విద్యనభ్యసించి గాత్రంలోను, వైలెన్‌లోను కూడా సమానమైన ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించి మంచిపేరు తెచ్చుకొంటున్న శ్రీమతి కృష్ణవేణిని విజయవాడ నగరంలో వివిధ రంగాలలో ప్రసిద్ధి చెందుతున్న మహిళగా వంశీ ఆర్ట్ థియేటర్స్ వారు 2.4.2000న హనుమంతరాయ గ్రంథాలయంలో సత్కరించి ఉగాది పురస్కారాన్ని అందజేశారు. శ్రీ తుర్లపాటి కుటుంబరావు, సినీ నటుడు శ్రీ కోట శ్రీనివాసరావు, శ్రీమతి నన్నపనేని రాజకుమారి, దూరదర్శన్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి యార్లగడ్డ శైలజ వంశీరామరాజు మొదలగు ప్రముఖులు పాల్గొన్నారు.

-KVB

## విజయవాడలో శ్రీ దండమూడిచే 'లయవేదిక' ప్రారంభోత్సవం

ప్రముఖ మార్దంగిక విద్వాంసులు, నాదలయా భగీరథుడు, కర్నాటక సంగీత ప్రపంచంలో మృదంగ వాద్య నైపుణ్యంలో 'దండమూడి' బాణీగా పేరు గాంచి, అర్ధశతాబ్దానికి పై నుండి జాతీయ, అంతర్జాతీయ మహానగరాలలో నివేదికలలో ప్రజ్ఞా పాటవాలను ప్రదర్శించి 'లయజ్ఞాన చక్రవర్తి'గా కొనియాడ బడుచున్న శ్రీ దండమూడి రామమోహనరావు జ్యోతి ప్రజ్వలనంతో అవిర్భావమైన 'లయవేదిక' అను నూతన సంస్థ 6.4.2000న విజయవాడలోని శ్రీ శివరామకృష్ణ క్షేత్రంలో ప్రారంభోత్సవ సభ జరిగినది. సద్గురు శ్రీ త్యాగరాజకృతి 'సొగసుగా మృదంగ తాళము'ను కుమారీలు అంజన, రుక్మిణి, శశికళ శ్రావ్యముగా పాడగా ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీ పెమ్మరాజు సూర్యారావు సభకు అధ్యక్షత వహించారు. ప్రపంచమంతా లయాన్వితమై యున్నదని, సంగీత నృత్యాదిక కళలన్నీ లయపై ఆధారపడి యున్నవని, లయ ప్రాణమనీ అంతటి విలువైన లయ వాద్య కారకులకు సంగీత వేదికలపై తగినంత ప్రాముఖ్యత లభించక పోవడం చాలా విచారించ వలసి వస్తోందని, లయకు సంబంధించిన మృదంగం, డోలు, తబలా మొదలగు ప్రధాన వాద్యములతో పాటు,

మోర్సింగు, కంజిరా, ఘటం మొదలగు ఉపవాద్య కళాకారుల ప్రజ్ఞ ప్రదర్శించుటకు ఒక ప్రత్యేక వేదిక ఎంతైనా అవసరమని, ఆ కొరత 'లయవేదిక' తీర్చగలదని అన్నారు. విశాలాంధ్ర దిన పత్రిక సంపాదకులు, సి. రాఘవాచారి ముఖ్య అతిధిగా వాల్గొని, పెద్దనామాత్యుడు రచించిన మనుచరిత్రలోని ఒక పద్య భాగం 'తురంగ, తరంగ, మృదంగ అని లయ వాద్య ప్రాముఖ్యతను కొనియాడారు. అద్దంకి డిగ్రీ కాలేజి లెక్చరర్ ప్రముఖ లయ వాద్య ప్రవీణులు, లయ వాద్యముల పుస్తక గ్రంధకర్త అగు శ్రీ భూసురపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, శివుని ఢమరుకం నుండి ఆవిర్భవించినది 'లయ' "ల" అనగా త్యాగం చేయుట, "య" అనగా గ్రహిచుట. 'లయ' వాద్యకారులు ముందుగా ఈ విషయాన్ని గ్రహించాలి, తన జీవితాన్ని లయపై అంకితం చేయాలి, అప్పుడే నిజమైన లయవాదకులు కాగలుగుతారు. సంగీతం కావేరీనదీ తీరం నుండి ప్రవహించి ప్రపంచ వ్యాప్తమైతే, కృష్ణానదీ తీర ప్రాంతం నుండి కూచిపూడి నృత్యం పరవళ్ళు త్రొక్కి ప్రపంచ వ్యాప్తమైంది. ఈ రెండింటిలోను 'లయ' ఉన్నది. అది ప్రాణం. కనుక కృష్ణానది ఒడ్డున ఉన్న విజయవాడలో 'లయవేదిక' అవిర్భావం కావడం కొత్త ఊపిరిని సంతరించుకున్నట్లు కాగలదని, అన్నారు. దేశంలో ప్రముఖ మార్ధంగికురాలుగా, మహిళాలోకం గర్వించే రీతిలో అగ్రశ్రేణి కళాకారిణిగా భాసిల్లుతున్న జి.వి.ఆర్. ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల (విజయవాడ) అధ్యాపకురాలు శ్రీమతి దండమూడి సుమతీరామ మోహనరావు 'లయవేదిక' వ్యవస్థాపక అధ్యక్షురాలుగా తన నివేదికలో, అన్ని కళలకు వేదికలున్నాయని కాని లయ ప్రాధాన్యతను గుర్తించుట లేదని, ఈ విషయమై కొన్ని దశాబ్దాలుగా తాను పడుత్ను ఆవేదన ఫలితమే 'లయవేదిక' ఆవిర్భావమునకు నాంది అని, ప్రతి రెండు మూడు నెలలకొకసారి లయవాద్యముల ప్రతిభను సంగీత శ్రోతలకు వినిపించడమే ప్రధాన లక్ష్యమని, లబ్ధ ప్రతిష్టులైన లయ వాద్యకారుల చేత సోదాహరణ, ప్రసంగములు, ప్రదర్శనలు, వర్క్ షాపు కూడా ఏర్పాటు చేయు సంకల్పము కలదని అన్నారు, అనంతరం విశాఖపట్నం ఆకాశవాణి నిలయ విద్వాంసులు, ప్రముఖ మార్ధంగిక విద్వాంసులు అగు శ్రీ ముళ్ళపూడి శ్రీరామమూర్తి నిర్వహణలో తాళవాద్య కచేరీ శ్రోతల్ని అలరించినది. శ్రీ ముళ్ళపూడి మృదంగం వాయించగా జి.వి.ఆర్. ప్రభుత్వ సంగీత కళాశాల సహాయ మృదంగ అధ్యాపకుడు శ్రీ పి.యస్.పల్గుణ్ కంజిరాతోను, శ్రీ భూసురపల్లి వెంకటేశ్వర్లు ఘటంతో వాయించి రక్తి కట్టించారు.

-KVR

## జి.వి.ఆర్. సంగీత కళాశాల వార్షికోత్సవం

విజయవాడ గాంధీనగర్‌లోని శారదా కళాశాల ప్రాంగణంలో జి.వి.ఆర్. ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల 40వ వార్షికోత్సవం 9.4.2000న జరిగినది. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ అయ్యగారి శ్యామసుందర్ ఆధ్వర్యాన ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీ పెమ్మరాజు సూర్యారావును సన్మానించారు. ఆయన్ని నూతన వస్త్రాలతో శ్రీ దండమూడి రామమోహనరావు పూలమాలలతో శ్రీ కె.వి. బ్రహ్మానందం, శ్రీ చిట్టా బాల వర ప్రసాద్, శ్రీ పాలపర్తి నాగేశ్వరరావు, మొదలగు వారు సత్కరించారు. సభకు అధ్యక్షత వహించిన కళాపోషకులు శ్రీ టి.యస్.రామచంద్రరావు విద్యార్థులకు బహుమతులనందజేసిన శ్రీమతి టి.కె. చూడామణి సంగీత కళాశాల అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రసంగించారు. కళాశాల థియరీ లెక్చరర్ శ్రీ కె.వి. బ్రహ్మానందం వందన సమర్పణ చేశారు. అనంతరం కళాశాలలోనిగాత్రం, వీణ, వైలెన్, భరతనాట్యం మృదంగం, కూచిపూడి నృత్యం శాఖలలోని విద్యార్థులచే ఆయా శాఖల అధ్యాపకుల నిర్వహణలో సంగీత, నృత్య కార్యక్రమాలు జరిగినవి.

## భువనేశ్వరంలో శ్రీరామనవమి సంరంభం

ఆంధ్రా కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మధుసూధన నగర్ యూనిట్ 4 భువనేశ్వరం వారి సమితి ప్రాంగణంలో శ్రీరామనవమి మహోత్సవము ఐదు రోజులు దివ్యంగా జరిగింది. ప్రతీ దినం పూజా సమయం ఉదయం సాయంకాలంలో శ్రీ కన్నారావు బృందం పార్టీ (శ్రీకాకుళం) నాదస్వరం మంగళగానం చేసారు. 12వ తేదీన కుమారి ఉమా మహేశ్వరి (కపిలేశ్వర పురం) సీతాకళ్యాణం (హరికధ), 13న కుమారి లక్ష్మీ గాయత్రి (కపిలేశ్వరపురం) (పార్వతీకళ్యాణం) హరికధ జరిగాయి. పై కార్యక్రమాలకు శ్రీమతి భువనేవ్వరి (వయోలిన్) శ్రీ బెంకిలి సోమరాజు మృదంగంతో సహకరించి రక్తికి ఎంతగానో తోడ్పడ్డారు.

## దూసి బెనర్జీ భాగవతార్ హరికధలు

శ్రీరామ మందిర ప్రతిష్ట జరిగిన, శుభ సందర్భంలో శ్రీకాకుళం జిల్లా చెలికాని వలస గ్రామంలో ఏప్రిల్ 13వ తేదీన దూసి బెనర్జీ భాగవతార్, క్రిక్కిరిసిన జనసందోహంలో సీతాకళ్యాణ కధ వినిపించారు. ఏప్రిల్ 15వ తేదీన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీకాకుళం జిల్లా అరసవల్లిలో శ్రీ సూర్యనారాయణ మూర్తి కళ్యాణోత్సవాలలో గిరిజా కళ్యాణోత్సవ కధను భక్తుల సమక్షంలో వినిపించారు. పై రెండు కధలకు వైలన్ యమ్. లక్ష్మణరావు, మృదంగం తాళాబత్తుల కామేశ్వరరావు సహకరించి రక్తి కట్టించారు. మార్చి 24న జిల్లాలో నీలంపేట గ్రామంలోగ్రామదేవతోత్సవం సందర్భంగా బెనర్జీ శ్రీనివాస కళ్యాణం గానం చేయగా శ్రీరాములు మృదంగంపైన, లక్ష్మణరావు వైలన్‌పైన సహకరించారు.

-శ్రీనివాస్, శ్రీకాకుళం విలేఖరి.

## విజయశంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల 24వ వార్షికోత్సవము

28.4.2000న జరిగినది. నాదభగీరధ శ్రీ కోటిపల్లి సూర్య ప్రకాశరావు, శ్రీ ఏడిద కొండలరావు, మరియు పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. శ్రీరామచంద్రమూర్తి గార్లు జ్యోతి ప్రజ్వలన గావించిరి. తదనంతరం విద్యార్థులచే గాత్ర, వీణ, మృదంగ, కూచిపూడి నృత్య విభాగములనుండి తమ విద్యా ప్రదర్శనలు గావించిరి. అనంతరం, ఏడిద కొండలరావుగారు విద్యార్థులను ఆశీర్వదిస్తూ విద్యాభివృద్ధికి చేయవలసిన కృషి, విద్యార్థులు వివిధ సంగీత సభలకు వస్తూ, వింటూ తమ విద్యను అభివృద్ధి చేసుకోవాలని సూచిస్తూ క్లుప్తంగా ప్రసంగించారు. తరువాత ప్రిన్సిపాల్ వార్షిక నివేదిక చదివి, పాఠశాలలో

1999-2000వ విద్యా సంవత్సరపు వార్షిక సంగీత, నృత్య పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణులు పొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం, విద్యార్థులకు ప్రోత్సాహము కలిగించుటకు పాఠశాల మీద అభిమానముతో దాతలు సంతోషముతో ఇచ్చిన నగదు బహుమానములు (11 నగదు బహుమానములు) విద్యార్థులకు ప్రిన్సిపాల్‌చే ఇవ్వబడినవి. శ్రీ ఎన్. మురళీకృష్ణ వందన సమర్పణ గావించారు.

## గుంటూరులో వాగ్గేయకార మహోత్సవములు

శ్రీ సీతారామ భాగవత భక్త సమాజము వారి ఆధ్వర్యంలో స్థానిక పాత గుంటూరులోని శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో సభ వారి సమావేశములతో పాటు వాగ్గేయ కార మహోత్సవములు అత్యంత వైభవంగా ఏప్రియలు నెల 21 నుండి 25 వరకూ జరిగాయి. శివ,రామ కృష్ణ కళ్యాణములతో పాటుగా త్యాగరాజ, ముత్తుస్వామి శ్యామశాస్త్రి, రామదాస, నారాయణ తీర్థుల ఆరాధనా మహోత్సవములు నిర్వహింప బడినవి. 21వ తేదీ సాయంత్రం శ్రీ త్యాగరాజ ఆరాధనలో భాగంగా నెల్లూరుకు చెందిన ప్రముఖ గాత్ర విద్వాంసులు శ్రీ డి.వి. సురేష్‌రావు గాత్రకచేరీ జరిగింది. మాయామాళవ గౌళలోని "తులసీదళములచే"తో ప్రారంభమైన కచేరీ ఆద్యంతము చక్కని రసస్ఫూర్తితో సాగింది. శ్రీ పి. నందకుమార్ వయొలిన్ సహకారంతోనూ, శ్రీ ఎమ్. సుధాకర్ మృదంగ సహకారంతో చాలా హృద్యంగా కచేరీ ముగిసింది. 22వ తేదీ సాయంత్రం శ్రీ ముత్తుస్వామి ఆరాధనా మహోత్సవములలో విశాఖపట్టణంకు చెందిన ప్రఖ్యాత సంగీత విదుషీమణి శ్రీమతి అరుంధతి సర్కార్ గానం రసజ్ఞులైన శ్రోతలను ఆనందాబ్ధిలో ఓలలాడించింది. ద్విజావంతిలోని అఖిలాండేశ్వరీ అన్న కృతి, ప్రధానాంశంగా మధ్యమావతిలోని రామకథాసుధా అనే కీర్తనతో ముగించారు. శ్రీమతి సర్కార్ గారికి ఆకాశవాణి విజయవాడకు చెందిన శ్రీ అంపోలు మురళీకృష్ణ వాయులీనం, శ్రీ పత్రి సతీష్‌కుమార్ మృదంగ సహకారం మరింత వన్నె చేకూర్చాయి. 3వ రోజు శ్రీ శ్యామశాస్త్రుల వారి ఆరాధనలో భాగంగా గుంటూకు చెందిన శ్రీమతి కర్లపూడి సుశీల, తాడేపల్లి గూడేనికి చెందిన శ్రీ అమ్మనమంచి బలరామ శాస్త్రి గారల గాత్ర కచేరీలు జరిగాయి. శ్రీమతి సుశీల సహజ సరళ, గంభీర కచేరీ ఆనందంగా సాగింది. శంకరాభరణంలోని సరోజదళనేత్రి, కళ్యాణిలోని హిమాద్రి సుతే వంటి ప్రసిద్ధ కృతులు వీరి కచేరీలో ప్రధానాంశంగా సాగాయి. రెండవ కచేరీ అయిన శ్రీ బలరామ శాస్త్రి తమ మధుర గంభీర గాత్ర వైశిష్ట్యతతో పాటు అనేక కీర్తనలు తేనెలూరుతూ కచేరీలో జాలువారినాయి. నగుమోము, ఎందరో మహానుభావులు పిబరే రామరసం వంటి వ్యాప్తిలో ఉన్న కీర్తనలు వీరి కచేరీలో ప్రధానాంశములుగా శోభించాయి. శ్రీ ఆర్. దినకర్ వైలెన్ మీద, శ్రీ ఎస్. హనుమంతరావు మృదంగం మీద చక్కని ప్రతిభ ప్రదర్శించినారు. 4వ రోజు శ్రీ భద్రాచల రామదాస ఆరాధనా మహోత్సవములలో విశాఖపట్టణం ఆకాశవాని కేంద్రమునకు చెందిన శ్రీమతి బి. ఇందిరా కామేశ్వర రావు గాత్ర కచేరీ హృద్యంగా సాగింది. పాహిమాం శ్రీరామా అంటే, ఏమయ్యరామ, రామకోమల వంటి సుమదుర కీర్తనలతో 4వ రోజు కార్యక్రమం ఆహ్లాదంగా ముగిసింది. శ్రీ ఎ. మురళీకృష్ణ, శ్రీ ఎమ్.ఎల్.ఎన్. రాజుల వాద్య విశేష సహకారం అశేష శ్రోతల హృదయాలను రంజింప చేసినవి. ఇక ఆఖరి రోజున శ్రీ నారాయణ తీర్థుల ఆరాధనా మహోత్సవాలలో చెన్నైకు చెందిన ప్రముఖ సంగీత విదుషీమణి శ్రీమతి సీతారాజన్ గారి గాత్ర కచేరీ మండుటెండలో మంచువాన కురిసిన విధంగా సాగింది. అత్యంత మృదు మధురమైన గాత్ర సంపద తోపాటు సంప్రదాయ బద్ధమైన సంగీతం వీరికి భగవంతుడు ప్రసాదించిన ఒక గొప్పవరం. శ్రీ సెమ్మంగూడి ఆర్. శ్రీనివాస అయ్యర్ శిష్యురాలైన వీరు తమ కచేరీలో అనేక అద్భుత రచనలు గానం చేశారు. కలయ యశోదీ, కృష్ణలీలా తరంగిణి లోని అనేక విశేష కీర్తనలతో కచేరీని రక్తి కట్టించి మధురేణ సమాపయేత్ అనే సూక్తిని యదార్థం చేసారు. శ్రీమతి బి.వి. దుర్గా భవాని వాయులీన సహకారం, శ్రీ ఎమ్.ఎల్.ఎన్. రాజు మృదంగ సహకారం శ్రీ సరస్వతుల హనుమంతరావు ఘట సహకారం కచేరీకి అత్యంత శోభను కూర్చినాయి. ఈ కార్యక్రమాలన్ని గుంటూరుకు చెందిన ప్రముఖ హరికథా విద్వాంసులు శ్రీ ముప్పవరపు వెంకట సింహాచల శాస్త్రి శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు గుండెపూడి శివ సుధీర్ శర్మగారి ఆధ్వర్యంలో దిగ్విజయంగా ముగిసినాయి.

## శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘము, గుంటూరు

సంస్థ ప్రతినెలా జరిపించే సంగీత కార్యక్రమాలలో భాగంగా మార్చి 26వ తేదీన శ్రీమతి సీతారాజన్ (మద్రాసు) గాత్ర సంగీత కచ్చేరి శ్రీ అంపోట మురళీకృష్ణ-వయొలిన్, శ్రీ మహాదేవు లక్ష్మీనారాయణ రాజు మృదంగ సహకారములు కచ్చేరి ఆద్యంతం వీనుల విందుగా జరిగినది. ప్రధానాంశముగా ముఖారి రాగంలో ఎంతనినె వర్ణింతును శబరి-పాండితీ ప్రకర్షణగా వున్నది. సహకార వాయిద్యముల వారుకూడా ఎంతో ఉన్నత స్థాయిలో వాయించి కచ్చేరిని దిగ్విజయం చేశారు. 30.4.2000న శ్రీ ఎన్. విజయశివ గాత్ర కచ్చేరీలో చేరరావదేమిరా, (రీతిగౌళ), రంగపుర విహార శ్రావ్యంగా గానం చేసి ప్రధానాంశముగా 'ఏమిజేసితేనేమి' వీనుల విందైన గాత్ర సౌష్టవముతో పాండితీ ప్రకర్షణగా పాడగా శ్రీ ఎమ్.జి. చంద్రమౌళి (మద్రాసు) వయొలిన్, శ్రీ యన్. మనోజ్ శివ మృదంగంపై ఉన్నత స్థాయిలో సహకరించారు. 16.4.2000నుండి సంస్థ నూతన కార్యవర్గమును ఎన్నుకొనడమైనది. శ్రీ వి. ఉమామహేశ్వరరావు గౌరవాధ్యక్షులు, శ్రీ ఎన్. విశ్వేశ్వరరావు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు డాక్టర్ వి.ఎల్. రసింహారావు, శ్రీ అంబటిపూడి రఘుపతిరావు, శ్రీమతి సూర్యకాంతం, కార్యదర్శి శ్రీ బుర్రా సీతారామమూర్తి సహాయ కార్యదర్శి శ్రీమతి వై.ఎస్.రాణి, కోశాధికారి, శ్రీ వల్లూరు సూర్యనారాయణ మూర్తి

## శ్రీరామగానసభ-హైదరాబాద్

శ్రీరామగాన సభ వారి ఆధ్వర్యంలో 21.4.2000 నుండి 27.4.2000 వరకు "హరికథా గాన సప్తాహం' అత్యంత వైభవంగా జరిగింది. ప్రేక్షకులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి తమ ఆనందము వెలిబుచ్చిరి. చాగంటి కపాలేశ్వరరావు మహామహోపాధ్యాయ డాక్టర్ నూకలచిన

సత్యనారాయణ, పురాణం పురుషోత్తమ శాస్త్రి, మంగు అప్పారావు, ప్రభృతులు ముఖ్య అతిధులుగా విచ్చేసి హరికధా కళా ప్రాశస్త్యాన్ని వివరించి, శ్రీరామగాన సభ చేయు కళాసేవను ప్రస్తుతించిరి. ఈ కింది సుప్రశిద్ధ కళాకారులు, తమ కథా గానములతో శ్రోతలనలరించిరి. వరుసగా సర్వశ్రీ మదుసూధనాచారి-శ్రీకృష్ణరాయబారం, సర్వశ్రీ తుర్లపాటి శంభయ్యా-ఉత్తరగోగ్రహణం, శ్రీమతి డి. ఉమామహేశ్వరి-సుగ్రీవ విజయం, సర్వశ్రీ ఉప్పలూరి వెంకటసుబ్బారావు-మైరావణ, శ్రీమతి కడియం సుగుణ సుందరి-సుభద్ర కళ్యాణం, సర్వశ్రీ ధూళిపాళ శివరామకృష్ణ శర్మ-తులసీదాస్, సర్వశ్రీ బుర్రా శివరామకృష్ణ శర్మ-భక్తపోతన, పై కార్యక్రమములకు శ్రీ ఎన్.సి. అనంతకృష్ణ వయొలిన్‌పైన శ్రీ కె.ఎస్.శ్రీనివాస్, ఎస్. సోమయాజులు మృదంగంపైన చక్కని సహకారమందించిరి. గానసభ వ్యవస్థాపక కార్యదర్శి వందన సమర్పణ గావించుచూ హరికథా కళాకారుల సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నదని, సర్వకళల సమాహారమైన, ఈ కథాగాన ప్రక్రియను పునరుద్ధరించి, పోషించవలసిన అవశ్యకత గలదని, కథాగాన కళాకారులను ప్రోత్సహించ వలెనని వక్కాణించిరి.

## సద్గురు సంగీతసభ రాజమండ్రి

ప్రారంభించి 100 నెలలు అయినది. ఈ వంద నెలలు నిర్విఘ్నంగా ప్రతీ నెలా ఒక కచేరీ ఏర్పాటు చేస్తూ జనవరి నెలలో ప్రతిసారి వార్షికోత్సవాలలో రెండేసి కచేరీలు అదనంగా చెయ్యడం వల్ల 4/2000 నెలలో 116వ కచేరీ ప్రత్యేకత సంతరించుకున్నది. ఈ కచేరీ 30.4.2000న జరిగినది. "నాదనిధి" నాదసుధార్ణవ" శ్రీ అన్నవరపు రామస్వామి, శ్రీమతి బి.వి. దుర్గాభవాని, శ్రీ పి. నందకుమార్, వాయులీన త్రయము,శ్రీ పి. సతీష్‌కుమార్ మృదంగం, శ్రీ కె. చైతన్య రమేష్ కంజీరా. రామస్వామి గారు తమ కచేరీలో సాధించెనే, మరుగేలరా, గురలేక, మున్నగు వాటితో ప్రాంగణమంతా సునాదభరితంచేశారు. శ్రీ సతీష్‌కుమార్ మృదంగం చక్కటి అనుసరణతో కచేరీ రక్తి కట్టినది. తనీ ఆవరణలో మంచి నేర్పు చూపించి శ్రీరామస్వామి గారిప్రశంసను పొందినారు. కంజిరాతో సహకరించిన రమేష్ మంచి భవిష్యత్ ఉన్నదని రామస్వామి గారు ఆశీర్వదించారు.

## ఆనందలహరి, హైదరాబాదు

శ్రీ గురువయూరు కృష్ణ మందిరం, బాగ్ అంబర్‌పేట, హైదరాబాదులో 4.4.2000 నుండి 12.4.2000 వరకు శ్రీరామనవమి మహోత్సవములు జరిగినవి. అందులో 7న ఆనందలహరి బృందం వారు "త్యాగరాజ వైభవం" సంగీత రూపకం గానం చేసిరి. శ్రీ త్యాగరాజస్వామి రచించిన తిరువత్తియూరు పంచరత్నములు కోవూరు పంచరత్నములు, నారద పంచరత్నములు, శ్రీరంగ పంచరత్నములు, లాల్‌గుడి పంచరత్నములు, తులసమ్మ కీర్తనలలో ఒక్కొక్క గ్రూపు నుండి కొన్నింటిని తీసుకొని బృందగానముగా గానం చేసిరి. ఇందు శ్రీమతులు కర్పకం రంగాచారి బి. సరోజినీ దేవి, జె. కమలా సుబ్బారావు మరియు కె.ఎస్.ఎల్. సరోజిని శ్రీ కొణికి సత్యనారాయణ రావు ఈ కీర్తనలకు సందర్భోచిత వ్యాఖ్యానము చేసిరి. ఈ కార్యక్రమమునకు వయొలిన్‌పై శ్రీ ఎన్.సి. అనంతకృష్ణ, మృదంగముపై శ్రీ కె. సాయిశ్రీనివాస్ సహకరించిరి.

## ఆనందలహరి, న్యూనల్లకుంట, హైదరాబాదు

శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవ బ్రహ్మోత్సవములు శ్రీ సీతారామాంజనేయ సరస్వతి దేవాలయము కొత్త నల్లకుంట, హైదరాబాదు నందు 10.4.2000 నుండి 16.4.2000 వరకు జరిగినవి. ఇందు జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో 10, 11, 14 తేదీలలో ఆనందలహరి తమ కార్యక్రమములు నిర్వహించినది.

10న శ్రీమతి వేమూరి సీతామహాలక్ష్మి కచేరీ జరిగినది. వీరు గానం చేసిన అంశములలో ముఖ్యమైనవి ఆనందామృత కర్షిణి, ప్రక్కల నిలబడి, రాగం ఈ రెండు కృతులలోను వీరురాగాలాపన, నెరవల్, స్వరకల్పన చాల చక్కగా చేసి అందరిని మెప్పించిరి. వీరికి శ్రీ ఎన్.సి. అనంతకృష్ణ వయొలిన్‌పై శ్రీ కె. శ్యామకుమార్ మృదంగంపై సహకరించిరి. 11న ఆనందలహరి సంస్థ కార్యదర్శి శ్రీమతి జె. కమలాసుబ్బారావు కచేరీ జరిగినది. నీలకంఠం భజే, కేదార గౌళ రాగం, మరియు మరి వేరెదిక్కెవరయ్య రామ, షణ్ముఖప్రియ రాగం ఈ రెండు కృతులలో రాగాలాపన, నెరవల్, స్వరకల్పన చాల రంజకముగా చేసిరి. చివరగా బృందావన సారంగ రాగ తిల్లానాతో తమ కచేరీ ముగించిరి. వీరికి శ్రీ ఎన్.సి. అనంతకృష్ణ వయొలిన్‌పై, శ్రీ కె. శ్యామకుమార్ మృదంగంపై సహకరించిరి.

14నాడు మొట్టమొదట డాక్టర్ శ్రీమతి కుసుమకుమారి త్యాగరాజ కీర్తనలు చాల శ్రావ్యముగా గానం చేసిరి. అటు పిమ్మట లలిత స్వరావళి బృందం, హైదరాబాదు సభ్యులు డాక్టర్ శ్రీమతి శశికళ, శ్రీమతులు మైథిలి, రోహిణి లక్ష్మి, రామచరణం, పవన జస్తుతి పాత్ర మొదలగు ఎన్నో భక్తి గీతములు చాల శ్రావ్యముగ గానం చేసిరి. వీరికి శ్రీ ఎన్.సి. అనంతకృష్ణ వయొలిన్‌పై శ్రీ ఎస్.సోమయాజులు మృదంగముపై సహకరించిరి.

## శ్రీ నటరాజ నృత్యనికేతన్ సర్వసభ్య సమావేశం

స్థానిక శ్రీ నటరాజ నృత్యనికేతన్ సర్వసభ్య సమావేశం ఏప్రియల్ 23వ తేదీన నృత్యనికేతన్ కార్యాలయంలో డాక్టర్ డి.వి.రామారావుగారి అధ్యక్షతన జరిగింది. తొలుత నికేతన్ ప్రిన్సిపాల్ నాట్యాచార్య శ్రీ సత్యన్నారాయణ్ స్వాగతం పలుకగా, అధ్యక్షుని తొలి పలుకులతో ఈ కార్యక్రమం ప్రారంభమయ్యింది. సంస్థ గౌరవ సలహాదారు శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి తమ సందేశమిస్తూ గత 43 సంవత్సరాలుగా నృత్యనికేతన్ సాధించిన పురోగతిని, నృత్యనికేతన్ ప్రిన్సిపాల్ నాట్యాచార్య శ్రీ సత్యనారయణ్ కృషిని అభినందించారు. 2000-2001సంవత్సరానికి గాను అధక్షులుగా డా॥ డి.వి. రామారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ జి. గోపాలస్వామి శెట్టి, శ్రీ గ్రంధి వెంకటరమణ, కోశాధికారిగా శ్రీ రాయవరపు మృత్యుంజయరావు, కార్యదర్శిగా శ్రీ టి.హరనాధ్, సంయుక్త కార్యదర్శులుగా శ్రీ టి.ఆర్.ఆనందరావు, శ్రీ భీమేశ్వరరావు, సభ్యులుగా శ్రీ శ్రీనివాస్, శ్రీకుమార్ మరో 6గురు ఎన్నుకోబడ్డారు. నికేతన్ ప్రిన్సిపాల్ శ్రీ సత్యనారాయణ్ ఈ సంస్థకు

జనరల్ సెక్రటరీగా వ్యవహరిస్తారు. యిదే సందర్భంలో 9 మంది సభ్యులతో కూడిన మహిళా కార్యవర్గాన్ని శ్రీ రాయవరపు మృత్యుంజయావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. సంస్థ సలహా మండలి సభ్యులు శ్రీ కొప్పాక రామకృష్ణ మాట్లాడుతూ మహిళా విభాగాన్ని ప్రారంభించడం ఎంతో అభినందించదగ్గ విషయమని అన్నారు. మహిళా ప్రతినిధుల తరపున శ్రీమతి ఎ. పుష్పా రామమోహనరావు, శ్రీమతి చావలి సూర్యకుమారి ప్రసంగించారు. నికేతన్ ప్రిన్సిపాల్ నాట్యాచార్య శ్రీ సత్యన్నారాయణ్ తమ కార్యక్రమాల గూర్చి వివరిస్తూ నృత్యనికేతన్ 43వ వార్షికోత్సవం మే నెల 6వ తేదీన నిర్వహించుటకు, ఈ సందర్భంగా 'లలిత సంగీత' పోటీలు నిర్వహించి బాలబాలికలను ప్రోత్సహించదలచినట్లు వివరించారు. తొలుత వార్షిక నివేదిక సమర్పించిన శ్రీ టి. హరనాధ్ వందన సమర్పణ గావించారు.

## శ్రీ నటరాజ నృత్యనికేతన్‌కు నూతన రథసారథులు

స్థానిక నృత్య సంస్థ శ్రీ నటరాజ నృత్యనికేతన్ తమ కార్యక్రమాలను విస్తృత పరిధిలో విస్తరించాలనే లక్ష్యంతో తమ సంస్థకు మహిళా శక్తిని జోడించుకుంది. 23.4.2000న జరిగిన నృత్యనికేతన్ కార్యవర్గ సమావేశంలో ఈ నూతన మహిళా విభాగానికి అంకురార్పణ జరిగింది. 9 మంది సంగీత నృత్యకళా విదుషీమణులతో కూడిన ఈ మహిళా విభాగంలో డా॥ శ్రీమతి టి. శేషుకుమారి, శ్రీమతి ఎ. పుష్పా రాం మోహనరావు, శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి, శ్రీమతి బి. పద్మాక్షి, శ్రీమతి రాయవరపు విశాలాక్షి, శ్రీమతి బొల్లాప్రగడ సావిత్రి, శ్రీమతి చావలి సూర్యకుమారి, శ్రీమతి జంధ్యాల విజయలక్ష్మి, శ్రీమతి వై. అరుణకుమారి ఈ నృత్య నికేతన్ మహిళా రథసారథులయ్యారు. ఈ సమావేశంలో మహిళా ప్రతినిధులుగా ఎన్నికైన శ్రీమతి ఎ. పుష్పారాంమోహనరావు, శ్రీమతి చావలి సూర్యకుమారి నూతన ప్రతినిధుల తరపున మాట్లాడుతూ 43 వసంతాల ఈ నృత్యనికేతన్ పురోభివృద్ధికి విశేష కృషి చేసిన నికేతన్ ప్రిన్సిపాల్ నాట్యాచార్య శ్రీ సత్యన్నారాయణ్‌ను అభినందిస్తూ యిక. ముందు ఆయన చేపట్టే కార్యక్రమాలకు మహిళా సభ్యుల సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. నృత్యనికేతన్ 43వ వార్షికోత్సవం సందర్భంగా మే 6వ తేది సూర్యకళామందిరంలో జరిగే "సంగీత నృత్యోత్సవం' విజయవంతం కావడానికి కృషి చేయగలమని హామీ యిచ్చారు.

## శ్రీరామనవమికి శ్రీనివాస శర్మ కచేరీ

శ్రీరామనవమి పురస్కరించుకుని 15 ఏప్రియల్‌న శ్రీ సీతారామ అంజనేయ సరస్వతీ దేవస్థానం న్యూ నల్లకుంటలో శ్రీ పోపూరి శ్రీనివాస శర్మ గాత్రకచేరీ జరిగింది. ఓరజూపు జూచేది న్యాయమా, తరువాత ముఖ్యాశంగ పంతువరాళి రాగములో ఎన్నగాను రామభజన, రాగాలాపన, స్వరకల్పనలతో ఎంతో రసవత్తరంగ గాత్ర కచేరీ సాగింది. వీరికి వైయొలిన్‌పై శ్రీ రాజశేఖర్ మృదంగంపై శ్రీ పి. దుర్గాకుమార్, ఘటంపై ప్రకాష్‌లు సహకరించారు. కచేరీకి ముందుగా శ్రీ సరస్వతీ సంగీత విద్యాలయ విద్యార్థినీ విద్యార్థులచే నామ రామాయణము మరియు రామ సంకీర్తనం జరిగింది. దానికి శ్రీ పి.విజయకృష్ణ వీణపై సహకరించారు.

23న శ్రీ సరస్వతీ సంగీత విద్యాలయం "అధ్వర్యంలో మాస బహుళ పంచమి నిర్వహించింది. శ్రీ పోపూరి శ్రీనివాస శర్మ అధ్వర్యంలో పంచరత్న కీర్తనలు, తరువాత శ్రీ లక్ష్మణ మూర్తిచే భక్తి సంగీత కార్యక్రమములు జరిగినవి. ఈ కార్యక్రమానికి మృదంగంపై పి. విజయకృష్ణ, కీ బోర్డుపై శ్రీమతి వసుధలు సహకరించారు. ముఖ్య అతిధిగ విచ్చేసిన హరికథాగాన నిపుణులు శ్రీ జి.వి.మధుసూధనాచారి మాట్లాడుతూ శృతి, లయ తప్పకుండ గానం చేయుట వలన గానం చేయు వారే కాక వినువారు కూడ ఆనంద పడతారని ఆ ఘనత శర్మగారిలో ఉందని సభా ముఖంగ కొనియాడారు. ఈ కార్యక్రమములో విద్యాలయ వ్యవస్థాపకులు శ్రీ పోపూరి శంకరశర్మ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి కృష్ణమూర్తికి ఉగాది పురస్కారం

ఒరిస్సా రాజధాని భువనేశ్వరంలో విక్రమనామ ఉగాది సందర్భంగా ప్రముఖ సాంస్కృతిక సంస్థ "ఆంధ్ర సంస్కృతీ సమితి" ఆధ్వర్యాన సుప్రసిద్ధ హరికధా కళాకారుడు, సాహిత్య వేత్త- పత్రికారచయిత, సంఘ సేవకుడు ధర్మపురి కృష్ణమూర్తి భాగవతార్ బి.ఎ., బి.ఇడి., గారికి చాలా ఘనంగా సన్మానం జరిగింది. సూచనాభవనంలో జరిగిన యీ సభలో పలువురు కళా సాంస్కృతిక ప్రియులు, ప్రముఖులు పాల్గొన్నారు. సభకు సమితి అధ్యక్షులు పి. వేణుగోపాల్‌గారు అధ్యక్షత వహించారు. నెల్కోమేనేజరు పి. పార్వతీశం గారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సమితి క ఆర్యదర్శి కె. చలమయ్య శాస్త్రి గారు సభా కార్యక్రమాన్ని నిర్వహించారు.

తొలుత ప్రార్దన - కవి సమ్మేళనం జరిగాయి. ఇందు సుప్రసిద్ధ కవులు వసుంధర వంటి వారు పన్నెండు మంది పాల్గొన్నారు. కవులలో కొందరు స్త్రీలు కూడ పాల్గొన్నారు. వీరందరు కమ్మని కవితలు చదివి శ్రోతల నెంతగానో రంజింప చేశారు. ఆ తరువాత సంప్రదాయ బద్ధంగా శ్రీధర్మపురి కృష్ణమూర్తి భాగవతార్ గారిని ప్రముఖ కార్డియాలజిస్ట్ డా॥ రాంభట్ల సూర్యనారాయణ గౌరవపురస్సరంగా తోడ్కొని వెళ్ళి వేదిక నలంకరింప చేశారు. ఆంధ్ర బ్యాంకు మేనేజరు కె.ఎన్.రావుగారు ధర్మపురి వారిని ఫరిచయం చేస్తూ, సంగీత కుటుంబానికి చెందినవారని, రాష్ట్రేతర ప్రాంతాల్లో పలు చోట్ల పర్యటిస్తూ, ఆంధ్రులదైన హరికధ కళను, దాని గొప్ప దనాన్ని గూర్చి ప్రచారం చేసి యీ కళ పట్ల సద్భావాన్ని పెంపొందిస్తున్నారని, పలువురి కళాభిమానులచే సాన్మనాలందుకున్నారని కొనియాడారు. ముఖ్య అతిధి పి. పార్వతీశంగారు కళల పట్ల ప్రతివ్యక్తికి గౌరవం, అభిమానం వుండాలని, మనిషిని సన్మార్గంలో పెట్టి సత్సమాజాన్ని స్థాపించుకోడానికి కళాసాహిత్యాలు ప్రాణ సమానమని, ఆ సంస్కృతిని పెంచి పోషిస్తున్న ఆంధ్ర సంస్కృతీ సమితి భువనేశ్వరం వారందరిని అభినందించారు. దర్మపురి కృష్ణమూర్తి గారిని పి. పార్వతీశం గారు, కాశ్మీరు శాలువాతో ఇతర విధంగా సన్మానించారు.

శ్రీ దర్మపురి కృష్ణమూర్తి భాగవతార్ తన ప్రసంగంలో జాతి సంస్కృతికి మాతృభాష ప్రాణం వంటిదని, ఏ రాష్ట్రంలో వున్నా మాతృభాషాభివృద్ధికి మనం కృషి చేయడం అత్యావసరం అని, మన కళలు మన కవులు, అచార్య వ్యవహారాలు మన చరిత్ర- సాహిత్యం అంతా ఒక్క

మాతృభాషపైనే ఆధారపడి వుంటాయని, దురదృష్టవశాత్తు స్వాతంత్ర్యం వచ్చిన తరువాతనే మాతృభాషకు ఆదరణ తగ్గిందని, ఆంగ్ల భాషా వ్యామోహం పెరిగిందని, యిది మన జాతినే నామరూపాలు లేకుండా నాశనం చేస్తున్నదని, ఈ దురవస్థ నుండి కాపాడుకోవల్సిన అగత్యం వుందన్నారు. అర్థశతాబ్దంగా కళారంగంలో తన అనుభవాలు తెలియపర్చి, ఆంధ్ర ఆంధ్రేతరులందరు యీ సందర్భంగా తనపై చూపిన గౌరవాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు.

కాకతీయ కళాక్షేత్రము వరంగల్ వారు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ప్రేక్షకులను తన్మయులను గావించింది. సుమారు రెండు గంటల కాలం అత్యద్భుతంగా నాట్యం జరిగినా కాలం తెలియలేదు. భామాకలాపం కృష్ణశబ్దం రసజ్ఞుల మెప్పు పొందాయి. మంచి సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆంధ్ర సంస్కృతీ సమితి భువనేశ్వరం వారినందరు అభినందించారు. ప్రశంసలందించారు. కార్యదర్శి చలమయ్య శాస్త్రి గారు వందన సమర్పణ గావించారు.

## గాయత్రి మహిళా సంగీత సన్మండలి, గుంటూరు

అధ్వర్యంలో 28.4.2000న శ్రీ సామవేదం కృష్ణమాచార్యులు శ్రీమతి లక్ష్మీగార్ల స్వగృహంలో సంగీత కార్యక్రమం నిర్వహింప బడింది. ఎందరో మహానుభావులు-పంచరత్న కీర్తన బృందగానం- భక్తి ప్రపత్తులతో జరిగింది. శ్రీమతి కర్లపూడి సుశీల - మదురాపురి - బిలహరి కీర్తన గానం చేయగా చి॥ విజమూరి అంనతలక్ష్మి - డాక్టరు శ్రీమతి టి. సూర్యకాంతం- భజరే మానస- కర్ణాటక దేవ గాంధారి కీర్తన గానం చేసారు. శ్రీమతి పి. మహాలక్ష్మిగారు అన్ని మంత్రములు - శ్రీమతి రాజేశ్వరి గారు - సంగీతమే కీర్తనలను గానం చేసారు. ఆహుతులైన సంగీతాభిమానులకు యధోచిత సత్కారము జరిగింది. సత్సంప్రదాయ శాస్త్రీయ సంగీత ప్రాచుర్యమునకు కృషి చేస్తున్న గాయత్రి సన్మండలి కార్యక్రమాలు శ్లాఘనీయములైనవి.

## గరిగిపాటికి రాజమండ్రి సంగీత సభల నివాళి

కంజిరా విద్వాంసులు, రచయిత, విమర్శకులు శ్రీ గరిగిపాటి శ్రీరామమూర్తి నిర్యాణం సంగీత లోకానికి తీరని లోటని రాజమండ్రి లోని సంగీత సభలు, శ్రీ కె.వి.యం. రావు అధ్యక్షతన జరిగిన సభలో తీర్మానించారు. ప్రఖ్యాత వయొలిన్ విద్వాంసులు, విజయవాడ మ్యూజిక్ కాలేజి రిటైర్డ్ ప్రిన్సిపాల్ కోటిపల్లి ప్రకాశరావు గారు మాట్లాడుతూ గరికిపాటి వారితో తమ పరిచయం సంగీత కళకు వారు చేసిన సేవలు మరపురానివన్నారు. కె.వి.యం.రావు మాట్లాడుతూ ఎవ్వరిని అర్థించకుండా తన కున్నదానితో సంగీత సభ నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం గరికిపాటి పురస్కారం అందజేయడం చాలా గొప్ప విషయమని అటువంటి సంగీతాభిమానిని సంగీతసేవకుని, కళాకారుని కోల్పోవడం చాల దురదృష్టకరమని అన్నారు. పలువురు వక్తలు ఘనంగా నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుతూ, మౌనం పాటించిన అనంతరం సభ ముగిసింది.

## ఆకెళ్ళ సరోజిని గారికి నివాళులు

ప్రఖ్యాత సంగీత విద్వాంసులు ఆకెళ్ళ ప్రభాకరమూర్తిగారి ధర్మపత్ని శ్రీమతి సరోజిని గారి మృతిపట్ల రాజమండ్రి సంగీత సభలవారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. శ్రీమతి సరోజిని గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, శ్రీ ప్రభాకరమూర్తి గారికి తమ గాఢ సంతాపం వ్యక్తం చేస్తూ తీర్మానించడమైనది. సర్వశ్రీ కె.వి.యం.రావు కోటిపల్లి ప్రకాశరావు వాడ్రేవు వెంకట రమణారావు కె.యోగీష్ మున్నగు వారు ప్రసంగించారు.

-రాజమండ్రి గానకళ ప్రతినిధి

## శ్రీకరపది మౌలానా గారి ప్రథమ వర్ధంతి

బాపట్లలో ఏప్రియల్ 30న విశాలమైన పందిరి, అశేష జనం కళాకారులే ఎక్కువ మంది అందు శ్రీ ధారారామనాథ శాస్త్రి అధ్యక్షులు శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన, గాలి సుబ్బారావు, వీరగంధం వెంకట సుబ్బారావు భాగవతార్, పుల్చి వెంకటేశ్వర్లు, ఆర్. రంగారావు పద్మశ్రీ మౌలానా జీవిత విశేషాల్ని గురించి ఉపన్యాసం జరిగాయి. మనుమలు నాదస్వర యుగళం శ్రీ కళియమూర్తి, ముత్తుకుమారి డోళ్ళుతో జనాన్ని మురిపించారు. రాత్రి 11 గంటలకు మొదలు 5 గంటల వరకు కచేరీ సాగింది. తాతగారిని తలపింప జేశారు. సంగీతానికి సరిహద్దులు లేవు. సుమధుర సంగీతానికి కులం లేదు. మతం లేదు.

## సవరణ

శ్రీరామనవమికి సంగీత నీరాజనం శీర్షికలో పాల్గొన్న కళాకారులలో, వేణువు కళాకారులు (గానకళ-ఏప్రిల్-2000 సంచిక) సర్వశ్రీ భైరవభొట్ల సుబ్రహ్మణ్య శర్మ కె. శంకర్‌సింగ్, ఎం.వి.రంగాచార్యులు వేణువు వాయించి నారని చదువుకోవాలని కోరుచున్నాము.

-సంపాదకుడు

## ఆలయ ప్రతిష్టలో కచేరీ

కొవ్వూరులో, కొవ్వూరమ్మ గుడి వద్ద, నూతన రామాలయ ప్రతిష్ట సందర్భంగా ఏప్రియలు 14 (రేడియో ఆర్టిస్టు) శ్రీమతి తల్లాప్రగడ చంద్రమణి పురందర దాస కీర్తనల ప్రత్యేక గానకచేరీ జరిగింది. సర్వ దేవతా స్తుతి స్తోత్రం (రాగమాలిక) పురందర దాస సాంప్రదాయానుసారం ఒక గంట పైగా అనేక కీర్తనలు గానం చేసారు. కానడ రాగంలో "రామచంద్ర వినో" అనే కీర్తన ఈ విదుషీమణి పాడుతున్నంత సేపు రసజ్ఞులు భక్త్యానంద డోళికలలో ఓలలాడారు.

-రెచ్చాప్రగడ రాజేశ్వరరావు
గానకళ విలేఖరి, కొవ్వూరు.

## మానసిక రుగ్మతలు రూపుమాపేందుకు సంగీతం, నృత్యం

నేటి ఆధునిక సమాజంలో సంగీతం, నృత్యం మానసిక వికాసానికి కొన్ని శారీరక, మానసిక రుగ్మతలు రూపుమాపేందుకు తోడ్పడతాయని మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ బి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. నటరాజ నృత్యనికేతన్ 43వ వార్షికోత్సవం సందర్భంగా సూర్యకళామందిరంలో 6.5.2000 నుండి కాకినాడలో జరిగిన వార్షికోత్సవ సభలో డాక్టర్ చంద్రవేఖర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి లలిత కళలను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ డి.వి.

రామారావు మాట్లాడుతూ గత నలభైమూడు సంవత్సరా లనుండి అవిశ్రాంతంగా నృత్యకళలో శిక్షణ ఇస్తూ అనేకవేల మంది నృత్య కళాకారులను తీర్చి దిద్ది కళాసేవ చేస్తున్న నాట్యాచార్య బి. సత్యనారాయణ నిరంతర కళాసేవను కొనియాడారు.

న్యాయవాది జి.యస్.గోపాలస్వామి శెట్టి తన ప్రారంభోపన్యాసంలో నృత్యకళతో పాటు సంగీతానికి తగు ప్రాధాన్యతనిస్తూ నృత్యనికేతన్ లలిత సంగీత పోటీలను నిర్వహించడం ఎంతో అభినందించదగిన విషయమన్నారు. సంస్థ పురోభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తమన్నారు. గానకళ సంపాదకులు మునుగంటి శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో లలిత కళల పట్ల ప్రజల్లో స్పందన రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంగీతం, నృత్యం మన సంస్కృతి, సంప్రదాయాలకు జీవనాడులని కొనియాడారు. నెహ్రూ విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయిని లక్ష్మీతులసి ఆడుతూ ఎంతోమంది చిన్నారులను నృత్యకళలో తీర్చిదిద్ది దేశ, విదేశాలలో పేరుపొందిన సంస్థ ప్రిన్సిపాల్ బి. సత్యనారాయణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కొప్పాక రామకృష్ణ, సోముప్రసాద్, డాక్టర్ జి.రాజేంద్రప్రసాద్, రావుల శ్రీరామ్, బాదం బాలకృష్ణ, రాయవరపు మృత్యుంజయరావు పి.కనకరాజు ప్రభృతులు పాల్గొన్నారు. వృద్ధ కళాకారులకు ఇతోధిక ప్రోత్సాహకంగా ప్రముఖ నటులు ర్యాలి సీతారామయ్య సంస్థ తరపున ఆర్థిక సహాయాన్ని అందించారు. నృత్యకళాకారులకు బాదం బాలకృష్ణ సౌజన్యంతో జ్ఞాపికలను మున్సిపల్ ఛైర్‌పర్సన్ చేతుల మీదుగా అందజేసారు. కార్యక్రమాన్ని నృత్యనికేతన్ పూర్వ విద్యార్థినులు ఎస్. పద్మజ, రాగసుధ, విద్యాలక్ష్మి, ఎస్. అచ్యుతాంబ ప్రారంభించారు. చివరిగా టి.హరినాథ్ వందన సమర్పణ చేసారు.

## ప్రభుత్వ సంగీత నృత్య విద్యాలయము : మంథని వార్షికోత్సవాలు

ప్రభుత్వ సంగీత నృత్య విద్యాలయము వారి వార్షికోత్సవాలు 25.4.2000 నుండి 27.4.2000 వరకు స్థానిక శిలేశ్వర, సిద్ధేశ్వర కళ్యాణ మండపము నందు కడు రమ్యంగా జరిగినాయి. ఇందులో భాగంగా మొదటి రోజున కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి.వి. సుబ్బారాయశర్మ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలు ప్రారంభమయినాయి. తర్వాత శ్రీ సంతోష చక్రవర్తి, శ్రీ గణేష్ గార్ల వేద పఠనము జరిగింది. అనంతరం శ్రీ సి.హెచ్. శ్రీరామచంద్రమూర్తి, ప్రి.స.నృ విద్యాలయం రాజమండ్రి, ప్రిన్సిపాల్ హిందుస్థానీ గాత్రం, శ్రీ యోదుమూడి సుధాకర్, ఆకాశవాణి మ్యూజిక్ కంపోజర్ విజయవాడ గారు కర్నాటక గాత్రం జుగల్ బంది కచ్చేరి జరిగింది. కార్యక్రమంలో హంసధ్వని రాగంలో వాతాపి, తర్వాత త్యాగరాజస్వామి వారి శ్రీరాగ పంచరత్న కీర్తన ఎందరో మహానుభావులు, హిందుస్థానీ బాణితో కళ్యాణి హిందుస్థానీతో యమన్. హిందుస్థానీతో భీంపలాస్ పోటా పోటీగా సాగి కచ్చేరీని రక్తి కట్టించినారు. వీరికి వయోలిన్‌పై శ్రీ జె. శ్రీనివాసమూర్తి, సహాయ అధ్యాపకులు ప్ర.స.నృ.వి. మంథని హార్మణీపై శ్రీ వి. దయాసాగర్ స.అ.ప్ర.స.నృ.వి. మంథని మృదంగంపై జి.ఎల్.కృష్ణమూర్తి, ప్ర.స.నృ.వి. రాజమండ్రి తబ్లాపై టి.శైకిషన్ తబ్లా సహాయకులు ప్ర.స.నృ.వి.మంథని శ్రీ. శ్రీనివాస్ కవిటి, ఘటంపై చక్కగా సహకరించి కచ్చేరి రక్తి కట్టించినారు. రెండవ రోజు తాళవాద్య కచేరి శ్రీ జి.ఎల్. కృష్ణమూర్తి మృదంగంపై శ్రీ ఎ. శ్రీనివాస్ ఘటంపై పాల్గొన్నారు. అనంతరం శ్రీమతి. పి. సువర్ణ సహాయ అధ్యాపకులు ప్ర.స.నృ.వి. మంథని గారి కర్నాటక గాత్ర కచ్చేరి జరిగింది. వీరికి శ్రీ జె. శ్రీనివాసమూర్తి వయొలిన్‌పై శ్రీ వి.బి.వి.ప్రసాద్ మృదంగ సహాయకులు సహకరించినారు. అనంతరం మల్లాది బ్రదర్స్ శ్రీ మల్లాది శ్రీరాంప్రసాద్ శ్రీ మల్లాది రవికుమార్ కర్నాటక గాత్ర యుగళ కచ్చేరి జరిగింది. మోహన రాగంలో రామానిన్నే నమ్మిన, బిందుమాలిని రాగంలో ఎంత ముద్దు ఎంత సొగసు, ఖరహర ప్రియ రాగంలో ఒకపరికొక వరిఒయ్యారమే, మొదలగునవి ఆలపించి శ్రోతలను మంత్రముగ్ధులను గావించినారు. వీరికి వయొలిన్‌పై శ్రీ ద్వారం సత్యనారాయణ ఎఐఆర్ హైదరాబాదు నిలయ విద్వాంసులు, మృదంగంపై శ్రీ జి.వి. సుబ్బరాయ శర్మ మోర్సింగ్ పై శ్రీ జయకుమారాచార్య చక్కగా సహకరించి కచ్చేరి రక్తి కట్టించినారు. మూడవ రోజున కళాశాల వార్షికోత్సవం జరిగింది. ఇందులో థియరి, ప్రాక్టికల్స్ లతో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో వచ్చిన విద్యార్థులకు బహుమతి ప్రదానం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి.వి. సుబ్బరాయ శర్మ చేతుల మీదుగా జరిగింది. అనంతరం కళాశాల విద్యార్థులచే సంగీత కచ్చేరీలు జరిగాయి. వీరిలో కుమారి రమ్య గాత్రం, ఓరుగంటి రాజశేఖర్, వయొలిన్ సోలో ఎ. కుమార్, ప్రేమ్‌కుమార్ హిందుస్థానీ గాత్రం ఎన్. సంపత్ మృదంగం సోలో ఎన్. అనిత, ఎస్. అర్చన, జె. స్వేత, డి. విష్ణుప్రియల కూచిపూడి నృత్య ప్రదర్శనలు జరిగినవి. శ్రీ ఎమ్. నర్సయ్య, సహాయ అధ్యాపకులు కూచిపూడి నృత్యం, వందన సమర్పణతో మూడు రోజుల కార్యక్రమాలు వైభవంగా ముగిసాయి.

## శ్రీ ఘంటసాల సంగీత సంస్మరణ కళాపీఠం (మచిలీపట్టణం) వారి సంగీత సేవలు


'తూములూరి సీతమ్మ మెమోరియల్ సామవేద సత్కారం-2000' అతి ప్రాచీనమైన విశిష్టమైన భారతీయ సంస్కృతీ వైభవానికి, సాహిత్య కళా ప్రాభవానికి వేద వాఙ్మయమే మూలాధారం. ఇది ఈ వేద భూమిలో జన్మించిన ప్రతి భారతీయుని ప్రగాఢ విశ్వాసం. ఇక, అతి విశిష్టమైన సంగీత శాస్త్రానికి మూల మంత్రంగా అభివర్ణించబడిన "సామవేద పఠనం"లో మేలుబంతి అయిన వేద మూర్తిని సత్కరించాలనే చిరకాల సంకల్పంతో పై మకుటం కింద బ్రహ్మశ్రీ దెందుకూరి వెంకటప్ప యజ్ఞ నారాయణ పౌండరీక సోమయాజులు (తెనాలి వాస్తవ్యులు) గారిని సత్కరించడం జరిగింది. నలభై సంవత్సరాల వయస్సులో పట్టుదలతో దీక్షతో విశిష్ట ధారణాశక్తితో మద్రాస్ వెళ్ళి సామవేదంలో శిక్షణ పొంది జయపత్రిక అందుకున్న వారి ప్రజ్ఞాపాటవాల్ని ప్రశంసిస్తూ పై సత్కారం పేరిట రూ. 500/-ల నగదు, పట్టు వస్త్రాలు, అభినందన ఫలకం ఆవేద మూర్తికి అందించడం జరిగింది. ఈ అంశాన్ని శ్రీ అపర్ణ సమర్పించారు.



ఉన్నత శ్రేణి కళాకారిణిగా వెలుగొందుతున్న జంత్రగాత్ర విదుషి
శ్రీమతి వి. కృష్ణవేణి వంశీ ఆర్ట్సు థియేటర్స్ వారి ఉగాది
పురస్కారాన్ని విజయవాడలో అందుకున్నారు.




శ్రీ ధర్మపురి కృష్ణమూర్తి భాగవతారును ఆంధ్ర సంస్కృతీ సమితి
భువనేశ్వర్‌వారు ఉగాది సందర్భంగా సన్మానించారు. సన్మాన
కర్త నెల్కో మేనేజరు శ్రీ పి.పార్వతీశం. కుడి ప్రక్కగా సమితి
కార్యదర్శి. శ్రీ కె.చలమయ్య శాస్త్రి, అధ్యక్షులు శ్రీ పి. వేణుగోపాల్



విజ్ఞాన సమితి హైదరాబాదు వారి సావనీరు ఆవిష్కరణ
శ్రీ సి.వి. పద్మనాభన్ మరియు శ్రీ నైషధం ప్రభాకరరావు,
శ్రీ బి. శంకర్, శ్రీ సూరి వెంకటేశ్వర్లు



ఉగాది సందర్భంగా సంగీత విదుషి శ్రీమతి మర్ల
సూర్యకాంతంను సత్కళావాహిని, కాకినాడ సారధులు శ్రీ ఇ.వి.
కృష్ణమాచార్యులు దంపతులు సత్కరిస్తున్న దృశ్యం.

PRINTED BOOK


Regd. No.5956 **GANAKALA** Regd. H/KD - 7




సద్గురు సంగీత సభ, రాజమండ్రిలో శ్రీ అన్నవరపు రామస్వామి, శ్రీమతి బి.వి. దుర్గాభవాని, శ్రీ పి.నందకుమార్ వయొలిన్‌త్రయం. శ్రీ పి. సతీష్‌కుమార్ మృదంగం, శ్రీ కె. చైతన్య రమేష్, కంజీర.




శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం, గుంటూరులో శ్రీ ఎన్.విజయ శివ గానానికి శ్రీ ఎం.జి. చంద్రమౌళి, శ్రీ ఎన్.మనోజ్ శివ సహకారాలు.



భారతీ గానసభ, అమలాపురంలో శ్రీ బి.కణ్ణన్ వీణ కచేరీకి శ్రీ వి.వి. రమణమూర్తి మృదంగం.



శ్రీ త్యాగరాజ సంగీత విద్యా పీఠం, మచిలీపట్నం వారి త్యాగరాజ జయంతి సందర్భంగా శ్రీమతి బి. సరస్వతి, శ్రీమతి వి. కృష్ణవేణీ గాత్ర యుగళం. శ్రీ ఆర్. దినకర్ వయొలిన్, శ్రీ బి.వి.ఎస్. ప్రసాద్ మృదంగం, శ్రీ ఎం. విజయకుమార్ ఘటం.

Edited, Published & Owned by
**MUNUGANTI SRIRAMAMURTY,**
Rangaiahnaidu Street,Kakinada - 533 001
(PHONE : 0884 - 373616)

*Book Printed at*
**SRINIVASA OFFSET PRINTERS**
KAKINADA - 533 001. Ph : 373196, 368259

To
Dr. N. Ramanathan
D.No. - New-35 Old 18
IV Main Road
Raja Annamalaipuram
CHENNAI
600028

# గానకళ

## సంగీత మాసపత్రిక

సంపాదకులు : మునుగంటి శ్రీరామమూర్తి




జూన్ 2000

సంవత్సర చందా రూ. 125/-



## శ్రీ త్యాగరాజ గానసభ, పాలకొల్లు వారి రజతోత్సవాలు



వ్యవస్థాపక అధ్యక్షులు ఈరంకి సూర్యనారాయణగారిని సన్మానిస్తున్న దృశ్యం. (కనకాభిషేకం మరియు 'సంగీత సేవారత్న' బిరుదం)



సీనియరు సంగీత విద్వాంసులు పెమ్మరాజు సూర్యారావుగారికి సన్మానం.



సభ మాజీ కార్యదర్శి, గాయకులు శ్రీ ఎస్.ఎస్.వి.ఆర్. దీక్షితులును సన్మానించారు.



'గానకళ' సంపాదకులు శ్రీ మునుగంటి శ్రీరామమూర్తిని సన్మానిస్తున్న దృశ్యం.

# గానకళ

శ్రీ సంగీత మాసపత్రిక


గౌరవ సంపాదకులు

డా॥ ఆవంత్స సోమసుందర్

సహాయ సంపాదకులు

శ్రీ ధర్మాల వెంకటేశ్వరరావు, ఎం.ఎ.,

శ్రీ మునుగంటి వెంకట్రావు, ఎం.ఎ.,

శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, బి.ఎస్.సి.,

అసోసియేట్ ఎడిటర్స్

సంగీత సామ్రాట్

శ్రీ ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ

శ్రీ సి.ఎన్.రంగస్వామి

(ఛార్టర్డ్ అకౌంటెంట్, విజయవాడ)



సంపుటి - 39 జూన్ 2000 సంచిక - 1


**ఈ సంచికలో......**


ఆంధ్రప్రదేశ్ సంగీత సభల
విస్తృత సమావేశం - పుష్యమి

వివాది రాగాలు - డా॥ పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి

వరవీణ - మృదుపాణి - వాసాబాణీ
అదే విజయనగర బాణీ } వేమూరి రామలక్ష్మి

సంగీత సభల కార్యకలాపాలు - విహారి

సంగీతం - వ్యాధి నివారకం
- డా॥ జానమద్ది హనుమచ్ఛాస్త్రి


ముఖచిత్రం

సంగీత ప్రవంతి, కాకినాడ వారి నెలవారీ గానసభలో డా॥ రాధావెంకట చలంగారి సంగీత కచేరీ. సహకారాలు శ్రీ కొమాండూరి కృష్ణమాచారి, శ్రీ పి.సతీష్ కుమార్.

★ గానకళ సంవత్సర చందా రూ. 125/- ★

★ అమెరికాకు ఇంగ్లండుకు ఎయిర్ మెయిల్ 10 డాలర్లు ★


సంపాదక వర్గం :

డాక్టర్ శ్రీపాద పినాకపాణి

శ్రీ కొమాండూరి శేషాద్రి, ఎం.మ్యూజిక్

శ్రీ టి.కె.యల్. నరసింహాచార్యులు

శ్రీ పి.వి.ఎస్.శేషయ్యశాస్త్రి

శ్రీ బుఱ్ఱా సీతారామశాస్త్రి

శ్రీ తాతపూడి వెంకట సుబ్బరాయశాస్త్రి

శ్రీ మండా కృష్ణమోహన్

శ్రీ కె.వి.బ్రహ్మనందం

శ్రీ కె. సత్యనారాయణరావు

శ్రీ పోరూరి లక్ష్మీ నరసింహారావు

శ్రీ వాసా గోపీనాథరావు

శ్రీ మైలవరపు శ్రీనివాసు

సారథ్య సంఘం :

కళాప్రపూర్ణ డా॥ ఎస్.టి. జ్ఞానానందకవి

శ్రీ జొన్నల సూర్యనారాయణ

శ్రీ రెబ్బాప్రగడ వెంకటరాజేశ్వరరావు, ఎం.ఏ.,బి.ఎల్.,

శ్రీ ధూళిపాళ శివరామకృష్ణశర్మ భాగవతార్

శ్రీ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం, ఎం.ఏ., (మ్యూజిక్)

శ్రీ ఎం.అచ్యుత రామయ్య

శ్రీ రేగిళ్ళ సుబ్బారావు

శ్రీ ఎన్.వి.రమణ

శ్రీ కె.వి.వి.ఎస్.ఎన్.మూర్తి

శ్రీ జి.వి. సుబ్బరాయశర్మ

శ్రీమతి పిచ్చుక సీతామహలక్ష్మి

డా॥ శ్రీమతి టి. సూర్యకాంతం

## ప్రసార భారతి ఓ పెద్ద ప్రహసనం

ఆంధ్రప్రదేశ్ సంగీత సభల విస్తృత సమావేశం, గుంటూరులో 18-6-2000న బ్రాడీపేటలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో జరుగగా పై అభిప్రాయాన్ని ఏకగ్రీవంగా వ్యక్త పరచింది. ఆకాశవాణి వారు తల బరువు దించుకోవడానికి పన్నిన పన్నాగమే ప్రసార భారతని అభిప్రాయ పడ్డారు. దీనికి నిరూపణగా దిగువ అంశములు వెలుగులోనికి తెచ్చారు.

1. కళాకారులను పైనించి పిలవడం మానివేసి రికార్డులు, రికార్డింగులతో కాలక్షేపం చేయడం.

2. ఆదివారం ఉదయం సంగీత కార్యక్రమాన్ని రద్దు చేయడం

3. శని, ఆదివారాలలో ప్రసారమయే కార్యక్రమాల్ని తగ్గించడమో, రద్దు చేయడమో అనే ఆలోచనలు.

4. సగానికి సగం బడ్జెట్టు కోతకోసేసి టి.వి.లో లాగ స్పాన్సర్పును చూసుకోమని, వెతుక్కోమని ఆదేశించడం.

5. ఎఫ్.ఎమ్. రేడియో స్టేషన్లను వేలం వేయడం

6. ఇలాంటివే యింకా ఎన్నెన్నో అప్రజాహిత ఆలోచనలు ప్రభుత్వ మస్తిష్కంలో ప్రవేశించాయని, కొన్ని అమలు పరచడం జరిగిందని తెలియరావటం సంగీత లోకాన్ని, కళా కారుల్ని ఆందోళనకు, తీవ్ర మనస్తాపానికి గురి చేస్తున్నది. ప్రసాదర భారతి అంటేఅధిష్టానానికి యిప్పటికీ సరైన అవగాహన లేని అనిశ్చిత పరిస్థితి నెలకొందని సమావేశం తీవ్రంగా విమర్శించింది. పై కారణాల వల్ల వెంటనే ప్రసాదర భారతి ఆలోచనను విరమించు కోవాలని పూర్వపు వ్యవస్థనే కొనసాగించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

### ఆర్థిక పరిపుష్టిగల కళాకారులు సభలతో సహకరించాలి

శ్రీ కె. సద్గురుచరణ్ ఇంజనీరింగు చదివి అగ్రశ్రేణిలో ఉత్తీర్ణులై ఆ దిశలో ప్రయాణించక- మృదంగంలో నిలయ విద్వాంసులుగా ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో పని చేస్తున్నారు. సమావేశంలో సీనియరు వృద్ధ సభానిర్వాహకులు శ్రీ త్యాగరాజ గానసభ, అధ్యక్షులు శ్రీ ఈరంకి సూర్యనారాయణ తమ ప్రసంగంలో కళాకారులు సహకరించకపోతే సభలను మూసివేయవలసి వస్తుందని, సభా నిర్వాహకులు సంగీతం పట్ల వున్న మక్కువ వల్ల మాత్రమే నిస్వార్థంగా సంగీత సేవ చేస్తున్నారని కొందరు కళాకారులైతే-కరపత్రం అచ్చు అయాక కూడా సన్మానమొత్తం పెంచాలని ఒత్తిడి చేయడం అన్యాయమని అన్నారు.

ఆ విషయంలో పైన ఉదహరించిన సద్గురుచరణ్ స్పందించి నిలయ విద్వాంసులుగా తాము ఆర్థికంగా సంతృప్తిగానున్నామని, ఆర్థిక స్థితి బాగాలేని సభలతో పూర్తిగా సహకరించడానికి తాము సంసిద్ధంగా వున్నామన్న బహిరంగ ప్రకటన చేసారు. సభికులందరూ కరతాళ ధ్వనులతో తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

ఈ తరుణంలో సీనియరు వయోలిన్ విద్వాంసులు శ్రీ అన్నవరపు రామస్వామి, మరొక సీనియరు మృదంగ విద్వాంసులు శ్రీ వి. కమలాకర్-శ్రీ సద్గురుచరణ్ బహిరంగ ప్రకటనకు తమ తీవ్ర అక్షేపణలు తెలుపుతూ అడ్డు తగిలారు. సంఘాధ్యక్షులు శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి కల్పించుకొని ఉద్రిక్తతను వుప సమింపచేసారు.

అందరి అభిప్రాయాలను వినటం ధర్మమని-ఇతరులు కూడా వారి అభిప్రాయాలను వేరుగా తెలుపవచ్చని సర్దుబాటు చేసారు. తిరిగి ప్రశాంత వాతావరణం ఏర్పడటంతో శ్రీ సద్గురు చరణ్ తన వాదనను సమర్థిస్తూ - ఆర్థిక స్తోమత గల కళాకారులు "రసజ్ఞులైన శ్రోతల కరతాళ ధ్వనులకే అధిక తర ప్రాధాన్యం ఇవ్వాలి. అంతేగాని ధనార్జననే పరమావధిగా చూసుకోరాదు" అని తెగేసి చెప్పారు. దాంతో సభికుల ఆనందానికి మేరలేకుండా పోయింది. హర్షాతిరేకాలు వెల్లివిరిసాయి.

### విజయవాడ ప్రభుత్వ సంగీత కళాశాల నిర్మాణం ఏమైంది?

నగరం నడిబొడ్డులో తగిన స్థలమూ వుండి, 50 లక్షల రూపాయల నగదూ వుండి 30 ఏళ్ళుగా పని చేయకుండా తాత్సారం చేయడం గురించి విజయవాడ ప్రతినిధులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇందుకేమైనా ప్రలోభాలు అడ్డు తగులుతున్నాయేమోనని అభిప్రాయపడ్డారు. కొందరైతే ప్రభుత్వానికి కళల మీద ఆసక్తి లేకపోవడమే ఇందుకు కారణమై యుండాలని భావించారు. ఏది ఏమైనా వెంటనే సంగీత కళాశాల నిర్మాణాన్ని చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

### 3000 మంది వృద్ధ కళాకారులకు ఆర్థిక సాయం అందించరా?

పోయిన ఉగాది సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 3000 మంది వృద్ధ కళాకారులకు (ఆర్థిక యిబ్బందులలో వున్నవారికి) నెలకు రూ. 500/- చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించారు. అయితే కళాకారులకు ఆర్థిక సహాయం అందిన దాఖలు లేవు. వెంటనే వారికి ఆర్థిక సహాయం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించడమైంది.

### మన సమావేశాలకు ప్రజా ప్రతినిధులకు, అధికార్లనూ పిలవాలి

సత్కళావాహిని, కాకినాడ నిర్వాహకులు శ్రీ ఇ.వి. కృష్ణమాచార్యులు తాము ప్రవేశపెట్టిన తీర్మానంలో కేంద్రానికి సంబంధించిన తీర్మానాలను స్థానిక పార్లమెంటు సభ్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినవి. స్థానిక ఎం.ఎల్.ఏలకు సమావేశంలో అందజేసి ప్రజా ప్రతినిధులుగా తమ బాధ్యతనునిర్వహించేలా చూడాలని కోరారు. అదే విధంగా జిల్లా అధికారులను ఆహ్వానించి వారికి సమస్యలను వివరించాలని సూచించారు. అంతేగాక సంగీత సభల వారి పక్షాన ప్రతి సమావేశంలోను ఒకరిద్దరు వర్ధిష్ణు కళాకారులను కచేరీ ఏర్పాటు ద్వారా మిగతా సభల వారికి పరిచయం చేయాలని తీర్మానం అందించారు.

### శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి శ్రీ బుర్రా సీతారామ శాస్త్రి తమ తీర్మానంలో

ఆకాశవాణి, విజయవాడ వారు ఇదివరలో కృష్ణాతరంగాలు అనే శీర్షికలో సంగీత సభా కార్యక్రమాల రిపోర్టును ప్రసారం చేసేవారు. గాని ఇపుడు నిలపివేసారు-తిరిగి దానిని ప్రారంభించాలి అన్నారు.

**విజయవాడ ఎన్.సి.వి. సంగీత పరిషత్, కోశాధికారి శ్రీ టి.కె.ఎల్. ఎల్.ఎన్.ఆచార్యులు, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్.సి.హెచ్.బి. ఆచార్యులు తమ తీర్మానంలో**

ఆకాశవాణి, సంగీత పోటీల ప్రవేశ రుసుము రద్దు చేయాలని, తెలుగు విశ్వవిద్యాలయం వారు సంగీతంలో సర్టిఫికెట్ పరీక్షకు రూ. 700/- డిప్లమో రూ. 800/- చొప్పున విపరీతంగా పరీక్ష రుసుమును పెంచారని, దానిని నామ మాత్రపు ఫీజుగా తగ్గించి సంగీతాభిలాషులగు విద్యార్ధులను ప్రోత్సహించాలని కోరారు.

### పాఠశాలల్లో, కళాశాలల్లో సంగీతం పాఠ్యాంశం గావాలి

చాలా దేశాల్లో సంగీతానికి సముచిత ప్రాధాన్యాన్ని విద్యాలయాల్లో ఇస్తున్నారని అదే విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతి పాఠశాలలో, కళాశాలలో సంగీతాన్ని విధిగా పాఠ్యాంశంగా చేర్చాలని తమ తీర్మానంలో శ్రీ త్యాగరాజ గానసభ పాలకొల్లు, అధ్యక్షులు శ్రీ ఈరంకి సూర్యనారాయణ కోరారు.

### వర్ధిష్ణు కళాకారులకు లింకు కచేరీలు

యువ సంగీత కళాకారులను ప్రోత్సహించే పథకం క్రింద ప్రతినెలా యువకళాకారుల సంగీత కచేరీలు (సహకారాలు ఇదే బాపతు వారు) ప్రతినెలా 4 సభలలో వేర్వేరు చోట్ల ఏర్పాటు చేయవలెనని రాగసుధ, రాజమండ్రి అధ్యక్షులు, రాష్ట్ర సంగీత సభల సంఘం కార్యదర్శి శ్రీ కె.వి.ఎం. రావు తీర్మానంలో ప్రతిపాదించారు. విశాఖ గుంటూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, విజయవాద వారు ఇదివరకే యీ ప్రణాళికను ఆమోదించారని వారు తెలిపారు.

### సంగీతసభలు-కళాకారులు వారి సమన్వయం-తీర్మానం

మన ఆంధ్రదేశంలో నిధుల లేమిచే సంగీత సభలు, తగిన పారితోషికం సభల నుండి పొందలేక పోతున్న కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలకు నాకు తోచిన పరిష్కారం-సంగీతం పట్ల సామాన్య ప్రజలకు అవగాహన ఏర్పరచి, Classical Music Work Shops నిర్వహించడం, సంగీతం తెలుసుకోవాలనే ఆసక్తి ఉన్న శ్రోతలను Educate చేయటం ప్రస్తుతం ఎంతైనా అవసరం.

మన సంగీతం పట్ల కనీస అవగాహన, విషయ పరిజ్ఞానం కల్గిననాడు ఈనాటి యువతరం కూడా సంగీత సభలకు హాజరై, సంగీతాన్ని తెలిసి, ఆనందించే స్థాయికి వచ్చి, క్రమేణా మన సంగీత ఔన్నత్యాన్ని గుర్తెరిగి, ఆ సంగీతాన్ని ఆదరించేలా సంగీత సభల వారు, కళాకారులు చేయాలి. ధనాపేక్ష వదిలి కళాకారులు ఇటువంటి Work Shops లో ఉచితంగా, సేవాభావంతో పాల్గొవాలి. సంగీత సభల వారు నెలవారీ కార్యక్రమాల్లో, వార్షికోత్సవాల్లో మాత్రమే కాక, తరచూ ప్రజల్ని సంగీతం పట్ల ఆకర్షితుల్ని చేసే కార్యక్రమాలు నిర్వహించాలి.

అది జరిగిననాడు ద్విగుణీకృత సంఖ్యలో శ్రోతలు కచేరీలకు రావటం, సభలకు ఆర్థిక ఇబ్బందులు తొలగడం, కళాకారులు తృప్తిగా తాము ఆశించిన పారితోషికాన్ని పొందగలగడం, తద్వారా సంగీత వ్యాప్తి చెందడం జరుగుతాయి. నవంబరునెలలో నావంతు కర్తవ్యంగా విజయవాడలో వారం రోజుల పాటు ఈ కార్యక్రమానికి "స్వరఝరి' 'లో శ్రీకారం చుట్టటం జరుగుతుంది.

-మోదుమూడి సుధాకర్

లలిత సంగీత ప్రయోక్త, ఆకాశవాణి విజయవాడ

### పొరుగు రాష్ట్రాలను చూసి నేర్చుకోండి

1. టి.వి.లో-కలిసి పాడుదాం మున్నగు కార్యక్రమాలతో పాటు-శాస్త్రియ సంగీతంలో కలిసి పాడుదాం-లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే అభిరుచి గల శ్రోతలు వింటారు. ప్రజ్ఞగల పిల్లలు-యువత పాడతారు. ఈ అంశాన్ని-పరిశీలింప వలసిందిగా టి.వి. అధికారులను కోరడమైనది.

2. ప్రసారం చేయబడిన శాస్త్రీయ సంగీత కార్యక్రమాలే పదే పదే వినిపిస్తున్న విషయం టి.వి. అధికారుల దృష్టికి తేవడమైనది. ప్రత్యేక బృందాలను నియమించి రాష్ట్ర ప్రభుత్వము తమిళ, కేరళ, కర్ణాటక రాష్ట్రాలలోని శాస్త్రీయ సంగీత కళా ప్రోత్సాహ విధానాన్ని పరిశీలింప గోరుతూ తీర్మానం పంపించారు.

డా॥శ్రీమతి టి. సూర్యకాంతం

గాయత్రీ సంగీత సన్మండలి, గుంటూరు

### సూచనలు

1. వారం వారం కచ్చేరీలు అన్నారు. ప్రతివారం ఒక ఊరికి వేరొక ఊరికి వెళ్ళడమనేది కొద్దిగా ఇబ్బంది అవవచ్చు. కావున 4 లేక 5 సభలు ప్రతీ 15 రోజులకి గాని నెల కొకసారి పెడ్తే బాగుంటుంది.

2. సంగీత సభలు ప్రోగ్రాములు అంటారు. ముందు విద్యార్ధి తయారవ్వాలి. సంగీతానికి వచ్చేది చాలా తక్కువ మంది. ఎక్కువగా కంప్యూటర్ యుగం అయిపోయింది. ఇంక నేర్చుకోవడానికి వచ్చిన శిష్యులను మాటలతో, తిట్లతో కొట్లతో హింసిస్తున్నవారు. కొందరున్నారు. ఒక టీచర్ కోపం వచ్చి తంబూరాతో కొట్టినట్టు ఆతంబూరా విరిగినట్టు తెలిసింది. లెక్కలు, ఫిజిక్స్ లాటివి వేల మంది నేర్చుకొంటారు. సంగీతానికి చాలా ఓర్పుతో నేర్పుతో చెప్తే ఎక్కువ మంది తయారు అవుతారు. లేనిచో ఈ కళ పెరగదు. ఓర్పు, నేర్పు ఉండాలి.

సంగీత కళాశాలలు ఉన్నాయన్న కారణంగా గవర్నమెంట్ కాలేజీలో ఉన్న గ్రూప్ ఇంగ్లీషు, మ్యూజిక్, హిస్టరీ ఇలా గ్రూప్స్ ఉన్నవన్ని ఇటీవల ఎత్తిపెట్టారు. పార్ట్‌టైమ్ లెక్చరర్‌గా 6 సంవత్సరాలు పని చేసినా కేవలం అసూయా ద్వేషాలు పెట్టుకొని 30 సంవత్సరాలుగా ఉన్న మ్యూజిక్ డిపార్టుమెంట్‌ని వేళ్ళతో పెకలివేసి సీలు వేసిన పరిస్థితి గుంటూరు కాలేజీకి పట్టింది. ఆ ప్రత్యక్ష బాధితురాలిని నేనే.

-ఆర్. సూర్యలక్ష్మి, ఎం.ఏ (మ్యూజిక్), గుంటూరు.

ఆంధ్రప్రదేశ్ సంగీత సభల సంఘం సమావేశం శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం గుంటూరు వారి ఆతిధ్యంలో బ్రాడీపేటలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో 18-6-2000న వైభవంగా జరిగింది. సుమారు 50 మంది సంగీత సభా ప్రతినిధులు పాల్గొన్నారు. గౌరవ అధ్యక్షులు శ్రీ రేపాక సుబ్బారావు, అధ్యక్షులు శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి ఉపాధ్యక్షులు శ్రీ ఈరంకి సూర్యనారాయణ, ఆతిధ్యమిచ్చిన శ్రీ బుర్రా సీతారామ శాస్త్రి, శ్రీ అన్నవరపు రామస్వామి, శ్రీ వి. కమలాకర్ కార్యదర్శి శ్రీ కె.వి.ఎం.రావు వేదికపై ఆశీనులైనారు.

విజయకళాభారతి విజయనగరం, కాకినాడ నుండి సరస్వతీ గానసభ, శ్రీరామసమాజం, సంగీత విద్వత్సభ, త్యాగరాజ సేవా సమితి సత్కళావాహిని రాజమండ్రి నుండి త్యాగరాజ నారాయణ దాస సేవా సమితి, రాగసుద, శృతి లయ, సిరిపల్లె సభ, శ్రీ త్యాగరాజ గానసభ, పాలకొల్లు, విజయవాడ నుండి ఎన్.సి.వి. సంగీత పరిషత్, సంగీత సన్మండలి, గాయక సార్వభౌమ సంగీత పరిషత్, గుంటూరు నుండి శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం, గాయత్రీ మహిళా సంగీత సన్మండలి, శ్రీరామగానసభ, హైదరాబాద్ మున్నగు సభలు మరియు సంగీత విద్వాంసులు, రసజ్ఞులు పాల్గొని విజయవంతం గావించారు. పాత తీర్మానాలతో పాటు, కొత్త సమస్యలతో గూడిన తీర్మానాలు జేయడమైంది.

శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం వారు ఉదయం కాఫీ ఫలహారములు దగ్గరనుండి, మధ్యాహ్న భోజనం, టీతో సహామేలైన, చక్కని ఏర్పాటులు గావించి అందరి మెప్పు పొందారు.

ఈ సంఘం వారుకళాకారుల గురించి, సభల గురించి చేస్తున్న, చేసిన సేవను సాధించిన విజయాలను పలువురు ప్రస్తుతించారు. కార్యదర్శి శ్రీ కె.వి.ఎం.రావు వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసింది. తర్వాత సమావేశం బహుశః తిరుపతిలో జరగవచ్చును.

## వర్ధిష్ణు గాయని శ్రీమతి వేమూరి జ్యోతి శ్రీదేవి

ఈమె తమిళనాడు ప్రభుత్వ సంగీత కళాశాల, మద్రాసులో (శ్రీ టి.ఎన్.కృష్ణన్ ప్రిన్సిపాల్) "సంగీత విద్వాన్" ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యూరు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ (మ్యూజిక్) ప్రధమ శ్రేణిలో పాసయ్యారు. చెన్నై, ఆకాశవాణి కేంద్రంలో బి. హై శ్రేణిలో పాడుతున్న కళాకారిణి. శ్రీమతి ఆర్. వేదవల్లి (సుప్రసిద్ధ సంగీత విదుషీమణి) వద్ద సంగీతంలోని మెళకువలను ఆకళింపు చేసుకొంటున్నారు. సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తి గారి నేతృత్వంలో వీరు మద్రాసు మ్యూజిక్ అకాడమీలో భక్తి సంగీత గానాన్ని వినిపించారు. విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, ముంగండ, విజయవాడ, పాలకొల్లు మున్నగు చోట్ల గానం చేశారు.

వీరిభర్త శ్రీ వి.వి.కె. రావు మద్రాసులో ఇంజనీరు. ఈమె తండ్రి శ్రీ ఎస్.ఎస్.వి.ఆర్. దీక్షితులు గాయకులు మరియు మాజీ స్టేట్ బ్యాంకు ఆఫీసరు తాతగారు శ్రీ సంకిస రామశాస్త్రి (తారకం) గాయకులు, సద్విమర్శకులు, మార్గదేశి, గాయక సామ్రాట్ మునుగంటి వెంకట్రావు పంతులు గారి ప్రియ శిష్యులు.

కేవలం ధనార్జనకు గాక సంగీత కచేరీలతో తగు సేవ చేయాలనే తలంపున్న వీరి సేవలను సంగీత సభల వారు స్వీకరించ వచ్చును.

విలాసం-శ్రీమతి వేమూరి జ్యోతి శ్రీదేవి. వై/ఆఫ్ శ్రీ వి.వి.కె.రావు క్వార్టరు నెం. 75-కె.సి.పి. స్టాఫ్ క్వార్టర్సు -2, తిరువొత్తియూర్, చెన్నై-600019.

## గానకళకు విరాళాలు

డా॥ ఎ.వి.ఎస్. రామచంద్రరావు, శ్రీమతి ఎ.వి. సరోజిని (హైదరాబాదు) రూ. 200/-, శ్రీ కోలంక అనిల్‌కుమార్ (అసిస్టెంట్ లెక్చరర్, ప్రభుత్వ సంగీత కళాశాల) హైదరాబాదు రూ. 151/- అందచేసారు. వారికి మా కృతజ్ఞతలు.

-సంపాదకుడు

## కుమారి కె. లహరి అసాధారణ పాండిత్యం

సుప్రసిద్ధ సంగీత విదుషీమణి శ్రీమతి కె. సరస్వతీ విద్యార్థి, విద్యార్థుల అనుంగు పుత్రిక చి॥లహరి తన 3,4, ఏట నుండే రాగాలను పోల్చుకున్న విషయం గానకళ పాఠకులకు విదితమే! ఈమె తాతగారు ఐ.వి.ఎల్. శాస్త్రి గారు ఆదర్శ సంగీతకులపతి- సంగీత జనకులం అధిపతి. అందు చిరంజీవి సంగీత కచేరీ 10-6-2000న అత్యంత మనోహరంగా జరిగింది. శ్రీ కె.వి.ఎస్. ప్రసాద్ వయోలిన్, శ్రీ జి. వెంకట్రావు మృదంగం బెస్ట్. చైల్డ్ అవార్డులు, ఉగాది పురస్కారం (మద్రాసు తెలుగు అకాడమీ) సూపర్ కిడ్ అవార్డు, కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక స్కాలర్ షిప్, సంగీత పురస్కార్, "గానసుధాలహరి" బిరుదు, ఓలేటి స్మారక బహుమతి "భజన్' బాగా పాడినందుకు సంగీత విద్వత్సభ కాకినాడ వారి సంక్రాంతి గాన సభలలో ఓలేటి వారి శ్రీమతి విజయలక్ష్మి గారిచ్చినది. మరియు ఎన్నో సభలలో కచేరీలు చేసారు.

1999లో మ్యూజిక్ అకాడమీ, మద్రాసు వారి నుండి గాత్ర పోటీలలో ద్వితీయ, జాతీయ సమైక్యతా గీతాలలో ప్రధమ, త్యాగరాజ కీర్తనల పోటీలో మూడవ, అన్నమాచార్య కీర్తనలలో ప్రదమ, నారాయణ తీర్థ తరంగాలలో ద్వితీయ, తంబిరాజన్‌లో ప్రత్యేక-మొత్తం 6 బహుమతులు అకాడమీలో పొందడం అసాధారణము గాక మరేమిటి?

## "చతుర్దండి ప్రకాశిక" అనువాద గ్రంథ ఆవిష్కరణ

విశాఖలోని కళాభారతి ఎ.సి. ఆడిటోరియంలో 12-6-2000న అత్యంత వైభవోపేతంగా జరిగింది.

వెంకటమఖి వ్రాసిన సంస్కృత సంగీత ప్రామాణిక గ్రంధాన్ని 700 పేజీలలో సంగీత కళాప్రపూర్ణ శ్రీ ద్వారం భావనారాయణ రావు ప్రతిపదార్ధ సహితంగా అనువదించారు. దాని ఆవిష్కరణ సభ ఇంద్రసభలా జరిగింది. వివరాలు అందగానే వచ్చే సంచికలో వివరంగా ప్రచురిస్తాము.

-సంపాదకుడు

# వివాది రాగాలు

-డా॥ పోలేపెద్ది రాధాకృష్ణ మూర్తి

1. శుద్ధ రిషభం-శుద్ధ గాంధారం, 2. షట్ శ్రుతి రిషభం-అంతర గాంధారం, 3. శుద్ధ దైవతం- శుద్ధ నిషాదం, 4. షట్ శ్రుతి దైవతం-కాకలి నిషాదం... ఆ నాలుగు జంటలలో ఏ ఒక్క జంట చేరివున్న మేళ కర్తకు, లేదా జన్య రాగానికి వివాది రాగమని వ్యవహారం.

మేళకర్త రాగాలు 72. వీటిలో మొదటి 36 శుద్ధ మధ్యమ రాగాలు. తర్వాతి 36 ప్రతి మధ్యమ రాగాలు. శాస్త్రకారులు ఈ 72 మేళకర్త రాగాలను 12 చక్రాలుగా విభజించి, ఒక్కొక్క దానికి ఒక్కొక్క పేరు పెట్టారు. అప్పుడు ఒక్కొక్క చక్రానికి 6 మేళకర్తలు వచ్చినై.

మొదటి చక్రమైన ఇందు చక్రంలోని 6 రాగాలు, 6వ చక్రమైన ఋతు చక్రంలోని 6 రాగాలు, మిగిలిన 2,3,4,5 చక్రాలలోని 1వ, 6వ రాగాలు వివాది రాగాలు. (4×2=8). వీటిలో వివాది రాగాలు 20. (6+6+8=20) ఇవి శుద్ధ మధ్యమరాగాలు.

ఇదే విధంగా 7వ చక్రమైన ఋషి చక్రంలోని 6 రాగాలు, 12వ చక్రమైన ఆదిత్య చక్రంలోని 6 రాగాలు. మిగిలిన 8.9.10,11 చక్రాలలోని 1వ, 6వ రాగాలు వివాది రాగాలు (4×2=8). వీటిలో వివాది రాగాలు 20. (6+6+8=20) ఇవి ప్రతి మధ్యమ రాగాలు.శుద్ధ మధ్యమ రాగాలలోనివి 20. ప్రతి మధ్యమ రాగాల లోనివి 20 కలిపి వివాది రాగాలు 40.

శుద్ధ మధ్యమ రాగాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 |
| 31 | 32 | 33 | 34 | 35 | 36 |

ప్రతి మధ్యమ రాగాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 37 | 38 | 39 | 40 | 41 | 42 |
| 43 | 44 | 45 | 46 | 47 | 48 |
| 49 | 50 | 51 | 52 | 53 | 54 |
| 55 | 56 | 57 | 58 | 59 | 60 |
| 61 | 62 | 63 | 64 | 65 | 66 |
| 67 | 68 | 69 | 70 | 71 | 72 |

1,2,3,4,5,6,37,38,39,40,41,42
= ఈ 12 మేళ కర్తలలో శు.రి,శు.గ ఉన్నై
31.32.33.34.35.36.67.68.69.70.71.72
= ఈ 12 మేళ కర్తలలో ష.రి, అం.గ ఉన్నై
7,13,19,25,43,49,55,61
= ఈ 8 మేళకర్తలలో శు.ధ, శు.ని. ఉన్నై
12,18,24,30,48,54,60,66
= ఈ 8 మేళ కర్తలలో ష.ధ, కా.ని. ఉన్నై

పైనున్న అంకెలను, వాటి వరుసను, చదరాలనూ ఆచదరాలలో నలుపురంగు గీసిన భాగాలనూ గమనించినట్లయితే మన సంగీత శాస్త్రవేత్తలు వివాది రాగాలను నిర్ణయించిన విధానం మనలను ఆశ్చర్య చకితుల్ని చేస్తుంది.

ఈ వివాది రాగాలు అశుభ సూచకాలని కొందరి ఉద్దేశ్యంగా కనిపిస్తున్నది. శ్రీమతి గౌరీ రామ్ నారాయణ్ గారు త్యాగరాజ అరాధనోత్సవాల సందర్భంగా Homage at Samadhi అనే చక్కని వ్యాసాన్ని వ్రాస్తూ '...త్యాగరాజ బృందావనం వద్ద త్యాగరాజ కీర్తనలతో బాటుగా ఇతరమైనవి గూడా పాడ వచ్చును...' అంటూ However, Vivadi ragas were generally avoided as inauspicious అన్నారు. (The Hindu. 16-2--1986 Page IV)

ఈ విషయమై శ్రీ బాలాంత్రపు రజనీకాంత రావుగారి అభిప్రాయం పరిశీలించదగ్గది. ""I don't like to call it vivadi dosha unlike some of the purist pandits since great composers have purified those ragas with their compositions and Prayogas"" (The many dacets of Muthu Swami Dikshitar, Journal of the Indian Musicological society, Sep. 1975, Page. 55)

పద్మ విభూషణులు డా॥ మంగళంపల్లి బాలమురళీ కృష్ణ గారిని ఈ వివాది రాగాలను గురించి నేను స్వయంగా అడిగినప్పుడు అది దోషం కాదు తోషం. సత్తా వున్న గాయకుడు పరవశించి పాడుతుంటే సహృదయులైన శ్రోతల కెంతో ఆనందం కలుగుతుంది. అని సమాధానం చెప్పారు. కొన్ని రాగాలను పాడి వినిపించారు గూడా! (16-5-1988).

శ్యామశాస్త్రిని గురించి గొప్ప కృషిని చేసిన విదుషీమణి శ్రీమతి ఆర్. విద్యాశంకర్ గారు వివాది స్వరాలు దోషమనే అభిప్రాయంతోనే నేనేకీభవించనన్నారు. (వారితో నా సంభాషణ ది. 15-5-1988).

శ్రీ ఇలపావులూరి కామేశ్వర రావు గారు వివాది రాగాలు Inauspicious అనే వర్గం ఇదివరలో ఉండేది. ఇప్పుడు పాడుతూనే వున్నారు. వివాది రాగాల సాధన వల్ల పాండిత్యం పెరుగుతుంది. Subtlety పట్టు బడుతుంది. అని స్పష్టంగా అన్నారు. (వారు నాకు వ్రాసిన ఉత్తరం ది. 8-1-1987)

శ్రీమాన్ కొమాండూరి శేషాద్రి గారు ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ శ్రీ కామేశ్వర రావు గారి అభిప్రాయం సత్యసమ్మతం. వివాది స్వరాలను పలకటంలో శ్రమ వున్న మాట వాస్తవమే! కాని, అభ్యాసంతో సాధించి శాస్త్రయుక్తంగా గానం చేసినట్లయితే కమ్మగా వుంటుంది అని కొన్ని వివాది రాగాలను పాడి వినిపించారు. (వారితో నా ముఖాముకి, ది. 4-6-1988)

ఈమధ్య (ది. 28-6-1998) శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుల వారిని కలిసినప్పుడు ఈ వివాది రాగాలను గురించి అడిగాను. వారు ఈ విధంగా సెలవిచ్చారు. కొన్ని స్వరాలకు కొన్ని స్వరాలతో వివాదం ఉన్నమాట వాస్తవం. మన సంగీత శాస్త్రకారు

విజయరామ గజపతి 3 1826-1879
అనంద గజపతి 1850-1897
విజయరామ గజపతి 4 1883-1922

బొబ్బిలి రాజారావు శ్వేతా చలపతి రంగారావు (పాలన) 1881 నుండి...
(1862-1918) వాసా సాంబయ్య, కృష్ణమూర్తి, సర్వయ్య, అప్పయ్య, చినకామయ్య గారలు దాసన్న గారి రెండవ కుమారుడు పెదకామన్న గారి కుమారులు. కృష్ణమూర్తి గారు, వారి కుమారుడు వెంకట్రావు గారు శ్వేతా చలపతి రంగారావుగారి అస్థాన విద్వాంసులు. ఈ ప్రకారంగా చూస్తే వాసా పెద జగ్గన్న గారి వంశం 1750 తరువాత నుండి ప్రారంభమగుటకు అవకాశమున్నది.
వాసా వెంకట్రావు గారి జననం 1883 మరణం 1944
వాసా వారి విద్వత్తు : రచనలు
వాసా పెద జగ్గన్న = వైణికులు

పెద జగ్గన్న గారి కుమారులు పెద కామయ్య, దాసన్న = వైణికులు దాసన్న గారు చౌక వణీలు, శబ్ద పల్లవులు వ్రాసేరు. విస్సా అప్పారావు గారు వాసా దాసన్న గారి కాలము 1806 గా చెప్పేరు. దాసన్న గారు మాడుగుల సంస్థానం దర్బారులో వున్నారని విస్సా అప్పారావు గారుచెప్పేరు.

దాసన్న గారి కుమారులు : (1) చిన్న జగ్గన్న : అపూర్వ రాగములలో గీతములు వ్రాసేరు.

(2) పెదకామన్న = గీతములు, చిట్ట తానములు, పద వర్ణములు వ్రాసేరు.

పెద కామన్న కుమారులు (1) సాంబయ్య : అధ్యాత్మ రామాయణ కీర్తనలు స్వర పరిచి గానం చేసేరు.

(2) కృష్ణమూర్తి = గమకములు, ఒరయికలతో సున్నితమైన వీణా వాదనా విధానమునకు నాంది పలికిన వారు. పల్లవి త్రికాలములలో పాడ గల్గిన దిట్ట.

(3) సర్వయ్య (సవరయ్య) = వేయి గీతములు పాడేవారు.

(4) కామయ్య = పల్లవులు, శబ్ద పల్లవులు, జక్కిణ దరువులు, పద వర్ణములు వ్రాసి పాడేవారు. మంత్ర బలము శరీర బలము కలవారు.

(5) అప్పయ్య : సంస్కృతములో శ్లోకములు, గీతములు, లక్షణ గీతములు వ్రాసేరు.

వాసా కృష్ణమూర్తి గారి కుమారులు (1) నరసింహం=గాయకుడు చౌక పల్లవులు వ్రాసేరు. (2) జగ్గన్న =గాయకుడు, వైణికుడు, (3) వెంకట్రావు వీణా వాదనలో, బోధనలో అత్యంత ప్రతిభ కలిగిన "వైణిక విద్యా భూషణ" బిరుదాంకితులు.

సంప్రదాయములో 25కు మించిన ...స్తోంది. విజయరామ గాన పాఠశాల ప్రథమ ...మదజ్జాడ ఆదిభట్ల నారాయణ దాసుగారు, ద్వారం వెంకటస్వామి నాయుడు గారు వాయిలీన శాఖకు ఆచార్యులుగాను, వీణ శాఖకు వాసా వెంకట్రావు గారు ఆచార్యులుగా పదవీ బాధ్యతలు స్వీకరించేరు. హరికథా గానములో, వాయులీన, వీణా వాదనలలో వీరి బాణీలు క్రొత్త పుంతలు తొక్కి, పటిష్టమైన విజయనగర బాణీగా భారతదేశ ఎల్లలు దాటి ఖండాంతర ఖ్యాతి నార్జించేయి. విజయనగర గజపతి ప్రభువుల ఆశ్రయాదరములతో వృద్ధి పొందిన యీ బాణీలు పాలకులు, పండితుల ఘన కీర్తిని మూడు శతాబ్దములుగా చాటి చెప్తున్నాయి.

ఆదిభట్ల నారాయణ దాసుగారు వాసా సాంబయ్య గారి వద్ద వీణాభ్యాసము చేసేరు.

గురుబ్రహ్మ గురుర్విష్ణుః
గురుదేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్పరబ్రహ్మః
తస్మైశ్రీ గురవేనమః

శ్రీ గురు పరంపరకు నమస్సుమాంజలులు

వాసా వారి శిష్య ప్రశిష్యురాలు. వేమూరి రామలక్ష్మి-వీణ డిప్లమో (బి.ఎ)విజయనగర సంగీత కళాశాల పూర్వ విద్యార్థిని.

(సశేషము)

"వాసా వారి వద్ద లభ్యమైన తాళపత్ర గ్రంధములోని కొన్ని అపురూప రచనలు"

## పెదగంధం సత్యనారాయణకు సన్మానం

సీనియరు మృదంగ వాదకులు శ్రీ పెదగంధం గారికి (సత్తిబాబు) కాకినాడ సూర్యకళామందిరంలో 17-6-2000న పెద్దఎత్తున సన్మానం జరిగింది.

(వివరాలు వచ్చే సంచికలో)

సంపాదకుడు


శ్రీ విఘ్నేశ్వరా జ్యోతిషాలయం

జ్యోతిష్కులు : వక్కలంక రామకృష్ణ
జాతక, వాస్తు, శుభముహూర్తములకు సంప్రదించండి.

అడ్రసు : వక్కలంక రామకృష్ణ, డో.నెం. 59182,
మల్లెవారి వీధి, జగన్నాధపురం, కాకినాడ - 2.
తూ॥గో॥జిల్లా. ఫోన్ : 368179

## 2000 ఏప్రిల్ నెలలో ముంబయి మహానగరములో జరిగిన కర్ణాటక గాత్ర, వాద్య, నృత్య ప్రదర్శనములు

1 శనివారం
శ్రీ షణ్ముఖానంద సభ, అన్నమాచార్య సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో షణ్ముఖానంద హాలు, మాతుంగాలో శ్రీ నేదునూరి కృష్ణమూర్తి - గాత్రం, కె. శివకుమార్ - వయొలిన్. టి.యస్. నందకుమార్ - మృదంగం.

8 శనివారం
శ్రీరామ సత్సంగ్, అంధేరిలో విద్యా బాలసుబ్రహ్మణ్యం గాత్రం.
చిన్మయామిషన్, సాకి విహార్‌లో, కేతకి యస్.పురాణిక్ - భరతనాట్యం.

15 శనివారం
మ్యూజిక్ ట్రియాంగిల్, విలేపార్లేలో
లక్ష్మీ రాజగోపాలన్ - గాత్రం
రసికరంజని సభ, ఘట్కోపరులో
ఆర్.టి. రాజన్ - లలిత సంగీతం
శ్రీ అయ్యప్ప సేవా సంఘం, బోరివిలిలో
ప్రతిభ ఉన్ని, అణుశంకర నారాయణ్, దీప్తినాయర్‌ల భరతనాట్యం

16 ఆదివారం
యస్.ఐ.ఇ.స్. హైస్కూలు హాలు మాతుంగాలో
టి.యస్.నందకుమార్ బృందంచే తాళవాద్య కచేరీ జరిగినది.

17 సోమవారం
భజన సమాజ్, ఘట్కోపర్‌లో
లక్ష్మీ పార్థసారధి - గాత్రం

18 మంగళవారం
భజన సమాజ్ ఘట్కోపర్‌లో
ప్రియ బాలసుబ్రహ్మణ్యం - గాత్రం

19 బుధవారం
హేమా హరిహరన్ - గాత్రం

20 గురువారం
తేజస్విని లేలే - భరతనాట్యం

21 శుక్రవారం
విద్యా బాలసుబ్రహ్మణ్యం - గాత్రం

22 శనివారం
నృత్య ప్రియ ఆధ్వర్యంలో ఘట్కోపరులో
శిల్పాశెట్టి భరతనాట్యం అరంగేట్రం

23 ఆదివారం
భజన సమాజ్, ఘట్కోపరులో, విజయ ప్రకాశ్ - గాత్రం

24 సోమవారం
గోద్రెజ్ డాన్సు అకాడమీ థియేటర్‌లో
సంధ్య వీరసింహపురేచా - భరతనాట్యం. "అభినయ దర్పణం" సంధ్య 1979వరకు గురుపార్వతి కుమార్ వద్ద విద్యనభ్యసించారు. బొంబాయి యూనివర్సిటీ నుండి ఎం.ఎ. సంస్కృతం డిగ్రీ తీసుకున్నారు. "కళా పరిచయం నృత్య కళాశాల నడుపుతున్నారు.

26 బుధవారం
భజన సమాజ్, ఘట్కోపరులో
అపర్ణ రామనాధన్ - గాత్రం

28 శుక్రవారం
ఎన్.సి.పి.ఎ.లో లేచూర్ సి. శంకర్ గాత్రం
శంకర్ మొదట తన పినతండ్రి శ్రీ లేచూర్ హరిహర సుబ్రహ్మణ్య అయ్యర్ వద్దను, భారత ప్రభుత్వ స్కాలర్‌షిప్‌తో శ్రీ పి.ఆర్.కుమార కేరళవర్మ వద్దను, పళ్లై సి.కె. రామచంద్రన్ వద్దను విద్యనభ్యసించారు.

29 శనివారం
ఫైనార్ట్సు సొసైటీ చెంబూరులో
శ్రీ మహారాజపురం రామచంద్రన్ - గాత్రం
శ్రీ వి.వి. రవి వయొలిన్
శ్రీ ఉమయాల్పురం మాలి - మృదంగం
ఖాండూప్ ఫైనార్ట్సు, ఖాండూప్‌లో పద్మా సాందిల్యన్, మాస్టర్ ఆర్.రాఘవేంద్రల గాత్రం
డోంబివిలి ఫైనార్ట్సు, డోంబివిలిలో
లేచూర్ శ్రీ శంకర్ - గాత్రం
డా. యం.యస్. మణి - వయొలిన్
లెకోం గోపకుమార్ - మృదంగం
శ్రీ శంకర్ 30 ఆదివారం నాడు గానకళా విద్యా నిలయం గోరేగాంలో గాత్ర కచేరీ నిర్వహించారు.

ఏప్రిల్ 2000
శ్రీరామనవమి పండుగ సందర్భముగా
ఆస్తిక సమాజ్, మాతుంగాలో జరిగిన కార్యక్రమములు

1 శనివారం
సాయంత్రం 4-25కు లక్ష్మీ రాజగోపాలన్ - గాత్రం
8-15నిలకు అరవముదం - రామాయణం హరికథ

2 ఆదివారం
మీరా హరిహరన్ - భరతనాట్యం
అరవముదం - రామాయణం హరికథ

3 సోమవారం
శీతల్ పోలేకర్ - భరతనాట్యం
అరవముదం - రామాయణం హరికథ

4 మంగళవారం
సరోజకృష్ణస్వామి, ఉషాసుందరేశన్‌ల గాత్రం

5 బుధవారం
మాస్టర్ ప్రసన్న వెంకటరామన్ - గాత్రం

9 ఆదివారం
బర్ఖా యాదవ్ - భరతనాట్యం

10 సోమవారం
శ్రీమతి గౌరి లక్ష్మణ్ - గాత్రం
11 మంగళవారం
తేజల్ షా - భరతనాట్యం
15 శనివారం
శ్రీ రాజేంద్రన్, శ్రీమతి మోక్షత రాజేంద్రన్, తనశ్రీ వెంకటరామన్‌లచే భరతనాట్యం. ఆ తర్వాత
శ్రీమతి మైషాలిని వెంకటాచలం - గాత్రం
16 ఆదివారం
శంకరి సంతానం - గాత్రం
17 సోమవారం
సుమిత మహాజన్ - భరతనాట్యం
18 మంగళవారం
గానభూషణం శ్రీమతి శ్యామల గోపాలకృష్ణన్ - గాత్రం
19 బుధవారం
పూర్ణిమ కృష్ణన్ - గాత్రం
20 గురువారం
సీత గణేశ్ - గాత్రం

గానకళ ప్రత్యేక విలేఖరి,
మునగాల రామారావు

## 2000 మే నెలలో ముంబయి మహానగరములో జరిగిన కర్ణాటక గాత్ర, వాద్య, నృత్య ప్రదర్శనములు

1 సోమవారం
నృత్య భారతి కళాకేంద్ర, జుహూలో అరుణ భరత నాట్యం.
4 గురువారం
గాద్రెజ్ డాన్సు అకాడమీ థియేటరులో వృంద నానావతి - 'అష్టయం' భరత నాట్య ప్రదర్శన. ఈమె కళాక్షేత్ర, చెన్నై నుండి 1993లో నృత్యంలో పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ (ఫస్టుక్లాసులో) తీసుకున్నారు. ఈమె జర్మనీ, ఫ్రాన్సు దేశాలలో ప్రదర్శనలిచ్చారు.
5 శుక్రవారం
యన్.సి.పి.ఎ.లో వి.సి.పుష్ప శ్రీరాం - గాత్రం
ఈమె శ్రీమతి యం.యల్. వసంతకుమారి, సులోచన పట్టాభిరామన్, పి.యస్.నారాయణ స్వామిగార్ల వద్ద విద్యనభ్యసించారు.
6 శనివారం
ఆంధ్ర మహాసభ, జింఖానా, దాదర్‌లో డాక్టర్ వెంపటి చినసత్యం గారిచే శ్రీ కృష్ణ పారిజాతం, నృత్య నాటిక
9 మంగళవారం
త్యాగరాజ సభ, మాతుంగాలో సవితా కృష్ణన్ - గాత్రం
12 శుక్రవారం
ఆంధ్ర మహాసభ, జింఖానా ఆధ్వర్యంలో శ్రీ షణ్ముఖానందం హాలు మాతుంగాలో డా. యస్.పి. బాలసుబ్రహ్మణ్యం మ్యూజికల్ నైట్.
13 శనివారం
శ్రీ షణ్ముఖానంద ఫైనార్ట్సు అండ్ సంగీతసభ, మాతుంగాలో శ్రీమతి ఎ.కన్యాకుమారి దర్శకత్వంలో "భారత్" - 25 వయొలిన్‌ల వాద్య ప్రదర్శన.
గానకళ విద్యా నిలయం, గోరేగాంలో డా. నిర్మల సుందరరాజన్ - గాత్రం.
14 ఆదివారం
శ్రీ షణ్ముఖానంద ఫైనార్ట్సు అండ్ సంగీత సభ, మాతుంగాలో డా. నిర్మల సుందరరాజన్ - గాత్రం
డా. జోత్స్న శ్రీ కంఠే - వయొలిన్
మనోజ్ శివ - మృదంగం
సతీష్ కృష్ణమూర్తి - ఘటం.
21 ఆదివారం
శ్రీ షణ్ముఖానంద ఫైనార్ట్సు అండ్ సంగీత సభ, మాతుంగాలో ఉమ, గీతల గాత్రం
విజయ రాఘవన్ - వయొలిన్
కుంభకోణం రామకృష్ణన్ - మృదంగం
22 సోమవారం, 23 మంగళవారం
సూర్ శింగార్ సమద్ ఆధ్వర్యంలో ముంబాయి విశ్వ విద్యాలయంలో మేధామహాసూర్ - భరత నాట్యం
ఇ.శైలజ చౌదరి, ఎ.సరస్వతి గార్ల కూచిపూడి నృత్యం.
మంగళవారం - శిల్ప సుకుమార్ - భరతనాట్యం
కృపాతక్కర్ - ఒడిస్సి.

సంగీతానికి, నృత్యానికి భాషా ప్రాంతీయ భేదములు లేవని రసజ్ఞులకు తెలిసినదే. కథక్ నృత్యం ఉత్తర భారతానికి చెందినా బెంగుళూరులోని శ్రీమతి మాయారావు దానికి PERFECTION తీసుకు వచ్చారు. ఆ విధంగానే శ్రీమతి కుముదిని లాఖాయా, కళానిధి నారాయణన్, గురు నర్మదగారలు, వారి శిష్యులైన టి.డి రాజేంద్ర, నిరుపమ రాజేంద్రలు గాద్రెజ్ డాన్సు అకాడమీ థియేటరులో 19 శుక్రవారం SPRIT OF DANCE ప్రదర్శనలిచ్చారు. నిరుపమ చేసిన 'అష్టనాయక' బాగా రక్తి కట్టింది. వారి ట్రూపు భారతదేశంలోనే కాక చాలా విదేశాలలో ప్రదర్శనలిచ్చారు.

గానకళ విలేఖరి మునగాల రామారావు

## విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ

వారి ఆధ్వర్యాన స్థానిక కళాభారతి ఎ.సి. ఆడిటోరియంలో 22-4-2000న శ్రీమతి జి.శారదా సుబ్రహ్మణ్యం (ఢిల్లీ) గాత్ర సంగీత సభ జరిగింది. శ్రీ యన్.సి. మాధవ్ వయొలిన్, శ్రీ కేశానపల్లి జ్ఞానానందం, మృదంగం. ఇదే సభలో ఈ మధ్యనే పి.హెచ్.డి. పట్టా అందుకున్న శ్రీమతి డా. చాగంటి లలిత అన్నప్పారావుగారికి సన్మాన పూర్వక అభినందనలందజేసారు VMDA సభవారు.

సుసర్ల ఇంటర్నేషనల్ ట్రస్ట్ అకాడమీ అధ్యక్షులు సుసర్ల గోపాలశాస్త్రిగారి భార్య శ్రీమతి సీతాదేవి శుక్రవారం ఉదయం పరమపదించారు. ఆమె ఆత్మశాంతికై సభ రెండు నిముషాలు మౌనం పాటించింది. నగరంలో అనేక సంగీత, సాహిత్య, నృత్య సంస్థలకు ఎంతో చేదోడు వాదోడుగా ఉండే SITA అధ్యక్షులు సుసర్ల గోపాలశాస్త్రి గారికి వారి కుటుంబ సభ్యులకు సభ తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసుకుంది.

'సంగీత జనకులపతి' ఐ.వి.యల్. శాస్త్రిగారి కుమార్తె శ్రీమతి శారదా సుబ్రహ్మణ్యం. సంగీత సభలో పంతువరాళిలో శంభోమహాదేవ కళ్యాణిలో ఎందుకో నీ మనసు కరుగదు. సభ్యుల మన్ననలను మిక్కిలిగా అందుకున్నాయి. పంతువరాళి ఆలాపన కళ్యాణిలో స్వరకల్పనలో కనబర్చిన విస్తారమైన ప్రతిభ ప్రత్యేక విశేషాలు. శ్రీ యన్.సి. మాధవ్ వయొలిన్, శ్రీ కె.జ్ఞానానందం మృదంగం విశాఖ నగరానికే పేరు తెచ్చినవారు.

డా॥ రామవరపు శరత్‌బాబుగారి పర్యవేక్షణలో "శ్రీ ముత్తుస్వామి దీక్షితులవారి కృతులలో శివతత్త్వము సంగీత సాహిత్య ప్రాశస్త్యము అనే అంశంపై శ్రీమతి చాగంటి లలితా అన్నప్పారావు సమర్పించిన పరిశోధనా వ్యాసానికి గాను ఆమెకు ఆంధ్ర విశ్వకళాపరిషత్తు డాక్టరేటు పట్టాను బహూకరించారు. సంస్కృత భాషాపరమైన వైశిష్ట్యం, శ్రీ దీక్షితర్ కృతులలోని శ్రీ విద్యాపరమైన రహస్యాలను, తత్త్వ విశ్లేషణను ఈమె, అవధానసరస్వతి 'కవి పంచానన' శ్రీ పేరాల భరతశర్మగారి శుశ్రూషలో ఆకళింపు చేసికొని వెలువరించిన ఈ పరిశోధనా వ్యాసం తెలుగునాట, శ్రీ ముత్తుస్వామి దీక్షితుల వారి రచనలపై వెలువడ్డ సిద్ధాంత గ్రంథములలో మొట్టమొదటిదిగా పేర్కొనవచ్చు. వి.యం.డి.ఎ.అధ్యక్షులు శ్రీ సి.యస్.యన్.రాజు, సంగీత కళాప్రపూర్ణ శ్రీ ద్వారం భావనారాయణరావు శ్రీమతి కమలా సి.యస్.యన్.రాజు, శ్రీమతి ఇందిరా కామేశ్వరరావు, శ్రీ పేరాల భరతశర్మ,ఐ.వి.యల్. శాస్త్రి, డా. శ్రీమతి గౌరీ రామ్మోహనరావు, శ్రీ వంకాయల వేంకటరమణ ఇంకా నగరంలోని అనేక సంగీత సంస్థలవారు మిత్రులు, శ్రేయోభిలాషులు డా. లలితా అన్నప్పారావుగారిని 'అభినందన మాలలతో' ముంచెత్తారు.

డా. పేరాల బాలమురళీకృష్ణ

## 'సంగీత కళాసమితి' విశాఖ

వారి నెలవారీ కచ్చేరీలో ఏప్రియల్ నెల శ్రీమతి ముట్నూరి జలజాక్షి గారి గాత్ర సంగీత సభ జరిగింది. శ్రీ యం. శ్రీనివాస నర్సింహమూర్తి వయొలిన్, శ్రీ వంకాయల వేంకటరమణ మృదంగం, శ్రీమతి జలజాక్షి విస్తారమైన ఖరహర ప్రియ రాగాలాపన చేసి 'రామ నీ సమానమెవరు' అన్న త్యాగరాజకృతిని ఆలపించారు. రామ నీసమానమెవరు అంటూ చేసిన నెఱవక పలుకు పలుకున తేనెలొలికే ఆరాముని సమానమెవరు అన్న భావాన్ని ఒక తీర్మానంగా ఆవిష్కరించినట్లుంది. విస్తరించే నదిలాంటి సాహిత్య విశేషం స్వరకల్పనా సౌలభ్యంతో ఈ కృతి సభ్యుల కరతాళధ్వనుల నందుకుంది. 'నాగ స్వరావళి' రాగంలో 'గరుడ గమన సమయమిదే' ఒక మెరుపులా మెరిసింది. శ్రీ ముట్నూరి శ్రీనివాస నరసింహమూర్తి శహన ఆలాపనకు సహకారం, తరువాయి అనుసరణ చూపిన మార్దవం ఒక అనిర్వచనీయమైన అనుభూతినిచ్చాయి. శ్రీ వంకాయల వేంకటరమణ 'తని' దీటుగా ధాటిగా ఉంది. ఒక క్రొత్త మెత్తదనంతో పరవశులైన శ్రోతల గుండెల లయల్ని తన తాళంలోకి తెచ్చినతని నాటి 'రమణీయ' మైనతని.

డా. పేరాల

## విశాఖ మ్యూజిక్ అకాడమీ

అధ్వర్యమున విష్ణుభట్ల సోదరీమణులుగా పేరుగాంచిన శ్రీమతి సరస్వతి శ్రీమతి కృష్ణవేణిగార్ల గాత్ర యుగళసభ 28న జరిగింది. శ్రీ యన్.సి. మాధవ్ (AIR విశాఖ) వాయులీన సహకారం, మృదంగం శ్రీ బి.వి.యస్.ప్రసాద్ (AIR విజయవాడ), ఘటం శ్రీ యం. విజయకుమార్ ఎ.యం. రిజిస్ట్రార్ శ్రీ జె.యం. నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సభ ఉపాధ్యక్షులు శ్రీ ఎ.రామలింగశాస్త్రి గారి స్వాగత వచనాలతో ప్రారంభమయినది. శ్రీ శ్రీపాద వెంకన్న (జాయింట్ సెక్రటరీ) కళాకారులను సభకు పరిచయం చేసారు.

శహన వర్ణంతో ప్రారంభమయిన విష్ణుభొట్ల సోదరీమణుల గానలహరిలో హిరణ్మయీం లక్ష్మీం సదా (లలిత) పాలించు కామాక్షి (మధ్యమావతి) నానెనుమాడిదనో వేంకటరమణ (రేవతి, రాగమాలిక, సింధుభైరవి, తిలంగ్) మున్నగు అంశాలు చోటుచేసుకున్నాయి.

లతాంగి ఆలాపనలో సోదరీమణులిద్దరూ కలిసి చక్కని భావసారూప్యత ఉట్టిపడే రీతిగా "మరి వేరెదిక్కెవ్వరు అన్న సాహిత్య స్ఫూర్తి" సూచ్యమయ్యే రీతిగా ఆవిష్కరించారు. ధరలోన నీ సాటి వద్ద నెఱవు స్వరకల్పన మరింత ఆర్తి జనకంగా సాగాయి. మధ్యమావతి ఆలాపనలో అలాగే ఒక ప్రశాంతత, సమార్ద్రత. క్రింది స్థాయి ప్రస్తారంలో శ్రీమతి సరస్వతి పైస్థాయిలో శ్రీమతి కృష్ణవేణి తమదైన శైలిలో ఒక మంచి సమాలోచనలతో రాగాలాపన, నెఱవు, స్వరకల్పన పంచుకుని, శ్రోతలకు ఒక 'సమాహార' కళగా తమ గానాన్ని ఆపాత మాధుర్య నిదర్శనంగా అందించారు. ఆచార్య శ్రీరామలింగశాస్త్రి (ఉపాధ్యక్షులు వి.మ్యూ.అ) సమీక్ష చేస్తూ "రాగావిష్కరణలో జీవస్వరాలను, అనుస్వరాలను చక్కని ప్రాసలను రత్న,వజ్ర, మణి,మాణిక్యాల జల్లులుగా కురిపించారు. గాయనీమణులు అన్నారు. ఒక విశిష్టమైన కళాభిజ్ఞత, హృదయరంజకత గల శ్రీ యన్.సి. మాధవ్ వాయులీన సహకారం మృదంగం కంజీరా మోర్సింగ్‌లపై విజృంభించి వాయించే శ్రీ బి.వి.యస్. ప్రసాద్, అలాగే విజయవంతమైన శ్రీ విజయకుమార్ ఘటవాద్య సహకారం కచ్చేరీని పరిపుష్టం చేసాయని చెబుతూ, ఈ యువతరం కృషి మహదానందకరంగా ఉందనీ, ప్రతి ఆంధ్రుడూ

"త్యాగరాజు మావాడని" సగర్వంగా చెప్పుకునే రీతిగా ఉందనీ అన్నపుడు సభలో కరతాళధ్వనులూ సగర్వంగా మ్రోగాయి. కార్యక్రమ నిర్వహణలో కార్యదర్శి శ్రీ యం.యస్. శ్రీనివాస్, శ్రీ శ్రీపాద వెంకన్న ప్రభృతులు పాలుపంచుకున్నారు.

డా. పేరాల

## తండ్రీ కొడుకుల వయోలాద్వయం

విశాఖ కళాభారతి, ఎ.సి. ఆడిటోరియంలో 8-5-2000న త్యాగరాజ ఆరాధన ట్రస్టు విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యాన శంకర జయంతినాడు తిరుపతి సంగీత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కొమాండూరి శేషాద్రి మరియు వారి పుత్రరత్నం శ్రీ కొమాండూరి కృష్ణ 'వయోలా డ్యూయట్' కచ్చేరీ జరిగింది. వీరికి శ్రీ వంకాయల వేంకట రమణ మృదంగంపైన, శ్రీ వై.పి.యస్. మధుబాబు ఘటంపైన సహకరించారు. ట్రస్టు కార్యదర్శి శ్రీ ఐ.వి.యల్. శాస్త్రి స్వాగత వచనాలు పలుకగా ముఖ్య అతిధిగా భీమారావుగారు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి, శంకరాచార్య మరియు త్యాగరాజస్వామివార్ల జీవిత విశేషాలను క్లుప్తంగా ఉటంకించారు. కళాభారతి మ్యూజిక్ లైబ్రేరీకి శ్రీ భీమారావుగారు 2.116-00 రూ.లు విరాళంగా ప్రకటించారు ఈ సభలో. శేషాద్రిగారు తమ కచ్చేరీకి ప్రారంభం వినూత్నంగా అందించారు. డా. మంగళంపల్లి బాల మురళీకృష్ణ స్వరపరచిన గణేశ పంచరత్నాలను శ్రీ శేషాద్రి పాడుతుండగా, కుమారుడు కృష్ణ వయొలాపై 'ఫాలో' అవడంతో సభ ఆరంభమయింది. త్యాగయ్య హృదయా రామవాసుడైన రాముని 'రఘునాయకా' అంటూ 'హంసధ్వని'లో కీర్తించినపుడు కమ్మని స్వరకల్పనలో తండ్రీ కొడుకుల జంట 'వినముచ్చట'గా ఉంది. "నీ వల్ల గుణదోషమేమి" అంశాన్ని అందమైన కాపిలో ఆనందకరంగా అందించారు. ఆలాపన నెరవల్‌లో వీరి వయోలాద్వయం రసానందం చిందించగా, ఆ మాధుర్యం కాంభోజిలోని ఎవరిమాట విన్నావో అంశంలో పరాకాష్టకు చేరుకుంది. వయోలాలున్నవి రెండైనా నాదం మాత్రం ఒకటేలే. అన్యంత అవగాహనతో అనుసంధానంతో నడిచిన ఈ కచ్చేరీలో ఒక విలువైన అంశం ప్రతి అంశాన్ని రాగం పేరు, వాగ్గేయకారుని పేరు, తాళంతో సహా కళాకారులు శ్రీకొమాండూరి శేషాద్రిగారు స్వయంగా తెలియజేయడం. సంగీత కచ్చేరీలకు వచ్చే శ్రోతల్లో కొద్దిశాతం మాత్రమే ఒకమాదిరిగా ఈ రాగాలు - కీర్తనలు తెలిసిన వాళ్ళు ఉండవచ్చు. ఈ రకంగా వాదకులు వాయించే ముందు తెలుపడం వలన సగటు శ్రోతలో ఆలోచన, ఆసక్తి పెరుగుతాయి.

వీరి వయోలాకి తగిన 'లయలోలా'యమానంగా మృదు మృదంగ ధ్యానాలతో శ్రోతలను హర్షపులకాంకితులుగా చేసిన శ్రీ వంకాయల వేంకటరమణ తనికి తగిన ప్రతిధ్వని ప్రేక్షకుల ద్విగుణీకృతోత్సాహ హర్షధ్వానాలు!

శ్రీ వై.పి.యస్.మధుబాబు 'ఘటంపై సహకారం బాగుంది. చేసిన పని, ఆ పనితనంలో అందం, ఆనందం, విన్పింపచేసాడు ఆద్యంతం. వినయంతో విషయంతో బాగా రాణింపుకు వస్తున్న ఒక 'మార్దవ' యువ కళాకారుడు శ్రీ వై.పి.యస్.

డా. పేరాల

## విశాఖలో త్యాగరాజ జయంతి

స్థానిక పిఠాపురం కాలనీ కళాభారతి ఎ.సి. ఆడిటోరియంలో త్యాగరాజ ఆరాధన ట్రస్టు నిర్వహణలో త్యాగరాజ జయంతి వినూత్నంగా జరిగింది. త్యాగరాజ స్వామి వారే స్వయంగా సృష్టించిన ఒక ఇరవై రాగాలలో అరుదుగా వినపడే కృతులను కొన్నింటిని ఎంపిక చేసి "త్యాగరాజ విరచిత అపూర్వ రాగరంజని' పేరిట శ్రీ డి.వి.ఎన్. కళాక్షేత్ర రిటైర్డు ప్రిన్సిపాల్ శ్రీమతి శిష్టా వసుంధరాదేవి సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి వసుంధరాదేవికి గాత్ర సహకారం శ్రీమతులు ఓ.యన్. శైలేశ్వరి, లలితా చంద్రశేఖర్‌లు అందించగా, వీణపై శ్రీమతి యం. మాధురి, వాయులీనంపై శ్రీ కె.వి.యస్. ప్రసాద్ మృదంగంపై శ్రీ జి. వేంకటరావు,ఘటంపై శ్రీ వై.పి.యస్.మధుబాబు, సింధురామక్రియ, వివర్ధిని, కలగడ, రాగపంజరం, ప్రతాప వరాళి, వర్ధని, మనోరంజని, కోలాహలం, సారమతి, రామమనోహరి, మనోహరి, విజయశ్రీ, స్వరావళి, తీవ్రవాహిని, స్వరభూషణి, కోకిలవరాళి, మున్నగు రాగాలలోని అంశాలను చక్కగా గానం చేసారు. చివరగా సుపోషిణి రాగంలో 'రమించువారెవరురా' అంశాన్ని వీణా వాయులీన మృదంగ ఘటవాద్యాలతో కమ్మని టెంపోలో వినిపించారు. ప్రతి కీర్తనకు ముందు సాహిత్య భావాన్ని వివరిస్తూ రాగం యొక్క పేరు, ఆ రాగం ఏ మేళం జన్యమో తెలుపుతూ డా. పేరాల బాలమురళీకృష్ణ ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా సహకరించారు. సంగీత జనకులపతి శ్రీ ఐ.వి.యల్. శాస్త్రి స్వాగత వచనాలు పలుకగా, శ్రీమతి లక్ష్మీప్రభ కళాకారులను సభకు పరిచయం చేసారు. సంగీత కళాప్రపూర్ణ శ్రీ ద్వారం భావనారాయణరావు జ్యోతి ప్రజ్వలనం చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి మనజాతికి అందించిన ఈ అపారభక్తి సంపదను మనం కాపాడుకొంటూ ముందుతరాలకు అందజేయవలసిన బాధ్యత మనయందున్నదని గుర్తు చేస్తూ, ఇట్టి కార్యక్రమములు అయ్యవారి అపూర్వ రచనల ప్రచారానికి బాగా దోహదపడగలవని తమ ముందుమాటలో పేర్కొన్నారు.

విశాఖ మ్యూజిక్ అకాడమీ ఉపాధ్యక్షులు ఈ కార్యక్రమం గురించి సమీక్ష చేస్తూ అచార్య రామలింగశాస్త్రి మనది వేద సంస్కృతి, వేదజనితమైనది సంగీతం, ఆ సంగీత రసపుష్టిని మనకందించారు అయ్యవారు తన ప్రతి కీర్తనలోనూ. త్యాగరాజస్వామి వారు రచించిన కృతులు 24000 అని చరిత్ర చెప్పుతున్న మనం అచ్చులో చూడగల్గుతున్నవి దాదాపు 700-800 లోపే ఉన్నాయనీ అందులో నేడు గాయకులు బాగా ప్రచారంగా పాడేవి 200 ఉంటాయనీ స్వామివారు ఒక 100 రాగాలలోపు స్వయంగా సృష్టించి వ్రాసిన కృతులలో అపూర్వ కృతిపుష్పాలను పూలదండగా గుచ్చి ఆనాడు త్యాగరాజ జయంతినాడు స్వామికి సమర్పించిన విదుషీమణి శ్రీమతి

వసుంధరాదేవి వారి బృందం, త్యాగరాజ ఆరాధన ట్రస్టు అభినందనీయులని అన్నారు. ప్రస్తుతం ఉన్న 72 మేళకర్తలలో ఎన్నో జనకరాగాలుద్భవించాయని చెబుతూ ఈ 72 మేళకర్తల స్వర సంపుటినీ ఒక 'కంప్యూటరు'కు అనుసంధానం చేసి, 'స్కేల్సు' సృష్టించమని అడిగితే వాటి సంఖ్య దాదాపు 7 కోట్ల 20 లక్షల పైచిలుకు ఉంటుందని చెప్తూ ఈ స్కేల్సు అన్నీ రాగాలుగా మారవనీ ఒక మహావాగ్గేయకారుడు ఒక విశిష్టమైన రచనను చేసి, దానికి ఒక స్కేలును ఎన్నుకుని, సెట్ చేసి, జనరంజకం పాడినపుడు అది వారి హృదయాల్లో నిలిచినపుడే ఆ స్కేలు రాగం అనబడే నూతన మర్యాదకు నోచుకుంటుందని అంటూ రాగానికీ, స్కేలుకీ వ్యత్యాసాన్ని బహుముచ్చటగా వివరించారు. ఖరహరప్రియ మేళంలోని రెండు మూడు జనకరాగాలతో చేసిన రచనలను ఉటంకిస్తూ ఆచార్య రామలింగశాస్త్రి చేసిన సమీక్ష విజ్ఞానదాయకంగా ఉంది. సభ్యుల కరతాళధ్వనులనందుకుంది పలుమార్లు. జన్య జనకరాగాల మూర్ఛనలను వివరిస్తూ శ్రీమతి వసుంధరాదేవిగారు కొంచెంసేపు సంగీత విషయంలో కూడా ప్రస్తావిస్తే ఈ కార్యక్రమం సంగీత ప్రియులకు, విద్యార్థులకూ మరింత ఆనందదాయకంగానూ ఉపయోగకరంగానూ ఉంటుందనీ త్యాగరాజస్వామివారి అరుదైన రాగాల మూర్ఛనలనూ, ఆలాపనలనూ నిర్ధారించి, ఆయా రచనలను బాగా ప్రచారంలోకి తేవడానికి ఒక ప్రాజెక్టుగా చేపట్టవలసిన బాధ్యత నగరంలోని సంగీతలోకం మీద ఉందని, ఈ కోణాన్ని వారంతా పరిశీలించి ప్రణాళిక నిర్ణయించగలరనీ ఆశాభావాన్ని వ్యక్తం చేసారు శ్రీ శాస్త్రి.

డా. పేరాల

## శ్రీ త్యాగరాజ హరికథా గానలహరి

10-5-2000 కళాభారతి ఎ.సి. ఆడిటోరియం, పిఠాపురం కాలనీ, విశాఖపట్నంలో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మరియు సర్కిల్ ఆఫ్ గుడ్‌విల్ సంయుక్త ఆధ్వర్యాన 'శ్రీ త్యాగరాజ హరికథా గానలహరి' కార్యక్రమం నిర్వహించబడినది. శ్రీ కంభంపాటి పార్వతీకుమార్ జ్యోతి ప్రజ్వలన చేయగా శ్రీ సుసర్ల గోపాలశాస్త్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎ సూరపనేని విజయకుమార్, చేపట్టిన ఈ సత్కార్యక్రమం గురించి వక్కాణిస్తూ, ప్రజలలో ఆధ్యాత్మిక దృష్టి పునర్నిర్మాణానికి, మానవ వనరుల పునరేకీకరణకి తోడ్పడుతుందని చెప్పి, సంగీత, సాహిత్య హరికథా కాలక్షేపాలు మానసిక పరిణతికి, వికాసానికి తోడ్పడతాయని తమ సందేశం వినిపించారు. హరికథా బాలభాగవతార్ బిరుదాంకితులు శ్రీ యం.వి. సింహాచల శాస్త్రి తన 14 ఏట నుంచి హరికథలు చెప్తూ ఇప్పటికి 16 ఏళ్ళపాటు సకల జన మనోరంజనంగా ఈ కళను ప్రదర్శిస్తున్నారు. వారు AIR, దూర్‌దర్శన్‌లో డైరెక్టు 'ఎ' గ్రేడు పొందిన విద్వాంసులై ఎం.ఎ., ఎం.ఫిల్ పట్టభద్రులు. త్యాగరాజస్వామి జీవితచరిత్రపై కూలంకషమైన పరిశ్రమ చేసి పరిశోధనా వ్యాసాన్ని సమర్పించి పి.హెచ్.డి., పట్టాకై ఎదురుచూస్తున్న వినయశీలి! సహృదయానందకరమైన నడక నడతతో మధ్యే మధ్యే గిలిగింతలు పెట్టే ఛలోక్తులతో అలవోకగా శ్రోతను తనవైపు తిప్పుకునే సమ్మోహన మాంత్రికుడు - శ్రీ సింహాచలశాస్త్రి. త్యాగరాజస్వామి జన్మవృత్తాంతం నుండి, త్యాగయ్య జీవితాన్ని రామదాసు పోతనల జీవన సరళితో పోలుస్తూ అయ్యవారి కీర్తనలను దాదాపు ఒక 60-70 వరకూ రాగయుక్తంగా భక్తి రసమాధుర్యం మేళవించి గానం చేస్తూ హరికథా గానం చేసిన శ్రీ సింహాచలశాస్త్రి పదే పదే ప్రేక్షకుల కరతాళధ్వనులనందుకున్నారు. పంచరత్న కృతుల రచనా సందర్భంలోని విశేషాలను చాలా సరళమైన భాషలో మనసుకు హత్తుకునేలా చెప్పారు. సుమారు 3 గంటలపైనే సాగింది కథ. అయినా ఆద్యంతం పట్టుగా సాగించారు కథకులు. సింహాచల శాస్త్రిగారిని శ్రీ యస్.విజయకుమార్ పుష్పముతో, దుశ్శాలువతో సత్కరించారు. శాస్త్రిగారికి వాయులీన సహకారం శ్రీ కె.వి.యస్.ప్రసాద్, మృదంగ సహకారం శ్రీ జి.వేంకటరావు, అందజేసారు.

డా. పేరాల

## విశాఖలో త్యాగరాజన్ గానం

స్థానిక విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యమున కళాభారతి ఎ.సి. ఆడిటోరియంలో శ్రీ ఒ.యస్. త్యాగరాజన్ (చెన్నై) గాత్ర సంగీత సభ జరిగింది. శ్రీ యం.యస్. నరసింహమూర్తి వాయులీనం, శ్రీ వంకాయల వేంకటరమణ మృదంగం, శ్రీ సుంకరి ప్రభాకరరావు సభను స్వాగతించగా, శ్రీ రాజగణపతి కళాకారులను సభకు పరిచయం చేసారు. శ్రీ పి.వి. సత్యనారాయణ, ఐ.ఏ.యస్., జాయింట్ కలెక్టర్ విశాఖ ముఖ్య అతిధిగా విచ్చేసారు. వీణ కుప్పయ్యర్ రచించిన బేగడ రాగవర్ణంతో గాత్ర సంగీత సభ మొదలయింది. ఎందుకు నీదయ (హరి కాంభోజి) మున్నగు అంశాల తరువాత తీసుకున్న హిందోళ ఒక రసానుభూతి. కళ్యాణ రామ రఘురామ (హంసనాదం) అనే అరుదుగా వినపడే కీర్తన, తరువాత ఖరహర ప్రియ రాగాలాపన కచ్చేరీలో మరోమధురోహ! 'ప్రక్కల నిలబడి' కీర్తన హృద్యంగా ఆలపించారు. హిందోళ, ఖరహరప్రియ రాగాలాపనల్లో శ్రీ త్యాగరాజన్ ప్రదర్శించిన మనోధర్మం, సాహిత్య భావానికి తగిన వైవిధ్యం ఆయన స్థాయిని తెలిపాయి. శ్రీ వంకాయల వేంకటరమణ మృదంగ సహకారం ఆద్యంతం కడురమ్యంగా సాగింది.

డా. పేరాల

## శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘము, గుంటూరు

ఆధ్వర్యంలో మే 12,13,14 తేదీలలో గుంటూరు స్థానిక ఓంకార క్షేత్రములలో వాగ్గేయకారుల సంగీత మహోత్సవములు మరియు సంస్థ 22వ వార్షికోత్సవము వైభవముగా జరిగినవి. మొదటిరోజు డాక్టర్ శ్రీమతి టి. సూర్యకాంతం జ్యోతి ప్రజ్వలనం చేసి ఉత్సవములు ప్రారంభించారు. అనంతరం శ్రీ నారాయణ తీర్థుల విరచిత శ్రీ కృష్ణలీలా తరంగిణి సాంప్రదాయసిద్ధమైన రీతిలో శ్రీ కస్తూరి

రామకృష్ణారావు బి.ఎ., రిటైర్ట్ మేనేజర్, SBI బాపట్ల వారి బృందము గానము చేసారు. ముఖ్య అతిథి శ్రీ బి.వి. రమణకుమార్ అడిషనల్ ఎస్.పి. గుంటూరు.

రెండవరోజు : శ్రీ మోదుమూడి సుధాకర్ గాత్ర కచ్చేరి వీనుల విందుగా జరిగినది. గాంగేయభూషణి, మోహనకళ్యాణి, మొదలైనవి శ్రావ్యముగా రాగాలావన స్వరకల్పనలతో గానము చేసి ప్రధానాంశముగా 'బిరాననన్ను బ్రోవ', (కళ్యాణి) ఉన్నతస్థాయిలో గానం చేసారు. ముఖ్య అతిథి శ్రీ డి.అప్పారావు, జిల్లా జడ్జి గుంటూరు, కచ్చేరి ప్రతిభా విశేషాలను గురించి ప్రసంగించి కళాకారులను సన్మానించారు.

మూడవరోజు : ఉదయం నారాయణతీర్థుల తరంగములు అన్నమాచార్య కీర్తనలు గాత్రం పోటీలు జరిగినవి. సబ్ జూనియర్లు జూనియర్లు సీనియర్లు అధిక సీనియర్లు నాలుగు తరగతులలో పాల్గొన్నారు. విజేతలు ప్రథమ, అన్నమాచార్య నారాయణతీర్థ ఎ.స్వాతిశ్రీ, జి. హార్థిక సి.సుస్మితా సంజీవని, పి.కనకవల్లి, వి. అనంతలక్ష్మి, జి. స్రవంతి, యం. శ్రీవాణి మిగతా బహుమతులు జి. సాహితి, టి. అభినయ్, జి. హార్థిక, కిరణ్మయి, కె. తపస్వి, కె. మృదుల, పి. స్రవంతి, శ్రీమతి వి. సంగీత, పి. మంజూష, శ్రీమతి శేషురాణి, ఎ. శోభన ప్రభాదేవి, పి. లలిత, బి. ఇందిరా కామేశ్వరరావు గాత్ర కచ్చేరి, కుమారి యం.రాధిక సహకార గానముతో కచ్చేరి రసజ్ఞులైన శ్రోతలను రంజింపచేసినది. "మహిషాసుర"(ఆందోళిక) ఆదితాళ వర్ణముతో ప్రారంభించి "రామనామము" (అఠాణ) "భజరే మానస" (అభేరి)) మొదలైనవి. ఇతర వాగ్గేయ కారుల రచనలను కూడా పాడి కచ్చేరి రంజింపచేసారు. రెండవరోజు, మూడవ రోజు శ్రీ అంపోలు మురళీకృష్ణ శ్రీ యం.యల్.ఎన్.రాజు వయొలిన్ మృదంగ సహకారము శ్రీ యం. హరిబాబు ఘటంతో సహకరించారు.

బి.యస్.ఆర్. శాస్త్రి

## విజ్ఞాన సమితి ఆనందనగర్, హైదరాబాదు

ఈ సంవత్సరం జనవరి నెలలో నిర్వహించిన త్యాగరాజస్వామి వారి ఉత్సవముల సందర్భముగా ఒక 'సావనీర్'ను వెలువరించారు. మే నెల 13వ తారీకు శనివారం నాడు సాయంకాలం ఆ సావనీర్ ఆవిష్కరణ సభ జరిగింది.

డాక్టర్.నైషధం ప్రభాకరరావు అధ్యక్షత వహించారు. వేదసారాన్ని త్యాగరాజస్వామి వారి కృతులలో ఏ విధంగా పొందుపరిచారో సభికులకు తెలియజేసారు. శ్రీ సి.వి. పద్మనాభన్ (ఛీఫ్ కమీషనర్ ఇన్‌కంటాక్స్) సావనీరును ఆవిష్కరించి ఉపన్యసించారు. శ్రీ బి.శంకర్ త్యాగరాజస్వామి కృతులలోని కొన్ని ప్రత్యేకాంశాలను సోదాహరణగా శ్రోతలకు తెలియజేసారు.

తరువాత శ్రీ కల్లూరి మురళీకృష్ణ (జనరల్ మేనేజర్ టెలికాం) గాత్ర కచేరి జరిగింది. త్యాగరాజస్వామి, అన్నమాచార్యులు, తూము నరసింహదాసు, బాలమురళి రచనలను గంభీరనాట, ఆభోగి, కన్నడగౌళ, శ్రీ కళ్యాణ వసంత మధ్యమావతి, రేవతి రాగాలలో గానం చేసారు. శ్రీ కొక్కొండ సుబ్రహ్మణ్య శర్మ వయొలిన్‌పై శ్రీ డి.యస్.ఆర్.మూర్తి మృదంగంపై సహకరించారు. సూరి వెంకటేశ్వర్లు వందన సమర్పణతో ఆనాటి కార్యక్రమము ముగిసింది.

## కరవది గ్రామంలో కళాతపస్వి ప్రథమ వర్ధంతి

కీ.శే. షేక్ చినమౌలానా గారి జననం 1924 మరణం 13-4-99.వారి ప్రథమ వర్ధంతి 30-4-2000. శ్రీరామనవమికి వేసిన పందిరి ఇంకా తీయలేదు. అందులోనే మౌలానాగారి వర్ధంతి వేదిక సాయంత్రం 6గం. మౌలానాగారి చిత్రపటము శిష్య ప్రశిష్యులచే ఊరేగింపుతో సభాస్థలివద్ద ఉంచారు. నిజంగా ఆ చిత్రపటంలో సజీవంగా కనబడుతున్నారు. అశేష ప్రజానీకం రాష్ట్ర పొరుగు రాష్ట్రాల నుండి కూడా తరలివచ్చారు. కళాకారులు కళాభిమానులు దిగ్గజముల వంటి సాహిత్య, సంగీత విద్వాంసులు కళావేదికపై ఆసీనులయ్యారు శ్రీ ధారా రామనాధశాస్త్రి అధ్యక్షులు, శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన శ్రీ గావి వేంకట సుబ్బారావు, శ్రీ భూసురపల్లి వేంకటేశ్వర్లు (ఎం.ఏ.పి.హెచ్.డి.) శిల్పి వేంకటేశ్వర్లు శ్రీ వీరగంధం వేంకట సుబ్బారావు భాగవతార్ అధ్యక్షుని తొలిపలుకు తదుపరి శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు మాట్లాడుచు పద్మశ్రీ బిరుదు పొందిన శ్రీ కరవది చినమౌలానా ప్రకాశం జిల్లా కవిగాయకులకు పేరందిన గడ్డ. అలాంటి కోవకు చెందిన మన మౌలానా మనమధ్య లేకపోవుట దురదృష్టకరం. ఆయన అనేకమంది శిష్య ప్రశిష్యుల తయారుచేసారు. తన నాదకౌశలంతో ఖండ, ఖండాంతరముల యందు శ్రోతల నానందింపచేసిన కళాతపస్వి. కొంతకాలం తరువాత శ్రీరంగం జేరి అచట కూడా సంగీత పాఠశాలనునడిపారు. చెన్నై ప్రభుత్వ విద్వాంసులుగా నున్నారు. కలైమామణి బిరుదు పొందారు. మనమలను తీర్చిదిద్దారు. నాదస్వరముతో విద్యతో పాటు విత్తమును సంపాదించి ఇచ్చారు. అఖరు దశలో భగవద్గీత పారాయణ చేసేవారు. రాత్రి 10.30ని. కరవది షేక్ చినమౌలానా గారి మనుమలు యస్.ఖాసిం, బి.యస్.సి., AIR T.V. క్లాస్ ఆర్టిస్టు. యస్.బాబు, AIR T.V. క్లాస్ ఆర్టిస్టులు నాదస్వర యుగళం. వారికి ప్రత్యేక డోళ్ళు కంచికామకోటి పీఠం ఆస్థాన విద్వాంసులు డోలు చక్రవర్తి కలైమామణి శ్రీ తిరువాళ్ పొత్తూరు టి.ఎ. కళియమూర్తి, బాలనందీశ్వర, డోలు జోతికలైమామణి, శ్రీ తిరుపుంగూర్ టి.జి. ముత్తుకుమార్ గార్ల సహకారములతో శ్రోతల నానందింపజేసారు.

సంగీతానికి సరిహద్దులు లేవు. మధుర స్వరానికి మతం లేదు. కులం లేదు. అది అందరిదీ. అన్ని మతాలు నావే అనేవారు. షేక్ చిన ఖాసిం, షేక్ అల్లీ సాహెబ్, షేక్ మస్తాన్, షేక్ ఖాసిం మనుమలు కుమార్తె షేక్ బీబిజాన్ అల్లుడు షేక్ సుబాన్ ఆ కుటుంబమే కళానిలయం. వారి ఆత్మకు శాంతి కలుగుగాక. చినమౌలానా పేరిట మనుమలు ట్రస్టును ఏర్పాటు చేసారు.

ఆర్. రంగారావు,
ప్రత్యేక గానకళ విలేఖరి. బాపట్ల.

## సభాకార్యదర్శికి పుత్ర జననం

"ఆకాశవాణి, దూరదర్శన్ లలిత సంగీత కళాకారులు చీరాల(లో) 'చైతన్య భారతి' సాంస్కృతిక సంస్థకు కార్యదర్శి (1985 నుండి) అయిన ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు క్యాషియర్ శ్రీ భాగి నారాయణ శాస్త్రి వీరి శ్రీమతి కరుణశ్రీలకు 17-2-2000న మగ శిశువు జన్మించాడు. 13-5-2000 ఆదివారం స్థానిక శారదా మందిరంలో నామకరణం చేసారు. చిరంజీవి భాగి కేదారేశ్వర బాల శర్వణ సత్య శాండిల్య రాహుల్. ఈ సందర్భంలో వీరి సంగీత గురువులు శ్రీ పోరూరి లక్ష్మీ నరసింహారావును నూతన వస్త్రాలతో సమ్మానించారు. గానకళ వీరికి అభినందనలు తెలియజేస్తున్నది.

సంపాదకుడు

## సంస్కృతిని, వ్యక్తి వికాసాన్ని వృద్ధి చేసేది సంగీతం

ఒంగోలు, శ్రీవాణీ కళానికేతనము (సంగీత విద్యాలయం) ఆధ్వర్యంలో "గాయక చక్రవర్తి" కీ॥శే॥ శ్రీ ధేనువకొండ సుబ్బారావు పంతులు సంగీతోత్సవాలలో భాగంగా 28-5-2000 ఆదివారం ఉదయం 10గంటలకు శ్రీ పంతులుగారి సంస్మరణ సభ శ్రీ గాయత్రి మందిరంల్వ ఎంతో శ్రద్ధాభక్తులతో జరిగింది. ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది శ్రీ బి.హనుమారెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ వేదాలకు పూర్వమే సంగీతం ఉన్నదని, సంగీతానికి చలించని వ్యక్తి ఉండడని, ఇది సంస్కృతిని, వ్యక్తి వికాసాన్ని పెంపొందిస్తుందని, ఇందులో ఎంతో ఆకర్షణ శక్తి ఉందని, భగవత్ సాక్షాత్కారానికి ఇది ఒక మార్గమని, దీనిలోని విలువను, శాస్త్ర బద్ధతను నేటి వైద్యరంగం, శాస్త్ర విజ్ఞానరంగం కూడా గుర్తించి రోగులకు చికిత్స చేసేందుకు దీన్ని ఉపయోగిస్తున్నారని అన్నారు. సంగీత, సాహిత్యాలు రెండూ విడదీయరాని జంటయని, శాస్త్రీయ సంగీతపు సౌరభాలను సామాన్య మానవులకు కూడా అందేలా నేటి విద్వాంసులు చూడాలని కోరారు. 27-5-2000 శనివారం మరియు 28-5-2000 ఆదివారం రెండురోజులు ఈ ఉత్సవాలు జరిగాయి. మొదటిరోజు సాయంత్రం మద్రాసుకు చెందిన కురవి లలిత గాత్ర కచ్చేరి జరిగింది. "అభేరి రాగం"లో శ్రీ త్యాగరాజ స్వామి కీర్తన "నగుమోము" మధురంగా గానం చేసి శ్రోతలను ఆకట్టుకున్నారు. చక్కటి భావ ప్రకటన, శృతి పక్వత, గానమాధుర్యత ఈమెకున్న వరాలు. చివరిలో అన్నమయ్య కీర్తనలతో పాటు శ్రీ సుబ్బారావు పంతులుగారి రచనలు కూడా చక్కగా గానం చేసారు.

రెండవరోజు జరిగిన సంస్మరణ సభకు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ గుళ్ళపల్లి ఆదినారాయణ పంతులు అధ్యక్షత వహించగా పంజాబ్ నేషనల్ బ్యాంక్, రిటైర్డ్ మేనేజర్ శ్రీ బొల్లాపల్లి సుబ్బారావు జ్యోతి ప్రజ్వలనం చేసారు. కార్యదర్శి వార్షిక నివేదిక శ్రీ ధేనువకొండ కంచివరదరాజు సమర్పించగా ముఖ్య ఉపన్యాసకులుగా అద్దంకి, ప్రభుత్వ కళాశాల ఆంధ్రోపన్యాసకులు డా. భూసురపల్లి వెంకటేశ్వర్లు పాల్గొంటూ, సంగీత సాహిత్యాలు మానవజన్మను రక్షిస్తాయని, శిష్యుడు ఉంటేనే గురువుకు స్థానం ఉంటుందని, లేనిచో గురువు జ్ఞానిగానే మిగిలిపోతాడని, సుమారు 25 సం॥ల క్రితం కాలం చేసిన గాయక రత్న శ్రీ సుబ్బారావు పంతులు ఆరాధన క్రమం తప్పకుండా వారి ప్రియ శిష్యులు శ్రీ పోరూరి లక్ష్మీ నరసింహారావు చేయడం ఎంతో అభినందనీయమని, వారు నిజంగా సంగీత లోకానికి ఆదర్శప్రాయులని అన్నారు. అంధకారాన్ని బాపేది 'గురువు' అంటూ గురువు నిత్యం శిష్యుడుగా కూడా ఉండాలని అప్పుడే గురుస్థానానికి సముచిత న్యాయం చేకూర్చగలడని అందుకే పెద్దలు గురువుకు మూడవస్థానాన్ని ఇచ్చి ఔన్నత్యాన్ని కాపాడారని తెల్పారు.

శ్రీ సుబ్బారావు పంతులు శిష్యులు శ్రీ పోరూరి లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ, గురు సంస్మరణ శిష్యుని విద్యుక్త ధర్మమని అంటూ, సంగీతానికి జాతీయ, ప్రాంతీయ, భాషాభేదాలు లేవని అన్నారు. తన గురువు చలువ వల్ల అనేకమంది శిష్యులను తయారుచేసి సంగీత ప్రపంచానికి అందిస్తున్నానని ఈ తపస్సు అవిరామంగా సాగుతుందని సభలో అన్నారు. ఈ సభలో శ్రీ తంగెళ్ళ నాగభూషణం కూడా మాట్లాడారు.

ఈ సందర్భంగా విజయవాడకు చెందిన జి.వి.ఆర్. ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ శ్రీ పెమ్మరాజు సూర్యారావును ఘనంగా సన్మానించారు. తనకు జరిగిన సన్మానానికి ఉచిత రీతిన కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇటీవల "ప్రయోగం" పేరిట శాస్త్రీయ సంగీతపు ఔన్నత్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దానివలన సాంప్రదాయం దెబ్బతింటుందని చెప్తూ, ఈ శాస్త్రీయ సంగీతం శాశ్వతంగా పదికాలాలపాటు నిలబడాలంటే దాని ఉనికిని కాపాడటంలో కళాకారులంతా కృషి చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు.

ఆదివారం సాయంత్రం శ్రీ సూర్యారావు గాత్ర కచ్చేరీ జరిగింది. రామప్రియ రాగంలోని శ్రీ బాలమురళీవర్ణంతో కార్యక్రమం ప్రారంభం చేసారు. ముఖ్యాంశంగా "భైరవి"లో 'ఉపచారముల' గానం చేసి కచ్చేరీని రక్తి స్థాయికి చేర్చారు. చివరిలో కొన్ని భక్తి గేయాలు, రామదాసు కీర్తనలతో కచ్చేరి ముగిసింది.

శృతి పక్వత, మధురమైన గాత్ర సంపద కలిగి రాగ, సాహిత్య భావాలు పుష్కలంగా ఉండటంతో ఆది నుండి అంతం వరకు ఒక సెలయేరుగా సాగింది వీరి కచ్చేరి. రెండురోజుల సంగీత సభలకు వయొలిన్‌పై శ్రీ అంపోలు మురళీకృష్ణ (విజయవాడ) మృదంగంపై శ్రీ మహాదేవు లక్ష్మీనారాయణరాజు (విజయవాడ) సహకరించి, కచ్చేరీలను తారాస్థాయికి చేర్చారు. శ్రీ కురవి కృష్ణప్రసాద్ వందన సమర్పణతో పంతులుగారి ఉత్సవాలు ముగిసాయి.

ఎన్.ఎస్.భాగి, చీరాల, గానకళ ప్రతినిధి

## నందకుమార్ వయొలిన్ సోలో

2-6-2000న గుంటూరు బ్రాడీపేటలోని నాగార్జున కల్చరల్ సెంటర్‌లో గుంటూరు ప్రభుత్వ సంగీత పాఠశాల అసిస్టెంట్ లెక్చరర్ నందకుమార్ వయొలిన్ కచేరీ జరిగింది. సభకు నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ డా.కె.ఆర్.ఆర్.మోహనరావు అధ్యక్షత వహించారు. కళాభూషణుడు వేదయ్య మాట్లాడుతూ సంగీతం లాంటి కళలు సామాజికంగా శారీరకంగా, మానసిక శాంతి వృద్ధి చెందడానికి దోహదం చేస్తాయన్నారు. శ్రీ నందకుమార్ మాట్లాడుతూ దాదాపు రెండువందల సంవత్సరాల కిందట వయోలిన్ భారతావనిలో ప్రచారంలోకి వచ్చిందన్నారు.

వయోలిన్ వాద్య పరికరంలో ఉండే భాగాలను గురించి ఆయన విపులీకరించారు. సభలో గుంటూరు అడిషనల్ ఎస్.పి.గా పనిచేసి బదిలీపై వెళుతున్న బి.వి.రమణకుమార్‌ను నిర్వాహకుడు ఘనంగా సత్కరించారు. రమణకుమార్ మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు స్నేహితులే కాని శత్రువులు కాదన్నారు. ఏ ఉద్యోగంలోనైనా సౌమ్యంగా, నిజాయితీగా వ్యవహరిస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని గుంటూరులో తన ఉద్యోగ విజయానికి అదే ప్రధాన కారణమన్నారు. ఇదే వేదికమీద డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు డైరెక్టర్ బి.ఉదయలక్ష్మిని కూడా సభ నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో నాగార్జున కల్చరల్ సెంటర్ ఫౌండర్ కె.ఎస్.ఆర్.ప్రసాదరావు తదితరులు ప్రసంగించారు. సంస్థ జాయింట్ సెక్రటరీ సూర్యనారాయణ వందన సమర్పణ చేసారు. ఈ సందర్భంగా నందకుమార్ పలు శాస్త్రీయ సంగీత కీర్తనలతో చేసిన వయొలిన్ కచేరీ సభలోని వారిని ఆనందపరచింది. తొలుత 'వరాలందుకో'...కీర్తనను సావేరి రాగం ఆదితాళంలోను, త్యాగరాజస్వామి కృతి 'బ్రోవభారమా...'ను బహుధారి రాగం ఆదితాళంను ప్రధానంగా త్యాగరాజ స్వామి కృతి 'నగుమోము..ను అభేరి రాగం ఆదితాళంలోను వీనుల విందుగా వినిపించారు. కచేరీకి పి. సతీష్‌కుమార్ మృదంగంతో చక్కగా సహకరించారు. నందకుమార్ కళా కౌశల్యాన్ని పలువురు ప్రసంగించారు.

## రామచంద్రపురంలో అన్నమయ్య జయంతి

18-5-2000న స్థానిక శ్రీ త్యాగరాజ సంగీత సభలో అన్నమయ్య జయంత్యుత్సవం జరిగింది. కాకినాడ శ్రీరామ సమాజం ఉచిత సంగీత పాఠశాలకు చెందిన విద్యార్థినులు, సోదరీమణులు ఎన్.లలితాసుబ్బలక్ష్మి, ఎన్.మృణాలిని, ఎన్.బాలాత్రిపుర సుందరి తమ శ్రావ్యమైన గాత్ర త్రయంతో అన్నమయ్య కీర్తనలకు జీవం పోసారు. విన్నపాలు వినవలె, ముద్దుగారే యశోద, నారాయణతే చేరి యశోదకు, అలమేలు మంగ నీ..లాంటి కీర్తనలు శాస్త్రీయ సంగీత సాంప్రదాయానికి అద్దం పట్టాయి. వీరికి వారి గురువు శ్రీ కె.వి. రాఘవాచార్యులు వాయులీనంపై సహకరించగ శ్రీ వారణాసి శ్రీనివాస్ మృదంగంపై అనుసరించారు.

## వేంకటేశ్వర సంగీత వాహినిలో వీణా నిక్వణం

యానాం, వేంకటేశ్వర సంగీత వాహినిలో 20-5-2000న శ్రీ ద్విభాష్యం నగేష్‌బాబు వీణావాదనం ఆద్యంతం జనరంజకంగా సాగింది. ఆనందభైరవిలో 'మరి వేరె గతిమాకు' మలయమారుతంలో 'మనసా ఎటులోర్తునే' మొదలగు కీర్తనలు ప్రధానంగా వాయించి కాఫీరాగంలో జావళి, సింధుభైరవిలో కృష్ణభజన్ లాంటి లలిత సంగీత ప్రక్రియలతో శ్రోతలను ఆకట్టుకున్నారు. శ్రీ కె. యోగీష్ మృదంగంపై, శ్రీ యస్.హనుమంతరావు ఘటంపై అనువైన సహకారమందించారు. ఈ కార్యక్రమానికి ముందు ప్రముఖ కవి పండితులు, ఆయుర్వేదాచార్య మధునాపంతుల సూరయ్య శాస్త్రిగారికి సన్మానం జరిగింది. సభా కార్యదర్శి శ్రీ టి.యస్.ఆర్. కీర్తి వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

## తిరుమలా ఆర్ట్స్ అకాడమీ, గుంటూరు మరియు శ్రీ వేంకటేశ్వర కల్చరల్ అసోసియేషన్‌వారి నృత్య పరంపరలు

4-4-2000న శ్రీశైలంలో అశేష ప్రేక్షకుల సమక్షమున నృత్య ప్రదర్శన జరిగినది. 5-4-2000న విక్రమ ఉగాది సందర్భమున గుంటూరు శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరములో శ్రీ ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్ట్ వారి అధ్వర్యమున కూచిపూడి నృత్య ప్రదర్శన కుమారి యం.వి.యస్. రశ్మి రంజని, కుమారి టి. శ్రీదేవి, కుమారి బి. జయలలిత, ప్రదర్శించారు. నట్టువాంగం దర్శకత్వం నాట్యాచార్య శ్రీమహంకాళి సూర్యనారాయణశర్మ శ్రీ శర్మగారిని సన్మానించారు.

15-5-2000న శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవముల సందర్భమున గుంటూరు బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో కూచిపూడి నృత్య ప్రదర్శన కుమారి యం. రశ్మి టి. శ్రీదేవి మౌనిక ప్రదర్శించారు.

21-5-2000 గుంటూరు శ్రీ వేంకటేశ్వర విజ్ఞానమందిరంలో తిరుమల ఆర్ట్స్ అకాడమీ 19వ వార్షికోత్సవ సందర్భమున శ్రీ జి.వి.యన్.బాబు అధ్యక్షతన ముఖ్య అతిధులుగా శ్రీ హీరాలాల్ సమరియా, ఐ.ఎ.యస్., జిల్లా కలెక్టర్ గుంటూరు శ్రీ యం.టి.క్రిష్ణబాబు, ఐ.ఏ.యస్., మున్సిపల్ కమీషనర్ గుంటూరు, శ్రీమతి బి. ఉదయలక్ష్మి ఐ.ఏ.యస్. ప్రాజెక్ట్ డైరెక్టర్, డి.అర్.డి.ఎ. గుంటూరు శ్రీ బి.వి. రమణకుమార్, అడిషనల్ సూపర్నెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ పి. రంగారావు ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్, దాసరి నారాయణరావు కల్చరల్ అసోసియేషన్ అకాడమీ, గుంటూరు పాల్గొన్నారు.

నృత్య కార్యక్రమములులో నారాయణతీర్థుల తరంగం, నాటకురంజి వర్ణం ఆధ్యాత్మ రామాయణ కీర్తన అన్నమాచార్య కీర్తనలు. ఫరజు తిల్లాన, శివతాండవం, మహిషాసుర మర్ధని మొదలైనవి ఎన్నో అంశములు చక్కగా ప్రదర్శించారు. యం.వి.యస్. రశ్మి, టి. శ్రీదేవి, పల్లవి సమరియా, జి. గాయత్రి, సహజ, ప్రత్యూష, భావ్య, రూప, అనూష, దీప్తి, రంజితాచౌదరి, సౌమ్య, శివతాండం యం.వి.యస్.

రవికుమార్, క్షేత్రయ్య పదం, వల్లరెబాబోయ్, జానపదం, బేబి శశిర, ఎస్.మౌనిక నర్తించారు. కార్యక్రమము ఎంతో కన్నుల పండువుగా ఉండి ప్రేక్షకులు మన్ననల నందుకున్నారు. గురువుగారైన నాట్యాచార్య శ్రీ మహంకాళి సూర్యనారాయణ శర్మను ఎ.యస్.పి. శ్రీ బి.వి. రమణకుమార్ దుశ్శాలువతో సన్మానించారు. కళాకారులకు జ్ఞాపికలను అందజేసారు. గాత్ర సహకారం శ్రీమతి టి. విజయలక్ష్మి మృదంగం టి. విజయ కుమార్ వయొలిన్, శ్రీ ఆర్. దినకర్ వేణువు శ్రీ ఆర్.ప్రేమ్‌కుమార్ డోలక్, తబలా శ్రీ బాలాజి మేకప్ శ్రీ సురభిబాబు, సహకరించారు. (బి.యస్.ఆర్.)

## శ్రీ ఘంటసాల సంగీత సంస్మరణ కళాపీఠం (మచిలీపట్టణం) వారి సంగీత సేవలు

"శివల సిస్టర్స్"కి ఘంటసాల "బాల గంధర్వ" పురస్కార్ - 2000

ముక్కుపచ్చలారని బాలబాలికలు గాత్ర సంగీత కళలో ప్రదర్శిస్తున్న ప్రతిభా విశేషాలని ప్రోత్సహించే నిమిత్తం సంకల్పించిన పై పురస్కారం ఈ సంవత్సరం లలిత సంగీతం పాడటంలో చక్కని ప్రతిభా వ్యుత్పత్తులు చూపిస్తోన్న శివల సిస్టర్స్ (విశాఖ పట్టణం) (శివల విజయదుర్గ, శివల విజయ శారద)కి బహూకరించడం జరిగింది. అంతర్జాతీయ బాలల దినం (1 జూన్) సందర్భంగా బహూకరించిన పై పురస్కారం పేరిట రూ.700/-ల నగదు మరియు అభినందన ఫలకం అందజేయబడినవి. గతంలో ఈ పురస్కారం చి.విన్నకోట రేవతి, హైద్రాబాద్ (1996), చి.అచంట అరుణ్ గంగాధర్, హైదరాబాద్ (1997), చి.గజ్జెల అపూర్వ, హైదరాబాద్ (1998), చి. అభిషేక్ రఘురామ్, మద్రాస్ (1999)లకు బహూకరించిన సమాచారం 'గానకళ' పాఠకులకు విదితమే.

యన్.వి.యస్.చలపతి, కరస్పాండెంట్

### "అన్నంబాబు మెరిట్ అవార్డు -2000 (వాద్యసంగీతం)"

గాత్ర సంగీత విద్యలో మాదిరిగానే, వాద్య సంగీత విద్యలో కూడా ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థినీ విద్యార్థులని యితోధికంగా ప్రోత్సాహపరిచే సత్ సంకల్పంతో ప్రతి సంవత్సరం పై మెరిట్ అవార్డుని అందిస్తూ వస్తున్న విషయం గానకళ చదువరులకు విదితమే. ఈ వర్తమాన సంవత్సరంలో శ్రీ వెంకటేశ్వరా సంగీత మరియు నృత్య కళాశాల (తిరుపతి) విద్యార్థులైన ఈ దిగువ వారికి చెరొక రూ. 500/-ల నగదు అవార్డు అందించడం జరిగింది.

1. బి. చంద్రమౌళిరెడ్డి.. బి. మ్యూజిక్ (3వ సంవత్సరం - ఫ్లూట్)
2. జి. చాముండేశ్వరి.. బి. మ్యూజిక్ (3వ సంవత్సరం - వీణ)

### "ఘంటసాల - బాలసుబ్రహ్మణ్యం సంగీత ప్రస్తుతి - 2000"

లలిత కోమల మనోజ్ఞమైన తెలుగుపాటకు నిర్వచనంగా నిలచిన తన ముందుతరం గాయకుడు శ్రీ ఘంటసాల పట్ల భక్తి కృతజ్ఞతలకు ప్రతీకగా ఆ గంధర్వ గాయకుని నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఆంధ్రుల రాజధానీ నగరంలో ప్రతిష్ఠించారు శ్రీ ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం. తన జీవిత చరమాంకంలో జరిపిన ఏకైక విదేశీ సంగీత పర్యటన సందర్భంగా తన తరువాతి తరం నేపథ్య గాయకుడిగా బాల సుబ్రహ్మణ్యం నిలదొక్కుకుంటాడని తన భావాన్ని స్పష్టంగా ప్రకటించారు శ్రీ ఘంటసాల. ఆనాటి ఆ సజీవ వాక్కులు ఈ నాటికీ ప్రవాస భారతీయుల టేపుల్లో భద్రంగా రికార్డు చేయబడి వున్నాయి. ఈ విశేషాన్ని, తన చెవులారా విని పులకించిన బాల సుబ్రహ్మణ్యమే పలుసందర్భాల్లో చెప్పుకున్నారు. రెండు తరాల నేపథ్యగాన బంధానికి ఒక నివాళిగా పై గాయకులిద్దరి పేరిట ఒక సంగీత ప్రస్తుతి అవార్డుని సంకల్పించి ఈ సంవత్సరం ప్రారంభించడం జరిగింది.

సంగీతాన్ని గురించి ఏమీ ఎరుగని సామాన్య జనుడిలో సైతం ఆసక్తికి బీజం వేస్తూ, ఆ విశిష్ట గానకళ పట్ల మరింత అవగాహనని అభిరుచిని పెంపొందించే తీరున సరళమైన భాషలో యిటీవలి కాలంలో వెలువడిన గ్రంథం "సంగీత విద్యా ప్రకాశిక" స్వయంగా గాత్ర సంగీత కళాకారులైన గ్రంథ రచయిత శ్రీ ఆకొండి శ్రీనివాసరాజారావు (కాకినాడ) తాను వుద్దేశించిన ప్రయోజనాన్ని సాధించడంలో కనపరచిన కృషిని మెచ్చుతూ, తొలిసారి వారికి ఈ అవార్డుని బహూకరించడం జరిగింది. ప్రతిపాదిత ఈ అవార్డు కింద వారికి రూ. 1, 116/-ల నగదు, శాలువా, అభినందన ఫలకం బహూకరించడం జరిగింది. సంస్థ గౌరవాధ్యక్షురాలు శ్రీమతి ఘంటసాల సావిత్రి (మద్రాస్ ఈ అవార్డుని సమర్పించారని తెలియజేయడానికి ఆనందిస్తున్నాము.

ఎన్.వి.ఎస్. చలపతిరావు
కరస్పాండెంట్

## శ్రీ త్యాగరాజ గానసభ, తాడేపల్లిగూడెం

వారి ఆధ్వర్యంలో 26.4.2000 నుండి 30.4.2000 వరకు త్యాగరాజ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. 26న శ్రీ అమ్మన మంచి వెంకటేశ్వర్లు గాత్ర కచేరి శ్రీ అమ్మనమంచి సతష్ కాషియో కచేరీలు రంజకంగా జరిగాయి. శ్రీ తిరుపతి గోపాలకృష్ణ, శ్రీ ఎన్.ఎస్. కళ్యాణ రామన్, శ్రీ ఎస్. హనుమంతరావు, (ఘటం) సహకారాలు.

27న శ్రీ తిరుపతి గోపాలకృష్ణ గాత్ర కచేరీ జరిగింది. శ్రీ వీరా ప్రసాద్, శ్రీ కె. రమేష్, శ్రీ మారుతీ రఘురాం (ఘటం) అనంతరం శ్రీ ధూళిపాళ శివరామకృష్ణ శర్మ హరికథా గానం శ్రీ సాయిబాబా, శ్రీ విద్యాసాగర్ సహకారము.

28న కుమారి కె. లలిత గాత్ర కచేరీ సాంప్రదాయ బద్ధంగా రంజకంగా జరిగింది. శ్రీమతి దుర్గాభవాని, శ్రీ యం.యల్.ఎన్.రాజు, శ్రీ హనుమంతరావు సహకారములు.

29న శ్రీ ఎన్.విజయశివ చెన్నై గాత్ర కచేరీ అద్యంతం రసభరితంగా సాగింది. వారి గురువు శ్రీ డి.కె. జయరామన్ గారి బాణీతో చాలా రంజకంగా గానం చేశారు. శ్రీ పాలపర్తి నాగేశ్వర రావు వైలన్‌పైన, శ్రీ ఎన్.ఎస్. కళ్యాణ రామన్, మృదంగంపైన చాలా సమర్థవంతంగా సహకరించారు.

30న వుత్సవ ముగింపు నభ శ్రీ చలంచర్ల శ్రీనివాసరావు (గౌరవాధ్యక్షులు) అధ్యక్షతన జరిగింది. శ్రీ ఎర్రానారాయణ స్వామి (ఎమ్మెల్యే) ముఖ్య అతిధిగా విచ్చేసి, సభకు తమ సహకారం

సంచాలకురాలు శ్రీమతి యార్లగడ్డ శైలజ సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీ అయ్యగారి శ్యామసుందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కుమారి వి.రుక్మిణి అతిథులకు స్వాగతం పలుకగా, కుమారి మల్లాది స్వాతి శ్రావ్యంగా ప్రార్ధనా గీతాన్ని ఆలపించారు. సంస్థ కార్యదర్శి శ్రీ మోదుమూడి సుధాకర్ కార్యదర్శి నివేదికను సమర్పించారు.

అనంతరం శ్రీ శ్యామశాస్త్రివారి అయిదు కీర్తనలను శ్రీ సుధాకర్ బృందం, బృందగానం చేసి శ్రోతల మన్ననలు పొందారు. ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీ పెమ్మరాజు సూర్యారావు 'శ్రీ శ్యామశాస్త్రి కృతి విశిష్టత' అనే అంశంపై చక్కని సోదాహరణ ప్రసంగం చేసారు.

మొదటిరోజు శ్యామశాస్త్రి ఆరాధనలో భాగంగా చివరి కార్యక్రమం ప్రముఖ యువ సంగీత కళాకారులు శ్రీ సి.వి.పి. శాస్త్రి గాత్ర కచేరీ శ్రోతల మన్ననలు పొందింది. వీరికి శ్రీ పాలపర్తి నాగేశ్వరరావు వయొలిన్, శ్రీ పి.ఎస్. ఫల్గుణ్ మృదంగంపైన చక్కని వాద్య సహకారం అందించారు. శ్రీ శాస్త్రి తమ గానంలో ప్రత్యేకించి శ్యామశాస్త్రి కీర్తనలు చక్కగా గానం చేసారు. కల్యాణిలో తల్లీ నిను నెరనమ్మినాను. పున్నాగవరాళిలో కనకశైల విహారిలో, గౌళిపంతులలో తరుణమిదమ్మ, ఆనందభైరవిలో జో జగదంబ ప్రధానాంశంగా సావేరి రాగాలాపన, స్వరకల్పనలలో శంకరి శంకురు కీర్తనలు శ్రావ్యంగా తనదైన శైలిలో గానం చేసి శ్రోతల కరతాళధ్వనులు అందుకున్నారు.

రెండవరోజు (త్యాగరాజు స్వామి ఆరాధన) కార్యక్రమం స్వామివారి పంచరత్న బృందగానంతో ప్రారంభం అయింది. అనంతరం "శ్రీత్యాగరాజ స్వామి కృతి విశిష్టత" అనే అంశంపై శ్రీ గాయక సార్వభౌమ సంగీత పరిషత్ అధ్యక్షులు శ్రీ టి.యస్.రామచంద్రరావు చక్కని సోదాహరణ ప్రసంగం చేసారు. కార్యక్రమంలో చివరిగా ఒంగోలుకు చెందిన కుమారి పచ్చవ అపర్ణ గాత్రకచేరీ శ్రోతలను అలరించింది. ఈమెకు గుంటూరుకు చెందిన యువకళాకారుడు శ్రీ ఆర్.దినకర్, వయొలిన్, శ్రీ ఎన్.కిరణ్ కుమార్ మృదంగంపై చక్కని వాద్య సహకారం అందించారు.

వీరి కచేరీలో మారవైరి (నాసికా భూషణి, ప్రక్కల నిలబడి (ఖరహర ప్రియ) సింహేంద్రమధ్యమం (ఆదితాళం ఖండగతి)లో రాగం తానం పల్లవి మొదలగు అంశాలు చోటు చేసుకుని కరతాళ ధ్వనులు అందుకున్నాయి.

మూడవరోజు (ముత్తుస్వామి దీక్షితుల ఆరాధన) కార్యక్రమం దీక్షితార్ కృతుల బృందగానంతో ప్రారంభం అయింది. దీక్షితుల కృతి విశిష్టత అనే అంశంపై ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీ నిరాఘాటం రామకృష్ణశాస్త్రి ప్రసంగించారు. ఈరోజు కార్యక్రమ విశిష్టత "వాయులీన విద్యాభూషణ" శ్రీ నిరాఘాటం రామకృష్ణ శాస్త్రి, రేపల్లె సన్మానం. సంస్థ పక్షాన శ్రీ టి.యస్. రామచంద్రరావు శ్రీ శాస్త్రిగారిని ఘనంగా సన్మానించారు.

అనంతరం ఆకాశవాణి విశాఖపట్నం నిలయ కళాకారులు శ్రీ బి.శంకర్ ప్రకాష్ వీణావాదన కచేరీ శ్రోతలకు వీనుల విందు చేసింది. వీరికి ఆకాశవాణి విశాఖ నిలయ కళాకారులు శ్రీ ఎన్.సి. మాధవ్ వయొలిన్, ఆకాశవాణి విజయవాడ నిలయ కళాకారులు శ్రీ పి.సతీష్‌కుమార్ మృదంగంపై దీటైన వాద్య సహకారం అందించారు. వీరి వాదనంలో అఖిలాండేశ్వరి (ద్విజావంతి), ప్రధానాంశం అమృతవర్షిణిలో ఖండజాతి త్రిపుటతాళంలో రాగం తానం పల్లవి మొదలగు అంశాలు వీనుల విందుగా చోటుచేసుకుని సంగీతజ్ఞుల మన్ననలు, కరతాళ ధ్వనులు అందుకున్నాయి. ఈ మూడురోజుల సంగీత త్రిమూర్తుల ఉత్సవంలో ప్రతీరోజు నిర్వహించబడిన బృందగానాలు శ్రీ మోదుమూడి సుధాకర్ నిర్వహణలో సాగాయి. ఈ బృందగానాలలో శ్రీ మోదుమూడి సుధాకర్, శ్రీమతి అంజనా సుధాకర్, శ్రీమతి జయరాం, శ్రీయు.వి.మోహనవంశీ, కుమారీలు రుక్మిణి, మీనాక్షి, స్వాతి, రాజరాజేశ్వరి కీర్తనలు గానం చేయగా, శ్రీ కె.శ్రీనివాస్ వయొలిన్, శ్రీ ఎస్.కిరణ్ కుమార్ మృదంగంపైన చక్కని వాద్య సహకారం అందించారు. ఈ మూడురోజుల బృందగానాలు కార్యక్రమంలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయి.

ఇలా సంగీత ప్రియులకు వీనుల విందుగా స్వర నీరాజనంగా సంగీత త్రిమూర్తుల ఆరాధనగా స్వరఝరి 12వ వార్షికోత్సవం దిగ్విజయంగా ముగిసింది.

TKLN

## అలరించిన హైదరాబాద్ సోదరుల గానం

చక్కని సంగీత కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ కృషి చేస్తున్న సంస్థ స్వరఝరి నెలవారీ కార్యక్రమాలలో భాగంగా ది. 30-4-2000 తేది సాయంత్రం శ్రీ సీతారామ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రముఖ సంగీత విద్వాంసులు హైదరాబాద్ సోదరులుగా ప్రఖ్యాతి పొందిన శ్రీ డి.శేషాచారి, శ్రీ రాఘవాచారి సోదరుల యుగళగానం శ్రోతలను, సంగీత ప్రియులను ఎంతగానో అలరించి కరతాళధ్వనులు అందుకుంది. వీరికి ప్రముఖ వాయులీన విద్వాంసులు శ్రీ పాలపర్తి నాగేశ్వరరావు వయొలిన్, ఆకాశవాణి నిలయ కళాకారుడు శ్రీ మహాదేవు లక్ష్మీనారాయణరాజు మృదంగం, గుంటూరు సంగీత కళాశాల అధ్యాపకులు శ్రీ ఎమ్.హరిబాబు ఘటంపైన దీటైన వాద్య సహకారం అందించి కచేరి రక్తిని ద్విగుణీకృతం చేసారు.

దేశ విదేశాలలో అనేక యుగళ గానకచేరీలు చేస్తూ ఎంతో ప్రఖ్యాతి వహించిన హైదరాబాద్ సోదరులు తమ గానంలో రఘువర నిన్ను (పంతువరాళి) ప్రధానాంశంగా చక్కని రాగాలాపన, స్వరకల్పనతో తోడిరాగంలో దాశరథి నీ ఋణముతీర్ప మొ॥అంశాలు శ్రవణ శుభంగా రసవత్తరంగా గానం చేసి కరతాళధ్వనులు అందుకున్నారు. యుగళ గానానికి అవసరమైన అన్ని హంగులు సంతరించుకుని చక్కని మనోధర్మంతో ప్రతీ అంశం తమదైన శైలిలో గానం చేసి సంగీతజ్ఞులను మన్ననలు అందుకున్న హైదరాబాద్ సోదరులు, ఇటువంటి సంగీత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విజయవాడ సంగీత ప్రియులకు విందుచేసిన స్వరఝరి కార్యకర్తలు అందరూ అభినందనీయులు.

TKLN

## రాగసుధ రాజమండ్రి వారి 13వ వార్షిక సంగీతోత్సవం

10-7-2000 నుండి 16-7-2000 వరకు శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో జరుగనున్నవి. ఇందు వరుసగా శ్రీ గురువిల్లి అప్పన్న, శాంతారాంల నాదస్వర యుగళం, శ్రీమతి సరస్వతి విద్యార్థి గానం, శ్రీ కోటపల్లి ప్రకాశరావు గాత్రం, మల్లాది సోదరులు శ్రీ శ్రీరామ ప్రసాద్, శ్రీ రవికుమార్ గాత్ర యుగళం, లాల్గుడి శ్రీ జి.జె.ఆర్.కృష్ణన్, శ్రీమతి విజయలక్ష్మి వయోలిన్ యుగళం, శ్రీమతి అనూరాధ సురేష్ కృష్ణమూర్తి గానం, శ్రీ ఒ.ఎస్. త్యాగరాజన్ గాత్ర కచేరీ ఏర్పాటు చేసారు.

## శ్రీ త్యాగరాజ గానసభ, పాలకొల్లు వారి రజతోత్సవాలు

4-6-2000న పాలకొల్లు శ్రీ త్యాగరాజ గానసభ వారి రజతోత్సవాలు రసవత్తరంగా ప్రారంభమయ్యాయి. శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలోని త్యాగరాజ స్వామి విగ్రహం నుంచి శ్రీ త్యాగరాజ స్వామి వారి చిత్ర పటంతో ఎ.ఐ.ఆర్. విద్వాంసులు షేక్‌లాల్‌సాహేబు బృందం వారి నాదస్వర మేళంతో ఊరేగింపు జరిగింది. ఊరేగింపులో అధ్యక్షులు శ్రీ ఈరంకి సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు బి.వి. రాధారమణ గుప్త, శ్రీ అద్దేపల్లి సూర్యరామ చంద్రరావు, బంగారు రాఘవేంద్ర ఆర్యా, ద్వీపాల దక్షిణామూర్తి, ఈరంకి రామకృష్ణ, అమిరపు సాంబమూర్తి, గంటి వెంకట్రావు ప్రభృతులు పాల్గొన్నారు. పట్టణ ప్రజలెంతో ఉత్సుకతతో తిలకించారు. అనంతరం సభావేదికపై జరిగిన నాదస్వర కచేరీ స్వరయుక్తంగా వీనుల విందుగా సాగింది. తదుపరి రజతోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. శ్రీమతి డా॥ఉమా శర్మ జ్యోతి ప్రజ్వలన చేయగా ఈరంకి సూర్యనారాయణ గారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీమతి జ్యోతి శ్రీదేవి ప్రార్థన చేయగా శ్రీ ద్వీపాల దక్షిణామూర్తి 25 సంవత్సరాల సభ చరిత్ర వినిపించారు. ముఖ్య అతిధిగా ప్రముఖ ఆడిటర్ శ్రీ కె.జి.కె. మూర్తి (గోపీ) పాల్గొన్నారు. డాక్టర్ సి.హెచ్. సత్యనారాయణ మూర్తి రజతోత్సవ సంచిక "శృతి రవళి"ని ఆవిష్కరించారు. ఈ సంచిక సంపాదకులు శ్రీ బి.వి. రాధా రమణ గుప్త ప్రత్యేక సంచిక ఆవిర్భావ కృషిని వివరించారు.

అనంతరం "గానకళ" సంపాదకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంగీత సభల సంఘాధ్యక్షులు మునుగంటి శ్రీరామమూర్తి గారిని దుశ్శాలువ, మెమొంటో, సన్మాన పత్రంతో ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమాన్ని ఉపాధ్యక్షులు శ్రీ అద్దేపల్లి సూర్య రామచంద్రరావు నిర్వహించారు. తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్రంలో సంగీత సభల సేవలను, ప్రత్యేకంగా పాలకొల్లు సభవారి అవిరళ కృషిని ఘనంగా ప్రశంసించారు.

తదుపరి మధురగాయని కురవ లలిత గాత్ర కచేరీ కర్ణ పేయంగాను హృద్యంగాను సాగింది. వీరికి శ్రీమతి బి.వి.దుర్గా భవాని వయోలిన్‌పైన, శ్రీ ఎన్.ఎస్. కల్యాణ రామన్ మృదంగంపైన సహకరించారు. తోడి రాగంలో పాడిన కద్దను వారికి కీర్తన, లాల్గుడి వారి తిల్లానా మృదు మధురంగా సాగాయి.

5-6-2000 కార్యక్రమాలు శ్రీమతి తనికెళ్ళ చంద్రభాను గాత్ర కచేరీతో ప్రారంభమయాయి. ఈమెకు సర్వశ్రీ టి.వి. సుబ్బరాయ శాస్త్రి వయోలిన్‌పైన శ్రీయల్లా మాణిక్యాల రావు మృదంగంపైన సహకరించారు. నళిన కాంతి రాగంలో "మనవి ఆలకించరాదటే", హిందోళ రాగంలో "సామజ వరగమన" కీర్తనలు శ్రావ్యంగా సాగి శ్రోతల మన్ననలందుకున్నాయి.

అనంతరం సభ మాజీ కార్యదర్శి ఎస్.ఎస్.వి.ఆర్. దీక్షితులుగారికి అభినందన సత్కారం జరిగింది. కార్యక్రమాన్ని కార్యదర్శి శ్రీ ద్వీపాల దక్షిణామూర్తి నిర్వహించారు.

తరువాత ప్రఖ్యాతవైణిక విద్వాంసులు అయ్యగారి శ్యామసుందర్, ఆయన సతీమణి జయలక్ష్మి గారి వీణా యుగళం జరిగింది. వీరికి శ్రీ కె. సద్గురు చరణ్ మృదంగంపైన, మారుతి రఘురాం ఘటంపైన చక్కగా సహకరించారు. వీణా యుగళం నాదయోగంగా సాగి శ్రోతలను మైమరపించింది. మార్దంగికులు శ్రీ సద్గురు చరణ్ వాయించిన తన్యావర్తనం రసజ్ఞులను అలరించింది. రజతోత్సవ 6వ తేదీ కార్యక్రమం ఎమ్.ఎన్.వి. సాంబశివ రావు బృందం వారి అన్నమయ్య సంకీర్తనలతో ప్రారంభమయింది. ఇందు పాడిన గాయనీ గాయకులు శ్రీ సాంబశివరావు, సి. శిరీష, బి. రాజిత, యస్. లక్ష్మికుమారి బి. శ్రావ్య.

అనంతరం స్థానిక సంగీత విద్వాంసులు చిటికెల అచ్చయ్య గారిని సభ వారు ఆయన శిష్య బృందం ఘనంగా సత్కరించారు.

తదుపరి ప్రఖ్యాత గాయని కుమారి డి. వర్ధని గాత్ర కచేరీ జరిగింది. వీరికి సర్వశ్రీ పాలపర్తి నాగేశ్వర రావు గారు వయోలిన్‌పైన, పి. సుబ్బరాయ ఫల్గుణి మృదంగంపైన చక్కగా సహకరించారు. ఎస్. హనుమంతరావు ఘటంపై సహకరించారు. ఈమె బిందుమాలిని రాగంలో ఎంత ముద్దో అనే త్యాగరాజ కీర్తనతో ప్రారంభించి సాగించిన కీర్తనలన్నీ కదం త్రొక్కినట్లు సాగాయి. కాంభోజ రాగంలో పాడిన ఓ రంగశాయి కీర్తన గాయని ప్రతిభను చాటింది.

రజతోత్సవాల 4వ రోజు కార్యక్రమం 7వ తేదీని శ్రీ అమ్మన మంచి సతీష్ కేషియో కచేరీతో ప్రారంభమయింది. కచేరీ మొత్తం శ్రోతలను ఆనంద డోలికలలో ముంచెత్తింది. ఈయనకు శ్రీ జి.వి.యస్. సుబ్రహ్మణ్యం వయోలిన్‌పైన ఎస్. హనుమంతరావు ఘటంపైన సహకరించారు. అనంతరం తెలుగు విశ్వ విద్యాలయంలో సంగీతంలో ప్రొఫెసర్ శ్రీమతి ఎస్.టి.ఎన్. నీలాచంద్రశేఖర్ గారి గాత్ర కచేరీ జరిగింది. ఆమె పాడిన తీరు, ప్రదర్శించిన నేర్పు వర్ణనాతీతం. ఈమె పాడిన ఖండనడఖండ జాతి త్రిపుట తాళంలోని పల్లవి విశేషంగా ఆకట్టుకుంది. ఆమె పాటలన్నీ తన్మయత్వంతో నాదంతో లీనమై

సాగిన భాష అనిపించుకున్నాయి. ఈమెకు శ్రీ పాలపర్తి నాగేశ్వర రావు, శ్రీ పి. సతీష్‌కుమార్, వయోలిన్ మృదంగంలతో సహకరించారు. సతీష్‌కుమార్ మృదంగంపై వాయించిన తన్యావర్తన చాలా అద్భుతంగా సాగి అందరి మన్ననలందుకుంది.

రజతోత్సవాలు 5వ రోజు అనగా 8వ తేదీని సభ సర్వసభ్య సమావేశంతో ప్రారంభమయ్యాయి. గత సంవత్సరం వార్షిక నివేదిక, ఆదాయ వ్యయాల ఆమోదించిన పిమ్మట రజతోత్సవాల సమీక్ష జరిగింది. వచ్చే 2 సంవత్సరాలకు నూతన కార్యవర్గం ఎన్నుకోబడి, సభలో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి దానికి శ్రీమతి ఈరంకి మాలతి గారిని కన్వీనరుగా ఎన్నుకున్నారు.

అనంతరం పూర్వ కార్యదర్శి వక్కలంక గోపాలకృష్ణ గారికి అభినందన సత్కారం జరిగింది. తదుపరి విశాఖపట్నం కూచిపూడి కళాక్షేత్రం వారి కూచిపూడి నృత్య విభావరి చక్కగా సాగింది. నర్తకీమణుల అభినయం అహూతులను అకట్టుకుంది.

రజతోత్సవాల 6వ రోజు కార్యక్రమం ప్రముఖ సంగీత విద్వాంసులు ఆల్ ఇండియా రేడియో గాయకులు పెమ్మరాజు సూర్యారావు గారి సన్మానంతో ఆరంభమయింది. ఈ సందర్భంగా జరిగిన సన్మాన సభకు ఈరంకి సూర్యనారాయణ గారు అధ్యక్షత వహించారు. సూర్యారావు గారిని శ్రీమతి కె. అచ్యుతానంద జ్యోతి పరిచయం చేశారు. సన్మాన కార్యక్రమాన్ని శ్రీ బొండాడ వెంకట రాధారమణ గుప్త నిర్వహించారు. కార్యక్రమాన్ని శ్రీ జి.వి.యస్.సుబ్రహ్మణ్యం వ్యాఖ్యాతగా నడిపించారు. సూర్యారావు గారిని దుశ్శాలువ, సన్మాన పత్రం మెమొంటోలతో సత్కరించారు. సూర్యారావు గారికి సప్తస్వర సామ్రాజ్య చక్రవర్తి అను బిరుద ప్రదానం చేశారు.

అనంతరం సూర్యారావు గారి గాత్ర కచేరీ భక్తిరస ప్రధానంగా హుందాగా హృద్యంగా సాగింది. వీరికి శ్రీమతి వి.కృష్ణవేని వయోలిన్‌పైన శ్రీ కె. యోగీష్ మృదంగంపైన శ్రీ కె. రమేష్ కంజిరాపైన సహకరించారు. 10వ తేదీ కార్యక్రమాలు ఉదయం 9 గంటలకు రాష్ట్రస్థాయి సంగీత పోటీల సందర్భంగా ముందుగా స్థానిక విద్వాంసులు పోటీ దారులతో త్యాగరాజ పంచరత్న గీతాలాపన జరిగింది. ఇందులో సర్వశ్రీ మంచిరాజు సత్యనారాయణ, ఈరంకి రామకృష్ణ, జి.వి.యస్. సుబ్రహ్మణ్యం, శిరీష, అచ్యుతానందజ్యోతి, రాజిత తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంగీత పోటీలు వివిధ విభాగాలలో సాయంత్రం 7 గంటల వరకు జరిగాయి.

7-30 గంటలకు ఈ సభకు అధ్యక్షులుగా 25 సంవత్సరాల నుంచి పని చేస్తూ సభను ప్రగతి పథంలో నడుపుతున్న ఈరంకి సూర్యనారాయణ గారిని ఘనంగా సన్మానించి కనకాభిషేకం చేసి "సంగీత సేవారత్న" బిరుదు ప్రదానం చేశారు. సన్మాన సభకు నర్సాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ శ్రీ కొప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షత వహించగా పాలకొల్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ శ్రీ శిడగం పాపారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ కడిమెళ్ళ వర ప్రసాద శతావధాని ముఖ్య వక్తగా మాట్లాడుతూ సూర్యనారాయణగారు సంగీత సరస్వతికి చేసే సేవను ఘనంగా ప్రస్తుతించారు. సంగీత సాహిత్యాలు మానవ జాతి అభ్యున్నతికెంతో అవసరమని చెప్పారు. పలువురుగ్రామస్థులు సూర్యనారాయణ గారిని దుశ్శాలువలు, నూతన వస్త్రాలు, పూల దండలతో ముంచెత్తారు. తనకు జరిగిన సన్మానం సంగీత సరస్వతికి జరిగినదని, సంగీతం ఆడవారు మగవారు అందరూ నేర్చుకోవాలని శరీరంలో సంగీతం ఒక భాగమని చెప్పి తనకు జరిగిన సన్మానానికి సూర్యనారాయణ గారు కృతజ్ఞత తెలిపారు. అనంతరం పాలక వర్గ సభ్యులైన అద్దేపల్లి సూర్యరామచంద్ర రావు, బి.వి. రాధారమణ గుప్త ద్వీపాల దక్షిణామూర్తి, జి.వి.యస్.సుబ్రహ్మణ్యం, బంగారు రాఘవేంద్ర ఆర్య, చక్రావధానుల ధవేజీగార్లను ఉచిత రీతిని సత్కరించారు.

## సంగీత పోటీల విజేతలు

పాలకొల్లు శ్రీ త్యాగరాజ గాన సభ వారు 10.6.2000న నిర్వహించిన రాష్ట్రస్థాయి సంగీత పోటీలలో 64 మంది పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ శ్రీమతి బంగారు ఉషారాణి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసారు.

గాత్రం సీనియర్లు 1. రుద్రభట్ల వెంకట నాగమయూరి, గుంటూరు. 2. వి. అనూరాధ, తేతలి, 3. చల్లగుళ్ళ బాల, భీమవరం.

వేణువు సీనియర్లు 1. ఐ. ఏసురాజు, మార్టేరు, 2. కొర్లపాటి శశిధర్, భీమవరం.

గిటార్ సీనియర్లు 2. బి. రాజేశ్, పాలకొల్లు.

వీణ, సీనియర్లు యమ్.పి.యల్. సూర్యనారాయణమ్మ, స్పెషల్ ప్రైజు

లలిత శాస్త్రీయం సీనియర్లు 1. ఆర్.వి.యస్. రాగమయూరి, గుంటూరు, 2. సరస్వతి సిస్టర్సు, పాలకొల్లు. 3. బి. రాజిత కన్సొలేషన్ : వి.యస్.యన్. మూర్తి, పాలకొల్లు

గాత్రం, జూనియర్లు 1. కె. సింధూరి, కాకినాడ, 2. కొత్తపల్లి శార్వాణి, విశాఖపట్నం, 3. వి. కృష్ణభావన, ఏలూరు.

కాషియో, జూనియర్లు 1. కారుమూరి అభిషేక్, పాలకొల్లు, 2. అత్యం బిందు, పాలకొల్లు, 3. చక్కా సువర్ణపూజిత, పాలకొల్లు.

వీణ, జూనియర్లు 1. కె. సింధూరి, కాకినాడ, 2. ఎ. కృష్ణభావన, ఏలూరు

వేణువు, జూనియర్లు స్పెషల్ ప్రైజ్ : అల్లూరి వంశీకృష్ణ, భీమవరం

లలిత శాస్త్రీయం జూనియర్లు 1. కె.సింధూరి, కాకినాడ, 2. సి.హెచ్. కాశ్యపి. నర్సాపురం, 3. బి. శ్రావ్య, పాలకొల్లు. కన్సొలేషన్ : ఇ. నరేశ్, మార్టేరు. డిటో : పి. అనుబంధ్, భీమవరం.

పై పోటీలకు జడ్జిలుగా సర్వశ్రీ మంచిరాజు సత్యనారాయణ, జి.వి.యస్. సుబ్రహ్మణ్యం, ఈరంకి రామకృష్ణ వ్యవహరించారు.

-గానకళ ప్రత్యేక విలేఖరి

## రామేశ్వర క్షేత్రములో శ్రీకృష్ణలీలా తరంగ గాన సప్తాహము

హైదరాబాద్ కొత్తనల్లకుంట వాస్తవ్యులు శ్రీ శనగవరపు సీతారామాంజనేయ శాస్త్రిగారు, రామేశ్వరము (తమిళనాడు)లో 28-5-2000 నుండి 7-6-2000 వరకు మహా రుద్రయాగము వైభవముగా

నిర్వహించిరి. సుమారు 30 మంది వేద పండితులు, ఋత్విక్కులు పాల్గొని, హోమ, అభిషేక, అనుష్ఠాన, వేద పఠనాది కార్యక్రమములు నిర్వహించిరి. సుమారు వందమందికి పైగా భక్తులు, ఈ కార్యక్రమములు తిలకించుటకు, పలు ప్రాంతముల నుండి విచ్చేసిరి.

ఈ సందర్భముగా శ్రీరామగానసభ కార్యదర్శి, కొణికి సత్యనారాయణరావు, శ్రీనారాయణ తీర్థయతీంద్ర స్వామి విరచిత శ్రీకృష్ణ లీలా తరంగిణి, (సంగీత కావ్యము) గాన సహిత ప్రవచనములు గావించి శ్రోతల నలరింప జేసిరి. అందలి శ్లోకములు తరంగములు, భాగవత పద్యములు, శ్రీకృష్ణ కర్ణామృత శ్లోకములు సందర్భానుసారముగా, ఉటంకించి, కార్యక్రమము విజయవంతము చేసిరి. శ్రీమతి కె.ఎస్.ఎల్. సరోజిని గాత్ర సహకారము చేసిరి. చివరి రోజున రుక్మిణీ కళ్యాణముగానము చేయగా, శ్రీ సత్యనారాయణ రావు దంపతులను నూతన వస్త్రములతో పుష్పమాలలతో కార్య నిర్వాహకులు, సత్కరించిరి. దీనితో వీరు ప్రారంభించిన శ్రీకృష్ణ లీలా తరంగ గాన సప్తాహములు 38 పూర్తియైనవి.

### విశాఖ మ్యూజిక్ అకాడమీ నూతన కార్యవర్గం

28-5-2000న 31వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయిన కార్యవర్గం పోషకులు శ్రీ హెచ్.కె. పాధీ మరియు శ్రీ ఎం. రాజగోపాల్, అధ్యక్షులు-ప్రొ॥ఎ. రామలింగశాస్త్రి, ఉపాధ్యక్షులు శ్రీ కె.రత్నారావు మరియు శ్రీ ఎ.ఆర్. రావు- కార్యదర్శి శ్రీ ఎం.ఎస్. శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు శ్రీ పాదవెంకన్న మరియు శ్రీ ఎస్. రామచంద్రన్, కోశాధికారి శ్రీ పి. రామారావు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు

### విశాఖ మ్యూజిక్ అకాడమీ వారి సంగీత నాట్య మిని ఫెస్టివల్

ఆంధ్ర విశ్వ విద్యాలయం కల్చరల్ ఫోరం సహకారంతో 22-6-2000 నుండి 25-6-2000 వరకు (4 రోజులు) విశ్వ విద్యాలయ అంబేద్కర్ అసెంబ్లి హాలులో ఏర్పాటు చేసారు. శ్రీమతి ఆర్.మీరా (వీణ) శ్రీమతి ఎం. శశిరాణి (గాత్రం), శ్రీ ఎస్.ఎల్. గణపతి (వయొలిన్ సోలో), భమిడిపాటి సోదరీమణులు శ్రీమతులు కరుణ, మాధవి గాత్ర యుగళం, శ్రీ పి.వి.ఎస్.ఎస్. రామచంద్ర ప్రసాద్ (వీణ) శ్రీ ద్వారంత్యాగరాజు (గాత్రం) మరియు కుమారి మౌనిక, కుమారి అంజనా మోహన్ భరత నాట్య ప్రదర్శన నట్టువాంగం శ్రీ అవసరాల రుక్మాజీరావు, (ప్రిన్సిపాల్, నృత్యకళాభారతి, భారతీయ విద్యాకేంద్రం, విశాఖ). యువ కళాకారులను ప్రోత్సహించాలనే ఆశయంతో విశాఖ మ్యూజిక్ అకాడమీ వారు యిటీవల కొన్నేళ్ళుగా 'మిని ఫెస్టివల్' గానామకరణం చేసి యీ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

### సద్గురు సంగీతసభ, రాజమండ్రి

వారి నెలవారీ కార్యక్రమం 9-5-2000 శ్రీ త్యాగరాజ స్వామి వారి 233వ జయంతి కార్యక్రమము కొటిపల్లి ప్రకాశరావు గారి ఆధ్వర్యంలో నిర్వహించిరి. కార్యక్రమము ఉదయం 8-30 గంటలకు డా॥ డి. సత్యనారాయణ గారి (సూపరింటెండెంట్ ఆఫ్ గవర్నమెంట్ హస్పిటల్) జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించబడినది. శ్రీమతి వై. విజయలక్ష్మి వై.వి. రత్నమాల, శ్రీమతి ఎ. సునీత, శ్రీమతి ఎమ్. సంధ్యావళి, కుమారి ఎస్. మీనాకుమారి, కుమారి వి.ఎల్. సుభద్రాదేవి త్యాగరాజ పంచరత్న కీర్తనలు గానం చేసినారు. అనంతరం స్థానిక సంగీత విద్వాంసులు మరియు కాకినాడ నుండి వచ్చిన శ్రీమతి ఎమ్. విజయకుమారి కుమారిలు శ్రీరంగ నాయకి, సంగీత లక్ష్మి శ్రీ వి. శ్రీరామచంద్ర మూర్తి త్యాగరాజ కీర్తనలు గానం చేసినారు. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు శ్రీమతి డి. నర్మదా దేవి వీణ, శ్రీమతి వి.ఎల్. కామేశ్వరి గాత్రం, కొటిపల్లి ప్రకాశరావు గాత్రం, శ్రీ ఎ. సత్యప్రసాద్ వీణ, శ్రీమతి వి.ఎల్. తులసీ విశ్వనాథ్ గాత్ర కచేరీలతో కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహింపబడి శ్రోతలను మిక్కిలి రంజింప చేసినది. పై కార్యక్రమములో శ్రీ వై. కొండలరావు, శ్రీ పి. సీతాపతిరావు, శ్రీ వి. శ్రీరామచంద్ర మూర్తి గారలు వైలన్‌తోను, శ్రీ కొటిపల్లి రమేష్, శ్రీ బి. మారుతి రఘురామ్, శ్రీ ఎస్. హనుమంతరావు, శ్రీ పి. విద్యాసాగర్ గారలు మృదంగంతోను సహకరించి కార్యక్రమం, జయప్రదం చేసినారు. కాకినాడ వాస్తవ్యులు శ్రీ ఎమ్.వి. రంగాచార్యుల వేణువు కార్యక్రమం మరొక ఆకర్షణ కార్యక్రమం చివరలో సద్గురు సంగీత సభ సెక్రటరీ శ్రీ యేడిద కొండల రావు కళాకారులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసినారు.

### శిష్టుకృష్ణమూర్తి శాస్త్రి జయంతి

10-6-2000న రాజమండ్రిలో జరిగిన సందర్భంగా జ్యోతి ప్రజ్వలన శ్రీ కొటిపల్లి ప్రకాశరావు గావించారు. తర్వాత శ్రీ శిష్టు మధుసూధన రావు కళాకారులను వేదికపైకి ఆహ్వానించారు. శ్రీ శిష్టు ప్రభాకర కృష్ణమూర్తి శాస్త్రి కచేరిలో ముందుగా షణ్ముఖ ప్రియ రాగంలో బాల మురళిగారు రచించి, స్వర పరచిన ఓంకార ప్రణవ - ఆది- అనే "వర్ణం"తో ప్రారంభమై సభికులను ఆదిలోనే ఆకట్టుకుంది. ఈశ పాహిమాం- కళ్యాణి- రూపకం-త్యాగరాజులో రాగాలాపన, స్వరకల్పన సభికులను మరింతగా ఆకట్టుకుని సభను మరింత రంజింప జేసింది. సభకు వైలన్‌పై సహకారం అందించిన శ్రీ ఎన్. నీలాద్రి రావు తన ప్రతిభను చాటుకున్నారు. అలాగే పురాణం రవీంద్ర గారు తన మృదంగ విన్యాసంలోను, శ్రీ కొటిపల్లి రమేష్ గారు తన కంజిరా విన్యాసంతోను ప్రేక్షకులను సమ్మోహన పరిచారు.

### తిరుపతి పొన్నారావు సప్తమ వర్ధంతి

8-6-2000న గురువర్యులు వైలన్ విద్యాసాగర తిరుపతి పొన్నారావు గారి సప్తమ వర్ధంతి తాడేపల్లి గూడెం, శివానందాశ్రమంలో భక్తి శ్రద్ధలతో జరిగింది. ముందుగా గురుపూజ అనంతరం శ్రీమతి నేమాని నాగలక్ష్మి శ్రీ రాజంరాజు, శ్రీమతి రాయప్రోలు శైలజ, శ్రీ అమ్మనమంచి సతీష్, శ్రీ ఎ. వెంకటేశ్వర్లు, శ్రీమతి స్వరాజ్యలక్ష్మి శ్రీ

కె. లక్ష్మి అమ్మనమంచి బలరామశాస్త్రి గార్ల కచేరీలు జరిగాయి. శ్రీ పి. సాయిబాబా, శ్రీ బి.హెచ్. సీతాపతి రావు వైలన్‌పైన శ్రీ ఎస్. హనుమంతరావు, సతీస్, జి.వి.వి. సత్యనారాయణ మృదంగంపై సహకరించారు. శిష్య ప్రశిష్య బృందం ఈ వుత్సవం నిర్వహించారు.

### హనుమజ్జయంతిలో దూసి బెనర్జీ హరికథ

శ్రీకాకుళం జిల్లా పాలకొండలో పురాతన అంజనేయ స్వామి అలయంలో మే నెల 28వ తేదీన ఉత్సవాల తొలిరోజున శ్రీరామ కథా మృతం హరికథ విశేష భక్తుల సమక్షంలో భక్తిముక్తి రక్తి ప్రదమైనది. వైలన్ ఎమ్. లక్ష్మణరావు, మృదంగం బి. వెంకటరమణ, సహ వైలన్ కుమారి లక్ష్మి సహకరించి రక్తి కట్టించేరు.

### వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమము

4-6-2000న "శ్రీ సరస్వతి సంగీత విద్యాలయము" ఆధ్వర్యంలో నల్లకుంట కోపరేటివ్ సొసైటీలో గత 45 రోజులుగ జరుగుతున్న వేసవి శిక్షణ ముగిసింది. ఈ కార్యక్రమములో ముందుగ శ్రీమతి కిరణ్మయి శ్రీనివాస్ మరియు తేజశ్వినిలచే ప్రార్ధనా గీతం తరువాత శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు "కీ బోర్డ్" శ్రవణానందముగా వాయించారు. తరువాత శ్రీ పోపూరి శ్రీనివాస శర్మ నేతృత్వంలో విద్యార్థినీ విద్యార్థులు దాదాపు గంటసేపు 45 రోజులుగా నేర్చుకున్న భక్తి, భావ, దేశభక్తి తదితర రచనలు ఎంతో శ్రావ్యంగా పాడారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన దైవజ్ఞశర్మ గారు ఇంత తక్కువ సమయంలో ఎంతో శ్రావ్యంగ, చక్కగ నేర్పిన ప్రిన్సిపాల్ శ్రీనివాస శర్మను అభినందించి విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేసారు.

### నరసరావుపేటలో వీణ కచేరి

నరసరావుపేట సద్గురు కళా సమితి అధ్వర్యంలో పట్టాభిరామ స్వామి వారి దేవస్థానంలో 10-6-2000న శ్రీమతి పాలేటి హేమలక్ష్మి వీణ కచేరి జరిగింది. శ్రీ పాలేటి గోవర్ధన రావు వయోలిన్ మీద, శ్రీ అవ్వారి విశ్వనాధం మృదంగం మీద, శ్రీ ఎం.హరిబాబు ఘటంమీద సహకరించారు. కచేరికి ముందు జరిగిన సభలో డాక్టర్ అక్కిరాజు సుందర రామ కృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని నాటకాలలో పద్యగానంనాడు, నేడు అనే అంశాన్ని గురించి ప్రసంగించారు. సభకు సద్గురు కళా సమితి ఉపాధ్యక్షులు శ్రీ పి.వి. ఆంజనేయులు అధ్యక్షత వహించారు. శ్రీ వై.వి. నరిసిరెడ్డి, శ్రీ గద్దం వెంకటేశ్వర్లు సుందర రామకృష్ణ గారిని సన్మానించారు.

-డాక్టర్ పొలేపెద్ది

### గాయత్రి మహిళా సంగీత సమ్మండలి

ఆధ్వర్యంలో మే 29వ తేదీన చాంబర్ సంగీత కార్యక్రమం శ్రీ టి.వి. ప్రసాద్, శ్రీమతి సూర్యకాంతం గారల గృహములో-నిర్వహింప బడింది. సద్గురు శ్రీ త్యాగరాజస్వామి వారి - ఎందరో మహానుభావులు, సాధించెనే- పంచరత్న కీర్తనల బృందగానం-ఆహూతులైన సంగీతప్రియుల నలరించింది. చి॥గాయత్రి (6వ తరగతి) చి॥ కిరణ్మయి (3వ తరగతి) మహా గణపతిం- కాల హరణమేలరా- ఇంకా అన్నమయ్య కీర్తనలు- గానం చేసారు. వీరి తల్లి శ్రీమతి ఉమాదేవి సంగీతోపాధ్యాయిని - నీ వల్ల గుణదోషమేమి గోపి - మనసులోని మర్మము- హిందోళ, ఎంత మద్దో బిందు మాలిని, కమలాప్తముల- మున్నగు కీర్తనలను గానం చేసి, సభను రంజింప చేసారు. శ్రావ్యంగా గానం చేసారు. శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ బుర్రా సీతారామశాస్త్రి గారు చాంబర్ సంగీత సభల ప్రయోజనాన్ని వివరించారు.

ఆహూతులైన సంగీత రసజ్ఞులకు సంగీత సమ్మండలి తృతీయ వార్షికోత్సవం జూన్ నెలలో జరుగుతుందని ప్రకటించడమైనది. ఆహూతులను ఘనంగా సత్కరించడంతో సంగీత సభ విజయవంతమైనది.

-సంగీత సమ్మండలి వ్యవస్థాపకాధ్యక్షులు
టి. సూర్యకాంతం.

### తాడేపల్లిగూడెంలో త్యాగరాజోత్సవము

30.4.2000న శ్రీ మల్లాది సూరిబాబు కచేరీ ప్రతిభావంతంగా సాగింది. శ్రీ అంపోలు మురళీకృష్ణ, శ్రీ గుళ్ళపూడి శ్రీరామమూర్తి చక్కని వాద్యసహకారం అందించారు. శ్రీ కె.వి.ఎస్.ఎన్. మూర్తి శ్రీ ఎస్. హనుమంతరావు కంజిరా, ఘటంలో సహకరించారు.

### మాస బహుళ పంచమి

23.5.2000 "శ్రీ సరస్వతి సంగీత విద్యాలయం" న్యూ నల్లకుంట ఆధ్వర్యంలో పంచరత్న కీర్తనల గానం విద్యాలయ ప్రిన్సిపాల్ పోపూరి శ్రీనివాస శర్మ అధ్వర్యంలో ఎంతో ఆహ్లాదంగా జరిగింది. ముందుగ శ్రీమతి అరుణ శ్రోబే వీణా గానం జరిగింది. వీరికి మృదంగంపై పి.వి.జయకృష్ణ, ప్రకాష్‌లు సహకరించారు. ముఖ్య అతిధిగ విచ్చేసిన శ్రీమతి యస్. శారద (లెక్చరర్) మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లితండ్రులు తమ పిల్లలను ఇంట్లో సాధన చేయించ వలసినదిగా కోరారు.

### తూలుగు లింగరాజు కచేరీలు

బాతుపురం గ్రామంలో 13.4.2000న శ్రీ తూలుగు లింగరాజు గాత్రం, శ్రీ అకోజ చిట్టిబాబు వయోలిన్, శ్రీ తూపల్లి నాగేశ్వర రావు మృదంగం. రంప గ్రామంలో శ్రీ పీరికట్ల జగన్నాధం సంస్మరణ గాత్రం, శ్రీ తూలుగు లింగరాజు హార్మోనియం శ్రీ చిదంబర రావు మృదంగం శ్రీ గానుగుల జగన్నాధం, పర్లాకిమిడి గ్రామంలో శ్రీరామనవమికి, 12.5.2000న గాత్రం శ్రీ తూలుగు లింగరాజు గాత్రం, శ్రీమతి ఇవటూరి లక్ష్మిహార్మోనియం, శ్రీ తూలుగు లింగరాజు మృదంగం, శ్రీ రామదాసు మహంతి మృదంగం, శ్రీ లక్ష్మణమూర్తి.

-టి.బి.నాయుడు.

★ ★ ★



శ్రీ త్యాగరాజ గానసభ, పాలకొల్లు వారి రజతోత్సవ
సావనీరును ఆవిష్కరిస్తున్న దృశ్యం.



బహుళ పంచమి, తృతీయ వార్షికోత్సవంలో నెల్లూరులో
వ్యవస్థాపక నిర్వాహకులు సంగీత విద్వాంసులు
శ్రీ డి.వి. సురేష్‌రావును ఘనంగా సన్మానించిన ఛాయాచిత్రం.




ఏలూరు సోదరీమణులు కుమారీలు వానపల్లి మహతీరమ్య,
వానపల్లి కృష్ణ భావన, కున్నకుడి వైద్యనాథన్‌గారి 'రాగ రీసెర్చి
సెంటర్, మద్రాసులో గానం చేస్తున్న దృశ్యం. కుమారి ఎ.
జయలక్ష్మి, శ్రీ వి.వి.టి. శ్రీనివాసన్ సహకారాలు.



"తిరుమలా ఆర్ట్సు అకాడమీ, గుంటూరు" విద్యార్థినులు
కుమారీలు ఎం.వి.ఎస్.రష్మీ అంజని, టి. శ్రీదేవి
'మహిషాసుర మర్దని' నృత్య నాటికలో. వీరు ఇటీవల
అనేక సందర్భాలలో పాల్గొన్నారు.

PRINTED BOOK






శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం, గుంటూరువారి వాగ్గేయకార ఉత్సవాలలో ఆకాశవాణి సంగీత ప్రయోక్త శ్రీ మోదుమూడి సుధాకర్ గానం.



నాగార్జున సాంస్కృతిక కేంద్రం, గుంటూరులో వయొలిన్ సోలో చేస్తున్న శ్రీ పి.నందకుమార్ (అసిస్టెంట్ లెక్చరర్, ప్రభుత్వ సంగీత పాఠశాల, గుంటూరు) శ్రీ పి.సతీష్ కుమార్ మృదంగం.



...ాయని శ్రీమతి వేమూరి జ్యోతి శ్రీదేవి (...వాణి B.High) కళాకారిణి, చెన్నై.



మద్రాసు మ్యూజిక్ అకాడమీలో 6 బహుమతులు గెల్చుకున్న కుమారి కె.లహరి (విశాఖ)



Edited, Published & Owned by
**MUNUGANTI SRIRAMAMURTY,**
Rangaiahnaidu Street, Kakinada - 533 001
(PHONE : 0884 - 373616)

*Book Printed at*
**SRINIVASA OFFSET PRINTERS**
KAKINADA - 533 001. Ph: 373192, 368259

To
Dr
N. Ramanathan
A. No - Blk - 35 Flat - 18
IV Main Road
Raja Annamalaipuram
CHENNAI 600028

# గానకళ


## సంగీత మాసపత్రిక

సంపాదకులు : మునుగంటి శ్రీరామమూర్తి




జులై 2000

సంవత్సర చందా రూ. 125/-



## ఆంధ్రప్రదేశ్ సంగీత సభల సంఘ విస్తృత సమావేశం (గుంటూరు) దృశ్యాలు




ఆంధ్రప్రదేశ్ సంగీత సభల సంఘం సమావేశం గుంటూరులో జరిగింది. వేదికపై ఎడమనుంచి కుడికి సర్వశ్రీ వి. సీతారామ శాస్త్రి, అన్నవరపు రామస్వామి, వి.కమలాకర్, కె.వి.ఎం.రావు, మునుగంటి శ్రీరామమూర్తి, రేపాక సుబ్బారావు, ఈరంకి సూర్యనారాయణ



అదే సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు



అదే సమావేశంలో మరికొంతమంది ప్రతినిదులు




శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం, గుంటూరులో గానం చేసిన శ్రీ వాసా గోపీనాథరావు. సహకారాలు శ్రీ ఆర్.దినకర్, శ్రీ ఎస్.కిరణ్‌కుమార్

# గానకళ

సంగీత మాసపత్రిక



గౌరవ సంపాదకులు
డా॥ అవంత్స సోమసుందర్

సహాయ సంపాదకులు
శ్రీ ధర్మాల వెంకటేశ్వరరావు, ఎం.ఎ.,
శ్రీ మునుగంటి వెంకట్రావు, ఎం.ఏ.,
శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, బి.ఎస్.సి.,

అసోసియేట్ ఎడిటర్స్
సంగీత సామ్రాట్
శ్రీ ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ
శ్రీ సి.ఎన్.రంగస్వామి
(ఛార్టర్డ్ అకౌంటెంట్, విజయవాడ)



సంపుటి - 39 జూలై 2000 సంచిక - 2


**ఈ సంచికలో......**


వేదము, సంగీత సాహిత్యముల అవినాభావ సంబంధము
- డా॥ నైషధం ప్రభాకరరావు

రీతిగౌళ రాగంలో వర్ణం - డా॥ శ్రీపాద పినాకపాణి

కృష్ణమాచార్యులవారి విమర్శనా వైదుష్యము
- శ్రీమాన్ కె.ఎస్. రామానుజాచార్యులు

గానకళ శ్రీరామమూర్తి అంటే అంత అభిమానమా!
- సంపాదకుడు

గ్రంధ సమీక్ష -

సంగతి - శ్రీ సూరి వెంకటేశ్వర్లు

సంగీతాభిమాని అయిన డాక్టరు విశేష సేవలు
- మునుగంటి శ్రీరామమూర్తి

వేణుగాన సమ్రాట్ పద్మశ్రీ టి.ఆర్.మహాలింగం
- డా॥ జానమద్ది హనుమచ్ఛాస్త్రి

సంగీత అధ్యాపకులకు కనువిప్పు కలిగేదెప్పుడు?
- శ్రీ ఎస్.జగదీశ్వర్

సంగీత సభల కార్యకలాపాలు - విహారి


ముఖచిత్రం

మృదంగ శబ్ద బ్రహ్మ దండమూడి రామమోహనరావు కళా జీవిత షష్టిపూర్తి మహోత్సవం 9-7-2000న విజయవాడలోని శివరామకృష్ణ క్షేత్రంలో జరిగింది. ఈ సందర్భంగా దండమూడిగారి శిష్యులు మృదంగ విద్వాంసులు శ్రీ మహదేవు లక్ష్మీనారాయణరాజు తమ తండ్రి రాధాకృష్ణరాజు గారి పేర (వీరూ మృదంగ విద్వాంసులే) అందజేస్తున్న సువర్ణ ఘంటా కంకణాన్ని దండమూడి వారి హస్తానికి అలంకరిస్తున్న సంగీత సాహిత్య కళానిధి శ్రీ ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యులు. ఇందు శ్రీమతి సుమతీ రాంమోహన్‌రావు, శ్రీ అన్నవరపు రామస్వామి, శ్రీ సి. రాఘవాచారి ప్రభృతులు గలరు.


★ గానకళ సంవత్సర చందా రూ. 125/- ★
★ అమెరికాకు ఇంగ్లండుకు ఎయిర్ మెయిల్ 10 డాలర్లు ★



సంపాదక వర్గం :
డాక్టర్ శ్రీపాద పినాకపాణి
శ్రీ కొమాండూరి శేషాద్రి, ఎం.మ్యూజిక్
శ్రీ టి.కె.యల్. నరసింహాచార్యులు
శ్రీ పి.వి.ఎస్.శేషయ్యశాస్త్రి
శ్రీ బుర్రా సీతారామశాస్త్రి
శ్రీ తాతపూడి వెంకట సుబ్బరాయశాస్త్రి
శ్రీ మండా కృష్ణమోహన్
శ్రీ కె.వి.బ్రహ్మానందం
శ్రీ కె. సత్యనారాయణరావు
శ్రీ పోరూరి లక్ష్మీ నరసింహారావు
శ్రీ వాసా గోపీనాధరావు
శ్రీ మైలవరపు శ్రీనివాసు
శ్రీ జి.వి. సుబ్బరాయశర్మ

సారధ్య సంఘం :
కళాప్రపూర్ణ డా॥ ఎస్.టి. జ్ఞానానందకవి
శ్రీ జోస్యుల సూర్యనారాయణ
శ్రీ రెబ్బాప్రగడ వెంకటరాజేశ్వరరావు, ఎం.ఏ.,బి.ఎల్.,
శ్రీ ధూళిపాళ శివరామకృష్ణశర్మ భాగవతార్
శ్రీ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం, ఎం.ఏ., (మ్యూజిక్)
శ్రీ ఎం.అచ్యుత రామయ్య
శ్రీ రేగిళ్ళ సుబ్బారావు
శ్రీ ఎన్.వి.రమణ
శ్రీ కె.వి.వి.ఎస్.ఎన్.మూర్తి
శ్రీమతి పిచ్చుక సీతామహలక్ష్మి
డా॥ శ్రీమతి టి. సూర్యకాంతం
శ్రీమతి ఆర్. సూర్యలక్ష్మి, M.A., Phil., (M.A. Music)

# వేదము, సంగీత, సాహిత్యముల అవినాభావ సంబంధము

డా॥ నైషధం ప్రభాకరరావు, M.Sc., Ph.D.,
(Retd.) Director, DR&DO, Ministry of Defence

**వేదవాక్ :**

వాక్ బ్రహ్మమే వేదము. వాక్వైపరమమ్ బ్రహ్మ. వాక్ అక్షరం ప్రథమజా ఋతస్య వేదానాం మాతా అమృతస్య నాభిః (వాక్ అవినాశమైనది. అమె ఋతము యొక్క మొదటి బిడ్డ. ఋతము వేదములకు తల్లి. వేదము అమృతత్వానికి (మోక్షమునకు) నాభివంటిది. జగత్ వాంగ్మయం (ప్రపంచము వాక్ ప్రభావమే). వాక్ వైపరమం బ్రహ్మ (వాక్కే పరబ్రహ్మ). వేదానాం మాత్రం దేవీం సరస్వతీమ్ (సరస్వతీమ్ (సరస్వతియే వేదములకు తల్లి) శబ్ద బ్రహ్మ2 భవత్ పరమ్ (శబ్ద బ్రహ్మ వేదమైనది) తేనశబ్దార్థ, రూపవిశిష్టస్య శబ్ద బ్రహ్మత్వం అవధారితమ్ (దానిచే శబ్ద బ్రహ్మము అవధరింపబడినది .

**సంగీతపరమైన సామవేదము :**

ప్రధానమైన నాల్గు వేదములలో సామవేదము సంగీత పరమైనది. ఆ సామవేదమే, యజ్ఞయాగాది క్రతువులలో పఠించు ఋక్కులూ, మంత్రరూపంలో గాక సంగీత కీర్తన రూపం కూడా ధరించినది. అదే మనకు వాగ్గేయకారులను ప్రసాదించినది. వాక్కును గేయముగా చేయువారే వాగ్గేయకారులు. సంగీతంలో వాక్కు సాహిత్యము. దానిలోని గానం సంగీతము. అనగా వాక్కు, గానం కలిస్తే సంగీతమయినది. దాన్నే (ధాతు) "మాతు"ల కలయిక అంటారు.

**ఆంధ్ర వాగ్గేయకారులు :**

ఆంధ్ర వాగ్గేయకారులలో ఆదిగా చెప్పుకోదగినవాడు "తాళ్ళపాక అన్నమాచార్యులు" (1424 - 1503). ఈయన లక్షణ యుక్తమైన సంగీతమునకు శ్రీకారం చుట్టినవాడు. ఈయన మొట్టమొదటిగా పల్లవి, అనుపల్లవి, చరణములను నిరూపించెను. అయన వ్రాసిన 32,000 సంకీర్తనలలో ప్రస్తుతం 12,000 లభ్యమైనది. ఇవి ఆధ్యాత్మ సంకీర్తనలనీ, శృంగార సంకీర్తనలనీ రెండు విధములు. ఇవి శ్రీ వేంకటేశ్వరునికి అంకితములు. ఇవి మోక్షప్రదమైనవని ఆయన చెప్పి యున్నాడు. ఆధ్యాత్మ పదములలో వేద వేదాంగ విషయములను, శృంగార పదములలో అలవేలు మంగ-వెంకటేశ్వరుల పరస్పర శృంగార రసకేళిని ఇతివృత్తంగా రచించెను. ఉదాహరణకు తిరువేంకటపతి దేవ నిధానం పరమామృత రసభాగ్యమిదమ్" (ఆధ్యాత్మికం)

"సొమ్ములేలే సొగసు లెవ్వరు జూచెదరే?"

"ఏ రమణి ఇంటనున్నాడో?"

"నాకేలా ఈ సింగారాలు, నాకేలా ఈ నటలూ?"

నాటి రాగములలో "ఆబారి, అమరసింధు, పాడి" ఇత్యాదివి నేడు కానరావు. ఈయన సంకీర్తనాచార్యుడే గాక, భజన సంప్రదాయానికీ, రాసకూటములలో ప్రథమ భక్తుడు. అయన వైణికుడు కూడ. అయన "భీళి" రాగంలో వీణను శరీరంతో పోల్చి ఈ విధంగా పాడినాడు.

"పాడేము మేము పరమాత్మ నిన్ను
వేడుక ముప్పది రెండువేలల రాగాలను,
తనువే వొళవు తలయే దండికాయ
ఘనమైన వూరువులు రెండుకట్టిన త్రాళ్ళు
మనసేన బద్దితాదు మరి గుణాలే జీవాళి
మొనసిన పుట్టుగే మూలమైన కరడి."

(ఇది 15వ శతాబ్దమున వాడే తెలుగు)

**క్షేత్రయ్య :**

ఈయన అనేక పుణ్యక్షేత్ర దర్శనములు గావించుకుని "క్షేత్రయ్య" నామం సార్థకం చేసికొనెను. ఈయన స్వగ్రామములోని మువ్వగోపాలుని మీద 4500 పదములు వ్రాసెను. కాని నేడు 330 పదములు మాత్రం ప్రచారంలో ఉన్నవి. ఈయన సంస్కృత, ఆంధ్ర సాహిత్యములోనూ, సంగీతము, నాట్యము, అలంకార శాస్త్రములలో గొప్ప దిట్ట. శృంగార రసముతో నాయికా, నాయకుల మనో భావములను నాటి నుడికారముతో "శృంగార వధూమృదుమధుర మనోజ్ఞ మిశ్రమముతో రచించెను. ఉదాహరణము :

"ఎవ్వడేవాడు! ఎన్నడూ ఈ వీధికి రాడు"

"ఏమంటినమ్మ! నా సామినేమంటినమ్మ"

"ఏమని దూరితివే!"

"తగిలితివికనిన్ను తరల నీయనోయి"

"ఇంత ప్రొద్దాయెనింక వాడేమి వచ్చేని!"

"ఎన్ని నేర్చినాడమ్మ! మువ్వగోపాలుడెన్నినేర్చినాడమ్మా!"

"ఒక్కసారికే, దొంతరవిడెముతో ఇటువంటివాడు రానేలే? వెదకితేవే పోయి, ఈ విధంగా ఆయన జాను తెలుగులో, హృద్యంగా నాట్యానికి అనుకూలంగా, తేట తెలుగులో, వాడుక భాషలో శృంగార పదరచనను గావించినాడు.

**శ్రీ భక్త రామదాసు :**

రామదాసు కేవలం సంగీత కీర్తనలే కాక, ప్రసిద్ధమైన సాహిత్య కృతులు రచించెను. వాటిలో చతుర్వంశతి నామ ప్రతిపాదితమైన చూర్ణిక, దాశరథీ శతకము, ఇత్యాదులు బహు ప్రసిద్ధములు, పైన చెప్పిన చూర్ణిక, సంస్కృతములో వ్రాసినారు. దానిలో ఆయన

సంస్కృత భాషా పాండిత్యము ప్రత్యక్షమవుతుంది. ఉదాహరణకు : "సగుణనిర్గుణాతీత సచ్చిదానంద పరాత్పర తారక --- చరాచరాధీశం, నిజ పాదజలజ రజ: కణస్పర్శనీయ శిలా రూప శాపవిముక్త గౌతమీ సతీ వినుతమహీధవం, జనక వియోగ శోకాకులిత భరత పాదుకాప్రదాన ---పంచవటీతట --- పర్ణశాలాగత సూర్పణఖ నాసికాచ్ఛేదన -- మాయా మృగసంహారం -- జటాయుమోక్ష --- శబర్యుపచార --- వాలి విదారణ --- సుగ్రీవ సామ్రాజ్య -- కపినాయక -- జనకజాదర్శన -- విభీషణ అభయప్రదం -- సేతు నిర్మాణ ప్రవీణ --- హతా 2 శేష రాక్షస ప్రజం -- రావణ దనుజకంఠీరవకంఠ -- జయావహం -- విభీషణ పట్టభద్రత్వాశన్య -- సకల సామ్రాజ్య సుఖోం ఘితం -- అయోధ్యానగర పట్టాభిషేక -- భువనైక యశస్సాంద్రం -- పార్వతీ హృదయ తారక బ్రహ్మనామం -- భద్రాచల రామదాస ప్రసన్నం భజేహం ---

ఇక దాశరధీ శతకములో :

"---కాలకింకరులు ముంగిట వచ్చిన వేళ రోగముల్
---కఫము కుత్తుక నిండిన వేళ బాంధవుల్ గప్పిన వేళ మీస్మరణ గల్గునో గల్గదో----"

"చక్కిరమాని వేముదిన జాలినకై పడి మానవాధముల్ --- మ్రొక్కిన నీకు మ్రొక్కవలె --- మోక్షమొసంగిన నీవ ఈవలెం---"

"రెండవ సాటిదైవమికలేడనుచుం----"

"పాపములొందువేళ, రణపన్నగ భూత భయ జ్వరాదులం. దాపదనొందు వేళ --- మిమ్ము భజించువారికిన్---"

"పరధనముల్ హరించి, పరభామలనంటి పరాన్న మబ్బినన్---"

"చేసితి ఘోరకృత్యములు, చేసితి భాగవతాపచారముల్ ----"

"తప్పెలెరుంగలేక దురితంబులు చేసితినంటి, నీవు మా అప్పవుగావు మంటి ----"

"ఇతరుల వేడనంటి"

"ఎక్కడి తల్లితండ్రి, సుతులెక్కడివారుకళత్రబాంధవం బెక్కడ జీవుడట్టి తను వెత్తిన బుట్టుచుపోవుచున్న వాడొక్కడే ---
ఒక్కడె కానరాడు ---"

"ఎంతటి పుణ్యమో శబరీ ఎంగిలి గొంటివి ---
నీమంతన మెట్టిదో ఉడుత--"

ఈ భావములను ఆయన బహువిధ కీర్తనలలో కూడా పొందు పరచినారు. అవి ఆంధ్రదేశములో అనాదిగా ప్రతి ఇంట్లోనూ, ప్రతినాలుకమీదా రంజిల్లుతూనే ఉంటాయి.

శ్రీ త్యాగరాజు :

త్యాగరాజస్వామికి సంగీతం వేదోద్భవం, ప్రణవోద్భవం, నాదోద్భవం. ఈ భావమునే ఆయన 'సామజవరగమన' 'నాదతనువనిశం', 'నాదసుధారస', 'శోభిల్లుసప్తస్వర', 'స్వరరాగసుధ', 'రాగసుధారస', 'నాదలోలుడై', 'నాదోపాసనచే', 'మోక్షము గలదా' 'సొగసుగా మృదంగ తాళము' 'రాగరత్నమాలిక'చే సంగీతజ్ఞానము 'విదులకు మ్రొక్కద' వగైరా కీర్తనలలో విశదపరచినారు.

ఆయనకు బహు సంస్కృత పాండిత్యం ఉన్నా జాను తెలుగులోనే ఎక్కువగా వ్రాసినారు. సంస్కృత పాండిత్యానికి ఉదాహరణ కీర్తనలు "గిరిరాజసుత తనయ", 'సామజవరగమన' నాదతనువనిశం', ఇత్యాది కీర్తనలు.

ఇక ఆయన జాను తెలుగు సామెతలు, సుద్దులు, మెండుగా ఉపయోగించినాడు. ఉదాహరణకు :

'ప్రాణములేనివానికి బంగారు పాగజుట్టి!
ఆణివజ్రభూషణములనందు బెట్టురీతి'

'జాణలకు పురాణాగమశాస్త్ర వేద జపప్రసంగ త్రాణిగల్గిడమె!'

'వత్సము వెంట ధేనువుచనునో? వారిదమును గనిపైరులు చనునో? మత్స్యకంటికి విటుడు వెడలునో? కామినీ వేషధారికి సాధ్వీనడత? లేమైన దెలుసునా 'ఘనమగు పులిగోరూపమైతే, శిశువు పాలు గల్కునా? రాగిపైరుల చెంత రమ్యమౌవరిమ్యేలక రాజిల్ల నేర్చునటరా! 'బంగారు బాగుగా పదివన్నెగాకున్న అంగలార్చుచు బచ్చు నాడుకోనేల! 'ఇరవొందగ భుజియించు సమయమున ఈగ తగులురీతి యున్నది. వాగురయని తెలియక మృగగణములు వచ్చి తగులు రీతియున్నది. 'సోమిదమ్మ సొగసుగాంద్ర కోరితే సోమయాజి స్వర్గార్హుడౌనా! 'మెప్పులకై కన్నతావు నప్పు, బడక విర్రవీగి తప్పుపనులు లేక యుండు అట్లాగే 'దుశ్చరతుడు గంగాస్నానం చేస్తే ఏం లాభం? 'పిచ్చివాని ముందర కవిత్వం చెప్పి ఏం లాభం! "గ్రుడ్డికన్ను పెద్దదైనా ఏం లాభాం? "నాస్తికుల ముందు దైవపూజ ఏంలాభం? "రాముని ముందు కాక వేరుచోట పాడే సంగీతం ఏం లాభం" పుణ్యమార్జించని జన్మఉండి ఏం? పోతే ఏం! ఎండుపైరులపై వర్షం పడినట్లు ---

ఎవరైనా పట్టుదలతో నిజమైన భక్తితో అర్థిస్తే రాముడు ప్రత్యక్షమవుతాడని త్యాగరాజు తన ఘనరాగ పంచరత్న కీర్తనలలో నిరూపించాడు.

1. 'జగదానందకారక' పాడాడు భగవత్సాక్షాత్కారం కాలేదు.
2. 'దుడుకుగల'లో తన అపరాధాలన్నీ ఒప్పుకుని పశ్చాత్తాపం చెప్పుకున్నాడు. రాముడు ఇంకా చలించలేదు.
3. 'సాధించెనే'లో దెప్పినాడు నిందాస్తుతి వ్యంజంగా రాముడ్ని ఆడిపోసాడు. రాముడు కొంచెం చకితుడైనాడు. చివరి చరణాలు పాడేటప్పటికి రాముడు కొంచెం దూరంగా కను మేరకు కనబడ్డాడు. దీనితో త్యాగరాజు పులకాంకితు డయినాడు. నెమ్మదిగా రాముడు దగ్గరకు వచ్చాడు. దానితో ఆయన తన్మయుడైనాడు. ఇక ఆయన పుంసాం మోహన రూపాన్ని చూచి.

4. 'కనకనరుచిరా' అని రాముని దివ్యమంగళ విగ్రహాన్ని పొగిడాడు. ఆ సౌందర్యాన్ని చూచిన వారిలో తనొక్కడే కాదని, ఇంకా వెనుకనే అనేకమంది భగవద్భక్తులు, భాగవత్తోములూ దర్శించి ధన్యులైనారని

5. 'ఎందరో మహానుభావులు'లో ఆధన్యజీవులందరి పేర్లు సవినయంగా ప్రస్తుతించాడు. తనకు మాత్రం ఈనాటి 'పద్మశ్రీ' పద్మభూషణ' బిరుదులక్కరలేదు. కేవలం రామభక్తుడగు 'త్యాగరాజు అంటే చాలునని' అన్నాడు.

**శ్రీ ముత్తుస్వామి దీక్షితులు :**

ఈయన తెలుగువాడు కాకపోయినను, కొన్ని మణిప్రవాళ కీర్తనలూ (తెలుగు-తమిళం-సంస్కృతంలోనూ), కొన్ని సొంతం తెలుగులో కూడా రచించిరి. ఉదాహరణకు తోడి రాగంలో

'రూపము జూచి వలచి వచ్చితిని
కోపము సేతురాసామి ఇంత'
'తాపత్రయహరుడైవెలయు శ్రీ
త్యాగరాజసామి! (శివా) ఇదేమి
మారకోటి సుందరాకార'
ఇంకొకటి శ్రీరంజని రాగంలో
'నీసాటి దైవమెందులేదని మరులుకొంటిరా
నీదానరా నన్నేలరా మ్రొక్కెదా:
వాసవాద్యమరులెల్ల వంమ్రి స్వరూపమెత్తి
వాసుదేవా గర్వమణచి, వరుసగా నమరు శ్రీపుర
వాసదాస చిద్విలాస వర్ణికేశ! జగదీశ!
నీమీదనే మిగులవలపు, సొంపుగలుప గొలుపు
మనంబుతో నిజంబుగా బయలుదేరి హోయలు
మీరి చెలిమి కోరి వలచినాను, బిరాన బహువరాలొసగు

శ్రీ శ్యామశాస్త్రి:

ఈయన వ్రాసిన చక్కని తెలుగు కీర్తనలలో కొన్ని ప్రధానమైనవి :

'జనని, నతజన పరిపాలిని' 'సరోజదళనేత్రి' 'దేవీ! మీననేత్రి 'నన్ను బ్రోవు లలితా' 'మాయమ్మ' దేవి! 'నీదుపద' 'మీనలోచనబ్రోవ' 'ఓ! జగదంబపాహి' 'శ్రీ గిరిరాజసుతే' 'మరివేరేగతి' 'హిమాచలతనయా' 'దేవిబ్రోవ సమయమిదే' 'దురుసుగా'

ఇవిగాక 5 అక్షరముల కృతులనూ వర్ణములనూ అయన రచించెను.

నారాయణ తీర్థులు :

ఈయన తెలుగువాడు ఈయన 153 తరంగాలు 27గద్యలూ, 350 శ్లోకాలతో కృష్ణలీలా తరంగిణి గానంగా, నృత్యంగా, నాటకంగా ఉపయోగించునట్లుగా రచించినారు. ఈయన వేదప్రమాణత ఈ క్రింది ప్రయోగాల్లో, కనబడుతోంది.

'వేదాంత వాక్యప్రమాణ' 'శృత్యంత వన సంచార' 'నిగమ బృందైకమాన' 'నిగమమయ ఖగ వర యాన సంచార' 'మునివర్య మోక్షక ఫలవేద విదితం ఆగమగిరిశి ఖరోదిత సత్య చిదద్వయ లక్షణ సుఖభానో' 'ప్రణవ తురీయ సులక్షిత మక్షరం ఆత్మతయా యదనన్యం'.

ఇక ఆయన తరంగాలు కీర్తనలలో ప్రసిద్ధమైనవి కొన్ని :

శరణంభవ కరుణామయ, మంగళాలయ మామవదేవ, జయ జయదుర్గే, మాధవకృష్ణ, మంగళాలయ కృష్ణ, పాహిముదం దేహి కృష్ణంకలయ సఖి, కలయ యశోదే, ఆయాహిమాధవ, జయజయ గోకులబాల బాలగోపాల బాలకృష్ణ పాహి పాహి, బాలగోపాల మా ముద్ధర గోవర్ధన గిరిధర గోవింద, నందనందన గోవింద పరమ పురుషమనుయామ, పూరయమమకామం అద్వయమ ఖండితం పరమిహవశ్చత వూరుషం, విజయగోపాలతే మంగళం, క్షేమంకురుసతతం, జయ మంగళం నిత్యశుభ మంగళం

ఈపైన నివేదించినట్లుగా, సాక్షాత్ విరాట్ పురుష ఉచ్ఛ్వాస నిశ్వాస (వినిర్గతమైన) వేద సామగాన ప్రణవోత్పన్నమైన సప్తస్వర సంగీతాన్ని పైన చెప్పిన వేద సంగీత సాహిత్యమూర్తులు అనుసంధానము చేసి, వారు తరించి మనలందరినీ కూడా తరింపయోగ్యులుగా చేసిరి. స్వయంతీర్త్వాపరం తారయంతి. వారందరికీ సవినయ నమోవాకాలు.


## హంసధ్వని

**(ప్రఖ్యాత సంగీత కళాకారుల జీవిత విశేషాలు)**

"గానకళ" గౌరవ సంపాదకులు, విఖ్యాత రచయిత డా॥అవంత్స సోమసుందర్ "గానకళ"లో వెలువరించిన ప్రముఖ సంగీత కళాకారుల జీవిత విశేషాలను సంకలనం చేసి ప్రచురించిన పుస్తకమే హంసధ్వని. ఇందులో 19 మంది కర్నాటక, హిందుస్థానీ విద్వాంసుల చరిత్రలను 231 పేజీలలో పొందుపరిచారు. వెల కేవలంరూ. 25/- మాత్రమే. పోస్టేజి ప్రత్యేకం. ప్రతులకు "గానకళ" కార్యాలయం నెం. 30-1-29, రంగయ్యనాయుడు వీధి, కాకినాడ - 1కు వ్రాయవచ్చును.

(ADVT)

## రీతిగౌళరాగం - ఆదితాళం. (వర్ణం)

రచన : డా॥ శ్రీపాద పినాకపాణి

**పల్లవి :**

పామాగారీ - స ని గ రి సా; | నిపనినిసా - నిస | గరిస - నిసగగమ ||

శ ర ణా - గ. తు. ని.. | సా. . . . . . . క. | గ. . - రా. వా.. ||

పమగరిగా - గమగరీ - మగగరిస | నిసగగరిస - నిస | గమ - సమాగరిస ||

స. ర... గు.. న - శ్రీ. . . . | కా............ మే.. | . . . . శ్వ. రి.. ||

**అనుపల్లవి :**

నిదమగరి - గమనిద - గమదపమగరి | గమపగామ - నిద | మ-గమనీనిసా ||

ప. . ర.. మ.. పా. - . . . వ. ని . . | భ.. వ.. మో. | . . . . . . చని ||

నిసగగమ - గగమాగరి - ని స గ రి స | నిరిసనిదమ - గమ | పపమగరిసగమ ||

పా. . . . . ప... శ.. మ. ని. . | భ. . . . . . వా. . | . . ని. . . . . . ||

**ముక్తాయి స్వరం**

పా, పమగమా, గరిమగ - గరిస । నిసగగరిస - సని।నిప - నినిసనిసా ॥

నిసగరిసా - గమగగరిస - గగమా । సగమగమప-గమ । దపపమ గరిసా॥

నినిదమగరి - గగమా. నిసనిదమా । నిదనిస - నినిస- స। నిదమ - నీనిసా॥

నిసగగమ - గరిగా - మగరిస - గరిని । రిసానిద - సనీ । దమగరీ - సగమ॥

**చరణం**

నీనీసా, నిరిసనిదమా, స | నిదమ - గమప - నిద | మగరి - నిసగగమ ||

క. దం.... బ.... .వ. న | . . . వి. . హా. . . . . | రి. . ణి. . . . . . . . ||

**చిట్ట స్వరములు**

1. సా, నీ, దా, గామా, నీ, | దా,మా,గా। రీసా, గామ॥
2. సనిదమగమ - నినిదమ.గగరిస - నిని । సా.గగమా.నిని।సా-నిదమ.గగమ ॥
3. మగగమ.గరిస - నినిస - సగ-సగమగ। మ.నినిదమ.దని । మని-మమనిదని - గరి॥
   గమ-నిదద-నిమనిద-నిసనినిస-గమ । నిదని - సగగమ | స। గగమ - నిసగగమ ॥
4. సా;; నిసనిదమ - గామనిని। సా;; నిరి। సనీ - సనిదమా ॥
   సనిదనీద - గమనిదామ - గగరిస। నిసగగరిస - గమ। నినిదమ - నినిసా॥
   నిదమగరిస - నిసనినిదమ - గమనిని। సనిగరిసని - రిస। నిదమ - నీనిసా ॥
   నిసగగమా - సగగమా - గగరిరిస। నిగగరిస - నినిస।, నిదమ - గగమమ॥

ప్రక్షిప్తములని నిర్ద్వంద్వముగా ప్రవచించినారు. ఇట్లు ఉండగా శ్రీవేదవ్యాసగారు అధిక పాఠములతో గూడిన భగవద్గీతయే ప్రామాణికమని, దీనిని తామే ఇదం ప్రథమముగా కనుగొనినామని సాటోపముగా ప్రకటించుటకు శ్రీమాన్ కృష్ణమాచార్యులవారు తమ గ్రంథమున ప్రతిఘటించినారు. అధిక పాఠములతో కూడిన భగవద్గీత యొకటి శ్రీవేదవ్యాసగారు పరిశోధన ప్రారంభించుటకు చాలా పూర్వమే అనుభవానన్ద గ్రంథమాల (బాపట్ల) వారిచే ప్రకటింపబడినది. ఇట్లే సంశోధిత భారత ప్రతియందును (పూనా - భండార్కర్ ఇన్‌స్టిట్యూట్ వారు ప్రకటించినది) ఈ అధిక శ్లోకముల ప్రస్తావన యున్నది. ఇట్లుండగా శ్రీవేదవ్యాసగారు దీనిని ఇదం ప్రథమంగా తాము కనుగొనుట ఏమిటి? అన్నది శ్రీ కృష్ణమాచార్యులవారి ప్రశ్న. ఈ అధిక శ్లోకములో కొన్నింటిని వైదేశికులు తమ భాషలలోనికి అనువదించుకొని యుండవచ్చును. అంతమాత్రమున మతత్రయాచార్యులు పరిగ్రహింపని ఆ అధిక శ్లోకములను పరమ ప్రమాణములుగా ఆదరింపవలసిన అవసరము లేదు. ఈ కారణములచేత శ్రీమాన్ కృష్ణమాచార్యులవారు ప్రాచీన భగవద్గీతను సమర్థించుచు శ్రీ వేదవ్యాసగారు ప్రదర్శించిన ఉపపత్తులను సయుక్తికముగా నిరసించినారు. అధిక శ్లోకములు ఆయా ప్రకరణములకు అనుగతములు కావు. అవిలేకున్ననే అచటి వాస్తవార్థము చక్కగా స్ఫురించును. ప్రక్షిప్తములలో కొన్ని దోషభూయిష్ఠములు. శ్రీవేదవ్యాసగారి వాక్యములలో పరస్పర వ్యాఘాతము లెన్నియో ఉన్నవి అనుచు శ్రీ కృష్ణమాచార్యులగారు సోదాహరణముగా వానిని నిరూపించినారు. ఈ రీతిగా సంప్రదాయ విషయములలో దోషోద్భావన గావించినవారు ఎంతటివారైనను నిస్సంకోచముగా వారి వాదమును ఖండించి యదార్థమును తెలుపుటలో శ్రీమాన్ కృష్ణమాచార్యులవారు కృతకృత్యులైరి అనుట నిశ్చయము.

వీరికి ఈ విమర్శనా వైదుష్యము తమ పితృపాదుల నుండియు తమ మాతా మహపాదులైన ఉ.వే.శ్రీమాన్ బుచ్చయ్యచార్యస్వామివారి నుండియు సంక్రమించినది. వీరి తండ్రిగారైన ఉ.వే.ప్ర.శ్రీమాన్ తిరువేంకటాచార్యులుగారు ఉభయ వేదాన్త నిష్ణాతులు. సంస్కృతాంధ్ర ద్రవిడ భాషలలో అనేక రచనలు గావించినారు. వీరి విమర్శనా వ్యాసములు లఘుకృతులు "శ్రీ వైష్ణవ పత్రిక" "ముముక్షువు" మున్నగు పత్రికలలో ప్రచురితములైనవి. వీనిలో నిరోష్ఠ్య రామానుజ చరిత్ర నిరోష్ఠ్య నిరూష్య శుద్ధాంధ్ర శఠకోప చరిత్ర మరింత మధురములు. 'అభినవ కూరేశ విజయము' తిరుప్పావై వాఖ్య రుచిరార్థ బోధిని' అపూర్వార్థ సంశోభితములు అవశ్య పఠనీయములునై ఉన్నవి.

అష్టాదశ రహస్యములను వీరు సంస్కృత శ్లోకములలో అనువదించిన తీరు అద్భుతము. ఇట్లే శ్రీమాన్ బుచ్చయాచార్యస్వామివారును ఉభయ వేదాన్తములను అపోశనము పట్టినవారు వీరి పాండిత్య ప్రకర్ష వీరి "నవరసమంజరి"ని చదివినచో అవగతము కాగలదు.

ఇట్టి మహనీయులకు పుత్రులుగా దౌహిత్రులుగా అవతరించిన శ్రీమాన్ కృష్ణమాచార్య స్వామివారు విపశ్చిదపశ్చిములగుటలో వింతయేమి? 'కారణ గుణా: కార్యే సంక్రామన్తి' గదా. ఆచార్య పర్యోఽయం చిరంవర్ధతామ్, అభివర్ధతామ్.

(శ్రీమాన్ కె.ఎస్.రామానుజాచార్యులు, నెల్లూరు. 'గానకళ' నుండి)

## గానకళ శ్రీరామమూర్తి అంటే అంతటి అభిమానమా!

గానకళ 'మే' సంచికలో నా శరీరస్థితిని గురించి వ్రాసిన కారణం ఇది. రేపు మనది కాదు అనే అభిప్రాయంతో ఒకవేళ అర్థంతరంగా 'గానకళ' రాకపోతే తర్జన భర్జన పడకుండా పరిస్థితిని గుర్తించగలరనే ముందుచూపుతో ఆ విషయాలు ప్రస్తావించవలసి వచ్చింది. దానిపై ఇంతటి స్పందన వస్తుందని నేను ఊహించలేదు. ఆరోజు నించి వుత్తరాలు, ఫోన్‌కాల్సు విపరీతంగా రావటం మొదలుపెట్టాయి. శ్రీ దూసి బెనర్జీ భాగవతారు (శ్రీకాకుళం) నుంచి వ్రాస్తూ నా కోసం అవసరమైతే రక్తం, కిడ్నీ, కళ్ళు ఏదైనా సరే ఇవ్వడానికి సిద్ధపడ్డారు. హైదరాబాదులో శ్రీమతి ఓలేటి విజయలక్ష్మి (ఓలేటి వెంకటేశ్వర్లుగారి శ్రీమతి) 5 శనివారాలు కఠోర ఉపవాసాలు చేస్తానని మొక్కుకున్నారు. (వెంకటేశ్వరస్వామి భక్తురాలామె). శ్రీ ఆర్.వి.రాజేశ్వరరావు (కొవ్వూరు) అడ్వకేటు - అమ్మవారికి పూజలు చేయించారట. ఇలా ఎందరెందరో వ్రాసారు.

వారిలో కొందరి పేర్లు - ప్రొఫెసరు ద్వారం భావనారాయణరావు (విశాఖ) శ్రీమతి ద్వారం వి.జె.లక్ష్మి, శ్రీ ఎస్.వి.రమణ (తిరుపతి) శ్రీ వి.గోవిందరాజన్, ఐ.ఎ.ఎస్., (న్యూఢిల్లీ) శ్రీ వి.వి.ఎల్.ఎన్. శాస్త్రి (కాకినాడ) శ్రీ ధూళిపాళ శివరామకృష్ణ శర్మ భాగవతార్ (జంగమహేశ్వరపురం) డా॥ పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి (నరసరావుపేట) శ్రీ ఎన్.వి.ఎస్.చలపతి (విజయవాడ) శ్రీ కొణికి సత్యనారాయణరావు (హైదరాబాదు) శ్రీమాన్ ఖండవిల్లి హనుమచ్ఛేషాచార్యులు (కాకినాడ) శ్రీ పేరి సుబ్బారావు (సుప్రసిద్ధ వయొలిన్ విద్వాంసులు) హైదరాబాదు. శ్రీ తాతపూడి వెంకట సుబ్బరాయ శాస్త్రి (వయొలిన్ వాదకులు) పల్లిపాలెం, శ్రీ ఎ.ఎస్.మోహనదాస్, (కళాభారతి, శృంగవరం) శ్రీ మంగు అప్పారావు (హైదరాబాదు) శ్రీ కొక్కొండ సుబ్రహ్మణ్య శర్మ ఆకాశవాణి నిలయ విద్వాంసులు, హైదరాబాదు, శ్రీ ధర్మాల వెంకటేశ్వరావు, (రిటైర్డు లెక్చరరు, ప్రభుత్వ సంగీత కళాశాల), హైదరాబాదు, శ్రీ తుర్లపాటి శంభయ్యాచార్య భాగవతార్, (గుంటూరు) శ్రీ ఆకెళ్ళ ప్రభాకరమూర్తి (సంగీత విద్వాంసులు), కాకినాడ. శ్రీమతి పుష్పా రాంమోహన్‌రావు (గాయని)(యు.ఎస్.ఎ) శ్రీ హెచ్.కృష్ణమూర్తి, మైసూరు, శ్రీమతి వై. శేషమణి (వయొలిన్ వాదకురాలు) హైదరాబాదు, శ్రీ కె.వి.ఎం.రావు (రాగసుధ అధ్యక్షులు) రాజమండ్రి, మున్నగు వారెందరో మరింకెందరో ....

వారందరికీ పత్రికాముఖంగా నా కృతజ్ఞతలందజేస్తున్నాను.

- సంపాదకుడు

(స్థలాభావం వల్ల కొన్ని పేర్లు ప్రచురించలేకపోయాను)

## మృదంగ శబ్ద బ్రహ్మ శ్రీ దండమూడికి సువర్ణ సింహతలాట ప్రదానోత్సవం

విజయవాడ స్థానిక శ్రీ శివరామకృష్ణ క్షేత్ర శ్రవణ సదనంలో 9-7-2000 సాయంత్రం కన్నులపండువగా ఎంతో వైభవంగా దండమూడి రామమోహన రావుగారికి సువర్ణ సింహ తలాట ప్రదానోత్సవం జరిగింది.

కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళాప్రవీణ, నాద సుధార్ణవ, మృదంగ శబ్ద బ్రహ్మ ఇత్యాది ఎన్నో బిరుదులు వరించిన శ్రీ దండమూడి వారికి వారి కళాజీవిత షష్టిపూర్తిని పురస్కరించుకుని కొందరు పురప్రముఖులు, శిష్యులు ఆహ్వాన సంఘంగా ఏర్పడి శ్రీ దండమూడి వారిని ఘనంగా సన్మానించారు. వర్షాన్ని సహితం లెక్కచేయకుండా సంగీత అభిమానులు, శ్రీ దండమూడివారి అభిమానులు, శిష్య ప్రశిష్యులు, అసంఖ్యాకంగా ఈ సన్మానం తిలకించి పులకించిపోయారు అంటే అతిశయోక్తి కాదు. దండమూడి రామమోహనరావుగారి ప్రముఖ శిష్యుడు శ్రీ మహదేవు లక్ష్మీ నారాయణరాజు (ఆకాశవాణి నిలయ కళాకారులు) వారి తండ్రిగారైన శ్రీమహదేవు రాధాకృష్ణం రాజు గారి స్మారకార్థం ఈ సువర్ణ సింహతలాటాన్ని ఆహ్వాన సంఘంకు అందజేసి సంగీత సాహిత్య కళానిధి శ్రీమాన్ ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యుల వారి కర కమలముల మీదుగా శ్రీ దండమూడికి అలంకరింపచేసారు. ఈ విధంగా శ్రీమహదేవు లక్ష్మీ నారాయణరాజు తమ గురు ఋణం, పితృఋణం తీర్చుకున్నారు. శ్రీ లక్ష్మీ నారాయణరాజు ధన్యజీవులు. ఎంతో అభినందనీయులు.

ముందుగా శ్రీ దండమూడి దంపతులకు శివరామకృష్ణ క్షేత్రం గేటు వద్దనుండి ఆహ్వాన సంఘం అధ్యక్షులు, కన్వీనర్ మిగిలిన సభ్యులు శిష్యులు శ్రీ ధర్మారావు, శ్రీ రత్తయ్య నాదస్వరంతో వేడుకగా తోడ్కొనివచ్చి వేదిక మీద ఆశీనులను చేసారు.

సన్మానసభా కార్యక్రమానికి ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది శ్రీ సి.వి.కె. ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘం కన్వీనర్ ప్రముఖ ఆడిటర్ శ్రీ సి.ఎస్. రంగస్వామి స్వాగతం పలికి సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్మయా మిషన్ అధ్యక్షురాలు శ్రీమతి డి. ఇందుమతి జ్యోతిని వెలిగించి సభను ప్రారంభించగా కుమారి టి.కె. సరోజ చక్కని ప్రార్థనా గీతాన్ని ఆలపించారు.

నాదసుధార్ణవ శ్రీ అన్నవరపు రామస్వామి, ప్రముఖ పత్రికా సంపాదకులు శ్రీ సి. రాఘవాచారి, ఆకాశవాణి సంచాలకురాలు శ్రీమతి ప్రయాగ వేదవతి - దండమూడి వారి సేవలను, వ్యక్తిత్వాన్ని కొనియాడారు.

ఆహ్వానసంఘ సభ్యులు శ్రీ మాశెట్టి రామమోహనరావు దండమూడిని పూలమాలతో అలంకరించగా ఆహ్వాన సంఘం తరపున సంఘ సభ్యులు శ్రీ కె.వి.రెడ్డి శ్రీ దండమూడిని పుష్ప కిరీటంతో అలంకరించారు. శ్రీ సి.వి.కె. ప్రసాద్ దండమూడి దంపతులను నూతన వస్త్రాలతో సత్కరించగా సువర్ణ సింహతలాటాన్ని శ్రీమాన్ కృష్ణమాచార్యులవారు శ్రీ లక్ష్మీ నారాయణరాజు సహకారంతో శ్రీ దండమూడి చేతికి అలంకరించారు. సన్మాన పత్రాన్ని శ్రీ యన్.సి.హెచ్.బి. ఆచార్య చదువగా శ్రీ రంగస్వామి శ్రీ దండమూడికి అందజేసారు.

ఆహ్వాన సంఘం పక్షాన శ్రీ విఘ్నవినాయక ప్రతిమను శ్రీ రంగస్వామి దండమూడి దంపతులకు అందజేసారు. శ్రీమతి డి. ఇందుమతి దండమూడి సుమతీ రామమోహనరావును పుష్పమాలతో నూతన వస్త్రాలతో సత్కరించారు. ఎందరో సంగీత సభా నిర్వాహకులు, సంగీత అభిమానులు శిష్య ప్రశిష్యులు, పుర ప్రముఖులు, శ్రీ దండమూడి దంపతులను పూలమాలలతో శాలువాలతో నూతన వస్త్రాలతో సన్మానించారు. ఆహ్వాన సంఘం తరపున సంఘ సభ్యులకు, సభను అలంకరించిన ప్రముఖులకు జ్ఞాపికలు అందజేసారు.

పురప్రముఖులు, అభిమానులు, శిష్య ప్రశిష్యులు చేసిన సన్మాన కార్యక్రమాన్ని శ్రీ మోదుమూడి సుధాకర్ నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుండి ఎందరో ప్రముఖులు పంపించిన అభినందన సందేశాలకు శ్రీ సి.వి.పి. శాస్త్రి చదివి వినిపించారు. సన్మానకర్త శ్రీమాన్ కృష్ణమాచార్యులవారు శ్రీ దండమూడిని కొనియాడుతూ చక్కని ప్రసంగం చేసారు. అనంతరం శ్రీ దండమూడి తనకు జరిగిన సన్మానానికి ఉచిత రీతిన సమాధానం ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేసారు.

శ్రీ టి.కె.యల్. నరసింహాచార్యులు వందన సమర్పణతో సన్మాన సభా కార్యక్రమం ముగిసింది. సభా కార్యక్రమానికి ముందు సద్గురువులకు నీరాజనంగా శ్రీ దండమూడి ప్రముఖ శిష్యులు శ్రీ మహదేవు లక్ష్మీనారాయణరాజు బృందం లయ విన్యాసం సంగీతజ్ఞులను ఎంతగానో ఆకట్టుకుని కరతాళ ధ్వనులు, ప్రశంసలు అందుకుంది. శ్రీ లక్ష్మీ నారాయణరాజు మృదంగం, శ్రీ పి.యస్. ఫల్గుణ్,కంజీరా, శ్రీ యం. హరిబాబు ఘటంతో సాగిన లయ విన్యాసం ఒక ప్రత్యేకతను సంతరించుకుంది.

టి.కె.యల్.ఎన్.

## నృత్య రవళి నూతన సాంస్కృతిక సభ ఆవిర్భావం

నృత్యరంగంలో కృషి చేస్తూ వివిధ గురువుల వద్ద, వివిధ సంస్థలలో నాట్యాన్ని అభ్యసిస్తూ పైకి వస్తున్న కళాకారులను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి ప్రోత్సాహం అందించాలనే సత్సంకల్పంతో ఏర్పాటైన నృత్య రవళి సంస్థ ప్రారంభోత్సవ సభ 20-6-2000 తేది విజయవాడ స్థానిక శివరామకృష్ణ క్షేత్రంలో జరిగింది. 20,21 తేదీలలో రెండురోజుల నృత్యోత్సవంగా ఏర్పాటైన కార్యక్రమంలో ముందుగా 20వ తేదీ ఏర్పాటైన సభా కార్యక్రమానికి ప్రముఖ పత్రికా సంపాదకులు శ్రీ సి.రాఘవాచారి అధ్యక్షత వహించగా ఆకాశవాణి సంచాలకురాలు శ్రీమతి ప్రయాగ వేదవతి జ్యోతిని వెలిగించి సభను ప్రారంభించారు.

నూతన సంస్థ అధ్యక్షులు శ్రీ యల్. విజయకుమార్, కార్యదర్శి శ్రీ యం. విజయకుమార్‌లు సభా కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. సభానంతరం యువనర్తకి కుమారి డిమోస్‌గోరా ప్రదర్శించిన నారాయణ తీర్థతరంగం, కుమారి భాగవతుల వెంకటనాగ సౌమ్య ప్రదర్శించిన డా॥ బాల మురళీ రాగమాలిక తిల్లానా, మాస్టర్ సురేంద్రనాథ్ ప్రదర్శించిన శివతాండవం మొ॥ అంశాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. కరతాళ ధ్వనులు అందుకున్నాయి. ఈ కార్యక్రమాలకు నాట్యాచార్య భాగవతుల వెంకటరామశర్మ నట్టువాంగం నిర్వహించగా శ్రీమతి వి. విజయలక్ష్మి శ్రీ మండా కృష్ణమోహన్ చక్కని గాత్ర సహకారం అందించారు. శ్రీ పి. ఆంజనేయులు వయొలిన్, శ్రీ యం. విజయకుమార్ మృదంగం, శ్రీ ఎస్.సీతారాం వేణువుపై చక్కని వాద్య సహకారం అందించారు. నూతన సంస్థ అధ్యక్షులు శ్రీ విజయకుమార్ నాట్యాచార్యులను, నర్తకీమణులను కళాకారులను శాలువలు, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలలో సత్కరించారు.

21వ తేది రెండవరోజు ముందుగా నాట్యాచార్య జోస్యుల శ్రీరామచంద్రమూర్తి నృత్య దర్శకత్వంలో, నట్టువాంగ నిర్వహణలో కుమారి పి. దేదీప్య ప్రదర్శించిన అన్నమయ్య కీర్తన అంశం, పి. దివ్య ప్రదర్శించిన అష్టపది హరిరిహముగ్ధవ అంశం, దేదీప్య దివ్య కలిసి ప్రదర్శించిన శ్రీ గణపతిని సేవింపగరారే అంశం, దేదీప్య, లాస్యలు ప్రదర్శించిన తిల్లానా అంశాలు ప్రేక్షకులను అలరించాయి. అనంతరం నాట్యాచార్య శ్రీ యల్లాజోస్యుల రామకృష్ణ నట్టువాంగ నిర్వహణలో వారి శిష్యురాలు ప్రముఖ యువనర్తకీమణి కుమారి యన్.ఉషా మాధవి ప్రదర్శించిన సంగీత సామ్రాజ్య సంచారిణీ, అష్టపది, రాగమాలిక, గోవర్ధన గిరిధారి తరంగం అంశాలు లాస్యాభినయ ప్రధానంగా సాగి ప్రేక్షకుల కరతాళ ధ్వనులు అందుకున్నాయి.

చివరిగా నాట్యాచార్య భాగవతుల వెంకట్రామ శర్మ నట్టువాంగ నిర్వహణలో కుమారి పి. సుచిత్ర, పి.ప్రజ్ఞ, ప్రదర్శించిన శివశివ భవ తరంగం, ఏమొకో చిగురుటధరమున అన్నమాచార్య కీర్తన, నగుమోము, భామాకలాపం అంశాలు ప్రేక్షకుల మన్ననలు పొందాయి. శ్రీమతి విజయలక్ష్మి గాత్రం, శ్రీ ఆంజనేయులు వయొలిన్, శ్రీ విజయకుమార్ మృదంగం, శ్రీ సీతారాం వేణువుపై సహకరించారు. నాట్యాచార్యులకు కళాకారులకు సంస్థ అధ్యక్షులు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. నాట్యాన్ని ప్రోత్సహించడానికి ప్రత్యేకించి సంస్థను ప్రారంభించి కృషి చేస్తున్న సంస్థ నిర్వాహకులు ఎంతో అభినందనీయులు. రానున్న కాలంలో మరిన్ని మంచి నృత్య కార్య క్రమాలు ప్రేక్షకులకు అందజేస్తారని ఆశిద్దాం

టి.కె.యల్.యన్.

## వేడుకగా గాయక సార్వభౌముల వర్ధంతి ఉత్సవాలు

గాయకసార్వభౌమ సంగీతపరిషత్ నిర్వహణలో ప్రముఖ విద్వాంసులు శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారి 49వ వర్ధంతి ఉత్సవాలు 6 రోజులు స్థానిక శివరామకృష్ణ క్షేత్రంలో ఘనంగా స్వర నీరాజనంగా నిర్వహింపబడి సంగీత ప్రియులకు వీనుల విందు చేసాయి.

జూన్ 29వ తేదీ నుండి జూలై 4వ తేదీ వరకు జరిగిన ఉత్సవాలలో ముందురోజు 29వ తేదీ ఉదయం 7.30 ని॥లకు సత్యనారాయణపురం పురవీధుల గుండా శ్రీవారి చిత్రపటాన్ని ఊరేగింపుగా వేదిక వద్దకు తీసుకువచ్చి అనంతరం ఉత్సవ ప్రారంభ సభను నిర్వహించారు కార్యకర్తలు. ప్రారంభ సభకు సంస్థ ఉపాధ్యక్షులు ప్రముఖ ఆడిటర్ శ్రీ సి.యన్. రంగస్వామి అధ్యక్షత వహించగా, పారుపల్లి సంగీత సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఓగిరాల రాధాకృష్ణమూర్తి జ్యోతి ప్రజ్వలనం చేసి సభను ప్రారంభించారు. కుమారి మల్లాది స్వాతి శ్రావ్యంగా ప్రార్థనా గీతాన్ని ఆలపించారు. శృంగేరి శంకర మఠం ధర్మాధికారి శ్రీ కె. ఉమామహేశ్వరుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

శ్రీ రావూర్ల జనార్ధనరావు (మచిలీపట్నం) శ్రీ నిడనూరు లక్ష్మీనారాయణ (ఒంగోలు)ల శ్రీ రామకృష్ణయ్య పంతులుగారి జీవిత విశేషాలను కొనియాడారు. కార్యదర్శి శ్రీ మోదుమూడి సుధాకర్ వందన సమర్పణతో సభాకార్యక్రమం ముగిసింది.

29వ తేదీ మొదటిరోజు, జూలై 2వ తేది ఆదివారం ఉదయం సాయంత్రం సంగీత సభలు జరిగాయి మొత్తం 36 సంగీత కచేరీలు సుమారు 100 మంది కళాకారులు శ్రీవారి శిష్య ప్రశిష్యులు ఈ సంగీత సభలలో పాల్గొని స్వరనీరాజనంగా తమ భక్తిని చాటుకున్నారు. జూలై 3వ తేది పంతులుగారి ప్రముఖ శిష్యులు సంగీత సాహిత్య కళానిధి శ్రీమాన్ యన్.సి.హెచ్. కృష్ణమాచార్యులు వారి వయొలిన్ సోలోతో సంగీత కార్యక్రమాలు విజయవంతంగా ముగిసాయి. అనంతరం నిర్వాహకులు కళాకారులకు చక్కని విందు భోజనం ఏర్పాటు చేసారు.

4వ తేది ఉదయం 9గం॥లకు గురుస్తుతి బృందగానం జరిగింది. గాయక సార్వభౌములపై డా. బాలమురళీ శ్రీమాన్ కృష్ణమాచార్యుల వారు, శ్రీ మోదుమూడి సుధాకర్, శ్రీ యన్.సి.హెచ్ బుచ్చయా చార్యులు రచించిన ఐదు కీర్తనలను బృందగానంగా పాడి శ్రోతల మన్ననలు అందుకున్నారు కళాకారులు. శ్రీ మోదుమూడి సుధాకర్ నిర్వహణలో సాగిన ఈ బృందగానంలో శ్రీమతి అంజనా సుధాకర్, శ్రీ మోహనవంశి, కుమారి రుక్మిణి, కుమారి స్వాతి కీర్తనలు గానం చేయగా శ్రీ కొండపల్లి శ్రీనివాస్ వయొలిన్, శ్రీ యస్. కిరణ్ కుమార్ మృదంగం, శ్రీ ఐ. ఆంజనేయ శాస్త్రి ఘటంపైన చక్కని వాద్య సహకారం అందించారు.

అనంతరం జరిగిన ఉత్సవ ముగింపు సభలో సంగీత సాహిత్య కళానిధి శ్రీమాన్ యన్.సి.హెచ్. కృష్ణమాచార్యులవారు గురువర్యుల జీవిత విశేషాలను, వారితో తమ సాన్నిహిత్యాన్ని గురువులకు ఉండవలసిన లక్షణాలను వివరిస్తూ చక్కని ప్రసంగం చేసారు.

అనంతరం కార్యదర్శి శ్రీ మోదుమూడి సుధాకర్ తమకు ఈ ఉత్సవ నిర్వహణకు సహకరించిన కళాకారులకు దాతలకు, అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసారు. వచ్చే ఏడు వర్ధంతిని పురస్కరించుకుని జూబిలీ ఉత్సవాలు విశేషంగా నిర్వహించ తలపెట్టామని దానికి తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి వైభవంగా సద్గురువుల ఉత్సవాలను నిర్వహిస్తున్న శ్రీ గాయక సార్వభౌమ సంగీత పరిషత్ నిర్వాహకులు, సహకరిస్తున్న వదాన్యులు అందరూ అభినందనీయులే.

టి.కె.యల్.యన్.

## సంగీత సద్గురువర్యుల ఆరాధనోత్సవములు

గాయక సార్వభౌమ శ్రీ పారుపల్లి రామకృష్ణ పంతులుగారి ప్రముఖ శిష్యులు 'నాద సుధార్ణవ' శ్రీ అన్నవరపు రామస్వామి నిర్వహణలో గాయక సార్వభౌమ శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారి 49వ, శ్రీ సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రుల వారి 82వ ఆరాధనోత్సవాలు స్థానిక శివరామకృష్ణ క్షేత్రంలో 4.7.2000 నుండి 8.7.2000 వరకు 5 రోజులు వైభవంగా జరిగాయి. శ్రీపంతులుగారి శిష్య ప్రశిష్యులు 5రోజులు ఉత్సవాలలో పాల్గొని ఉత్సవాలను దిగ్విజయంగా జరిపించారు. 4వ తేది ఉదయం 8గం.లకు అలంకార్ సెంటర్‌లో గల శ్రీరామకృష్ణయ్య పంతులుగారి విగ్రహం వద్ద గురుపూజను నిర్వహించి సాయంత్రం 6గం.ల నుండి శివరామకృష్ణ క్షేత్రంలో సంగీత కచేరీలు ప్రారంభించారు. 4వ తేది నుండి 8 వరకు 5 రోజులు సాయంత్రం 6గం.ల నుండి శివరామకృష్ణ క్షేత్రంలో సంగీత కచేరీలు ప్రారంభించారు. 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు 5 రోజులు సాయంత్రం, 5వ తేదీ ఆఖరిరోజు ఉదయం, సాయంత్రం సంగీత కచేరీలు జరిగాయి. సుమారు 90 మంది గాత్ర, వాద్య సంగీత కళాకారులు ఈ సంగీత సభలలో పాల్గొని సద్గురువుల పట్ల తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. 8వ తేది ఆఖరిరోజు ఉదయం సంగీత సభల అనంతరం కళాకారులందరికి చక్కని విందుభోజనం ఏర్పాటుచేసారు కార్యకర్తలు. 8వ తేది ఆఖరిరోజు నాదసుధార్ణవ శ్రీ అన్నవరపు రామస్వామి వయొలిన్ సోలో కచేరీతో సంగీత సభలు ముగిసాయి. శ్రీ అన్నవరపు రామస్వామి తమ కచేరీ అనంతరం తమకు సభల నిర్వహణలో సహకరించిన కళాకారులందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసారు. హైదరాబాదులో కూడా శ్రీ పంతులుగారి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ఇలా అన్నిచోట్ల తమ గురువుగారి ఉత్సవం జరగడం తమకు ఎంతో ఆనందంగా ఉంది అని శ్రీ రామస్వామి చెప్పారు. ఎంతో వైభవంగా విజయవాడ శ్రీ శివరామకృష్ణ క్షేత్రంలో వరుసగా 10 రోజులు శ్రీరామకృష్ణయ్య పంతులుగారి ఉత్సవాలు దిగ్విజయంగా నిర్వహింపబడి సంగీత ప్రియులకు వీనులవిందు చేసాయి. ఉత్సవ నిర్వాహకులు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన సంగీత అభిమానులు, స్వచ్ఛందంగా పాల్గొన్న కళాకారులు అందరూ ఎంతో అభినందనీయులు. రాబోయే కాలంలో మరిన్నిచోట్ల మరిన్ని సభలవారు సద్గురువుల ఉత్సవాలు నిర్వహిస్తారని ఆశిస్తూ..............

టి.కె.యల్.యన్.

## గానకళకు విరాళాలు

శ్రీ వి.గోవిందరాజన్, ఐ.ఏ.యస్., (న్యూఢిల్లీ) రూ. 250/-, శ్రీ హెచ్. కృష్ణమూర్తి (మైసూరు) రూ. 200/-, ఎన్.మీనాక్షి (హైదరాబాదు) రూ. 200/- శ్రీ కొలంక అనిల్ కుమార్ (హైదరాబాదు) రూ. 151/- అందజేసారు. వారికి కృతజ్ఞత.

- సంపాదకుడు

## గ్రంథ సమీక్ష

స్వర రాగసుధ : "సంగీత సాహిత్య కళానిధి" శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుల వారి "కళాజీవిత షష్టిపూర్తి" సందర్భంగా విడుదలైన శ్రీవారి సంగీత వ్యాసాల సంకలనమే ఈ 502 పేజీల డెమ్మీ 1/8 పుస్తకం.

ఆచార్యులవారు గానకళ, నాట్యకళ, మున్నగు ప్రముఖ పత్రికల యందు, విశేష ప్రచురణలందు, వాణిలోనూ, ఇతరత్రా ప్రచురితమైన అమూల్య వ్యాసాలు 55 ఇందు నిక్షిప్తమై ఉన్నవి. సాధికారంగా వ్రాయబడిన ఈ వ్యాసాలు విజ్ఞాన చంద్రికలుగాను, వివరణాత్మక సందేశాలుగాను పరిఢవిల్లుతాయనడంలో సందేహం లేదు.

వీటిని ఏర్చికూర్చిన జగన్నాథాచార్యులుగారు అభినందనీయులు. కృతి స్వీకర్త శ్రీ సి.వి.కె. ప్రసాద్ సంస్తవనీయులు. విలువ కట్ట వీలు లేనంతటి ఈ అమూల్య అపురూప సంకలనం వెల రూ. 80/- మాత్రమే.

ప్రతులు దొరకు చోటు : ఎన్.సి.హెచ్. జగన్నాథాచార్యులు ఎస్.సి. మహిళా కళాశాల, కొత్తగూడెం - 507101 మరియు ఎన్.సి.హెచ్. బుచ్చయాచార్యులు - గోవిందరాజులు నాయుడు వీధి, సూర్యారావుపేట, విజయవాడ - 520002.

## సావనీరు విడుదల

ఈ ఉత్సవ సందర్భంగా ప్రచురణ చేసిన 'సంగీత సాహిత్య కళావిపంచి' ప్రముఖుల సందేశాలతో అనేక సందర్భములలో తీసిన ఆచార్యులవారి ఛాయా చిత్రాల సముదాయంతో చూడముచ్చటగా వెలువడింది.

## స్పిక్‌మెక్‌లో ఒ.ఎస్. త్యాగరాజన్ గానం

కాకినాడ చాప్టరు అధ్వర్యములో 17-7-2000న శ్రీరామకృష్ణ పబ్లిక్ స్కూలులో (శాంతినగర్, కాకినాడ) సుప్రసిద్ధ గాత్ర విద్వాంసులు శ్రీ ఒ.ఎస్. త్యాగరాజన్ గానం విద్యార్థినీ విద్యార్థులను, సంగీత ప్రియులను అలరించింది. ప్రధానంగా శంకరాభరణ రాగం విస్తరించి పాడుతూ రాగాలాపన క్రమాన్ని విశదీకరించారు. ఏ స్వరం దగ్గర ఆపి ఆపైన తిరిగి ఏ స్వరం దాకా విస్తరించాలి ఆ పిమ్మట అవరోహణ క్రమంలో ఎంతవరకు దిగి స్వరాల వద్ద నిలపాలో తెలియజేసారు.

శ్రీ రంజని, అసావేరి లాంటి రాగాలలో కీర్తనలు పాడారు. డిమాన్‌స్ట్రేషన్ కన్న గానానికే వీరు ప్రాధాన్యత నిచ్చారు. వీరికి శ్రీ ఎన్.సి. మాధవ్ (నిలయ విద్వాంసులు, విశాఖ, ఆకాశవాణి) వయొలిన్‌తోను, శ్రీ కె.యోగీష్ (బి.హై., కళాకారులు) రాజమండ్రి మృదంగంతోను సహకరించారు.

పాఠశాల కరస్పాండెంట్ మరియు సెక్రటరీ సుప్రసిద్ధ న్యాయవాదులు, సంఘసేవకులు శ్రీ పి.ఎస్.ఆర్.కె. తిమ్మాజీరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## సంగీతాభిమాని అయిన డాక్టరు విశేష సేవలు

లయన్ డా. ఆర్.వి. రమణరావు, M.J.F.M.B.B.S., D.E.CH., MRSH (London) కాకినాడలో శ్రీ కుసుమ నర్సింగ్‌హోమ్, మరియు శ్రీ కుసుమ పోలీక్లినిక్‌కు మేనేజింగ్ డైరెక్టరు. లయన్స్ క్లబ్ సెక్రటరీ మరియు మెడికల్ డైరెక్టరు. హానరరీ మెంబరు - రాయల్ సొసైటీ ఆఫ్ హెల్త్ (లండన్) లైఫ్ మెంబరు అండ్ ఎగ్జిక్యూటివ్ మెంబరు - ఇండియన్ మెడికల్ అసోసియేషన్, కాకినాడ. ఎ.పి.నర్సింగ్‌హోమ్స్ అసోసియేషన్, కాకినాడ. మెంబరు ఫర్ ఫేమిలి కౌన్సిలింగ్ సెంటర్, తూ.గో.జిల్లా. కాకినాడ.



1979లో బెస్ట్ సోషల్ వర్కర్‌గా, ప్రిన్సిపాల్ రంగరాయ మెడికల్ కాలేజీ , కాకినాడ నుండి బహూకృతి - బాల బాలికలకు విశాఖ, కాకినాడలలో స్పోర్ట్సు నిర్వహణ చేసారు. కాకినాడ నుండి కత్తిపూడి వరకు మారెథన్‌రన్ నిర్వహించారు. లయన్స్ ఇంటర్‌నేషనల్ క్లబ్ 2000 మిలినీయంలో ప్రపంచ పరిధిలో అగ్రగామిగా "మెల్విన్ జోన్స్‌ఫెలో" (MJF) ఎన్నికయారు. గవర్నర్ ఆఫ్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 324చే 9.7.2000న డిస్ట్రిక్ట్ సెక్రటేరియేట్ మీటింగులో బెస్టు డాక్టరుగా మెడికల్ కేంప్స్, మెడికల్ అవేర్‌నెస్ చేసిన డాక్టరుగా 1999-2000 సంవత్సరానికి ఎన్నికయారు. బహూకృతి పొందారు. జన్మభూమి కార్యక్రమంలో మెడికల్‌కేంపులు నిర్వహించినందుకు మంత్రివర్యుల ప్రశంసా పరంపరలు పొందారు.

రిక్షా కార్మికులు మున్నగు బీదజనులకెందరికో సేవచేసి ధనమే పరమార్థంగా చూసుకోక, ఉన్నదానితో సంతృప్తి పడి సేవాధర్మాన్ని, మానవతా విలువలను మననం చేసికొన్న ఉదార మనస్కుడీయన. నిష్కపటి. వాస్తవాన్ని వాస్తవంగా చెప్పే గుండె నిబ్బరం గల సాహసోపేతి ఈయన. సంగీతమంటే ఆరోప్రాణం వీరికి. సంగీతాన్నాశ్వాదించగల రసజ్ఞత కలిగినవారు. కనకనే అందరిలో పరమాత్మను చూడగలుగుతున్నారు వీరు. ఇటువంటి మహోన్నతులు మనకెందరో కావాలి. అట్టివారివలననే సమాజం, దేశం బాగుపడుతుంది.

డాక్టరుగారికి శతాధికవత్సరాలు సేవచేసే భాగ్యాన్ని కలుగజేయమని భగవంతుని ప్రార్థిద్దాం.

మునుగంటి శ్రీరామమూర్తి

## చతుర్ధండీ ప్రకాశిక

శ్రీ వేంకటమఖి విరచిత సంగీత ప్రామాణిక గ్రంధము 'చతుర్దండీ ప్రకాశిక'ను సంగీత కళాప్రపూర్ణ శ్రీ ద్వారం భావనారాయణరావు కొన్నేళ్ళు శ్రమించి ప్రతి పదార్థ సమన్వితంగా, తాత్పర్య సహితంగా సంగీతలోకానికి తెలుగులోకానికి అనువదించి సమర్పించారు. ఇందు పీఠిక గాక 9 ప్రకరణాలున్నవి. రాగాల క్షణము (అను బంధమును) చేర్చారు. శ్రీ ద్వారం భావనారాయణరావు వ్రాసిన పీఠిక చదవగానే ఈ ఉద్గ్రంథంలోని శీర్షికలన్నీ సంక్షిప్తంగా అవగాహన అవుతాయి. గ్రంధపఠనంలోకి వెడితే సరేసరి ! దిగ్దంతులైన సంగీత కళా ఆచార్య శ్రీ టి.ఎస్. పార్థసారధి, డాక్టర్ ఎం. బాల మురళీకృష్ణ, డాక్టర్ ఆర్. సత్యనారాయణ, డాక్టర్ ఎస్. ఆర్. జానకిరామన్, డాక్టర్ ఎన్. రామనాధన్, సంగీత కళా ప్రపూర్ణ శ్రీమాన్ ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యులు ఈ గ్రంధం గురించి ముందు మాటలో వారి అమూల్యమైన సాభిప్రాయాలను తెలిపారు. శ్రీమాన్ ఎన్.సి.హెచ్. వారైతే "కృతజ్ఞత" అనే శీర్షికలో వారి అభిప్రాయాన్ని తెలియజేసారు. భావనారాయణ రావు గారు గ్రంధాన్ని అనువదించటమే గాక చక్కని వ్యాఖ్యానాన్ని గూడా సమయోచితంగా అందించడం విశేషం. 643 పేజీలు డెమ్మి 1/8 చక్కని బైండుతో బాపుగారి చిత్రంతో (సరస్వతీ మాత మరియు దీక్షితరు) చూడముచ్చటగా అచ్చయిన ఈ పుస్తకం సంగీతజ్ఞులందరి యింట, గ్రంథాలయాలలోను విద్యా సంస్థలలోనూ ముఖ్యంగా వుండతగిన గ్రంధరాజం. ఇంతటి బృహత్తర కార్యక్రమానికి (ప్రచురణ)కు ప్రధాన పోషకులుగా నిలబడి చేయూత నిచ్చిన శ్రీ సూరపనేని విజయకుమార్‌ని ప్రస్తుతించవలసి వుంది. దీని వెల రూ. 300/- ప్రతులు దొరుకు చోటు శ్రీ ద్వారం పబ్లికేషన్సు - 17 గెజిటెడ్ ఆఫీసర్సు కాలనీ - ఇసుకతోట, విశాఖపట్నం - 530 022 ఫోన్ నెం. 0891 - 543465 మరియు శ్రీ నేమాని వెంకటరమణ "శ్రీనిలయం" 16/9 మునిరెడ్డికాలనీ, శ్రీ పద్మావతీ నగర్ (వెస్టు), తిరుపతి - 517 502. ఫోన్ నెం : 08574 - 41079.

## ఆత్మకూరి మణవాళ స్వామిగారికి భార్యా వియోగం

సంగీత విద్వర్సభ (రి) కాకినాడ గౌరవాధ్యక్షులు మణవాళ స్వామిగారి ధర్మపత్ని శ్రీమతి చిట్టెమ్మగారు ఇటీవల పరమపదించారు. ఆమె ఆధ్యాత్మిక చింతనాపరురాలు, శ్రీకృష్ణతత్త్వ ప్రచారకురాలు, సంగీత విదుషి, సంగీత పోషకురాలు. ఆమె పరమపదించిన సందర్భంగా "మోక్ష ప్రదాన సంగీత లహరి" కార్యక్రమాన్ని మణవాళ స్వామి గారింట "సత్కళావాహిని" వారు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆ సందర్భంగా శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి మాట్లాడుతూ చిట్టెమ్మగారి గుణగణాలను ప్రస్తుతించారు. శ్రీ ఇ.వి. కృష్ణమాచార్యులు - సత్కళావాహిని అధ్యక్షురాలు శ్రీమతి కె. రత్న కుమారి, కార్యదర్శిని శ్రీమతి జి. సరోజిని, శ్రీమతి మల్లవరపు సరోజిని మున్నగువారు ప్రసంగించారు. పురప్రముఖులు ఎందరో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ మణవాళస్వామి మాట్లాడుతూ వారి శ్రీమతిగారి పేర ప్రముఖ సంగీత సంస్థలకు ద్రవ్యరూప సహాయ మందించగల మన్నారు.

రామస్వామి అయ్యర్, పిల్లలకు సంగీతం నేర్పించాలన్న ఆశతో, కుటుంబాన్ని తిరుచ్చికి మార్చారు. మహాలింగం అన్న గౌతమ్, అక్కదేవకిలను, జాలర గోపాల అయ్యర్ వద్ద సంగీత శిక్షకు ఏర్పాటు చేశారు. గౌతమ్ వేణువు, దేవకి గాత్ర సంగీతంలో చేర్చారు. మహాలింగం పీలగా, దుర్భలుడుగా వున్నందున వేణువు బదులు గాత్ర సాధనలో చేర్చారు. మహాలింగం, ఎలాగో వేణువును సంపాదించి రహస్యంగా సాధన చేయసాగాడు. సుశ్రావ్యనాదం వెలువడింది. తనను తానే నమ్మలేక పోయాడు. దైవదత్తమైన ప్రతిభ అది.

తండ్రి రామస్వామి అయ్యర్, కొడుకు ప్రతిభను గుర్తించి, అనాడు సుప్రసిద్ధ వేణువాదకులైన, పల్లడం సంజీవరావుగారి వద్దకు బాల మహాలింగంను తీసుకెళ్ళారు. ఆరేళ్ల బాలుడేమి? వేణువాదనమేమి అంటూ నిర్లక్ష్యంగా చూచి వెళ్ళిపోయారు పల్లడం వారు. మహాలింగం ఆత్మాభిమానానికి అదొక పెద్ద అఘాతంగా మారింది. ఏకలవ్యుడిలా సాధన కావించాడు.

ఇరవైఏళ్ళ తర్వాత! మహాలింగం వేణుగాన కచ్చేరి ఏర్పాటు జరిగింది.కచ్చేరి ప్రారంభమైంది. పల్లడం వారు దూరంగా కూర్చొని వుండటం మాలి గమనించాడు. బాల్యంలో తనకు జరిగిన అవమానం మరువలేకపోయారు. కచ్చేరి ఆపి, సంజీవరావు గారి వైపు వేలెత్తి చూపుతూ దగ్గరకు ఆహ్వానించారు. అయన గారు మాలిని సమీపించారు.

మీ గురువు గారు మీలాగే వాయించే వారు కదా? అని కచ్చేరి సాగించారు. పల్లడం వారు అవమాన భారంతో వెళ్ళి తమ స్థానంలో కూర్చొన్నారు. 1933లో మైలాపూర్ (మద్రాస్)లో త్యాగరాజ సంగీతోత్సవం జరిగింది. పదమూడేళ్ళ మహాలింగం వేణువాద్య వైశారద్యానికి సంగీత దిగ్గజాలు ముగ్ధులయ్యారు. సంగీతాభిమానులు తమ రిస్ట్ వాచీనిచ్చారు. తమ పర్సులలోని పైకం కుమ్మరించారు. తాము కప్పుకొన్న పట్టు ఉత్తరీయాలను కానుకగా సమర్పించారు. కచ్చేరి మధ్యలో ఎం.ఎస్. గోపాలకృష్ణన్ గారి తండ్రి పరూర్ సుందరం అయ్యర్ ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్ లేచిపోయారు. మాలి తండ్రి, రామస్వామి అయ్యర్ దిగ్భ్రాంతి చెందారు. మరో పది నిముషాల్లో ఆ మహనీయులు, దుకాణం నుండి కొని తెచ్చిన పట్టు వస్త్రాలతో, బాల మహాలింగంను సత్కరించి ఆనంద భాష్పాలతో ఆశీర్వదించారు. మాలి తండ్రి రామస్వామి అయ్యర్ అమితానందం చెందారు. పుత్రోత్సాహము తండ్రికి అన్న సుమతి శతక కారుని మాట సార్ధకమైంది. మహాలింగం కీర్తి మైసూరుకు వ్యాపించింది. మహారాజా నాల్వడి కృష్ణరాజ ఒడెయర్ మాలి వేణువాదనంతో సంతుష్టులై ఘన సన్మానం చేసి, మరీ మరీ విచ్చేయ కోరారు.

మాలి ఫిడేలు వాదనంలో కూడా ప్రశస్తి గడించారు. ఎంతగానో ప్రేమించిన అన్న గౌతమ్ అక్క దేవకి గార్ల అకాల మరణం మాలిని పూర్తిగా కృంగ దీసింది. వారి వియోగాన్ని భరించ లేకపోయారు మాలి. జీవితంలో శూన్యం అవరించింది.

సంగీతంలో తాళం తప్పని మాలి వ్యక్తిగత జీవితంలో తాళం తప్పారు. సంగీత ప్రపంచానికే అదొక కోలుకోలేని దెబ్బ. తన వేణువును తానే తయారు చేసుకొన్నారు మాలి.

ఎలెన్ డ్రైయర్ అనే అమెరికన్ మహిళను పెళ్ళాడారు. 1980లో అమెరికా వెళ్ళి 1985లో స్వదేశం వచ్చారు. మహాలింగం తాగుడుకు బానిసగా మారారు. కచ్చేరీలకు సమ్మతించి, చివరి క్షణంలో తప్పించుకొనే వారు.

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్, డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి పెద్దల అహ్వానాన్ని కూడా తప్పించుకొనేవారు. చాలా కాలం తర్వాత రాష్ట్రపతి భవన్‌లో కచ్చేరి చేశారు. బాగున్న కాలంలో పలు చోట్ల కచ్చేరీలు చేసి ఘన సన్మానాలందుకొన్నారు.

డా.ఎన్. రమణి, డా.ప్రపంచం సీతారామ్, టి.ఎస్. శంకరన్, సి.ఎం. మధురానాధ్ వంటి శిష్యులనెందరినో నంగీత ప్రపంచానికి అందించారు. 1965 భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' ప్రశస్తితో గౌరవించింది. గౌరీ శంకర శిఖర మధిరోహించిన కళామూర్తి మాలి, అన్ని విధాలా పథభ్రష్టులు కావటం అత్యంత విషాదకరం.

వేణుగాన లోకంలో మహోజ్వల తారగా వెలిగిన మాలి 31-5-1986 లో కన్ను మూశారు. మిత్రులు ఒత్తిడి చేయగా తన ఆత్మకథ సంగ్రహంగా తెలిపారు. అందలి ముఖ్యాంశాలివి :

చెప్పుకోదగిన గురువు లేకుండానే ఐదవ ఏటనే మొదటి కచ్చేరి చేశాను. 7వ ఏట మైలాపూర్‌లోని త్యాగరాజ అకాడమీలో గొప్ప కచ్చేరి. ప్రముఖ సంగీత విద్వాంసులు శాలువాలతో సత్కరించారు. 9వ ఏట నుండే, పెద్దకళాకారులతో నమానంగా సంభావన లందుకొన్నారు.

దక్షిణామూర్తి పిళ్ళై, అళగ తంబిపిళ్ళై, పాపా వెంకటరామయ్య, రాజమాణిక్యం పిళ్ళై, టి.చౌడయ్య, టి.ఎస్. మణి అయ్యర్ వంటి సహవాద్యకారులతో కచ్చేరీలు చేశాను. తండ్రి శిక్షణలో పెరుగుతూ, ప్రాచీన గ్రంధాల అధ్యయనం, పాఠశాల చదువు రెండవ తరగతి వరకే! ఆంగ్లంలో సంగీత రచనలు మూడో నాలుగో, చేశాను. అవి అప్రకటితాలు.

1936లో విదేశాహ్వానం. తండ్రి అనుమతి నిరాకరించినందున వెళ్ళలేదు. నిరంతర ఆధ్యాత్మిక చింతన, అప్రధాన విషయాలపట్ల అసక్తి, వేణువు నాకు అత్యవసరం. కాని అది వ్యక్తిగత జీవితం కోసం కాదు.

అదొక అయోమయ స్థితి. ఏదో ఒక కారణంగా గొప్ప అవకాశాలు వదులుకొన్నాను. విదేశీ యాత్రలు, జాతీయ పురస్కారాలు వాటిలో కొన్ని మిత్రుల ఒత్తిడి మీద 1965లో 'పద్మశ్రీ' సత్కారం అందుకొన్నాను. నా జీవితంలో అన్నింటినీ అతనికే వదిలాను అంతా వాడిదే. నేను వేణువాదనం కంటే వాయులీన వాదనలో గొప్ప అనుకొంటాను...... 'మహాలింగం'.

(రఘుసుత గారి 'సునాద' ఆధారంగా)

## సంగీత అధ్యాపకులు బాధ్యతలు గుర్తించాలి

(అందరు అధ్యాపకులు ఒకేలా వుండరు. ఉత్తములెందరో వున్నారు. అందుకు భిన్నంగా వున్న వారి గురించే బాధ)

జూన్ నెల గానకళ మాసపత్రికలో అర్. సూర్యలక్ష్మి ఎం.ఏ (మ్యూజిక్) గుంటూరు నుండి 'సూచనలు' శీర్షిక క్రింద సంగీతానికి వచ్చేది చాలా తక్కువ మంది. ఎక్కువగా కంప్యూటర్ యుగం అయింది. సంగీతాన్ని చాలా ఓర్పు నేర్పుతో చెప్తే ఎక్కువ మంది తయారు అవుతారు. లేనిచో ఈకళ పెరుగదు. అని వ్రాసి యున్నారు. ఎంతో అక్షర సత్యమైనటువంటి మాట అది. పైగా సిగ్గుతో తలదించుకొనే విషయమేమంటే నేర్చుకొనడానికి వచ్చిన శిష్యులను మాటలతోనూ, తిట్లతోనూ, కొట్లతోనూ హింసిస్తున్న వారు కొందరున్నారు. ఒక టీచరు కోపం వచ్చి తంబురాతో కొట్టినట్లు తంబురా విరిగినట్లు పేర్కొన్నారు అవిడ. ఇది నిజంగా అధ్యాపక వృత్తికే అవమానం. అందరూ గర్హించ వలసిన విషయం.

పోతే ఈనాడు సంగీతము 90% విద్యార్థులకు Secondaray Course క్రిందనే ఉంటున్నది. దానికి కారణాలు అనేకం కావచ్చును. సంగీతం MBA, MCA Course ల్లాగా ప్రొఫెషనల్ కోర్స్ కాదు. సంవత్సరాల తరబడి తపస్సు చేస్తే వచ్చే కళ ఇది. ఈనాడు బాగా పాపులరైజ్ అయిన, అవుతున్న కళాకారులు ఎందరో వృత్తిపరంగా వేరే ఉద్యోగాలు చేస్తూనే సంగీతరంగంలో మంచి స్థితికి వచ్చిన వారు. దీన్ని బట్టి అవగతమయ్యేదేమంటే ఎక్కడో తమిళనాడు, కేరళల లాంటి దక్షిణాది రాష్ట్రాల్లో తప్ప ఆంధ్రప్రదేశ్ లాంటి చోట దాదాపు 50 శాతం హాబీగానే సంగీత శిక్షణ మొదలై విద్యార్థి యొక్క వ్యక్తిగత సామర్థ్యాన్ని బట్టి దానిలో నైపుణ్యం సాధించడం జరుగుతున్నది.

ఎప్పుడైతే మనం సంగీతం ప్రొఫెషనల్ కోర్స్ కాదు అని భావిస్తున్నామో విద్యార్థుల సంఖ్య సహజంగా తక్కువగా ఉండడం జరుగుతుంది. అప్పుడు అధ్యాపకులే విద్యార్థులను చేర్పించేందుకు కంకణం కట్టుకోవాలి. మన ఉద్యోగం మనకుంది, మన జీతం మనకొస్తుంది. విద్యార్థులు చేరితే ఎంత? చేరకపోతే ఎంత? అని చాలా మంది భావించడం వలనే సంగీత కళాశాలలకు ఇబ్బందికర స్థితి ఏర్పడింది. సంగీత కళాశాలలంటే ఉదాసీనతకు, అలసత్వానికి కేంద్రములు అని పేరు రావడం దురదృష్టం. ఎవరో వస్తారని గాక అధ్యాపకులే సంస్థను బాగు పరచుకోవడానికి పూనేకోవాలి. 10 మంది విద్యార్థులను చేర్చుకొనే చోట 20 మందిని చేర్చుకోవాలి. విద్యార్థులకు సంగీత కళాశాలల పట్ల సదభిప్రాయం కలిగించాలి. సంగీతం నేర్చుకొనేందుకు వారిలో ఇంట్రెస్ట్‌ను ఇన్‌కల్‌కేట్ చేయాలి. మ్యూజిక్ అప్టిట్యూడ్‌ను పెంపొందించాలి. సంగీతం పట్ల మక్కువ కలిగించాలి. ఒక కళాశాలలో ఎంత మంది ఎక్కువ మంది విద్యార్థులుంటే అది ఆ కళాశాలకు శ్రీరామరక్ష అని గుర్తుంచు కోవాలి. ప్రధానంగా సంగీత అధ్యాపకులకు చాలా ఓర్పు కావాలి. ఇది ఒక కళ. బిజినెస్ కాదు. ఇంతకు ముందు లాగా సద్గురువుల శుశ్రూష చేసి విద్యాభ్యాసాన్ని కొనసాగించే గురుకుల పద్ధతి ఈనాడు సాధ్యమవడం లేదు. హృదయ పూర్వకంగా విద్యను నేర్పే సద్గురువులు తక్కువ. అలాగే గురుభక్తితో నేర్చుకొనే విద్యార్థులు కూడా తక్కువే. సంగీత కళాశాలలు స్థాపించి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. ఏనాడూ వాటి స్థితిగతులు పట్టించుకోలేదు. మంచి ఎఫిషియంట్ స్టాఫ్‌ను ఎన్నిక చేసి వేసుకొని కళాశాలల స్థితి బాగుచేద్దామన్న ఆలోచన లేదు. (ఇకముందు)

కొన్ని కళాశాలల్లో కొన్ని సబ్జక్ట్‌లకు సంవత్సరాల తరబడి ఉపాధ్యాయులు లేరు. ఆయా కళాశాలల ప్రధానాచార్యులే ఈ విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపి వారిపై ఒత్తిడి పెంచి ఆ ఖాళీలు భర్తీ అయ్యేట్లు చూడాలి. ఒక అధ్యాపకుడికి మరొక అధ్యాపకుడంటే సదభిప్రాయం వుండాలి. నేనే గొప్పవాణ్ణి. పక్కవాడికి ఏమీ రాదు అనే అహంకారం ఒకవేళ వుంటే దాన్ని ముందు వదిలెయ్యాలి. కళాకారుడైనా అధ్యాపకుడే గాబట్టి వృత్తి ధర్మాన్ని విస్మరించరాదు. నిరంతరం అక్కడ ఇక్కడ కచ్చేరీలకు వెంపరలాడే దాంట్లో నూరోవంతైన కనీసం కళాశాల అభ్యున్నతికి, విద్యార్థి శ్రేయస్సుకు పాటు పడాలి. మంచి విద్యార్థులను కళాశాలలో చేర్పించి వారికి ఓర్పుతో, నేర్పుతో శిక్షణ ఇచ్చినట్లయితే ఎంతో మంది కళాకారులు తప్పక తయారవుతారు. కాని దురదృష్టమేమంటే అధ్యాపకులుగా వున్న అనుభవజ్ఞులగు కళాకారులు కూడా కొందరు ఈ విషయాన్ని విస్మరిస్తే మాత్రం చాలా బాధాకర విషయం. అధ్యాపకులుగా వున్న కళాకారులందరూ తాము పనిచేస్తున్న కళాశాలల, పాఠశాలల, అభ్యున్నతికి పాటు పడాలి. ఆ శుభతరుణం త్వరగా రావాలని మనసారా కాంక్షిద్దాం.

-ఎస్. జగదీశ్వర్

## చతుర్దండీ ప్రకాశిక అనువాద గ్రంధావిష్కరణ

స్థానిక కళాభారతి ఎ.సి. ఆడిటోరియంలో 12-6-2000న శ్రీ వేంకటమఖి విరచిత చతుర్దండీ ప్రకాశిక సంగీత గ్రంధానికి సంగీత కళాప్రపూర్ణ శ్రీ ద్వారం భావనారాయణ రావు చేసిన ప్రతిపదార్థ, తాత్పర్య సహిత అనువాద గ్రంధం ఆవిష్కరింప బడింది. నాటి సభకు శ్రీ అయ్యగారి ప్రసన్నకుమార్ (Director, Centre for Policy Studies) ముఖ్య అతిధిగాను, శ్రీరావులపాటి సీతారామారావు (D.G.of Police విశాఖ రేంజి) ముఖ్య అతిధిగాను పాల్గొన్నారు. గత 38 ఏళ్ళుగా సంగీత లోకానికి 'గానకళ' పత్రిక ద్వారా విశేష సేవలందిస్తున్న గానకళ ఎడిటర్ శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి, విశాఖలో గత 30 సంవత్సరాలుగా సంగీత కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహిస్తున్న సంగీత కళా సమితి అధ్యక్షులు ఆచార్య ఎ. రామలింగ శాస్త్రి గౌరవ అతిధులుగా గ్రంధ పరిచయానికై విచ్చేసారు. భువన మోహనమైన భవన నిర్మాణాలు చేపట్టే విజయ నిర్మాణ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ అధినేత శ్రీ సూరపనేని విజయకుమార్ ఆర్థిక హార్థిక సహకారంతో ఈ గ్రంధం అచ్చయింది. వారు ప్రియాతిధిగా విచ్చేశారు. శ్రీ ద్వారం త్యాగరాజు

'సరస్వతీ నమోస్తుతే' అన్న ప్రార్థనతో మొదలైన ఈ సభలో అధ్యక్షులు శ్రీ ఎ. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ తెలుగులో లక్షణ గ్రంధాలు రావలసిన అవసరం ఎంతైనా ఉందని చెబుతూ, ఆ గ్రంధం గురించి శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుల వారి 'కృతజ్ఞత' శీర్షికన వెలువరించిన అభిప్రాయాన్ని విశదీకరించారు. ముఖ్య అతిధి శ్రీ రావులపాటి సీతారామారావు (I.G.of Police, VSP Range) తన సహజ సుందరమైన ధోరణిలో సభను అలరించుతూ, అలతి అలతి పదాలతో గ్రంధ వైభవాన్ని ముచ్చటించి Stolen Property ఎప్పుడు రికవరీ గావాలన్నా రాముడిని అదే సీతారాముడిని అనుకోండి ప్రార్థించాలి అన్నపుడు సభలో నవ్వుల జల్లు వెల్లివిరిసింది. ఆచార్య ఎ. రామలింగశాస్త్రి (అధ్యక్షులు వి.మ్యూ.అ) తన గ్రంధ పరిచయ ప్రసంగంలో అనువాద శైలిని అందులోని క్లిష్టతనూ వివరించి, ఒక ప్రామాణిక సంస్కృత సంగీత గ్రంధాన్ని తెలుగు భాషలోకి అనువదించిన ద్వారం భావనారాయణ రావు గారికి సంగీత ప్రపంచం సదా ఋణపడి ఉంటుంది. అన్నపుడు సభలో మార్మోగిన కరతాళ ధ్వనులు ప్రజామోదానికి తార్కాణాలై ప్రతిధ్వనించాయి. గానకళ సంపాదకులు శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి మాట్లాడుతూ, శ్రీ ద్వారం ఉన్నత వ్యక్తిత్వాన్ని, ఆర్ద్ర హృదయాన్ని, సౌమన స్వభావాన్ని, సంగీత కళాశాలల నిర్వహణలో, సంగీత సంబంధమైన ఇతర Administrative Aspects లో శ్రీ ద్వారం వారి చొరవను, తెగింపును, Progressive attitude ను సోదాహరణంగా వివరించారు. ప్రసంగించిన వక్తలందరూ గ్రంధముద్రణలో శ్రీ సూరపనేని విజయకుమార్ (President Builders Association of India, Visakha Branch) వితరణను హృదయ పూర్వకంగా అభినందించారు. గ్రంధావిష్కరణ గావించిన శ్రీ రావులపాటి సీతారామారావు తొలి ప్రతిని విజయకుమార్ గారికి అందచేశారు. తనకు చేయబోయిన సన్మానాన్ని శ్రీ సూరపనేని సున్నితంగా తిరస్కరించి, తాను చేసిన సహాయం చాలా చిన్నదనీ, చేయవలసిన దాంట్లో ఇంకా ఇంకా ఎంతో ఉన్నదనీ వినమ్రంగా ఆయన చేసిన రెండు నిమిషాల ప్రసంగం సభను ఎంతో ఆకట్టుకొంది. గ్రంధ రచయిత శ్రీ ద్వారం భావనారాయణ రావు వారి సతీమణి శ్రీమతి వేంకటవరదమ్మ గార్లను శ్రీ రావులపాటి సీతారామారావు, శ్రీ ఎ. ప్రసన్నకుమార్, శ్రీ. ఎ. రామలింగశాస్త్రి, శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి, శ్రీ దూర్వాసుల భాస్కరమూర్తి గార్లు సన్మానించారు. కళాభారతి అధ్యక్షులు శ్రీ సి.ఎస్.ఎన్. రాజు, అవధాన సరస్వతి శ్రీ పేరాల భరత శర్మ, విశాఖ మ్యూజిక్ అకాడమీ సెక్రటరీ శ్రీ ఎమ్.ఎస్.శ్రీనివాస్, శ్రీ అయ్యన్న పంతులు, విఎమ్‌డిఎ ఉపాధ్యక్షులు శ్రీ జి.వి.జి. రామయ్య, నగరంలో సంగీత, సాహిత్య రంగ ప్రముఖులు, సంస్థలు పూలమాలలతో ముంచెత్తారు. తరువాత శ్రీ ద్వారం భావనారాయణ రావు గ్రంధ ముద్రణకు తోడ్పడిన విజయకుమార్ గారికి గ్రంధావిష్కరణ సభను తానుగా ఏర్పాటు చేసిన సి.ఎస్.ఎన్. రాజు గారికి పి.వి. రమణయ్య రాజు గారికి అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసారు. శ్రీ సి.ఎస్.ఎన్. రాజు, డాక్టర్ డి.ఎస్.రావు, శ్రీ దూర్వాసుల భాస్కర మూర్తి, డాక్టర్ గుమ్మలూరి ఇందిరా ప్రసాద్ గార్లను వేదిక మీదికి పిలిచి తన కృతజ్ఞతా సన్మానాన్ని జరిపారు. అనంతరం జరిగిన సంగీత సభలో శ్రీ ద్వారం దుర్గా ప్రసాదరావు (రిటైర్డ్ ప్రిన్సిపాల్, విజయనగరం మహారాజా ప్రభుత్వ సంగీత కళాశాల) వాయులీన కచ్చేరీ చేశారు. శ్రీ డి.ఎస్. ప్రకాశరావు (వయోలిన్ లెక్చరర్ శ్రీ డి.వి.ఎన్. కళాక్షేత్ర విశాఖ) వయోలిన్ సహకారాన్ని, శ్రీ ముళ్ళపూడి శ్రీరామమూర్తి (ఎఐఆర్ స్టాఫ్ ఆర్టిస్ట్ విశాఖ) మృదంగ సహకారాన్ని అందించారు. సమయా భావం వలన కేవలం 45 నిముషాలే జరిగినా కచ్చేరీ అమృతప్రాయంగా ఉంది. మెయిన్ ఐటెమ్ శంకరాభరణం వాయించిన శ్రీ దుర్గా ప్రసాద్ 'ద్వారం' సంగీత బాణీని సాక్షాత్కారింప జేసి సభను మైమరిపించారు. సహకార వయోలిన్ శ్రీ ప్రకాశరావు, మృదంగ సహకారంతో శ్రీ ముళ్లపూడి సభను రక్తి కట్టించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ పేరాల వ్యాఖ్యాతగా వ్యవహరించగా కార్యక్రమం శ్రీపాద వెంకన్నగారి వందన సమర్పణతో ముగిసింది.

-గానకళ విలేఖరి, డా॥ పేరాల బాలమురళీకృష్ణ

## విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యమున

స్థానిక కళాభారతి ఎ.సి. ఆడిటోరియంలో 27-5-2000 సాయంకాలం 'ఋతుసందేశం' 'డ్యాన్స్‌బాలె' జరిగింది. శ్రీ రాణీ సదాశివమూర్తి రచించిన ఈ రూపకానికి నృత్య రూపకల్పన చేసిన వారు శ్రీమతి ఎ.బి. బాలకొండల్రావు సంగీతం : శ్రీమతి ఇందిరా కామేశ్వర రావు.

కూచిపూడి కళాక్షేత్రం డైరెక్టర్ శ్రీమతి ఎ.బి. బాలకొండల్రావు నట్టువాంగం, శ్రీ ద్వారం త్యాగరాజు, శ్రీమతి బి. వరహాలు గాత్ర సహకారం, శ్రీ ఎ. సత్యవిశాల్ వయోలిన్, శ్రీ జి. వేంకట్రావు మృదంగం, శ్రీ టి. అచ్యుతరావు, వేణువు, చి. ఎ. శ్రీధర్ ఘటం, సహకారాలతో ప్రదర్శించ బడిన ఈ కార్యక్రమం పలువురి ప్రశంసలందుకుంది.

ముందుగా వినాయక స్తుతి పరమైన ఒక అంశం, తరువాయి ఒక అన్నమాచార్య కృతి ప్రదర్శితమైనవి. తరువాతి అంశమైన ఋతు సందేశం సుమారు 20 మంది నర్తకీ మణులతో విలసిల్లింది. తారకలు కాల పురుషుడిని ఆహ్వానించడంతో రూపకం ప్రారంభమవుతుంది. కాల పురుషుడు నూతన వత్సర విధి నిర్వహణకై వేంచేసిన ఋతు మూర్తులను సాదరంగా పలకరించాక అసలు విషయం బయట పెడతారు ఋతు మూర్తులు. ఎప్పుడూ వసంతుడికేనా ఋతు ఆధిపత్యం? మాకేం తక్కువ అంటారు మిగతా వారు. అపుడు మీమీ గుణగణాలు బలాబలాలు చెప్పండి అని కాల పురుషుడు అనడంతో ఒక్కొక్క ఋతువు తన ధాటి, దర్జా వివరించడం- ఆ తర్వాత ఋతు మూర్తుల కలహం! అసలా గొడవలెందుకు, భూలోకం వెళ్ళి ఏ ఋతువు ఎలా ఉందో, మనుజులు

ఏ ఋతువును ఎక్కువ ఇష్ట పడుతున్నారో చూడండి. తర్వాత నేతృత్వం గురించి చూద్దాం అని కాలపురుషుడు ఋతుమూర్తులకు సలహా యిస్తాడు. భూలోకం వచ్చిన ఋతు మూర్తులకు ఆశ్చర్యం, నిరాశ కలుగుతాయి. ఎందుకంటే ఏ ఋతువుకూ శోభ లేదు! కాంక్రీటు అడవులు-మనుషుల జీవితాలు అడవి గాచిన వెన్నెలలు పాడే కోయిల లేదు. ఆడే నెమలి లేదు. యజ్ఞ హోమాలు లేవు యంత్ర ధూమాలే. దేవతల కరుణా కటాక్షాలు లేవు ఆమ్ల వర్షాలే! మనిషిలో స్వార్థ చింతన పెచ్చరిల్లింది. అడవులు నరికి, భూమిని దొలిచి, ఆకాశాన్ని విషవాయువుల్తో నింపి, పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నాడు. ఈ స్థితిలో మనకు పదవులు వద్దు అధికారాలు వద్దు అని ఋతుమూర్తులు నిర్వేదం చెందుతారు! ఎలకోయిల ఇంకా ఎందుకు గొంతెత్తి కూస్తోంది? స్వార్థం వీడి ప్రకృతి ఒడిలో శిశువువై నీవు ఆనందించి మా సార్వభౌముడవై మమ్ము ధన్యం చేయమని 'మనిషిని' మేలుకొలుపుదాం రండి అని ఋతువులకు సందేశం ఇవ్వడంతో రూపకం రక్తి కట్టించి హంసధ్వని, బహుదారీ లలిత, హిందోళ, కళ్యాణి, జయమనోహరి వంటి రాగాలతో హృద్యంగా ప్రదర్శించ బడిన ఈ 'ఋతు సందేశం' 'బ్యాలె' గురించి కార్యక్రమం చివర ఆచార్య రామలింగ శాస్త్రి చక్కని చిక్కని సమీక్ష చేశారు. తారకలు, ఋతువులు, కాలపురుషుడు వారి మధ్య సంభాషణలు హావభావాలు. ఇవన్నీ ఎబ్స్ట్రాక్ట్ ఇస్యూస్ అనీ, యిలాంటి వాటిని ఊహించి-రాగాలు కూర్చడం ఒక విశేషమైతే, ఈ ఊహా మూర్తులకు ఆహార్యం- పంచభూత ప్రతీకలకు నృత్య రూపకల్పన చాలా క్లిష్టమైన ప్రక్రియ అనీ విశ్లేషిస్తూ నృత్య రూపకల్పన చేసిన ఎ.బి. బాలకొండలావు గారిని సహకారం అందించిన బృందాన్ని ప్రశంసలతో ముంచెత్తారు. ఆచార్య శాస్త్రి, ఈ కార్యక్రమానికి శ్రీ ఎ.ఎస్.ఆర్. కృష్ణ (Indusind Bank) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాభారతి అధ్యక్షులు సి.ఎస్.ఎన్. రాజు గారు సభ్యులు డాక్టర్ రాజగణపతి శ్రీ సుంకరి ప్రభాకర రావు కార్యనిర్వహణ చేసిన ఈ కార్యక్రమానికి విఎమ్‌డిఎ ప్రోగ్రాం కన్వీనర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

-డా॥పేరాల

## స్వర్గీయ పేరాల జయంతి

స్థానిక సంగీత కళాసమితి ఆధ్వర్యాన 28 మే నాడు ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. స్వర్గీయ పేరాల లక్ష్మణరావు (Asst. Collector, Customs and Central Excise, సంగీత, సాహిత్యవేత్త) జయంతి వేడుకగా ప్రతి సంవత్సరం మే నెలవారీ కచ్చేరీని జరపడం సంగీత కళా సమితి 1996 నుండి సంప్రదాయంగా పాటిస్తోంది. పేరాల లక్ష్మణరావు గారితో సంస్థకు గల మధురమైన అనుబంధాన్ని వారు ఈ విధంగా పునశ్చరణ చేసుకుంటారు. స్వర్గీయ పేరాల పుట్టిన తేదీ 26 మే (1930) అందువలన మేనెల కచ్చేరీని లక్ష్మణ పురస్కార సభగా ప్రకటించి పేరాల లక్ష్మణరావు గారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఒక 1116-00 నగదు పురస్కారాన్ని, జ్ఞాపికను, వృద్ధిలోకి వస్తున్న హార్ధిక ఆర్థిక సహాయం అవసరమైన, ఒక యువ సంగీత విద్యార్థి కళాకారునికి నాటి సభలో ప్రదానం చేయడం 'మే' సభ విశేషం శ్రీ గొట్టిముక్కల సురేష్ (విజయనగరం) లక్ష్మణ పురస్కారం అందుకున్నారు. ఈతడు శ్రీ ప్రాతా కృష్ణమూర్తి శిష్యుడు. ముందుగా జరిగిన జయంతి సభలో శ్రీ వంకాయల నరసింహం శ్రీ పేరాల వ్యక్తిత్వాన్ని కొనియాడుతూ, సంస్థతో వారికి గల అనుబంధాన్ని, తన స్వానుభవాలు వివరించారు. తరువాత పేరాల లక్ష్మణరావు గారి సోదరులు అవధాన సరస్వతి శ్రీ పేరాల భరత శర్మ తన సోదరుని జీవితంలోని కొన్ని విశేష అంశాలను స్మరిస్తూ 1983లో సరిగ్గా 28న అమెరికా చేరబోతూ, తన తల్లికి లక్ష్మణరావు గారు వ్రాసుకొన్న ఉత్తరాన్ని చదివి వినిపించి 'మాతృదేవోభవ' అన్నది మన సంస్కారం అని వివరించారు. డాక్టర్ పేరాల లక్ష్మణరావు పురస్కార సభ జరుపుతున్నందుకు సంగీత కళాసమితి వారికి కృతజ్ఞతలు తెలుపుతూ భరతశర్మగారి చేతుల మీదుగా శ్రీ గొట్టిముక్కల సురేష్‌కు నగదు బహుమతిని జ్ఞాపికను అందచేశారు. అనంతరం శ్రీ సురేష్ గాత్ర సంగీత సభ జరిగింది. శ్రీ కె.వి.ఎస్. ప్రసాద్ వయొలిన్, శ్రీ గొట్టిముక్కల వెంకటేష్ మృదంగం. వీరు జనరంజని, ఆరభి మున్నగు అంశాలు హృద్యంగా గానం చేశారు. శ్రీ కె.వి.ఎస్. ప్రసాద్ వాయులీన సహకారం శ్రీ వెంకటేష్ మృదంగ సహకారం, కచ్చేరీని మరింత పరిపుష్టం చేసి సభను రక్తి కట్టించాయి. (వేదిక : సద్గురు రామదూత ఆలయం మధురానగర్-విశాఖపట్నం)

-డా॥పేరాల

## గాయత్రి మహిళా సంగీత సన్మండలి, గుంటూరు

తృతీయ వార్షికోత్సవం స్థానిక బాలానంద కేంద్రంలో జూన్ 18వ తేదీ వైభవోపేతంగా జరిగింది. శ్రీ బుర్రా సీతారామశాస్త్రి జ్యోతిని వెలిగించి సభా ప్రారంభం చేసేరు. మహాకవి, మంత్రశాస్త్ర కళానిధి, కవిరాజయోగి డాక్టరు ప్రసాదరాయ కులపతి గారు ముఖ్య అతిథిగా పాల్గొని సంగీతజ్ఞులైన సభ్యులతో నిర్వహింప బడిన సంగీత సన్మండలి కృషిని ప్రశంసిస్తూ, సంగీతం దివ్యస్వర భరితమైన అపూర్వకళ అని సంగీత దేవతనారాధించి ధ్యానగానంతో ధ్యానస్థితి నొందగలవారు మనుష్య గంధర్వులనీ దివ్యమైన సంగీత భూమిక అంతరిక్షంలో ఉందనీ తమ సందేశంలో వివరిస్తూ ఇంకా పెక్కు ఆసక్తికర విషయాలను తెలియజేశారు. శ్రీ జి.వై.ఎన్.బాబు, శ్రీ టి. సత్య నారాయణమూర్తి శ్రీ బుర్రా సీతారామశాస్త్రి, డాక్టరు శ్రీమతి టి. సూర్యకాంతం సంగీత సభా నిర్వహణ ప్రాధాన్యాన్ని, సంగీతం బహుముఖంగా వ్యాప్తి చెందవలసిఉన్న అవసరాన్ని ప్రస్తావించేరు. శ్రీమతి ఎమ్.వై.శేషురాణి వందన సమర్పణతో సభ దిగ్విజయమైనది. అనంతరం శ్రీమతి వి.ఎన్.లక్ష్మీరావు నిన్నే భజన,నాట, గణేశ కుమారం-కురంజి, మాజానకి-కాంభోజి తదితర కీర్తనలను శ్రావ్యంగా సంప్రదాయ బద్ధంగా గానం చేసి, పుర ప్రముఖులను, సంగీత రసజ్ఞులను తన్మయులను చేసేరు. శ్రీ అర్. దినకర్ వయొలిన్ తోను, శ్రీ అవ్వారి విశ్వనాథం మృదంగంపై సహకరించారు.

## మాస బహుళ పంచమి

21-6-2000న శ్రీ సరస్వతీ సంగీత విద్యాలయము న్యూ నల్లకుంట ఆధ్వర్యంలో శ్రీరామ ఎడ్యుకేషనల్ సొసైటి భవనంలో మాస బహుళ పంచమి ఎంతో ఘనంగా జరిగింది. ముందుగ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ పోపూరి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పంచరత్న కీర్తనల సేవ జరిగింది. అనంతరం శ్రీ నాగూర్‌బాబు వేణుగానం ఎంతో రసవత్తరంగ చేసారు. ఈ కార్యక్రమానికి మృదంగంపై పి. దుర్గాకుమార్ సహకరించారు. కార్యక్రమంలో విద్యాలయ వ్యవస్థాపకులు శ్రీ పోపూరి శంకర శర్మ : శ్రీరామగానసభ అధ్యక్షులు శ్రీ కొణికి సత్యనారాయణరావు, శ్రీమతి శోభాశంకర్, శ్రీమతి కిరణ్మయి శ్రీనివాస్ : విద్యాలయ సెక్రటరి వి. లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగ కుమారి తేజోమయి మరియు హరిణిలచే త్యాగరాజ అష్టోత్తరము పఠించుచుండగా పూజా కార్యక్రమం జరిగింది.

## వీణాగాన రత్న బిరుదు ప్రదానము

26-6-2000న "కళానిలయం" అను సాంస్కృతిక సంస్థ వారు శ్రీ సరస్వతీ సంగీత విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ పోపూరి శ్రీనివాస శర్మకు వీణా గాన రత్న అను బిరుదును ప్రదానం చేసారు. కార్యక్రమానికి పర్యాటక శాఖామంత్రి శ్రీ ఇ. పెద్దిరెడ్డి, టి.జి. గోపినాథరెడ్డి మరియు శ్రీ దైవజ్ఞశర్మలు విచ్చేసి ఈ బిరుదును ప్రదానం చేసారు.

## టి.టి.డి.లో కనుమూరి రాజ్యలక్ష్మి గానం

శ్రీమతి కనుమూరి రాజ్యలక్ష్మి (ఎ.ఐ.ఆర్. ఆర్టిస్ట్) జూన్ 11వ తారీఖున టి.టి.డి. వారి ఆహ్వానంపై, తిరుమల, దేవస్థాన మండపంలో సాయంత్రం 6 గంటల మొదలు 8 గంటల వరకు త్యాగరాజ కృతులు అన్నమాచార్య కీర్తనలు, భక్తి గీతాలు ఆలపించారు. ఇటీవల అర్యవైశ్య మహా సభవారు వనిత వైభవ్ విభాగంలో రాష్ట్రంలో అత్యుత్తమ పదిమందిలో ఒకరుగా రాజ్యలక్ష్మి సన్మానించ బడ్డారు. మీడియాలో టాప్ వనితగా రాజ్యసభ సభ్యురాలు జయప్రద సన్మానించారు.

వీరి విలాసం - శ్రీమతి కనుమూరి రాజ్యలక్ష్మి, వై./ఆఫ్ కె.వి. మోహనరావు, 3-16సి-3 శాంతినగర్, కాకినాడ-3.

## చిరంజీవి రాగమయూరి అభ్యున్నతి

జూన్ 10న త్యాగరాజ గానసభ పాలకొల్లువారు రజతోత్సవాల సందర్భంగా శాస్త్రీయ, లలిత శాస్త్రీయ సంగీత పోటీలు నిర్వహించారు. ఇందు చి. రాగమయూరి సీనియర్స్ విభాగంలో శాస్త్రీయ సంగీత మందు ప్రథమ బహుమతి పొందినది. 15 నిముషాలు ఐటెమ్‌గా రాగం, కీర్తన, స్వరకల్పన భైరవి చౌక ఆది తాళములో ఉపచారములను పాడి ప్రథమ బహుమతి పొందినది. లలిత శాస్త్రీయ సంగీతమందు ఎంతమాత్రమున అన్నమయ్య కీర్తనకు ప్రథమ బహుమతి లభించింది. మెమోంటోస్ మరియు సర్టిఫికెట్స్ బహూకరించారు. ఈరంకి సూర్య నారాయణ గారు తదితర పెద్దలు ఆశీస్సులు అందచేశారు.

## 2.7.2000న యీమె కచేరీ

గాయక సార్వభౌమ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారి వర్ధంతి సందర్భంగా శివనామరామ క్షేత్రం విజయవాడ నందు ఏర్పాటు చేసిరి. ప్రథమంగా గౌళ ప్రణమామ్యహం కళ్యాణి రాగంలో నిధి చాలా సుఖమా కీర్తన రాగం, స్వరకల్పనతో మరియు త్యాగరాజు పంచరత్న కీర్తన ఆరభి రాగంలో సాధించెనే పాడి సభికుల మన్ననలను అందుకొంది.

## నాట్య మయూరికి మెడికల్ సీటు

ఇటీవల జరిగిన ఎంసెట్ (మెడికల్)లో శ్రీ జి.జి.కె. మూర్తి, శ్రీమతి షీలామూర్తిల కుమార్తె చి॥ విద్యకు 503 ర్యాంక్ వచ్చింది. ఒక విధంగా విద్యారంగంలో ఈమె స్థిరపడ్డట్టే. తరువాత, మే నెలలో ముంబాయిలో సురొసిరిగార్ పరిషద్ నిర్వహించిన కూచిపూడి నృత్య కార్యక్రమంలో చి॥ విద్యకు "సింగార్ మణి" టైటిల్ ఇవ్వడం జరిగింది.

## ఎం.వి. శ్రీనివాస్ (కలకత్తా) మృదంగ సహకారం

18-6-2000న కాకినాడ గాంధీనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన శ్రీ వైష్ణవ సర్వసభ్య సమావేశంలో శ్రీ వదలి ఫణి నారాయణ గాత్ర కచేరీకి, 19-6-2000న స్థానిక శారదాలయంలో జరిగిన శ్రీమతి ఐ. పద్మావతి గాత్ర కచేరీకి శ్రీ వి.శ్రీరామచంద్రమూర్తి వయోలిన్ తోనూ శ్రీ ఎం.వి. శ్రీనివాస్ (ఒఎన్‌జిసి/కలకత్తా) మృదంగంతోనూ సహకరించి కచేరీలను రక్తి కట్టించారు. కలకత్తా శ్రీనివాస్ కీర్తనల ననుసరించి, సొగసుగా అందించిన మృదంగ సహకారము, ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## హైదరాబాదు విజ్ఞాన సమితికి నూతన కార్యవర్గం

28-5-2000న జరిగిన సర్వసభ్య సమావేశంలో విజ్ఞాన సమితికి ఈ క్రింది కార్యనిర్వాహక వర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షులు శ్రీ కొంపల్లె కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీ దోనపాటి శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీ సూరి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీ వేమూరి సుజ్ఞాన్, కోశాధికారి శ్రీ పి. సంగమేశ్వరుడు, సభ్యులు శ్రీ జి.యం.రావు, శ్రీ యం.పి.ఆర్.వి. రాజారావు, శ్రీమతి ఎన్.సి. దేవికృష్ణ, శ్రీమతి కె. శ్యామల.

## శ్రీ వెంకటేశ్వర కళ్యాణోత్సవాలలో దూసి బెనర్జీ హరికథ

శ్రీకాకుళం జిల్లాలో ప్రఖ్యాతి వహించిన మురపాక శ్రీ వేంకటేశ్వర కళ్యాణోత్సవాలు సందర్భంగా జూన్ 16న విశేష భక్తుల సమక్షంలో, భక్తి ప్రదంగా శ్రీనివాస కళ్యాణం హరికథ సుగమ శాస్త్రీయ సంగీత భరితంగా జరిగింది. వైలన్‌పై కామేశ్వర రావు, మృదంగంపై శంకర రావు సహకరించారు.

-శ్రీనివాస్

## పెదగంధం సత్యనారాయణ గారికి సన్మానం

కాకినాడ సూర్యకళామందిరంలో జూన్ 17వ తేదీన సంగీత ప్రవంతి

(నెలవారీ) సభలో "మృదంగ విశారద" పెదగంధం సత్యనారాయణ గారికి శిష్య బృందంచే సన్మానం జరిగింది. అ సన్మాన కార్యక్రమం అనంతరం శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి శాస్త్రీయ సంగీత కచేరీ జరిగింది.

శ్రీ పెదగంధం సత్యనారాయణ దంపతులను శిష్యులు దగ్గర వుండి పూర్ణకుంభంతో వేదాశీస్సులతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి నాదస్వర విద్వాంసులు శ్రీ కాకరపర్తి వీరభద్రరావు బృందము మంగళ వాద్యములతో సహకరించారు.

మొదటగా శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి సభా కార్యక్రమాన్ని పరిచయం చేశారు. తరువాత శ్రీ కె.ఎస్.అర్.పవన్ కుమార్ అతిధులను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సభకు శ్రీమతి డాక్టర్ ఎస్. జగదీశ్వరి ఎమ్.డి. అధ్యక్షస్థానం అలంకరించారు. ముఖ్య అతిధిగా శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి (గానకళ సంపాదకులు) విచ్చేసారు. వక్తలుగా శ్రీ పి.ఎస్.అర్.కె. తిమ్మాజీరావు (జనస్పందన పత్రికా గౌరవ సంపాదకులు), శ్రీ రాయవరపు మృత్యుంజయ రావు (రాయవరపు జగన్నాధరావు మెమోరియల్ ట్రస్ట్) పాల్గొన్నారు.

శ్రీ విశ్వనాధ సత్యనారాయణ మూర్తి (కవిగారు) సన్మాన పత్రం వ్రాసి చదివారు. సరస్వతీగాన సభ సెక్రటరీ శ్రీ రేపాక సుబ్బారావు జ్యోతి ప్రజ్వలన గావించారు. అ తరువాత కుమారి కె.ఎ.టి. వరలక్ష్మి ప్రార్ధనా గీతాన్ని ఆలపించారు. తరువాత అధ్యక్షురాలు శ్రీమతి జగదీశ్వరి తమ అధ్యక్షోపన్యాసంలో చిన్నగంధం ముక్కే ఎక్కువ సువాసన ఇస్తుంది. అలాంటిది పెద్ద గంధం చెక్క ఇంకెంత పరిమళిస్తుందో అని ఛలోక్తి విసురుతూ శిష్యులను తయారు చేయటం, వారు వృద్ధిలోకి వచ్చేక, వారు వచ్చి మమ్ములని కలిసి మేము మీ శిష్యులము అని చెప్పటంలో ఉన్న అనుభూతి నేను అనుభవిస్తున్నానని ఆమె అన్నారు. అ తరువాత ముఖ్య అతిధి శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి తమ ప్రసంగంలో AIR VZA Staff artistగా పనిచేస్తూ, బహుశః శిష్యులను తయారు చేయటానికేనేమో అయన అ పదవిని వదిలి వారు తమ స్వగ్రామానికి వచ్చేసారు అన్నారు.

అఖిలభారత ఖ్యాతి పొందిన శ్రీ వూళ్ళ సత్యనారాయణ మూర్తి లాంటి శిష్యులను వీరు తయారు చేశారని నందివాడ మల్లికార్జున రావు కూడా ప్రాధమిక శిక్షణ వీరివద్దనే పొందారని సన్మాన గ్రహీతను ప్రశంసలతో ముంచెత్తారు. తరువాత శ్రీ పి.ఎస్.అర్.కె. తిమ్మాజీరావు మాట్లాడుతూ మంచి విద్వాంసుడు, మంచి గురువు కాకపోవచ్చు. కానీ మంచి గురువు మంచి విద్వాంసులు తప్పకకాగలరని అన్నారు. తరువాత శ్రీరాయవరపు మృత్యుంజయరావు మాట్లాడుతూ సమయ పాలన పాటించడంలో ఆయనకు ఆయనే సాటి అని అభివర్ణించారు. వేదపండితులు వేదస్వస్తితో మహదాశీర్వచనము చేశారు. తరువాత శ్రీ పవన్‌కుమార్ గురువుగారిని పుష్పమాలాంకృతులను చేసి పట్టు వస్త్రాలు, దుశ్శాలువ కప్పి సన్మానించారు. తరువాత శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి స్వర్ణ కంకణమును అందరికీ చూపించి దీనిని గురువు గారి చేతికి అలంకరించారు. ఈ సన్మానం అనంతరం (కవిగారు) శ్రీ విశ్వనాధం సత్యనారాయణ మూర్తి సన్మాన పత్రం పఠించారు. సంగీత స్రవంతి కాకినాడ సభ వారు సన్మాన గ్రహిత పెదగంధం సత్యనారాయణ గారికి "ఆదర్శ మృదంగాచార్య" బిరుదుతో సత్కరించారు.

ఈ బిరుద సమ్మాన పత్రమును అధ్యక్షురాలు శ్రీమతి డా॥ జగదీశ్వరి సత్యనారాయణ గారికి అందచేశారు. తరువాత సన్మానగ్రహిత మాట్లాడుతూ "మా వంతు శిష్యులను తయారు చేయడం వరకే! కానీ ఆ తయారు చేసిన శిష్యులను శ్రీమతి పుష్పగారి వద్ద పాట మీద సాధన చేయించి స్టేజ్ మీద ప్రోగ్రామ్‌కి అవకాశంకల్పించి అందరికి పరిచయం చేస్తున్నారు. ఏ విద్యకైనా నలుగురికి తెలిసి సద్వినియోగ పడినపుడే ఆ విద్యకు సార్ధకత. ఆ విధంగా అందరికీ మా శిష్యులను పరిచయం చేస్తున్నారు. అందుకు నేను మునుగంటి శ్రీరామమూర్తి గారికి ఎంతో ఋణపడి ఉన్నానని అన్నారు.

తరువాత మిత్రులు, శ్రేయోభిలాషులు, సహోధ్యాయులు, కళాకారులు కళాభిమానులు మరియు పెద్దలు సన్మాన గ్రహీతను అనేక రీతులలో సత్కరించారు. తరువాత శ్రీ పవన్‌కుమార్ వందన సమర్పణ గావించారు. తరువాత శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి గాత్ర కచేరీ జరిగింది. ఈ కార్యక్రమానికి వయోలిన్‌పై శ్రీ యు. శ్రీహరి ప్రసాద్ మృదంగం డాక్టర్ సి.హెచ్.టి. శశికాంత్, ఘటం శ్రీ కె.ఎస్.అర్. పవన్ కుమార్ కంజిరా శ్రీ ఎమ్. ఫణికుమార్ గారలు సహకరించారు.

## సంగీత కళాసమితి, విశాఖ

ఆధ్వర్యంలో 25-6-2000న డాక్టర్ బి.హెచ్.కనకదుర్గ ప్రసాద్ వీణ కచేరీకి శ్రీ ధన్వాడ అనంత్ మృదంగం, శ్రీ మండపాక రవి కంజిరతో సహకరించారు.

## సంగీతసభా కార్యదర్శి మనవడికి రాంకుల పంట

సుప్రసిద్ధ సరస్వతీ గానసభ, కాకినాడ కార్యదర్శి శ్రీ రేపాక సుబ్బారావు కుమార్తె డా॥ ముత్తా శశికళ, డా॥ ముత్తా వెంకటేష్‌ల కుమారుడు (సిద్ధార్థ హాస్పిటల్, కాకినాడ) చి॥ ఆదిత్యకృష్ణ ఎ.ఎఫ్.ఎమ్.సి-పూనె, ఎంసెట్‌లో 21వ ర్యాంక్, 22వ ర్యాంకు-క్రిష్టియన్ మెడికల్ కాలేజీ-వెల్లూర్‌లలో ఒకేసారిగా సీట్లు అత్యుత్తమంగా సంపాదించిన సందర్భంగా 6-7-2000న కాకినాడలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో జరిగిన 'గెట్ టుగెదర్' కార్యక్రమం మిక్కిలి అహ్లాదకరంగా జరిగింది. పట్టణ ప్రముఖులు ఎందరెందరో విచ్చేసి చిరంజీవిని ఆశీర్వదించి ఘనమైన విందులో పాల్గొన్నారు.

## సుప్రసిద్ధ గాత్రవిదుషి వివాహం

చి॥సౌ॥ శుభా గణేశన్ వివాహం చి॥ ఎ.వి. గణేశన్‌తో 7-7-2000న చెన్నైలో జరిగింది. ఈ సందర్భంగా శుభా గణేశన్ శిష్యుల (హంసనాదం మ్యూజిక్ స్కూల్) సంగీతసభ, అనంతరం ఇంజకుడి శ్రీ సుబ్రహ్మణ్య బృందం నాదస్వర కచేరీ జరిగాయి. కళాకారులు, పురప్రముఖులు

విచ్చేసి వధూవరులనాశీర్వదించారు. నూతన వధూవరులకు 'గానకళ' శుభాకాంక్షలు తెలుపుతోంది.

-సంపాదకుడు

## నాట్యవతంసికి పుత్ర జననం

అఖిలభారత నాట్యపోటీలలో ఉత్తమ నర్తకిగా ఎన్నికైన (శ్రీ ఎస్.కృష్ణకుమార్ శిష్యురాలు)) శ్రీమతి ఉషారమణారావు, డా॥ పి.వి.వి. రమణరావు (కాకినాడ) కుమార్తె శ్రీమతి అఖిలారావు, శ్రీ అరున్‌ల పుత్రుని నామకరణ మహోత్సవం 4-7-2000న కాకినాడ లోని జయరెసిడెన్సిలో వైభవంగా జరిగింది. కళాకారులు, పురప్రముఖులు పెక్కుమంది పాల్గొని చిరంజీవినాశీర్వదించి, ఘనమైన విందారగించారు. చిరంజీవికి 'గానకళ' శుభాశీస్సులనంద చేస్తున్నది.

## తిరుపతిలో 58వ సంగీత నాట్యోత్సవాలు

శ్రీ త్యాగరాజ ట్రస్టు పక్షాన 21 జులై నుండి 31 జులై 2000 వరకు పెద్ద ఎత్తున అకాడమీ విధానంగా రోజుకు 5 కార్యక్రమాల వంతున ఏర్పాటు చేసారు. మొత్తం 44 కార్యక్రమాలున్న యీ ఉత్సవం వైవిధ్యంతో కూడిన కార్యక్రమాలతో నిండివుంది.

## గానకళకు విరాళం

శ్రీ వి. సుబ్రహ్మణ్యేశ్వర రావు (ఏలూరు సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్) రూ. 200/- విరాళం అందచేసారు. వారికి మా కృతజ్ఞతలు

-సంపాదకుడు

## శారదాదేవి బ్రహ్మోత్సవాలలో 45 రోజులు సంగీత కచేరీలు

కాకినాడలోని జి.పి.టి. రోడ్‌లో వెంచేసిన పై దేవాలయ ప్రాంగణంలో చాలా దేవతా మూర్తులు ప్రతిష్ఠింప బడ్డారు. ఆలయ ధర్మకర్త శ్రీ కోన శ్రీనివాసరావు మంచి సంగీత ప్రియులు. మూడు సంవత్సరాలుగా వీరు యీ ప్రకారంగా 45 రోజులు సంగీత కచేరీలు ఏర్పాటు చేస్తున్నారు. గానకళ సంపాదకులు శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి యీ కార్యక్రమానికి ఆధ్వర్యం వహించి విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

## సీతా మ్యూజిక్ అండ్ డాన్సు అకాడమీ ట్రస్టు, విశాఖ

దీనికి వ్యవస్థాపకాధ్యక్షులు శ్రీ కూరెళ్ల సోమేశ్వర రావు యువ కళాకారులను ప్రోత్సహించే సంకల్పంతో 5 వత్సరాలుగా వీరు సీతాకళా అవార్డులు అందజేస్తున్నారు.

సంగీతానికి 1.వీణ, 2. వయొలిన్, 3. మృదంగం, 4. మరేయితర భారతీయ వాద్యం 5. గాత్రం (పురుషులు) 6. గాత్రం (స్త్రీలు) 7. లలిత శాస్త్రీయ (పురుషులు) 8. లలిత శాస్త్రీయ (స్త్రీలు)మరియు నాట్యంలో 1. కూచిపూడి, 2. భరతనాట్యం, 3. ఇతర నాట్యవిభాగం 4. జానపద కళారూపమేదైన 16-28 వయసు వారు వారి బయోడేటా, సర్టిఫికెట్లు, మెరిట్ సర్టిఫికెట్లు వైగైరాతో 2000 సంవత్సరం సెప్టెంబరు 30 లోపున పంపవలెను. 30-11-2000లోపున ఎన్నికైన వారికి తెలుపబడును.

డిసెంబరు నెలలో విశాఖలో బహుమతి ప్రదానం జరుగును. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలకు మాత్రమే యీ పోటీలు పరిమితం. ప్రభుత్వ సంగీత కళాశాలలు, పాఠశాలలలో పెర్మనెంటుగా పని చేస్తున్నవారు దరఖాస్తు చేయరాదు. దరఖాస్తు ఫారం వేరే లేదు. ప్రవేశ రుసుము లేదు. ప్రతి విజేతకు రూ. 516/- రొక్కపు బహుమతి, శాలువా, పుస్తకాలు, జాపిక, సర్టిఫికెటు ఇవ్వబడును. పంపవలసిన విలాసం-కె. సోమేశ్వర రావు 12-1-26 గంజిపేట-మహారాణిపేట-విశాఖ-530002.

## తిరుమల - తిరుపతిలో దూసివెనర్జీ భాగవతార్ హరికథలు

8-7-2000న తిరుమల ఆస్థానమండపంలో శ్రీనివాసకళ్యాణం హరికథ విశేషభక్తుల సమక్షంలో శ్రావ్యంగా సాగింది .వైలన్ పై పుల్లయ్య తబలాపై - సత్యంగారలు సహకరించారు .

9-7-2000న తిరుపతి అన్నమాచార్య కళా మందిరంలో విశేష శ్రోతలే కాక ధర్మప్రచారపరిషత్ కార్యదర్శి ఆచార్య హెచ్. యస్. బ్రహ్మానందగారు , శ్రీమతులు జె. రామకృష్ణ , పి. సర్వోత్తమరావు తదితర పండిత, పౌరాణికుల సమక్షంలో దక్షయజ్ఞం కథ శ్రోతల నలరించింది. వైలన్‌పై రామగోపాల్, తబ్లాపై సత్యన్నారాయణగారలు రక్తికి తోడ్పడ్డారు .

విలేఖరి-మునిరామయ్య,తిరుపతి

## 2000 జూన్ నెలలో ముంబయి మహానగరములో జరిగిన కర్ణాటక గాత్ర , వాద్య, నృత్య ప్రదర్శనములు.

4 ఆదివారం .

భక్త రసికరంజని సభ , అలుశక్తి నగర్‌లో డా. యం. బాలమురళీ కృష్ణ - గాత్రం. ఎస్ . రామకృష్ణన్ వయొలిన్ బి . సుందరకుమార్ - మృదంగం

10 శనివారం

భక్తరసిక రంజనిసభ , అణుశక్తినగర్‌లో

శ్రీమతి ఎ . కన్యాకుమారి , శ్రీయంబర్‌కణ్ణన్ - వయొలిన్‌యుగళం

శ్రీమన్నార్‌గుడిఈశ్వరన్ - మృదంగం

శ్రీవైకోంగోపాలకృష్ణన్ -ఘటం

మైసూర్ అసోసియేషన్ , మాతుంగాలో రత్నమాల ప్రకాశ్ బృందంచే సుగమసంగీతం.

గాద్రెజ్ డాన్సు అకాడమి థియేటరులో ఉమామురళీకృష్ణ కూచిపూడినృత్యం . ఈమె శ్రీదండాయుధపాణిపిళ్లె, అడయార్‌లక్ష్మణ్‌ల వద్ద భరత నాట్యం అభ్యసించారు .

ప్రఖ్యాత గురుశ్రీ వెంపటి చినసత్యం గారి వద్ద కూచిపూడి నేర్చు కున్నారు . ఖజరహోడాన్సు ఫెస్టివల్ , మహాబలిపురం ఫెస్టివల్, త్రివేంద్రంలోని సూర్యఫెస్టివల్‌లో పాల్గొన్నారు . ' యువ కళాభారతి' "కళైమమణి " బిరుదులతో సత్కరింపబడినారు.

17 శనివారం

కళామండల్, ధానేలో టి.ఎమ్ . కృష్ణ గాత్రం.

భాండూప్ ఫైనార్ట్సు, భాండూప్‌లో హెచ్.కుప్పస్వామిచే 'కుప్లిన్‌వాద్యం' ఆ తర్వాత అర్. శీతల్ - గాత్రం .

ఎల్ . రామకృష్ణన్ - వయోలిన్

వి. శ్యామసుందర్ - మృదంగం.

ఆర్. వెంకటేశ్ - మోర్చింగ్

శ్రీ షణ్ముఖానందసభ, మాతుంగాలో

వి. ప్రశాంత్ -గాత్రం , వి. ఆనంద్ - వయోలిన్

శ్రీరాంగోపాలకృష్ణన్ - మృదంగం

18 ఆదివారం

కర్ణాటకసంఘ కళా భారతి , మాహింలో నాగ భూషన్ హెగ్డె - గాత్రం

23శుక్రవారం

ఎన్. సి . పి. ఎ లో శంకరి కృష్ణన్ - గాత్రం

ఈమె తిరుచ్చినివాసులైన కె.ఎస్. సుబ్రమణియన్, శ్రీలాల్గుడిజయరామన్‌ల శిష్యురాలు

మద్రాసు యూనివర్సిటీలో ఎమ్ ఎ , ఎమ్ ఫిల్ డిగ్రీస్ ఇన్ మ్యూసిక్ పట్టభద్రురాలు

25 ఆదివారం

నాదాలయ, అంధేరిలో శంకరి కృష్ణన్ - గాత్రం

పద్మాశంకర్ - వయోలిన్.

జె. బాలాజీ - మృదంగం.

శ్రీ నటేశ్వర నృత్యకళామందిర్ , మాతుంగాలో మైసూర్ అసోసియేషన్ విద్యార్థుల - భరతనాట్యం.

26 సోమవారం

వాషీ , ఫైనార్ట్సు సొసైటి, వాషిలో జ్యోతినారాయణ , అర్చనాకోల్గేల - భరతనాట్యం.

30 శుక్రవారం

గాద్రెజ్ డాన్సు అకాడమి థియేటరులో శీతల్‌పాతేకర్ మేధామహాశుర్ శాన్ బాగ్, అణుశ్రీ షైషాస్, సహాయత శల్వరాజ్, లక్ష్మీ శల్వరాజ్‌ల భరతనాట్య ప్రదర్శన. వీరు గురు లతారామన్‌ల శిష్యురాళ్లు

గానకళప్రత్యేక విలేఖరి,
మునగాల రామారావు

## శ్రీ త్యాగరాజసాంస్కృతిక సంఘము - గుంటూరు

జూన్ 4 తేదీన శ్రీ జి. వెంకటేశ్వరావు . (కడప) గాత్ర కచ్చేరి రసజ్ఞులైన శ్రోతలను రంజింపజేసినది. శ్రీ ఆర్ - దినకర వయోలిన్‌పై - శ్రీ అవ్వారి విశ్వనాథం మృదంగముపై చక్కని సహకారాన్ని అందించారు.

జూలై 9 తేదీన - గుంటూరు బ్రాడీపేటలోని బాలా నంద కేంద్రం స్కూలు ఆడిటోరియము నందు శ్రీవాసా గోపీనాధరావు, లెక్చరర్ ప్రభుత్వసంగీత నృత్య కళాశాల హైదరాబాద్) గాత్ర సంగీత కచ్చేరి పలువురు పండితుల పామరులు సైతము రంజింపజేసినది - ఇంపైన గాత్ర సౌష్టవముతో రాగాలాపన స్వరకల్పనతో ఇంపుగా పాడి " సాధించెనే (ఆరభి పంచరత్నము)" ప్రధానాంశముగా చక్కని రాజమార్గము , (ఖరహరప్రియ) రాగాలాపన నెర్వల్ స్వరకల్పనలు సాంప్రదాయ సిద్ధమైన రీతిలో పాడి శ్రోతల కరతాళ ధ్వానాల నందుకున్నారు . శ్రీ ఆర్ . దినకర్, వయోలిన్ పై - శ్రీ ఎస్ . కిరణ్ కుమార్ మృదంగముపై చక్కగా సహకరించారు . సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ ఐ . వి. ఎల్ .నరసింహారావు కళాకారులను సన్మానించారు

బి. యస్. ఆర్. శాస్త్రి

## రూపగాన రసవల్లరి

రాజమండ్రి సద్గురు సంగీత్ సభలో జూన్ 2000 నెలవారీ కచేరి 8-7-2000న శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో జరిగింది. కుమారి ములుకుట్ల రూప కాకినాడ గాత్రానికి శ్రీ ఉపద్రష్ట శ్రీహరి ప్రసాద్ కాకినాడ వయోలిన్ శ్రీ పి. విద్యాసాగర్ రాజమండ్రి మృదంగ సహకారం . కుమారి రూప శ్రీ సత్యనారాయణ అనే దీక్షితర్ కీర్తన పాడి వెంటనే శ్రోతలను ఆకట్టుకున్నారు . తరువాత పాడిన ఏకామ్రేశ నాయకీం అనే షణ్ముఖ ప్రియ కీర్తనలో రాగం స్వరం చాలా రంజకంగా వుండి శ్రోతలను ఆనంద పరచినారు . మెయిన్ అయిటమ్ మోహన రాగంలో ననుపాలింపనడచివచ్చితివొ కీర్తనలో రాగస్వర ప్రస్తారములు విశేషం గాపాడి చిన్నవయస్సులో విద్యార్థిదశలోనే శ్రోతల మన్ననలను పొంది ఆమె గురువు గారైన శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి గారి పేరు నిలబెట్టిన విధంగా కచేరీ ఆద్యంతం బాగున్నది . శ్రీ హరి ప్రసాద్ వయొలిన్ , చక్కటి అనుసరణతో కచేరి రక్తికట్టించినది . చి॥ విద్యాసాగర్ మృదంగ సహకారం రమ్యంగా వుండి శ్రోతలను ఆనందపరచినది.

## సికిందరాబాదు సంగీత కళాశాలలో గురుపూజా మహోత్సవాలు

శ్రీ భక్త రామదాస ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల సికింద్రాబాద్ వారు గురుపూర్ణిమ సందర్భంగా శ్రీ కౌతా కామవేటి కల్యాణ మండపంలో గురుపూజా మహోత్సవాలను నిర్వహించారు. ఆం.ప్రం. ప్రభుత్వ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా. బోయిన వెంకటేశ్వరరావ్, ఐ.ఎ.ఎస్., గారు ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి వెలిగించి కార్యక్రమా లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల తరపున అయిదుగురు గురువులను సత్కరించారు చాలా ఘనంగా.

సాహిత్య రంగంలో ఎనలేని కృషి చేసిన మహా మహోపాధ్యాయ శ్రీ పుల్లెల రామచంద్రుడు, కళా ప్రవీణ శ్రీమతి మాలతి పద్మనాభరావు, నృత్య చూడామణి శ్రీమతి శోభానాయుడు, వేణుగాన శిఖామణి శ్రీ మండా బలరామశర్మ, సంగీత రత్న శ్రీ సి.యస్. రామలింగం (సితార్)లను డైరెక్టర్ డా. శ్రీ బోయిన వెంకటేశ్వరరావు కళాశాల తరపున, శాలువ, నూతన వస్త్రాలు, జ్ఞాపికలతో సన్నాయి వాద్యఘోష, వేదాశీస్సుల మధ్య ఘనంగా సత్కరించారు. తరువాత ఆయన ప్రసంగించారు. గురువుకు శిష్యునికి ఉన్న అనుబంధాలను కాపాడుకుంటూ స్ఫూర్తి ప్రదాత అయిన గురువును గౌరవించినప్పుడే శిష్యునికి విద్య లభించి, జ్ఞానిగా రూపొందుతాడన్నారు. శ్రీ పుల్లెల రామచంద్రుడు సంస్కృతాంధ్ర పండితులను, రచయితగా సమాజానికి సుపరిచితులని, ఆయన దాదాపు 70 గ్రంథాలు రచించారని, వాల్మీకి రామాయణానికి తెలుగులో వివరణాత్మక వ్యాఖ్యానం ఎంతో సుప్రసిద్ధమని చెప్పారు. శ్రీమతి మాలతీ పద్మనాభరావ్ మద్రాసు సంగీత కళాశాలలో సంగీతం అభ్యసించి, దేశం నలుమూలలా సంగీత కచేరీలు చేసి, ఆకాశవాణి జాతీయ కార్యక్రమాల్లో పాల్గొన్న గొప్ప కళాకారిణి అన్నారు. తన నృత్య ప్రతిభతో భారతదేశ గౌరవాన్ని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన శ్రీమతి శోభానాయుడు గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదన్నారు. ఆమె నృత్యరంగంలో చేసిన కృషిని అభినందించారు. మురళీవాదనంలో ఆరితేరిన శ్రీ మదా బలరామశర్మ ఆకాశవాణి నిలయ విద్వాంసులుగా పదవీ విరమణ చేసారని, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, టి.ఆర్.మహాలింగం గార్ల వద్ద సంగీత విద్యనభ్యసించి, రాష్ట్రంలో తొలి వేణుగాన కళాకారునిగా గుర్తింపు పొంది, అనేక సత్కారాలను అందుకున్నారన్నారు. డా. సి.యస్.రామలింగం సితార్ వాదనలో ఎం.ఏ., పి.హెచ్.డి., చేసి దేశంలో అనేక సంగీత కార్యక్రమాలులో పాల్గొన్నారని పేరు ప్రఖ్యాతులు గల కళాకారులని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ తనకు చాలా ఆనందం కలిగించిందని కళాశాల వారిని ప్రస్తుతించారు.

ఆ సన్మాన గ్రహీతలను వారి వారి శిష్యులు పాదాభివందనం చేసి, ఆశీస్సులనందుకున్నారు. సన్మానితులు ప్రతిస్పందిస్తూ శ్రోతలను, ప్రదర్శించేవారిని కూడా ఏకాగ్రచిత్తులుగా చేయగల సత్తా ఒక సంగీతానికే ఉందన్నారు. గురువు నిచ్చెనలాంటి వాడని, గురువు వద్ద విద్యనభ్యసించి శిష్యుడు ఆ నిచ్చెన ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నాడన్నారు. గురువుకి శిష్యుడు తనను మించిన వాడవడం ఎంతో ఆనందాన్నిస్తుందన్నారు. గురు సత్కారాలు గత నాలుగేళ్ళుగా సికింద్రాబాద్ సంగీత కళాశాలవారు తప్ప మరెవరూ చేయడం లేదని కళాశాలవారిని అభినందించారు.

సభాప్రారంభంలో కాతా లలితా మనోహర్‌గారు గురు పూర్ణిమ ప్రాశస్త్యం, గురువును గౌరవించి పూజించే విధానం గురించి ప్రసంగించారు.

అనంతరం శ్రీ భక్త రామదాస కళాశాల విద్యార్థినీ విద్యార్థులచే రామదాస కీర్తనల గానం, కర్ణాటక హిందుస్తానీ సంగీత జుగల్ బందీ, వీణ, వయొలిన్, సితార్ మృదంగం, తబల, గాత్ర సంగీతంలో కూర్చిన 'సంగీత ఝరి' కార్యక్రమాలు శ్రోతలను ఎంతో అలరించాయి. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వాసిరెడ్డి కనకదుర్గగారి నిర్వహణలో కార్యక్రమాలన్న జయప్రదంగా ముగిసాయి.

సేకరణ : శ్రీమతి శారదా కృష్ణాజీ, గాత్రం అధ్యాపకురాలు, యస్.బి.ఆర్. ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల, సికింద్రాబాద్.

## డా॥ శ్రీపాద పినాకపాణిగారి అపురూప రచనలు

(వారు దయతో వ్రాసిన లేఖ)

శ్రీరామమూర్తిగారూ, శ్రీ కామేశ్వరీ దేవి మా కులదేవత. ఆ దేవిని స్తుతిచేస్తూ 5 తానవర్ణములు, ఆమె ముద్దు కుమారుడైన మహాగణపతి దేవునిపై ఒక తాన వర్ణము రచించాను. అవి సంగీత లోకానికి అందజేయడానికి మీ (మన) "గానకళ"లో ప్రచురించాలని ఉద్దేశించి, ప్రప్రథమంగా రచించిన రీతిగౌళ రాగములోని ఆదితాళ వర్ణము స్వరపరచి మీకు పంపుతున్నాను.

అదే వర్ణాన్ని ఈ సంచికలో సంగీతాభ్యాసపరుల కోసం, సంగీత ప్రియుల కోసం ప్రచురిస్తున్నాను. డా॥ శ్రీపాద పినాకపాణిగారి సహృదయతకు నమో వాకాలు.

- మునుగంటి శ్రీరామమూర్తి, సంపాదకుడు

## ఆంధ్రప్రదేశ్ సంగీత సభల సంఘ కార్యవర్గ సమావేశం

27-7-2000న ఉదయం 9గం॥లకు తిరుపతిలోని శ్రీ త్యాగరాజ ట్రస్టు ప్రాంగణంలో (కపిలతీర్థం రోడ్) ఏర్పాటు చేసారు. శ్రీ పి. కృష్ణయ్య, ఐ.ఎ.ఎస్., తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముఖ్య అతిథిగా విచ్చేస్తారు. సంగీత సభల, కళాకారుల (సంగీత) సమస్యలపై చర్చలు, తీర్మానాలు జరుగుతాయి. శ్రీ త్యాగరాజ ట్రస్టు, టి.టి.దేవస్థానంల ప్రేరణపై ఇక్కడ ఈ సమావేశం ఏర్పాటు చేసారు.

(వివరాలు వచ్చే సంచికలో)

### గానకళకు ప్రశంసల జల్లు

మద్రాసు విశ్వవిద్యాలయం సంగీత విభాగాధిపతి డా॥ ఎన్.రామనాథన్ వైయక్తికంగా గానకళ చందాదారునిగా చేరుతూ "నేను గానకళ చదువుతున్నాను. శ్రీ ఎన్.సి.హెచ్.కృష్ణమాచార్యులు గారి వ్యాసాలు, ఇతరులవి జాగ్రత్తగా చదువుతున్నాను. నా విలాసానికి 'గానకళ' క్రమం తప్పక పంపండి.

### సంగీత కళాసమితి, విశాఖ

వారి నెలవారీ గానసభ 23-7-2000న మధురానగర్‌లోని శ్రీ సద్గురు బ్రహ్మ రామదూత మందిరంలో జరిగింది. శ్రీ వేదుల శ్రీ కిరణ్ వయొలిన్ సోలో కచేరీకి శ్రీ ఎం.శ్రీధర్ మృదంగంతో సహకరించారు.

## సంగీత సాహిత్య కళానిధి ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యులు వారికి కనకాభిషేకం

23-7-2000న గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో గుంటూరు కల్చరల్ అసోసియేషన్, జనరంజని మ్యూజిక్ అకాడమీల సంయుక్తాధ్వర్యంలో కనకాభిషేక మహోత్సవం భారీ ఎత్తున ఏర్పాటు చేసారు.

సన్మానకర్తలు : శ్రీమతి అండ్ శ్రీ డా॥ ఆర్.వి. రమణరావు, యం.డి., ఉపన్యాసకులు : డా॥ శ్రీ ప్రసాదరాయ కులపతి. గౌరవ అతిథి శ్రీ చుక్కా ఏసురత్నం, M.sc., M.Phil., B.L., ముఖ్య అతిథి : ఎం.ఎస్.ఆర్.శర్మ. జ్యోతి ప్రజ్వలన : శ్రీ బుర్రా సీతారాం శాస్త్రి. సభాధ్యక్షులు : శ్రీ వడ్లమాని ఉమామహేశ్వరరావు, బి.మానస, బింధన్యల ప్రార్ధనతోను, సభానిర్వహణ శ్రీ యస్.వి.ఎస్. లక్ష్మీనారాయణ సభా నిర్వహణ గావిస్తారు.

అనంతరం కుమారి ఆర్.వి.యన్.రాగమయూరి గాత్ర కచేరీ శ్రీ యన్.సి.హెచ్. బుచ్చయాచార్యులు వయొలిన్, శ్రీ ఎస్. కిరణ్ కుమార్ మృదంగం, శ్రీ ఎం. హరిబాబు ఘటంలతో సహకరిస్తారు.

## సదాశివ బ్రహ్మేంద్ర కీర్తనలు పాడేవారు కావాలి

సదా శివ బ్రహ్మేంద్రుల వారి కీర్తనలు పాడువారి చిరునామాలు మాకు కావలయును. ఎందుకనగా మేము వారి ఉత్సవము జరుపుటకు నిశ్చయించుకున్నాము. దయచేసి ఈ దిగువ విలాసానికి తెలుపగలరు.

డైరెక్టర్, శ్రీ కృష్ణతత్త్వ అధ్యయన సంస్థ, గౌరంగ నిలయము, పరిమళ కాలనీ, వడ్డేపల్లి - వరంగల్ - 506370.
ఫోన్ : 08712 - 79894 (రె)

## విద్యాలయాల్లో సంగీత సోదాహరణ గానం

చెన్నైకి చెందిన శ్రీ ఒ.యస్. త్యాగరాజన్ స్పిక్‌మెకే కాకినాడ ఛాప్టర్‌వారి ఆధ్వర్యంలో 17-7-2000న ఉదయం పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయంలోను, మధ్యాహ్నం కాకినాడ శ్రీరామకృష్ణ పబ్లిక్ స్కూలులోను, కర్ణాటక సంగీతంపై సోదాహరణ ప్రసంగాలు చేసారు.

గత వంద సంవత్సరాలలో కర్ణాటక సంగీత కచేరీ తీరుతెన్నులలో ఏవిధమైన మార్పులు వచ్చాయో వివరించారు. శ్రీ అరైకుడి రామానుజ అయ్యంగారు ఏర్పరచిన విధానం ఇప్పటికీ అనుసరిస్తున్నారన్నారు. అయితే పూర్వకన్నా ఇప్పుడు కాలపరిమితి తగ్గిందన్నారు. శ్రీ జి.యన్.బి. కచేరీలో మనోధర్మం పాలు ఎక్కువ చేసారన్నారు. భారతీయ సంగీతంలో ఒక విలక్షణమైన ప్రక్రియగా కర్నాటక సంగీతం వేరు వేరు వ్యక్తులు ఒకే రాగం పాడనా దేనికదే ఒక విశిష్టతను కలిగి ఉంటుందన్నారు.

త్యాగరాజన్‌గారు సంగీత కచేరీ సంగ్రహంగా చేసి వినిపించారు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో కల్యాణి రాగంలో 'వనజాక్షిరో' తాన వర్ణంతో ప్రారంభించి, బేగడలోని దీక్షితర్ కృతి 'వల్లభ నాయకస్య' పాడి క్లుప్తంగా స్వరకల్పన చేసారు. తదుపరి రచనలన్నీ శ్రీ త్యాగరాజ స్వామివి. పంతువరాళిలో 'సుందరతర దేహం' రాగం, స్వరకల్పనలతో పాడి ఎట్టి యోచనలు (కిరణావళి రాగం) పాడారు. వర్ణం పాడిన రాగంలోని ముఖ్యాంశాన్ని పాడే పాత సంప్రదాయాన్ననుసరించి కళ్యాణిలోని 'నిధి చాల సుఖమా' రాగం, నెఱవు, స్వరకల్పనలతో పాడారు. మధ్యమావతిలోని 'నాదుపై బలికేరు' కీర్తనతో కచేరీ ముగించారు.

శ్రీరామకృష్ణ పబ్లిక్‌స్కూల్‌లో 'నిన్ను కోరి' మోహనవర్ణంతో మొదలుపెట్టి, తదుపరి త్యాగరాజ కీర్తనలు వినిపించారు. గౌళిపంతులో 'తెరతీయగ రాదా', శ్రీరంజనిలో సొగసుగా మృదంగ తాళము (స్వరకల్పనలతో), వరాళిలో ఏటిజన్మమిది పాడి, శంకరాభరణంలోని 'ఎదుట నిలచితే' ముఖ్యాంశంగా రాగం, నెఱవు స్వరకల్పనలతో పాడారు. అసావేరిలో 'లేకనా' కీర్తనతో కచేరీ ముగించారు.

చక్కని గాత్ర సంపదతో శ్రుతిబద్ధంగా సంప్రదాయసిద్ధంగా పాడి శ్రోతల మెప్పును పొందారు. తమిళువై యుండి తెలుగు కీర్తనలలోని సాహిత్యాన్ని సుస్పష్టంగా పాడిన శ్రీ త్యాగరాజన్ ప్రశంసనీయులు. స్వరకల్పన చేసినప్పుడు కూడా 'నీ వరస - యుతకృతిచే' అని వెనుక అకృతం చివరన స్వరకల్పన చేసిన తీరులో విదితమయింది.

శ్రీ యన్.సి. మాధవ్ వయొలిన్ పైన, శ్రీ కె. యోగీష్ మృదంగంపైన దీటైన సహకారం అందించారు.

డా॥ శ్రీమతి టి. గంగాదేవి
కాకినాడ చాప్టరు నిర్వాహకురాలు

## జరగబోయే కార్యక్రమాలు కూడా ప్రచురించండి

'గానకళ' పత్రికలో వివిధ స్థలాలలో జరిగిపోయిన సంగీత కార్యక్రమముల గురించి వ్రాయుచున్నారు.

మా కోరిక ఏమనగా వివిధ ప్రదేశములలో మున్ముందు జరుగు సంగీత కార్యక్రమముల వివరములు ప్రచురించిన మాలాంటివారు వాటిని వినే అవకాశం కలుగుతుంది.

P.S: సభలవారు మాకు తగినంత వ్యవధి ఉండగా పంపితే తప్పక ప్రచురించగలం. కొన్ని అలా ప్రచురిస్తున్నాం కదా!

శ్రీ విఘ్నేశ్వరా జ్యోతిషాలయం
జ్యోతిష్కులు : వక్కలంక రామకృష్ణ
జాతక, వాస్తు, శుభముహూర్తములకు సంప్రదించండి.
అడ్రసు : వక్కలంక రామకృష్ణ, డో.నెం. 59182,
మర్రెవారి వీధి, జగన్నాధపురం, కాకినాడ - 2.
తూ॥గో॥జిల్లా. ఫోన్ : 368179



సీనియరు మృదంగ విద్వాంసులు శ్రీ పెదగంధం సత్యనారాయణ గారిని కాకినాడ సూర్యకళామందిరంలో జరిగిన సన్మానసభలో ఘంటాకంకణంతో అలంకరిస్తున్న గానకళ సంపాదకులు శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి. ఇందు సర్వశ్రీ ఆర్.ఎం. జయరావు, పవన్‌కుమార్, శశికాంత్ గలరు.



విజయవాడలో నృత్యరవళి సంస్థ ఆవిర్భావం సందర్భంగా నాట్య ప్రదర్శన చేసిన కుమారి ఎన్. ఉషా మాధవి.



విజయవాడలో నృత్య రవళి సంస్థ ప్రారంభోత్సవంలో నృత్య ప్రదర్శన చేసిన కుమారి భాగవతుల సౌమ్య




మృదంగ విశారదులు పెదగంధం సత్యనారాయణ గారిని ప్రముఖంగా సన్మానించిన వారి శిష్యుడు శ్రీ కె.ఎస్.ఆర్.పవన్‌కుమార్. ఇందు సర్వశ్రీ ఆర్.ఎం.జయరావు. ఎం.శ్రీరామమూర్తి. వి.ఎస్.ఎన్.మూర్తి (కవిగారు) మున్నగువారున్నారు.

PRINTED BOOK

RNI. No.5956 **GANAKALA** Regd. H/KD - 7

## సంగీత కళాప్రపూర్ణ ప్రొ॥ ద్వారం భావనారాయణరావు ఆంధ్రీకరించిన 'చతుర్దండి ప్రకాశిక' ఆవిష్కరణ మహోత్సవ చిత్రాలు



శ్రీరావులపాటి సీతారామారావు (I.G. of Police) అనువాద గ్రంధ ప్రధమ ప్రతిని సూరపనేని విజయకుమార్ గారికి (ముద్రణా వ్యయకర్త) అందజేస్తున్న దృశ్యం. ఇందు శ్రీ ద్వారం భావనారాయణరావు, ప్రొ. ఎ.రామలింగశాస్త్రి గలరు.



గ్రంథానువాదకులు శ్రీ ద్వారం భావనారాయణరావు తమ ప్రతి స్పందనను తెలుపుతున్న దృశ్యం. ఇందు ఎడమనుండి ప్రొ॥ ఎ. రామలింగ శాస్త్రి, ఆర్. సీతారామారావు, అధ్యక్షులు ప్రొ. ఎ.ప్రసన్నకుమార్, మునుగంటి శ్రీరామమూర్తి, ఎస్. విజయకుమార్ గలరు.



శ్రీద్వారం భావనారాయణరావు, శ్రీమతి వరదమ్మ దంపతులను నగర ప్రముఖులెందరో ఘనంగా సన్మానించారు.




గ్రంథావిష్కరణ సభానంతరం జరిగిన శ్రీ ద్వారం దుర్గాప్రసాద రావు (మహారాజా ప్రభుత్వ సంగీత కళాశాల మాజీ ప్రిన్సిపాల్, విజయనగరం) వయొలిన్ సోలో కచేరీ. శ్రీ డి.ఎస్. ప్రకాశరావు (సహకార వయొలిన్) శ్రీ ముళ్ళపూడి శ్రీరామమూర్తి మృదంగం.

Edited, Published & Owned by
MUNUGANTI SRIRAMAMURTY,
Rangaiahnaidu Street, Kakinada - 533 001
(PHONE : 0884 - 373616)

Book Printed at
SRINIVASA OFFSET PRINTERS
KAKINADA - 533 001. Ph : 373196, 368259

To
Dr N. Ramanathan
B-170
New 35 old 18
4th Main Road
Raja Annamalaipuram

CHENNAI 600028

# గానకళ


## సంగీత మాసపత్రిక

సంపాదకులు : మునుగంటి శ్రీరామమూర్తి




ఆగస్టు 2000

సంవత్సర చందా రూ. 125/-





గురుపూజోత్సవం సందర్భంగా సికిందరాబాదులోని శ్రీ భక్తరామదాస ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలవారు సన్మానించిన (ఎడమ నుండి) పుల్లెల రామచంద్రుడు, మాలతీ పద్మనాభరావు, శోభానాయుడు, మండ బలరామశర్మ, సి.ఎస్. రామలింగంగారలు.



హైదరాబాదు శృంగేరీ మఠంలో జరిగిన వాగ్గేయకారోత్సవంలో స్వాగతం పలుకుతున్న శ్రీ నేతి శ్రీరామశర్మ, ప్రారంభంగావిస్తున్న శ్రీ అన్నవరపు రామస్వామి




"రంజని" అనే యువకళాకారుల సభకు రాజమండ్రిలో కార్యవర్గ ఎన్నిక సందర్భంగా పాల్గొన్న (ఎడమ నుండి) సర్వశ్రీ వి. కమలాకర్, కోటిపల్లి ప్రకాశరావు, కొచ్చర్లకోట గోపాలం.

# గానకళ

## సంగీత మాసపత్రిక


గౌరవ సంపాదకులు
డా॥ అవంత్స సోమసుందర్

సహాయ సంపాదకులు.
శ్రీ ధర్మాల వెంకటేశ్వరరావు, ఎం.ఎ.,
శ్రీ మునుగంటి వెంకట్రావు, ఎం.ఎ.,
శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, బి.ఎస్.సి.,

అసోసియేట్ ఎడిటర్స్
సంగీత సామ్రాట్
శ్రీ ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ
శ్రీ సి.ఎన్.రంగస్వామి
(ఛార్టర్డ్ అకౌంటెంట్, విజయవాడ)



సంపుటి - 39 అగస్టు 2000 సంచిక - 3


### ఈ సంచికలో......


సందేహాలు - సమాధానాలు - డా॥ శ్రీపాదపినాకపాణి

తెరచి చూచిన తాళపత్ర గ్రంథము - వేమూరి రామలక్ష్మి

శ్రీమద్దేవీ గానసుధలోని శ్రీవిద్యా రహస్యములు - 'రామకృష్ణ'

ఈ సూళాది కర్త ఎవరు? - డా॥ జానమద్ది హనుమచ్ఛాస్త్రి

సప్తస్వర సంగీతము - సప్తాశ్వరధారి - శ్రీమతి ఐ. రాధికా కృష్ణ

కొన్ని పాఠములు - శంకలు - పరిష్కారములు - శ్రీ ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యులు

సంగీత సభల కార్యకలాపములు - విహారి

తిరుపతిలో ఆంధ్రప్రదేశ్ సంగీత సభల సంఘ కార్యవర్గ సమావేశం - తీర్మానాలు -

సేవాధురీణ శ్రీ కె.వి. రంగనాథన్ (రఘు) - మునుగంటి శ్రీరామమూర్తి

హిందోళ రాగంలో వర్ణం - డా॥ శ్రీపాద పినాకపాణి


### ముఖచిత్రం

ఇటీవల గుంటూరులో సంగీత సాహిత్య కళాప్రవీణ శ్రీ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు దంపతులకు కనకాభిషేకం జరిగింది. ఈ చిత్రంలో డా॥ ఆర్.వి. రమణారావు, శ్రీమతి ఆర్. సూర్యలక్ష్మి, కుమారి ఆర్.వి.ఎన్. రాగమయూరి మున్నగువారున్నారు.


★ గానకళ సంవత్సర చందా రూ. 125/- ★
★ అమెరికాకు ఇంగ్లండుకు ఎయిర్ మెయిల్ 10 డాలర్లు ★



సంపాదక వర్గం :
డాక్టర్ శ్రీపాద పినాకపాణి
శ్రీ కొమాండూరి శేషాద్రి, ఎం.మ్యూజిక్
శ్రీ టి.కె.యల్. నరసింహాచార్యులు
శ్రీ పి.వి.ఎస్.శేషయ్యశాస్త్రి
శ్రీ బుర్రా సీతారామశాస్త్రి
శ్రీ తాతపూడి వెంకట సుబ్బరాయశాస్త్రి
శ్రీ మండా కృష్ణమోహన్
శ్రీ కె.వి.బ్రహ్మానందం
శ్రీ కె. సత్యనారాయణరావు
శ్రీ పోరూరి లక్ష్మీ నరసింహారావు
శ్రీ వాసా గోపీనాధరావు
శ్రీ మైలవరపు శ్రీనివాసు
శ్రీ జి.వి. సుబ్బరాయశర్మ

సారథ్య సంఘం :
కళాప్రపూర్ణ డా॥ ఎస్.టి. జ్ఞానానందకవి
శ్రీ జోస్యుల సూర్యనారాయణ
శ్రీ రెబ్బాప్రగడ వెంకటరాజేశ్వరరావు, ఎం.ఎ.,బి.ఎల్.,
శ్రీ ధూళిపాళ శివరామకృష్ణశర్మ భాగవతార్
శ్రీ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం, ఎం.ఎ., (మ్యూజిక్)
శ్రీ ఎం.అచ్యుత రామయ్య
శ్రీ రేగిళ్ళ సుబ్బారావు
శ్రీ ఎన్.వి.రమణ
శ్రీ కె.వి.వి.ఎస్.ఎన్.మూర్తి
శ్రీమతి పిచ్చుక సీతామహలక్ష్మి
డా॥ శ్రీమతి టి. సూర్యకాంతం
శ్రీమతి ఆర్. సూర్యలక్ష్మి, M.A., Phil., (M.A. Music)

# సందేహాలు - సమాధానాలు

-డాక్టర్ శ్రీపాద పినాకపాణి

మొదటి సందేహం : "కొన్ని రాగాలను "అపురూప రాగాలు" అంటారు. అయితే అపురూప రాగాలుగా ఏరాగాన్ని పరిగణిస్తారు?

సమాధానం : ప్రతినిత్యము పాట కచ్చేరీల ద్వారానూ, రేడియో, టి.వి.ల ద్వారానూ ఆలాపనా సహితంగా మనకు వినవస్తున్న రాగాలన్నీ సుపరిచయ రాగాలు. తరచూ వినబడనివి. ఆలాపనకై ఎంపిక గానివి, కృతులు ఒకటి రెండు కంటే రచియింప బడనివి, మేళకర్త రాగాలలో మనకు పరిచయములైన సుమారు 30 మేళకర్తలు మినహాయించగా మిగిలియున్న మేళకర్త రాగములు-వంటి రాగములన్నీ అపురూప రాగాలే అవుతాయి. సంగీత జ్ఞానం కొద్దిగా ఉండి, వినికిడి అనుభవం విశేషంగా ఉన్న రసికులు పోల్చుకోలేని రాగాలను అపురూప రాగాలని అనవచ్చు. రాగాల నాదస్వరూపాల బట్టి రాగాలు రసికులకు గుర్తుకు వస్తాయి. రాగ స్వరూపము పరిచయము లేకుండా, రాగము యొక్క మూర్ఛన (అంటే) ఆరోహణావరోహణా క్రమములు) ఆధారముగానే రాగం పోల్చు కోవలసి వస్తే, అలాంటి రాగాన్ని అపురూప రాగమని అంటారు.

తీవ్రవాహిని, కలావతి, జయంతసేన, అమృత వాహిని, నారాయణి, స్వరభూషణి, బంగాళా, రిషభప్రియ, రసికప్రియ, బిందుమాలినీ, దీపకం, కళానిధి మొదలైన రాగాలు అపురూప రాగములు. శ్రోతలకు రాగ పరిచయం పెరిగిన కొద్దీ అపురూపరాగాలు సామాన్య రాగాలవలె గుర్తింపబడే అవకాశం ఉన్నది.

ఏమూలా, ఎవ్వరూ పాడనివి,రచన ఒక్కటి కూడా కల్పించబడనివి. సంగీత గ్రంధములలో రాగపట్టికలలో మాత్రం కనబడే నామావ శిష్టములైన "రాగములు" మూర్ఛనలు మాత్రము అవుతాయి. "రాగములు" అనే అంతస్థునందుకోలేవు.

రెండవ సందేహము : సంగీత లక్షణకర్తలలో కొంతమంది పౌరాణిక వ్యక్తులు కనిపిస్తారు. నారదుడు, ఆంజనేయుడు, ఇలా అయితే వీళ్ళు నిజంగా పౌరాణిక వ్యక్తులే నంటారా?

సమాధానము : సంగీతలక్షణ గ్రంధకర్తలలో పౌరాణిక వ్యక్తుల నామములతో చెప్పబడిన వ్యక్తులు "సుమారు ఫలానా శతాబ్ధి ప్రాంతములో జీవించినట్లు తెలుస్తుంది" అనే వ్రాశారు కాని, వారు పుట్టిన సరియైన తేదీ, జన్మస్థలము తల్లిదండ్రులు మొదలైన విషయాల గురించి చారిత్రక ప్రమాణాలతో నిర్ధారించలేదెవ్వరును. పూర్వులు చెప్పిన ప్రతి అంశాన్నీ శ్లోకాలలో బిగించి ఉంచారు. ఎవరేశ్లోకం రచించారో వివరం తెలియదు. పేర్లే కనబడుతున్నాయి. కాని వక్తుల పుట్టుపూర్వోత్తరాలు తెలిపే గ్రంధాలేవీ లేవు.

మతంగుడు, నారదుడు, ఆంజనేయుడు అనే పేర్లు పెట్టుకొన్న లాక్షణికులు సంగీత గ్రంధాలు వ్రాసి ఉంటారని నా అభిప్రాయము. ఈ నాటికీ, ఆంజనేయులు సుభద్ర, అర్జునుడు, బలరాముడు వంటి పౌరాణిక నామములు ధరించిన వ్యక్తులను మనం చూస్తునే ఉన్నాము కదా. అదే విధంగా మన ఇతిహాసాలలోని వ్యక్తులు కాక, వేరే సంగీత లాక్షణికులే కీ॥శ॥ 5వ శతాబ్దము మొదలు 18, 19 శతాబ్దముల వరకూ వారి కాలములలో నున్న సంగీత శాస్త్ర విద్యను వారి మతముల ప్రకారం వ్రాసి ప్రకారం చేశారని భావించడమే మేలు.

"తాళము"ల గురించి ప్రస్తావించి నప్పుడు కూడా చూచారో లేదో, 'ధృవతాళము' భరతాచార్యులు, దత్తళాచార్యులు, ఆంజనేయులు- ఈ ముగ్గురూ కలిసి ఏర్పరచినారని శ్లోక రూపేణ చెప్పబడి యున్నది. అంటే ఆంజనేయులు భరతముని కాలమువాడై యుండాలి కదా. రామాయణ కాలపు ఆంజనేయస్వామి ఎలాగవుతాడు? 'మత్యతాళము' మతంగముని కోహళుడు, అర్జునుడు, కలిసి ఏర్పరచారట, భారతకాలము నాటి అర్జునుడు, క్రీస్తు శకము నాటి మతంగునితో ఎలాగ కలిసి ఉంటాడు? రావణుడు, బ్రహ్మ శంఖపాలుడు కలిసి "త్రిపుట" తాళం కల్పించారట.

ఈ విధమైన వ్రాతలు గమనిస్తే, అందరికీ సంగీత విద్యపై గౌరవ ప్రపత్తులు కలుగవలెననే ఉద్దేశ్యముతో పూర్వపు సంగీత లాక్షణికులు రాగముల, తాళముల లక్షణాలకు పౌరాణిక వ్యక్తుల నామములు తగిలించి ఉండవచ్చును కాని, స్వయంగా ఆ పౌరాణిక మహనీయులే చర్చవేసి సంగీత లక్షణాన్ని నిర్వచించారు అనుకోవడంలో నిజం లేదేమో అని నా అభిప్రాయం.

మూడవ సందేహం : "వాది, వివాది, అనువాది, సంవాది-స్వరాలు అంటే ఏమిటి? వాటి వివరం ఇవ్వండి".

సమాధానము : భరతముని నూర్గురు పుత్రులలో ఒకడైన దత్తిలముని సంవాది, అనువాది, వివాది-స్వలర లక్షణముల గురించి ఈ శ్లోకము చెప్పెను.

శ్లో॥ మితస్సంవాదినౌ జ్ఞేయే త్రయోదశ నవాంతరై
అథోనువాది నశ్శేషా ధ్వనంతరౌతు నివాధినౌ॥

రాగములలో (ఏ రాగములోనైనా) రెండు స్వరములకు మధ్య 9 గాని 13 గాని శ్రుతుల అంతరమున్నచో ఆ రెండు స్వరములూ ఒకదాని కొకటి "సంవాదు" లగును. అనగా షడ్జ-మధ్యమ (శుద్ధ మధ్యమ) భావములో నున్న స్వరములు, షడ్జ-పంచమ భావములో నున్న స్వరములు ఒకదాని కొకటి "సంవాది" స్వరములగును. ఉదా॥ ఖరహర ప్రియ రాగములో స-మ, సప, రి-ప, రి-ద గ-ద, గ-ని, మ-స, మ-ని॥ ఈ స్వర జంటలు సంవాదులగును

జంత్ర వాద్యములలో సంవాదిస్వరముల రెండింటినీ ఒకేసారి పలికిస్తే హృద్యమైన ఉమ్మడి ధ్వని వినవస్తుంది. తంబురా శ్రుతి చేసినప్పుడు ప స స స అనే సంవాది స్వరాలలోనే తంత్రుల శ్రుతి చేస్తారు. సంగతులు పాడేటప్పుడు సంవాదిస్వరాల ప్రమేయముతో పాడితే రక్తి ఇనుమడిస్తుంది.

రెండు స్వరములకు మధ్య ద్విశ్రుతి అంతరము ఉంటే ఆ రెండూ

"వివాది" స్వరములగును. ఉదా॥ శుద్ధరిషభ, శుద్ధ గాంధారములు, శుద్ధ దైవత, శుద్ధ నిషాదములు, షట్ శ్రుతి రిషభ, అంతర గాంధారములు, షట్ శ్రుతిదైవత కాకలి నిషాదములు- ఈ జంటలు ఒకదాని కొకటి వివాది స్వరములు, కనకాంగి, చలనాట మేళకర్తలలో ఈ ఉదాహరణలన్నీ కనిపిస్తాయి.

రెండు స్వరములకు మధ్య మిగిలిన ఏ అంతరములున్ననూ ఆ రెండూ ఒకదానికొకటి "అనువాది" స్వరము లగును. అనగా, రెండు స్వరాలకు మధ్య 9, 13 శ్రుతులు గాని, ద్విశ్రుత్యంతరము గాని మినహాయించి మరే అంతరమున్న రెండు స్వరములైననూ అనువాది స్వరములే అగును.

"వాది స్వరమనగా రాగములో పరిగణింపబడే జీవస్వరము. చిన్న రాగాలలో ఒకటి గాని రెండు గాని జీవస్వరాలుంటాయి. పెద్ద రాగములలో రెండు కన్న ఎక్కువ జీవస్వరాలుండ వచ్చును. ఉ॥ శహన రాగంలో రిషభ, దైవతములు, జీవ స్వరములు, సౌరాష్ట్ర రాగములో శుద్ధ రిషభ, చతుశ్రుతి దైవతములు వాది స్వరములు మధ్యమావతి రాగములో చతుశ్రుతి రిషభము; కైశికి నిషాదము- వాది స్వరములు, రాగాలాపనలో ఈ వాది (జీవ) స్వరములాధారముగ పాడితే రాగస్వరూపము, రాగభావము బాగా పోషించబడతాయి.

సందేహం: "రాగాలపేర్లు ఏవో ఒకటి ఉండాలి కనుక పెట్టారా? లేక, రాగాలకు పేర్లు పెట్టడంలో ఏమైనా విశేషాలున్నాయా?

సమాధానము : కర్ణాటక సంగీతములో 35 వేలకు పైగా రాగస్వరూపాలను (మూర్ఛనలను) మన పూర్వులు ఏర్పరచారు. ఇన్ని రాగములకూ సందర్భము గల నామముల జతపరచడం సాధారణమైన, సాధ్యమైన పనేనా? ఒకరుకాదు ఈ పేర్లన్నీ పెట్టినది. అధిక సంఖ్యాకులు వారి వారి కాలములలో వారికి తోచిన పేర్లు పెట్టి ఉంటారు, వేలకు వేలు రాగాలకు సార్థక నామములు కూర్చడం సంభవమా? అని ఆలోచించాలి.

1. మేళకర్త రాగములకు నామకరణం చేసిన విధానం పరికించండి. కపటయాది సూత్రానికి లొంగి ఉండాలని తోడికి "హనుమత్", శంకరాభరణానికి ధీర, కల్యాణికి "మేచ" అనే పదాలను జేర్చారు. అంత కంటే వేరే ఉద్దేశ్యమేమీ లేదు.

2. కొన్ని రాగముల పేర్లు సార్థక నామముల వలె కనిపిస్తాయి. "కల్యాణి" ఈ రాగం శుభ సమావేశాలలో నాగసర్వ విద్వాంసులు ఆలాపన చేస్తూ ఉంటే కల్యాణ వాతావరణం అవతరిస్తుంది. "శ్రీ" ఈ రాగం శుభప్రదమైన భావాన్ని వెదజల్లుతుంది. "కదనకుతూహలం' ' ఈ రాగంలో "రఘువంశ సుథాంబుధి చంద్ర" అనే కృతి వాయిస్తూ ఉంటే ఉరుకుదామా అనే ఉత్సాహం పుట్టుకు వస్తుంది.

"గంభీరనాట"-నాటరాగంలోని షట్ శ్రుతి రిషభము, షట్ శృతి దైవతము వర్జించి, నగవువనిన - ననివవుగన, అనే ఆరోహణావరోహణములతో గానం చేస్తే "గంభీరనాట" అవుతుంది. రిషభ, దైవతాలను వర్జిస్తే "నాట" రాగానికి గాంధార, నిషాదముల వలన ఒక గాంభీర్యం చేకూరుతుంది అనే మాట సత్యం.

"చిత్త రంజని"- ఖరహరప్రియలో నిషాదాంత్య రాగమిది. ఈ రాగములోని స్వరములు పూర్వ సంగీత లాక్షణికు లేర్పరచిన షడ్జగ్రామ స్వరములే. ప్రప్రథమంలో ఏర్పడిన సప్త స్వరములు గల రాగమునకు "చిత్త రంజని" అని నామకరణం చేయడం సార్థకంగా తోస్తుంది నాకు.

"మలయ మారుతం'-ప్రాతః, కాలమున చల్లని మలయానిలము వీచే సమయాన ఈ రాగములో కీర్తనలు గానం చేస్తే, రేగుప్తి, భూపాల రాగములవలె సమయానికి తగిన రాగమని స్ఫురించక మానదు.

"మేఘరంజని"-మాయామాళవగౌళ జన్యమై సరిగమనిస-సనిమగరిస- అనే ఆరోహణావరోహణములు గల ఈ రాగము శుద్ధ మధ్యమ- కాకలి, నిషాదములకు మధ్యనున్న అంతరము (గాప్) కారణముగ కృతి పాడినా, దురితగతిని, స్వరము పాడినా మేఘగర్జనను స్ఫురింప చేస్తూ పాడవచ్చును.

"మోహన"- ఈ రాగము అన్ని దేశపు సంగీత కల్పనలలోనూ, జానపద గేయాలలోనూ కూడా ప్రసిద్ధమైన రాగము. మోహన కరంగా ఉంటుంది అనడానికి సందేహ ముంటుందా?

"మోహన కల్యాణి"- ఆరోహణంలో మోహన, అవరోహణములో కల్యాణి స్వరములతో, రంజిల్లే ఈ రాగం పేరు సార్థక నామమే కదా?

"లలిత"-లలిత, వసంత, రాగముల రెండింటికి కొద్ది సంవత్సరాల క్రితం వరకూ శుద్ధ, చతుశ్రుతి దైవతములు రెండూ ప్రయోగిస్తూ పాడేవారు. ఈ మధ్యనే వసంత రాగములనకు చతుశ్రుతి దైవతమూ, లలిత రాగమునకు శుద్ధ దైవతము మాత్రమే ప్రయోగించి పాడుతున్నారు. మిగతా స్వరములన్నీ ఒకటే అయి, శుద్ధదైవతము గల రాగమును "లలిత" అనడం సార్థకం గానే ఉన్నది కదా.

3. ఒకే అర్థంతో పేర్లు పెట్టిన వేరు వేరు రాగములు ఉన్నాయి :

| | | |
|---|---|---|
| అమృతవాహిని | కోకిలప్రియ | చిత్తరంజని |
| అమృతవర్షిణి | కోకిలధ్వని | మనోరంజని |
| అమృతస్వరూపిణి | | |
| హంసధ్వని | రామప్రియ | రుద్రప్రియ |
| హంసనాదం | రఘుప్రియ | శివరంజని |
| | రామమనోహరి | ఈశమనోహరి |
| | ఖరహర ప్రియ | |

ఈ విధంగా వేరు వేరు రాగములకు ఒకే అర్థము గల పేర్లు పెట్టారు. ఈ పేర్లు పెట్టడంలో ఏమీ ఉద్దేశ్యం లేదని తెలుస్తోంది.

4. రాగభావంతోనూ అసలు సంగీతంతో కూడానూ సంబంధమే లేకుండా కొన్ని రాగముల పేర్లున్నాయి. ఉ॥బహుదారి, సింహేంద్ర మధ్యమం, లోకరంజని, ఆఠాణా, గాంగేయభూషణి, చంద్రజ్యోతి,

తాళపత్ర గ్రంథములలోని గీత రచన = వాగ్గేయకారుడు?

1. రాగం = ? తాళం= ?

రాగతాళముల పేర్లు శిథిలమైనవి. రాగప్రస్తారమును బట్టి రాగము కల్యాణిగాను తాళము ధ్రువతాళముగా పూహించేను. ప్రస్తుతము సాహిత్య భాగము మాత్రమే పంపుచున్నాను.

శ్రీకర గురు కరుణాకర గానలోల హృదయగురో
వరవాసాప్పయ బుధమౌళే - నిత్యచిత్ర - పవిత్ర చరిత్ర
నవాకేపితవాద్య రసమయ విపంచి గుణ సముదితనినాద
పరిచర భళి నినద మధురగళ
నాదభేద వేదినోది విభుని
ఖండిక ॥ తావకమధుర గాన రసపానరతి-మిళిద నిమిషమతి
జనక కనక చిత్ర జనతానిభ సభిక జనతా జనితా
జయజయజయ నినదాతిశయే నవాపదివర
నాదభేద వేదినోది విభుని॥

2. గీతము : రాగం ? తాళం ?

పశుపతే తవవకుళాంజలి
అబ్జకుంద మల్లీ కనకకేతకి కుసుమా కరవీర
మందార మరువక మరువకా ప్రసూన లలిత
చంపక దేవతరుజ సురునికరై శివవిభిచయాని
పదయుగళే - భవసపర్యా పదయశ్రీ గురు శంభో
శంభో పశుపతే తవవకు॥

3. గీతము రాగం? తాళం - మధ్య

చతుర్దశ భువనపతి శిష్టాది సంపదిరె
రామగుణధామ రావణాది ప్రముఖ శిరః ఖండనురె
శివచాప విదళన్న జయజయాక్షితిరేరే
నారదాది గాన దంధణం జయభేరి రేరే
ఝుళఝుళ యుత చాప బాణ ప్రళయదండ పట్టాభిరామ
తియం వఇయ య--ఎఎ
జయవిజఇభవురే దంధణం జయభేరిరేరే॥

4. గీతము - మలహరిరాగం-రూపకతాళం

శ్రీగణనాథ సింధూరవర్ణ- కరుణసాగర కరివదనా
లంబోదర లకుమికరా- అంబాసుత అమరవినుత
సిద్ధచారణ గణసేవిత సిద్ధి వినాయకతే నమోనమో ॥లం॥
సకల విద్యా ఆదిపూజిత-సురనర కిన్నర సేవిత ॥లం॥

5. గీతము - మలహరి రాగం - రూపకతాళం

కుందగౌర గౌరీవద మందిరాయ మానవ భ్రుణు
మందిరా కుసుమాకర మకరందం పాటీవరా
హేమకూట సింహాసన విరుపాక్ష మానవభ్రుణు ॥మం॥

(సశేషం) -వేమూరి రామలక్ష్మి

## శ్రీమద్దేవీ గానసుధలోని శ్రీవిద్యా రహస్యములు

- రామకృష్ణ

వాగ్గేయకార మహర్షి, గాయత్రీ పంచాయతన పీఠాధిపతి జగద్గురు శ్రీ భక్త జ్ఞానానంద తీర్థ (శ్రీ ఓగిరాల వీరరాఘవ శర్మ గారి) కర్ణాటక సంగీత చరిత్రలో 20వ శతాబ్దంలో అవతరించిన భక్త వాగ్గేయకారులు. వీరు గాయత్రి ఉపాసకులు. ఘనాంతం వేదం చదివి పిమ్మట శ్రీకాళహస్తి కొండ గుహలలో యోగి శ్రీనాధానంద తీర్థ శిష్యరికంలో అన్న పానీయములు విసర్జించి 3 సంవత్సరాలు గాయత్రిమాతపై తపమాచరించి గాయత్రి మంత్ర సిద్ధిని పొందారు. ఆ సమయంలో యోగి వీర్కి జ్ఞానానంద తీర్థ అని పేరు పెట్టి వీరికి 70 సంవత్సరాల వయస్సులో ఆ పేరు వాడుకోడానికి అనుమతి ప్రసాదించారు. బందరులో శ్రీహరి నాగభూసణం గారి వద్ద సంగీతం నేర్చుకొన్నారు. కొంతకాలం రేడియోలో బయట సంగీత కచేరీలు చేశారు. అజ్ఞాతంగా నిరాడంబరంగా జీవించాలనే యోగి ఆదేశం మేరకు కొవ్వూరులో 40 సంవత్సరాలు గాయత్రీ మాతని ఉపాసిస్తూ, కీర్తనలు వ్రాస్తూ, శిష్యులకి సంగీతం నేర్పుతూ అజ్ఞాతంగా జీవించారు. జగన్మోహిని రాగంలో కావవేక మలాక్షి వీరి నోట గాయత్రి మాత పలికించిన తొలి కీర్తన అయితే శ్రీనాధానంద రంజని అనే నూతన రాగంలో వెలువడిన పరాత్పరి అనే కీర్తన ఆఖరి కీర్తన. 23-3-08, ఫాల్గుణ బహుళ పంచమి నాడు జన్మించిన శ్రీవారు 4.1.89, మార్గశిర బహుళ ద్వాదశినాడు సిద్ధి పొందారు.

వీరి ముద్రలు : 1. 1982 దాకా వెలువడిన కీర్తనలలో ముద్ర రాఘవ.

2. 1982 తర్వాత వెలువడిన కీర్తనలలో ముద్ర జ్ఞానానంద తీర్థ.

3. దేవీగానసుధ, శ్రీవారి కీర్తనల గ్రంథం పేరు. శ్రీ వారి నామ ముద్రలో వచ్చిన ముద్రలు కర్ణాటక సంగీత చరిత్రలో ఏ భక్త వాగ్గేయకారుని జీవితంలోనూ కనపడదు.

శ్రీవారికి శ్రీవిద్య మహామంత్రమును నవరాత్రి పర్వదినములలో ఒక రాత్రి స్వప్నములో కనపడి జగన్మాత స్వయంగా ఉపదేశించినది. మెలకువ రాగానే మాయా మాళవ గౌళ రాగంలో పిన్న వానిగా నన్ను పిలచి బ్రోవవే అంబ అని కీర్తన వెలువడింది. శ్రీవారి కృతులు సౌందర్యలహరి, లలితా సహస్ర నామములకు వ్యాఖ్యానములు. శ్రీవిద్యా రహస్యములు అనేకం ఈ కీర్తనలలో నిక్షిప్తంగా ఉన్నవి. తమ గాయత్రి ఉపాసన, శ్రీవిద్య ఉపాసనలను నాదయోగంతో అనుసంధానం చేసిన నాదయోగి సద్గురు శ్రీ భక్త జ్ఞానానంద తీర్థ.

శ్రీ చక్రము అగ్ని, సూర్య, చంద్ర ఖండాత్మకము. ఆమూడు ఖండాలను బ్రహ్మ, విష్ణు, రుద్ర గంధులను ఆయా చక్రాలలో ప్రకటితము అవుతున్న శ్రీమాతను శ్రీవారు 3 గాయత్రి కీర్తనలలో వివరిస్తారు శ్రీచక్రం.

1. శ్రీగాయత్రి-వలజిరాగం- అగ్నిఖండం

2. దేవీ గాయత్రి- హుసేనిరాగం-సూర్యఖండం

3. అపార కృపానిధి- జ్ఞానానంద వర్ధని రాగం- చంద్రఖండం
వలజిరాగం - ఆదితాళం

ప॥ శ్రీ గాయత్రి దేవి సనాతని సేవక జనసుశ్రేయో దాయిని ॥శ్రీ॥
అ॥ వాగాధిపతి సురేంద్ర పూజితె । వరదాయకి పంచవదనె సుహాసిని ॥శ్రీ॥
చ॥ రాగద్వేష రహితాంతరాగహితె। రత్న ఖచ్చిత మణిహార మండితె।
రసహిత సంగీత మోదితె। రాఘువాది భక్త రక్షణ చరితె ॥శ్రీ॥

లలితా సహస్ర నామంలో మొదటి నామం శ్రీమాత. అలాగే శ్రీవారి గ్రంథంలో తొలి కీర్తన శ్రీ గాయత్రి అనే పదంతోప్రారంభం అవుతుంది. పల్లవిలోని సేవక జన సుశ్రే యోదాయిని అనగా భక్త జనులకు శ్రేయోదాయిని మాత్రమే కాదు, సు-సత్‌ను ఇచ్చునది అనగా తానే లభించునది. అను పల్లవిలోని వరదా లలితానామము వరదాది నిషేవితను జ్ఞాపకం చేస్తున్నది. రాగం పేరు వలజి-15 పంచదశి మంత్రాన్ని సూచిస్తున్నది.రత్నఖచితమణి హార మండితే అనగా శ్రీ చక్రంలోని నవావరణలను నవరత్నాలుగా, శ్రీ విద్యా మంత్రాలన్నీ మణిహారాలుగా అలంకరింప బడి ఉన్న తల్లి అని అర్థం

రసశబ్దం సంఖ్యా శాస్త్రపరంగా ర+స= 2+7=9 ఇది శ్రీ చక్రంలోని నవావరణలను తెలియజేస్తున్నది. నవసంఖ్య పూర్వ సంఖ్య రస 27ని తిరగరాసే 72 అవుతుంది. ఇది జనకరాగాల సంఖ్య. 72 మేళకర్త రాగాలు వాటి జన్య రాగాలతో కూడిన సంగీతము సమ్యగ్గీతం మాతకు ప్రియమైనది. శ్రీ మద్దేవీ గాన సుధలోని ప్రథమకృతి రసశబ్ద సహితమై ఈ గ్రంథ ఇతివృత్తం పరమానంద రసమని సూచిస్తున్నది. గ్రంథాదిని గ్రంథ ఇతి వృత్త సూచనం మహాకావ్య మర్యాద. రామాయణం, మహాభారతం, భాగవతముల వలెనే శ్రీ మద్దేవీ గానసుధ కూడా ఒక మహాకావ్యము అనే విషయం ఇందువల్ల తెలియుచున్నది. రాగద్వేష రహితాంత రంగహిత రత్న ఖచిత మణిహార మండితె-అనే వాక్యంలో పంచదశిలోని హ్రీం అనే హృల్లేఖ ఉండడం గమనించ వచ్చును.

విశ్వ శ్రేయస్సు కావ్య ప్రధాన ప్రయోజనం. లోకాస్సమస్తా స్సుఖినో భవన్తు అని శ్రుతి ఆశీస్సు పరమానంద రసమే ఈ భక్త వాగ్గేయకారుడు ముముక్షు కోటికి తన కావ్యం ద్వారా ప్రసాదించే విశ్వను శ్రేయస్సుగా ఈ కృతిచాటుతున్నది. రసహిత సంగీత అనే సాహిత్య భాగంలో సం అనే అక్షరానికున్న స్వరం తారాస్థాయి పంచమానికి చేరి, రస పరాకాష్టను మనకందిస్తున్నది. ధాతుమాతు సమ్మేళనంతో అట్టి సంగీతమే సవ్యగీతమయ్యేది.

గాయన్తామ్ త్రాయతే ఇతి గాయత్రీ అనే శాస్త్ర వాక్యానికి వ్యాఖ్యానమే కీర్తనలోని రసహిత సంగీత మోదితె, రాఘువాది భక్త రక్షణ చరితె అనె వాక్య ద్వయం. కృతి అంతటా ఉన్న గ ప్రాస (గం గణపతయే నమః) గణపతి గాయత్రిగా, గ్రంధాది గణపతిస్తుతియై కృతి కర్తతో కూడి ఎల్లరకు శుభమస్తు, అవిఘ్నమస్తని అంటూ మంగళాశాసనం పలుకుతున్నది.

కృతి సంబోధనాత్మకమై శ్రీమాత స్తుతియై స్తుతి పూర్వకమైనదైన ఋక్కుగా భాసిస్తూ ఋగ్వేద లక్షణాన్ని యతి ప్రాసాద్య లంకార శోభిత సాహితీ సౌరభంతో, బీజాక్షరయుత మంత్రాత్మకమై, త్రిపదా, పూర్ణ గాయత్రీ మంత్ర సూచకమై శ్రీ విద్యా బోధకమై, యజుర్వేద లక్షణాన్ని, రాగతాళాత్మకమై సుస్వర శోభితమై యజుర్వేద లక్షణాన్ని, రాగతాళాత్మకమై సుస్వర శోభితమై సామవేద లక్షణాన్ని కలిగి త్రయీ రూపిణిగా, వేదమాత ప్రత్యక్ష స్వరూపంగా భాసిస్తోంది. వేదమాతగాయత్రిని ఋగ్యజుస్సామాత్మకంగా వేద సమ్మతంగా కీర్తించిన సద్గురు శ్రీ భక్త జ్ఞానానంద తీర్థలో శ్రీ త్యాగరాజస్వామి వారి భక్తి భావ శబలత, శ్యామశాస్త్రి గారి లయ ప్రారీణత, దీక్షితుల వారి రాగ వైదుష్యం, అద్వైతానుభవం, మిళితమై ఉన్నాయి.

జగన్మాత అంతర్యాగ అర్చనము నందు ప్రీత సాధకుడు తన శరీర మందున్న సప్తకమలములతో శ్రీ చక్రానికి త్రివిధ ఐక్యము, త్రివిధ సామరస్యమును సాధించడం అంతర్యాగం. చరణంలోని రాగద్వేష రహిత స్థితి వస్తే తప్ప అంతర్యాగం సాధ్యం కాదు. చరణంలోని రాగద్వేష రహితాంత రంగహితె, అనగా రాగద్వేష రహితలై అంతర్యాగాన్ని చేసే సాధకుల పట్టహితము కలది అని అర్థం. అంతరంగ అనే పదం ద్వారా అంతర్యాగాన్ని సూచించారు. రాగద్వేష రహితాంత రంగులు పరాముక్తులు. అట్టి వారిని ఇష్టపడు తల్లి. చరణం అంతటా గాయత్రి మంత్రంలోని ధియోయోనంః ప్రచోదయాత్ అనే పాదార్థం పార్యప్తమై ఉన్నది.

రసహిత సంగీత మోదితె అనగా : రసోవైసః రసస్వరూపిణియైన తల్లిశ్రీ చక్రమే మూర్తిగా కలది. రసశబ్దం చేత నవావరణలలోను నవరసాలచే భావింప బడుతున్నది. రసస్థితిలో గానం చేసే పరాయుక్తులైన శ్రీవారి దివ్య సంగీతానికి మోదిత మంత్ర శాస్త్రానుసారం రేఫ అగ్ని స్వరూపం. అగ్ని స్వరూపమన రేఫ చరణమంతటా ఆవృతియై భగవన్నిలయమైన మంత్రంగా ప్రదీప్తం ఔతున్నది.రాగద్వేష రహితాంత రంగహితగా అటు నిర్గుణ నిరాకార బ్రహ్మానుభవం, రత్న ఖచిత మణిహార మండిత గానగుణసాకార బ్రహ్మసాక్షాత్కారం. రాంఘువాది భక్త రక్షణ చరిత అయిన ఆసనాతని రసహిత సంగీత మోదితగా గాయత్రీ మంత్ర తురీయ పాదార్థమైన పరతత్వ స్వరూపావిష్కరణం చేసినది.

అగ్నిఖండం మాదిక్షాంతం. మయరలవశషసహక్ష అనే ఈ 10 లక్షరాలు ఈ కృతిలో వచ్చాయి. ఇది వాగ్భవమాయా బీజ స్థానం. బ్రహ్మ సరస్వతుల స్థానం. అనుపల్లవిలోని వాగాధిపతి అనే పదం ఈ విషయాన్ని తెలియ చేస్తుంది. స్థూలదేహము నందు నేను అను అభిమానం కలిగి ఉండడం బ్రహ్మ గ్రంధి. పరాశక్తి కృపతో తన స్వరూపం చిత్కళయే కాని స్థూలశరీరం కాదని తెలియజేయడమే బ్రహ్మగ్రంధి విభేదనం.

బ్రహ్మగ్రంధి భేదనం తర్వాత సాధకుడు మణిపూరక కమలం చేరువాడు. మణిపూరక, అనుహతాలు సూర్యఖండానికి చెందినవి. దీనికి సంబంధించిన రెండవ కృతి దేవీ గాయత్రి.

తాము పెట్టిన పేరు జ్ఞానానంద తీర్థ వాడుకోమని ఆదేశించారు.

రాగంపేరు గురించి ఆలోచిస్తున్న శ్రీవారు అపుడు రాగం పేరు జ్ఞానానంద వర్ధనిగా నిర్ణయించారు. అసలు రాగము గంభీరనాట అని తర్వాత తెలిసింది. ఆజ్ఞాచక్రం గుర్వాజ్ఞ లభించే స్థానం కావున ఆజ్ఞా చక్రం నుండి యోగి శ్రీనాథానంద తీర్థ శ్రీ వారికి జ్ఞానానంద తీర్థగా తురీయావస్థలో పరాయుక్తునిగా జీవించమని ఆదేశించారు.

తురీయ మానసిక స్థితిలో ఉండడం వలనే శ్రీ వారికి సన్యాశోచిత నామం జ్ఞానానంద తీర్థ ఇవ్వడం జరిగినది. శ్రీనాథానంద తీర్థ సద్గురు తీర్థోపాసిని అనగా శ్రీ ఇచ్ఛజ్ఞాన క్రియాశక్తి యైన కుండలినీ స్వరూపిణియైన శ్రీదేవి

గురుతీర్థ = తరింప జేసెడి శ్రేష్టమయిన ఊర్ధ్వమార్గంలో ప్రయాణించి
నాథ = సహస్రారంలో ఉన్న తన నాథునిచేత
ఆనంద = ఆనంద స్వరూపిణియై
ఉపాసిని = ఆయననుపాసించి
సత్=సత్‌గా శివశక్త్యైక్య రూపిణిగ ఔతుంది.
జ్ఞానంద తీర్థరిచిత తగు
జ్ఞాన = జ్ఞాన మార్గంలో
ఆనంద= భక్తి మార్గంలో
తీర్థ = కర్మ మార్గంలో
అర్చిత = ఉపాసింప బడిన

హరిహరుల మొదలుకొని జ్ఞానానంద తీర్థాది భక్తులచే శ్రీదేవి స్తుతింప బడుతూ భక్త జనులకు తన విరాడ్రూప దర్శనం ఇస్తున్నది ఈ కీర్తనలో

ఇది సోమఖండం సదాశివ సహిత శ్రీదేవి ఉన్న స్థానం సోమఖండం. బ్రహ్మ విష్ణు గ్రంధుల్ని భేదించిన వీర సాధకుడు ఆజ్ఞా చక్రాన్ని చేరి రుద్ర గ్రంధి భేదనం చేయడంతో శివాశివుల దర్శనం కలిగినది. పిమ్మట కుండలినీరూప, అగ్ని రూప పరాభట్టారిక స్వస్థానమైన సహస్రాంతర్గత చంద్ర మండలాన్ని చేరగా ఆవేడిచే అచటి అమృతం ద్రవించి వర్షిస్తుంది. సుధాసారింభి వర్షిణీ అని లలితా నామము.

భక్తరాఘవుడు సహస్రార కమలాంతర్గత, సుధాసింధు స్నాతుడు అయి సద్గురు శ్రీభక్త జ్ఞానానంద తీర్థగా 1982లో అవతరించారు. శ్రీవారు సవితృ భర్గ స్వరూపిణియైన గాయత్రీ పరాదేవతన ఓజోసి సహోసి అనుచు ఓజస్సహశక్తి రూపిణిని ధ్యానించిన పూర్ణ ఫలమే మూడు గాయత్రి కీర్తనలు.

జగన్మాతయైన గాయత్రీ దేవి త్రినేత్రాలలో

అగ్ని నేత్రం-శ్రీ గాయత్రీ కీర్తన

సూర్య నేత్రం- దేవీ గాయత్రి కీర్తన

చంద్రనేత్రం- అపారకృపానిధి కీర్తన

సర్వమాత్ర స్వరూపిణి అని లలితా నామము. ఋక్కులు, యజుస్సులు సాములను త్రివిధ వేద మంత్ర స్వరూపిణియైన పరాభట్టారిక సమగ్ర స్వరూపము ఈ మూడు కృతులలో నిక్షిప్తం చేసి లోక కల్యాణార్థం మానవాళికి అందచేసిన కారుణ్య మూర్తి సద్గురు శ్రీభక్త జ్ఞానానంద తీర్థ. ఈ 3 కీర్తనల నిత్యగానం నిత్య పారాయణ శ్రీవిద్యోపాసనా ఫలితమును నిశ్చయముగా భక్తులకు ప్రసాదించ గలదు. జ్ఞానానంద తీర్థ అనగా జ్ఞాన, భక్తి, కర్మ మార్గాలలో గాయత్రి మాతను ఉపాసించి ఆమె దర్శనమును పొందిన వ్యక్తి అని, జ్ఞాన, భక్తి, కర్మ మార్గముల త్రివేణీ సంగమం అని విశేష అర్థము.

(ఇంకా ఉంది)

## ఈ సుళాది కర్త ఎవరు?

అఖిల భారత మాధ్వ తత్వ సమ్మేళనం, అనంతపురంలో 1991 జనవరి 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు జరిగింది. ఆ ఉత్సవాలను పురస్కరించుకొని ప్రచురింప బడిన, 'శ్రీ పూర్ణప్రజ్ఞ' విశేష సంచికలో, హరిదాస సాహిత్య భూషణ అరళుమల్లిగె పార్థసారధి గారి హరిదాస సాహిత్యం మరియు తెలుగు సుళాది అన్న వ్యాసం వ్రాశారు.

రాయలసీమలోని అనంతపురంలో పై సమావేశాలు జరుగు తున్నందున తెలుగు విద్వాంసుల దృష్టిని మళ్ళించు ఉద్దేశంతో క్రింది తెలుగు సుళాదిని ఉటంకిస్తూ, ఈ సుళాది కర్త ఎవరో పరిశోధించాలని, ఆతని కాలం, ప్రాంతం కూడా వెల్లడించ గలరని ఆశిస్తూ, క్రింది సుళాదిని పేర్కొన్నారు: సంచికలోని పాఠమును యధాతథంగా అందిస్తున్నాను. (పాఠం కన్నడ లిపిలో ఉన్నది)

సారంగ నాట సుళాది-తెలుగు సుళాది

### రూపక తాళం

"వేదంబుల దెచ్చిచ్చిన వాడెవ్వడు
మంథరము వినోదంబున వీపున దాళినవాడెవ్వడు।
ధరక్వె (ణిసీ?) భేదించి రసాతలమున కేగిన వాడెవ్వడు
ప్రహ్లాదకొరకు హిరణ్యకశిపు వధించిన వాడెవ్వడు
ఆదైవ (దేవా) ధిపుకై బలి బంధించిన వాడెవ్వడు।
భూదేవరూపంబున వైరుల మోదిన వాడెవ్వడు।
వైదేహి నిమిత్తమై వానరుల చేపట్టి రావణుదలల ద్రుంచిన వాడెవ్వడు
కంసారియైన వాడెవ్వడు। సాధించిన వాడెవ్వడు
నగర త్రయము శోధించిన వాడెవ్వడు
జాతి సంకరము ఆదిమూల మన్న గజము కొదగిన వాడెవ్వడు?

### ఏకతాళ

కలుషమెవ్వని పాదజలం
చెలువందగ మెవ్వని నరము నిజము
ప్రళయముని (న?) కు వెలయవ్వని లోకము
జలజాండ మెవ్వని నలగతము - కలుషమెవ్వని పాద జలం తెలశి (సి?) భుజింపది
పండరిపతి విఠలుడె తప్ప మరి లేదు గతి॥

మునిబాధ విడిపించి ముకుతి ఫలమిచ్చిన వాడెవ్వడు
నాదమూర్తియ ప్రమేయుడమిత విక్రముడైన
మాదేవుడె పండరిపతి విఠలుడెతప్ప॥

### రగణ మఠెయతాళ

బాణాసురుని బాహులు భేదించిన వాడెవ్వడు
స్థాణువెంట దగలిన వాని చంపిన వాడెవ్వడు
యేణాంకత్తరాణి (?) కంసులైన వాడెవ్వడు
వాణిపతి గదిగిన పాదము గల వాడెవ్వడు
వేణాంకత్తరాణి (?) ప్రాణులందరికి యంతరయామియవ్వడు
శ్రీరాణిగల పండరి పురిపతి విఠలుడె తప్ప

### రూపకతాళ

భృగ్గముని ఇక (దు?) శాపంబున దశలుబడిరి
గాక మా అనగధరువలె సర్వోత్తముడగునని
యాడించుకొనిరె అగజేశు విధాత్రులు
అగధరువలె సర్వోత్తమమగు (దు)రె కమ(ల) నాక (ధు?) గొలుపుడి
ఖగయాన పండరి విఠలుని నగధరువలె॥

### ఝంపెతాళ

వగ (ఒక) రూపంబునా కమల జాందేము
(లు) రెక్కలంబొదిగిన వాడెవ్వడు । మరి
వొగ (యొక) రూపంబునా సత్యాదిలోక
ములుదేహంబున ధరియించిన వాడెవ్వడు
వొగ(ఒక) రూపంబునా సుకుమార రూప
మున ఈ ధరలో వెలరె (స?) నా।
రుకిమిణిపతి పండరి విఠలుడెతప్ప॥

### తివదె తాళ

వశి(పస?) దివసనంబెవ్వనికి మరి
వశి(పస?)( డివన్య (స్నే?) వాహనంబెవ్వనికి
వశి(వస?) కొండనివాసులు యవ్వనికి దాసానుదాసులు
వశి(వస?) దివ(యో?) సగెటి(ది?)
పణతిపతి (కిం) పండరి విఠలునికి తప్ప॥

### అట్టతాళ

పాలసముద్రమెవ్వనిది దూవటూరెండు
వెలునాలికాలామె నెవ్వని పనుపూడట
ముప్వేళాత్రయా కర్మమెవ్వని కొరకు
మూవెళా స్థూలసూక్షుమములో వుండు వాడెప్పుడు
ముప్వేళా జాలియంబరేకా శలింవొరె
పండరి పురపాల విఠలుడె సర్వోత్తముడగును.

ఈ కృతి కర్త కాల నిర్ణయం చేయవలసి వుంది. పాఠములో అనుమానము వచ్చిన చోట డాక్టర్ వరద రాజారావు, తెలుగు సాహితీ వేత్త ఆచార్య బోడాల రామయ్య (బెంగుళూరు విశ్వవిద్యాలయ తెలుగు విభాగంలో ఆచార్యులుగ వుండిన వారు) సంగీత శాస్త్ర విద్వాంసుల, శ్రీ ఆర్? సత్యనారాయణ గారి సహకార్ణంతో, ఊహాత్మకంగా పరిష్కరించారు. తెలుగుదాస సాహిత్య దృష్టిలో ఇదొక అపూర్వ సుళాది కావచ్చు అన్నారు. వ్యాసకర్త సంగీత విద్వాంసుల నుండి సమాధానం ఆశిస్తున్నాడు.

డా॥ జానమద్ది హనుమచ్ఛాస్త్రి, కడప.

## సప్తస్వర సంగీతము - సప్తాశ్వరథుడు

-శ్రీమతి ఐ. రాధికా కృష్ణ, ఎమ్.ఎ. (మ్యూజిక్)

నాదోపాసన చేసి ఎందరో సంగీతజ్ఞులు ముక్తిని పొందినారు. కర్మసాక్షియైన సూర్యభగవానుని గూర్చి స్తోత్రములు కథలూ ఎన్నెన్నో ఉన్నవి. కానీ సంగీతములో మాత్రము సూర్యుని రచనలు చేసిన వాగ్గేయకారులు చాలా తక్కువే కనిపిస్తారు.

'త్రిమూర్తుల'ని పిలువబడే శ్రీ 'త్యాగరాజస్వామి', శ్రీ 'ముత్తుస్వామి దీక్షితులు', శ్రీ 'శ్యామశాస్త్రి'లలో శ్రీ ముత్తు స్వామి దీక్షితులు నవగ్రహములను వర్ణించుచు, కీర్తించుచూ జ్యోతిష్య శాస్త్రము ననుసరించి తొమ్మిది అపూర్వ కృతులను రచించిరి. అందులో మొదటిది శ్రీ సూర్యభగవానునిపై వ్రాసిన 'సూర్యమూర్తే' కృతి రాగం : సౌరాష్ట్ర-ధ్రువతాళం.

సౌర మండలానికి అధిపతియగు సూర్యునిపై వ్రాస్తున్నది కాన దీక్షితార్ ఈ కృతికి సౌరాష్ట్ర రాగాన్ని ఎన్నుకున్నారని కొందరి అభిప్రాయము. (ఇది చమత్కృతియో లేక సాహిత్య పరంగా సౌర+అష్ట) అనగా ఏమయినా అర్థమున్నదేమో పెద్దలు తెలపాలి).

ఈ నవగ్రహ కృతులలో సంగీతము కంటే సాహిత్యమునకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపించుచున్నది. కృతులలో సంగతులు తక్కువ.

ఈ సూర్యమూర్తే కృతిలో, సూర్యునికి... నమస్కార ప్రియుడైన సూర్యునికి నమస్కరిస్తూ కృతిని ప్రారంభించినారు. ముందుగా ఆయన కుటుంబాన్ని గురించి వివరించినారు. భార్య సౌందర్యవతి యైన ఛాయ అనీ దానవీర విక్రముడైన కర్ణుడు పుత్రుడనీ వివరించి (శని, యములు కూడా ఆయన పుత్రులే కదా, అయినా వారిని గురించి తెలుపలేదు) ఆరోగ్యమును ప్రసాదించు వాడని నుతించి (ఆరోగ్యము కొరకు సూర్యుని ప్రార్థించమని నర్మగర్భంగా తెలుపుతూ) జగత్తునందు వెలుగును ప్రసాదించిన వాడనీ, జగత్ సృష్టికి మూలాధారుడనీ, వేద విధులచే నుతింప బడువాడనీ, పద్మములకు మిత్రుడనీ, క్రూర పాపములను నశింప చేయువాడనీ, స్వయం ప్రకాశకుడనీ, చంద్రుడు మొదలైన ఎనిమిది గ్రహములకు అధిపతి అనీ దివ్యమైన ఏడు గుర్రములు రథమును కలిగిన వాడనీ, బంగారు వర్ణము కలవాడనీ బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ఆత్మయైన వాడనీ, శాశ్వతుడనీ, నాశనము లేనివాడనీ, నరులకు భుక్తినీ, ముక్తినీ ప్రసాదించు వాడనీ, అనంతమైన కిరణములు కలవాడనీ,

సుబ్రహ్మణ్యునికి ప్రీతి పాత్రమైన వాడనీ చెపుతూ, మేషాది పన్నెండు రాశులలో సింహరాశికి అధిపతియని తెలిపి సూర్యుని స్తుతించినాడు.

"నవగ్రహ కృతుల"లోని మిగిలిన ఎనిమిది కృతులలో ఆయా గ్రహము యొక్క అనుగ్రహము పొందుటకు నరులు వాడవలసిన రత్నములనూ, ఆయా గ్రహములకు ఇష్టమైన ధాన్యమును కూడా తెలిపిన దీక్షితార్ ఈ కృతిలో మాత్రము ఆ ప్రస్తావన చేయలేదు. (కారణమేమై యుండునో?)

ఈ నవగ్రహ కృతులలో విశేషమేమనగా ఆయా గ్రహములను ప్రసన్నము చేసుకొనుటకు స్తోత్రములు అష్టోత్రములు ఎట్లు ఉపయోగపడుచున్నవో, అట్లే ఈ కృతులు శ్రద్ధా భక్తులతో పాడుకున్నచో అట్టి ఉపయోగమే కన్పట్టుచున్నది.

ఇక...కృతిలోనికి వచ్చిన, -

సౌరాష్ట్ర రాగం-చ.ధ్రువతాళం

పల్లవి : సూర్యమూర్తే నమోస్తుతే - సుందర ఛాయాధిపతే

అనుపల్లవి : కార్యకారణాత్మక జగత్ప్రకాశ సింహరాశ్యాధిపతే
ఆర్య వినుత తేజ స్ఫూర్తే! ఆరోగ్యాది ఫలద కీర్తే॥

చరణము : సారసమిత్ర, మిత్రభానో! సహస్ర కిరణ కర్ణసూనో
క్రూర పాస హరకృశాన్! గురుగుహమోదిత స్వభావో
సూరి జనేదిత సుదినమణే! సోమాది గ్రహశిఖామణే
ధీరార్చిత కర్మసాక్షిణే, దివ్యతర సప్తాశ్వరథినే

మ.సా. సౌరాష్ట్రార్ణ మంత్రాత్మనే-సౌవర్ణ స్వరూపాత్మనే
భారతీశ హరి హరాత్మనే- భుక్తి ముక్తి వితరణాత్మనే.
॥సూర్యమూర్తే॥

ఈ కృతి చతురస్ర జాతి ధ్రువ తాళమున రచింపబడినది. ధ్రువ తాళమునకు 14 క్రియలు. తాళము, కృతి గమనమును సూచించును. కాలచక్ర గమనమును కలిగించు వాడు సూర్యుడు. ధ్రువ అనగా నిశ్చయము. 14 క్రియలలో గూడిన ఈ తాళమును 14 లోకములకూ వెలుగునిచ్చు సూర్యుని కృతిక వాగ్గేయకారుడు వాడినాడు. రాగ, తాళ, భావములను కూర్చి, జ్యోతిష్య, మంత్ర సంగీత శాస్త్ర రహస్యములను చేర్చి రచింపబడిన ఈ కృతిని గానము చేసిన సూర్యమంత్రోపాసనా ఫలము కలుగును.

ఇక... తరువాతి కాలములో వచ్చిన ఒక చక్కటి మేలు కొలుపు+సహస్ర కిరణుడైన సూర్యుని రకరకముల వర్ణములనూ, ప్రకృతిలోని రకరకములైన పుష్పములతో పోల్చి కవి చేసిన వర్ణన ఎంత అందంగా ఉన్నదో చూడండి.

ప: శ్రీ సూర్య నారాయణా మేలుకో- హరి సూర్యనారాయణా॥
పొడుస్తూ భానుడు పొన్న పూవు ఛాయ- పొన్న పువ్వుమీద పొగడ పూవుల ఛాయ ॥శ్రీ సూర్యనారాయణా॥

ఉదయిస్తు భానుడు ఉల్లి పువ్వుఛాయ - ఉల్లి పువ్వుమీద వజ్రంపు పొడి ఛాయ ॥శ్రీ సూర్యనారాయణా॥

గడియెక్కి భానుడు కంబ పువ్వు ఛాయ-కంబ పువ్వుమీద కాకర పువ్వు ఛాయ ॥శ్రీ సూర్యనారాయణా॥

జామెక్కి భానుడు జాజిపువ్వు ఛాయ-జాజిపువ్వు మీద సంపెంగి పూవు ఛాయ ॥శ్రీ సూర్యనారాయణా॥

మధ్యాహ్న భానుడు మల్లెపువ్వు ఛాయ - మల్లెపువ్వు మీద మంకెన్న పొడి ఛాయ ॥శ్రీ సూర్యనారాయణా॥

మూడు ఝాముల భానుడు మొలగ పువ్వు ఛాయ - మొలగపువ్వు మీద ముత్తెంపు పొడి ఛాయ ॥శ్రీ సూర్యనారాయణా॥

అస్తమాన భానుడు ఆవ పువ్వు ఛాయ - ఆవపువ్వు మీద అద్దంపు పొడి ఛాయ ॥శ్రీ సూర్యనారాయణా॥

వాలుతూ భానుడూ వంగ పువ్వు ఛాయ - వంగ పువ్వు మీద వజ్రంపు పొడి ఛాయ ॥శ్రీ సూర్యనారాయణా॥

గ్రుంకుతూ భానుడూ గుమ్మడి పూవు ఛాయ - గుమ్మడీ పువ్వు మీద గుంకంపు పొడి ఛాయ ॥శ్రీ సూర్యనారాయణా॥

చండ ప్రచండుడైన మధ్యాహ్న మార్తాండుడు కూడా ఈ కవికి మల్లెపూవు ఛాయతో, మల్లెపూవు మీద మంకెన్న పొడి ఛాయతో కనిపించాడంటే, ఆ కవికి భానుడిపై నున్న భక్తి వాత్సల్యాలు మనకు ఇట్టే ద్యోతక మవుతున్నాయి. ఇరవయ్యవ శతాబ్దంలో కూడా చాలా మంది కవులు దినకరుడి మీద గేయాలు వ్రాసినారు. గాయకులు వాటిని వాడినారు.

ఉదాహరణకి :

రచన : శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి గారు - జయ జయ ప్రణవ స్వరూపా, త్రైలోక్య దీపా.

రాగం : హంస ధ్వని - సంగీత రచన : శ్రీ నూకల చిన సత్యనారాయణ గారు.

ఈ మధ్యన లలిత సంగీతంలో కొన్ని ఆడియో క్యాసెట్లు కూడా రిలీజ్ అయినాయి. అందులో ఒకటి "ఆదిత్య హృదయం" అన్న పేరు మీద వచ్చిన దినకరుడి గీతాలు.

ఉదాహరణకి అందులో ఆదిత్య హృదయం అజేయమంటూ కవి గీతాన్ని మొదలిడి, చరణాలలో...

మధుర ఫలమని భ్రమసి తనను భుజించబోయిన మారుతిని కూడా ఉదాత్త హృదయుడై క్షమించి, గురువై విద్య గిరపినాడనీ, రామునికి, రావణ సంహార మందు తనదైన ఆశీర్వాద బలము నొసగినాడనీ, భోగభాగ్యాలు కరువైన నాడు కూడా అతిథి అభ్యాగతులను ఆదరించవలెనన్న ధర్మజుని ప్రార్ధనను మన్నించి అక్షయపాత్రను ఒసగినాడనీ పొగడుతూ పురాణాలలోని కథలను మనకు గుర్తుకు తెచ్చినాడు. ఇంతకీ ఆ పాట ఏదంటే...

సంగీతం : జె. పురుషోత్తమ శాయి.. గానం : సుశీల, నాగూర్‌బాబు

( గేయ రచయిత పేరు కాసెట్ పైన లేదు. ఇంత మంచి రచన గావించిన రచయిత పేరు 'ఆదిత్యా మ్యూజిక్" వారు ముద్రించ లేదంటే నిజంగా విచారకరం)

ప॥ ఆదిత్య హృదయం అజేయం శక్తి ప్రదం భవతి మిరాంతకం భయ నాశం శుభకరం.

1) చ॥ మధుర ఫలమనీ భ్రమసిన మారుతిని నీవే గురువై దీవించినావు నీదు శక్తినే గ్రహించి రాముడు రావణ సంహార మొనరించినాడు॥ ॥ఆదిత్య॥

2) ఆశ్రిత జనుల ఆకలి దీర్చగ శరణు శరణన్న ధర్మ సుతునికి అన్నివేళలా అడిగిన దొసగే అక్షయ పాత్రను అందించినావు ॥ఆదిత్య॥

3) నవ గ్రహములలో ప్రముఖుడవై కాల చక్రమును నడిపించునావు పాడి పంటలను మమ్ముల బ్రోచే దీన పాలకా లోక బాంధవా ॥ఆదిత్య హృదయం॥

ఇక రంగుల ప్రపంచమయిన సినిమాలలోకూడా దినకరుడిపై కొన్ని పాటలు వినిపించాయి.

ఉదాహరణకి : దినకరా శుభకరా దేవా దీనాధార తిమిర సంహార

ఏది ఏమైనా ఘిగతా దేవుళ్ళపైన మనకు కనిపించేన్ని పాటలు సూర్యడి మీద లేవనే చెప్పాలి. నవ గ్రహములలో చంద్రుని పైనే మన కవులు చాలా పాటలు వ్రాశారని చెప్పవచ్చు. తరువాత స్థానం సూర్యునిదే.

రాజులు మారినా- రాజ్యాలు మారినా

ఋతువులు మారినా- తరాలు మారినా

శతాబ్దాలు మారినా- యుగాలు మారినా

తనదైన ధర్మాన్ని తాను క్రమశిక్షణతో నియమనిష్టలతో నిర్వర్తిస్తూ, ఏ పాటి లాభాన్నీ ఆశించక లోకోపకారాన్ని చేసే ఆ పాపరహితునీ, పాపహరునీ స్మరిస్తూ ఆ కర్మ సాక్షికి కృతజ్ఞతాంజలి సమర్పిస్తున్నాను.

("సూర్యశక్తి" మాస పత్రిక సౌజన్యంతో)

## కొన్ని పాఠములు - శంకలు - పరిష్కారములు

-శ్రీ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు

కొన్ని కృతులలో ప్రస్తుతం వింటున్న పాఠములలోనాకు కొన్ని సందేహములు పొడకట్టినవి. చాలా పెద్దల పాఠములలో కూడ అవి చోటుచేసుకొని వస్తున్నాయి. వాటిని గురించి నాశంకలను, పరిష్కారములను చూపుచున్నాను. తర్వాత సహృదయులే ప్రమాణము.

ముత్తుస్వామి దీక్షితులకు కుమారస్వామి దర్శనము కాగానే ఆయన పాడిన మొట్టమొదటి కృతి మాయామాళవరాగము. "శ్రీనాధాది గురుగుహోజ జయతి॥ శ్రీ చిదానందనాధోహమితి సంతతం హృదిని భజ॥ "అని పాఠము. నాసందేహము "హృదిని " వద్ద అక్కడ ఉద్దిష్టార్థము హృదయమందు భజింపుము అని. అప్పుడు "హృదిభజ' ' అని మాత్రమే ఉండవలెను. హృత్‌శబ్దము తకారాంతశబ్దము. అప్పుడు హృదయమందు అనుటకు "హృది" అనియే ఉండవలెను. హృదిని అని ఉండకూడదు. ఒకవేళ సంస్కృత భాషలో హృది అని ఇకారాంతశబ్దముండి దానిపై హృదయమందు అని సప్తమీవిభక్తి అర్థము చెప్పవలసి వచ్చినప్పుడు " హృదిని " అని ఉండవచ్చును. కాని అది ఇకారాంతశబ్దముగా సంస్కృతములో లేదు. కనుక " హృదిని" తప్పు. తెనుగు భాషలో అయితే హృదయమందు అని చెప్పుటకు "హృదిని " అని అనవచ్చును. కాని ఇది ముత్తుస్వామిదీక్షితుల సంస్కృతకృతి. కనుక "హృదిని" చెల్లదు. మరి ఇది దీక్షితులే చేసినదా? అని ప్రశ్నవేస్తే, దీక్షితులే చే సినట్లు చెప్పుట సమంజసముకాదు. మరి ఇదెట్లు వచ్చినది ? ఏవో కొన్ని ఊహలు ఊహింపక తప్పదు. తాళావర్తములో ఇది చివరి భాగము. ఈ చోట ఐదుమాత్రలు కావలసి యున్నది. గాయకులకెవరికో " హృదిభజ" నాలుగు మాత్రలుగా కనిపించి ఒక మాత్ర తక్కువ అయినట్లు తోచినది. దానిని పూర్తి చేయవలెనని పించినది. ఏదో ఒక శ్రవణప్రభావము చేత ఆగాయకునకు "హృదిని" అని స్ఫురించినది. దానితో " హృదిని భజ" అనే అపపాఠము అమలులోకి వచ్చినది. ముత్తుస్వామి తప్పుఅనుట కంటే పైరీతి ఊహించుట మేలని తోచినది. ము- దీక్షితులు సంస్కృతములో దిట్ట. గాయకులకు సాధారణముగా సంస్కృతభాషాజ్ఞాన మరుదు. వైయాకరణకిరాతుడు పారద్రోలిన అపశబ్దములనెడు మృగములకు గాయకుల ముఖములనెడు గుహలాశ్రములనెడు ఆభాణకమొకటి యున్నది. దానిని బట్టి పైవిధముగా నూహించితిని. ముత్తుస్వామి దీక్షితులు కేవలగాయకుడు కాక వాగేయకారుడగుట చేత భాషాశుద్ధి అత్యావశ్యకము ? ఇంకొక విషయము.

" హృదినిభజ" అని అయిదుమాత్రలుగాభావించి పాడుట కూడ ఒకవిధముగుతప్పు " హృదిభజ " అనినప్పుడు పల్లవి "శ్రీ" అని ఎత్తు కొనవలసి ఉండునుకదా ! "శ్రీ" ద్విత్వాక్షరమగుటచేత "జ" అనే అంత్యాక్షరము దానంత అది గురువై " హృదిభజ" అనేది ఐదు మాత్రలగును. ఇట్లయితే " హృదిని" అనే అపశబ్దముండదు. తాళానికిని సరిపోవును. దీనికిట్లు శంకాపరిహారమయినది.

2 " నిత్యానందకారణ"

ముత్తుస్వామి దీక్షితులదే " స్వామినాధ పరిపాలయాశుమాం" అనే నాటకృతిలో చివర మధ్యమ కాలసాహిత్యం రెండావృత్తాలు ॥కామితార్థ వితరణ నిపుణచరణ ॥ కావ్యనాటకాలంకారభరణ ॥ భూమిజలాగ్ని వాయుగగనకిరణ ॥ బోధరూపనిత్యానందకారణ ॥ అని పాడుతున్నారు. ఈ పాదముకన్నపైన ఉన్న మూడు పాదాల చివరి పదములు చరణ భరణ కిరణ అని ఉన్నాయి. వాటిని అనుసరించి చివరి పాదము ॥ నిత్యానందకరణ ॥ అని ఉండవలసి యుండును. అది దీక్షితుల శిల్ప స్వభావము. అంత్య ప్రాసనియమము కూడ. ఇది మారి " కారణ " అను పాఠ మేర్పడినది. దీనికి కారణము పల్లవిని ఒక అక్షరము త్రోసి ఎత్తుకొనుట. అసలు దీక్షితుల రచనలలో ఒక అక్షరముత్రోసి ఎత్తుకొనుట ఉండదు. త్యాగయ్యగారి కృతులలోనైనా మధ్యమ కాలపుకృతులలో ఒక అక్షరము త్రోసి ఎత్తుకొనుట మూలసిద్ధాంతము కాదు. అవి అన్నియు సమగ్రహములే. ఆ రచనలలో అసలున్న అక్షరములను వాటికాలముతో లెక్కిస్తే

పదునారు మాత్రలు కాని, ముప్పది రెండు మాత్రలు కాని వచ్చును. "స్వామినాథ పరిపాలయాశుమాం" లనే దానిని లెక్కిస్తే సరిగా పదునారు మాత్రలు వచ్చును. దీనిని బట్టి సమగ్రహముగా ఎత్తుకొనుటయే రచయిత ఉద్దేశ్యమని భావింపవచ్చును. అనంతరకాలపు గాయకులు ఇట్టి చోట్లు ఒక విన్యాసముగా ఒక అక్షరము త్రోసి ఎత్తుకొని మొదటి అక్షరముల కాలమును ద్రుతం చేసి పాడటము అమలులోనికి తెచ్చిరి. ఈ పద్ధతిలో పై నాటకృతిలో చివరి పాదము " బోధరూపనిత్యానందకరణ'' అనేది గాయకులనోటిలో " నిత్యానందకారణ" గా మారినది. ఇట్లు పాడితేనేకాని ఒక అక్షరము జాగాలోనికి రాదు. కనుక ఇది మారినది. అసలుది ఏది? అని ప్రశ్నవస్తే " నిత్యానందకరణ" అని చెప్పక తప్పదు. అప్పుడు " స్వామినాథ "అనే దానిని సమగ్రహముగానే పాడవచ్చును. ఇబ్బంది లేదు. పైన ఊహించి చెప్పిన పరిస్థితుల వలన అచ్చుపుస్తకములలోకూడ అసలు పాఠములు పోయి నకలుపాఠములు చోటు చేసుకొనుట పరిపాటి అయినది.

గాయకులు ఇట్లనవచ్చును. నీవు అనవసరపు చర్చ తెచ్చి పెట్టుచుంటివి.నీవు వ్రాసినవి, గమనించక పోయినను మాకచ్చేరీలు మాకు వచ్చును. శ్రోతలు వినుచుందురు. నీది వృధాశ్రమ అని. కాని నా మనస్సు అట్లూరుకొనదు. " ఉత్పత్స్యతేమమతుకోపి సమానధర్మా' ' అనే భవభూతి వాక్యమును స్మరించి తన దానిని తాను పొవుచుండును. " పని సని పాము మరిస" నిత్యానందరకరణ" అని పాడి స్వామినాథ సమగ్రహం చేసి పాడవచ్చును.

"ప ని స ని పా మ మరిస"

ని . త్యా . న ం ద కరణ" అని పాడి స్వామినాథ సమగ్రహం చేసి పాడవచ్చును.

## శ్రీ ఘంటసాల సంగీత సంస్మరణ కళాపీఠం (మచిలీపట్టణం) వారి సంగీత సేవలు

" కురవి లలితకి (ఒంగోలు)....పట్రాయని సీతారామశాస్త్రి మెమోరియల్ మ్యూజిక్ అవార్డు -2000"

" గురువు అనే మాట వారి ఎడలనే సార్థకమైంది" అని జీవించి నంతకాలం భక్తిగా చెప్పుకున్న ఘంటసాల సంగీత గురువులు పట్రాయని సీతారామశాస్త్రి గారి పేరిట 1996వ సం॥ నుంచి కర్నాటక గాత్ర సంగీతంలో ప్రతిభావ్యుత్పత్తులు ప్రదర్శిస్తోన్న యువ సంగీత కళాకారులకి ఈ అవార్డు బహూకరిస్తూ వస్తున్న విషయం" గానకళ " చదువరులకి తెలిసిన విషయమే. ఈ వర్తమాన సంవత్సరంలో పై అవార్డుని కుమారి కురవిలలిత ( ఒంగోలు) గారికి బహూకరించడమైనది. ఈ అవార్డు కింద వేయిరూపాయల నగదు, ప్రశంసాఫలకం అందించడం జరిగింది. గతంలో ఈ అవార్డుని టి. స్వాతిశాస్త్రి (1995), వి. మధురిమ(1996),మోదువనాడి సుధాకర్ (1997) పంతుల రమ (1998) మరియు మల్లాది బ్రదర్స్ (1999)గార్లకు బహూకరించి వున్నాము. ఈ సంవత్సరం ఈ అవార్డుని సంస్థ గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి ఘంటసాల సావిత్రి (మద్రాస్) సమర్పించారని తెలియజేయడానికి ఆనందిస్తున్నాము.

### "జి.డి. ఫణికుమార్ కి.... ఘంటసాల విజయకుమార్ మెమోరియల్ పురస్కార్ -2000 (వాద్య సంగీతం)"

గాత్ర సంగీతంతో బాటు, వాద్య సంగీతంలో కూడా ప్రతిభ చూపిస్తోన్న యువ వాద్యసంగీత కళాకారుల్ని కూడా ప్రోత్సహించే సంకల్పంతో 1999 వ సం॥లో ఈ అవార్డుని ప్రవేశ పెట్టాము. ఘంటసాల పెద్దకుమారులైన ఘంటసాల విజయ కుమార్ (పియానోమాస్టర్) పేరిట నెలకొల్పిన ఈ అవార్డుని వర్తమాన సంవత్సరంలో,యువ వేణుగాన కళాకారుడు జి. ద్రోణేంద్ర ఫణికుమార్ (గూడూరు - కృష్ణాజిల్లా) కి బహూకరించడమైనది. ఈ అవార్డు కింద వేయిరూపాయల నగదు, అభినందన ఫలకం అందించడం జరిగింది. గతంలో ఈ అవార్డుని మోర్సింగ్ వాద్య కళాకారుడు ఘంటసాల సత్యసాయి (హైదరాబాద్)కి బహూకరించడం జరిగింది. ఈ సంవత్సరం ఈ అవార్డుని సంస్థ గౌరవాధ్యక్షురాలు శ్రీమతి ఘంటసాల సావిత్రి (మద్రాస్) సమర్పించారని తెలియజేయడానికి ఆనందిస్తున్నాము.

### "బండారు చిట్టిబాబు (శ్రీకాకుళం)కి ఘంటసాల - నాగయ్య అవార్డు (2000)"

" పాటపాడ్డంలో నాగయ్యగారే నాకు గురువు " అని సవినయంగా చెప్పుకున్నారు ఘంటసాల. వ్యాపార విలువలతో ముడిపడిన సినిమాపరిశ్రమ ఆదేశాన్ననుసరించి, అంతటి మహాగాయకుడికి కాలపరిణామంతో తాను నేపధ్య గాయకుడిగా పాడవలసిన స్థితికి ఘంటసాల ఎంతో కలత చెందారు. నాగయ్యగారు స్వయంగా నచ్చచెప్పి అంగీకరింపచేసి ఆశీర్వాదం అందించాకనే ఘంటసాల ఆయనకి గాత్రదానం చేశారు. మరుగుపడిపోతున్న ఈ ఆదర్శకర విలువలకి ఒక నివాళిగా ఈ అవార్డుని సంకల్పించడం జరిగింది. కమ్మని పాట స్వరూపాన్ని , జాలువారే మాధుర్యపు రహస్యాల్ని అందిపుచ్చుకున్న సంగీత దర్శకుడిగా ప్రఖ్యాతి పొందడమేగాక, పాటలు పాడాలని వుత్సాహపడే ఎందరో గాయనీగాయకులని తీర్చిదిద్ది, వారికి ఒక వేదిక కల్పించి , తన " సుకుమార్ ఆర్కెస్ట్రా " సంస్థ ద్వారా లలిత సంగీతకళకు ఎన్నదగిన సేవలందించిన శ్రీకాకుళం వాస్తవ్యులు శ్రీ బండారు చిట్టిబాబు గార్కి ఈ అవార్డు బహూకరింపజేయడం జరిగింది. వారి జన్మ స్థలంతో , వారు స్థాపించిన లలిత సంగీత పాఠశాలలో, శిష్యులు - అభిమానులు - ఆ బాల్యమిత్రుల సమక్షంలో ఈ అవార్డు బహూకరణ వేడుక జరగడం ప్రత్యేకించి విశేషం. ఈ అవార్డు కింద వారికి వేయి నూట పదహార్ల నగదు, సాంప్రదాయిక నూతన పట్టు వస్త్రాలు, అభినందన ఫలకం అందించబడ్డాయి.

### " ద్వారం లక్ష్మి (తిరుపతి) కి ఘంటసాల - రావు బాల సరస్వతీదేవి అవార్డు (2000)"

లలిత సంగీతం అనగానే తెలుగు శ్రోతకి స్ఫురించే పేర్లలో ప్రముఖంగా ధ్వనించేగాయని శ్రీమతి రావు బాల సరస్వతీ దేవి. ఆకాశవాణి

ద్వారా, గ్రామఫోన్ రికార్డుల ద్వారా ఆమె పాడిన పాటలు ఎప్పటికీ విన వేడుకయినవే. శ్రీఘంటసాలతో గళం కలిపి పాడిన పాటలు సంఖ్యాపరంగా తక్కువేఐనా అవి పస చెడని ప్రణయవేదపనసలే! అలరించిన వారి యుగళరాగమాధుర్యానికి ఒక స్పందనగా ఈ అవార్డుని సంకల్పించడం జరిగింది. కర్నాటక సంగీతంతో బాటు లలిత సంగీతగాయనిగా పేరు తెచ్చుకుని, గాత్ర సంగీత అధ్యాపకురాలిగా, పరిశోధకురాలిగా బహుముఖ ప్రతిభ చూపుతోన్న ఈతరం గాయని శ్రీమతి ద్వారం లక్ష్మి (తిరుపతి) గారికి ఈ అవార్డుబహూకరించడం జరిగింది. ఈ అవార్డు కింద వేయి నూట పదహార్లు నగదు. శాలువా, అభినందన ఫలకం అందించడం జరిగింది. "తిరుపతి ఘంటసాల గానకళాపీఠం" వ్యవస్థాపకులు శ్రీ కె.ఎస్ వీరరాఘవన్ బహుమతి ప్రదాతగా మా సంస్థ తరపున వ్యవహరించారు. గతంలో ఘంటసాల సమకాలీన గాయనీమణులైన పి. లీల, పి. భానుమతి, కె. స్వర్ణలతల పేరిట అవార్డులు బహూకరించిన సంగతి గానకళాపాఠకులకి తెలిసిన విషయమే.

ఎన్.వి.ఎస్.చలపతి. కరస్పాండెంట్

## సద్గురు శ్రీ భక్త జ్ఞానానందతీర్థ 93వ జయంతి

వాగ్గేయకార మహర్షి, గాయత్రి పంచాయతన పీఠాధిపతి సద్గురు శ్రీ భక్త జ్ఞానానంద తీర్థ ( శ్రీ ఓగిరాల వీరరాఘవశర్మ) 93వ జయంతి వేడుకలు ఇటీవల ముంబయిలో జ్ఞానానంద తీర్థమిషను కార్యాలయంలో నిరాడంబరంగా భక్తిపూర్వక వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా శ్రీవారి కీర్తనల గానం జరిగినది.

ముంబయిలోని షణ్ముఖానంద సంగీత కాలేజిలో భద్రపరచడాన్కి శ్రీభక్త జ్ఞానానంద తీర్థ చిత్రపటమును జ్ఞానానందతీర్థ మిషను తరపున శ్రీరామకృష్ణ బహూకరించారు. 17 - 5 -00న విశాఖపట్టణంలో రేడియోస్టేషనులో శ్రీవారి స్మత్యార్థం స్టేషను డైరక్టరుకి శ్రీవారి చిత్రపటమును శ్రీ రామకృష్ణ అందజేశారు. ఆంధ్ర యూనివర్సిటీ సంగీత విభాగంలో భద్రపరచడాన్కి శ్రీవారి చిత్రపటం, శ్రీవారి కీర్తనల గ్రంథం శ్రీ మద్దేవీ గాన సుధను శ్రీమతి గౌరి రాంమోహన్ గార్కి అందజేయడం జరిగినది.

## పోపూరి శ్రీనివాసశర్మ కచ్చేరీలు

18 - 7 -2000న చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో శ్రీ సరస్వతీ సంగీత విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ పోపూరి శ్రీనివాస శర్మ కచ్చేరి ఎంతో వీనుల విందుగ జరిగింది. గంటన్నరసేపు సాగిన ఈ కచేరిలో ముఖ్యాంశంగా 'హిందోళ' రాగాలాపన చేసి " సామజవరగమన " కృతిలో స్వరకల్పన చేసి ఆహుతులను అలరించారు. వీరికి మృదంగంపై శ్రీ పి. దుర్గాకుమార్ వైలెన్‌పై శ్రీరాజశేఖర్‌లు సహకరించారు. ఈకార్యక్రమాన్ని నిర్వహించిన " జ్యోతికల్చరల్ ఆర్గనైజేషన్" కళా సంస్థవారు. శ్రీనివాస శర్మను " సంగీత విశారద ' అను బిరుదుతో సత్కరించారు.

### మాస బహుళపంచమి

21వ తేది మాస బహుళపంచమి కార్యక్రమము విద్యాలయ ఆవరణలో ఎంతో ఘనంగా జరిగింది. ముందుగ తేజోమయి మరియు హరిణిలు శ్రీత్యాగరాజ అష్టోత్తరం చదువు తుండగ పూజ కార్యక్రమము జరిగింది. తరువాత విద్యాలయ ప్రిన్సిపాల్ పోపూరి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో పంచరత్న కీర్తనలు ఆలపించారు. ముఖ్య అతిధిగ విచ్చేసిన టి.కె.వి. రాఘవన్‌గారు మాట్లాడుతూ సినిమాలు, టి.విలువల్ల ప్రజలు ముఖ్యంగ చిన్న పిల్లలు సంస్కృతి, సాంప్రదాయలపట్ల చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తపరచారు. ఇప్పటికైన తమ పిల్లలు చెడుదారిన పడకుండ " సంగీత సాహిత్యాల " పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అందుకే "త్యాగరాజస్వామి" తదితరుల కీర్తనలు అర్థం చేసుకొని పాడటం వలన వీటనన్నింటిని సాధించగలమని సూచించారు. ఈకార్యక్రమములో కళా సంస్థలకు చెందిన బి. నరేందర్‌గౌడ్ , చంద్రముఖి చంద్రశేఖర్, శ్రీ పోపూరి శంకరశర్మ , శ్రీమతి కిరణ్మయి వి.లావణ్యకుమారి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమము చివర పోపూరి శ్రీనివాస శర్మ వీణ కచ్చేరి జరిగింది. దీనికి మృదంగంపై పి. దుర్గాకుమార్, ఘటంపై పి. విజయ్ కృష్ణ సహకరించారు.

28వ తేది గురువారం ఉదయం 10 గంటకు నూనల్లకుంటలోని శ్రీసీతారామ ఆంజనేయ సరస్వతీ దేవస్థానములో జరుగుతున్న " శ్రీరామకోటి మహోత్సవము లలోని సాంస్కృత కార్యక్రమంలో భాగంగ శ్రీ సరస్వతీ సంగీత విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీ పోపూరి శ్రీనివాస శర్మ గాత్ర కచ్చేరి పలువురి ప్రశంసలు పొందింది. నవరాగమాలిక వర్ణంతో కచేరి మొదలు మలయ మారుతీరాగాలాపన చేసి " మనసాయెటులోర్తువే" త్యాగరాజ స్వామివారి కీర్తన పాడి స్వరకల్పన లో కళ్యాని మరియు మోహనరాగములను మిళితం చేసి ప్రేక్షకులను ఆనందపరిచారు. వీరికి వైలెన్‌పై శ్రీ డి.శ్రీనివాస శాస్త్రి , మృదంగంపై శ్రీ. పి. దుర్గా కుమార్‌లు సహకరించారు. కార్యక్రమ నిర్వాహకులు శ్రీ .ఎ.వి యస్ శాస్త్రి కళాకారులను ఉచిత రీతిని సత్కరించారు.

## ద్వారం భావనారాయణరావు సంతాపసభ - ప్రభుత్వ సంగీత పాఠశాల మంథనిలో

ద్వారం భావనారాయణరావుగారు 24 - 7 -00 రోజున స్వర్గస్థులయినందున. ప్రభుత్వ సంగీత నృత్య విద్యాలయము మంథని ప్రిన్సిపాల్ జి.వి. సుబ్బరాయశర్మగారి ఆధ్వర్యాములో సాయంత్రం సంగీత పాఠశాలలో సంతాప సభ ఏర్పాటు చేసినారు. ఈ సంధర్భముగా ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ వీరు విజయ నగరం ప్రభుత్వ సంగీత నృత్యా కృళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేశారని. మరియు వీరి సంగీత నిర్వహణలో కళ్యాణ శాకుంతలము. పాంచజన్యము సంగీత రూపకాలు చేశారని . ఇది. పండితులను పామరుల బహుజనాదరణ పొందినదని అన్నారు. వీరు సంగీతానికి చేసిన సేవలను అధ్యాపకులు కూడా వేనోళ్ళ కొనియాడినారు. సమావేశ అనంతరము. సాయంత్రము వర్క్ సస్పెండ్ చేయడం జరిగింది.

సంతాప సూచకంగా 5 నిమిషాలు మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులను తమ సంతాపాన్ని తెలిపారు.

## సంగీత సద్గురువర్యుల ఆరాధనోత్సవములు

గాయకసార్వభౌమ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారి 49వ ఆరాధనోత్సవము, మరియు సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రుల వారి 82వ ఆరాధనోత్సవము, హైదరాబాద్, శృంగేరీ శంకరమఠంలో 2-7-2000 నుండి 6-7-2000 వరకు, వైభవంగా జరిగాయి.

రామకృష్ణయ్య పంతులుగారి శిష్యులు నేతి శ్రీరామశర్మగారి ఆధ్వర్యములో పంతులుగారి శిష్య ప్రశిష్యులు ఎందరో పాల్గొని ఉత్సవాలను విజయవంతంగావించారు. 2-7-2000 తేది పూజాదికముల అనంతరం అన్నవరపు రామస్వామిగారి నేతృత్వంలో త్యాగరాజ పంచరత్న కీర్తనల గోష్టిగానం జరిగింది. ఈకార్యక్రమంలో హైదరాబాద్ బ్రదర్సు మున్నగు విద్వాంసులు సుమారు 50 మంది వరకు పాల్గొన్నారు. అనంతరం 5 రోజులు కార్యక్రమాల్లో , ప్రముఖవిద్వాంసులు శ్రీ డి.వి.మోహనక్రిష్ణ శ్రీ డి.శ్రీనివాస్ (వీణ) అరుణ, పద్మ, నేతి సరళ, మున్నగువారి కచేరీలు రసవత్తరుగా జరిగాయి.నేతి శ్రీరామశర్మగారి శిష్యులు శ్రీమతులు టి. చంద్రభాను, చిద్రూపలక్ష్మి, నోరి లలిత, సరస్వతి, కె. స్వరాజ్యలక్ష్మి, నందిత, సౌమ్య, లలిత, సరిత, శిరీష, సత్య, శ్రీనివాస్, అపర్ణ , కామాక్షి, రవితేజ,శ్రీవిద్య, స్వేత, షేక్, శివ, రవిగణేశ్, గాయిత్రి, డా.రమ,కస్తూరి,నిర్మల, లీలావతి గణేశయ్య, రమాప్రభ, మున్నగు వారెందరో గానంచేశారు. ప్రేక్షకులు అధిక సంఖ్యలో విచ్చేసి తమ ఆనందాన్ని వెలిబుచ్చారు.

ఈ కార్యక్రమాలకు వయొలిన్ పై నేతి శ్రీరామశర్మ కొక్కొండ సుబ్రహ్మణ్యశర్మ బి.యస్.నారాయన్, సుబ్రహ్మణ్య సూరి, రమేష్‌పాయ్, కె.కామేశ్వరి, రమేష్, మృదంగంపై ,డి.వి.యస్. సాయిరాం,డి.యస్. ఆర్ మూర్తి వారణాసికాశీప్రసాద్. శ్యాంకుమార్, రాజగోపాలాచారి, శ్రీధరాచారి మున్నగువారు సహకరించారు.

ముఖ్య అతిధులుగా సర్వశ్రీ నూకల చిన సత్యనారాయణ, ఆకెళ్ల మల్లిఖార్జున శర్మ, పాలగుమ్మి విశ్వనాథం, కేతాలలితా మనోహర్ మున్నగువారు విచ్చేసి, తమ ఆశీస్సులనందజేశారు.

నేతి శ్రీరామశర్మగారి సంగీత కచేరీతో ఈ ఉత్సవకార్యక్రమం పరి సమాప్తమైనది. ముగింపు సభలో శర్మగారు ప్రసంగిస్తూ, ప్రతి సంవత్సరం, శ్రీ దక్షిణామూర్తి రామకృష్ణయ్య పంతులుగార్ల ఉత్సవాలు నిర్వహిస్తా మన్నారు. వీరిరువురు కర్ణాటక సంగీతాభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయ మన్నారు.

ఈ ఐదురోజుల కార్యక్రమ నిర్వహణకు సహకరించిన జొన్నలగడ్డ ఈశ్వరప్రసాద్ వందన సమర్పణ చేస్తూ గతనాల్గు సంవత్సరాలుగా శ్రీవారి శిష్యప్రశిష్యుల సహకారంలో ఉత్సవాలు జరుపుతున్నామని, మున్ముందుగూడా యిట్టి సహకార మందించి, కార్యక్రమాలు జయప్రదం చేస్తారని ఆశించారు.

## ఎం.వి. రంగాచార్యులు - వేణుగానం

30-7-2000న కాకినాడ గాంధీనగరులోని వేంకటేశ్వర ఆలయ కల్యాణ మండపంలో వైష్ణవ సంఘ సమావేశం జరిగిన సందర్భంగా శ్రీమాన్ ఎం.వి. రంగాచార్యుల వేణుగాన సభ రసవత్తరంగా సాగింది. వీరికి శ్రీమాన్ కె.వి. రాఘవాచార్యులు వయొలిన్ తోనూ, శ్రీ కె.ఎస్.ఆర్. పవన్‌కుమార్ మృదంగంతోనూ సహకరించి సభను రక్తి కట్టించారు.

అంతకు ముందు శ్రీమాన్ రంగాచార్యులు మాట్లాడుతూ భగవంతుడు నాదలోలుడని, నాదరూపుడని వివరిస్తూ, అట్టి భగవంతుని నాదోపాసన ద్వారానే సాక్షాత్కరింపజేసుకోవాలని సూచించారు. ఈవిషయంలో, స్థానిక శారదాదేవి ఆలయధర్మకర్త శ్రీకోనశ్రీనివాస రావు గత 45 రోజులుగా జరిపిన బ్రహ్మోత్సవాలలో కేవలం సంగీతకార్యక్రమాలే అన్ని రోజులలోనూ నిర్వహించి ఇతర ఆలయ నిర్వాహకులకు ఆదర్శ ప్రాయులైనారని కొనియాడారు.

## శ్రీత్యాగబ్రహ్మ జయంతి మహోత్సవం

సద్గురు శ్రీత్యాగబ్రహ్మ 233వ జయంత్యుత్సవం భీమవరంలో శ్రీ త్యాగరాజమందిరమువద్ద శ్రీ త్యాగరాజ జయంత్యుత్సవకమిటీ, గాంధీ,కస్తూరిబా సంగీత, నృత్యకళాశాలల సంయుక్త అధ్వర్యంలో అతి వైభవముగా జరిగినది.

శ్రీత్యాగరాజకీర్తనాసేవ ఉదయం గం.6-00 గం॥లనుండి సాయంత్రం గం.6-00వరకు నిరవధికముగా 12 గంటలు జరిగినది. స్థానిక కళాకారులు శ్రీత్యాగరాజ గళం నుంచి వెలువిన కృతులు, గుచ్ఛకృతులు, ప్రహ్లాదభక్త విజయము, నౌకాచరిత్రలలోని కృతులు, దివ్యనామకీర్తనలు, ఉత్సవసంప్రదాయకీర్తనలు గానముచేసిరి.వీణ, వేణువాద్యకారులు వారి వాద్యములపై శ్రీత్యాగబ్రహ్మకృతులు వాయించిరి.

ఉదయం గం.10-30 ని॥లకు స్థానిక విద్వాంసులైన మంచిరాజు సత్యనారాయణమూర్తిగారు జి. ఉమామహేశ్వరరావుగారు, కళాకారులు పివృళ్ళప్రసాద్ మానూరు వెంకటరమణసీత, దశికనాగపద్మిని, నూరి వెంకటలక్ష్మిదేవి, వేలూరి లక్ష్మి, వి.బాలాత్రిపుర సుందరి, పోదూరి జోగలక్ష్మిమడిపల్లె పుష్పలత , నోరి లక్ష్మి కనుమూరి సరోజిని, నార్లపాడి శశిధర్, చల్ల గుండ్ల బాల, రాయప్రోలుప్రశాంతి, కె. సత్యలక్ష్మి ప్రభృతులు పంచరత్న కీర్తనలు గానము చేసిరి. నిరవధికముగా 12 గంటలు జరిగిన ఈ కార్యక్రమములో స్థానిక పెద్దలు శ్రీ చుక్కన గంగరాజు, శ్రీ బొండాకృష్ణమూర్తి, శ్రీమతి తమ్మన సుమిత్ర మున్నగు పెద్దలు విచ్చేసిరి.

ఈ కార్యక్రమమునకు శ్రీవలవలరామారావు, శ్రీ చంద్రాభట్ల రమణ బాబు వాయులీనముతోను, శ్రీయల్లా మాణిక్యాలరావు, శ్రీ వెండ్యాల శ్రీనివాస్ మృదంగముతోను, శ్రీ ఎమ్.వెంకటేశ్వరరావు ఘటముతోను సహకరించిరి.

స్థానిక 'కళాస్రవంతి' అధ్యక్షులు బొండా నాగేశ్వరరావుగారి వితరణలో జరిగిన ఈ కార్యక్రమమునకు శ్రీనూలి రంగారామ్ స్వాగతం పలికిరి. ఉత్సవకమిటీ నిర్వాహకులు శ్రీ చెరుకువాడ రంగసాయి వందన సమర్పణ గావించిరి.

'శ్రీగణపతిని సేవింపరే' అనే గణపతి స్తోత్రముతో ప్రారంభమైన ఈ సేవ 'పవమానసుతుడు' అనే మంగళముతో ముగిసినది.

## "రాజమహేంద్రి సంగీత సభా పర్వంలో నూతనాధ్యాయం"

కళలకు కాణాచి, కళాకారులకు పుట్టినిల్లు అయిన రాజమహేంద్రిలో మరోనూతనసభ "రంజని" (యువకళాకారుల సంగీతసభ) ఆవిర్భవించింది వర్ధమాన యువ కళాకారులకు తగువిధంగా చేయూత నివ్వాలనే ఉద్దేశ్యం పూర్తిగా సంగీత కళాకారులచే స్థాపింపబడినది. ఈసభ యొక్క ఆవిష్కరణ సభ 30-7-2000న రాజమండ్రి , సీతంపేట శ్రీరామాలయంలో జరిగినది. ముఖ్య అతిధిగా ప్రముఖ మార్ధంగికులు మృదంగ విద్వన్మణి శ్రీ వి. కమాలాకరరావు గౌరవ అతిధిగా "నాదభగీరధి" శ్రీ కోటిపల్లి ప్రకాశరావు పాల్గొన్నారు. ఆశీర్వచనపూర్వక అభిభాషణం శ్రీరామాలయ ధర్మకర్త శ్రీ కొచ్చర్లకోట గోపాలం కావించారు. ముఖ్యఅతిధి శ్రీ కమలాకరరావు మాట్లాడుతూ ఈరోజులు ప్రస్తుతం సంగీతానికి గడ్డురోజులుగా ఉన్నాయని సంగీతాన్ని ఆర్ధికంగా, హార్ధికంగా ప్రోత్సహించేవారే కరువు అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సంగీత సభా నిర్వహణ ఈరోజుల్లో అసాధ్యంగా మారిందని అందునా యువకళాకారులను ప్రోత్సహించేసభలు కొద్దిగానే ఉన్నాయని అటువంటి సమయంలో వారి కొరకు ఈ సభ స్థాపించబడటం ఆనందంగా ఉందని అన్నారు. అలాగే పాల్గొనే కళాకారులు కూడా వర్ధిష్ణు కళాకారుల స్థాయినుండి సీనియర్ కళాకారుల స్థాయికి ఎదగడానికి ఇటువంటి సభలు ఉపయోగపడతాయని అదేసమయంలో నిర్వాహకులు కచేరీ విషయంలో క్వాలిటీ పెంపొందించుకోవాలని అన్నారు. గౌరవ అతిధి శ్రీకోటిపల్లి ప్రకాశరావు ప్రసంగిస్తూ మొదటలో నిర్వాహకులు తమ వద్దకు వచ్చి సభ స్థాపిస్తున్నామని చెప్పగానే తనకు ఎంతో ఆనందం కలిగిందని తనసలహాలు, సూచనలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు.ఈ రోజుల్లో ఏడాదికొకసారి జరిపే సంగీతసభానిర్వహణ , కష్టంగా ఉంటే, నెలవారీ సంగీతసభలతో పాటు వార్షికోత్సవాలు నిర్వహించే సభలపరిస్థితి ఇంకాకష్టమని అటువంటి పరిస్థితులలో వీరు ప్రతీ ఆదివారం నిర్వహస్తున్నామని చెప్పగానే తాను సందేహించానని కానీ గత 19వారాలుగా వీరు నిర్వహించిన తీరు చూసి తనకెంతో ఆనందం కల్గిందనిసభ పైకి రావాలని ఆశీర్వదించారు.

ఆశీర్వచనం కావించిన శ్రీ కొచ్చర్ల కోటగోపాలం ప్రసంగిస్తూ తమ దేవస్థానంలో ఎన్నో సంగీత కచేరీలు ఇదివరలో జరిగాయని నిధులకొరత కారణంగా ఈమధ్యకాలంలో జరపలేకపోయామని అట్టువంటి సమయంలో యువకళాకారులు తమ వద్దకు వచ్చి వేదికగా శ్రీరామాలయం ఉపయోగించుకుంటామని అడగగానే తనకు చాలా ఆనందం కల్గిందన్నారు. ఆలయ ధర్మకర్తగా వేదిక, మైకులు వారం వారం ఉచితంగానే ఇస్తామని చెప్పగానే సభికులు హర్షధ్వానాలు చేశారు. అనంతరం ఈ 19 వారాల బట్టీ పాల్గొన్న కళాకారులపేర్లు తెలియచేసారు. తరువాత 19 వారాల బట్టీ అడగగానే కాదనకుండా నామమాత్రపు పారితోషికం స్వీకరిస్తూ సభ నిలదొక్కుకోడానికి ఎనలేని సాయం చేస్తున్న వయొలిన్ విద్వాంసులు తాడేపల్లి గూడెం వాస్తవ్యులు భాగవతుల సీతాపతి రావు గార్కి శ్రీ వి. కమలాకరరావు, శ్రీ కోటిపల్లి ప్రకాశరావుచే సన్మానం జరుపబడింది. అనంతరం కార్యవర్గం ఏర్పాటు, కార్యవర్గ సభ్యులు పరిచయం జరిగింది.

గౌరవాధ్యక్షులు శ్రీ కె.యోగీష్ (మృదంగ విద్వాంసులు)
అధ్యక్షులు శ్రీ పి.వి.సాగర్ (మృదంగ విద్వాంసులు)
ఉపాధ్యక్షులు శ్రీకోటిపల్లి రమేష్(మృదంగ విద్వాంసులు)
కార్యదర్శులు శ్రీ బి.ఎమ్.రఘురామ్ (మృదంగ విద్వాంసులు)
శ్రీ ఎస్. మధుసూదనరావు (గాత్ర)కళాకారులు
కోశాధికారి శ్రీ జి. శ్రీనివాస్ (గాత్ర)కళాకారులు
సంయుక్తకార్యదర్శులు కుమారి ఎస్.వి.బి.లత (గాత్ర)కళాకారులు
ఈశ్వర్ కుమార్ (గాత్ర)కళాకారులు
సలహాదారు శ్రీ పున్నమరాజు మురళీకృష్ణ (మృదంగ కళాకారులు)

అనంతరం కాకినాడ వాస్తవ్యులు శ్రీ యు. శ్రీహరిప్రసాద్ గాత్రకచేరీ ఆద్యంతం రసభరితంగా సాగింది. వారు శ్రీ రంజని రాగంలో మారుబల్క కున్నావేమి. ప్రధానాంశంగా స్వాతి తిరునాళ్ రచన సారసాక్ష పరిపాలయమాం (పంతువరాళి గానం చేశారు. వీరు ఆకాశవాణి కళాకారులు. వీరికి వైలన్ పై శ్రీ భాగవతుల సీతాపతిరావు మృదంగంపై శ్రీ కోటిపల్లి రమేష్ ఘటంపై శ్రీ బి.ఎమ్ రఘురాం సహకరించారు.అనంతరం కార్యదర్శి శ్రీ ఎస్.మధుసూదన్ రావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. సభకు అనేక సంగీత సంస్థల వారు కూడా విచ్చేసి తమ ఆశీస్సులను అందించినారు. వారు శ్రీ ఎస్.హనుమంతరావు ( అధ్యక్షులు, త్యాగరాజ గానసభ బోడపాడు) , శ్రీ అమ్మనమంచి సతీష్ (త్యాగరాజ గానసభ సభ్యులు టి.పి గూడెం) శ్రీమతి జె.సరస్వతి (రాగసుధ,రాజమండ్రి)) శ్రీనిమ్మలపూడి వీర్రాజు (రామభక్త గానసభ రాజమండ్రి)) శ్రీ సాగి శ్రీరామచంద్రమూర్తి (బాలమురళీ జన్మదినోత్సవ సంగీతసభ రాజమండ్రి)) శ్రీమతి టి.ఎస్.ఎల్.దేవి(స్వరలయ రాజమండ్రి) శ్రీ కొండలరావు (సద్గురు సంగీతసభ (రాజమండ్రి)) ఇంకా ప్రముఖ మార్దంగికులు శ్రీ కె.కృష్ణప్రకాష్, శ్రీ కె. యోగేష్ మొదలైనవారు విచ్చేసినారు.

## 2000 జూలై నెలలో బృహన్ముంబయి మహానగరములో జరిగిన కర్ణాటక గాత్ర, వాద్య, నృత్య ప్రదర్శనములు.

7 శుక్రవారం

ఎన్.సి.పి.ఎ లో టి.ఎస్.అనంతరామన్ గాత్రం ఈ యనతాతగారు శ్రీ పాల్ఘాట్ అనంతరామ భాగవతార్ మైసూరు తిరువనంతపురం రాజాస్థాన గాయక విద్యాంసులు. ఈ యనతన 5వ ఏటనే సంగీత సాధన మొదలుపెట్టి శ్రీ అప్పుకుట్టిన్ వరార్, తిరుచిస్వామి నాధ అయ్యర్లవద్ద శిష్యరికం చేశారు.

27 గురువారం

గాద్రెజ్ డాన్సు అకాదమి ధియేటరులో వసంత హంకారే, రేష్మా శేఖర్ ల భరతనాట్యం

వసంత హంకారే నలంద నృత్య కళామహా విద్యాలయంలో శ్రీ బద్రినాధ్ కులకర్ణి, శ్రీమతి కనకరెలే, తంగమణి నాగరాజన్, శ్రీమతి జయలక్ష్మిల శిష్యులు.

రేష్మ 5వ సంవత్సరంలోనే నృత్యవిద్య ప్రారంభించి లతాసురేంద్ర, గురు కదిర్వేలు పిళ్లైలవద్ద శిష్యరికం చేసారు. సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ ద్వారా నేషనల్ స్కాలర్‌షిప్ సంపాదించారు.

గానకళ ప్రత్యేక విలేఖరి.
మునగాలరామారావు.

## రాగసుధ 13వ వార్షికోత్సవ సంగీత సభ

రాజమహేంద్రిలో రాగసుధ 13వ వార్షికోత్సవ సంగీత సభలో జూలై 10 నుండి 16 వరకు జరిగాయి. మొదటి రోజు మంగళకరం గా సభలు జరగడాన్కి మంగళ వాయిద్యనాదస్వర కచేరీతో ప్రారంభించడం అభినందించ దగ్గ విషయం. విశాఖ వాస్తవ్యులు శ్రీ గురువిల్లి అప్పన్న, శ్రీ.ఎస్. వెంకటరమణ , నాదస్వరయుగళంతో ప్రారంభించడం జరిగింది. వీరి కచేరిలో ప్రజాదరణ పొందిన మూడుకీర్తనల తరువాత కల్యాణి రాగంలో నిధిచాలా సుఖమా అన్న త్యాగరాజకీర్తన, వాయించారు. సుస్వరాలతో వాయిస్తే నాదస్వరం వినడం ఇంత సుఖమా అన్నట్లు వాయించారు. ప్రదానాంశంగా మధ్యమావతి రాగంలో 'పాలించు కామాక్షి'అనే కీర్తన వాయించారు. ఈ కీర్తనలు వాయిద్యంలో వీరి శైలి. మనో ధర్మం పండితుల మెప్పు పొందింది. వీరికి డోలుపై గురివిల్లి దుర్గారావుగారు ఎంతో చక్కగా వాయించారు. వీరి బాణి వీరి గురువు గారైన " కాళిముత్తు"గార్ని జ్ఞప్తికి తెచ్చే విధంగా వుందంటే అతిశయోక్తికాదు. నాద స్వరవాయిద్యం స్వరాలతో రసికుల, సంగీతజ్ఞుల మెప్పుపొందింది.

రెండవరోజు విశాఖ వాస్తవ్యురాలు శ్రీమతి సరస్వతి విద్యార్థి గాత్ర సంగీతకచేరి జరిగింది. వీరికి వయొలిన్ పై శ్రీమతి బి.వి. దుర్గా భవాని వయొలిన్ పైన శ్రీ కోటిపల్లి రమేష్ మృదంగంపైన సహకరించారు. "అభోగి " రాగంలో పురందరదాసర వారి కీర్తన ఉపప్రధానంశంగా వీరు గానం చేశారు. ప్రధానాంశంగా " శంకరాభరణరాగంలో త్యాగరాజకీర్తన" 'మనసుస్వాధీన మైన' చక్కగా గానం చేశారు. మంద్రస్థాయినుంచి తారస్థాయి షడ్జమం వరకు అవలీలగా రాగ ప్రస్తారం జేశారు.నెరవల్, స్వర కల్పన , చక్కని లయతో కూడి వుండడం వల్ల సంగీతజ్ఞుల మెప్పుపొందారు. వీరికి వయొలిన్‌పై దుర్గా భవాని చక్కని సహకారం అందించారు. వీరి శంకరాభరణం సభకుల మెప్పుపొందింది. మృదంగంపై సహకరించిన యువకళాకారుడు శ్రీ కోటిపల్లి రమేష్ చక్కని అవగాహనతో మృదంగ సహకారం అందించారు.

మూడవ రోజు శ్రీకోటిపల్లి ప్రకాశరావు గాత్ర సంగీత కచేరి మొదటి నుంచి చివర దాకా ఎంతో హృద్యమంగా జనరంజికంగా సాగింది. గౌరీ మనోహరి రాగంలో "గురులేక ఎటువంటి" అనేత్యాగరాజకీర్తన ఉపప్రధానాంశంగా గానం చేశారు. ప్రధానాంశంగా పంతువరాళి రాగంలో " సారసాక్షపరిపాలయ" అన్న కీర్తన పాడారు. ఇది స్వాతి తిరునాళ్ మహరాజు రచన. ఈ కచేరీకి ఈ కీర్తనమచ్చు తునకగా చెప్పుకోవచ్చు. స్వర ప్రస్తారంలో వారు చూపిన లయజ్ఞానం, నెరవల్ త్రిస్థాయిలో రాగాలాపన వారి అనుభవానికి చక్కని పరిణితిగా నిలిచాయి. వీరికి వయొలిన్ పైన పేరి శ్రీరామమూర్తి చక్కని సహకారం అందించారు. మృదంగంపై పాల్ఘాట్ టి.ఆర్.రాజామణి (ప్రఖ్యాత మృదంగ విద్వాంసులు పాల్ఘాట్ మణి అయ్యర్‌గారి కుమారులు, శిష్యులు కూడా) కంజిరా పైన శ్రీ పత్రి సతీష్‌కుమార్ చక్కని సహకారం అందించారు. "తని " వాయిద్యంలో వీరు ఇరువురు వాయించిన తీరు రసికులతో పాటు, సంగీతాభిమానుల మన్ననలు పొందగలిగింది.

నాల్గవరోజు మల్లాది సోదరులుగా పేరు గాంచిన శ్రీరాంప్రసాద్, రవికుమార్‌ల గాత్ర యుగళం హృద్యమంగా జరిగింది. వీరు ప్రఖ్యాత సంగీత విద్వాంసులు మల్లాది సూరి బాబుగారి కుమారులు. వీరు ఉవప్రధానాంశంగా సింహేంద్ర మధ్యమరాగంలో " నిన్నేనమ్మితినయ్యా" అనే మైసూర్ వాసుదేవాచార్య కీర్తన పాడారు. ప్రధానాంశంగా కాంభోజిరాగంలో త్యాగరాజకీర్తన ఎవరి మాట విన్నావో " అన్నకీర్తన పాడారు. రాగ ప్రస్తారాలు, నెరవల్, స్వరకల్పనలో వీరు చూపిన మనోధర్మం, రసికులను పరవశింపజేసింది. అన్నదమ్ములిద్దరు రాగ ఆలాపనలోగాని, స్వర ప్రస్తారంలోనగాని ఒకరికి ఒకరు పోటీపడి గానం చేసి కచేరి రక్తి కట్టించారు. వీరికి వయొలిన్ పై పేరి శ్రీరామమూర్తిగారు సహకరించారు. వీరి సింహేంద్రమధ్యమ రాగం, కాంభోజి రాగం ఆలాపనలు, కీర్తనలో చక్కని అనుకరణ కచేరి రక్తి కట్టడాన్కి దోహదపడ్డాయి.మృదంగంపై. పాల్ఘాట్ టి.ఆర్. రాజామణిగారు సహకరించారు. వీరి తని ఆవృతం కడురంజికంగా జరిగింది.

ఐదవరోజు ప్రఖ్యాత వయొలిన్ విద్వాంసులు పద్మశ్రీలాల్‌గుడి జి.జయరామన్ గారి కుమారుడు జి.జె.ఆర్ క్రిష్ణన్, కుమార్తె విజయలక్ష్మిగార్ల వయొలిన్ యగళ కచేరి ఆద్యంతం ఎంతో మాధుర్యంగా జరిగింది వయొలిన్ వాయిద్యంలో ఉద్దండులుగా చెప్పుకోదగ్గవారిలో లాల్‌గుడి జి.జయరామన్‌గారు ఒకరు వీరిది. లాల్ గుడి శైలి. రాగసుధ కచేరీలో ద్వారం వారి శైలి, పరూర్ ఎమ్.ఎస్ గోపాలకృష్ణన్ గారి శైలి ఇదివరలో విన్నారు. ఎవరి బాణీవారిదే అన్నీ జనరంజకమైన బాణిలే. ముఖ్యంగా వీరు భైరవి రాగాలాపన, ఆరాగంలో వాయించిన కీర్తన " బాలగోపాల" స్వరప్రస్తారాలు, తారస్థాయి షడ్జమంలో స్వరప్రస్తారాలు ప్రశంసనీయంగా వున్నాయి. ఇరువురు మంచి అవగాహనతో వాయించడం అనేది వారి కఠోర సాధన వల్లే సాధించ గలిగారు. మృదంగంపై సహకరించిన శ్రీ వి. కమలాకరరావు మృదంగవాయిద్యం విశిష్టతను వీరు మరోసారి రుజువు చేసుకున్నారు. వారు సతీష్ కుమార్ (కంజిరా సహకారం )తో కలిసి వాయించిన "తని" రసజ్ఞులమెప్పు పొందింది.

ఆరవరోజు శ్రీమతి అనూరాధా క్రిష్ణమూర్తి (చెన్నై) గాత్రకచేరి కడురమ్యంగా సాగింది. ఈమె ప్రఖ్యాతగాయకులు పాల్ఘాట్ కె.వి.నారాయణ స్వామిగారి కుమార్తె, శిష్యురాలు కూడా. ఈమె కచేరి

ఉపప్రధానాంశంగా రంజనిరాగంలో యోగ నరశింహన్ రచించిన "సధాపారంగనయనే" అనే కీర్తన గానం చేశారు. ఇందులో వారి రంజని రాగాలాపన, స్వరప్రస్తారాలు పలువురి మన్ననలు పొందాయి. ప్రధానాంశంగా కల్యాణి రాగంలో "నిధిచాలాసుఖమా" అనే కీర్తనగానం చేశారు. వీరు కల్యాణి రాగాలాపన మూడు స్థాయిలలో ఆలపించిన తీరు, " మమతాబంధనాయుత" దగ్గర చేసిన నెరవాల్, చూపించిన పనితనం పండితుల ప్రశంసలు పొందగలిగారు. వీరికి వయొలిన్ పైన శ్రీ అంపోలు మురళీ క్రిష్ణ మృదంగం పత్రి సతీష్ కుమార్‌గారు చక్కని సహకారం అందించి కచేరీరక్తి కట్టడాన్కి దోహదపడ్డారు. పత్రి సతీష్ కుమార్ గారి మృదంగం విన్యాసాలు కంజీరాపై సహకరించిన రమేష్ గారితో కలపి, వాయించిన " తని " ఆవృతం ఎంతో చక్కని స్ఫూర్తి నిచ్చాయి.

చివరిరోజు త్యాగరాజన్‌గారి గాత్ర సంగీత కచేరి జరిగింది. వీరికచేరి ఆద్యంతం చక్కని భావ,రాగ,స్ఫూర్తి తోనిండివుంది. వీరుపాడిన సొగసుగా మృదంగ తాళములు అనే శ్రీరంజనిరాగ త్యాగరాజ కీర్తన ఎంతో భావ గర్భితంగా పాడారు. తరువాత వాచస్పతి రాగంలో 'కంటజూడుమీ' అనే త్యాగరాజ కీర్తన, ఉపప్రధానాంశంగా పాడి రసికులను రంజింపజేశారు. వీరి రాగాలాపన కల్పిత స్వరప్రస్తారం బహుధా ప్రశంసించదగ్గ రీతిలో వున్నాయి. ప్రధానాంశంగా తోడి రాగంలో పాడిన త్యాగరాజకీర్తన ఈ కచేరీకి ఎంతో వన్నె తెచ్చింది. ఈ కీర్తన గానం చెయ్యడంలో వీరు తమ అను భవాన్నంతా రసికులకు విన్పించి ఆనందింప జేశారు. వారికి వయొలిన్ పైన శ్రీ ఎమ్.ఎస్.ఎన్.మూర్తి సహకరించి కచేరి రక్తి కట్టడాన్కి ఎంతో దోహదపడ్డారు. మృదంగంపై సహకరించిన ముళ్లపూడి శ్రీరామమూర్తిగారు చక్కని సహకారం అందించారు. వీరి " తని" చాలా సునిశిత బాణిలో వుండి రసజ్ఞులమెప్పు పొందింది. ఈ 7 రోజుల కచేరీలో రాజమండ్రి వాస్తవ్యులను, శ్రోతలను ఆహ్లాదపరిచాయి.

## స్వరలయ, రాజమండ్రి

" శ్రీగణపతి సంగీతోత్సవాలు సెప్టంబరు 1నుండి 5 వరకు 5రోజులు సంగీత సభలను నిర్వహించుచున్నది.

వాటి వివరాలు

1న రంజని, గాయత్రి గార్ల వాయులీన యుగళ కచేరి మృదంగం శ్రీపత్రి సతీష్‌కుమార్. 2న శ్రీ ఎస్.పి.రామ్ గాత్రం శ్రీ కె.యోగేష్ మృదంగం, శ్రీకె.రమేష్ కంజీర. 3న సంగీత సామ్రాట్‌శ్రీ ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ శ్రీద్వారం దుర్గా ప్రసాదరావు వయొలిన్, శ్రీవి. కమలాకరరావు మృదంగం. 4న శ్రీమతి సంగీతా శివకుమార్ గాత్రం, శ్రీ అంపోలుమురళీకృష్ణ వయెులిన్, శ్రీ మహాదేవులక్ష్మీనారాయణ రాజు మృదంగం.

5న శ్రీరాజకుమార్ భారతి - గాత్రం, శ్రీ ఎం.ఎస్.ఎన్.మూర్తి - వయొలిన్, శ్రీ పత్రి సతీష్ కుమార్ - మృదంగం, మరియు రాష్ట్రసంగీత పోటీలు 3-9-2000 ఆదివారం ఉదయం 8 గంటల నుండి కర్ణాటక సంగీతంలో వివిధ భాగములలో జూనియర్ సీనియర్లకు పోటీలు నిర్వహించబడును. వివరములు ఈవిధంగా

గాత్రం - వీణ - వయొలిన్ - మృదంగం - అన్నమాచార్య కీర్తనలు.
గాత్రం - వీణ - వయొలిన్‌లకు వర్ణం రెండు కాలములు రాగం - కృతి - స్వరం జూనియర్లకు సీనియర్లకు
మృదంగం - ఏదైనా ఒక తాళం
అన్నమాచార్య - కీర్తన
అన్నింటికి ప్రవేశ రుసుము గలదు. రూ. 50/-
అప్లికేషన్ ఫారము స్వంతంగా పంపవచ్చు.
పేరు - వయస్సు - సంగీతగురువు - జూనియర్ /సీనియర్ మొదలైన వాటితో ఫోటో అంటించి పంపగోర్తాము.
ఆరోజుకూడా అప్లికేషన్లు తీసుకోబడును.

వివరములకు "స్వరలయ " విక్రమహాలు వెనుక రాజమండ్రి - 4 ను సంప్రదించవచ్చు.

అధ్యక్షురాలు శ్రీమతి తంగిరాల సత్యలక్ష్మీ దేవి పై ప్రకటన గావించారు.

## శ్రీమతి వి.ఎన్.పద్మిని గాత్రం

కొన్ని కచ్చేరీల గురించి మిత్రులెవరోమనకి చెప్తారు. "మంచి కచ్చేరీ మిస్ అయ్యావోయ్" అని వీరెంత చెప్పినా సరే, మనమే వెళ్ళి విని ఉంటే తప్ప అర్థం కాదు. ఏం మిస్సయ్యామో ఎంత మిస్సయామో! శ్రీమతి పద్మిని వి.ఎన్ గాత్ర కచ్చేరీ గురించిఏమి వ్రాసినా. తక్కువే అవుతుంది.వ్రాయడం కంటే మరోసారి వినడం సులువు. త్యాగయ్య రచన అడిగి సుఖమెవ్వరు అనుభవించిరిరా? (మధ్యమావతి - చాపు) అదొక వినూత్నమైన మధ్యమావతి! ఓపల్లెలోని రామాలయంలో ప్రాతఃకాలం లాంటి ప్రశాంతత, భక్తి మిళితమైన అనుభూతి ఆ మధ్యమావతి. 'నీకేదయబుట్టే' అన్నచోట నెఱవు, స్వరకల్పన రసార్ద్రంగా భాసించాయి. " మాయమ్మయని పిలచితీ" (ఆహరి - ఆది -శ్యామశాస్త్రి) తరువాతి అంశం. విస్తారమైన మధ్యమావతి తరువాత ఆహిరి ! చాలా మంది చేయ(లే)ని పని అది !.

నాల్గురాగాల రాగం,తానం,పల్లవి. (అరియక్కుడి రామానుజయ్యం గారు స్వరపరచినది) ఆకాశ వీధిలో విహరిస్తూ గంగ,గోదావరి, కృష్ణ, కావేరి, నాల్గు ప్రవాహలని నదీ మూలం నుంచి సాగరసంగమం వరకూ చూచినట్లుంది. కుమారి ఎమ్.వి.గాయత్రి కుమారి వాయులీన్ సహకారం. శ్రీ వై.పి.ఎన్ మధుబాబు మృదంగసహకారం దీటుగా నీటుగా ఉన్నవి.

ఐ.ఎస్.ఆర్.ఓ లో ఆఫీసర్‌గా పని చేస్తూ ఉన్నా శ్రీమతి వి.ఎన్‌పద్మిని సంప్రదాయాన్ని, గురుపరంపరని ప్రశంసించి, కర్ణాటక సంగీతాన్ని వదలద్దనీ వీలైతే ఉద్యోగాన్నే వదిలి సంగీతానికి పూర్తిగా అంకితం కావాలని కోరినపుడు ఆ ప్రశంస లోతెంతో అవగతమైంది. ఇటువంటి దీక్ష, దక్షత గల యువ కళాకారుల గాత్రల్లో కర్ణాటక సంగీతానికి ఉజ్జ్వలమైన భవిత ఉందనీ , మనసంగీతం ఏమవుతుందోనని మనసులో ఆరాటం అనవసరం అనీ ప్రా॥ రామలింగశాస్త్రి గారన్నమాటలకు సభలో కరతాళధ్వనులే అంగీకార ముద్రలయి నాయి. కార్యక్రమనిర్వహణలో శ్రీ ఎమ్.ఎస్ శ్రీనివాస్(కార్యదర్శి -

వి.మూ.అ) శ్రీ శ్రీపాదవెంకన్న (సంయుక్త కార్యదర్శి) సభానిర్వహణలో పాలుపంచుకున్నారు.

డా॥పేరాల బాలమురళీకృష్ణ

## విశాఖపట్నంలో సంగీత నృత్యోత్సవం

స్థానిక విశాఖ మ్యూజిక్ అకాడమీ మరియు ఎ.వి.కల్చరల్ ఫోరమ్ సంయుక్త ఆధ్వర్యంలో సంగీత నృత్యోత్సవ కార్యక్రమాలు 13 -7-2000న ప్రారంభమయినవి.మూడు రోజుల ఈ కార్యక్రమాలలో మెదటిరోజు ప్రొఫెసర్ వి. తిరుపతయ్య (బోటనీ ప్రొఫెసర్ కాకతీయ యూనివర్సిటీ) గారి గాత్ర సంగీత సభ ఆ తరువాయి శ్రీవారి శిష్యులు శ్రీ ఎమ్.ఎన్ శ్రీరాం(సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, ఎ.యు.వాల్‌టేర్) గారి గాత్ర సంగీత సభ జరిగాయి.

ప్రొ వి. తిరుపతయ్యగారు శ్రీ పురాణం పురషోత్తమశాస్త్రి శిష్యులు. కరుణమేలరా (వరాళి), ఈ వసుధ నీ వంటి (శహన) అంశాలు చోటు చేసుకున్నాయి. వృత్తి ప్రవృత్తి వేర్వేరు అంశాలై యున్నా , శ్రద్ధతో అభ్యాసం చేసి తిరుపతయ్యగారు దీక్షతో చేసిన కచ్చేరీ వెనుక గల పట్టుదల, కళ పట్ల అభిమానం, ఆసక్తి పలువురి ప్రశంసలందుకుంది. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎ.యు.రిజిస్ట్రార్ శ్రీ జి.ఎమ్.నాయుడు కళాకారులను సత్కరించి తమ సందేశం వినిపించారు. శ్రీ తిరుపతయ్య గార్కి వేధుల కిరణ్ వయొలిన్ పైన, శ్రీ అర్.వి.ఎస్.ఎస్.కృష్ణ మృదంగంపైన సహకరించారు. ప్రముఖ రచయిత,సినీనటులు గొల్లపూడి మారుతీరావుగారు కళాకారులను అభినందించి సత్కరించారు.

శ్రీ ఎమ్.ఎన్.శ్రీరాం గాత్ర సంగీత సభకు శ్రీవేదుల శశికిరణ్ వయొలిన్ పైన, శ్రీ చక్రవర్తి మృదంగంపైన సహకరించారు. నీరజాక్షి కామాక్షి (హిందోళ -దీక్షితర్) నిన్నాడనేల (కన్నడ)మున్నగు అంశాలను మధురంగా గానంచేశారు. శ్రీవేదుల శశికిరణ్ వారిచే సహకారం రెండు కచ్చేరీలకు కూడా చాలా మృదువుగా హాయిగా ఉంది. అలాగే శ్రీకృష్ణన్ శ్రీ చక్రవర్తుల మృదంగ సహకారం రక్తి కట్టించినవి.

## గురుపూజా మహోత్సవం

విశాఖ కళాభారతి ఎసి ఆడిటోరియంలో 15-7-2000 న గురుపౌర్ణమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ మహాకామేశ్వరి సహిత నామ శ్రీలలితా పరాభట్టారికాపీఠం అధ్వర్యవాన శ్రీశ్రీయానంద నామ బ్రహ్మశ్రీ యద్దనపూడి అయ్యన్న పంతులుగారి సారధ్యంలో గురుపూజోత్సవం జరిగింది. ఈ సభకు కళాబంధు శ్రీ టి.సుబ్బిరామిరెడ్డి "విశిష్ట అతిధి ' గా విచ్చేశారు.

ఈ సందర్భంగా శ్రీమతి మండా సుధారాణి (విశాఖ) గాత్ర సంగీత సభ జరిగింది. శ్రీ ఇవటూరి విజమేశ్వరరావు వాయులీనం, శ్రీ వంకాయల వెంకటరమణమూర్తి మృదంగం పై సహకరించారు. గురుపూర్ణిమ సందర్భానికి 'శ్రీ' యుతశుభారంభంగా ఎందరో మహానుభావులు అందరికీ వందనములుఅన్న త్యాగరాజ స్వామి వారి పంచరత్న కృతితో కచ్చేరీ మొదలు పెట్టారు.( ముందుసంగీత సభ తరువాత సన్మానకార్యక్రమం జరిగాయి) గురుప్రాశస్త్యం తెలిపే కృతుల ఎంపిక ముచ్చట గొలిపింది, ఈ కార్యక్రమంలో గురులేక ఎటువంటి గుణికి (గౌరీమనోహరి)మున్నగు అంశాలు మధురంగా గానం చేశారు. శ్రీమతి సుధారాణి. రాముడు - నారదుడు - త్యాగరాజస్వామి - ఇలా ఒక గురుపరంపరాస్తుతి పరంగా జరిగిన ఈ గాత్ర సంగీత సభకు గురువు ఇవటూరి విజమేశ్వరరావు గారి వాయులీన సహకారం వంకాయల వెంకటరమణగారి మృదంగ సహకారం మరింత హృద్యంగా రంజకంగా తీర్చిదిద్దాయి.

## సతీష్ కాషియో కచేరి

1-8-2000 తేదీన రాష్ట్రమంత్రి శ్రీ వడ్డేశోభనాద్రీశ్వరరావు సన్మాన సందర్భంగా తిరువూరులో శ్రీ అమ్మనమంచి సతీష్ కాషియో కచేరీ చాలా రంజకంగా జరిగింది. శ్రీ వి. శివప్రసాద్, శ్రీఎన్ .ఎస్, కల్యాణరామన్ సహకారములు. సభవారు చి॥ సతీష్‌ను మంత్రిగారిచే ఘనంగా సన్మానించారు.

## "ఆంధ్రప్రదేశ్ సంగీత సభల సంఘం"

సంగీత సభల నిర్వాహకుల, సంగీత కళాకారుల సమస్యలు పరిష్కరించ ప్రయత్నించడాన్కి 1987సం॥లో ఆవిర్భవించిన యీ సంస్థ కార్యవర్గ సమావేశము 27-7-2000 న తిరుపతిలోని భీమాస్ డీలక్స్ హోటల్ కాన్ఫరెన్స్ హాలులో సంఘ అధ్యక్షులు శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి అధ్యక్షతన జరిగినది. సెక్రటరీ శ్రీకె.వి.యం.రావు సభికులకు ఆహ్వానం పలికారు. సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ ఎమ్.క్రిష్ణస్వామి, సంస్థ గౌరవాధ్యక్షులు శ్రీ రేపాక సుబ్బారావు, త్యాగరాజ ట్రస్టు తిరుపతి సెక్రటరీ శ్రీ కె.వి.రంగనాధన్ (రఘు)గారలు వేదికనలంకరించారు. సభ్యుల చర్చల అనంతరం ఈ క్రింది తీర్మానాలు ఆమోదించడమైనది.

తీర్మానములు : (1)కళాకారులు సంగీత సభలలోపాల్గొనుటకు, రైల్వే కన్సెషన్ పొందటానికి, ప్రభుత్వసంగీత, నృత్యకళాశాలల పాఠశాలల ప్రిన్సిపాల్స్ సంతకం చేస్తే చాలు అనుమతి లభించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని తీర్మానించడమైనది.

(2) ప్రసారభారతి బిల్లు వల్ల కళాకారులకు ఉపకారం కంటే అపకారం ఎక్కువ జరిగేలా వుండడం వల్ల ప్రసారభారతి బిల్లు అమలు చేయకూడదని సంబంధిత అమాత్యులను కేంద్ర ప్రభుత్వంలోని అధికారులను కోరాలని, ప్రస్తుతం జరుగుతున్న మాదిరిగానే జరగాలని తీర్మానించడమైనది.

(3)అర్హతగల సంగీత సభలకు ఆర్థిక సహాయం అందచేయ వలసిందిగా రాష్ట్రప్రభుత్వ సాంస్కృతిక విషయాల డైరెక్టరు గార్ని, తిరుమల తిరుపతి దేవస్థానం వారిని కోరాలని తీర్మానించడమైనది. అర్హతగల సంగీత సభలకు కళాకేంద్రాలు నిర్మించుకునేందుకు వీలుగా స్థలం కేటాయించాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

(4)రాష్ట్రంలో సంగీత సభలవారు అన్నమాచార్య ప్రాజెక్టువారిని కోరగానే వెంటనే అన్నమాచార్య ప్రాజెక్టులోని కళాకారులను సభలకు పంపే ఏర్పాటు చెయ్యవలసినదిగా అన్నమాచార్య ప్రాజెక్టు వారికి సూచనలు ఇవ్వవలసిందిగా తిరుమల తిరుపతి దేవస్థానం వారిని కోరుతూ తీర్మానించడమైనది.

(5) సామర్థ్యం గల యువకళాకారులను ప్రోత్సహించడం కోసం రాష్ట్రంలోని అన్ని సంగీత సభలు, తమ సభలలో యువకళాకారులకు

కచేరీలు ఏర్పాటుచేసి వారిని ప్రోత్సహించవలసిందిగా తీర్మానించడమైనది.

(6) రాష్ట్రంలో వున్న మిగిలిన సంగీత సభలవారు కూడా పై సంఘములో సభ్యులుగా చేరి ఈ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని తీర్మానించడమైనది.

(7) సభలతో సహకరించని కళాకారుల పేర్లను ప్రక్కకు పెట్టి సభలతో సహకరించే కళాకారులకు తగు ప్రోత్సాహమిచ్చుటకు తీర్మానించడమైనది.

ఈ సమావేశానికి కార్యవర్గ సభ్యులు సర్వశ్రీ రాయవరపు మృత్యుం జయరావు, వి.వి.బంగారయ్య,జోన్న్యల సూర్యనారాయణ, ఇ.వి.క్రిష్ణమాచార్యులు, భాగినారాయణశాస్త్రి, ఇ.వి.యస్.మూర్తి ,ఎ.నటరాజన్ మరియు ప్రత్యేక ఆహ్వానితులుగా కుమారి వి.వెంకటరాణి (ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్) ఎ.ఐ.ఆర్.తిరుపతి, శ్రీశబరి గిరీష్ (లెక్చరర్ ఎస్.వి.మ్యూజిక్ కాలేజి) విచ్చేసారు.

చివరలో సంస్థ సెక్రటరీ శ్రీ కె.వి.యం.రావు వందన సమర్పణలో ఈ సమావేశం ఏర్పాటు చేసిన ఉపాధ్యక్షులు శ్రీ ఎమ్.కృష్ణస్వామి ఆతిధ్యమిచ్చిన త్యాగరాజు ట్రస్ట్ సెక్రటరీ శ్రీ కె.వి.రంగనాధన్(రఘు) గారలకు ఈ సభ జయప్రదంగా నిర్వహించడానికి తోడ్పడిన మిగతా వారందరికి కృతజ్ఞతాభివందనలు సమర్పించారు.

ప్రతినిధులకు ఆతిధ్యం భీమాస్ డీలక్స్ హోటలు యాజమాన్యం (రఘుగారు) టి.టి.డి దేవస్థానంవారి, ఎస్.వి.గెస్టు హౌస్ బసలకు ఏర్పాటుచేసి ప్రతినిధులను ఆహ్లాదపరిచారు.

## ఫలవంతమవుతున్న తీర్మానాలు

సాంస్కృతిక వ్యవహారాల శాఖాధిపతి డా॥బోయనవెంకటేశ్వరరావు గారికి మా కార్యదర్శి శ్రీకె.వి.ఎం.రావు సంఘ తీర్మానాలను 10-7-2000న స్వయంగా ఉదయం 11-30 గంటలకు అందజేసారు.

ప్రభుత్వ సంగీత కళాశాలలు, పాఠశాలల్లో ఖాళీగావున్న, ఉద్యోగాలను భర్తీ చేయాలనే విజ్ఞాపనను పురస్కరించుకొని 1-8-2000న కొన్ని పోస్టులను రూ 5000/ కన్సాలిడెటెడ్ జీతం మీద 2 ఏళ్ల కంట్రాక్ట్ పద్ధతిని నియమించినట్లు రూఢిగా తెలసింది. మిగతా ఖాళీలుగూడా త్వరలో పూర్తికాగలవని ఆశిస్తున్నారు.

ఇందుకు సాంస్కృతిక శాఖ డైరక్టరు గారిని, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము. కొన్ని టెక్నికల్ కారణాల వలన కన్సాలిడేటెడ్ జీతం మీద వేయాలసి వచ్చిందని తెలియవచ్చింది.

## సేవాధురీణ శ్రీ కె.వి.రంగనాధన్ (రఘు)

నిరంతరం చిద్విలాసంతో, కలుపుగోలు తనంతో, నిగర్విగా మెలిగేబహుకొద్ది మందిలో తిరుపతికి చెందిన శ్రీకె.వి.రంగనాధన్ ప్రముఖులు తిరుపతిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ సంగీత సభల సంఘం సమావేశం దిగ్విజయంగా జరగడానికి మూలకారకులు శ్రీ ఎం.కృష్ణస్వామి అయితే అందుకు తగిన వనరులు, భోజనఫలహారాలు స్వయంగా పర్యవేక్షణ చేసిన శ్రీ రఘు అభినందనీయులు. వీరు శ్రీ త్యాగరాజ ట్రస్టుకార్యదర్శి. శ్రీకృష్ణస్వామి అధ్యక్షులు.

రఘుగారి తండ్రి శ్రీ కె.అర్.వెంకటచలం. పోదరులు శ్రీ కె.వి మోహన్ సుందరం వృత్తిరీత్యావీరు -బీమాస్ డీలక్సు హోటలు తిరుపతి - మేనేజింగు డైరక్టరు. భీమాస్ రెసిడెన్సీహోటలు డైరెక్టరు. వీరు



పుట్టినది 4-9-1954. హింద్ కుష్టునివారణ సంఘం, తిరుపతి అధ్యక్షులు వీరు. అన్నదాన సమాజం, తిరుపతి, శ్రీ అన్నపూర్ణ దేవిదేవాలయం, తిరుపతి శ్రీకల్యాణ వెంకటేశ్వర దేవాలయం, తిరుపతి, తిరుపతి బ్రాహ్మణ సమాజం -వీటన్నిటికి అధ్యక్షులుగా వున్నారు. ఉపాధ్యక్షులుగా ఉన్నవి. ఆదర్శ విద్యాలయ స్కూలు, భారతీయ విద్యా భవన్‌తిరుపతి కేంద్ర, నవజీవన్ బ్లయిండ్ రిలీఫ్ సెంటర్, తిరుపతి, జనరల్ సెక్రటరీ - శ్రీ త్యాగరాజ ట్రస్టు-తిరుపతి-రోటరీక్లబ్, తిరుపతి -సభ్యులు వీరు. మాజీ మునిసిపలు కౌన్సిలరు మాజీ టి.సి.టి-బ్యాంక్ డైరక్టరు. తిరుపతి టవున్ కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షలు, మాజీ ఏక్టింగ్ సెనేట్ మెంబరు-ఎస్.వి.యూనివర్శిటీ శ్రీకంచికామకోటి మఠం, తిరుమల, తిరుపతి ప్రతినిధి, శ్రీ శృంగేరీ శంకర మఠం, తిరుపతి, తిరుమల, ధర్మాధికారి. ఇన్ని సేవా సంస్థలతో,సాంస్కృతిక సేవా సంస్థలతో, ధార్మిక సంస్థలతో విద్యా సంస్థలతో సేవా ధర్మంతోకలసి పనిచేస్తున్న - బేషజం ఏకోశానలేని సాత్విక తత్వ మనీషి శ్రీ రంగనాధన్(రఘు) లాంటివారు, వూరికొక్కరున్న ఆ భూమి ధన్యత చెందుతుంది. నిరాండంబర సేవా తత్పరులు రఘుగారికి భగవానుడు సమస్త సన్మంగళములనొసగి - శతాధిక వత్సరాల మేరకు సేవానిరతి కొనసాగించుటకువలయు శక్తి సామర్థ్యములను ప్రసాదించుగాక.

మునుగంటి శ్రీరామమూర్తి

## శ్రీరామసమాజం (రి) 101 కాకినాడవారి 106 వ గణపతి మహోత్సవాలు

సెప్టెంబరు 1 నుండి 10వరకు కాకినాడ సూర్యకళా మందిరంలో సరస్వతీ గానసభ వారి సౌజన్యంతో జరుగును. రోజుకు రెండు కార్యక్రమాలు నేర్పాటు చేసారు. సీనియరు కచేరీలలో వి. ముకుందశర్మ, ఎం.సుధాకర్, ఎం.సుధారాణి,ఎన్. రామమూర్తి, పి.వి.ఎస్.ఎస్ శ్రీనివాసదావు, వి.జ్యోతి శ్రీదేవిగారలు హరికథలలో ధూళిపాళ శివరామకృష్ణశర్మ, కొమ్ము సుబ్రహ్మణ్య వరప్రసాద్, ఎం.వి.సింహాచలశాస్త్రి, కె. శారద, నేమానినాగలక్ష్మి పాల్గొంటున్నారు. మొదటి కచేరీలలో, వడలి ఫణి నారాయణ, సి.హెచ్-సూర్యకుమారి, ఐ.పద్మావతి, ఆర్.విశాలాక్షి, టి.కె.సరోజ, టి.కె.సుజాత (యుగళగానం) ఎం.రాధిక, ఎ.భాస్కరరాజ్యలక్ష్మిగారల గానం, శ్రీ బి.ఎస్.శర్మవేణువు, వారి రామదాసు కీర్తనలు, శ్రీమణికంఠాభక్తి సంగీత కళారంజని వారి 'సాయిసుధ' ఏర్పాటయాయి. 10-9-2000 ఉదయం 8-30 గంటలకు గాత్రసంగీతంలో 15 సంవత్సరాలలోపు జూనియర్లకు ఆదితాళ వర్ణం కాలాలు, రెండు కీర్తన, సీనియర్లకు 16-25 ఏళ్లమధ్యవారికి అటతాళ వర్ణం రెండు కాలాలు, కీర్తన, నెరవు,స్వరంలో ప్రదర్శనసీయాలి. ప్రవేశ రుసుం లేదు.

## అమ్మనమంచి వారి కచేరీలు

3-7-2000 నుండి 12-7-2000 వరకు గూడెంలో జగన్నాధస్వామి వారి ఉత్సవములు జయప్రదంగా జరిగాయి. సర్వశ్రీ అమ్మనమంచి బలరామశాస్త్రి గాత్ర కచేరీ శ్రీ ముదపాక బాలసుందరం, ఆంజనేయశాస్త్రి, శ్రీమతి నేమాని నాగలక్ష్మి శ్రీమతి విజయశ్రీగార్ల హరికథలు జయప్రదంగా జరిగాయి. శ్రీ బి.హెచ్. సీతాపతిరావు, పి. భాస్కరరావు, శ్రీ యస్. హనుమంతరావు, శ్రీ పి. సత్యనారాయణ మూర్తి సహకారములు.

19-7-2000 నుండి 21-7-2000 వరకు గోదావరిఖని, (కరీంనగర్ జిల్లా) శ్రీ సత్యసాయి మందిరంలో సనాతన భాగవత భక్త సమాజం వారి కార్యక్రమములు జయప్రదంగా జరిగాయి. ఇందు ఉదయం పూట కల్యాణములు, సాయంత్రం సర్వశ్రీ నిరాఘాటం శ్రీరామ కృష్ణశాస్త్రి, జంధ్యాల నాగేశ్వరరావు, మునుకుట్ల విశ్వనాధశాస్త్రిగార్ల ఉపన్యాసములు సర్వశ్రీ అమ్మనమంచి బలరామశాస్త్రి, తిమ్మరాజు కామేశ్వరరావు (వేణుగానం) అమ్మనమంచి సతీష్ కాషియో కచేరీలు శ్రీ పోతుకూచి వెంకటాచలశాస్త్రి, శ్రీ యన్.పాండురంగస్వామి, దుర్భా వెంకటశాస్త్రి, శ్రీ నోరి నారాయణమూర్తి గార్ల హరికథలు జరిగాయి. సర్వశ్రీ నిరాఘాటం శ్రీరామ కృష్ణశాస్త్రి, పాలపర్తి రామకృష్ణయ్య, ఆంజనేయశాస్త్రి, శ్రీ కె. కృష్ణమూర్తి, యస్. హనుమంతరావు, కె. నరసింహమూర్తి, ఎ. సతీష్, కె. నాగేశ్వరరావు, కె. సూర్యనారాయణ, సహకారములు

శ్రీ త్యాగరాజ గానసభ (ఉండి, ప.గో.జిల్లా)లో త్యాగరాజ ఆరాధనోత్సవములు వైభవంగా జరిగాయి. 26-7-2000 శ్రీ అమ్మనమంచి బలరామశాస్త్రి గాత్ర కచేరీ రక్తిగా జరిగింది. శ్రీ వీరా. శివప్రసాద్, శ్రీ కె. యోగీష్, శ్రీ కె. రమేష్ (కంజీరా) శ్రీ ఎ.సతీష్ ఘటం సహకారములు. 27-7-2000 శ్రీ అమ్మనమంచి సతీష్ కాషియో కచేరీ ఆద్యంతం చాలా రంజకంగా సాగింది. శ్రీ వీరా శివప్రసాద్, శ్రీ కె. రమేష్ సహకారములు.

ముందు కార్యక్రమముగా 26న శ్రీమతులు నూరి వెంకటలక్ష్మి, దరశ పద్మిని, వెంకట రమణ సీతగార్లు త్యాగరాజ కీర్తనలు గానం చేసారు. 27న శ్రీ అమ్మనమంచి సూర్యనారాయణ కచేరీ గంభీరంగా సాగింది.

## కృష్ణమోహన్ నూతన గృహప్రవేశం

ప్రసిద్ధ సంగీత విద్వాంసులు, లెక్చరర్ ప్రభుత్వ సంగీత కళాశాల, విజయవాడ శ్రీ మండా కృష్ణమోహన్, సుధ దంపతులు 13-8-2000న నూతన గృహప్రవేశం చేసారు. వారికి మా శుభాకాంక్షలు. డో.నెం. 48-11/8-2ఎ, ఓం నమశ్శివాయ అపార్టుమెంట్స్, టెంపుల్ స్ట్రీట్, కరెన్సీ నగర్, విజయవాడ - 8, వారికి శుభాకాంక్షలు.

## సంగీత విదుషి కుమార్తె వివాహం

డా॥ శ్రీమతి సి. సీతారామలక్ష్మి, డా॥ సి.ఎల్.ప్రభాకర్‌ల కనిష్ఠ పుత్రిక చి॥సౌ॥ అన్నపూర్ణ వివాహం చి॥ డి.శ్రీఅనంత్‌తో 20-8-2000న బెంగుళూరులో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వీణ, వేణు,వయొలిన్, సమ్మేళనం ఏర్పాటు చేసారు. వధూవరులకు శుభాశీస్సులు.

## సంగీత సభా కార్యకర్తల ఇంట వివాహం

సంగీత విద్వత్సభ (రి) కాకినాద, శ్రీరామ సమాజం (రి) కాకినాడ అధ్యక్షులు డా॥-ఎన్.ఎస్.ఆర్. శాస్త్రి, శ్రీమతి సరోజనీశాస్త్రిల ద్వితీయ కుమారుడు చి॥ మురళి వివాహం చి॥సౌ॥పద్మజతో (సంగీత ప్రవంతి, కాకినాడ అధ్యక్షురాలు డా॥ ఎస్. జగదీశ్వరి, డా॥ ఎస్.వెంకట ప్రసాద్‌ల కుమార్తె) 12-8-2000న అత్యంత వైభవోపేతంగా కాకినాడలోని లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌లో జరిగింది. విశేష సంఖ్యలో పురప్రముఖులు విచ్చేసి, వధూవరులను ఆశీర్వదించారు. గానకళ యాజమాన్యం వధూవరులను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు అందజేస్తున్నది.

## హరికథకుని కుమార్తె వివాహం

సుప్రసిద్ధ హరికథకులు బళ్ళ బసవలింగం గారి మనుమరాలు, శ్రీ బళ్ల బాలసుబ్రహ్మణ్య భాగవతారు జ్యేష్ఠకుమార్తె చి॥సౌ॥ అఖిలాండేశ్వరి వివాహం చి॥ వేణుగోపాల్‌తో 12-8-2000న కాకినాడలో జరిగింది. వారికి శుభాశీస్సులు.

## శ్రీమతి చావలి సూర్యకుమారి కచేరీ పరంపరలు

శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానమ్ ఆధ్వర్యంలో కాకినాడ సూర్యకళామందిరంలో శంకర జయంతి సందర్భంగా శ్రీమతి సి.హెచ్. సూర్యకుమారి (కాకినాడ) గాత్ర కచేరీ మనోహరంగా జరిగింది. శ్రీ రాఘవేంద్ర బృందావన్ సేవాసమితి వారి 329వ ఆరాధన మహోత్సవాలలో వారి స్వంత భవనంలో 16-8-2000న శ్రీమతి సి.హెచ్. సూర్యకుమారి గాత్ర సంగీత సభ రమణీయంగా చేసారు.

ఇటీవల వీరు ఆకాశవాణి, విశాఖకేంద్రంలో లలిత శాస్త్రీయ సంగీతంలో ఎన్నికయారు. వీరు సంగీత విద్వత్సభ (రి) కాకినాడ వారి మహిళా విభాగానికి సహాయ కార్యదర్శినిగా ఉన్నారు. శ్రీరామ సమాజ కార్యవర్గ సభ్యురాలు. సభల వారితో సహకరించే ఆదర్శ గాయనీమణి ఈమె.

## శ్రీమతి విజయలక్ష్మి నాట్య ప్రదర్శన

స్వర్ణభారతి కల్చరల్ అసోసియేషన్, కాకినాడ ఆధ్వర్యంలో స్థానిక సూర్యకళామందిరంలో 4-6-2000న శ్రీమతి విజయలక్ష్మి కూచిపూడి నాట్య ప్రదర్శన రసవత్తరంగా సాగి ప్రేక్షకులనలరించింది.

## కుమారి ఆర్.గీతకు రాగం,తానం,పల్లవి పోటీలో ప్రథమ బహుమతి

సౌత్ ఇండియన్ కల్చరల్ అసోసియేషన్, హైదరాబాదు నిర్వహించిన రాగం,తానం,పల్లవి, పోటీలలో కుమారి ఆర్.గీతకు ప్రథమ బహుమతి వచ్చింది. బహుమతి పురస్కారం సందర్భంగా 17-7-2000న హైదరాబాదు రవీంద్రభారతిలో ఆమె సంగీత కచేరీ కూడా ఏర్పాటు చేసారు. వీరి కచేరీలో "రామా ఇక నన్ను" శహన రాగంలో, పూర్వి

కల్యాణి రాగంలో "నిన్ను వినా" ఎంతో విస్తరించి ప్రతిభా సమన్వితంగా పాడారు. ఈమె గానం రసజ్ఞులగు శ్రోతల నెంతగానో అలరించింది. 1998లో ఈమె ఆకాశవాణి పోటీలలో అగ్రశ్రేణిగా నిలచి రేడియో ఆర్టిస్టు పరిగణన పొందారు. సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు ద్వారం సత్యనారాయణరావుగారి అనుంగు శిష్యురాలీమె. (ఇదివరలో అనేక పోటీలలో ఈమె బహుమతులు గెల్చుకున్నారు.)

## సద్గురు సంగీత సభ, రాజమండ్రి

ఆధ్వర్యంలో 29-7-2000న శ్రీమతి పి. సంధ్య (అవధానుల) గాత్ర కచేరీ జరిగింది. ప్రక్క వాద్యాలు శ్రీ బి.హెచ్. సీతాపతిరావు, తాడేపల్లిగూడెం వయొలిన్, శ్రీ యస్. హనుమంతరావు బోడపాడు మృదంగం. శ్రీమతి సంధ్య రాజమండ్రిలోని గవర్నమెంట్ మ్యూజిక్ కాలేజీలో గాత్రంలో డిప్లొమా చేసి కీ॥శే॥ వి.వి.యల్. నరసింహరావుగారి ప్రత్యేక శిక్షణలో కచేరీలు ప్రారంభించి తదుపరి విశాఖ వాస్తవ్యురాలు ప్రముఖ సంగీత విదుషి శ్రీమతి మండా సుధారాణి వద్ద తమగాత్రానికి మెరుగులు దిద్దుకొన్నారు. శ్రీమతి సంధ్య కచేరీలో రంజనిరాగ దుర్మార్గచరాధముల కీర్తనలో రాగం స్వరకల్పన రమ్యంగా చేసి శ్రోతలను ఆనందింపచేసినారు. మెయిన్ అయిటమ్‌గా బిలహరిరాగం, దొరకునా ఇటువంటి త్యాగరాజ కీర్తన కచేరీకి హైలెట్‌గా నిలచినది. సీతాపతిరావుగారి వయొలిన్ సహకారం హనుమంతరావుగారి మృదంగ సహకారంకచేరీ రక్తి కట్టడానికి మిక్కిలి దోహదంగా ఉన్నవి.

## బహుముఖ మేధావి శ్రీ ద్వారం భావనారాయణరావు గానలోలునిలో లీనమైపోయారు

ద్వారం వారి వంశంలో సంగీత కళానిధి డా॥ ద్వారం వెంకట స్వామి నాయుడుగారి సుపుత్రులై, లెక్చరరుగా, ప్రిన్సిపాలుగా, అనేకానేక విశ్వ విద్యాలయాలలో సలహా సంఘ సభ్యులుగా, పరీక్షాధికారిగా, గాత్రజ్ఞునిగా, వయొలిన్ వాదకునిగా, సద్గురువుగా, పరిపాలనా ధురీణులుగా, చిద్విలాసంతో కూడిన సరస సంభాషణా చతురులుగా ఉపకారిగా, సంచాలకులుగా, సృజనాత్మక కళారూపాలు మోర్చిన ధీశాలిగా, రచయితగా, ఉపన్యాసకునిగా, గ్రంధకర్తగా లెక్కకు మిన్నగా బిరుదులతో సన్మానింపబడిన నా చిరకాల మిత్రులు భావనారాయణరావుగారు మరిలేరు. తరిగిరాని సుదూర తీరాలకు తరలిపోయారని వినగానే దుఃఖం మాటను మింగేసింది.

నిన్న గాక మొన్న జూన్ 12వ తేదీన వారితో వారింట గడపిన మధురక్షణాలు స్మృతి పథంలో మెదులుతుండగానే అశనిపాతం లాంటి మాట వినబడింది. ఆరోజుకళాభారతిలో జరిగిన, ఇంద్రసభను తలపుకు తెచ్చే బ్రహ్మాండమైన సభ, వేంకటమఖి రచన "చతుర్దండి ప్రకాశిక" అనువాద గ్రంథ ఆవిష్కరణ - ఆ వెంటనే శ్రీ భావనారాయణ వరదమ్మ దంపతులకు జరిగిన అఖండ సన్మానం - ఇంకా కనుసన్నల్లో మెదలుతూనే ఉన్నవి. ఆరోజు భావనారాయణగారితో శ్రీమతి వరదమ్మగారితో, వారి కుమారులతో, కుమార్తె శ్రీమతి లక్ష్మితో, అల్లుడు శ్రీ ఎన్.వి.రమణతో నేనూ ఒక కుటుంబ సభ్యునిగా జత కలిసిన వేళ - "గానకళ" ఏ పరిస్థితిలోను ఆగిపోవడానికి వీలులేదు. మీరా అభిప్రాయాన్ని చెరిపేసుకోమని నన్ను గట్టిగా భావనారాయణగారు హెచ్చరించినపుడు నాకు వారిలో ఒక మిత్రుడు, ఆప్తుడు, సన్నిహితుడు దృగ్గోచరమయ్యారు. నిజానికి హెచ్చరిక నాలో కొంత మార్పును తెచ్చింది. అందరం సరదాగా కూర్చుని భోజనం చేస్తున్నప్పుడు వారు విసరిన ఛలోక్తులు నాకు బాగా జ్ఞాపకం ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ సంగీత అకాడమి సర్వ సభ్య సమావేశంలో ముగ్గరే సభ్యులుండే ఫైనాన్స్ కమిటీకి నా పేరు ప్రపోజు చేసిన వ్యక్తి శ్రీ భావనారాయణరావుగారు. వారి సహృదయత అటువంటిది. డా॥ బాల మురళీ అధ్యక్షులుగా శ్రీ కె.వి. సుబ్బారావు, శ్రీ వంశీ రామరాజు, నేను ఆ ప్రతిష్ఠాత్మక కమిటీ సభ్యులం.

విజయవాడలో ప్రిన్సిపాల్‌గా ఉన్నప్పుడు చక్కని సెమినార్ ఏర్పాటు చేసి నన్ను పిలిచారు. విజయనగరం సంగీత కళాశాల శత వార్షికోత్సవంలో శ్రీ దుర్గాప్రసాదరావు గారి నేతృత్వంలో నాకు ఆహ్వానమొచ్చేలా చూసారు.

పరీక్షలకు ఎగ్జామినరుగా వెళ్ళిన తరుణంలో అభ్యర్థులను హడలెత్తించకుండా, వారిని లాలించి, బుజ్జగించి ఎంతవరకు రాబట్టగలరో అంతా రాబట్టి సాధ్యమైనంతవరకు వారు ఉత్తీర్ణుల వడానికి దోహదం చేసేవారు. ఫలానా రాగంలో అదే కీర్తన వర్ణించలేదేమని ప్రశ్నించేవారు కాదు. ఏ కీర్తనలయితేనేం. అనేవారు. పరీక్షాధికారిగా మన ప్రతిభా పాటవాలను అభ్యర్థుల వద్ద ప్రదర్శించి, వేధించడం తగదనేవారు. అనేక విశేష, విశిష్ట లక్షణాలను సంతరించుకున్న మహామనీషి! మాననీయుడు శ్రీ ద్వారం భావనారాయణరావు మన మధ్య భౌతికంగా లేకపోయినా, వారి మధుర స్మృతులు మన మస్తిష్కంలో సతతం కదలాడుతూనే ఉంటాయ్! వారు తత్వక సద్గతులకు లోనై, తన సంగీత ప్రౌఢిమను, గానలోలుని ఆస్థానంలో ప్రదర్శిస్తూనే ఉంటారనటంలో అవంతైనా సందేహం లేదు.

మునుగంటి శ్రీరామమూర్తి

## సరస్వతీ గానసభ, కాకినాడ వారి 97వ దసరా సంగీత నృత్యోత్సవాలు

28-9-2000 నుండి 7-10-2000 వరకు 10 రోజులు జరుగును. ఇందు శ్రీమతులు లలిత, హరిప్రియ, హైదరాబాదు, శ్రీమతి నీలీ రామగోపాల్, బెంగుళూరు, తిరుచ్చి గణేశన్ మధుర, కుమారి రంజని గాయత్రి, శ్రీమతి విశాలాక్షి నిత్యానంద్, మద్రాసు గాత్రం, కుమారి లలిత - నందిని, మదరాసు వయొలిన్ యుగళం, శ్రీమతి రాజేశ్వరి పద్మనాభన్, మద్రాసు వీణ, శ్రీ ప్రపంచం రామచంద్రన్, మదరాసు వేణువు, 2 కూచిపూడి నృత్యములు జరుపుటకు ఏర్పాట్లు పూర్తి అయినవి.

సాలువారి సభ్యత్వం రూ. 50/-లు నిబంధనల ప్రకారం విజయదశమికి 30 రోజులు ముందుగా అనగా 7-9-2000 లోపున అందజేయ గోరదమైనది. కొమ్మిరెడ్డి శ్రీరామనరసింగరావు, ప్రెసిడెంట్, రేపాక సుబ్బారావు, శక్రటరీ మరియు ట్రెజరర్ ఈ ప్రకటన గావించారు.

## హిందోళ రాగము : ఆదితాళము

(శ్రీ కామేశ్వరీ పంచకములోని రెండవ సుమము)

రచన: డా॥ శ్రీపాద పినాకపాణి

పల్లవి:

| | | |
|---|---|---|
| మాగా సా నిసధా నిని సా; | నిగస-ధాని-సమ | గసా-ధనిసగగ ‖ |
| మ న సి . . జ . . కో.. | టి. . -లా. -. . | . వ -ణ్యాం.నా.. ‖ |
| మగమ-సగస-దమద-గమగ-మనిదని | సగనిసాని-దని | ,ద-మదామగస ‖ |
| మ. . -న. . -సే. . -రి. . -గి. . . | శ్రీ. . . . -వ. | . . -వ . మ్మ.. ‖ |

అనుపల్లవి:

| | | |
|---|---|---|
| సానిదమ-దసనిసదా-నిదమగమ | దమగస-నిదమగ | స/సానిదమదని ‖ |
| గా . న . -ర. . . జో-ల్లా. . . . | సి . . . . -వి . . . | శ్రీ . . . . . ‖ |
| సమగమ-సమగసాగ-నిగస దాని | సమగస-నిదనిస | , సనిదమగ-సగ ‖ |
| కా. . . -. . . మే. -శ్వ. . రి . | శ . రు. -ణా. . . | సా. గ. రి-. . ‖ |

ముక్తాయి స్వరం:

| | | |
|---|---|---|
| మమగస-నిధనిని-సమగస-నిసధని | సగ-సమ-గమదని | దమనిద-సనిదమ ‖ |
| గమగసా-నిదసనిదా-గమనిదని | సగగసనిద-నిస | సనిదమ-దనిసా ‖ |
| మగ-దమ-నిద-సని-గసాని-దమదని | సగమ-మగస-నిస | గ-నిగస-దానిస ‖ |
| మగసని-దనిసా-నిదమ-గమాగస | స/సానిదమ-గమ | గస-నిధాని సగ ‖ |

చరణం:


| | | |
|---|---|---|
| సా, సనిదమ-దమగస-గసధాని | సా, మగమా-ద | మదా-గమదదని ‖ |
| దే. వా. . . ద. . . యు.గ. | ము.దే. ర. -న | . . -మ్మ.తి.ని ‖ |

ఎత్తుగడ స్వరాలు:

| | | |
|---|---|---|
| 1. సా, నీ దా మా దా-సా, దా | మాగా సా-గా | ,మా-దా, నీ ‖ |
| 2. దాని-మదని-మమదదని-గమనిదని | సగమదని\సామ | గ-దమ-నిద-సనిగ ‖ |
| 3. మగసగమ-సగనిస-ధనిస-గస-మగ | మ-సమగమ-దనిస | మదనిస-గమదని ‖ |
| స-మగమనిద-మనిదని-మదనిస-గస | నిదని-సనిదమ-గ | మగస-మగమదని ‖ |
| 4. సా;;; సనిసదాని మదనిస | దా;; -నిని | దమగస-గమదని ‖ |
| సానిద-మదనిని-సానిదమ-మగస | మగ-దమ-నిద-సని | గసాని-దమదని ‖ |
| ససనిదా, మద-సనిదమా,-గమ | దదమా-నినిదమ | , సాని-దమదని ‖ |
| సమమగ-సనిద-నిససనిద-మదనిని | ససానిదమ-గమ | గస-మగామదని ‖ |




గుంటూరు కల్చరల్ అసోసియేషన్, జనరంజని మ్యూజిక్ అకాడమీల సంయుక్తాధ్వర్యంలో కచేరీ చేస్తున్న కుమారి ఆర్.వి. ఎన్. రాగమయూరి. సర్వశ్రీ ఎన్.సి.హెచ్. బుచ్చయాచార్యులు, ఎస్.కిరణ్‌కుమార్, ఎం.హరిబాబు సహకారములు



సద్గురు సంగీత సభ, రాజమండ్రిలో గానం చేస్తున్న శ్రీమతి పి. సంధ్య, శ్రీ బి.హెచ్. సీతాపతిరావు, శ్రీ ఎస్.హనుమంతరావు సహకారాలు.



సుసర్ల, పారుపల్లివారలు ఆరాధనోత్సవాలలో హైదరాబాదులోని శృంగేరీ శంకరమఠంలో గానం చేస్తున్న చంద్రభాను, శిరీష, రమాప్రభ, జాహ్నవి, సమీర గారలు.



సద్గురు సంగీత సభ, రాజమండ్రిలో గాత్ర కచేరీ చేస్తున్న కుమారి ములుకుట్ల రూప. శ్రీ యు. శ్రీహరిప్రసాద్, వయొలిన్ శ్రీ పి. విద్యాసాగర్ మృదంగం.



స్పిక్ మెకె ఆధ్వర్యంలో శ్రీరామకృష్ణ పబ్లిక్‌స్కూలులో
గానం చేస్తున్న శ్రీ ఒ.ఎస్. త్యాగరాజన్ - సహకారాలు
శ్రీ ఎన్.సి.మాధవ్, శ్రీ కె. యోగీష్.



హైదరాబాదులో వాగ్గేయకారోత్సవం సందర్భంగా
శ్రీనేతి శ్రీరామశర్మ పాలగుమ్మ పద్మరాజు గారిని,
మోహనకృష్ణ గారిని సత్కరిస్తున్న దృశ్యం.



రాగసుధ, రాజమండ్రివారి సంగీతోత్సవాల ప్రారంభ సంరంభంలో
వేదిక మీద సర్వశ్రీ బేతవోలు రామబ్రహ్మం (ముఖ్య అతిధి)
ఐ.బి. రైనా (గెస్టు ఆఫ్ ఆనర్) కె.వి.ఎం.రావు (అధ్యక్షులు,
రాగసుధ) వి. కమలాకరరావు (గౌరవాధ్యక్షులు - రాగసుధ)
కుమారి జె. కళ్యాణి ప్రార్ధన గావిస్తున్నారు.



రాగసుధ, రాజమండ్రి సంగీతోత్సవాలను జ్యోతి ప్రజ్వలనం
చేసి ప్రారంభిస్తున్న శ్రీ ఐ.బి. రైనా. మిగిలినవారు సర్వశ్రీ
కె.వి.ఎం.రావు, వి.కమలాకరరావు, బేతవోలు రామబ్రహ్మం
మరియు శ్రీమతి జె. సరస్వతి


Edited, Published & Owned by
**MUNUGANTI SRIRAMAMURTY,**
Rangaiahnaidu Street, Kakinada - 533 001
(PHONE : 0884 - 373616)
*Book Printed at*
**SRINIVASA OFFSET PRINTERS**
KAKINADA - 533 001. Ph : 373196, 368259

To Prof K. Ramanathan
New No - 35 old no - 18
4th Main Road
Raja Annamalaipuram
CHENNAI - 28
600028

# గానకళ


సంగీత మాసపత్రిక

సంపాదకులు : మునుగంటి శ్రీరామమూర్తి



సెప్టెంబరు 2000


సంవత్సర చందా రూ. 125/-



## శ్రీరామ సమాజం (రి) కాకినాడవారి 106వ గణపతి మహోత్సవాలు



శ్రీ మోదుమూడి సుధాకర్ గాత్ర కచేరీకి శ్రీ ఆర్.దినకర్, శ్రీ కె. సద్గురు చరణ్ - సహకారాలు



శ్రీ వి. ముకుందశర్మ గాత్ర కచేరీకి శ్రీ కె. కృష్ణమాచారి, శ్రీ వి.వి. రమణమూర్తి సహకారాలు.




శ్రీమతి ఎం. సుధారాణి గానానికి శ్రీ కె.వి. కృష్ణ, శ్రీ కె. కృష్ణ ప్రకాష్ సహకారాలు.



శ్రీ ఎన్. రామమూర్తి గాత్ర కచేరీకి శ్రీ యు. శ్రీహరి ప్రసాద్, శ్రీ కాపా శ్రీనివాసరావు సహకారాలు.



శ్రీ పి.వి.ఎస్.ఎస్. శ్రీనివాసరావు గానానికి శ్రీ కె.వి. రాఘవాచార్యులు, శ్రీ వారణాసి శ్రీనివాస్ సహకారాలు.



శ్రీమతి వి. జ్యోతి శ్రీదేవి గాత్రానికి శ్రీ అల్లంరాజు సోమేశ్వరరావు, శ్రీ నందివాడ మల్లికార్జునరావు సహకారాలు.

# గానకళ

శ్రీ సంగీత మాసపత్రిక


గౌరవ సంపాదకులు
డా॥ ఆవంత్స సోమసుందర్

సహాయ సంపాదకులు
శ్రీ ధర్మాల వెంకటేశ్వరరావు, ఎం.ఎ.,
శ్రీ మునుగంటి వెంకట్రావు, ఎం.ఏ.,
శ్రీ అకొండి శ్రీనివాస రాజారావు, బి.ఎస్.సి.,

అసోసియేట్ ఎడిటర్స్
సంగీత సామ్రాట్
శ్రీ ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ
శ్రీ సి.ఎన్.రంగస్వామి
(ఛార్టర్డ్ అకౌంటెంట్, విజయవాడ)



సంపుటి - 39 సెప్టెంబరు 2000 సంచిక - 4


## ఈ సంచికలో......


విజయోపేతంగా ముగిసిన శ్రీరామసమాజం, కాకినాడ వారి 106వ గణపతి మహోత్సవాలు - శారద

శ్రీమద్దేవీ గానసుధలోని శ్రీవిద్యా రహస్యములు - రామకృష్ణ

శ్రీ.జగన్నాధదాసులు - యతీంద్ర

అక్షరోపాయనం - డా॥ పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి

సందేహాలు - సమాధానాలు - డా॥ శ్రీపాద పినాకపాణి

శ్రీ కొమాండూరి శేషాద్రి అమెరికా పర్యటన - పుష్యమి

శ్రీ కామేశ్వరీ పంచకములోని 2వ కుసుమం - డా॥ శ్రీపాద పినాకపాణి

భారతీయ సంస్కృతి - సంగీతం - శ్రీ నేమాన వెంకటరమణ


ముఖచిత్రం

తిరుపతిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ సంగీత సభల సంఘం కార్యవర్గ సమావేశ సందర్భంగా తీసిన చిత్రం. ఇందు ప్రముఖ సంగీత సభల నిర్వాహకులున్నారు.


★ గానకళ సంవత్సర చందా రూ. 125/- ★

★ అమెరికాకు ఇంగ్లండుకు ఎయిర్ మెయిల్ 10 డాలర్లు ★



సంపాదక వర్గం :
డాక్టర్ శ్రీపాద పినాకపాణి
శ్రీ కొమాండూరి శేషాద్రి, ఎం.మ్యూజిక్
శ్రీ టి.కె.యల్. నరసింహాచార్యులు
శ్రీ పి.వి.ఎస్.శేషయ్యశాస్త్రి
శ్రీ బుర్రా సీతారామశాస్త్రి
శ్రీ. తాతపూడి వెంకట సుబ్బరాయశాస్త్రి
శ్రీ మండా కృష్ణమోహన్
శ్రీ కె.వి.బ్రహ్మానందం
శ్రీ కె. సత్యనారాయణరావు
శ్రీ పోరూరి లక్ష్మీ నరసింహారావు
శ్రీ వాసా గోపీనాధరావు
శ్రీ మైలవరపు శ్రీనివాసు
శ్రీ జి.వి. సుబ్బరాయశర్మ

సారధ్య సంఘం :
కళాప్రపూర్ణ డా॥ ఎస్.టి. జ్ఞానానందకవి
శ్రీ జోస్యుల సూర్యనారాయణ
శ్రీ రెబ్బాప్రగడ వెంకటరాజేశ్వరరావు, ఎం.ఏ.,బి.ఎల్.,
శ్రీ ధూళిపాళ శివరామకృష్ణశర్మ భాగవతార్
శ్రీ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం, ఎం.ఏ., (మ్యూజిక్)
శ్రీ ఎం.అచ్యుత రామయ్య
శ్రీ రేగిళ్ళ సుబ్బారావు
శ్రీ ఎన్.వి.రమణ
శ్రీ కె.వి.వి.ఎస్.ఎన్.మూర్తి
శ్రీమతి పిచ్చుక సీతామహలక్ష్మి
డా॥ శ్రీమతి టి. సూర్యకాంతం
శ్రీమతి ఆర్. సూర్యలక్ష్మి, M.A., Phil., (M.A. Music)

## విజయోపేతంగా ముగిసిన శ్రీరామ సమాజం, కాకినాడ వారి 106వ గణపతి ఉత్సవాలు

106 సంవత్సరాలుగా ఉచిత సంగీత పాఠశాలను, గణపతి ఉత్సవాలను నిర్వహిస్తోన్న ప్రాచీన సంగీత సంస్థను త్యాగరాజ పరంపరకు చెందిన (కాకినాడ కృష్ణయ్యర్ శిష్యులు) మునుగంటి వెంకట శ్రీరాములు పంతులు స్థాపించి, విలువైన వసతి కల్పించారు. వారి భార్య శ్రీమతి సుభద్రమ్మ నిర్వహణ సామర్థ్యం కోసం పశ్చిమ గోదావరి జిల్లా చెరుకువాడ భూమి 41/2 ఎకరాలు వ్రాసిచ్చారు. గాయక సమ్రాట్ మునుగంటి వెంకట్రావు పంతులు (కుమారుడు) ఈ సంస్థను సమాజపరం గావించారు. 106 సంవత్సరాల చరిత్రలో ఎందరో మహా విద్వాంసులిందు పాల్గొన్నారు. నేదునూరి, ఓలేటి, ముసునూరి, నరసింహం వంటి వారెందర్లో ప్రథమ కచేరీనిందు చేసారు.

ప్రాచీన సంగీత సంస్థ సరస్వతి గానసభ వారి సౌజన్యంతో జరుగుతున్న ఈ ఉత్సవాలలో ఈసారి సీనియరు కచేరీలలో వి. ముకుందశర్మ, ఎం. సుధాకర్, ఎన్. రామమూర్తి, పి.వి.ఎస్.ఎస్. శ్రీనివాసరావు, శ్రీమతులు ఎం. సుధారాణి, వి. జ్యోతి శ్రీదేవి పాల్గొని ప్రతిభా వంతంగా గానం చేసారు. హరికథలలో సర్వశ్రీ ధూళిపాళ శివరామ కృష్ణ, కొమ్ము సుబ్రహ్మణ్య వరప్రసాద్, ఎం.వి. సింహాచల శాస్త్రి శ్రీమతులు కె. శారద, నేమాని నాగలక్ష్మి ఎవరికి వారే తమదైన శైలిలో చక్కగా కథా గానం చేసి శ్రోతల నాకట్టుకున్నారు. ఈసారి ప్రత్యేకత ఏమిటంటే కథాగానానికి ఇదివరకటి కంటే ఎక్కువ స్పందన కనిపించింది.

మొదటి కార్యక్రమాలలో శ్రీమతులు సి.హెచ్. సూర్యకుమారి, ఐ. పద్మావతి, ఆర్. విశాలాక్షి (ప్రథమ పరిచయం విశాలాక్షి గారిది) ఎ. భాస్కర రాజ్యలక్ష్మి (వీరిదీ ప్రథమమే) కుమారీలు ఎం. రాధిక గాత్రం, టి.కె. సరోజ, టి.కె. సుజాతల యుగళగానం, సర్వశ్రీ బి.ఎస్.శర్మ (వేణువు) వడలి ఫణి నారాయణ, గాత్రం (ప్రథమ పరిచయం) సత్కళా వాహిని వారి భక్త రామదాస కీర్తనల గోష్ఠిగానం (శ్రీ ఇ.వి. కృష్ణమాచార్యులు నిర్వహణ) శ్రీ మణికంఠా భక్తి సంగీత కళారంజని వారి "సాయి సుధ" బృందగానం సంగీతం శ్రీమతి వి. జయలక్ష్మి నిర్వహణ సారథ్యం డా॥ వి. ఈశ్వరరావు.

ఈ కార్యక్రమాలలో వయొలిన్ సహకారం సర్వశ్రీ కె. కృష్ణమాచారి, ఎ. సోమేశ్వరరావు, కె.వి. రాఘవాచార్యులు, వి. శ్రీరామచంద్రమూర్తి యు. శ్రీహరిప్రసాద్, ఆర్. దినకర్, కె.వి. కృష్ణ, బూరా శేషగిరిరావు, మృదంగం సర్వశ్రీ కె. కృష్ణ ప్రకాష్, కె. సద్గురు చరణ్, వి. రమణమూర్తి, ఎన్. మల్లికార్జునరావు, వి. శ్రీనివాస్, పి.సత్య నారాయణ, క్రాప శ్రీనివాసరావు, డా॥ సి.హెచ్. శశికాంత్, కె.ఎస్.ఆర్. పవన్‌కుమార్, మల్లాది ఫణికుమార్, చి॥ రాయవరపు జయదేవ్ (మొదటిగా పరిచయం - ఈ చిరంజీవి శ్రీరామ సమాజం ట్రస్టీ రాయవరపు మృత్యుంజయరావుగారి మనుమడు, శ్రీ రాయవరపు సీతారామాంజనేయులు (ఆర్గనైజింగ్ సెక్రటరీ, శ్రీరామ సమాజం) కుమారుడు, గాత్రకచేరీ అరంగేట్రం చేసిన తల్లి శ్రీమతి రాయవరపు విశాలాక్షి గారికి మృదంగ సహకారంతో రంగ ప్రవేశం చేసాడు. చురుకైన చేయి, కచేరీకి చక్కని అనుసరణ, అవగాహన కలిగిన ఈ బాలుని తయారుచేసిన వారు శ్రీ పెదగంధం సత్యనారాయణ. శ్రీమతి రాయవరపు విశాలాక్షి. (శ్రీరామ సమాజం మహిళా విభాగం కార్యవర్గ సభ్యురాలు) సంగీత విద్వత్సభ మహిళా విభాగం కార్యదర్శిని) మొదటి గాత్ర కచేరీ - దానికి దీటుగా కుమారుని మృదంగం సాగాయి. శ్రీ కె.ఎస్.ఆర్. పవన్‌కుమార్, శ్రీ మల్లాది ఫణికుమార్ ఘటంపై శ్రీ బూరా శేషగిరిరావు కంజీరాపై సహకరించారు.

ఉత్సవాల సందర్భంగా జరిగిన సంగీత పోటీలకు సర్వశ్రీ అల్లంరాజు సోమేశ్వరరావు, కె.వి. రాఘవాచార్యులు, ఆకొండి శ్రీనివాసలాజారావు, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. గాత్రం జూనియర్ల విభాగంలో ప్రథమ : హెచ్. సిద్ధార్థ, ద్వితీయ : ఎస్. రాజ్యలక్ష్మి, తృతీయ: వి. త్రిపుర, ప్రత్యేక పి. నాగలక్ష్మి సబ్ జూనియర్స్‌లో ప్రథమ : కె. సింధూరి, ద్వితీయ : ఎ. హారిక, తృతీయ : వి. గాయత్రీ పూర్ణిమ.

ఆఖరిరోజున వయోవృద్ధులగు ముగ్గురు (ఆర్థిక సహాయం పొంద దగినవారు) శ్రీ గుదిమెళ్ళ వెంకట తాతాచార్యులు, శ్రీ తిరుపతి వెంకటేశ్వరరావు, శ్రీ పేరూరి సుబ్బారావులకు చెరొక రూ. 500/-లు చొప్పున అందజేయడమైనది. దీనికి ప్రత్యేక ఆర్థిక సహకారం అందించినవారు - డా॥ పాతూరి గోపాలకృష్ణ, లక్ష్మీదేవి గారలు, మరియు చిరంజీవి హెచ్. సిద్ధార్థ. వార్షిక విరాళాలు ఇచ్చినవారి ఆర్థిక సహకారం కూడా వీటిలో ఉన్నది.

మొదటి కార్యక్రమంలోని యువ కళాకారులలో ఎంపిక చేసినవారు శ్రీ వడలి ఫణినారాయణ, (గాత్రం) శ్రీ బి.ఎస్.శర్మ (వేణువు) కుమారి ఎం.రాధిక (విశాఖ) గాత్రం, కుమారీలు టి.కె. సరోజ, టి.కె. సుజాత (విజయవాడ) గాత్ర యుగళం. సంయుక్త కార్యదర్శి శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి వందన సమర్పణతో కార్యక్రమాలు విజయవంతంగా ముగిసాయి.

## వికలాంగ బాలికల పాఠశాలలో సంగీత నీరాజనం

కాకినాడలోని మహర్షి సాంబమూర్తి వికలాంగ పాఠశాలలో 27-8-2000న త్యాగరాజ సేవా సమితి వారి సంగీత నీరాజన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. పంచరత్న కీర్తన గానం శ్రీ కె.వి. రాఘవాచార్యులు చేసారు. బృందగానం జరిగిన అనంతరం వైయక్తికంగా సర్వశ్రీ ఆకెళ్ళ ప్రభాకరమూర్తి, యు. శ్రీహరిప్రసాద్, కె.వి. రాఘవాచార్యులు, బూరా శేషగిరిరావు, కె. శంకర్ సింగ్, శ్రీమతి ఎం. లలితా కృష్ణ కుమారీలు ఎం. విద్య, కె. శ్రీరంగనాయకి, కె. సంగీత లక్ష్మి, ఎన్. లలితా సుబ్బలక్ష్మి, ఎన్. బాలా త్రిపురసుందరి, పి. నాగలక్ష్మి, బి. నాగమణి, బి. వెంకటలక్ష్మి (వీరు ముగ్గురు వికలాంగ బాలికా పాఠశాల విద్యార్థినులు) శ్రీమతి పుష్పా రాంమోహన్‌రావు

గారి శిష్యురాండ్రు). ఇంకా పేరి సుబ్బారావుగారు (హైదరాబాదు) వయొలిన్ సోలో శ్రీ ఎం.వి. రంగాచార్యులు (వేణువు)తో పాల్గొన్నారు. వయొలిన్‌పై సర్వశ్రీ కె.వి. రాఘవాచార్యులు, పేరి సుబ్బారావు, యు. శ్రీహరిప్రసాద్, మృదంగంపై నందివాడ మల్లికార్జునరావు, పెదగంధం సత్యనారాయణ, వి. శ్రీనివాస్, ఎం. ఫణికుమార్, కంజీరపై శ్రీ బూరా శేషగిరిరావు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థినులు ఎంతో ఆసక్తితో కార్యక్రమాలు ఆలకించి సంతోషించారు. కార్యవర్గ సభ్యులు, పట్టణంలోని పెద్దలు పాల్గొన్న ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. పాఠశాల యాజమాన్యం చక్కని ఏర్పాటులు గావించారు.

## కాకినాడలోని శారదాదేవి ఆలయంలో వినాయక నవరాత్రులు

1-9-2000 నుండి 9-9-2000 వరకు జరిగాయి. ఇందు శ్రీ కాకరపర్తి వీరభద్రరావు (నాదస్వర కచేరీ, సత్కళావాహిని బృందగానం, నిర్వహణ శ్రీ ఇ.వి. కృష్ణమాచార్యులు) వాసవీ మహిళా మండలి వారి గాన లహరి, శ్రీమతి సి.హెచ్. సూర్య కుమారి, శ్రీమతి ఎం. లలితా కృష్ణ, కుమారి కె.ఎ.టి. వరలక్ష్మి, కుమారి సి.పి.సౌమ్య గాన కచేరీలు శ్రీ ఎం.వి.రంగాచార్యులు, వేణువు.: శ్రీమతులు నాళం చంద్రిక, శ్రీమతి డా॥ శేషుకుమారి గానం, సహకారాలు శ్రీ వి. శ్రీరామచంద్రమూర్తి, వి. శ్రీనివాస్, కె.ఎస్.ఆర్. పవన్‌కుమార్, ఎం. ఫణికుమార్, శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి, ఆధ్వర్యం వహించిన ఈ కార్యక్రమాలను ధర్మకర్త శ్రీ కోన శ్రీనివాసరావు శ్రద్ధాభక్తులతో నిర్వహిస్తున్నారు.

## వినాయకునికి సంగీత నీరాజనం

రామచంద్రపురం శ్రీ త్యాగరాజ సంగీత సభ నిర్వహణలో గణపతి నవరాత్ర సంగీతోత్సవాలు వీనుల విందుగా జరిగాయి.

సెప్టెంబరు 1న చిట్యాలకు చెందిన శ్రీ భువనగిరి శ్రీరామ చంద్రమూర్తిచే "గజేంద్రమోక్షం" హరికథ.

2వ రోజున శ్రీ తల్లాప్రగడ రామకృష్ణ శాస్త్రి (తాళ్ళపూడి)చే "సుందర కాండ" ప్రవచనం.

3వ రోజున శ్రీమతి కె.వి. లక్ష్మీదేవి (తాడేపల్లిగూడెం) గాత్రం.

4వ రోజున శ్రీమతి డి.వి.యస్. లక్ష్మి (రాజమండ్రి) వీణ

5వ రోజున శ్రీ ద్విభాష్యం నగేష్‌బాబు వీణ,

6వ రోజున శ్రీ టి.వి. సుబ్బరాయ శాస్త్రి వయొలిన్ సోలో.

7వ రోజున కుమారి కె.ఎ.టి. వరలక్ష్మి (కాకినాడ) గాత్రం.

8వ రోజున కుమారి బి. సృజన (కాకినాడ) గాత్రం

9వ రోజున శ్రీ దాసరి కాశీ విశ్వనాథం (కాశిపాడు)చే "అన్నమయ్య - పదసుధ" శ్రీ తమ్మా సత్యనారాయణ గారి వ్యాఖ్యానంతో గానం చేయబడింది.

ఈ కార్యక్రమాలకు వాయులీనంపై టి.వి. సుబ్బరాయ శాస్త్రి, కె.టి. సుబ్బరాయన్ మరియు మృదంగంపై కె. యోగీష్, యస్.హనుమంత రావు, కె. రమేష్, బి.యం. రఘురామ్, కె.యస్.ఆర్. పవన్ కుమార్, బులుసు రవికుమార్ సహకరించగా ఘటంపై యస్. హనుమంత రావు, బి. రవికుమార్ సహకరించారు.

లఘు సంగీత కార్యక్రమాల్లో కుమారి మనోజ్ఞ, ప్రత్యూష, కృష్ణవేణి, రూప, శారద, వాసుకి, శ్రీమతి ఆర్.జె. మణి, సుజాత, ఉష మరియు ప్రసాద్, శంకర్‌లు గాత్ర కచేరీలు చేసారు. శ్రీ యం. నరసింహం వేణువు, శ్రీ కె.టి. సుబ్బరాయన్ వయొలిన్ సోలో, కుమారి ఆర్. పూర్ణిమ భరతనాట్యం అలరించాయి.

## వైణికుడు నగేష్‌బాబుకు ఘన సన్మానం

ఈ ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు శ్రీ డా. సి. చిట్టిబాబు శిష్యుడు వైణికుడు ద్విభాష్యం నగేష్‌బాబుకు ఘన సన్మానం జరిగింది. మంగళ వాయిద్యాలతో ఊరేగింపు, వేదమంత్రాలు నేపథ్యంగా కళాభిమానుల సమక్షంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఆర్టోస్ డ్రింక్స్, అధినేత శ్రీ అడ్డూరి పద్మనాభరాజు నగేష్‌బాబును దుశ్శాలువతో సత్కరించి మెమెంటోను సన్మాన పత్రాన్ని అందజేసారు. అభిమానులు, శిష్యులు, మిత్రులు పుష్పమాలలు వేసారు. నేదునూరి వెంకటేశ్వరావు అధ్యక్షనత జరిగిన ఈ సభలో శ్రీ టి.వి. సుబ్బరాయశాస్త్రి, మృదంగ విద్వాన్ కె. యోగేష్, సరస్వతుల హనుమంతరావు, టి.వి.యస్. ప్రసాదరావు, పి.వి.యస్. రమణలు అభినందన సందేశాలిచ్చారు.

అనంతరం జరిగిన సంగీత సభలో నగేష్‌బాబు ప్రధానంగా 'కానడ' రాగాలాపన చేసి స్వాతి తిరునాళ్ కృతి 'మామవ సదాజననీ" అందులో విశేషమైన స్వర ప్రస్తారం చేసారు. కచేరీని వైవిధ్యంగా "జనగణమన' జాతీయ గీతంతో ముగించారు. కె. యోగీష్, యస్. హనుమంతరావు మృదంగం, ఘటంలపై చక్కటి టీమ్ వర్క్ చేసి సభను రక్తి కట్టించారు.

### నారాయణదాసోత్సవాలు, గుంటూరు

హరికథా పితామహ, హరిదాస జగద్గురువులు శ్రీ మదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారి 137వ జయంత్యుత్సవములు, గుంటూరు, బృందావన్ గార్డెన్స్‌లో శ్రీ కంచి కామకోటి పీఠ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణములో 28-8-2000 నుండి 30-8-2000 వరకు, అత్యంత జయప్రదముగా వైభవముగా, శ్రీ నారాయణదాస కథాగాన కళాపరిషత్ గుంటూరు, వారి ఆధ్వర్యములో నిర్వహింపబడినవి.

మొదటిరోజు పి.యస్. దత్తప్రసాద్‌గారి అధ్యక్షతన సభ ప్రారంభమైనది. శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేయగా, శ్రీ జి.వి.యల్.యన్. విద్యాసాగరశర్మ ప్రారంభోపన్యాసము చేసిన తదుపరి డా॥ ప్రసాదరాయ కులపతిగారు ఉపన్యసించిరి. అనంతరం శ్రీ నారాయణదాస విరచిత "సీతాకల్యాణం" హరికథను శ్రీమతి కె. శారద భాగవతారిణి అత్యంత మృదు మధురంగా గానము చేసిరి. రెండవ రోజు "శ్రీమద్రామాయణ కథాగాన సుధారసం" సంగీత

రూపకం శ్రీ త్యాగరాజస్వామి, శ్రీ నారాయణ దాసవర్యులు మొదలగు అనేక సుప్రసిద్ధ వాగ్గేయకారుల రచనలతో రూపొందించబడిన కార్యక్రమమును రూప కల్పన, వ్యాఖ్యానం, దర్శకత్వం, నేతి వెంకటప్పయ్య శర్మగారు, గుంటూరు జయప్రదముగా నిర్వహించి సమర్పించిరి. శ్రీమతి బి. ఇందిర కామేశ్వరరావు, కుమారి మైలవరపు రాధిక (విశాఖపట్నం) రసవత్తరంగా అత్యంత మధురంగా గానం చేసిరి.

మూడవ రోజు కర్రా ఈశ్వరరావుగారి అధ్యక్షుతన సభ ప్రారంభమైనది. ముఖ్య అతిథి డి. అప్పారావుగారు, జిల్లా న్యాయమూర్తి, జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరము శ్రీశ్రీశ్రీ శివకళ్యాణానంద భారతీ మహాస్వామి, శ్రీ శృంగేరి శ్రీ విరూపాక్ష శ్రీ పీఠము, గుంటూరు శుభాశీస్సులు అందించిరి. తరువాత బుర్రా శివరామ కృష్ణశర్మ భాగవతులు గారికి (విజయవాడ) సన్మానము అత్యంత వైభవముగా జరిగినది. అనంతరం శ్రీ వీరగంధం వెంకట సుబ్బారావు శ్రీ నారాయణదాస విరచిత గజేంద్రమోక్షం హరికథను రసవత్తరంగా గానం చేసిరి.

పై కార్యక్రమములకు శ్రీయుతులు పి. నందకుమార్, టి.వి.యస్. ప్రసాద్, ఆర్.వి. ప్రసాదరావు, అవ్వారి విశ్వనాథం, వాయులీనం మృదంగ సహకారం మనోరంజకంగా అందించిరి.

శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ పాలకవర్గము వారు, అన్ని విధముల సహకరించి, తోడ్పడి, కార్యక్రమములను జయప్రదము చేసిరి.

ఈ మూడు రోజుల కార్యక్రమములలో శ్రీ యం. సింహాచల శాస్త్రి భాగవతులు గుంటూరు, వందన సమర్పణ చేసిరి. పరిషత్ కార్యదర్శి శ్రీ టి. సింహాద్రిశాస్త్రి సభలను విజయవంతంగా నిర్వహించి, అన్ని ఏర్పాట్లను కట్టుదిట్టముగా చేసిరి. సభలకు ప్రేక్షకులు అధిక సంఖ్యలో విచ్చేసి తమ ఆనందాన్ని వెలిబుచ్చారు.

## భారతీ కళా విహార, గుడిలోవ

పై సంగీత కళాశాల ఆధ్వర్యంలో 'హరికథా పితామహులు' 'ఆట పాట మాటలమేటి' 'పుంభావ సరస్వతి 'సకల కళాసార్వభౌమ' 'పంచముఖీ పరమేశ్వర' శ్రీమత్ అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారి 136వ జయంతి ఉత్సవం 31వ తేదీన అతి వైభవంగా జరిగింది.

ఈ సందర్భంగా శ్రీ నారాయణదాసుగారి ప్రశిష్య పరంపరకు చెందినవారు శ్రీ వాజపేయాజుల సుబ్బయ్యగారి ప్రశిష్యులు, కళాపోషకులు దూసి గోపాలం భాగవతార్ గారికి సన్మానం జరిగింది. నాటి సభకు మహారాజశ్రీ ఎన్. త్రినాధ చౌదరిగారు అధ్యక్షత వహించి దీప ప్రజ్వలన చేసారు. ప్రార్థన తరువాత తమ తొలిపలుకులలో దాసుగారు కారణజన్ములని ఏకసంధాగ్రాహి, అని వాక్సుద్ధి గలవారని అనేక విశేషాలు తెలియజేసేరు. విద్యార్థి చి॥ డి. మదన్ దాసుగారిపై వ్యాసం చదువగా, శ్రీ వంకాయల నరసింహం దాసుగారిపై 'కరుణశ్రీ' కాశీ కృష్ణమాచార్యులు రచించిన పద్యాలు గానం చేసారు.

తరువాత ప్రముఖ హరికథకులు దూసి గోపాలం గారిని భారతీ కళావిహార తరపున అధ్యక్షులు సాంప్రదాయకంగా దుశ్శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు. చి॥ యం. శ్రీతేజ సన్మానపత్రం చదివేరు. యన్. వాక్పతిరాజుగారు పుష్పమాల వేసారు.

పిమ్మట గోపాలంగారు అతి రమ్యంగా శ్రీ దాసుగారి రచన యదార్ధ రామాయణంలో 'అహల్య శాపవిమోచనం' హరికథా గానం చేసారు. వీరికి శ్రీ టి. అంజనీ కిశోర్, శ్రీ మండపాక రవి వయొలిన్, మృదంగ సహకారాలు సమర్ధవంతంగా అందించేరు. సాంప్రదాయబద్ధ సంగీతంతో భక్తి రస ప్రధానంగా, రక్తివంతంగా కథాగానం చేసేరని శ్రోతలు ప్రశంసించారు.

అతిథులను చి॥ పి. శ్రీకాంతవర్మ ఆహ్వానించగా, చి॥ బి. నీలిమ వందన సమర్పణ చేసింది.

## సంగీతమూర్తుల ఉత్సవాలు

సెప్టెంబరు 2న వాగ్గేయకార రత్న హరినాగభూషణం (మచిలీపట్నం) (1884-1959) వారి ఉత్సవము చేసినారు. శ్రీ కొండపల్లి సత్యనారాయణ మూర్తి (వారి శిష్యులు) హరినాగభూషణంగారి గురించి వారు అంత్యదశలో రామానంద భారతి స్వామిగా సన్యసించిన విధానము త్యాగరాజ స్వామివారినే ఆదర్శముగా తీసుకుని పరమపదించిన విశేషములు సభికులకు చెప్పారు. అనంతరం శ్రీ నాగభూషణంగారి రచనలు కె.యస్.ఆర్. బాలకృష్ణ శాస్త్రి బృందం గానంచేసారు. "నిన్నే నమ్మియున్నవాడ" రాగం : బిలహరి రచన అత్యద్భుతంగా ఉంది. రాగం, కీర్తన, స్వరం శ్రోతలను చాలా ఆనందపరిచింది.

3న గాయక సార్వభౌమ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారి (1882-1951) ఉత్సవం జరిగింది. ముఖ్య అతిథి డా. నైషధం ప్రభాకరరావుగారు, శ్రీ రామకృష్ణయ్య పంతులుగారి యొక్క జీవిత విశేషాలు చెప్పారు. "నాద సుదార్ణవ" అన్నవరపు రామస్వామిగారు విజయవాడ నుంచి ప్రత్యేకముగా వచ్చి వారి గురువుల ఎడగల భక్తి శ్రద్ధలను నిరూపించుకొని, గురువుగారి అనేక విశేషములు శ్రోతలకు తెలిపారు. అనంతరం నేతి శ్రీరామశర్మగారు శ్రీమతి టి. చంద్రభాను గాత్ర కచేరీలు చేసారు. శ్రీమతి చంద్రభాను భైరవి రాగంలో "నన్ను బ్రోవ నీకింత తామసమ" రాగం కీర్తన, స్వరం, శ్రీ నేతి శ్రీరామ శర్మ గానం చేసిన షణ్ముక ప్రియ రాగం "సిద్ధి వినాయక' ' కీర్తన స్వరకల్పన శ్రోతలను ఆనందపరిచాయి.

4న పద్మశ్రీ డా. ద్వారం వెంకట స్వామినాయుడు వయొలిన్ 'విద్వాన్ మణి' గాంధర్వ కళాభూషణ ద్వారం నరసింగరావు నాయుడుగారి ఉత్సవం జరిగింది. ద్వారం నాయుడుగారు (1893-1964) ద్వారం నరసింగరావు నాయుడుగారు (1908-1960) (విజయనగరం) అన్నవరపు రామస్వామిగారు, కొండపల్లి సత్యనారాయణమూర్తి గారు శ్రీ కొణికి సత్యనారాయణరావు శ్రీ నాయుడు గారి గురించి శ్రోతలకు

తెల్పారు. అనంతరం శ్రీ నరసింగరావుగారి కుమార్తె శ్రీమతి పూసర్ల మనోరమ, కుమారుడు శ్రీ ద్వారం సత్యనారాయణరావు వయొలిన్ యుగళం జరిగింది. ఖరహరప్రియ రాగంలో "ప్రక్కల నిలబడి" త్యాగరాజ కీర్తన కచేరీలో ముఖ్యాంశంగా ప్రదర్శింపబడినది. కోలంక లక్ష్మణరావుగారి మృదంగం వంశానుగతంగా పేరు నిలిపింది.

చాలా అద్భుతంగా వాయులీనద్వయం కచేరి జరిగింది. సభానంతరం కార్యకర్త కె.యస్.ఆర్. బాలకృష్ణ శాస్త్రిగారు, శ్రీ నరసింగరావు నాయుడుగారి చిత్రపటములను వారి సంతతియైన శ్రీమతి మనోరమకు శ్రీ సత్యనారాయణరావులకు అన్నవరపు వారి ద్వారా బహూకరింప చేసారు. సంగీత మూర్తులను స్తుతించుచు సంగీత లోకానికి భిక్ష పెట్టిన సర్వశ్రీ తాడిగడప శేషయ్య, పాన్నూరు రామ సుబ్బయ్య, పిరాట్ల శంకరశాస్త్రి, ఓలేటి వెంకటేశ్వర్లు, మొదలగు మహా విద్వాంసుల ఉత్సవములు కూడా చేయగలనని సభాముఖంగా ప్రకటించారు. కళాకారులందరిని తగు విధంగా సన్మానించి వారికి కృతజ్ఞత చెప్పారు. సంగీతార్జనే సంగీతాన్ని పోషిస్తుందనీ, కుటుంబాలని పోషిస్తోందనీ, ఆ మహనీయుల సంస్మరణయే ముఖ్యమైన అధారమైనదనియు రామనామ స్మరణ ఎంతగొప్పదో గురుస్మరణ కూడా అంత గొప్పదని చెప్పారు.

గానకళ ప్రతినిధి వి. విజయలక్ష్మి

## హరికథా పితామహుని జయంత్యుత్సవ వేడుకలు

విజయవాడ, సత్యనారాయణపురం శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో 26-8-2000 నుండి 28-8-2000 వరకు 3 రోజులు శ్రీ ఆదిభట్ల నారాయణదాసవర్యుల 137వ జయంత్యుత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీవారి శిష్య ప్రశిష్యులు, అభిమానులు శ్రీ బుఱ్ఱా శివరామకృష్ణ భాగవతుల పర్యవేక్షణలో ఈ ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా నిర్వహించడం ముదావహం. 26న ఉదయం శ్రీ సీతారామ కళ్యాణ మండపం పక్కన శివాలయంలో ప్రతిష్ఠించబడిన శ్రీ ఆదిభట్ల నారాయణదాస వర్యుల విగ్రహానికి సాంప్రదాయ బద్ధంగా పూజాదికములు నిర్వహించి ఉత్సవ ప్రారంభం చేసారు. ముందుగా శ్రీమతి బెజ్జంకి నాగమణి భాగవతారిణి (తెనాలి) వారిచే భీష్మ విజయం అనే హరికథ శ్రావ్యంగా గానం చేయబడి శ్రోతల మన్ననలందుకుంది. అనంతరం శ్రీమతి కె. శారద భాగవతారిణి (ఏలూరు) వారిచే భక్త మీరాబాయి కథాగానం చేయబడి శ్రోతల కరతాళ ధ్వనులందుకుంది.

సాయంత్రం 5.00 గం.లకు కుమారి యాళ్ళబండి భువనేశ్వరి భాగవతారిణిచే సీతాకళ్యాణం హరికథ, అనంతరం శ్రీ పెండెం ధర్మారావు భాగవతులు (ముమ్మిడివరం) వారిచే భక్త ప్రహ్లాద హరికథ గానం చేయబడి శ్రోతల మెప్పు పొందాయి. గంభీరమైన నాదం, చక్కని సంగీతంతో భక్త ప్రహ్లాద కథాగానం ద్వారా ధర్మారావుగారు శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నారు.

27న ఉదయం శ్రీ బుఱ్ఱా భాస్కరశర్మ భాగవతులచే (రామకృష్ణా పురం) ధృవ చరిత్ర కథాగానం చేయబడింది. అనంతరం ప్రసిద్ధ హరికథకులు ఆకివీడుకు చెందిన శ్రీ కొమ్ము సుబ్రహ్మణ్య వరప్రసాద్ భాగవతులచే గానం చేయబడిన స్వీయరచన దత్తచరిత్ర శ్రోతలను ఆనందసాగరంలో ముంచి వేసింది. వీరు హరికథకులే కాక కవులు కూడా కావడం విశేసంగా చెప్పవచ్చు. భక్తి, హాస్య, సమతూకంగా సాగిన వీరి కథలో చక్కని సంగీతం కూడా చోటు చేసుకుని పండితులను సహితం రంజింపచేసింది.

సాయంత్రం శ్రీ ధూళిపాళ శివరామకృష్ణశర్మ (జంగమేశ్వరపురం) భాగవతుల రుక్మిణీ కళ్యాణం హరికథ కర్ణపేయంగా సాగి శ్రోతల మన్ననలందుకుంది. ఈ రుక్మిణీ కల్యాణం కథ శ్రీ నారాయణ దాసుగారిచే రచింపబడినది కావడం సముచితంగా ఉంది. అనంతరం కీర్తిశేషులు శ్రీ నేతి లక్ష్మీనారాయణ భాగవుతుల జయంతి సభ జరిగింది. ఈ సభకు శ్రీ కర్రా ఈశ్వరరావు అధ్యక్షత వహించగా, శ్రీ కర్లపాలెం చంద్రమౌళి, శ్రీ నిరాఘాటం రామకృష్ణశాస్త్రి, శ్రీ సిరిపురపు కోటేశ్వరరావు వక్తలుగా పాల్గొని శ్రీ లక్ష్మీనారాయణగారి సేవలను కొనియాడారు. సభా ప్రారంభంలో శ్రీ సింహాచలశాస్త్రి చక్కని ప్రార్థనా గీతాన్ని ఆలపించారు. అనంతరం, శ్రీమద్రామాయణ కథాగాన సుధారసం (సుప్రసిద్ధ వాగ్గేయకారుల రచనలతో రూపొందించబడినది) సంగీత రూపకం శ్రీ నేతి వెంకటప్పయ్య శర్మ (గుంటూరు) వారి వ్యాఖ్యానంతో ప్రముఖ సంగీత విదుషీమణి శ్రీమతి బి. ఇందిరా కామేశ్వరరావు (ఎ.ఐ.ఆర్. విశాఖ), వారి శిష్యురాలు కుమారి యం. రాధిక శ్రావ్యంగా గానం చేయగా, శ్రీ ఎలమందరాజు (తెనాలి) వాయులీనం, శ్రీ బి.వి.యస్. ప్రసాద్ (ఎ.ఐ.ఆర్. విజయవాడ) మృదంగ సహకారం అందించారు. శ్రీరామ జననం నుంచి శ్రీరామ పట్టాభిషేకం వరకు జరిగిన కథను వీరు ప్రసిద్ధ శ్లోకాలు, కీర్తనలతో శ్రావ్యంగా గానం చేసి శ్రోతల మన్ననలు పొందారు.

28న శ్రీవారి జయంతి కావడంవల్ల ముందుగా శ్రీవారి విగ్రహానికి పూజాదికాలు నిర్వహించి కార్యక్రమాన్ని కొనసాగించారు. శ్రీమతి పరాంకుశం సత్యవాణి (తెనాలి) భాగవతారిణి సుభద్రా పరిణయం కథాగానం శ్రోతల నలరించింది. అనంతరం శ్రీ మద్దెల విద్యాసాగర దత్తు (తెనాలి) భాగవతులచే గానం చేయబడిన భక్త నందనార్ హరికథ శ్రోతలను పరవశింపచేసింది.

సాయంత్రం శ్రీమతి జయంతి సావిత్రి (తిరుపతి) భాగవతారిణిచే గానం చేయబడిన శ్రీనారాయణదాస విరచిత పాదుకా పట్టాభిషేకం కథ శ్రోతల మన్ననలు పొందింది. అనంతరం శ్రీ నారాయణదాసుగారి జయంత్యుత్సవ సభ నిర్వహించబడింది. శ్రీ దొడ్డపాటి దుర్గేశ్వర ప్రసాద్, (ధర్మప్రచార పరిషత్ కార్యదర్శి) సభకు అధ్యక్షత వహించగా, శతావధాని శేఖర డా॥ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ (లెక్చరర్, యస్.ఎ.యస్. కాలేజి) గారు నారాయణదాసుగారి సంస్కృత

ప్రజ్ఞను పొందినట్లు అమ్మవార్ని విన్నవిస్తూ
తడవుసేయక అంకస్థలినిచ్చి ఆదరింపుమని
వేడుకొంటున్నారు. సహస్రారములో శివశక్త్యైక్య
రూపదర్శనము వలన సిద్ధించిన అర్హతతో
పీయూష ధారాధరత్వము నర్థించుచున్నారు.
సుధాసారాభి వర్షిణియైన శ్రీమాతను అమృతరస
పూర్ణస్తన్యము నిచ్చి బ్రోవుమని ప్రార్థించుటయే
గజముఖుని రీతి కరుణించమనుట
కల్పవల్లి అనుపద ప్రయోగమూలమున
సుధాసింధోర్మధ్యేసుర విటపి వాటీ పరివృతే అయిన
చిదానందలహరీ దర్శనము సూచితము.

శ్రీవారు ఋతంభరా ప్రజ్ఞాధురీణులే గాక జగన్మాతకు నిజభత్యులు కూడ. ఈ విషయమునే చరణంలో నిజదాసుడౌ రాఘవుని మన్నింపను అని స్పష్టముగా చెప్పారు. జగన్మాత యొక్క పీయూష పానము చేయుటకు తనకు గల మరియొక అర్హతను కూడా ఈ వాక్యములో చెబుతున్నారు.

దాసుడనిన చాలును కదా. నిజదాసుడనుటేల? ఇచటి ఈ నిజదాస పదము పరివృత్త్య సహిష్ణువు. అనగా మార్చుటకు వీలులేని పదము. శ్రీమద్భాగవతము నృసింహావిర్భావ ఘట్టములో సత్యం విధాతుం నిజభృత్య భాషితం అని ఒక శ్లోకంలో వ్యాస భగవానులు అంటారు. ఇందు సనక సనందనాదులు, బ్రహ్మ, నారదుడు, హిరణ్య కశిపుడు భగవానుని నిజభృత్యులు (నిజదాసులు) నిజభృత్యుడు అనగా భగవంతుని ప్రణాళికలో భాగము పంచుకొని తమ వంతు కర్తవ్యమును నెరవేర్చువాడు. జీవులందరును భగవంతుని ధామమునకు చెందినవారు. దారి తప్పి ఇటు అటు పరుగిడు చున్నారు. కారుణ్య మూర్తియైన జగన్మాత జీవులు తన ధామమునకు చేరుటకు నిరంతరము అవకాశములు ఇచ్చుచూ ఉండును. అట్టి సత్కార్యములో పాలు పంచుకొని నిష్కామముగా ప్రయత్నించు వారే భగవంతుని నిజదాసులు. అనగా మానవ ఉపాధి యొక్క సాఫల్యమును తాము సాధించి, తన్మార్గమును లోకమున కందించి, మానవకోటిని భగవదున్ముఖులుగ చేయు వారే నిజదాసులు.

సద్గురుశ్రీ భక్త జ్ఞానానంతతీర్థ జనన మరణ చక్రాధీనులై అటునిటు పరిభ్రమిస్తున్న సోదర మానవాళిని తమ కీర్తనల ద్వారా భగవద్ధామమునకు మరల్చు ప్రయత్నమొనర్చి జగన్మాత గాయత్రి దేవికి ప్రీతి పాత్రులైన నిజదాసులు. అందుకనే గజముఖుని రీతి నిజదాసుడౌ రాఘవుని మన్నింపను అని జగన్మాతను ప్రార్థిస్తున్నారు.

రామకృష్ణ పరమహంసల పరమహంస పరివ్రాజకునిగా జీవించిన శ్రీవారు కొన్ని కీర్తనలలో భగవంతుని ప్రార్థన చేయవలసినవిధం ఇలా అంటారు. శ్రీవారి నిజదాసత్వాన్ని ఈ క్రింది కీర్తనలు తెలుపుతాయి.

1. నీపై నామనసు నిల్ప నిజభక్తి నీయవే అంబ
2. భజింపలేదని మదిలో నన్ను త్యజింపకే నటరా జాంతరంగిణి
3. నీపదధ్యానము కలిగిన నాడే నిత్యానందముగా గడచునమ్మ
4. నేడే నిను సేవింపవలెగాని జననీ నిత్యముగా ఈ తనువు నిలువ నేర్తునే అంబ
5. మనసున నిన్నే గురిచేసి మరగియున్నాను రావే అంబ
6. పిన్నవానిగా నన్ను పిలచి బ్రోవవే అంబ
7. పార్వతీనిరపరాధినే గతి పారజూచి పరిపాలింతువౌశివసతి

జగన్మాత నిజదాసులై వేదాంత సారమును లోక కళ్యాణ కాంక్షతో సరళమైన భాషలో ఈ క్రింది కీర్తనలలో శ్రీవారు ఇలా అంటున్నారు.

1. వెట్టి నమ్మికతో వీ్రవీగుటే గాని తుద కొఱ్ఱగింజైనా వెంట గొంపోననగునే మనసా
2. విడచి సుఖింపవె మనసా దుర్విషయాదులపై తమకము
3. కులమేదైతేనేమి రాతన తొలి జన్మార్జితకర్మఫలజమును
4. ఎపుడైనా భిన్నమౌదాని కొరకు ఇంత మమత ఏటికే మనసా
5. ముందు వారలేమైరో మోహపాశ బద్ధులైన మాన
6. చేతకాసున్నపుడే దానధార్మములు చేసుకోరాదా మనసా చికాకు పడకనీ
7. సార హృదయులై కడతేరుట కేనాటికైనా జితసంసారులు కావలెరా సనాతన ధర్మయుత సత్కర్మఫల
8. తనువే ధర్మార్థ కామమోక్షములార్జింప తగు సాధనము.
9. వదలి పోయే నాడు నీవెంటతోడై వచ్చు వారెవ్వరున్నారే ఓ మనసా ఈ తనువ

శ్రీవారు తమ జీవితం అంతా తమకు జగన్మాతపై నిశ్చల భక్తిని ప్రసాదించమని, జన్మ రాహిత్యము ప్రసాదించమని ప్రార్థించారు. మరి ఏ ఇతర కోర్కెలు వారికి లేవు. మానవాళి అంతా సుఖశాంతులతో సంతోషంగా జీవించాలని ప్రపంచ శాంతి, లోక కళ్యాణమునకై శ్రీవారు నిత్యం జగన్మాతను ప్రార్థించేవారు. తమ భావాలను కీర్తనలలో ప్రకటించేవారు. శ్రీవారుజగన్మాత నిజదాసులు అనడానికి పై కీర్తనలు కూడ ఒక ఉదాహరణ. శ్రీవారు ఆ జన్మశ్రీచక్రోపాసకులు. చరమే జన్మని శ్రీవిద్య అని శాస్త్ర వాక్యం. అందుకనే శ్రీమాత ఈ శ్రీచక్రోపాసకుని జరామరణములనుండి తప్పించి నిజదాసునిగా స్వీకరించినది.

తనువే ధర్మార్థ కామమోహ లార్జింపతగు సాధనము అనే ఘనరాగ కీర్తన చరణంలో అంతర్ముఖ సమారాధ్యా బహిసువర్ణభా అనే లలితా నామమును ఇలా వ్యాఖ్యానిస్తున్నారు. నాదయోగి జిజ్ఞాస కలిగి ప్రజ్ఞాన వరగురు ప్రముఖ వికాసుని ప్రేమ గొలిచి౹ సుజ్ఞాన సులక్షణ శిక్షితుడై తావాదతర్కముల మానిమౌనియై నాదుఖండ విభూతి

నాత్మగాని రాఘవ సన్నుత చిదానంత చిద్రూపము చెందు ॥తనువే॥ వాదోనావలంబ్యః అను నారదభక్తి సూత్రాన్ని శ్రీవారు పైవిధంగా వ్యాఖ్యానించారు.

శ్రీమద్భాగవతము మానవాళికి అనుగ్రహించిన నవవిధ భక్తి మార్గము లకు శ్రీవారి శ్రీమద్దేవీ గానసుధ లక్ష్య గ్రంధము. శ్రీవారి అంతరంగ సమర్పనమునకు ఆకృతులు ఈ కీర్తనలు.

దేవీ భాగవతం అమ్మవారి లీలలను శ్లోక, పద్య రూపంలో వివరిస్తే శ్రీమద్దేవీ గానసుధలో శ్రీవారు అమ్మవారి లీలలను కీర్తన రూపంలో గానం చేశారు.

దేవీ భాగవం యొక్క మరియొక రూపం శ్రీమద్దేవీ గానసుధ. గాయత్రీ తత్వప్రచారమును ఉపకరణముగ గొని ఏ తత్కార్యమున సిద్ధిని పొందిన రిక్తులు, పరాభక్తులు, పరివస్యాసక్తులు శ్రీవారు.

భాగవతం, భక్తుడు, భగవంతుడు అభేదము అని శాస్త్రవాక్యం. అట్లే శ్రీమద్దేవీ గానసుధ, సద్గురు శ్రీభక్త జ్ఞానానంత తీర్థ, గాయత్రిమాత అభేధములు.

ఇదే విషయమును మద్రాసులో కంచి పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి దేవీ గానసుధ 2వ భాగం ఆవిష్కరణ సభ అధ్యక్షపీఠం నుండి మాట్లాడుతూ ప్రణవ ప్రియ నూతన రాగాలు శ్రీవారి కృతి పదారవిందములను ఉద్దేశించి ప్రణవమే గాయత్రి, గాయత్రియే రాఘవుడు అని అనడం వీరి బ్రహ్మజ్ఞతను గూర్చి వేరుగా చెప్పనవసరం లేదు. శ్రీవారి పేరు ఓగిరాలలోని ఓంకారమును, ప్రణవమును సూచిస్తున్నది. శ్రీవారి నోట జగన్మాత పలికించిన తొలి కీర్తన కావవే కమలాక్షి అంబ, రెండవ కీర్తన శ్రీ గాయత్రి, దేవీగానసుధ గ్రంధంలో శ్రీ గాయత్రి కీర్తన మొదట, తర్వాత కావవే కమలాక్షి కీర్తన కనపడడానికి వేదానుసారియైన కారణమున్నది.

శ్రీ విద్యా మహామంత్రంలో మొదట అక్షరంకు చివరి లక్షరం శ్రీ. శ్రీ విద్యా స్వరూపమైన లలితా సహస్రనామ స్తోత్రం శ్రీ మాతా అని శ్రీకారంతో మొదలై శ్రీ లలితాంబికా అని కకారంతో పూర్తి అవుతుంది. పరోక్షప్రియం ఇవహి దేవాః అని శాస్త్రవాక్యం.

వేదం అన్నిటినీ పరోక్షంగా చెప్తుంది. కొన్నిచోట్ల తిరగవేసి చెబుతుంది. ఆ వేద మర్యాదే శ్రీ మద్దేవీ గానసుధలో పాటింపబడి క శ్రీ అనే శ్రీవిద్యా మంత్ర ప్రత్యాహార సంజ్ఞ తిరగబడి శ్రీ క (లలితా సహస్రనామ స్తోత్రంలో వలె) అయినది.

లలితా నామాలు శ్రీమత అని ప్రారంభం అయినట్లు శ్రీమద్దేవీ గానసుధ అమ్మవారిని శ్రీ గాయత్రి అని కీర్తించడంతో ప్రారంభం అయినది.

గ్రంధాదిని శ్రీకారం మంగళప్రదం. అంతేగాక శ్రీం, హ్రీం, క్లీం, ఐం, సౌః, అనేవి పంచ ప్రణవాలు. ఇవి ప్రణవ స్వరూపాలు. ఈ విధంగా శ్రీమద్దేవీ గానసుధ ఓంకార పంజరమై ఓంకార పంజర శక్తియైన వేదమాతను స్తుతిస్తున్నది.

ఆ తరువాత సర్వభూతాని అని శాస్త్ర వాక్యం. అనగా యోగికి బ్రహ్మజ్ఞానము కలిగినపుడు సమస్త జీవ కోటియు తన ఆత్మ స్వరూపమున సాక్షాత్కరించును. నీ పొరుగువానిని ప్రేమించుము. అని క్రీస్తు సందేశము. వేదము మరింత ఉదాత్త భావముతో మానవులనే కాదు ప్రాణికోటిని అంతటిని ప్రేమించి ఆదరింపమని ఆదేశించినది. సద్గురు శ్రీ భక్త జ్ఞానానందతీర్థ ఇదే భావాలను ఒక కీర్తనలో అంతా బ్రహ్మమయమురా ఈ జగదుదంత మెరిగిన నిగమాంతకోవిదులకంతా బ్రహ్మమయమురా అని చెబుతూ సకల భూత కులమతములూ నిష్కళంకమై నెగడు నిర్వికారమురా అనుచూ ఈ బ్రహ్మర్షి సకల ప్రాణి కోటియందు బ్రహ్మమును దర్శించినారు. విశ్వప్రేమలో మరియొక అడుగు ముందుకు వేసి శక్తి జగజ్జనని పాహి పాహిమాం అనే కీర్తనలో శ్రీవారు మానవకారుణ్య భావంతో మానవతామూర్తిగా శాంతిదూతగా జగన్మాతతో రాఘవారి భయ సార సంహారిణి అన్నారు. అనగా తనపై శతృత్వం వహించి తనను బాధించిన వారిలో కూడా బ్రహ్మమునే దర్శించిన శ్రీవారు వారిలోని శత్రుగుణమును మాన్పుమని గాయత్రి మాతను ప్రార్థించారు.

రామకృష్ణ పరమహంసలా కామినీ కాంచన విజయమును సాధించిన అజ్ఞాతంగా ఏ ఆడంబరం లేక జీవించిన పరమహంస శ్రీ సద్గురు భక్త జ్ఞానానంద తీర్థ.

సద్గురు శ్రీ భక్త జ్ఞానానంద తీర్థను కర్నాటక సంగీత చరిత్రలో చిరస్మరణీయులను చేసిన వలజి రాగంలోని శ్రీ గాయత్రి కీర్తనను పాడి ప్రచారం చేసిన ప్రముఖ సంగీత విద్వాంసులు సర్వశ్రీ మహారాజపురం విశ్వనాథ అయ్యరు, జి.యన్.బి., బొంబయి, బెంగుళూరు నాగరత్నం, వీణై సాంబశివ అయ్యరు, డా॥ బాల మురళీకృష్ణ, పిరాట్ల శంకరశాస్త్రి, వింజమూరి లక్ష్మి, యం.యస్. బాల సుబ్రహ్మణ్య శర్మ, శ్రీమతి మాలతి పద్మనాభరావు, మహావాది వెంకటప్పయ్య, కల్లూరి మురళీకృష్ణ, నేతి శ్రీరామశర్మ, బలిజేపల్లి సీతారామశాస్త్రి, యస్.వి. పార్థసారధి, సి. రామచంద్రమూర్తి, వసంతకోకిల, ద్వారం వెంకటస్వామి నాయుడు, ద్వారం నరసింగ రావు, మునుగంటి వెంకట్రావుగారలు ప్రముఖులు. మహారాజపురం విశ్వనాథ అయ్యరుగారు శంకరాభరణ రాగంలోని వేషధారుడు కీర్తన, అరియకుడి గౌళరాగంలోని పార్వతి కీర్తన, చిత్తూరు సుబ్రహ్మణ్య పిళ్ళై, వరాళిలోని కాలవికృతమున, వకుళా భరణరాగంలోని పంచిహేమము కీర్తన, వీణై సాంబశివ అయ్యరు హుసేని రాగంలోని దేవీ గాయత్రి, డి.కె. పట్టమ్మాలు జగన్మోహిని రాగంలోని కావవే కమలాక్షి, కులమేదైతే నేమిరా కీర్తన శ్రీ యం. బాలమురళీకృష్ణ వివర్ధని రాగంలోని శితనగ నిలయాని కీర్తన, తాడిగడప శేషయ్యగారు శంకరాభరణంలోని శంకరార్థ శౌరిణీ కీర్తన, ఉప్పలపాటి అంకయ్యా గారు మందార రాగంలోని కీర్తన కులమేదైతే నేమిరా, మహావాది పూర్వీకల్యాణి రాగంలోని ముందువారలైయెరో కీర్తన, క్రొవ్విడి సత్యనారాయణ శాస్త్రిగారి రీతిగౌళ రాగంలోని వేవ్వేరమ్మా జనని

కీర్తన, యస్.వి. పార్థసారథిగారి ఆదిశక్తి శంకరి కీర్తన, చిట్టిపెద్ది రామచంద్రమూర్తి, కావవే కమలాక్షి కీర్తన, వసంత కోకిల ఆదిశక్తి శంకరి, దాలిపర్తి పిచ్చహరి కలవాలి, ఆదిశక్తి, కులమేదైతే కీర్తనలు, శ్రీ చింతపల్లి రామచంద్రరావు, ఖరహరప్రియలోని నాదానందానుభవ శాలికి కీర్తన, (బెంగుళూరు) శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారు మందార రాగంలోని కులమేదైతే నేమిరా, కీర్తనలు పాడి ప్రచారం చేసారు.

శుద్ధ ధన్యాసిలోని సుందరి సదా కీర్తనను శ్రీమతి డి.కె. పట్టమ్మాలు డి.కె. జయరామన్, టి.ఆర్. సుబ్రహ్మణ్యం, శ్రీమతి పట్టమ్మాలు మనుమరాలు నిత్యశ్రీ పాడి ప్రచారం చేసారు.

శ్రీవారి కీర్తనలు ప్రచారం చేసిన శ్రీ బలిజపల్లి రామకృష్ణ శాస్త్రి, శ్రీ వింజమూరి వరదరాజ అయ్యలగారు, శ్రీమతులు అరుంధతి సర్కారు, టి.ఆర్. బాలామణి (ముంబయి) అద్దాల లలితాదేవి, సీతమ్మరావు, శ్రీ కె.వి.రాఘవాచార్యులు, శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, శ్రీ ఒ.యస్. త్యాగరాజన్, శ్రీ విజయ శివ, శ్రీమతులు డి. సీత, బాల భారతి, బాలత్రిపురసుందరి, లలిత, విమల, కూడా కలరు.

శ్రీ వింజమూరి వరదరాజ అయ్యంగారు, శ్రీ యం.యస్. ప్రసాదు, శ్రీ బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి రేడియోలోని భక్తిరంజని కార్యక్రమం ద్వారా శ్రీవారి కీర్తనలు ప్రచారం చేయడంలో చాలా కృషి చేసారు. శ్రీవారి ఆదిశక్తి అనే కీర్తన హిందోళ, పంతువరాళి రాగాలలో తరుణ మిదే అనే కీర్తన మోహన, వసంత రాగాలలో ప్రచారంలో ఉన్నాయి.

శ్రీవారి కీర్తనలను యథాశక్తి శ్రీమద్దేవీ గానసుధా పారాయణం కరిష్యే అని సంకల్పం చేసి గాయత్రిమాత అంగన్యాస, కరన్యాసము చేసి వేదమాత ధ్యానం చేసి పారాయణగా చేయమని నవరాత్రి దినాలలో ఒకరోజు 1983 సం॥లో శ్రీవారి ఆశ్రమంలో నవరాత్రి దీక్షలో శ్రీవారితో పాటు ఉన్న ఈ రచయితకి జగన్మాత స్వప్నంలో తెలియజేసినది. ఈ పారాయణ చేయడం గత 15 సం॥లుగా ఈ రచయిత నిత్య కార్యక్రమం.

శ్రీవారి జీవిత చరిత్ర, కీర్తనలు ప్రచారం చేయడానికి గాను (కీర్తనలు నేర్పడానికి) 1983లో సద్గురు శ్రీ భక్త జ్ఞానానంద తీర్థమిషను, 1989లో సద్గురు శ్రీ భక్త జ్ఞానానంద తీర్థ సంగీత సభ, 1998లో సద్గురు శ్రీ భక్త జ్ఞానానంద తీర్థ సంగీత కళాశాల శ్రీవారి ఆశీస్సులతో ఈ రచయిత స్థాపించి యథాశక్తిగా నిష్కామంగా గురుసేవగా కీర్తనల ప్రచారం నిర్వహిస్తున్నారు.

జాతి, మత, కుల, భాషాభేదాలు లేకుండా సమస్త మానవాళికి ఈ కీర్తనలు స్ఫూర్తినీయగలవు. అమూల్యమైన ఈ సంపదను కాపాడుకోవడం, ఆచరణలో పెట్టడం శ్రీవార్కి మనము సమర్పించే అసలైన నివాళి.

ఈ వ్యాసమునకు డా. శ్రీమతి పి. నాగమణి గుంటూరులో శ్రీవారిపై చేసిన ప్రసంగము, శ్రీమతి పి. మాలతి శ్రీవారిపై వ్రాసిన వ్యాసము మూల ఆధారములు. వారిరువురికి ధన్యవాదములు.

ఓం రాఘవాయ విద్మహే శ్రీనాథానందతీర్థ ప్రియశిష్యాయధీమహి। తన్నో జ్ఞానానంద తీర్థ ప్రచోదయాత్॥

హరి ఓం తత్సత్

## శ్రీ జగన్నాథదాసులు

సంగీత హరిదాస కుటుంబంలో ప్రథమగణ్యుల కోవకి చెందిన శ్రీ జగన్నాథ దాసులవారు కీలకనామ సంవత్సర శ్రావణ శుక్ల విదియనాడు క్రీ.శ. 1726 సం.లో జన్మించారు. వీరి జయంతి సందర్భంగా సంగీత నీరాజనాల నర్పించుకుంటూ వీరిని గూర్చి ముచ్చటించుకుందాం.

రాయచూరు మండలంలోని "మానవి" తాలూకాలో "బ్యాగపట్ట" అన్న గ్రామంలో నరసింహదాసు, లక్ష్మమ్మ దంపతులుండేవారు. శ్రీ నరసింహదాసులు, శుద్ధ శ్రోత్రీయులు, సదాచార సంపన్నులు, సద్భక్తులు, "నరసింహవిఠల" అంకితంలో ఎన్నో సంకీర్తనలు రచించి మృదుమధురమైన కంఠంతో భగవన్నామాన్ని శ్రావ్యంగా గానం చేస్తున్న నరసింహదాసుని ఆ కాలంలోని వారంతా గంధర్వాంశ సంభూతునిగా భావించేవారు. తిరుమలేశుడైన శ్రీనివాసుని భక్తుడైన నరసింహదాసు తన కుమారునికి "శ్రీనివాసుడని" పేరు పెట్టుకొన్నాడు.

విశేషమైన తెలివిగల శ్రీనివాసునికి యోగ్యులైన గురువుల వద్ద విద్య నేర్పించాడు నరసింహదాసు. స్వల్పకాలంలోనే అన్ని శాస్త్రాల్ని అధ్యయనం చేసి, సంస్కృత భాషలో ఎంతో పాండిత్యం సంపాదించి, పెద్ద పెద్ద విద్వాంసులతో సమానమైన స్థానం, గౌరవం పొంది "శ్రీనివాసాచార్యు"లయ్యాడు. యువకుడైన శ్రీనివాసుడు "తామరసమ్మ" అనే కన్యను పెండ్లాడి అనేకమందికి పాఠాలు చెప్తూ, సకలశాస్త్రాలనూ, వేద వేదాంగాలను, పురాణాలనూ ఆపోశనం పట్టిన శ్రీనివాసాచార్యుల కీర్తి నాల్గుదిక్కులా వ్యాపించింది. తన నివాసాన్ని "మానవి"కి మార్చి తన విద్యను శిష్యులకి పంచిపెడ్తూ గడపసాగేడు.

ప్రఖ్యాత హరిదాసులూ, జ్ఞానసంపన్నులు అయిన విజయదాసులు, గోపాలదాసులు తమ శిష్యులతో సంచారం చేస్తూ "మానవి"కి వచ్చారు. సంస్కృత శాస్త్రాల్లో దాగిన వేదాంత రహస్యాలను సరళమైన కన్నడభాషలో రచించి గానం చేస్తూ, వారు ప్రజల అభిమానాన్ని విశేషంగా సంపాదించారు. సంస్కృతంలో ఆరితేరిన పండితుడైన శ్రీనివాసాచార్యునికి ఈ ప్రచార పద్ధతి నచ్చలేదు. విజయదాసులంటే గౌరవం, మర్యాద లేదు.

శ్రీ విజయదాసులు తమ ఆచారం ప్రకారం ఒక రోజు తీర్థప్రసాదాలు

తీసుకొనేందుకై శ్రీనివాసునికి ఆహ్వానం పంపారు. కన్నడంలో పాటలు రాసి రాగాలు తీసే ఒక హరిదాసు పిలిస్తే తాను వెళ్ళడం ఏమిటని, విజయదాసుల పట్ల ఉన్న చిన్నచూపు కారణంగా, తాను అదివరకే భోంచేసానని కడుపునొప్పి కారణంగా రాలేనని ఆహ్వానాన్ని తిరస్కరించాడు. విచిత్రం, పలికిన అబద్ధం నిజంగా మారి కడుపునొప్పి ప్రారంభమై రాను రాను తీవ్రమై ప్రాణాంతకమైనది. దానికి తోడుగా క్షయ వ్యాధి ప్రాప్తించి భయంకరంగా, భరించలేనట్లుగా క్షణ క్షణానికి వృద్ధి పొందసాగింది. వ్యాధిని పోగొట్టుకొనుటకై ఎన్నో ప్రయత్నాలు చేసి ఫలితం లేకపోగా తనకు మృత్యువాసన్నమైందని గ్రహించాడు. చివరి ప్రయత్నంగా తీర్థయాత్రలకు బయలుదేరాడు. దైవంపై భారంవేసి చివరి ఆశగా, కానీ ఫలితం లేకపోగా ఆ వ్యాధి శరీరాన్ని కూడా దహించివేయసాగింది. అహంకారంతో, సాధుసత్తముడైన విజయదాసుల్ని తృణీకరించి, అవమానించినందుకు పశ్చాత్తాపపడ్తూ, క్షమించమని వేడుకొనేందుకై "చికలపరవి" చేరుకున్నాడు. కన్నీళ్ళతో తన మ్రోలనిచ్చిన శ్రీనివాసుని చూచి హృదయం ద్రవించగా" ఉత్తనూరులో ఉన్న తన శిష్యుడైన గోపాలదాసుని దర్శించి, వ్యాధిని నయం చేసుకొమ్మని సలహా ఇచ్చారు "విజయదాసులు".

మృత్యుముఖంలో అడుగుపెట్టిన శ్రీనివాసాచార్యుడు గోపాలదాసుని చేరి, తనరోగాన్ని నయం చేసి ప్రాణబిక్ష పెట్టమని వేడుకొన్నాడు. త్రికాలజ్ఞులైన గురువుగారు శ్రీనివాసుని తనవద్దకెందుకు పంపారో గ్రహించిన "గోపాలదాసులు" వానిని ఆదరించి ధైర్యం చెప్పారు. శ్రీహరికి నివేదించిన జొన్నరొట్టెలను అభిమంత్రించి, ఆరోగ్యాధి దేవతయైన ధన్వంతరీ స్తోత్రం చేనన్తా "నన్న భిన్న పకేళోధన్వంత్రీదయమాడో" అన్న కీర్తనని గానం చేస్తూ ప్రసాదం తినిపించారు. విచిత్రం, ఆ క్షణానే వ్యాధి అద్భుతంగా నయమైంది. క్షుద్రమైన వ్యాధి ప్రభావంతో అతని ఆయుర్దాయం క్షీణించిందని తెలుసుకున్న గోపాలదాసులు, తమ ఆయుర్దాయంలో నలభై ఏళ్ళని నిస్వార్థంగా, హృదయపూర్వకంగా శ్రీనివాసునికి ధారపోసేరు. ఆ మహాత్ముడి త్యాగనిరతికి ఆశ్చర్యం పొంది, ఆనందంతో కన్నుల నీరు కారగా తనను శిష్యునిగా స్వీకరించమనీ, తాను కూడా వారిలాగా హరిదాస మార్గంలో పయనించి జన్మసార్థకం చేసుకుంటాననీ ప్రార్థించారు శ్రీనివాసాచార్యులు. అహంకారం, పాండిత్యగర్వం అణిగిపోగా, కన్నుల కప్పిన పొర తొలగిజ్ఞానజ్యోతితో వచ్చిన పరివర్తనకు సంతోషించి శిష్యునిగా స్వీకరించారు. పవిత్ర పుండరీపుర క్షేత్రాన్ని దర్శించి పుణ్యభీమరధీ జలాలలో స్నానం చేసి రమ్మని పంపారు. శ్రీనివాసుని. భీమరధీనదిలో స్నానం చేస్తున్న శ్రీనివాసునికి ఒక చిన్న రాయి దొరికింది. నదిలో శ్రీనివాసుని చేతికి తగిలిన ఆ చిన్నరాతిని పరికించగా దానిపై "జగన్నాధ విఠల" అనే అక్షరాలు కనిపించాయి. తనని గోపాలదాసులు ఇక్కడకు ఎందుకు పంపారో అర్థమైంది. ఏదో ఆనందం భావావేశం ఆవహించగా అప్రయత్నంగా "తటిత్కోటినిభకాయ జగన్నాధ విఠలయ్యా" అన్న సంకీర్తన గొంతెత్తి గానం చేసేరు. నాటి నుండి అపార సంస్కృత భాషా ప్రవీణుడైన శ్రీనివాసుడు కన్నడ హరిదాసుగా మారి ఎన్నో సంకీర్తనలను రచించాడు. వ్యాస సాహిత్య సారాంశాన్ని ఊరురా వాడవాడలా ప్రచారం చేసాడు. అసాధారణ ప్రజ్ఞ కలిగి అనన్య సామాన్య శాస్త్రజ్ఞానం కల "జగన్నాధదాసుల" సాహిత్య గంగ నలువైపులా ప్రవహించ సాగింది.

శ్రీ జగన్నాధదాసులు అనేక తీర్థాలు తిరిగి ఎందరో దేవతలపై ఎన్నో కీర్తనలు గానంచేసారు. ఎన్నోసార్లు తిరుపతి యాత్ర చేసి శేషాచలదాసునిపై ఎన్నో కీర్తనలు రచించారు. వేంకటాద్రి మహత్యాన్ని "శరణు శంకర భూషణాద్రి" అనే కీర్తనతోనూ, స్వామి పుష్కరిణిపై శ్రీశైలదాళగిప్పస్వామి పుష్కరిణీ" అనే 17 చరణాల కీర్తనతోనూ భూవరాహస్వామి పరంగా "అవకారణ మాగవ తిరుగిఅద్యోపేళు - భూవరాహ స్వామి పుష్కరిణీ తీరగనె" అనే కీర్తనతోనూ తమ భక్తిని నిరూపించుకున్నారు. శ్రీ వేంకటేశుని తన హృదయ మందిరానికి ఆహ్వానిస్తూ "బా, వేంకటశైలాది పమన్మనకె తరమాడువుదేవె?" అన్న కృతిని ఎంతో హృద్యంగా రచించి "శ్రీనివాస పోల్వదీనివత్సలరుంటె' అనే "తత్వసువ్వాలి" నూటముప్పదియేడు చరణాలతో అద్భుతంగా రచించారు. త్రిపధిచందంలో ఈ కృతి మకుటాయమానమైంది. స్వామి యొక్క దాసులకు దాసుడంటూ వేంకటేశుని విశ్వసించి, ఆత్మార్పణ చేసుకుంటే అన్ని బాధలూ, వ్యధలూ మాయమేనంటూ ఎన్నో కీర్తనలు రచించటమేకాక స్వామి రధోత్సవం కళ్ళకు కట్టినట్టుగా 'రధననేరి రధికనివన్యారెపేళమ్మయ్య' అని రచించి గానం చేసారు. తిరుపతి క్షేత్రాన్నే కాక పండరీపురం, శ్రీరంగం, ఉడిపి, హంపి, మంత్రాలయం, సుబ్రహ్మణ్య క్షేత్రం, నవ బృందావనం మొదలగు క్షేత్రాల్ని దర్శించి శ్రీహరి వివిధ అవతారస్తుతులూ, బ్రహ్మ, లక్ష్మి మొదలగు దేవతాస్తుతులు, సకల తీర్థక్షేత్రాల వర్ణనలూ, మధ్వాచార్యుల స్తుతి, ఎన్నో తాళకపదాలు, ఆత్మసంశోధనాత్మకమైన కీర్తనలూ రచించారు. త్రిపధిచందంలో తత్వసువ్వానులు స్త్రీలు పాడుకోవటాఇకి వీలుగా ఉంటాయి. ప్రధానంగా శ్రీకృష్ణుడూ వేంకటేశుడూ, బ్రహ్మ రుద్ర వాయుదేవులూ నవగ్రహాలు, అగ్నిదేవుడు, వినాయకుడు, తులసిదేవి స్తుతించబడి, త్రిపధి చందంలో కన్నడభాషలో ఇంత అద్భుతమైన రచన మరొకటి లేదని విజ్ఞులు నొక్కివక్కాణిస్తున్నారు. ప్రస్తుతం వీరు రచించిన నూటతొంభై కృతులూ, రెండు ఉగాభోగాలు, మూడు శుళాదులు, నాలుగు వందలపదమూడు తత్వసువ్వాలులూ శ్రీ వరదేంద్రులనీ, సత్యబోధ

తీర్థులనీ స్తుతిస్తూ రాసిన సంస్కృత కృతులూ ఉన్నాయి.

కన్నడ సాహిత్యంలో వీరి రచనలన్నింటిలో అఖండ రచనగా కీర్తిగాంచింది. "హరికథామృతసార"మనే గ్రంథం, భామినీ షట్పది చందంలో సాగిన ఈ గ్రంథంలో తొమ్మిదివందల ఎనభై ఎనిమిది పద్యాలున్నాయి. ముప్పై రెండు సంధులుగా విభజింపబడి, పామరులకు సైతం వైష్ణవ వేదాంతం చక్కగా విశదీకరించబడింది. పురందర దాసుల పురందరోపనిషత్తుకు విజయదాసులు రచించిన భాష్యానికి వీరు టీకాకారులయ్యారు. వ్యాసరాయల, పురందర దాసుల, వాడిరాజుల యొక్క సాహిత్య సిద్ధాంతాలు "హరికథ మృతాసార" గ్రంథంగా ఆవిర్భవించాయి. పైవారి యొక్క అనుగ్రహంతోనే ఈ గ్రంథం రచన జరిగినట్లుగా వీరే ఫలశ్రుతిలో పేర్కొన్నారు.

శ్రీ విజయదాసుల తదుపరి అధికంగా దాసదీక్షలు ప్రసాదించింది వీరే. ప్రముఖ కర్ణాటక హరిదాసులైన ప్రాణేశదాసులు హరికథ మృతసార గ్రంధానికి ఫలశృతి సంధి రచించిన శ్రీ విఠల దాసులూ, శ్రీశవిఠలదాసులూ, అభినవజనార్ధన విఠల దాసులు మొ॥ ప్రముఖు లెందరో వీరి శిష్యవర్గంలోనివారే! యోగస్థితిలో వీరు ఎన్నో అద్భుత కార్యాలు చేసారని చెప్పబడుతోంది. వీరు చిత్రలేఖనం ద్వారా వేదశాస్త్రార్థాల్ని అందరికీ తెలియజేసేవారట. రంగవల్లులతో భగవంతుని రూపాల్ని తీర్చిదిద్దిన నైపుణ్యానికి "రంగోలిదాసర" అనే బిరుదు ఉండేదట. భాగవత ధర్మాల్ని రేఖాచిత్రాల ద్వారా ప్రచారం చేసిన అద్వితీయ శక్తి సంపన్నులీయన. హరిదాస సాహిత్యకోటికి మరెన్నో వెలలేని సాహితీ రత్నాలను చేర్చి ద్విగుణీకృతం చేసిన ఘనత శ్రీ జగన్నాధదాసులదే. వీరి రచనలన్నీ విలక్షణమైన పద్ధతిలో విశిష్టమైన శిల్పంతో కర్ణాటక హరిదాస కుటుంబంలో వీరిని ప్రముఖమైన వ్యక్తిగా నిరూపిస్తున్నాయి. తమ జీవితాన్ని రచనలతోనూ ప్రచారంతోనూ తృప్తిపరచుకోక ఆ మార్గాన్ని స్వయంగా అనుసరించి తమ తరువాత తరాలవారికి అన్ని విధాలా ఆదర్శంగా నిలిచిన మహానుభావులు "శ్రీ జగన్నాధదాసులు" వర్తమాన సంగీత కళాకారులు వీరి రచనలు పాఠం చేసి గానంచేసి తరిస్తారుగాక! అని ఆశిస్తూ! మరోసారి వీరికి నీరాజనాలనందించుదాం.

## సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి 43వ ఆరాధన

ప్రతినెలా బహుళ పంచమికి అంకిత భావంతో జరుగుతున్న యీ కార్యక్రమం 18-9-2000 న నెల్లూరులోని శ్రీ షిర్డి సాయి బాబా మందిరంలో ప్రముఖ గాయకులు శ్రీ డి. వి.సురేష్ నిర్వహణలో వైభవంగా జరిగింది.

## ఈమని వారి " సుందరకాండ గానం"

5-8-2000 నుండి 15-8-2000 వరకు హైదరాబాద్ లక్ష్మీనగరు కాలనీలో (హైదరాబాద్) వున్న శ్రీరామనాధ శాస్త్రి ధ్యానమందిరములో శ్రీ వెంకటేశర్వర భక్త సమాజము వారి అధ్వర్యములో-సంగీత భూషణ శ్రీ ఈమని శ్రీరామ శర్మగారి తెనుగు "సుందరకాండ " గానము జరిగింది.

స్వర్గీయ శ్రీ ఎమ్.ఎస్.రామారావుగారు-తాను-తన మనుమడు తప్ప తాను రచించిన సుందరకాండను మరెవరూ పాడకూడదని ఆంక్షలు విధించుట చేత- శ్రీరామ దర్శన ప్రభాశి-రాజకవి గేయవాల్మీకి రామాయణ రచయిత- శ్రీనూరంపూడి రాధాకృష్ణగారు రచించిన- " అందరుపాడుట ఆనందముగా- సుందరమైనది "సుందర కాండము' ' అనే మకుటంతో వ్రాసిన గేయమును శ్రీ ఈమని శ్రీరామ శర్మగారు 35 రాగాలతో బాణీలు కూర్చి- శ్రావ్యముగా-విజయవంతముగా గానము చేశారు. 15-8-2000న కవిగారికీ-శ్రీ శర్మగారికి సమాజము వారు రు.1,116/-లు శాలువలతో ఘనంగా సన్మానము చేశారు.

## గానకళకు విరాళాలు

రూ 150/- ఆపైన విరాళమిచ్చిన వారికి 'గానకళ' ద్వారా కృతజ్ఞత తెలుపుతుంటాయి. ఒకవేళ పొరపాటున ఎవరిపేరైన ప్రకటించబడక పోతే, ఆ విషయాన్ని మాకు తెలియపరిస్తే సరిదిద్దుకొని వెంటనే ప్రచురణ గావిస్తాయి.

శ్రీ కె.జె. శర్మ (సికిందరాబాదు) రూ 151/- విరాళం యిచ్చారు. వారికి మా కృతజ్ఞతలు.

సంపాదకులు

## గానకళకు వార్తలు

గానకళకు వార్తలు పంపేవారు సంక్షిప్తంగా, అవసరమైన విషయాలానే వ్రాసి పంపాలి. సంగీత కచేరీలో పాడిన లేదా వాయించినరెండేరెండు ముఖ్యాంశాలు తెలిపితే చాలు. కచేరీలోని అన్ని అంశాలు వ్రాయడం వృధాశ్రమ. ఫోటోలు పంపేవారు దాని వివరం ఫోటో వెనక విధిగా శ్రీవారి స్ఫుటంగాలేని ఫోటోలు పంపితే అసలు పరిశీలనకే తీసిపోము. ఫోటోలకు ప్రచురించే నిర్ణయం యాజమాన్యానిదే! ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. గానకళ కార్యాలయానికి జాబులో వ్రాసేవారు. విధిగా వారి విలాసాన్ని . అందులో వ్రాయవలసి వుంటుంది

సంపాదకులు

# అక్షరోపాయనం

డాక్టర్.పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి, లెక్చరర్,
తెలుగు విభాగం
ఎస్.కె.ఆర్.బి.ఆర్.జూనియర్ కళాశాల,
నరసరావుపేట -522 601.

కులం పవిత్రం జననీకృతార్థా, వసుంధరా పుణ్యవతీచతేన' కొంతమంది మహానుభావులు జన్మించటం వలన వారి వంశం పునీతమవుతుంది. తల్లి కృతార్థురాలవుతుంది. జన్మస్థలం పుణ్యవంతమవుతుంది. అటువంటి మహానుభావులలో మా గురువర్యులు శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుల వారొకరు.

నల్లాన్ చక్రవర్తుల వారి కుటుంబం మొట్టమొదట నుండి పూర్వాచార పరాయణులకు, సత్సంప్రదాయ సంపన్నులకు, కవులకు, కళాకారులకు పుట్టినిల్లు. 'మణినావలయం వలయేన మణిః ' అన్నట్లుగా వీరు జన్మించటం వలన ఆ వంశం కీర్తివంతమైంది. ఆ వంశంలో జన్మించటం వలన వీరు యశోవంతులైనారు. ఇది ఎంతవరకు వెళ్లిందంటే 'మా యింటి పేర్కు నల్లాన్ చక్రవర్తుల వారంటే చాలు వారి పట్ల మన కెంతగానో గౌరవాభిమానాలు కలుగుతున్నై.

మన పురాకృత సుకృత విశేషం వలన కొంత మంది మహనీయులతో మనకు పరిచయ మేర్పడుతుంది. శ్రీమాన్ కృష్ణమాచార్యుల వారితో నాకు కలిగిన పరిచయ మటువంటిదే!

నేను త్యాగరాజ యక్షగానాలను గురించి ఎం.ఫిల్.కోసం, సంగీత త్రిమూర్తుల కీర్తనలను గురించి పిహెచ్.డి.కోసం పరిశోధన చేసే రోజుల్లో విషయ సేకరణ కోసం సంగీత విద్వాంసు లనేకుల వద్దకు వెళ్లాను. అందరు అమూల్యమైన అనేక విషయాలను వివరించారు. ఎవరి వద్దకు వెళ్లినా ఒకటే మాట. "అయ్యా ! ఇంకా వివరాలు కావాలంటే విజయవాడలో ఎన్.సి.హెచ్.కృష్ణమాచార్యులవారున్నారు. వారిని గూడా కలవండి" అదే శ్రీవారి ప్రతిభ.

కొంతమంది విద్వాంసులు ప్రయోగంలో కుశలురు. మరి కొంతమంది శాస్త్రంలో కోవిదులు. ఆచార్యులవారు ఉభయ విద్యాప్రవీణులు. అటు గానంలోనూ, వయొలిన్ వాదనంలోనూ, హరికథా ప్రవచనంలోనూ. నిష్ణాతులు. ఇటు శాస్త్ర వివరణలో దక్షులు. వీటి నన్నింటినీ మించిన సరసులు. సహృదయులు. అస్మదాదులు ఎంత చిన్నవారు వెళ్ళి ఏ అంశాన్ని అడిగినప్పటికీ ఎంతో ఓపికతో వివరించి సందేహ నివృత్తి చేయటం వారి ప్రత్యేకత. గాంధర్వ విద్యాజిజ్ఞాసువుల పాలిట కల్పభూరుహం అయ్యవారు.

నేను రిసెర్చి చేసే రోజుల్లో ఎన్నో పర్యాయాలు వారి ఇంటికి వెళ్లాను. 'ఆముక్త మాల్యదలోని విష్ణుచిత్తులవారిల్లు లాగా ఉన్నదిరా!' అనిపించేది నాకు. ఆచార్యుల వారిని చూస్తుంటే నాకు మా మతామహుల వారిని చూస్తున్నట్లుగానే ఉండేది. వారి పట్ల నాకు గల అభిమానానికి ఇది గూడా ఒక కారణమే ! అన్నదానిలో నిజమున్నది.

కృతి, కీర్తన, నారదుని స్వరార్ణవం, వక్రరాగాలు, వివాది రాగాలు,ద్రుతకాల సాహిత్యం, స్వరాక్షరాలు, ఒక రాగంలోని ఒక స్వరాన్ని షడ్జం చేస్తే అది మరొక రాగంగా మారిపోవటం మొదలైన అనేక అంశాలను గురించి ఆచార్యుల వారు నాకెంతో విలువైన సమాచారాన్ని అందించారు. భాగవతంలోని ప్రహ్లాద చరిత్రకీ, త్యాగరాజు రచించిన ప్రహ్లాద భక్తి విజయ యక్షగానంలోని కథకీ గల భేదాన్ని, త్యాగరాజు చేసిన కల్పనలోని ఔచిత్యాన్ని రసవత్తరంగా చెప్పారు. అట్లాగే నౌకాచరిత్ర యక్షగానం.

ఇవన్నీ ఒక ఎత్తు. "నా పిహెచ్.డి. థీసిస్‌ని మరొకసారి చూడండి గురువుగారూ ! నాకు ధైర్యంగా ఉంటుంది." అంటూ నేను పదిహేను పైసల ఉత్తరాన్ని, వ్రాస్తే, వారు "పంపించు నాయనా! తప్పకుండా చూస్తా" నన్నారు. విసుగు విరామం లేకుండా 434 పేజీల నా సిద్ధాంత వ్యాసాన్ని ఆసాంతం చదివారు. అనేక సూచనలు వ్రాసారు. నన్ను విజయవాడకు పిలిపించుకొని అన్నింటినీ వివరించారు. ఈ వివరణ నాలుగు గంటల సమయానికి తక్కువ పట్టింది కాదు. అన్ని విషయాలలోనూ చాలా చిన్న వాడినైన నాపట్ల వారు చాల గొప్ప అనురాగ వృష్టిని కురిపించారు. కనుకనే శ్రీవారిని సహృదయ వరేణ్యులన్నాను. స్వానుభవంతో చెప్పిన మాట కనుక ఇది స్తవం కాదు. వాస్తవం.

ఆచార్యులవారు రసవత్కవి. నా అనుభవాన్ని మనవి చేస్తాను. ఒక పర్యాయం వారికి నేను 'సరస వినోదినీ రామాయణము' అనే నా పద్య కావ్యాన్ని పంపాను. ఏదో గ్రామంలో హరికథా కాలక్షేప కార్యక్రమంలో వుండి గూడా వారు నా రామాయణాన్ని మొదటి నుండి చివరి దాకా చదివి నన్ను మెచ్చుకొంటూ ఆశువుగా పద్యాలు వ్రాసి పంపారు. రసవత్తరమైన పద్యాలవి.

1998 ఆగష్టు 28 శుక్రవారం మా నరసరావుపేట సంగీత చరిత్రలో మరపురాని రోజు. నల్లాన్ చక్రవర్తుల వారి కుటుంబానికి చెందిన ఏడుగురు విద్వాంసులు వయోలిన్ వాదన కార్యక్రమాన్ని మా ఊళ్ళో ప్రదర్శించారు. కృష్ణమాచార్యులవారు, శ్రీనివాస్ అయ్యంగార్ గారు, బుచ్చయాచార్యుల వారు, అనంత కృష్ణగారు, మాధవ్ గారు వయొలిన్ వాదనం.జగన్నాథా చార్లు వారు, సుందర వందరాజుగారు మృదంగం. అపూర్వమైన ఆ కచేరి మాకెంత ఆనందాన్ని కలిగించిందో మాటలతో చెప్పలేను. వేదికకు మధ్యలో ఒక వైపున కృష్ణమాచార్యులవారు, మరొక వైపున శ్రీనివాస అయ్యంగార్‌గారు

కూర్చొని వయొలిన్ వాదనం చేస్తూ, కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తుంటే - వారిద్దరూ నాకు భీష్మద్రోణులలాగా కనిపించారు.

సందర్భం వచ్చింది కనుక ఇంకొక విషయాన్ని ప్రస్తావిస్తాను. ఒకరోజు నేను ఆచార్యుల వారింటికి వెళ్ళాను. ఆ సమయంలో వారు భోజనం చేస్తున్న కారణంగా వరండాలో కూర్చొని ఏదో సంగీత గ్రంథాన్ని చూస్తున్నాను. లోపల నుండి మెల్లగా ఆరభి రాగాలాపన వినిపిస్తున్నది. ఎవరో ఒకాయన యథాలాపంగా వినపడీ వినపడనట్లుగా కీర్తనను పాడుతున్నారు. కమ్మని కంఠం. చల్లని పిల్లగాలి తరంగాలు ఆగి ఆగి తెరలు తెరలుగా శరీరానికి తగులుతున్న అనుభూతి కలిగించి, ముగ్ధ మనోహర సౌందర్యమంటామే, అట్లా వున్నది. కీర్తన నంటూనే వరండాలోకి వచ్చారాయన. ఆయన మరెవరో కాదు. కృష్ణమాచార్యుల వారి కుమారుడు. బుచ్చయాచార్యులవారు. ఇంటి విద్య ఇట్లాగే ఉంటుంది.

'శిష్య వాత్సల్యంబు చెలువుదీర్చిన మూర్తి. కాకలి కంఠంపు కత్తికోత' అని చెళ్లపిళ్ల వారిని గురించి విశ్వనాథ వారన్నమాట కృష్ణమాచార్యుల వారి పట్ల గూడా అన్వర్థమే! అదేదో మఠంవారు భగవద్గీతకు వ్యాఖ్యను ప్రచురించారు. అందులోని కొన్ని నిర్ణయాలు ఆచార్యుల వారికి అసంబద్ధాలనిపించినై. జగద్గురువైన గీతాచార్యుని ప్రవచనాల నావిధంగా వ్యాఖ్యనించటాన్ని వారు సహించలేకపోయారు. తమ అభిప్రాయాలను గ్రంథరూపంలో వెలువరించారు. ఏ విషయానికైనా సరే! వక్ర భాష్యాన్ని అంగీకరించటం, అంగీకరించి మిన్నకుండటం శ్రీవారి వల్ల కాని పని.

సంగీతానికి సంబంధించి తెలుగులో వస్తున్న ఏకైక మాస పత్రిక 'గానకళ'. దానికి మన ఆచార్యుల వారు గొప్ప ఎసెట్. అనేక విషయాలను గురించి వ్యాసాలు వ్రాయటం, ఇతరులు వ్రాసిన వాటిలో తమకు నచ్చిన వాటిని ప్రశంసించటం, నచ్చని వాటిని ఖండించటం, కొన్ని కొన్ని కీర్తనలలోని అప పాఠాలను సవరించటం - ఒకటేమిటి? అనేక రచనలతో గానకళను తేజ స్వంతం చేస్తున్నారు అయ్యవారు.

కృష్ణమాచార్యులవారు వయోజ్ఞాన వృద్ధులు. ప్రాచీన ఆధునిక తరాలకు సంధానకర్త. వారి దగ్గర కూర్చొని ఒక అంశాన్ని కదిలిస్తే చాలు. వారు మంచి వయసులో ఉన్ననాటికి వృద్ధులైన గాంధర్వ దిగ్గజాలను గురించి, వారి విద్వత్తును గురించి, ఆనాటి అనుభవాలు, అనుభూతులను గురించి అనేక విషయాలను మన ముందు పరుస్తారు. మనలను కనీసం ఒక అర్థ శతాబ్దికి మించిన కాలంలోకి వెనక్కు తీసుకొని వెళతారు. సంగీత ప్రియుల కదొక దివ్యానుభూతి. అదొక మరొ ప్రపంచం.

ఒకరోజున మ్యాండొలిన్ శ్రీనివాస్ గారిని గురించి అయ్యవారితో మాట్లాడుతూ రఘువంశసుధాంబుధి చంద్ర.......కీర్తనను ప్రస్తావించాను. అఘమేఘ. మారుత! శ్రీకర! లోని 'అఘమేఘమా' తర్వాత ఎన్ని హొయలు ప్రదర్శించారంటే ఆయన 'అన్నాను'. అంతే. శ్రీవారి ముఖం మీద ప్రశంసతో గూడిన చిరునవ్వు వెలసింది. "నాయనా! ఆ విద్య అతనికొక వరం. నేను చిన్నతనంలో వున్న రోజులలోనే నా కన్న పెద్దవారు అఘమేఘమా... తర్వాత, ధరాజా నాథ! తర్వాత పోయిన పోకడలు ఎంత గొప్పగా వున్నాయో చూడు' ' అంటూ వాటి నన్నింటినీ పాడి వినిపించారు. " ఒక విధంగా చెప్పాలంటే స్వరాలతో కళాకారులు చేసే సర్కస్ ఇది. పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్‌గారు ఆ కీర్తన నీ ఉద్దేశ్యంతోనే వ్రాశారు. ఆ వారసత్వం అట్లా కొనసాగుతూనే ఉన్నది" అన్నారు. ఆరోజుని నేనెన్నటికీ మర్చిపోలేను.

ఆచార్యులవారు " ఈ మధ్య నేను టీవీలలో సంగీత కార్యక్రమాలను చూడటం లేదు. రేడియోలలో వినటం లేదు. చూసిన దగ్గర్నుండీ, విన్న దగ్గర్నుండీ నా దృష్టి కేవో లోపాలు కనిపిస్తే, వాటిని గురించి నేను తెలియపరచకుండా వుండలేను. నా సూచనలు వారికి నచ్చకపోవచ్చును.'' అంటుంటారు. కానీ, ఆచార్యులవారి అభిమానులనేకులున్నారు. లెక్కకు మిక్కిలిగానే వున్నారు. వారందరూ వారి సూచనలను, సవరణలను కోరుతూనే వుంటారు. వాటిని శిరోధార్యాలుగా భావిస్తూనే వుంటారు. కనుక ఆచార్యులవారు సంగీత కార్యక్రమాలను చూడవలసిందే! వినవలసిందే! తగిన సూచనల నివ్వవలసిందే! ఇదే విషయాన్ని వారికి నేను ' గానకళ' ద్వారా మనవి చేశాను గూడా.

'నీ చేరువలో యుగమే క్షణము' అంటారు గోపికలు కృష్ణుడితో. కృష్ణమాచార్యుల వారితోనూ అంతే! వారితో ఎంతసేపు మాట్లాడినా వారు చెప్పే విషయాల నెంతసేపు విన్నా మనకు కాలం తెలియదు. గంటలు నిముషాల లాగా గడిచిపోతై. దానికి కారణాలు రెండు. ఒకటి వారి విద్య. రెండవది వారి వ్యక్తిత్వం.

ఏవం విధసుగుణ ఖనులు, సంగీత సాహిత్య కళానిధులైన శ్రీమాన్ కృష్ణమాచార్యులవారు సంగీత విద్యలోకి ప్రవేశించి అరవై సంవత్సరాలు నిండుతున్న ఈ షష్ఠిపూర్తి మహోత్సవ సందర్భంగా వారికి నా హృదయ పూర్వక నమస్కారాలను తెలుపుతున్నాను. వారికి దీర్ఘాయుఆరోగ్య ఐశ్వర్యాలను, ఇంకా గొప్పదైన సద్యశస్సు ననుగ్రహించవలసిందిగా భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. నా పట్ల వారి అభిమానం ఇదే విధంగా నిరంతరాయంగా ప్రసరిస్తుండాలని మనసారా కోరుకొంటున్నాను.

# సందేహాలు - సమాధానాలు

డా॥ శ్రీపాద పినాకపాణి

సందేహం (1)

దక్షిణాది (తమిళనాడులో, ముఖ్యంగా) సంగీతానికి, మన ఆంధ్ర సంగీతానికీ తేడా ఏమైనా ఉందా? ఉంటే ఏమిటీ?

సమాధానం

దక్షిణభారతదేశంలో తెలుగునాడు, తమిళనాడు, కర్ణాటక. మలయాళ విభాగములు అనే నాలుగు ప్రాంతములున్నవి కదా. దక్షిణభారత దేశములో భగవత్ప్రసాదితమై, మహర్షులచేతను, సంగీత త్రిమూర్తుల ద్వారాను, తత్సములైన ప్రాచీనవాగ్గేయకారుల మూలకంగాను సృష్టింపబడి, ప్రచారం గావింపబడిన శాస్త్రీయ కర్ణాటక సంగీతము(సౌత్ ఇండియన్ మ్యూజిక్) ఒక్కటే. ఈ శాస్త్రీయసంగీతాన్ని మలయాళ, కర్ణాటక ప్రాంతములవారు "మలయాళీ, కర్ణాటక ప్రాంతీయ సంగీతముల " ని చెప్పుకోరు. మనం కూడా 'ఆంధ్ర సంగీతమని' చెప్పుకోవడం భావ్యంకాదు. బాణీలలో (గానఫణితులలో) ప్రాంతీయమైన తేడా లుండవచ్చునుగాని, కర్ణాటక సంగీతబాణీ అంతా ఒక్కటే ఏకైక సంగీత పద్ధతి.

వాగ్గేయకారుల మూలకంగా ప్రభవించి, ప్రచారమైన సంగీతబాణీ తమిళనాడులో తంజావూరు ప్రాంతములో వెలిశింది. ప్రాచీన సంగీతకారుల నాశ్రయించి, సంగీతము అధ్యయనముచేసి, శిష్యప్రశిష్యుల ద్వారా ప్రచారముచేసిన మహనీయ కళాకారులు తమిళనాడు వారే, మహారాజులు, జమీందారుల వలన పోషింప బడి వృద్ధిపొందినది తమిళనాడులోనే, శాస్త్రీయ కర్ణాటక సంగీతము విని, విని, ఆరితేరిన సామాన్యజనులు, రసికులు తమిళ సోదరీ సోదరులే వందలాది దేవాలయములలో స్వామివారి ఉత్సవాలలో గానసభలు, నాగస్వరవాహినులు చెలరేగి ప్రవహించినది తమిళనాడులోనే, రామభక్తుడైన త్యాగరాజస్వామికి పరమాత్మునికి జరిగిన స్థాయిలో సంగీతోత్సవాలు నిత్యపూజాదికములు జరుగుతున్నది.

తమిళనాడు లోనే ఈ కారణాలవల్ల సంగీత జ్ఞానము, దైవభక్తి తమిళనాడు రక్తంలో జీర్ణించి పోయింది. తమిళనాడు సంగీతపుగని అయి నిలిచింది.

గొప్ప గొప్ప సంగీత విద్వాంసులు తమిళనాడులో ఉండిపోయారు. ఇతర ప్రాంతములలో ఉన్న సంగీతాభిలాషులు తమిళనాడుకి వలసపోయి విద్యనేర్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆంధ్రదేశము నుండి కూడా కొంతమంది వెళ్ళి తిరువత్తియూరు త్యాగయ్య (వీణ కుప్పయ్యగారి కుమారుడు) మానంబుచావడి వెంకటసుబ్బయర్, వాలాజపేట విద్వాంసులు వంటి విద్వాంసుల నాశ్రయించి సంగీతం నేర్చుకుని ఆంధ్రదేశం వచ్చి శిష్యులద్వారా ప్రచారం చేశారు. ఈ విధంగా మన దేశంలో కర్ణాటక సంగీతం ప్రచారం చేసిన వారుచాలా కొద్దిమంది. వారి వల్ల మన దేశానికి ప్రాప్తించిన విద్యస్వల్పం, నాగస్వర విద్వాంసులు ఒక చేతివేళ్ళకు కూడారారు. శాస్త్రీయ సంగీతానికీ జనాదరణ లోపం చాలా ఉంది. అక్కడొక చోట ఒక్కడొకచోట చిరుదీపాలు మిణుకు మిణుకుమన్నాయే గాని, రత్నదీపాలు విశేషంగా ప్రకాశించలేదు. శాస్త్రీయ సంగీతం విజృంభించడానికి పరిస్థితులు సహకరించలేదు. మన తెలుగునాడులో.

పరిస్థితులు, వాతావరణము సహకరించడం వలన తమిళనాడులో సంగీతం మూడుపువ్వులు ఆరు కాయలుగా వృద్ధిచెందినది. గొప్పవిద్వాంసులు కోకొల్లలుగా లభించడము, శిష్యులు శ్రద్ధాభక్తులతో సంగీతం అభ్యసించి కష్టపడి సాధకముచేసి సంగీతపుబాణీ వాసి తగ్గకుండా కాపాడి దేశమంతటా వ్యాపింప జేయడము వలన దక్షిణాది బాణీ ప్రకాశవంతముగా సుస్థిరంగా నిలిచింది.

ఒక ప్రాంతపు సంగీతానికి, వేరొక ప్రాంతపు సంగీతానికీ తేడా సంగీతబాణి ( పాడెపద్ధతి) లో ఉంటుంది. కృతి పాడడంలోగాని, రాగాలాపన చెయ్యడంలోగాని, గమకాలు పలకడంలోగాని, ఈ తేడా కనిపిస్తూ ఉంటుంది. ప్రసిద్ధమైన పాఠాంతరము (చిట్టా) తో " కృతులు" నేర్చుకోవాలి. ఒకరు పాడగా వినినంత మాత్రాన సరియైన పాఠాంతరము లభించదు. క్రమశిక్షణతో సాధించిన కీర్తనపాఠమే శుద్ధమైన బాణీలో వస్తుంది. వినికిడి మాత్రంగా నేర్చిన కృతులు సరియైన పద్ధతిలో విద్యార్థికి రావు. "రాగాలాపన" - అరాగభావమును వ్యక్తీకరించే సంగతులు, రాగములోని సంచారములు, ఆరాగములో వచ్చే స్వరములకు తగుమైన గమకములు, పాడిస్వరములు మొదటి, రెండవ, మూడవ కాలములు ఇవన్నీ కలిసి ఉంటాయి. 'సంగతులు' తు.చ,తప్పకుండా గురువువద్ద నేర్చుకుని బాగా సాధకం చేసి స్థిరపరచుకోవాలి. ఈ సంగతులకు కాలప్రమాణము, లయ ఏర్పాటులు, గమకములు చాలాముఖ్యం. వాటి నన్నిటినీ గమనించి సంగతి పాడాలి. ఈ సంగతులు పాడడంలోనే బాణీలో తేడాలు కనిపిస్తాయి. స్టేండర్డ్ బాణీలో పాడె వారి సంగతులు ఒకే మోస్తరుగా ఉంటాయి. ప్రతీరాగములోనూ ఉన్న సంగతులు శ్రద్ధగా నేర్చుకోవాలి.

రాగపు "సంచారములు" రాగము అభ్యసించి నప్పుడే పాఠం చెయ్యాలి. గ్రహస్వరములు, అంశస్వరములు, న్యాసస్వరములు గుర్తించి సంచారము అభ్యాసం చెయ్యాలి.

విద్వాంసులు పాడగా వినడంవల్ల ఈ జ్ఞానం పెంపొందుతుంది. వర్ణాలు,కృతులు. ఒక్కొక్క రాగములో అధికంగాపాఠంచేసిన కొలదీ ఈ సంచారములు అవగాహన అవతాయి. " గమకములు" పాటకు,

వాయిద్యమునకు జీవము. రాగములో ఏ స్వరాలు పొడిగా పలకాలో, ఏ స్వరాలకు ఏ గమకం పలకాలో తెలుసుకోవాలి. పలకవలసిన గమకాలు సరియైన కొలతతో, సరియైన పాళ్ళలో, సరియైన కాలప్రమాణములో ఉండాలి. పలికిన గమకానికి గీటురాయి రక్తి పలికినగమకాలకు జక్స్టాపొజిషన్, రిలీఫ్ ఉంటే రక్తిచెడదు.

ఈ గుణవిశేషాలన్నీ ఉన్నబాణీ ప్రశస్తంగా ఉంటుంది. ఇటువంటి బాణీ అవగతం చేసుకున్నాక "కచ్చేరీ చేసే నేర్పు " గురించి కృషిచెయ్యాలి. పాడబోయే కృతుల ఎంపిక చాలా ముఖ్యం. దురితకాలములోనూ, విలంబకాలములోనూ, రూపక, ఆది, చాపు. జంప తాళములలోను,రక్తి వక్ర అపరూపరాగముల నేర్పరచుకోవాలి. ఏ ఐటమ్ ఎంతసేపు పాడితే బాగుంటుందో నిర్ణయించుకోవాలి. ఎంచిన ప్రతీ ఐటమ్ లోనూ ఏదో ఒక విశేష మైన ప్రతిభ ప్రదర్శించాలి. నెరవు. స్వరకల్పన ఉచితమైన తావులలోనే రక్తి చెడకుండా రాగభావ పూరితంగా నిర్వహించాలి.

కచ్చేరీలో పాడిన ప్రతీ ఐటమ్ రక్తివంముగా ప్రతిభాసమన్వితంగా ప్రదర్శించడానికి తగిన తయారీలో ఉండాలి గాయకుడు. ఇందుకై ప్రత్యేక సాధకం చాలా అవసరం.

ఈ అవసరాలన్నీ గమనిస్తూ పెద్దల పర్యవేక్షణలో ప్రతీదినమూ పట్టుదలలో కచ్చేరీ సాధకం చేసే అలవాటు తమిళనాడలో ప్రతీ భావి విద్వాంసునికి ఉండడం పరిపాటయిపోయింది. ఈవిధమైన శిక్ష, కృషి, తయారీ ఆంధ్రప్రదేశంలో అరుదైనందువల్ల సంగీతం వికాసం చవిచూడలేదు.

ఇటువంటి పరిస్థితి 15-20 ఏళ్ళకు పూర్వం ఉండేది. ఇప్పటికాలములో కొంతమంది. గాయక గాయనీ మణులు దాక్షిణాత్యుల చూచి తాముకూడా వారి అడుగుజాడలలో సంచరిస్తూ పురోగమిస్తున్నారు. గాయకులతో పాటు నైలిను, మృదంగము, వేణువు, వీణ మొదలైన జంత్రగాన విద్వాంసులు కూడా తయారవుతున్నారు, ఈ విధమైన విశ్వామిత్ర పట్టుదలతో కృషి నిర్విరామంగా జరిగితే ఆంధ్రధేశంలో కూడా సంగీతం పైస్థాయి నందు కుంటుందని ఆశ.

సందేహం(2)

కర్ణాటక సంగీతంలో గమకానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. ప్రతీరాగానికీ ఆరాగానికి తగినట్లు గమకం ఇవ్వాలి. ఈ గమకం విద్యార్థులకు ఎలా పట్టుబడుతుంది? మంచి గమకయుక్తంగా పాడేందుకు విద్యార్థులు ఏమి చెయ్యాలి?

సమాధానం

ఏదైనా ఒక స్వరమును స్వరముగానే దాని స్థానములో పలికితే గమకమేమీలేని పొడి స్వరమవుతుంది. ఒక స్వరానికి అన్యస్వరముతోగాని, ఆ అన్యస్వరమునకు దానికీ ఉన్న (ఇంటర్వల్) అంతరముతోగాని సంబంధం కలిపించి పలికితే, ఆ రెండు స్వరముల సంబంధ విధానాన్ని "గమకం" అని అంటారు. ఇంకొక స్వరముతోకాని, స్వరాంతరముతోగాని ఉన్న సంబంధానికే "గమకం " అనిపేరు. నొటేషను రూపంలో గమలకాలను వ్రాయడానికి వీలున్నది. కాని, నొటేషనుతో వ్రాసిన గమకాన్ని యధారూపంగా పాడడానికి సూక్ష్మమైన స్వరజ్ఞానము, లయజ్ఞానము చాలా అవసరం . గమకమేమిటో అర్థమయేలాగ వ్రాసి చూపించవచ్చునుగాని, అగమకాన్ని పలికే సామర్థ్యము, సౌలభ్యము విద్యార్థికి ఉండాలి. అంటే సంగీతం పాడగలిగిన గిఫ్ట్ భగవత్ప్రసాదితమై ఉండాలి. గాత్రం ఎల్లాకావలిస్తే అలాగ పలికే నేర్పు విద్యార్థికి ఉండి యుండాలి. ఆ సౌకర్యం గాత్రంలో లేని విద్దార్థిఏత గమకం పాడించడం దుస్సాధ్యం. వీలైనంతమట్టుకు శ్రావ్యంగా పాడగలిగేలాగ తయారుచేయగలమేకాని గిఫ్ట్ లేని వారిని అనగా గమకం గాత్రంలో తూగని విద్యార్థులను విద్వాంసులగా తయారు చెయ్యడం సాధ్యం కాదు.

గమకాలన్నిటిలోనూ మూడు గమకాలు ఎక్కవగావినబడతాయి: "నొక్కు", "స్ఫురితము", "ఆందోళితము" పైస్వరము నుంచి క్రింది స్వరానికి, క్రింది స్వరమునుంచి పైస్వరాకిని, ఈ రెండు స్వరాలమధ్యనూ, గాత్రం ఊగించడమే అందోళిత గమకం.

"రిసస" "దపసా" అనే సంగతులు వలికేటప్పుడు "స్ఫురితం" గమకం పలుకుతుంది. రి రి స-స -ద ద -ప ప -అనే జంటస్వరాలు పలికేటప్పుడు రెండవ స్వరాన్ని "నొక్కు" గమకంతో పాడాలి.

ఈ మూడు గమకాలు పాఠం చెప్పి పలికించితే. పాడగా, పాడగా, ఈ గమకాలు విద్యార్థులకు స్వాధీనమయే అవకాశం ఉన్నది. ఓపికతో గురువులు ప్రయత్నం చెయ్యాలి.

సందేహం (3)

నవరాగమాలిక వర్ణం రచించిన దెవరు? ఇలాంటి రాగమాలికల రచన ఎప్పుడు మొదలైయింది?

సమాధానం : ఆదితాళ నవరాగమాలిక వర్ణములో మొదటి రెండు ఆవర్తములూ "కేదార" రాగంలో ఉన్నాయి, మూడూ నాలుగవ ఆవర్తములు శంకరాభరణరాగంలో కల్పితమయాయి. మూడవ ఆవర్తపు సాహిత్యంలో "శ్రీవెంకటేశ" అనే ముద్ర కనబడుతోంది. "శ్రీ వెంకటేశ", "శ్రీవెంకటేశ్వర" అనే ముద్రలు పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ వాడినట్లు అందరికీ తెలుసును. ఈ వర్ణం అతనిది కావచ్చును. తిరుపతి వెంకటేశ్వరుని దర్శించిన భక్తులు ఒకరిద్దరు వాగ్గేయకారులు కూడా "వెంకటేశ" అనే ముద్రతో సంగీత కల్పనలు రచించారని పెద్దలు చెప్పగావిన్నాను. ఈ అభిప్రాయాన్ని గౌరవిస్తే నవరాగమాలిక వర్ణం పట్నం సుబ్రహ్మణ్యం అయ్యరు రచన అని రూఢిగా చెప్పలేము.

మేళరాగ, జన్యరాగముల ఏర్పాటు జరిగినప్పటి నుండి జన్య రాగములలో రక్తినిచ్చే రాగములకు కూడా ప్రాధాన్యత చేకూర్చడానికి ఈ రాగమాలిక రచనలు కల్పించబడినవి, ఏకాలములో, ఎవరు ప్రప్రథమంగా "రాగమాలిక" రచించారో తెలుసుకోడానికి చారిత్ర్యాత్మక నిదర్శనాలు లేవు.

సందేహం(4)

పాము సంగీతం వింటుందని ప్రాచీనులు, వినలేదని అర్వాచీనులు అంటున్నారు. దీనిపై మీ అభిప్రాయం?

సమాధానం

మానవజాతికి, జంతుజాతికి కూడా శ్రవణేంద్రియాలుంటాయి, ఈ శ్రవణేంద్రియానికి రెండు భాగాలుంటాయి - పైకి కనబడే బాహ్య - ఇంద్రియము శరీరంలోపల, మనకు కనబడని అంతర్ - ఇంద్రియమూను పాముకి బాహ్య శ్రవణేంద్రియము ఉండదు. అంతర్ శ్రవణేంద్రియము మానవజాతికి వలెనే (కొద్ది తేడాలతో) ఉంటుంది. ఈ ఇంద్రియ సహాయముతో పాము ప్రతీ శబ్దాన్నీ గ్రహించగలదు. ఇందుకు సందేహం లేదు.

పాము శబ్దాన్ని గ్రహించే విధానం మనవి చేస్తాను. శబ్దం పుట్టినచోటు నుండి గాలిద్వారానూ కెరటాల(వేవ్స్) రూపంలో ప్రసారమౌతుంది. బాహ్య శ్రవణేంద్రియముగల మానవులు, జంతువులూ ఆ శబ్ద కెరటాలను గాలి నుండే గ్రహిస్తారు. బాహ్య శ్రవణేంద్రియము లేని పాము భూమిద్వారా ప్రసారమయే శబ్దాన్ని తన బత్రిఎముకల ద్వారా తనకున్న లోపలి శ్రవణేంద్రియముతో గ్రహిస్తుంది.

శబ్దం - భూమి - పాము. బత్రి ఎముకలు - పాము అంతర్ శ్రవణేంద్రియము. ఈవిధంగా గ్రహించిన శబ్దం తనకు హానికరమో కాదో వివరించుకుని, హాని కరమని తనకు తోచినప్పుడు బుస్సుమని పడగ విసురుతుంది. హానికరము కాదనితోస్తే, తనదారిని తాను పోతుంది. అందుకే పొలాలలో నడిచే రైతులు కిఱ్ఱు చెప్పులు తొడుక్కుని, మువ్వలు కట్టిన కఱ్ఱతో నేల మీద కొట్టుకుంటూ పోతారు. ఆ శబ్దాన్ని భూమి ద్వారా గ్రహించే పాములు వాటిదారిన అవిపోతాయి. అడ్డురావు.

పాములవారు బూరా ఊదుతూ ఉన్నంతసేపు, ఆ శబ్దం పుట్టిన దిక్కువైపు పడగ ఆడిస్తూ వింటుంది. దానికి విసుగు పుట్టినా, భయం తోచినా బుస్సుమని పడగ విసురుతుంది.

పాము శబ్దాన్ని వినగలదుగాని సంగీతం వినలేదు. పాము ముందు ఒక త్యాగరాజకీర్తనగాని రాగాలాపనగాని, చేసి చూడండి. మీకే బోధపడుతుంది. "పాము సంగీతం వినగలదో లేదో", సామాన్య మానవులే సంగీతం వినలేరు కొంతమంది. ఇక పాముల విషయం చెప్పాలా?

ఈ సందేహాలు పంపినారు కామేశ్
కాకినాడ

## శ్రీ కొమాండూరి శేషాద్రి అమెరికా పర్యటన

ఎస్.వి. మ్యూజిక్ కాలేజి, తిరుపతి, ప్రిన్సిపాల్ శ్రీ కొమాండూరి శేషాద్రి మూడు నెలలకు సమ్మర్ క్లాసికల్ మ్యూజిక్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ సందర్భముగా గాత్రము తరగతులను నిర్వహించుటకు వచ్చిన ఆహ్వానంపై అమెరికా వెళ్ళారు. అక్కడ కర్ణాటక సంగీతము ఆదరించువారెందరో ఉండటము, హృదయపూర్వకమైన నిజ సంగీత ఆరాధకులు మిక్కుటముగా మరియు పూర్తి సమర్పిత మనస్కులైన ప్రోత్సాహకులుండటము ఎంతో ఆనందోత్సాహ అపరిమిత అతిశయము సంతరించుచున్నది.

ఆగస్టు 28వ తేదికి సమ్మర్ వెకేషన్ ముగిసి ఇతర తరగతులు ఆరంభము కానున్నందున అంతవరకు సంగీత తరగతి నిర్వహణ సంతోషకరంగా సాగింది. కుమారి ద్వారం మంగతాయారు (మద్రాసు) వయొలిన్ టీచ్ చేయడానికి వెళ్ళారు.

శ్రీ 'తిరుమలై శ్రీనివాస' యం. మ్యూజిక్ (వోకల్) Mrudangam B. High. మరియు Light & Devotional Music set చేసి చాలా కాసెట్స్ రిలీజ్ చేసినారు. అంతేకాక వీరు కాషియో వాద్యము మిక్కిలి అనుభవముతో వాయించుచున్నారు. వీరు మృదంగ తరగతికి వచ్చారు. వీరంతా ఒక సమీప అతిథి గృహములో ఉన్నారు. ప్రజాదరణ - దక్షిణ దేశ సంస్కృతి భక్తి, ఆధ్యాత్మిక శబలత సంగీత నృత్యాలపై ఎనలేని గౌరవ ప్రతిపత్తి కలవారు ఇచ్చటి వారంతా. సుమారు 10 రోజులు క్లాసులు నిర్వహించి అటుపైన వాషింగ్టన్, డిట్రాయిట్, న్యూయార్క్‌లలో కచేరీలు చూచుకుని సెప్టెంబర్ 5న తిరిగి స్వదేశం చేరుకున్నారు.

ఇక్కడ శ్రీ డా. బాలమురళీకృష్ణ, శ్రీమాన్ కృష్ణమాచార్యుల వారి రచనలు, శ్రీమాన్ టి.యన్.సి.వి. వెంకట నారాయణాచార్యుల వారి రచనలు కొన్ని శేషాద్రిగారు చేసిన అపూర్వ వర్ణకృతులూ ఇచట వీరికి నేర్పారు.

7 ఏండ్లనుంచి 70 ఏండ్లవరకూ అన్ని వయోప్రమాణాలలోను విద్యార్థి సంఖ్య అట్లే సరళ నుండి కేవల రాగం తానం పల్లవిని నేర్చే విద్యార్థి బృందాలూ ఉండడం విశేషం.

ఇలాంటి ఆదరాభిమానాలున్న సంగీత అభివ్యక్తి ఉన్నవారు ఇకపై అరుదుగా మనదేశములో చూస్తామేమో! రానురాను అలాగ ఉందా మన పరిస్థితి అనిపించకమానదు.

వీరు సేకరించిన రికార్డులలో 1960 నుండి పాడినవే. సర్వశ్రీ డా. బాలమురళీకృష్ణ, శ్రీ నేదునూరి, కె.వి.నారాయణస్వామి, శ్రీ టి.కె. రాంగాచారి శ్రీ రామ్నాద్ కృష్ణన్ శ్రీ టి.యన్. శేషగోపాలన్ గార్లవి సేకరించారు. దీన్నిబట్టి వీరల ఉత్సాహం ఎలాంటిదో గమనించవచ్చు. ఇదివరలో త్రిచూర్ రామచంద్రన్, చారుమతి, టి.కె. గోవిందరావు, టి.ఆర్.యస్. ఆర్.కె. శ్రీకంఠన్, నియతాంకర వాసుదేవన్, యస్.ఆర్. జానకిరామన్, కుర్తాలం గోపాలం నాయర్, యం.కె. మోహన చంద్రన్, పెమ్మరాజు సూర్యరావుగారలు క్లాసులు చెప్పి యున్నారు (గాత్రం). శ్రీ శేషాద్రి ఈ సంవత్సరం మరలా సంవత్సరము ఎన్నుకోబడినారు. సంస్కృతం, తెలుగు, తమిళం, మళయాళ, కన్నడ, హిందీ భాషలలో క్లాసికల్ డివోషనల్ చెప్పారు. మరియు అన్నమాచార్య కీర్తనలు సుమారు 30 పైగా నేర్పి..... అన్నమాచార్య సంకీర్తనాంజలి గానం చేయించారు. అది బాగా జరిగింది. విడిగా వోకల్ కాన్సర్ట్ (15 జులై) మరియు ఆగస్టు 27 ఏర్పాటు చేసారు. ఇవికాక పలుచోట్ల ఇంగ్లీషు, తెలుగు, తమిళ, కన్నడ, భాషలలో చేసియున్నారు.

వీరికి సీటెల్ పాస్కో అనే ప్రాంతములలో ప్రొ. కొట్ర కృష్ణమూర్తిగారు ఇన్‌స్టాల్ చేసిన "ఎనాలసిస్ అవార్డ్" కు వీరిని 2000కు ఎంపిక చేసి (ఫ్లైట్ రిజర్వేషన్స్) దొరకనందున పోస్ట్‌లో మెయిల్ చేసారు. ఈ అవార్డు ప్రదాత శ్రీ కృష్ణమూర్తిగారు "కృతినాలిసెస్" పేరున ఎన్నో సద్గురు త్యాగరాజ, కృతులను మేళరాగ కృతులను శ్రీ కోటేశ్వరయ్యారు, బాలమురళీకృష్ణగార్ల కృతులను రాగ కృతి, భావ, ఓరియంటేషన్ చేసి విమర్శించి విపులీకరించేరు. ఆయన సేవ అపూర్వమైనది. వైజ్ఞానికమైనది.

ఆ అవార్డు వీరికివ్వడం ఇంకా వీరిని కృషి చేయమని గంభీరంగా చెప్పడం లాంటిది అని వీరు భావిస్తున్నారు.

## కొవ్వూరు - గౌడియ మఠంలో శ్రీ కృష్ణ భక్తి గానామృత ఝరి

పై మఠంలో కృష్ణాష్టమి వారోత్సవ సందర్భంగా 16 నుంచి 23 వరకు వరుసగా పురందర భజనమండలిలో కీర్తనలు, కె. వీణా శ్యామల, తల్లాప్రగడ చంద్రమతిగార్ల కర్ణాటక సంగీత భక్తి - కచేరీలు, 22న శ్రీమతి నేమాని కృష్ణశాంతి గారి ప్రత్యేక పురందరదాస కచేరీ 23న మల్లాది విరూపాక్ష శాస్త్రిగారి నారాయణతీర్థుల వారి గానామృత లహరిలతో ప్రతిధ్వనించింది. మఠాధిపతి దామోదర మహరాజుగారి కృష్ణ ప్రసాదం అనుగ్రహ ఆశీస్సులందాయి.

రెబ్బాప్రగడ రాజేశ్వరరావు

## షిరిడీ సాయిబాబా హరికథ

గణపతి నవరాత్రులలో 4-9-2000 శ్రీకాకుళంలోని విశాఖ 'బి' కాలనీలోని షిరిడీసాయిబాబా మందిరంలో దూసి బెనర్జీ భాగవతార్ స్వయంగా రచించి, ఇరవై రాగాలలో సుమధుర శాస్త్రీయ, లలిత బాణీల్లో స్వరకల్పన చేసిన షిరిడీసాయి చరిత్ర హరికథ విశేష భక్తులను పరవశింపచేసింది. వైలన్‌పై పాలకొండ లక్ష్మణరావు, మృదంగంపై ఐ.జె. సన్యాసిరావు సహకరించారు. మందిర కమిటి అధ్యక్షులు మధు విలేకర్ బెనర్జీని పట్టువస్త్రాలతో, నగదుతో ఘనంగా సత్కరించేరు. కథను చక్కగా రచించి నవరస భరితంగా గానం చేసినందుకు అభినందించారు. కార్యదర్శి ఢిల్లీరావు అభినందించారు.

## అమ్రపాలి సంగీత అకాడమీ

శ్రీ కొండె నరహరి శర్మ సంగీతానికి చేస్తున్న సేవల్లో భాగంగా "అమ్రపాలి - సంగీత అకాడమీ' అనే పాఠశాల జగిత్యాల-(తాలూకా)లో 2-8-2000న ప్రారంభించారు. కార్యదర్శి శ్రీమతి డా॥ విజయలక్ష్మిగారు, మంచి సంగీత ప్రియులు (1) అలాగే 4-8-2000న, జగిత్యాలలో తిరుమల - తిరుపతి దేవస్థానం ధర్మప్రచార పరిషత్ గీతా జ్ఞాన యజ్ఞంలో, శర్మగారు అరగంట కచ్చేరి చేసారు.

### చందాదారులకు విజ్ఞప్తి

అనివార్య కారణాల వల్ల చందా ముగిసిన వారికి రిమైండర్లు పంపలేకపోతున్నాము. పెద్ద మనస్సుతో చందా అయిన వారందరు వారంతట వారుగా చందా నందజేసి పత్రికా నిర్వహణకు దోహదం చేయవలసినదిగా కోరుచున్నాను.

\- సంపాదకుడు


### హంసధ్వని

**(ప్రఖ్యాత సంగీత కళాకారుల జీవిత విశేషాలు)**

"గానకళ" గౌరవ సంపాదకులు, విఖ్యాత రచయిత డా॥అవంత్స సోమసుందర్ "గానకళ"లో వెలువరించిన ప్రముఖ సంగీత కళాకారుల జీవిత విశేషాలను సంకలనం చేసి ప్రచురించిన పుస్తకమే హంసధ్వని. ఇందులో 19 మంది కర్నాటక, హిందుస్థానీ విద్వాంసుల చరిత్రలను 231 పేజీలలో పొందుపరిచారు. వెల కేవలంరూ. 25/- మాత్రమే. పోస్టేజి ప్రత్యేకం. ప్రతులకు "గానకళ" కార్యాలయం నెం. 30-1-29, రంగయ్యనాయుడు వీధి, కాకినాడ - 1కు వ్రాయవచ్చును.

(ADVT)

## భారతీయ సంస్కృతి - సంగీతము

శ్రీనేమాన వెంకటరమణ

భారతీయ సంగీతం అతి ప్రాచీనమైనది. వేదకాలం నుండి దీని ఉనికి కనిపిస్తుంది. సామవేదం నుండే సంగీతం ఆవిర్భవించింది. అప్పటి నుండి ఈనాటి వరకూ ఎన్నో రూపాంతరాలు చెందుతూ వచ్చింది. భారతదేశ చరిత్రను ప్రాచీన, మధ్య, ఆధునిక యుగ చరిత్రలుగా ఎలా చదువుతామో, భారతీయ సంగీత చరిత్రను కూడా అలాగే చదవవచ్చు.

వేదకాలం, పురాణేతిహాసాల కాలం ప్రాచీనమైనదైతే, సంగీత రత్నాకర ఆవిర్భావ కాలం నుండి మధ్యయుగం, చతుర్దండి ప్రకాశిక కాలం నుండి ఈనాటి వరకు, ఆధునిక, యుగంగా విభజించవచ్చు. ఆయాకాలాల్లో ఎన్నో సంగీత లక్షణ గ్రంధాలు ఆవిర్భవించాయి. ఎంతో మంది వాగ్గేయ కారులు ఉద్భవించారు. లక్షణకారులు తమ లక్షణ గ్రంథాలతో సంగీతాన్ని శాస్త్రబద్ధం చేస్తే, వాగ్గేయకారులు తమ తమ సంగీత రచనలతో భారతీయ సంగీత స్రవంతిని నిరంతరాయంగా ప్రవహించేటట్టు చేసేరు.

సామవేద గానంలో ప్రముఖంగా ఉదాత్త, అనుదాత్త, స్వరిత అనే మూడు స్వరాలు కనిపిస్తాయి. వేదకాలంలో నగరా, దుంధుభి, కార్కరి వంటి సంగీతవాద్యాల ప్రసక్తి ఉంది. రామాయణ, భాగవత పురాణాల్లో సంగీత ప్రసక్తి, ప్రశస్తి కనిపిస్తాయి. శ్రీరాముని కొలువులో లవకుశులు రామాయణ కథాగానం చేసినట్టు తెలుస్తోంది. అంతేగాక, భేరి, దుంధుభి, మృదంగ, ఘట, ఆడంబర, డిండిమ వంటి సంగీతవాద్యాల ప్రస్తావన ఉంది. పురాణపురుషలైన నారద తుంబురులు గానకోవిదులుగా మనకు తెలుసు. వారి తంబురలు వరుసగా మహతి, కళావతిగా ప్రసిద్ధి. వీణాపాణిగా చదువుల తల్లి, సరస్వతీదేవిని చూస్తాం. ఆమె వీణకి కచ్ఛపి అనిపేరు.

స్వర్ణయుగంగా కీర్తించబడ్డ గుప్తులకాలంలో సంగీత కళ కూడా గొప్ప వైభవాన్ని చవిచూసింది. సముద్రగుప్తుడు(క్రీ॥శ॥ 335 -380) స్వయంగా వీణా విశారదుడని చెప్పడానికి ఆనాటి నాణాలు సాక్ష్యమిస్తాయి. సముద్రగుప్తునికి చెందిన అలహాబాదు శాసనం ఈ విషయం ధృవీకరిస్తుంది. కాళిదాసు రచనల్లో సంగీతాంశాల ప్రసక్తి కనిపిస్తుంది. సుమారు 2వ శతాబ్ది కాలంలో రచించబడిన భరతుని 'నాట్యశాస్త్రం' సంగీతానికి కూడా ప్రధమ లక్షణ గ్రంథం. ఇందులో ఏడు శుద్ధజాతులు, పదకొండు వికృత జాతులుగా పిలువబడి గాంధర్వగానంగా, సంగీతం వినుతికెక్కింది. దీనిలో సంగీతాంశాల వివరణ ఒక క్రమపద్ధతిలో సాగింది. ఇంచుమించు భరతునికి సమకాలికులైన కోహలుని 'సంగీతమేరు', దత్తిలుని 'దత్తిలం' ప్రముఖ సంగీత లక్షణ గ్రంథాలుగా భాసించాయి. దత్తిలం శృతి, స్వర, గ్రామ, మూర్ఛన, తాన, వృద్ధి, శుష్క, సాధారణ, జాతి, వర్ణ, అలంకార అని 12 అధ్యాయాలుగా రచించబడింది.

ఇదేకాలంలో వెలువడిన సమగ్రమైన సంగీత లక్షణ గ్రంథం నారదీయ శిక్ష. దీనిని సంస్కృతంలో నారదుడు రచించాడు. ఋగ్వేద మంత్రాలు ఏకస్వరంతో గానం చేసేవారని, క్రమంగా మూడు నుండి ఏడు స్వరాలతో గానం చెయ్యడం జరిగిందని చెప్పేడు. సంగీత సప్త స్వర కూడటమని విశదపరచాడు. శృతి, స్వరం, మూర్ఛన, రాగం, గాయక గుణదోషాలు పేర్కొన్నాడు.

మొట్టమొదటిగా రాగం గూర్చిన ప్రస్తావన చేసిన గ్రంథం 'బృహద్దేశి' . మార్గ, దేశి రాగాల సమగ్రవివరణ ఈ గ్రంథంలో కనిపిస్తుంది. 9వ శతాబ్దికి చెందిన మతంగుడు దీనికర్త.

సుమారు క్రీ.శ. 1170 ప్రాంతంలో సంస్కృతంలో వెలువడిన సంగీత సుధాకరం ప్రత్యేకంగా పేర్కొనదగ్గ రచన. దీనికర్త చాళుక్యరాజైన హరిపాలుడు. ఇందులో వివిధ రకాలైన వీణలు, వేణవుల గూర్చి వివరించేడు. మార్గ, దేశి తాళాల వివరణ కనిపిస్తుంది.

ఈ యుగంలోనే వచ్చిన సంగీత లక్షణ గ్రంథాలు, మమ్మటాచార్యుని సంగీత రత్నమాల, సోమేశ్వరుని అభిలషితార్థ చింతామణి, జగదేక మల్లుని సంగీత చూడామణి, సోమ భూపాలుని సంగీత రత్నావళి. ఇక మధ్యయుగంగా లెక్కించదగ్గ కాలం శార్ఙదేవుని సంగీత రత్నాకర కాలంనుండి, గోవింద దీక్షితుని సంగీతసుధ కాలంవరకు. ఈ కాలంలో ప్రధానంగా చోటుచేసుకొన్న అంశాలు - పరమప్రామాణిక లక్షణ గ్రంథాలైన సంగీత రత్నాకరం, సోమనాథుని రాగవిబోధం, రామామాత్యుని స్వరమేళ కళానిధి ఆవిర్భావం. వీటితోపాటు భారతీయ సంగీతం రెండు ప్రధానశాఖలు.

12వ శతాబ్దంలో ఆవిర్భవించిన సంగీత రత్నాకరము సంగీత ప్రపంచంలో ప్రామాణిక గ్రంథం. కాశ్మీరి పండితుడైన శార్ఙదేవుడు దీనికర్త. నిశ్శంకుడుగా కీర్తించబడ్డాడు. స్వర గతాధ్యాయము, రాగ వివేకాధ్యాయం, ప్రకీర్ణకాధ్యాయము, ప్రబంధాధ్యాయము, తాళా ధ్యాయము, వాద్యాధ్యాయము, నృత్యాధ్యాయము అని 7 అధ్యా యాలుగా సంగీత రత్నాకరాన్ని వ్రాసాడు. ఈ సంగీత రత్నాకరానికి తరువాతి కాలంలో సుమారు ఏడు వ్యాఖ్యానాలు వెలువడ్డట్టు చెప్తారు. వీటిలో రాచకొండ సర్వజ్ఞ సింగభూపాలుని (క్రీ.శ.1330) సంగీత సుధానిధి అత్యంత ఉన్నతమైనది.

12,13 శతాబ్దుల కాలంలో ఉత్తర భారతంపై జరిగిన ముస్లింల దండయాత్రల వల్ల అక్కడి సంస్కృతి మార్పు చెందింది. ముస్లిం సంస్కృతి ప్రభావం సంగీతకళని కూడా వదలిపెట్టలేదు. పార్శీ అరబ్బు దేశాల సంగీత పద్ధతులు, ప్రయోగాలు మన సంగీత కళలో మిళితమై ఒక నూతన సంగీత పద్ధతి ప్రారంభమైంది. అదే హిందుస్థానీ సంగీతం. అల్లాఉద్దీన్ ఖిల్జీ (క్రీ.శ. 1296 -1315) ఆస్థానంలో ఉండిన

కవి, గాయకుడు, బహుభాషా పండితుడు అయిన అమీర్ ఖుస్రూ దీనికి ఆద్యుడు.

ముస్లిం దండయాత్రల ప్రభావం అంతగాపడని దక్షిణ భారతం తన సంగీత కళని అదే పద్ధతిలో కొనసాగిస్తూ, కర్ణాటక సంగీతంగా భాసిస్తోంది. రెండు సంగీత పద్ధతుల ప్రాథమిక సారూప్యాలు ఒక్కటే అయినా, ప్రదర్శనలో రెండు భిన్నధృవాలు. వేటికవే తమ తమ స్వంత వ్యక్తిత్వాన్ని నిలుపుకుంటూ విరాజిల్లుతున్నాయి. వాటి వివరాలు ఉత్తరోత్తరా పరిశీలిద్దాం.

విజయనగర సామ్రాజ్య వ్యవస్థాపకుడైన విద్యారణ్యుని 'సంగీతసార' సమగ్రమైన సంగీత లక్షణ గ్రంథం. రాగం గూర్చిన సమగ్ర వివరణ ఇందులో పొందుపరిచేడు. రాగాలాపన, దాని క్రమవృద్ధి గూర్చి చర్చించేడు. ఈ కాలంలోనే వెలువడిన సోమనాథుని (క్రీ.శ. 1609)రాగవిబోధం ప్రామాణికమైనది. ఈ గ్రంథంలో శృతిస్వరవేదిక, వినభేదవివేక, మేళవివేక, రాగవివేక, రాగరూపవివేక అంటూ అయిదు భాగాలుగా విభజించేడు. అటు సంగీత శాస్త్ర లక్షణంతోపాటు, అభ్యాసగానాల వివరణలు కూడా ఈ గ్రంథంలో పొందుపరచాడు. సంగీతకళలో స్వరములు, మేళముల ప్రాముఖ్యతను తెల్పుతూ 'స్వరమేళ కళానిధి' లక్షణ గ్రంథం ఆవిర్భవించింది. దీనికర్త రామామాత్యుడు. విజయనగర పాలకుడైన ఆరవీటి రామరాయల ప్రధానమంత్రిగా ఉన్నాడు.

ఈ కాలంలో వచ్చిన మిగిలిన సంగీత గ్రంథాలు: జాయకసేనాని నృత్య రత్నావళి, పార్శ్వదేవుని సంగీత సమయసారము, మోక్షదేవుని సంగీత సారకవికము, సుధాకలశుని సంగీతోపనిషత్సారము, దేవనభట్టు సంగీత ముక్తావళి, పెదకోమటి వేమారెడ్డి సంగీత చింతామణి, కుంభకర్ణుని సంగీతరాజము, జగద్ధరుని సంగీత సర్వస్వము, శుభంకరుని సంగీత దామోదరము భండారు లక్ష్మీనారాయణుని, సంగీత సూర్యోదయము వంటివి పేర్కొనవచ్చు.

ఇక ఆధునిక యుగపు సంగీత ప్రశస్తిని పరిశీలిస్తే, 17వ శతాబ్దిలో వెంకటమఖి విరచిత 'చతుర్దండి ప్రకాశిక' సంగీత రంగానికి గొప్పవరం.. గోవింద దీక్షితుని రెండవ కుమారుడే వెంకటమఖి. 72 మేళకర్తల పేరిట ఇతడు రూపొందించిన ప్రక్రియ సంగీత రంగంలో నేటికీ ప్రామాణికం. దీనిద్వారా వేలరాగాలు ఆవిష్కృతమైనాయి. ప్రస్తుత దక్షిణ భారత సంగీత చరిత్రలో ఈ చతుర్దండి ప్రకాశిక ఒక సువర్ణాధ్యాయాన్ని సృష్టించింది అంటే అతిశయోక్తి కాదు.

వీణ, శృతి, స్వర, మేళ, రాగ, ఆలాప, ఠాయ, గీత, ప్రబంధ, తాళ అని పది అధ్యాయాలుగా గల ఈ చతుర్దండి ప్రకాశిక పూర్తిగా లభ్యం కాకపోవడం దురదృష్టకరమే. 9వ అధ్యాయంలోని కొంతభాగం, 10వ అధ్యాయం పూర్తిగా లభ్యంకాలేదు.

సంగీత లక్షణ విషయం, అభ్యాసగానాల విషయాల గూర్చి సమగ్రంగా చర్చిస్తూ, 14 అధ్యాయాలుగా వ్రాయబడ్డ గ్రంథం 'సంగీత సారామృతం' తంజావూరు నేలిన తులజ మహారాజుచే రచించబడింది. నాదం, శృతి, స్వరం, గ్రామం, జాతి, తాన, రాగ మొదలగు విషయాలను సమగ్రంగా వివరించేడు.

మన శతాబ్దానికి దగ్గరగా, అంటే, 19-20 శతాబ్దులలో వచ్చిన సంగీత లక్షణ గ్రంథాల్లో తచ్చూరు సింగరాచార్య సోదరులు వ్రాసిన సంగీత పారిజాతం వీణ రామానుజయ్య వ్రాసిన సంగీత సర్వార్థసార సంగ్రహం, శ్రీనివాసయ్యంగార్ గాన భాస్కరం, తిరువత్తూరు త్యాగయ్యగారి పల్లవి స్వరకల్పవల్లి సుబ్బరామ దీక్షితులవారి సంగీత సంప్రదాయ ప్రదర్శిని ప్రముఖంగా పేర్కొనదగ్గవి.

శాస్త్రపరంగా సంగీత కళాభివృద్ధి ఈ విధంగా ఉంటే ప్రదర్శనా యోగ్యంగా దీని విస్తృతిని పరిశీలిద్దాం.

లక్షణ శాస్త్రానికి ఎటువంటి విఘాతం కలుగకుండా, తమ తమ సంగీత రచనలు ద్వారా ఎంతోమంది వాగ్గేయకారులు సంగీతకళని పరిపుష్టం చేసేరు. వాగ్గేయకారులు అంటే వాక్కుని గేయాన్ని కలిపి కూర్చేవారు. అంటే ఒక సంగీత రచనలో సాహిత్యాన్ని స్వరాన్ని కూర్చేవారు. దీనినే ధుతు మాతు కల్పన అంటారు. రెండింటిని ఒక్కడే చేస్తాడు కనుక ఇతనిని ఉభయకారుడు. బయకారుడు అని కూడా పిలుస్తారు.

అనేక మంది వాగ్గేయకారులు తమ తమ కాలాల్లోని సంగీత శాస్త్ర పరిధులకు లోబడి అనేక రచనలు చేసేరు.

జయదేవుని అష్టపదులు, అన్నమయ్య సంకీర్తనలు, రామదాసు కీర్తనలు, నారాయణతీర్థుల తరంగాలు, క్షేత్రయ్య పదాలు, త్యాగరాజ కీర్తనలు ఇలా ఎన్నో ప్రక్రియలు కర్ణాటక సంగీతరంగానికి సొబగులు తొడిగాయి. స్వల్ప తేడాలున్నా వాటి స్వరూప సారూప్యాలు ఒక్కటే. ఉదాహరణకు అన్నమయ్య కాలంలో సంకీర్తనల్లో ఒక పల్లవి, బహుచరణాలు ఉంటే త్యాగయ్య కాలానికది పల్లవి, అనుపల్లవి, ఒక చరణంగా రూపొందింది. అష్టపదులు పేరుతో జయదేవుడు వ్రాసిన గీత గోవిందం పల్లవి-ఎనిమిదేసి చరణాలు కల్గి ఉంటాయి. దక్షిణ భారత సంగీతం లేదా కర్ణాటక సంగీత ప్రశక్తి ఇలా వుంటే, ఉత్తర భారత సంగీతం లేదా హిందుస్థానీ సంగీత పరిణామం, అభివృద్ధిని చూద్దాం.

ముందే చెప్పుకొన్నట్టు,12,13 శతాబ్దాల్లోని ముస్లిందాడుల వల్ల, ఉత్తరభారతంపై ముస్లిం సంస్కృతి ప్రభావం వేళ్లూనుకొంది. పర్షియా, ఆఫ్ఘనిస్తాన్ వంటి దేశాల్లోని పండితులు, విద్వాంసులు భారతదేశానికి వలసవచ్చి, పంజాబు, ఢిల్లీ క్రమంగా గుజరాత్ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. ఛాలాకాలం వాళ్ళు ఇక్కడ స్థిరనివాసం ఏర్పరచుకోవడం వల్ల వారి సంస్కృతిని ఎంతో ప్రభావితం చేసింది. ఆ ప్రభావం సంగీత కళపైన

కూడా పడింది. తద్వారా భిన్నమైన సంగీతం ఆవిర్భవించింది. అదే హిందుస్థానీ సంగీతం.

హిందుస్థాని సంగీతానికి మూలపురుషుడు అబుల్‌హసన్ యుమినుద్దీన్ ఖుస్రూ. టర్కీ, పర్షియన్, అరబిక్, బ్రజ్ భాషలలో పండితుడు. ఢిల్లీనేలిన అల్లా ఉద్దీన్ ఖిల్జీ( 1296 -1316) ఆస్థానంలో ఉన్నవాడు.

ఖవాలీ, ఖయాల్, దృపద్, గజల్స్, తరానా వంటి హిందుస్థానీ సంగీత రీతులకు రూపకల్పన చేసేడు. అంతేగాక అతడు వాడుకలో వున్న వీణకి కొన్ని మార్పులు చేసి 'సితార్' పేరుతో హిందుస్థానీ సంగీతంలో ప్రవేశపెట్టాడు. 'సెహ్ -తార్' అనే పర్షియన్ పదమే సితార్.

షేర్షాసూర్, అక్బర్, షాజహాన్ వంటి మొగల్ చక్రవర్తులు కళాభివృద్ధికి బహుముఖంగా కృషి చేసేరు. ఈ కాలంలో హిందుస్థానీ సంగీతం ఒక స్థిరరూపం దాల్చింది.అక్బర్ స్వయంగా 'నకర్రా' అనే సంగీతవాద్యంలో విశారదుడు. షాజహాన్ చక్రవర్తి దృపద్ గాయకుడు. హిందుస్థానీ సంగీతానికి అపారమైన సేవచేసిన తాన్‌సేన్ అక్బర్ ఆ స్థానంలోనివాడే. తాన్‌సేన్ శిష్యులైన బైజుబావ్రా, రామ్‌దాస్, మనదలి, రాజాషమ్ముఖన్ సింగ్, రాణి మృగనయని ప్రఖ్యాత సంగీత విద్వాంసులుగా రాణించేరు. తాన్‌సేన్ కుమారుడైన బిలాస్‌ఖాన్ జహంగీర్ సభలో ప్రధాన సంగీత విద్వాంసుడుగా మన్ననల నందుకొన్నాడు.

కర్ణాటక సంగీతంలో కొన్ని సంప్రదాయాలు ఎలా వున్నాయో, హిందుస్థానీ సంగీతంలో ఘరానాలు వాడుకలో ఉన్నాయి.

గ్వాలియర్ ఘరానా హిందుస్థానీ సంగీతంలో మిగిలిన ఘరానాలకు తల్లి వంటిది. దీనికి మూలపురుషుడు నాథన్‌పీర్‌బక్ష్. అలాగే ఆగ్రా ఘరానాకు ఆదిపురుషుడు హాజీ సుజాన్‌ఖాన్. ఇతను తాన్‌సేన్‌కు అల్లుడు. జైపూర్ ఘరానాకు అల్లాఉద్దీన్ ఖాన్‌ఆద్యుడు. ప్రఖ్యాత కిరానా ఘరానా వ్యవస్థాపకులు అబ్దుల్ వాహిద్ ఖాన్, అబ్దుల్ కరీమ్ ఖాన్‌లు.

'ఖయాల్' గాన ప్రక్రియకు గ్వాలియర్, ఆగ్రా, జైపూర్ ఘరానాలు ప్రసిద్ధి. సాహిత్యపు విలువలు కూడి 'తుమ్రీ'లుగా గానం చేయబడే పద్ధతికి వారణాసి, లక్నో ఘరానాలు ప్రసిద్ధి.

ఈ శతాబ్దంలో ఎంతోమంది విద్వాంసులు తమ గానమాధుర్యంతో వాద్య నైపుణ్యంతో సంగీత సరస్వతికి స్వర నీరాజనాల నర్పించారు. ఎందరో మహానుభావులు. అందరికీ వందనాలు.

కళాదీపిక - సౌజన్యంతో

## సీతారామ గానసభ తెనాలి వారి 53వ వార్షికోత్సవ సభలు

సద్భక్తి సంప్రదాయ సంగీత సభగా గణుతికెక్కిన వీరి 53వ వార్షికోత్సవ సభలు 25.8.2000 నుండి 1.9.2000 వరకు స్థానిక లక్ష్మీప్రసాద్ కళ్యాణ మండపంలో వైభవంగా జరిగాయి. ఈ ఎనిమిదిరోజులు జరిగిన పాట కచ్చేరీలకు విచ్చేసిన రసికుల హృదయాల్ని అలరింపజేసే ఉన్నతస్థాయి సంగీతాన్ని గాయకులందరూ సమకూర్చారు. వ్యవస్థాపక కార్యదర్శి నారుమంచిసుబ్బారావు గారి 13వ వర్ధంతి కూడా ఈకార్యక్రమములో చోటు చేసుకుంది.

25న గానం చేసినది టి.యమ్.కృష్ణ మద్రాసు నివాసి. యువ గాయకుడు. వయస్సును మించిన సంగీతజ్ఞానాన్ని ప్రదర్శించి శ్రోతల్ని ఆకట్టుకొన్నాడు. స్పష్టమైన గాత్రం, మంచి జ్ఞాన సంపత్తి, ఇంపైన మనోధర్మాలతో గాయకుడు శ్రోతల్ని ముగ్ధుల్ని చేశాడు. శహనరాగ ఆది తాళ వర్ణంలో ఆరంభించి కృష్ణ యదుకుల కాంభోజ రాగాన్ని విస్తారంగా హృద్యంగా ఆలాపించాడు. దాన్ని అనుసరించిన శ్యామశాస్త్రి స్వరజతిగానం గాయకుని ప్రతిభను ప్రకటించింది. ప్రధానఅంశంగా తీసికొని పాడిన ఖరహర ప్రియ రాగాలాపన, " రామ నీసమాన మెవరు' అనే రూపకతాళ త్యాగరాజకీర్తన మిక్కిలి ఆకర్షణీయముగా ఉన్నాయి. ఈయనకు వయొలిన్‌పై శ్రీమతి దుర్గాభవాని, మృదంగంపై శ్రీ బి.వి.యస్. ప్రసాద్‌గారు చాలా సమర్థవంతంగా సహకరించారు. వీరిరువురు విజయవాడు ఆకాశవాణి కేంద్ర నిలయ విద్వాంసులే.

2న రోజు పాడిన డా.టి. లోకనాథ శర్మ (మద్రాసు) సంగీతలోకానికి , ముఖ్యంగా తెనాలి రసజ్ఞులకు చిరపరిచితులే. ఈయన కార్యక్రమం శ్రీరాగంలోని త్యాగరాజ 'పంచరత్న కీర్తన' ఎందరో మహానుభావులు' గానంతో వేగం పుంజుకొని రక్తిమార్గంలో పయనించింది. ఈయన ప్రధానంగా చేసిన కళ్యాణి రాగాలాపన, " నిధి చాలసుఖమా" అనే త్యాగరాజ చాపుతాళ కీర్తన రమ్యంగా సాగి శ్రోతలని రంజంపచేశాయి. వీరికి వయొలిన్ సహకారం శ్రీమతి దుర్గాభవాని సమకూర్చగా, మృదంగ సహకారం ప్రసాద్ యిచ్చారు. గాయకునకు ఆయన కుమారుడు టి. క్రిష్ణ సహకారగానం సమకూర్చటం విశేషం. క్రిష్ణకూడా శాస్త్రీయ సంగీతంలో డాక్టరేటు పట్టా కొరకు నాగర్‌కోయిల్ యూనివర్శిటిలో పరిశోధన చేస్తున్నాడు.

27న గానంచేసిన శ్రీమతి డి.వర్ధని (వరంగల్) మంచి జ్ఞానస్థురాలు. తమ వైదుష్యాన్ని అడుగడుగునా ప్రదర్శించి శ్రోతల్ని సంతృప్తి పరచారు. వీరు గానం చేసిన త్యాగరాజ కీర్తన " నగుమోము గనలేని నా జాలి ' ఆర్తితో అలరారింది. వీరు విస్తృతంగా ఆలాపించిన పూరికళ్యాణి రాగం, ఆ రాగములో పాడిన " నిన్ను వినా మది దిక్కెవ్వరు. " అనే శ్యామశాస్త్రి చాపుతాళ రచన మొత్తం కచ్చేరికి వన్నె తెచ్చాయి . వీరికి సహకరించిన శ్రీ పి. నందకుమార్ (గుంటూరు) శ్రీ పి. సతీష్‌లు, వయొలిన్, మృదంగాలపై తమకున్న ప్రావీణ్యతను ప్రదర్శించి కచ్చేరి విలువను ఇనుమడింపజేశారు.

28న గానంచేసిన కాశీనాధుని శివరావు (అడ్వకేటు, తెనాలి)నకు పి.

నందకుమార్ వయొలిన్‌పై విజయకుమార్ మృదంగంపై సహకారాన్ని అందించారు. వీరు ఈ గానసభ స్థాపించినప్పటినుండి సభతో సన్నిహిత సంబంధం కలవారు. సంగీతాన్ని వృత్తిగా స్వీకరించక పోయినా, ఒక స్థాయి వరకు ఉత్తీర్ణతను గడించి ఆర్తిని ప్రధానలక్షణంగా స్వీకరించి వీరు తమ గానాన్ని సాగించటం గమనిస్తాం. వీరి అభేరిరాగాలాపన "నగుమోము గననేని' అనే త్యాగరాజకీర్తన, మోహనరాగ విస్తరణ, "నను పాలింప నడచి వచ్చితివో" అనే త్యాగరాజ కీర్తన ప్రముఖంగా రసజ్ఞుల్ని తరియింప చేశాయి.

29వ తేదీన చెన్నై వాస్తవ్యులు ఎం.ఎస్. అనంతరామన్ వారి కుమారుడు ఎం.ఎ.సేతురామన్ ఎం.ఎ. క్రిష్ణస్వామి వయొలిన్ త్రయం తమ కచ్చేరిని నిర్వహించారు. వీరిది పరూర్‌బాణీ. దీనికొక ప్రత్యేకత వుంది. ఈ బాణీ వీరి కుటుంబానికే పరిమితమైంది. వీరికి గురువాయూరు దొర మృదంగ సహకారం అందించారు. వీరు ప్రధానంగా వాయించిన రీతి గౌళరాగం, ఆరాగంలోని జననీ నినువినా, తర్వాత చేపట్టిన ఖరహరప్రియ రాగం, ఆ రాగంలోని "చక్కని రాజమార్గము" అనే త్యాగరాజ కీర్తన శ్రోతల్ని ఆకట్టుకున్నాయి. ఈరోజు గురువాయూరు దొరైకు సీతారామగానసభ తరపున సన్మానసభ జరిగింది. సభ కార్యదర్శి టి.పి.శాస్త్రి గురువాయూరుదొరకు శాలువా కప్పి కొంతనగదు బహకరించారు.

30వ తేదీన జరిగిన ఒ.యస్.త్యాగరాజన్ గాత్రకచ్చేరి మొత్తం కార్యక్రమాల్లో మణిపూసగా భాసించింది. త్యాగరాజన్ గాత్రం పరిపుష్టి కలిగి మృధుమధురంగా వుంటుంది. వీరు తమిళులైనా పాడినవిన్నీ తెలుగు కీర్తనలే. తెలుగు ఉచ్చారణ స్కావిక్యరహితంగా వుంది. ప్రయోగించిన సంగతులు స్పష్టతను సేకరించుకొని వినసొంపుగా విరాజల్లాయి. మొత్తం కచ్చేరి ఉన్నత ప్రమాణాలతో సాగింది. వరాళి రాగాలాపన 'ఏటి జన్మమిదిరా' అనే త్యాగరాజ కీర్తన ప్రధానాంశంగా పాడిన కాంభోజి రాగ ఆలాపన. ఓ రంగశాయి అనే త్యాగరాజ కీర్తన విశిష్టమైన పద్ధతిలో గానం చేయబడ్డాయి. వీరికి వయొలిన్‌పై ఎం.ఎ. కృష్ణస్వామి మృదంగంపై గురువాయూర్‌దొరై మోర్సింగ్‌పై బి.వి.ఎస్ ప్రసాద్ సహకరించి కచ్చేరి విలువలను పెంచారు. తన అవర్తంలో మృదంగంపై గురువాయూర్ దొరై ప్రదర్శించిన ప్రతిభ మృదంగ విద్వాంసులలో ఆయనకున్న స్థానాన్ని మరొకసారి గుర్తు చేసింది.

31వ తేది ఆకాశవాణి, విజయవాడ సంగీతకార్యక్రమ సంచాలకుడు యు. సుధాకర్ గాత్రకచ్చేరి అంపోలు మురళీకృష్ణ వయొలిన్‌పై, ఎం.ఎల్.ఎన్.రాజు మృదంగంపై సహకారాలతో వినువిందుగా సాగింది. వీను గానంచేసిన వాటిలో ప్రధానంగా పేర్కొనదగినవి(1) కలకత్తా కృష్ణమూర్తి రచన మోహన కళ్యాణిరాగంలోని "సంగీత సామ్రాజ్య సంచారిణీ" అనే కీర్తన, (2) పూర్వికళ్యాణి రాగాలాపన, ఆ రాగంలో పాడిన" పరమపావన, అనే పూచి శ్రీనివాసయ్యంగారిది.

1.9.2000న సభ కార్యదర్శి టి.పి.శాస్త్రిగారి జన్మదినాన్నికూడా పురస్కరించుకొని కచ్చేరి ఏర్పాటు చేయబడింది. ఈరోజుగానం చేసిన శ్రీమతి యం.సుధారాణి (విశాఖపట్నం) బాగా ప్రచారంలో వున్న గాయనీమణి. వీరి గాత్రం మధురమైందేగాక పరిపుష్టి కలిగి నిండుదనంతో అతి శ్రావ్యంగా ఉంటుంది. అన్ని అంశాలలోను ప్రధానంగా స్వరజ్ఞానంలో వీరి పాండితీగరిను, కృషి, స్ఫుటంగా వీరిపాటలో ప్రతిబింబిస్తాయి. కుంతలవరాళి రాగాన్ని చేపట్టి దాన్ని అన్నిస్థాయిల్లో విస్తరించిన తీరు స్వాతి తిరునాళ్ యొక్క 'భోగీంద్రశాయినం' అనే కీర్తన గానం చాలా హృద్యంగా వున్నాయి. హరహర ప్రియరాగాలాపన "చక్కని రాజమార్గమే" అనే త్యాగరాజు కీర్తన "కంటికి సుందర" అనేచోట నెరవు, స్వరకల్పన గాయని యొక్క ప్రజ్ఞా పాటవాన్ని వ్యక్తీకరించాయి. వీరికి విజయవాడ ప్రభుత్వ కళాశాల లెక్చరర్ శ్రీమతి కృష్ణవేణి వయొలిన్‌పై చాలా సమర్థవంతంగా సహకరించారు. అట్లే విజయవాడ ఆకాశవాణి నిలయవిద్వాంసులు సద్గురు చరణ్ మృదంగంపై సహకరించి కచ్చేరి రక్తికి తోడ్పడ్డారు. సభ కార్యదర్శి టి.పి శాస్త్రి గారికి ఆయన జన్మదిన సందర్భంగా అభిమానులు చేసిన సన్మానం సభా కార్యక్రమంలో భాగంగా నిర్వహింపబడింది. చివరగా సభా కార్యదర్శి వందన సమర్పణతో ఎనిమిది రోజుల కార్యక్రమాలు ముగిసాయి.

### శ్రీ ఎన్.సి.హెచ్ కృష్ణమాచార్యుల వారి కనకాభిషేక వివరాలు

23-7-2000న విజ్ఞాన మందిరం, గుంటూరులో శ్రీమాన్. ఎన్.సి.హెచ్.కృష్ణమాచార్యులగారు వారి కనకాభిషేకం ముందు రాఘవేంద్రాచార్యులు సంగీత విద్వాంసులు, వృద్ధులు. వారిని సవినయముగా శాలువా, నూతనవస్త్రాలతో సన్మానించి సత్కరించిరి. అప్పుడు కొద్ది పాటి సమయం ఆచార్యులవారు ప్రశంగించారు. వారు "గుంటూరు చాలా ప్రసిద్ధి గల ఊరు అని చెపుతూ అనేక విద్వాంసులు ఈ ఊరులో పుట్టి పెరిగి పెద్దపెద్ద విద్వాంసులుగా పేరు గన్నారని. అట్టిగడ్డ మీద వారు 77 ఏళ్ళ క్రింద కుగ్లర్ ఆసుపత్రిలో జన్మించారని చెప్పేరు. ఏ టౌన్‌లో లేనంత మంది ఈ గుంటూరులో వెనకటికి విద్వాంసులు ఉండెడి వారని వారి అందరితో సభతో పరిచయాలు ఉన్నాయని అందులకే గుంటూరు అంటే ప్రత్యేక అభిమానం ఉందని అన్నారు. విద్వాంసులలో మొట్టమొదట వయోవృద్ధులు, పెద్ద వారైన పర్వతనేని వీరయ్య చౌదరి ఒకరు. వారు స్వాతంత్ర్య సమరయోధులు. పురాణం కనకయ్య శాస్త్రి, నల్లాన్ చక్రవర్తుల వెంకట నారాయణాచారి, కొమందూరి అనంతాచారి గొప్పవైణికులని, బలిజేపల్లి సీతారామయ్యగారు, మహావాది వెంకటప్పయ్య శాస్త్రిగారు 30సం॥లు ఆంధ్ర దేశాన్నంతా తన సంగీత ప్రతిభతో సమ్మోహితులను చేసారని అన్నారు.అంతియేకాక చదలవాడ సుబ్బయ్యగారు గొప్ప వయొలిన్ విద్వాంసులు వింజమూరి వరదరాజ

అయ్యంగారి మొ॥గు మహాను భావులు పుట్టిన గడ్డ గుంటూరు పట్టణము అని అన్నారు.

శ్రీమాన్ కృష్ణామాచార్యులువారు తనకు ఎవరైనా సన్మానం తలపెట్టిన ఆ సంగర్భంలో ముందుగాగాని తరువాతగాని విద్వాంసులను సన్మానము చేయడం అన్నది వ్రతంగా పెట్టుకున్నారని తెలిపారు. వారి కనకాభిషేకమునకు ముందు శ్రీరాఘవేంద్రాచారిని సత్కరించారు. 7 ఏళ్ళక్రితం వారికి సన్మానము జరిగినప్పుడు 6గురు సంగీత విద్వాంసులకు సన్మానము చేసినట్టు చెప్పారు. అదే విధంగా ఇటీవల కళా జీవిత షష్టిపూర్తి సందర్భంగా జనవరి 7,8,9 తేగీలలో కొంతమంది విద్వాంసులకు సన్మానము చేసినట్టు తెలిపారు. ఈ కనకాభిషేకము చాలా వ్యయప్రయాసలతో కష్టపడి దాదాపు 2 నెలలుగా ఒక పెద్ద పెళ్ళి ప్రయత్నం చేసిన డా॥ రమణారావు సూర్యలక్ష్మి దంపతులను మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నామని వారు తెల్పేరు.

ప్రసాద రాఘుకులపతిగారు ప్రసంగిస్తూ శ్రీమాన్ కృష్ణమాచార్యుల వారికి కనకాభిషేకము తలపెట్టిన దంపతులిద్దరినీ ముఖ్యంగా వారి సంకల్పం మెచ్చుకోదగ్గ విషయమన్నారు. శ్రీకృష్ణమాచార్యులు వారు ఏ గంధర్వలోకం నుండిదో వచ్చేరంటే అతిశయోక్తి కానేరదు. అంతరంగముగా ఎన్నో శాస్త్రాలను ఎరింగి బహిరంగ మానవ గంధర్వుడుగా వారు భాసిల్లుతున్నారు. ఆంధ్రజాతికి ఆయన సంగీత శాస్త్రాలన్నింటిలోను పరిశీలించి, పరిష్కారములు తెల్పిన మహానుభావుడు. 96 కోట్ల రామతారకమంత్రాన్ని త్యాగరాజుగారు చేసేరంటే అది సాధ్యమేనా అని ప్రశ్నించగా వారు ఎలా సాధ్యపడుతుందో పరిష్కారము తెల్పేరు.

శ్రీమాన్ కృష్ణమాచార్యులువారిని ఒక 30 సం॥ వెనకకు వెళ్ళి చూస్తే వారు ఎంతో అందమైన వ్యక్తి. కాంతితో ప్రకాశించే శరీరము కలవారు కుండలాలు పెట్టుకొని అల్లసానపెద్దన్నగారు ప్రవరాఖ్యుని వర్ణించినట్టుగా ఉండేవారు. నిండుగా పొందికగా ఏ విప్రనారాయణ రెండో, ప్రవరుదో అన్నట్టు ఉండేవారు. నిజంగా ఆంధ్రజాతికే గర్వకారణం కృష్ణమాచార్యులుగారు. వారికి కనకాభిషేకము జరపడం అందులో పాల్గొనడము చాలా సంతోషమైన విషయం అని అన్నారు కులపతి గారు.

ముఖ్యఅతిథి ఎమ్.ఎస్. శాస్త్రి

శ్రీమాన్ కృష్ణమాచార్యులవారి కనకాభిషేక మహోత్సవములో పాల్గొనడం అదృష్టముగా భావిస్తున్నానని శాస్త్రిగారు అన్నారు.

చుక్కా ఏసురత్నం - మేయర్

సంగీతసాహిత్యములకు చాలా విశిష్టత ఉంది. సంగీతాన్ని ఆస్వాదించని ప్రాణి ఉండదు. రంజింప చేయడానికి సంగీతము ఉండాలి. దైవసాన్నిధ్యాన్ని చేరుకోవడానికి సంగీత మేమూలము. శ్రీమాన్ కృష్ణమాచార్యులుగారు ఎంతోమంది శిష్యులను తయారు చేస్తున్నారు. వారి కృషికి నమస్కరిస్తూ ఈ కనకాభిషేకంలో పాల్గోనడానికి అవకాశము కల్పించిన డా॥ రమణారావు, సూర్యలక్ష్మి ఇరువురికి ధన్యవాదాలు తెల్పుమన్నాను.

బుర్రా సీతారామశాస్త్రిగారు

ముందుగా జ్యోతిప్రజ్వలన చేసారు. కృష్ణమాచార్యులవారికి గుంటూరులో కనకాభిషేకము జరగడం చాలా విశేషము. అందులో పాల్గొనే భాగ్యం గలగడంతో నా జన్మసార్థకత చెందిందన్నారు.

దీక్షితులుగారు

నీరు సన్మాన పత్రాన్ని సంస్కృతములో చాలా చక్కగా వ్రాసారు. వారే సభాముఖంగా చదివారు. కృష్ణమాచార్యులవారు కళాపిపాసకు అందరికీ జ్ఞానమేసుందవంటివారు. కృష్ణుని పెదవులపై ఆడు వేణువే. సామవేద స్వరూపాన్ని, సాహిత్యాన్ని మేళవించుకొని మనుష్య రూపంలో జన్మించినట్టుగా ఉందని. అంతియేకాక వేణువుని వీడలేని కృష్ణుడు, కృష్ణనామాన్నే శ్రీమాన్‌కృష్ణమాచార్యులు పెట్టుకున్నారా అన్నట్టు ఉందని అన్నారు. పంచభూతాలు శ్రీకృష్ణుని నుంచి ఉద్భవించినట్టుగా పంచశాస్త్రాలను పఠించినట్టి అందలి విషయాలను కూలంకషంగా తెలుసున్న పండితులు, నిష్ణాతులు అయిన శ్రీమాన్‌కృష్ణమాచార్యులు గారు ఒక విశ్వరూపాన్ని చూపిన మహావిష్ణు స్వరూపంలా భాసిల్లుతున్నారు. అటువంటి మహామనిషికి ఈ సన్మాన పత్రం నేను వ్రాయుటం నా అదృష్టంగా భావిస్తూ కనకాభిషేక సంకల్పము తలపెట్టిన దంపతులు ఇద్దరూ ధన్యులని తెల్పేరు.

శ్రీమతి సూర్యలక్ష్మి

ఏ వ్యక్తి అయినా ఒక కళలో నిష్ణాతులవటం సహజమే. కాని శ్రీమాన్ కృష్ణమాచార్యులుగారు బహుముఖప్రజ్ఞాశాలి అనుటలో అతిశయోక్తికానేరదు. అటువంటి సంగీత సాహిత్య సరస్వతికి, చంద్రునికి ఒకనూలుపోగులా. ఉడతాభక్తిగా మేముతలపెట్టిన కనకాభిషేకం వారు అంగీకరించి మా సత్కారాన్ని అందుకొన్నందుకు వారికి మేము ఎంతగానో ఋణపడి ఉన్నాము. వారికి పాదాభివందనములు తెల్పుకుంటున్నాము. జనరంజని మ్యూజిక్ అకాడమీ పక్షాన.

ఎన్.లక్ష్మి నారాయణ

కళలకు ఆదరణ తగ్గుతున్నా 5 గురువచ్చినా 10 మంది వచ్చినా సంగీత సభలను నిర్వహిస్తూనే వస్తున్నాము. అటువంటి తరుణంలో విజ్ఞాన మందిరము హాలు అంతా నిండి మొత్తం ప్రోగ్రాము అంతా ఉండి విని కూర్చొన్నారంటే మళ్ళీ కళలకు మంచిరోజులు వస్తున్నాయని అనడంలో సందేహము లేదు. రాత్రి 10గం॥లకు కూడా ప్రేక్షకులంతా ఉన్నారంటే చాలా సంతోషించ వలసిన విషయము. మీరంతా ఉండి శ్రీమాన్ కృష్ణమాచార్యుల వారి కనకాభిషేకము దిగ్విజయం చేసారని సంతోషాన్ని తెల్పేరు.

డా॥ రమణారావుగారు

వందన సమర్పణలో ఈ కనకాభిషేక మహాయజ్ఞాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెల్పుకుంటున్నామన్నారు.

డా॥ రాజ్యలక్ష్మి నాట్యప్రదర్శన

25-8-2000న స్థానిక విశాఖ మ్యూజిక్ అకాడమీ మరియు ఆంధ్రా యూనివర్సిటి కల్చరల్ ఫోరం ఆధ్వర్యంలో డా॥రాజ్యలక్ష్మి బృందం నృత్య ప్రదర్శన జరిగింది. ఎ.యు.రిజిస్ట్రార్ శ్రీ కె.ఎమ్ నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. టి.వి. ప్రభావంతో నృత్యం, సంగీతం వంటి భారతీయ సంప్రదాయ కళలపై ఆసక్తి ప్రజలలో సన్నగిల్లి పోతోందని విచారం వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలకు ప్రజలు ఇతోధికంగా రావడం, మిత్రుల కుటుంబాలను తీసుకుని రావడం ద్వారా, కళలను కళాకారులను ప్రోత్సహించాలని, సభలకు ఊరకంగా సమ ముగ్గురు ఇవ్వాలని ఆర్తితో కూడిన చక్కని సందేశాన్నిచ్చి, కళాకారుల సందరినీ పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ప్రముఖ కళాసేవకులు, కళాపోషకులు, కళారాధకులు, విశేషించి, విశాఖ మ్యూజిక్ అకాడమీకి గణనీయమైన సేవలనంగించిన స్నేహశీలి, నిగర్వి, శ్రీ భాగవతుల కాశీశంకర్ అకాలమరణం పట్ల సంతాపాన్ని వ్యక్తంచేస్తూ సభ రెండు నిమిషాలు మౌనం పాటించాక సభ ప్రారంభమయింది.

శ్రీమతి డా॥రాజ్యలక్ష్మి (పిహెచ్.డి ఇన్ జువాలజీ, ఎ.యు) ముందుగా వినాయక కౌతం అంశాన్ని ప్రదర్శించారు. తరువాయి లక్ష్మీప్రవేశదరువు అంశంగానూ ఆమె ప్రదర్శించారు. కృష్ణపారిజాతం బ్యాలెలో ప్రధాన అంశం. సత్యభామగా శ్రీమతి రాజ్యలక్ష్మి, కృష్ణుడుగా కు॥శ్రీలలిత భామ ప్రవేశదరువు, మదనదరువు, లేఖ, శకునాలు-నీలమేఘశరీర -అంశాలను ప్రదర్శించారు. మధ్యలో ఒక సోలో ఐటమ్ "కొలువైతివారంగశాయి " కు॥కావ్య ప్రశంసా పూర్వకంగా చేసింది. గురువు చెప్పింది చెప్పినట్లు - అచార్య రామలింగశాస్త్రిగారి మాటల్లో చెప్పాలంటే "లేడిపిల్లలా చెంగు చెంగున గంతులు వేస్తూ" అత్యంత భక్తితో ప్రదర్శించింది. హావభావప్రదర్శన, అభినయంలో పరిణితి, శారీరక, మానసిక వికాసంతో యుక్తవయస్సులో అబ్బుతాయి. ఆ అమ్మాయి వయస్సుకు తగ్గట్లు గురువు ముద్రను యథాతథంగా ప్రదర్శించిన చి॥ కావ్యకు మంచి భవిష్యత్తు ఉంది. కృష్ణపారిజాతం బ్యాలెకి ముందు పరిచయవాక్యాలు ప్రయోక్త, రంగస్థలిపైకి వచ్చి, పాశ్చాత్యులను సైతం మురిపించే ముచ్చటైన 'జారు' గమకంతో ఆంగ్ల భాషలో, చక్కని తెలుగు నాటి 'తెలుగు' ల మధ్య జరిగే సంప్రదాయ నాట్యసంగీత కార్యక్రమాలకు ప్రయోక్తలు తెలుగు భాషనే ఎంచుకోవడం సముచితం. శ్రీశ్రీపాద వెంకన్నగారు (సంయుక్త కార్యదర్శి) స్వాగతం పలికిన ఈ సభను వి.మ్యూ.అ.అధ్యక్షులు అచార్యరామలింగశాస్త్రి తనదైన శైలిలో సమీక్షించారు. ఒకానొక రోజు ఎ.యు. అంబేద్కర్ హాలులో జరుగుతున్న ప్రదర్శన కరెంటు పోవడంతో నెలకొన్న పరిస్థితి ప్రత్యక్ష సాక్షియైన ఒక కళాభిమాని స్పందన చెప్పుకోదగ్గది నాటి సభ వి.ఎమ్.ఎ, ఎ.యు కల్చరల్ ఫారమ్ ఆధ్వర్యంలో జరుగుతున్నది. ఇకపై వి.ఎమ్.ఎ జరిగినపుడల్లా ఆ హాలులో జనరేటరు స్వయంగా ఎరేంజ్ చేసే బాధ్యతను వహించారు. ఆ కళాభిమాని దేశంలో ఎన్నో చోట్ల ప్రతిష్ఠాత్మక ప్రదర్శనల నిస్తూ కన్నవారికి గురువుకు పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెడుతున్న నాట్య కళాకారిణి కు॥ సిహెచ్.నీలిమ తండ్రి శ్రీసిహెచ్. సత్యానంద్ - ఆకళాభిమాని ! వారి ఉత్తమ ఆదర్శానికి అభిమానానికి జోహార్!

డా॥ పేరాల బాల మురళీ కృష్ణ

## సుందరపల్లి క్లారినెట్ కచేరీ

స్థానిక విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యాన కళాభారతి ఆడిటోరియంలో 26-8-2000 సాయంసమయాన కళాప్రవీణ శ్రీ సుందరపల్లి సూర్యనారాయణ మూర్తిగారి క్లారినెట్ కచ్చేరీ జరిగింది. అకాశవాణి విశాఖపట్నం కేంద్రం ఎస్.డి శ్రీ పి.రాజారావు ఐ బి.ఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. "కంటికి సుందరతరముగు రూపము' 'అన్నారు. అయ్యవారు నాద సౌందర్యం. చెవులకు క(వి)నపడేట్లుంది. గనకే ఆయన "సుందరపల్లి" సూర్యనారాయణ మూర్తి అనిపించేట్లు జరిగిందీ క్లారినెట్ సభ. రాదాచూయింటి దాక (అసావేరి) మరకతవల్లీ(కాంభోజి) షణ్ముఖప్రియలో రాగం, తానం, పల్లవి అంశాలుచోటు చేసుకున్నాయి. "అంద మాదిరి సుస్వరమానక్లారినెట్ వేరెయిల్లె" అని మహావాయులీన విద్వాంసుడు శ్రీ.ఎమ్.ఎస్ గోపాలకృష్ణన్ ప్రశంసలందుకున్న శ్రీ సుందరపల్లి కళాప్రవీణత్వం, నాదోపాసన-షణ్ముఖప్రియయై వెల్లివిరిసింది. శ్రీ కొమాండూరి కృష్ణమాచార్యులుగారి వాయులీన సహకారం కర్ణపేయంగా ఉంది. తనకమానుతో 'మాను' నైనా చిగురింప చేసే మెత్తదనం ఆయన సొత్తు.

మాధుర్యం, గాంభీర్యం - ఆనందం అహ్లాదం, సొగసు హొయలు అన్నీ ముచ్చటగా ముడులువేసిన మృదంగనాద మూర్తి ముళ్ళపూడి శ్రీరామమూర్తి. తన మృదుస్పర్శచే పులకించేది గనుక అది 'మృదంగం' అని పిస్తుంది. ఆయన మృదంగం వాయించే తీరుచూస్తే.

డా॥ పేరాల బాల మురళీకృష్ణ

## గుంటూరు శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం

ఆధ్వర్యంలో ఆగష్టు 27తేదీన, బాలానందకేంద్రములో శ్రీమతి ఎమ్.అన్నపూర్ణ గాత్ర సంగీత కచ్చేరి జరిగినది. ప్రక్కల నిలబడి (ఖరహర ప్రియ) మొదలైనవి. రాగాలాపన స్వరకల్పనతో ఇంపుగాపాడి ప్రధానాంశముగా. శంకరాభరణరాగం - రాగం -తానం -పల్లవి-పాడి -శ్రోతల కరతాళ ధ్వానాల నందుకున్నారు. శ్రీ ఆర్.దినకర్ - వయొలిన్ పై - శ్రీ ఎస్. కిరణ్‌కుమార్. మృదంగముపై చక్కని

సహకారాన్ని అందించారు. ఆనాటి ముఖ్య అతిథి శ్రీ జి.వై.ఎన్. బాబు (కార్యదర్శి బాలానంద కేంద్రం) కళాకారులకు జ్ఞాపికలను అందజేశారు.

బి.ఎస్.ఆర్. శాస్త్రి

## విజ్ఞాన సమితి, హైదరాబాదు

27-8-2000న కుమారి కోలవెన్ను వసంత లక్ష్మి సంగీత కచేరీ ఏర్పాటు చేసింది. ఈమె అమెరికాలో అమ్మగారి వద్ద సంగీతం నేర్చుకుంటున్నారు. ప్రస్తుతం అన్నవరపురామస్వామిగారి వద్ద సంగీతంలో మెళకువలు నేర్చుకుంటున్నారు. నృత్యం నేర్చుకున్నారు. వైద్య విద్యనభ్యసించుచున్నారు.

ఈమె (వయస్సు 17 సం॥) శాన్‌ఫ్రాన్సిస్‌కో, లాస్ ఏంజెల్సు పట్టణాలలో కచేరీలు చేసారు. ఈ మధ్య ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినప్పుడు విజయవాడ, మచిలీపట్నంలలో గూడా కచేరీలు చేసారు. తిరిగి అమెరికా వెళ్తూ హైదరాబాదు వచ్చినప్పుడు విజ్ఞాన సమితి ఈ కచేరీ ఏర్పాటు చేయడమైనది.

సునాద వినోదినిలో దేవాది దేవ మైసూరు వాసు దేవాచారి కృతిని రమ్యంగా గానం చేసారు. మరియు షణ్ముఖప్రియ రాగంలో "రాగం తానం పల్లవి" సమర్థవంతంగా పాడి వినిపించారు.

అమెరికాలో వుంటూ ఇంత చిన్న వయస్సులో చక్కని సంగీతం సాంప్రదాయబద్ధంగా నేర్చుకుని కచేరీలు చేసే సామర్థ్యం సంపాదించటం మెచ్చుకోదగిన విషయం. ముందు ముందు ఇంకా అభివృద్ధిలోకివచ్చి యీమె మన సంగీతాన్ని దేశ విదేశాలలో వినిపిస్తారని ఆశిద్దాము.

శ్రీరమేష్ పాయి వయొలిన్ పైన శ్రీ కొణికి శాయి శ్రీనివాస్ మృదంగంపైన సహకరించి కచేరీని రక్తి కట్టించారు. శ్రీమతి శేషులత తెలుగు విశ్వ విద్యాలయం సంగీత అధ్యాపకురాలు 'విజ్ఞాన సమితి' తరపున జ్ఞాపికను అందజేసి కుమారి వసంతలక్ష్మిని ఆశీర్వదించారు.

సూరి వెంకటేశ్వర్లు

## నూతన విద్యార్థుల ప్రవేశ మహోత్సవం

నూతన విద్యార్థుల ప్రవేశ సందర్భంగా (మొదటి సంవత్సరం విద్యార్థుల ) సరస్వతి పూజ కార్యక్రమం 18-8-2000 ముందుగా కళాశాల అధ్యాపకులు పురుషోత్తం, రవిచంద్రబాబుగారి నాదస్వరం, డోలు కార్యక్రమంతో మొదలైనది. ఆ తరువాత సరస్వతి పూజా కార్యక్రమం అయినది. ప్రిన్సిపాల్ శ్రీమతి పూసర్ల మనోరమగారు నూతన విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు. ఆ తర్వాత కర్ణాటక సంగీత విద్యార్థినులచే గణపతి ప్రార్థన జరిగింది. ఆ తరువాత కళాశాల అధ్యాపకులు శ్రీమతి లలితా కుర్‌ల్‌కర్, జంగయ్యగారు, సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో కర్ణాటక, హిందుస్థానీ సంగీత విద్యార్థులచే "సరస్వతి వందనం" జరిగింది. ఆ తరువాత కళాశాల అధ్యాపకులు శ్రీమతి ప్రసన్నరాణి, శ్రీమతి విజయదుర్గ ఆధ్వర్యంలో కూచిపూడి, భరతనాట్యం జుగల్ బంది కార్యక్రమం "గురుస్తుతి" జరిగింది. ఆ తరువాత సాంస్కృతిక శాఖ సంచాలకులు డా॥ బోయిన వెంకటేశ్వర రావుగారు విద్యార్థులకు ఆశీస్సులు అందజేసారు. ఆ తరువాత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి మనోరమ సంచాలకులను శాలువా మరియు జ్ఞాపికతో సత్కరించారు.

పల్లవి

## వైష్ణవ శ్రీ కృష్ణ జయంతి

శ్రీమాన్ ఎం.వి. రంగాచార్యులు స్వగృహంలో 23-8-2000 రాత్రి శ్రీ కృష్ణ జయంతి భక్తి - శ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సంగీత గోష్ఠిలో శ్రీమతులు ఎం.ప్రమీలాదేవి, ఎం.కళావతి, పి. వేదవల్లి, ఎ.భాస్కరరాజ్యలక్ష్మి, నండూరి పద్మావతీ రాజ్యలక్ష్మి, కీ॥శే॥ మునుగంటి వెంకట్రావు పంతులుగారి శిష్యురాలు శ్రీమతి మద్దూరి పార్వతీ సోదమ్మ గానం చేయగా, శ్రీమాన్ ఎం.వి. రంగాచార్యులు వేణుగానం చేశారు. తదనంతరం, ఆహూతులైన భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

## గుంటూరులో బాల సాంస్కృతిక ప్రదర్శనలు

15-7-2000 శనివారం సాయంత్రం 6గం॥లకు ఆంధ్రప్రదేశ్ బాల కళా పరిషత్ బాలానంద కేంద్రము బ్రాడీపేట నందు బాలల సాంస్కృతిక ప్రదర్శనలు జరిగినవి. ఈ సందర్భంగా జనరంజని మ్యూజిక్ అకాడమీ విద్యార్థినులు చి॥ బి.మానస, చి॥ బి.ధన్య శాస్త్రీయగాత్రయుగళం 1/2 గం॥ సేపు పాడి సభికుల మన్ననలను పొందిరి. జయమనోహరిరాగంలో "శ్రీరమ్య చిత్తా" కీర్తనను ఆనందభైరవి రాగంలో ఇట్టి ముద్దులాడి బాలుడు ముఖ్యంగా అన్నమాచార్యుల కీర్తనలు పాడారు. వయొలిన్ పై శ్రీపాలేటి గోవర్ధనరావు, మృదంగంపై శ్రీ అవ్వారి విశ్వనాధం సహకరించేరు. కార్యదర్శి శ్రీ జి.వై.యన్.బాబు చిరంజీవులకు మెమెంటోలు, సర్టిఫికేట్స్ బహూకరించిరి.మొట్టమొదటి సారిగా పాడి అందరి అభినందనలూ అందుకొన్నారు.

## శ్రీవినాయక సేవా సంస్థ

చతుర్దశ వార్షికోత్సవ సందర్భాన శ్రీవర సిద్ధి వినాయక వ్రత మహోత్సవాలు 1-9-2000 నుండి 5-9-2000 వరకు 5 రోజులపాటు వైభవంగా జరిగాయి.

మొదటిరోజు సంస్థ గౌరవాధ్యక్షులు శ్రీ భైరవభట్ల సుబ్రహ్మణ్యశర్మ శమంత కోపాఖ్యానం ప్రవచనం చేశారు. రెండవరోజున శ్రీమతి పి.విజయలక్ష్మి భక్తి గీతాలు ఆలపించి శ్రోతల మెప్పు పొందారు. మూడవరోజున కుమారి ఎస్.దుర్గాభవాని, శ్రీ ప్రసాద్‌ల నిర్వహణలో

## శ్రీ కామేశ్వరీ పంచకములోని 3వ సుమము

3. కల్యాణి రాగం - ఆదితాళం (శ్రీ పాద పినాకపాణి రచన)

ప॥
సాం,నిసమ-గనిదమగ-రిగమగరి | సాం,రిగగరి-గ | మమగ-పమపదని ||
స . స . . షి . . జా . . . స . . | నా . . . . . ది | . . . సు . ర . . ||

గపనిగమ-పనిరినిపమ-పగారి-మ | గాం,నిదాం,స | నినిద-పదగమద ||
ప . ప . . వం . . . . . ది . త . | పా . . ద . యు | . . . గ . . . . ||

అ॥
నిసనిదసస-గనిద-గదమ-గరిసరి | గమపదదప-సని | నిదప-దమపదని
క . ల . ము . లు . . మొ . గి . చి . . | శి . . ర . . ము . | స . . సం . ము . .

నిద-సని-రిస-గరిమగారి-గరిసా | గరిసని-రినిద | పదా-గమపదని ||
క . రు . ణా . జా . . . డ . . వే | శ్రీ . . . కా . . | . మే శ్వ . రి . . ||

ము॥ సాం,దని-పదని-మపద-రినిదపమ | నిదమ-గగరిస-ప | మగా-సని నిదప ||

రిగగరిసా-మపగమరి-గమప-ని | దా-నిదా-నిపా | గమా-పదనిసా ||

నిదపదమప-గమగనిద-గమపదని | సరిని-నిసద-దని | ప-దమపద నిసా ||


నిదగరిగా-రిసగరి-మగగరిస | గరిస-నిరి-నిస-ద | నిపద-గమపదని ||

చ॥ సాం,నిదని-మద-రినిదపా-గనిద | పాం,దనినిద-ప | దమప-గమ పదని ||
ప . ర . . మ . . . పా . వ . | ని . క . . . ల్యా . . . జో . . ||


1. సాం,నిదానిం,-దాం,దాప | ,దాం,-దాం,ప | ,మా-పాదాని ||
2. నిదపమప-గమ-దామగరి-నిసరి | గమప-గమరిగ-ని | దనిప-దమపదని ||
3. దపమ-గమరిగమ-పదమగరి-నిరిస | నిసరిస-రిగ-గరి | పమగ-నిదని-పద ||
ని-మపదని-గమపదని-దరిని-దగరి | మగరిసని-దని-రి | నిదప-గమ పదని ||
4. సాం,సనిదపద-రిసని-నిదదపమ | పాం,మగపమ-ద | ప-నిద-సనిపదని ||
సనిద-నిదప-దాప-నిదమ-గగరిస | రిగమపగా-మరి | ,నిద-సనినిదప ||
గగమపదప-నినిద-మపదని-పదని | రిని-సదా-నిద | ప-దమ-పదనిసా ||
దనిద-సనిరిస-గరిమగా,-గరిస | నిగగరిస-నిరి-రి | సనిద-గమపదని ||




శ్రీత్యాగరాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల, హైదరాబాదు నూతన విద్యార్థుల చేరిక సభ, ఇందు శ్రీ బోయన వెంకటేశ్వర రావు, సాంస్కృతిక శాఖ సంచాలకులు మరియు శ్రీమతి పూసర్ల మనోరమ (ప్రిన్సిపాల్) గలరు



శ్రీ త్యాగరాజ సంగీత సభ, రామచంద్రపురం గణపతి ఉత్సవాలలో వైణిక విద్వాన్ శ్రీ ద్విభాష్యం నగేష్‌బాబును సన్మానిస్తున్న శ్రీ అడ్డూరి పద్మనాభరాజు.




శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం, గుంటూరులో గానం చేస్తున్న శ్రీమతి ఎం. అన్నపూర్ణ, సర్వశ్రీ ఆర్. దినకర్, ఎస్. కిరణ్ కుమార్, సహకారాలు.




నారాయణదాస కథా గానకళా పరిషత్, గుంటూరు వారు నిర్వహించిన ఉత్సవాలలో "శ్రీమద్రామాయణ కథా గాన సుధారసం" చిలికిస్తున్న శ్రీమతి వి. ఇందిరా కామేశ్వరరావు. వారి శిష్యురాలు కుమారి ఎం. [illegible].



అమెరికాలోని డెట్రాయిట్ నగరంలో ఇటీవల శ్రీ నేదునూరి కృష్ణమూర్తి గానం చేసారు. శ్రీ జయశంకర్ వయొలిన్‌మీద, శ్రీ ఆత్మకూరి రాజశేఖర్ మృదంగంతోను సహకరించారు. ఆద్యంతం రసవత్తరంగా జరిగిన ఈ కచేరీకి సహకారాలందించిన వారిద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లే! తాము నేర్చిన విద్యను వదలకుండా నిత్యం కృషి చేసి మెప్పును పొందుతున్నారు వీరు! నేదునూరి గారి ఆశీస్సులు వీరు పొందారు. ఈ కచేరిని శ్రీమతి ఎన్.సి. భానుమతిగారు ఏర్పాటుచేసారు. భారత్ టెంపుల్ ఆఫ్ ట్రాయిలో ఈ కార్యక్రమం జరిగింది.



శ్రీ సీతారామ గానసభ, తెనాలి వారి 53వ వార్షికోత్సవ సభల సందర్భంగా సుప్రసిద్ధ సీనియరు మృదంగ విద్వాంసులు శ్రీ గురువాయూర్ దొరైను సన్మానించిన దృశ్యం. సన్మానిస్తున్నవారు సర్వశ్రీ కాశీనాధుని శివరావు (ట్రెజరర్) డా॥ ఒ.కే. మూర్తి (అభిమాని) ములుకుట్ల ఉయ్యూరు రాజేంద్ర ప్రసాద్ (కమిటీ సభ్యులు) టి.పి. శాస్త్రి (సెక్రటరీ)



విజయవాడలో దాసుగారి 137వ జయంతి సందర్భంగా జరిగిన శ్రీ వీరగంధం వెంకట సుబ్బారావు భాగవతార్, శ్రీమతి మామిడి సరస్వతి భాగవతారిణుల సన్మాన దృశ్యం. వేదికపై సర్వశ్రీ బుర్రా శివరామకృష్ణ శర్మ, డా॥ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, డి. దుర్గేశ్వర ప్రసాద్, శ్రీమతి ఇందిరా హేమ గలరు.

Edited, Published & Owned by
**MUNUGANTI SRIRAMAMURTY,**
Rangaiahnaidu Street, Kakinada - 533 001
(PHONE : 0884 - 373616)

*Book Printed at*
**SRINIVASA OFFSET PRINTERS**
KAKINADA - 533 001. Ph : 373196, 368259

To

Sri N.RAMANATHAN
New-35; Old 18, 4th Main Road,
Raja Annamalaipuram,
CHENNAI-600 028.

# గానకళ

## సంగీత మాసపత్రిక

సంపాదకులు : మునుగంటి శ్రీరామమూర్తి



నవంబరు 2000

సంవత్సర చందా రూ. 125/-

# శ్రీరామ సమాజం (రి) కాకినాడవారి 106వ వార్షికోత్సవంలో కధాగానాలు



శ్రీ ధూళిపాళ శివరామకృష్ణ శర్మ



శ్రీ కొమ్ము సుబ్రహ్మణ్యా వరప్రసాద్



శ్రీ ఎం.వి. సింహాచల శాస్త్రి



శ్రీమతి నేమాని నాగలక్ష్మి



శ్రీమతి కె. శారద

రాధా పద్మనాభన్‌గారు గాత్రము చక్కగా భక్తి ప్రపత్తులతో పాడినారు. శ్రీ కొక్కొండ సుబ్రహ్మణ్య శర్మగారు వాయులీనంపై తమ విద్వత్తును ప్రదర్శించిరి. శ్రీ ధర్మాల వెంకటేశ్వరరావుగారు మృదంగంపై సహకరించిరి. తని ఆవృత్తములో ప్రజ్ఞా విశేషము చూపించగా సభికుల కరతాళ ధ్వనులు గావించిరి. శ్రీ శ్రీనివాస గోపాలన్ మోర్సింగుపై చక్కగా సహకరించిరి. ఈ సభలో శ్రీ సి.వి. పద్మనాభన్ చీఫ్ కమీషనర్, ఐ.టి, శ్రీ యం. అప్పారావుగారు జె.యస్. (రిటైర్డ్) మొదలగు అనేకమంది పెద్దలు సభకు విచ్చేసిరి. శ్రీమతి రాధగార్ని శాలువాతోను, మెమొంటోలతోను శ్రీ కొక్కొండ వారిని, శ్రీ ధర్మాల వారిని, గోపాలాన్ని శాలువాలతో అధ్యక్షులు సత్కరించిరి. ఋషి పేరుతో సభ ఉండడం చాలా గొప్ప అని నాగఫణి గారు అభినందించినారు.

## దూసి బెనర్జీ భాగవతార్ హరికథ

తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్రము సందర్భముగా 4-11-2000 విజయనగరంలోని వేంకటేశ్వర ఆలయంలో దూసి బెనర్జీ భాగవతార్ శ్రీ వేంకటాచల మహత్యం హరికథ భక్తుల సమక్షంలో గానం చేసారు. వైలన్ శ్రీ పి. నరసింగరావు, మృదంగం శ్రీ కోదండ రామయ్య సహకరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్‌వారు ఈ కార్యక్రమం నిర్వహించారు.

## చి॥ రాగమయూరి పొందిన బహుమతులు

11-11-2000న గుంటూరు నందు స్థానిక హిందూ కళాశాలలో వివిధ అంశాలలో పోటీలు నిర్వహించారు. భారీ ఎత్తున 11, 12 తేదీలలో జరిగిన పోటీలలో దేశభక్తి గీతాలందు, సినీ గేయాలందు - సీనియర్సులో ప్రథమబహుమతి, లలిత సంగీతమునందు ద్వితీయ బహుమతి లభించినది. డా॥ ప్రసాదరాయ కులపతి మున్నగు పెద్దలు పాల్గొని బహుమతి ప్రదానము చేసారు. ఈ సందర్భంగా జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు ఇచ్చారు. 12-11-2000న ఎన్.సివి. సంగీత పరిషద్ వారు ప్రతి ఏటా నిర్వహించే పోటీలలో చి॥రాగమయూరి కి సీనియర్సులో ద్వితీయ బహుమతి లభించింది. ఈసందర్భంగా ఎన్.సి. జగన్నాధాచార్యుల చిత్రంతో కూడిన జ్ఞాపిక 300/-రొక్కపు బహుమతి శ్రీమాన్ ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యుల వారి చేతుమీదుగా చి॥రాగమయూరికి బహూకరించిరి.

## జనరంజని మ్యూజిక్ అకాడమీ, గుంటూరు

విద్యార్థినులు పోటీలలో గెలుచుకొన్న బహుమతుల వివరాలు: 1. భాష్యం స్కూలు వారు నిర్వహించిన దేశభక్తి గీతాల పోటీలలో బి.మానస - ద్వితీయ బహుమతి, బి.ధన్య-ప్రథమబహుమతులు గెలుచుకున్నారు. బి.రామయ్య ప్రథమ బహుమతి గెలుచుకున్నాడు. జ్ఞాపికలు బహూకరించిరి. 2. జూనియర్సులోఎమ్.ఎస్.వి. సంగీత పరిషత్ వారి పోటీలలో చి॥బి.మానస కన్సోలేషను బహుమతిపొందింది. శ్రీ ఎన్.సి.వి. జగన్నాధా చార్యులు వారి జ్ఞాపిక, రూ.100/-ప్రశంసాపత్రం బహూకరించిరి. ఇందు మధ్యమకాలంలో వర్ణము మరియు ఒక కృతి పాడవలెనని నిబంధనను పెట్టిరి. 3. ఆంధ్రప్రదేశ్ బాలకళా పరిషత్ స్థానిక బాలానంద కేంద్రం స్కూలు నందు వివిధ అంశాలలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. చి॥ ఎన్.మనోజ్ఞ శాస్త్రీయ సంగీతము నందు వర్ణము ఒక కాలము పోటీలో పాల్గొని ప్రథమ బహుమతి గెలుచుకున్నది. ఒక జ్ఞాపిక, 100/రొక్కము మరియు ప్రశంసాపత్రం బహూకరించిరి.

## చండిఘర్‌లో రాగమయూరి గాత్ర కచేరీ

ఐ.యు.ఎస్.టి.ఐ. సభల సందర్భంగా దేశ, విదేశ ప్రతి నిధులు పాల్గొన్న (అక్టోబరు 13,14,15 తేదీలు) యీ మహాసభలలో రాత్రి విందు జరుగుతుండగా చి॥ ఆర్.వి.ఎన్. రాగమయూరి వివిధ సంగీత రీతులను గానంచేసింది. ప్రతి నిధులీమెను మెచ్చుకున్నారు.

ఇదే సమావేశాలలో చి॥ రాగమయూరి తండ్రి డాక్టర్ ఆర్.వి. రమణరావు గారికి డాక్టర్ ఆర్.వి.రాజం స్మారకబహుమతిగా రజక పతకం, జ్ఞాపిక, సర్టిఫికెట్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి శ్రీఠాకూర్ గూడా డాక్టర్ గారిని అభినందించారు.

## వీనులవిందొనరించిన వీణా వేణువాదన

పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం నూలి సుబ్బరాజు జమీందారిణి సంగీత నృత్య కళాశాల ద్వారా ఆంధ్రాయూనివర్శిటీ నుండి వీణ డిప్లొమా పొందిన శ్రీమతి నూలి వెంకట లక్ష్మీదేవి, వేణువు డిప్లొమా పొందిన శ్రీ గంధం వెంకట సత్యనారాయణల వీణా వేణువాదన దేవీ నవరాత్రి మహోత్సవముల సందర్భముగా భీమవరంలో శ్రీ వాసవీ మాత మందిరము వద్ద 30-9-2000న శ్రీ పెండ్యాల శ్రీనివాస్, మృదంగం, శ్రీ కె. వెంకటేశ్వరరావు మృదంగం, సహకారముతోను, 6-10-2000న అమలాపురం ఆర్యవైశ్య మహిళాసంఘ భవనంలో శ్రీ యల్లా మాణిక్యాలరావు మృదంగ సహకారముతోను, ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆశ్వయుజ బ్రహ్మోత్సవాలలో 13-10-2000న శ్రీ వీరవెంకట శివప్రసాద్, వయొలిన్, శ్రీ కె. జగన్నాధా చార్యులు, మృదంగ సహకారముతోను జరిగినవి. వీరి వీణావేణు వాదన వీనులవిందు గావించి శ్రోతల మన్ననలను పొందినది.


**శ్రీ విఘ్నేశ్వరా జ్యోతిషాలయం**

జ్యోతిష్కులు : వక్కలంక రామకృష్ణ

జాతక, వాస్తు, శుభముహూర్తములకు సంప్రదించండి.

అడ్రసు : వక్కలంక రామకృష్ణ, డో.నెం. 59182,
మల్లెవారి వీధి, జగన్నాధపురం, కాకినాడ - 2.
తూ॥గో॥జిల్లా. ఫోన్ : 368179

# క్షేత్రయ్య

శ్రీమతి కల్లూరి శ్రీదేవి

(కిందటి సంచిక తరువాయి)

మరో విషయం క్షేత్రయ్య పదాలకు సంగతులు పాడే అలవాటు ఉంది. వర్ణంలాగ చౌకంలో సాగటం, రాగచ్ఛాయాది స్వరప్రాధాన్యత, గమనకము రాగస్వరూప, దోహదకారులనే మాట సంగీతజ్ఞులకు విదితమే. రాగాలను భావానుగుణంగా ప్రయోగించడం తెలిపిన సంగీతజ్ఞుడు క్షేత్రయ్య. అతని పదం ఒకటి పూర్తిగా అభ్యసించిన వారికి ఆ పదంలో ప్రయోగించిన రాగం పూర్తిగా వశమౌతుంది. ఆ గాయకుడు ఆ రాగంమీద అధికారాన్ని సంపాదించుకొనగలడు.

క్షేత్రయ్య తన పదాలకు సుమారు 40 రాగాలు ఉపయోగించాడు.

యదుకుల కాంభోజి, కాంభోజి, మోహన, బిలహరి, అఠాణా, కాఫీ, అసావేరి, సారంగ, శ్రీ, కన్నడ, ధన్యాసి, సురటి, నాదనామక్రియ, కానడ, కల్యాణి, వసంతహూస్సేని, భైరవి, శహన, పున్నాగవరాళి, సౌరాష్ట్ర, నీలాంబరి, బేగడ, నవరోజు, ఆనందభైరవి, తోడి, కేదారగౌళ, కేదార, పంతువరాళి, ముఖారి, ఆహిరి, సావేరి, శంకరాభరణం, మారువ, రాగాలు. కాంభోజి ఎక్కువగా అన్నిటికన్న అధికంగా ఉపయోగించాడు.

క్షేత్రయ్య పదాలు శృంగార రసాంకితాలు. ఈయన త్రిపుట, చాపుతాళాలు ఎక్కువ ఉపయోగించాడు.

పదాలు అధిక భాగం అభినయం కోసం ఉద్దేశింపబడినవి. దీనిలో నృత్తానికి అవకాశం ఎక్కువ.

ముంగాలితో లయను ప్రదర్శించడం సాంప్రదాయం. ఇక అభినయ విషయంలో కూడా పద్ధతిలో భరతుని నాట్యశాస్త్ర ప్రతిపాదితాలైన సూక్ష్మాంశాలు కూడా చక్కగా ప్రదర్శింపగల్గే అవకాశముంది. మచ్చుకి ఈ క్రింది పదంలోని వర్ణనాత్మక శైలిని చూడండి.

నీలాంబరి - త్రిపుట

ప॥ ఎటువంటివాడే? వీడు
ఎన్నడీ వీధిని రాడు ॥ఎటువంటి
అ॥ కుటిల కుంతల మువ్వ
గోపాలుడట పేరు ॥ఎటువంటి॥
చ॥ నల్లని మేను వాడటవాడు
నయములెన్నో చేసునట
చల్లగా మాటాడునట
సరసము వారి సొమ్మట
కల్లగాదటవాడు, కళలంట నేర్చునట ॥ఎటువంటి॥
బంగారు దుప్పటివాడట వాడేమేమో
పంతములాడుకొన్నాడట
అంగనలెందరినైనా నలయక, గూడునట.
సంగీత లోలుడట చాలా అందగాడట

ఈ పదంలోని నాయిక ప్రౌఢ, సామాన్య, మొవ్వ గోపాలుని కళా వైదుష్యము గొప్ప గుణాలు మొదలయినవి చెలుల వలన విని అతని యందు బద్ధానురాగ అయింది అనతి రాకకోసం ఎదురుచూసి పరితపిస్తోంది. అయన గుణగణాలు వర్ణిస్తూ ఓ యమ్మా ! ఎటువంటివాడే వాడు ఎన్నడీ వీధినరాడు అని చెలితో అంటుంది.

పై పదంలో దృశ్య యోగ్యాలైన శబ్దాలు ఎంత చక్కగా వాడాడో అభినయ సామాగ్రి ఈ పదంలో అంత చక్కగా చొప్పించాడు?

ఇక మూర్తి వర్ణన విషయానికి వస్తే ఎంత చక్కని చిత్రణం. ఉదాహరణకు యదుకుల కాంభోజిలోని ఈ పదాన్ని చూడండి.

ప॥ ఎంత చక్కనివాడే, నా సామి, వీడెంత చక్కని వాడే॥

అ॥ ఇంతి మువ్వగోపాలుడు, సంతతము నా మదికి సంతోషం చేసె॥

చ॥ వెులకనవ్వుల వాడే ముద్దుమాటలవాడె తళుకు చెక్కుటద్దములవాడే తలిరాకు జిగిదెగడ దగుమోవిగల వాడే తెలిదమ్మిరేకు కన్నులవాడే ॥

చిరుత ప్రాయంవాడె చెలులొందువిదియ చందుర గేరునొసలచే చెరకు విల్తునిగన్న దొరవలెనున్నాడే మెరుగు ఛామనఛాయ మేనమరువాడే

॥ ఎంత చక్కనివాడె॥

దీనిలో నాయిక స్వీయ, ప్రేమ గర్వీత. ఈమె తన నాయకుని చక్కదనము చెప్పుకుని మురిసిపోతుంది. ఈ విధంగా చెప్పుకుంటూపోతే కళ్ళకి కట్టినట్టుగా కమనీయ దృశ్యాలెన్నో క్షేత్రయ్య తన పదాంతరాళ వీధుల్లో విశ్వరూపంగా వీక్షింపజేయటం మనం గమనించవచ్చు.

కలకేలికల వంటి నాదాలు కమ్మని పలుకులను మధుర మ ధురంగా వినిపించటం ఆయన ప్రత్యేకత. అందుకే ఒక్కమాటలో చెప్పాలంటే క్షేత్రయ్య పదం దృశ్య శ్రవణ సమసంబంధి, కళా హృదయ చైతన్య గంధి. క్షేత్రయ్య 4500 పదకవికతలు పాడినట్లు మనకు "వేడుకతో నడుచుకున్న విటరాయడే" అనే పదంవల్ల తెలుస్తోంది. కాని వీటితో మనకు 330 పదాలే లభిస్తున్నాయి.

అద్వితీయుడైన పదకర్తగా ఖ్యాతిగన్న క్షేత్రయ్య తరువాతి వారెందరికో మార్గదర్శకుడైనాడు. చిన్ననాటి నుంచి గాన అభినయాలంటే వరదయ్యకు మక్కువ ఎక్కువ. కూచిపూడిలో ఒక నాట్యాచార్యుని దగ్గర సాంప్రదాయంగా నాట్యంలో శిక్షణ పొందాడు. యువకుడైన, వరదయ్య కళలలో ప్రవీణుడైనాడు.

మేనమామ కూతురైన రుక్మిణితో వివాహమైంది. చక్కదనాలరాసి అనుకూలవతి అయిన భార్య వున్నా తన సహపాఠి అయిన మోహనాంగిపైనే మమత పెంచుకున్నాడు. ఆమె కూడా పేరుకు

తగిన ముగ్ధ మోహన రూపమూ వినయశీలమూ కళాకౌశలమూ మీదు మిక్కిలి భగవద్భక్తి కల ఉత్తమురాలు.

జాతిరీత్యా వేశ్యగాని పవిత్ర చరిత్ర, వరదయ్య కామెపై వల్లమాలిన అనురాగం. మోహనాంగి ఆయన అనురాగాన్ని అంగీకరించటానికి సిద్ధంగా లేదు. ఆ మాట చెపితే ఆయన అర్థం చేసుకోడు. ఆమె నిజమైన దేవదాసి.

ఆయన తన కళను వేణుగోపాలునకు అంకితం చేయాలని ఆమె అభిలాష.ఒకనాడు వరదయ్య తన కోరిక మోహనాంగికి ఎదిగించాడు. ఆమె ఒక షరతు పెట్టింది. నయమార్గాన ఆయన దృష్టి మళ్ళించే ప్రయత్నంతో అంది.

"తన ఆరాధ్య దైవమైన మొువ్వగోపాలునిపై నాలుగు పదాలు రచించు" మంది. అప్పుడు నీ అనురాగాన్ని అంగీకరిస్తానంది.

షరతు విన్న వరదయ్య ఖిన్నుడయాడు. అల్లరి చిల్లరగా తిరిగే అతనికంత నిలకడ ఏది? స్థిరం లేని మనసులో వాగ్దేవి కొలువౌతుందా? అన్యమనస్కుడై ఇల్లు చేరిన భర్తను అడిగి సంగతి తెల్సుకుంది రుక్మిణి. సహృదయంతో అర్థం చేసుకుంది. మోహనాంగిపై వరదయ్యలో నిండి నిబిడీకృతమైన ప్రేమను మువ్వగోపాలునిపై మళ్ళించేందుకు పూనుకుంది.

అప్పుడు వరదయ్య ఆశయం మోహనాంగి కోరిన విధంగా పదరచన చేయడం. అందుకోసమే నిరంతర సాధన. ఆలయంలో స్వామి ఎదుట పద్మసనం వేసి కూచున్నాడు. కాని ఒక్క పదంకూడా చెప్పలేకపోయాడు. పట్టుదల హెచ్చింది. రెండపతోరాత్రాలు అలాగే కూర్చుని సాధన చేసాడు.

మూడవనాటి రాత్రి సమయంలో మువ్వగోపాలుని కరుణ వరదయ్యపై ప్రసరించింది. అతనికి జ్ఞానోదయమైంది.

ప్రపంచానగల జీవాత్మలన్నియు స్త్రీలనీ, పరమాత్ముడైన మువ్వగోపాలుడొక్కడే పరమ పురుషుడని స్ఫురించిందతనికి. మధుర భక్తితో అతని మనసంతా నిండిపోయింది.

సహజంగా అతనిలో ఉన్న భావుకతకు ఈ నిరంతర సాధనతోడయి భావప్రవంతి పొర్లి వచ్చింది. మువ్వగోపాలునిపై పదం వెలువడింది. ఆనందభైరవి రాగంలో.

ప॥ శ్రీమతి సుతుబారికినే నోపలేక నినువేడితి గోపాలా॥

అ॥ ఏ ప్రొద్దుదానింటిలోనె కాపై యుండి, నీసరస, సల్లాపాలా మువ్వగోపాలా॥

చ। పై ఊతమాటలు నేర్ప చూపుదాని దతిపై నింతతీపేలా మువ్వగోపాలా॥

2. చూపులనన్యులచేరి చూడనినాతోగోపాలా మువ్వగోపాలా ॥శ్రీ॥

క్షేత్రయ్యలో ఏదో మార్పు కనిపిస్తోంది. హృదయమంతా భక్తి పారవశ్యంతో నిండిపోయింది. తన్మయంతో కూడిన ఏదో దివ్యావేశం. అప్రయత్నంగా పుంఖానుపుంఖాలుగా పదాలు ఆయన నోటినుండి వెలువడుతున్నాయి. క్షేత్రయ్య ప్రాజ్ఞుడయాడు. ఈ విషయం విన్న మోహనాంగి ఎంతో సంతోషించింది.

ఏ పవిత్రాశయంతో తనను అమితంగా మోహించిన వరదయ్యను దూరం చేసుకుందో అది సిద్ధించింది. ఇంకేం కావాలి? యుగయుగాలవరకు నిల్చిపోయే పదాలు వరదయ్య చెపుతున్నాడు. ఆయన మ్రోల వినమ్రఅయి నిలిచింది మోహనాంగి. ఆయనకు శిష్యరికం నెరపి. మువ్వగోపాలపదాలకు మువ్వ కట్టి ఆడింది మోహనాంగి. ఈ వార్త ఊరంతా పాకింది. అందరికీ ఆశ్చర్యమే. రకరకాలుగా ఆడిపోసుకుంటున్నారు. లోకులూ వ్యాఖ్యానాలు అంతా పచ్చి శృంగారమేనని.

క్షేత్రయ్యకి ఇదేమీ పట్టలేదు ద్వయాలకు అతీతుడు ఇప్పుడు క్షేత్రయ్య పాటే పరమావధి. రాళ్ళను పూవుల్లా స్వీకరించడం ధీరలక్షణం కదా! క్షేత్రయ్య సంచారం చేసి ప్రచారం చేసి మువ్వగోపాల పదాలకు దేశవ్యాప్తి కల్గించాలని దీక్షబూనాడు. భద్రాచలం, శ్రీశైలం, హంపి చూసి సప్తగిరివాసుని సన్నిధి చేరాడు. వెంకటేశ్వరుని దర్శించాడు. ఆయా క్షేత్రాల్లో ఆయా దైవంపై పదాలు రచించి పాడుతూనే ఉన్నాడు. కమనీయంగా.

తిరుమల వీధుల్లో క్షేత్రయ్య యశోగానం వ్యాపించి పోయింది. దైవసేవతో పాటు పదకవితా ప్రచారం కావిస్తూ వివిధ సాంప్రదాయాలను అవగాహన చేసుకుంటూ సన్మాన, సత్కారాలు అందుకున్నాడాయన.

జ్ఞానసముపార్జనతో పాటు జీవితపు వెల్గులు చూచిన ధన్యజీవి. మాన్యజీవి, క్షేత్రయ్య. మధుర తిరుమలేంద్రుని ఆస్థానంలో రెండువేల పదాలు పల్కాడట. మధుర తిరుమలేంద్రుని ఆస్థానంలో రెండువేల పదాలు పల్కాడట. సుందరమైన మువ్వగోపాలుని సుద్దులెన్నో మరుగుపర్చకుండా చెప్పి పులకలు కల్గించాడట. ప్రభువు మనసు దొంగిలించాడట.

కృష్ణప్పనాయకుడు ఆనందాంతరంగుడైనాడు. క్షేత్రయ్యకు తన ఆస్థానంతో పెద్దపీట వేసాడట, ఘనంగా సత్కరించాడట. అక్కడ అనాదినుండి పాతుకుపోయి ఉన్న పండిత ప్రకాండులకి కోపం వచ్చింది.

ఈనాడు వచ్చినవాడికి ఇంత గౌరవమా? పైగా రారా, పోరా, అంటాడేవిటి ప్రభువుని అంటూ అలిగారు.

తన ప్రతిభ చూపే అవకాశం వచ్చినందుకు క్షేత్రయ్య ముదమందాడు. ఒక పదం సగం రాసి తను తీర్థయాత్రలకి వెళ్ళివచ్చేప్పటికి అది మిగిలిన సగం పూరించమనికోరి వెళ్ళిపోయాడు క్షేత్రయ్య. తగని పతి తలకెత్తుకున్నామని బాదపడ్డారు. ఆ పండితులెవరూ రాయలేకపోయారా సగం పదం.

(తరువాయి వచ్చే సంచికలో)

## శ్రీ కామేశ్వరీ పంచకములోని 5వ సుమము.

### 5. వరాళి రాగం - ఆదితాళం. డా॥ శ్రీపాద పినాకపాణి

ప॥ పామాగా;- రిగరిరిసా; | గరిసనిధా- సని | సరి- గారిగమ ||
ప ర మ ...ద . . . యా.. | క . రి . . పా. | . . వ ని . .

పదమప- గమపద- నినిదపా- దనిస | రినిస- దనిపద- ని | రినిదప- మప:
పా . . . ప . . . శ . . మ ని . . | ప . . ర . . . మే | . . శ్వ . రి .

అ॥ సనిదపా- మపద- నినిదప- మగమప | దాసని రిస. గరి | సనిదప- దని
ప . . ర మ . . శి . . . వు . . . | ని . . . . . రా . | . . . . . క

దనిసరి- సనిసరిగా- రిగరిరిస | గరిసనిస- దని | రినిదప- గామపద ||
పా.. పా శ్రీ . . . . కా . . . . | మే . . . . శ్వ . | . . . . రి . .

ము॥ నీదప- మగమా. దపమగా- గరిస | గరిసనిధనీ- స | నిసరి- గారిగమ
గమపదమా- పదమగరి- గమపద | నినిదపా- సనిద | పమా- గగమప:
నిదసనిరిస- నిసరిగా- రిగగరిస | నిసరి- దనిస- పద | ని- గమప- దనిసరి
గమపమగా- రిగరిరి- సనిగరిస | గరిసనిస- దని- ని | దపమ. గారిగమ

చ॥ నీ, దపద- నీ, రినిదపమ- గమ | పా;; గమ | పదా- దపమగమ ||
నే . . . దా సు . డ . . న . | మ్మా ... నే . | . ర జా . క్షి . .

1. పా, మా, గా, రీ, సానీ | గా, రీ, గా | , మాదా. మపద ||
2. నీదపమప- గమదామగరి- సనిస | గరిగమా- రిగమ | పదా- గగ
మపద
3. నిదపమ- గగమప- దమగమ- రిగగరి | సరిగ- రిగమ- గమ | పద-
మనిదని- పద
ని- దపమప- సనిదరిస- గరిసనిసరి | దనిసరి- పదనిస | రి- గమప-
దనిసరి
4. సా;; రిరిసనీ- దామపద | నీ;; గరి | సని. దనీపదని ||
సరిసని- దమదని- సనిదపమ- గగరి | గమ- గప. మద. పని | దస- నిరిస
దని ||

సరిగరీ, నిసరిగరీ, గరిస | నీసరి- గరిసని | దప- దనిసా- గగ ||
మమ- దద- నిని- సనిగరి- గరిసనీ | , రినిదపా, మ | గమదా, మపద

నేచన కృత విపినచరవరాభి
షేచన త్యాగరాజపూజిత॥

అట్లాగే 'బంగాళ' రాగంలో సాక్షిలేదనుచు కృతిలోనిచరణం

శక్తినీ యెడనిండార లేదా పరా
శక్తి బ్రోవలేదా విషయమందువి
రక్తి కల్గు శ్రీ త్యాగరాజుని నిజ
భక్తి నీ వెఱుగలేవ మానవుల॥

'కన్నడ' రాగంలో 'సాకేత నికేతన' కృతిలో చరణం

రాకేందు ముఖింతపరాకేమి నెనరుననీ
రాకే మిగుల కోరితిరా కేశిహరణ
రాకేమైన చెప్పకురా కేకలు వేతురు
రా, కేశవ, శ్రీ తాగరాజనుత శుభ చరిత॥

అట్లాగే "విదులకు మ్రొక్కెద
కోవిదులకు మ్రొక్కెద
సంగీతకో విదులకు మ్రొక్కెద అనే పల్లవి
మాయామాళవగౌళరాగంలో ఒక కృతి.

"ఒక మాట, ఒక బాణం, ఒక పత్ని వ్రతుడే మనసా" అనే వీరి కృతి పల్లవిని ఎంతో మంది అనుకరించారు. అనుసరించారు. "ఎందరో మహానుభావులు అందరికి వందనములు" అనే ఈ పల్లవి తరతరాలకు చిరస్థాయిగా నిలిచిపోయే మకుటం, శీర్షిక.

"మాజానికి చెటబట్టగా" అనే కాంభోజిరాగ కృతిలో రామాయణాన్నంతా క్లుప్తంగా చెప్పారు. 'రాజరాజ వర' రాజీవాక్షి" అని రాముడిని కీర్తిస్తునే జానకి ఇంకా గొప్పది అని త్యాగరాజస్వామి నాటకీయంగా, చమత్కారంగా ఈ కృతిని రచించారు.

సీతాదేవిని పరిణయం చేసుకోవటం వల్లే రాముడు మహారాజు అయ్యాడని రావణవైరి, రావణ సంహారి అనే కీర్తి ప్రతిష్టలు వచ్చాయని అంటారు. ఇంకా, సీతమ్మతల్లి లంకలో రావణుని దుర్భాషలకు కోపంతో కంటితోనే సంహరించవలసింది. అంతటిశక్తి కలది. కాని అట్లా చెయ్యకుండా రావణసంహారి అనే యశస్సు రాముడికి దక్కాలని, రావణుని వదిలేసింది అని అంటారు. ఇందులో యింకో అర్థం, సీత మహాసాధ్వి, పతివ్రత, కాబట్టి పరపురుషుడిని కంటితో చూడలేదు, అని స్ఫురిస్తుంది.

త్యాగరాజకీర్తనలు హావభావ ప్రకటన చేస్తూ నృత్యం చెయ్యటానికి అనువుగా వుంటాయి. నగుమోము, ఏలనీదయరాదూ, మరుగేలరా, మోక్షముగలదా మొదలగు అనేక కీర్తనలకు తగు విధంగా అభినయం చేసి ప్రేక్షకులను రంజింపజేస్తున్నారు నాట్య కోవిదులు.

త్యాగయ్యగారి ఏకృతి తీసుకున్నప్పటికి అందులో భక్తి భావంతో బాటు రామాయణ, భారత భాగవత కథాంశాలు ఇంకా అనేక వేదవేదాంత రహస్యాలు నిమిడివుంటాయి.

ఆయన చెప్పదలచుకున్న ప్రాపంచిక విషయాలు, సాంఘిక లోటుబాట్లు, దురాచారాలు, కు సంస్కారాలు కృతులలో సూటిగా, నిర్భయంగా చాటి చెప్పారు.

"తెలియలేరు రామ", "మనసు నిల్పశక్తిలేకపోతే" "ఎంతవేర్చిన ఎంత చూచిన, ఎంతవారలైన" "శాంతములేక సౌఖ్యములేదు", "దుర్మార్గచరాధముల" "నిధిచాలా సుఖమా" అనే కృతులలో అనేక విషయాలు వెలిబుచ్చారు. "సంగీత జ్ఞానవిహీనులకు మోక్షముగలదా' '? అని సారమతి రాగ కృతిలో వాపోయారు. వీరి కృతులలో "నవరసాల్ని" పోషించారు. ఆరసపోషణకు తగిన రాగ, భావ, లయలను ఎన్నుకున్నారు. "శరశరసమరైకసూర", 'అలకలల్లలాడగ', "ఇంతకన్నా నందమేమి", కనుగొంటినీ, 'ఎంతభాగ్యమో'

'రఘువీర రణధీర', 'నగుమోము', 'మోక్షముగలదా' 'శాంతములేక' , 'ఎన్నడుచూతునో', ఏటి జన్మమిది మొదలైన కృతులలోనవ రస పోషణ జరిగింది. "క్షీరసాగర శయన" (దేవగాంధారి) కృతిలోని సంగీతసాహిత్యాలు మనకు సాగర తరంగాలలో తేలుతున్న భ్రమను కలిగిస్తాయి.

"శాంతములేక". "నిధిచాలాసుఖమా", "మోక్షముగలదా", "నగుమోము" "క్షీరసాగరశయన", "ఓరంగసాయి" "పరమాత్ముడు వెలిగే" "మనసు స్వాధీనమైన" "స్వరరాగసుధారస" మొదలైన కీర్తనలను చౌకకాలంలో నిదానంగా పాడినప్పుడే ఆకృతిలోని సంగీత సాహిత్య విశిష్టత బాగా తెలుస్తుంది. కానీ కొంతమంది మధ్యమకాలంలోను, ఇంకా వేగంగాను పాడిరసాభాస చేస్తున్నారు. "శరశరసమరైక సూర", "రమించువారెవరురా", "నిరవధిసుఖద", "నరన సామదాన" "కనుగొంటినీ", "నెనరుంచినాను", 'అలకలల్లలాడగ', 'చాలా కల్లలాడుకొన్న' "నినువినానాకుదెందు" మొదలైన కృతులు వేగంగా పాడుకునేందుకు అనువుగా వుంటాయి. అందువల్ల త్యాగరాజకీర్తనలు గానం చేసేవారు. సంగీత సాహిత్య, భావలయ, సంగతి సందర్భాలు తెలుసుకుని గానం చేస్తే ఆయా కృతులకు న్యాయం చేకూర్చిన వారవుతారు.

అనేక పుణ్యక్షేత్రాలు, తీర్థాలు సందర్శించి అచటి దైవాల్ని సేవించి కృతులు రచించారు. "తెరతీయగ రాదా" అని తిరుపతిలో పాడి వెంకటేశ్వరుని దర్శనం చేసుకున్న వైనం మనకు సుపరిచితమే. జోల పాటలు, లాలిపాటలు, ఉత్సవ సంప్రదాయ కీర్తనలు, దివ్యనామ సంకీర్తనలు, సంగీత నాటికలు, మంగళహారతులు ఎన్ని సమకూర్చారో లెక్కలేదు. అన్నీ తన ఇష్టదైవాల్ని తలుచుకుంటూ చేసినవే. "పవమానసుతుడుబట్టు" అని మంగళం పాడి తేనే కచేరీ పూర్తి

అయినట్టు అందరికి విశదమే. శివకేశవుల బేధములేదని అనేక కృతులు చేసారు. వినాయకుడి మీద అమ్మవారిపైన, తులసమ్మపైన చాలా కృతులు వాడుకలో వున్నాయి. మొత్తం కచేరీ త్యాగరాజ కృతులతోనే జనరంజకంగా చెయ్యవచ్చునని పెక్కు మంది సంగీత విద్వాంసుల అభిప్రాయం. ఎందుకంటే వీరి కృతులలో "భాగవత రామాయణ గీతాది శృతి శాస్త్ర మర్మములు, శివాది షణ్మతముల గూఢములు, ముప్పది ముక్కోటి సురాంతరంగముల భావములు, భావ రాగల యాది సౌఖ్యము"లు కలవు. ఇవి విన్నవారు "నిరవధి సుఖాత్ములై" "చిరాయువులై" "త్యాగరాజాప్త" లౌతారు.

తెలుగులోనేగాక సంస్కృతంలో కూడా అనేక ఉత్కృష్టమైన కృతులు చేసారు. జగదానంద కారక, గిరిరాజసుత తనయ, సామజవరగమన,సుజన జీవన,రఘువీర, నిరవధిసుఖద, పరిపాలయమాం, మృదుభాషణ, భజరామంసతతం మొదలైనవి. 'జగదానందకారక' అనే పంచరత్న కీర్తనలోని చివరి చరణం వీరి సంగీత సాహిత్య ప్రతిభకు ఒక మచ్చుతునక. "అగణితగుణ కనక చేల సాలవిదళ నారుణాభ సమానచరణ అపార మహిమాద్భుత సుకవిజనహృత్సదన సురమునిగణ విహిత కలశనీరనిధి జారమణ పాపగజనృసింహ వరత్యాగ రాజాదినుత."

ఇన్ని విశిష్టమైన కృతులు, భక్తి పారవశ్యంలో అనువుగా, అప్రయత్నంగా, ధారాపాతంగా తన్మయత్వంలో పాడినవేగాని, భావ, రాగ, లయ, చందస్సులు చూచుకుని వ్రాసినవికావు. ఇవి ధనార్జనకు చేసినవి కావు. "నిధిచాలసుఖమా" అని ధనాన్ని త్యజించి,రాజాదరణ నిరాకరించి, రాముని నమ్ముకుని కీర్తించిన కృతులు, "సొంపైన మనసుతో ఇంపైన బంగారు గంపలతో మంచి చంపకములు", తామరలు పారిజాతాలు, జాజి, విరజాజులు, దవనము రామచంద్రునిపై చల్లి పూజలు చేసారు. గంధము, పన్నీరు కస్తూరి తిలకము ముత్యాల హారతులు ఇచ్చి తరించారు.

త్యాగరాజస్వామి ఇరవై నాలుగు వేల కృతులు చేసినట్టు ప్రతీతి. కాని ఈనాడు మనకు షుమారు వెయ్యి కృతులే అందుబాటులో వున్నాయి. ప్రతికృతికి పల్లవి,అనుపల్లవి, అనేక చరణాలు వున్నాయి. కాని పాడేవారు పల్లవి, అనుపల్లవి తాగరాజు ముద్రవున్న ఒక్క చరణమే గానం చేయటం ఆనవాయితీ, ఈ విధంగా మనకు త్యాగయ్య గారి రచనలు సంక్షిప్తంగానే అందుబాటులో వున్నాయి. అయినప్పటి కి అవిసాధన చేయ్యటమే మనశక్తికి అసాధ్యమవుతోంది.

త్యాగబ్రహ్మ సిద్ధిపొంది 150 సంవత్సరాలు దాటినావారి కృతులు దక్షిణ దేశంలోనేకాక దేశ దేశాలలో బహుళ ప్రజాదరణ, ప్రచారం పొంది తెలుగురానివారు సహితం పాడుకుని ఆనందించి తరిస్తున్నారు. ఈ కృతులు ఎందరికో జీవనోపాధి, గౌరవం, ఆదరణ సన్మానాలను సమకూరుస్తున్నాయి. అయినా త్యాగయ్యగారు "నవరసయుతకృతిచే భజియించే యుక్తి త్యాగరాజుని తరమా" అని అంటారు. "సొగసుగా మృదంగ తాళము" అనే శ్రీరంజని రాగ కృతిలో ఎంతటి వినయమో! ఈ రోజుల్లో మనం వింటున్న అనేక గీతాలు, పాటలు, కీర్తనలు వ్రాసేది ఒకరు, సంగీతం కూర్చేది యింకొకరు, పాడేది మరొకరు, ఆ పాటకు అభినయించేది వేరొకరు. వీరిలో ఎక్కువమందికి ధనార్జనే ప్రధానం. అయినా అవి ఎక్కువ కాలం నిలవటం లేదు. అటువంటిది త్యాగయ్యగారు ఆకాలంలో ఎటువంటి ప్రచార సాధనాలు లేనప్పుడు, ప్రతిఫలాపేక్ష లేకుండా ఒక్కరే అన్ని పాత్రలు నిర్వహించి సృష్టించిన కృతులు. ఇవి చిరస్థాయిగా నిలుస్తాయని చెప్పటానికి సందేహం లేదు.

నిరాడంబరంగా ఉంఛవృత్తి చేసుకుంటూ, శిష్యులను చేరదీసి, సంగీత, సాహిత్య, జ్యోతిష శాస్త్రాలను నేర్పుతూ రామనామ జపం చేసుకుంటూముక్తి మార్గాన్ని అన్వేషిస్తూ తరతరాల వారికి సమృద్ధిగా సంగీత సంపదను అందజేసిన ధన్యజీవి త్యాగయ్యగారు. ఈ సంగీత నిధి తరగనిది. ఈ నిధిని కాపాడుకోవటం మన విధి.

## మహా విద్వాంసుని యిల్లాలి మనోవేదన

శ్రీ ఓలేటి వెంకటేశ్వర్లు ప్రతిభావిశేషాలను తెలియనివారు సంగీతలోకంలో ఎవరూవుండరు. వారి సేవలవలన విజయవాడ ఆకాశవాణి కేంద్రానికి ఎనలేని గౌరవం దక్కింది. వెంకటేశ్వర్లుగారి సంగీత శిక్షణ అంతర్జాతీయ ఖ్యాతిని పొందింది. వేలాదిమంది ఏకలవ్య శిష్యులున్నారాయనకు. ఎక్కడికి వెళ్ళినా వారికి నీరాజనాలు పట్టేవారు. వారికి వారే సాటి అనిపించుకున్నారు. అన్ని విధాలా.

ఇన్నివున్నా చివరకి వారి అకాలమరణానికి వారీ "సంగీత శిక్షణ" అంశమే తీవ్రశాపమై ప్రాణం తీసిందని వారి శ్రీమతి విజయలక్ష్మి గారు ఆవేదన వెల్లడి చేస్తున్నారు. గానకళ కార్యాలయానికి వారు స్వయంగా వచ్చి "ఆకాశవాణి" వారివల్ల వారికి గలిగిన మనస్తాపమే "హైవర్ టెన్షన్" పెంచి అనారోగ్యానికి దారి తీసిందనీ చివరికి ఆ ఆవేదనే వారి ప్రాణాన్ని బలికొందని వాపోయారు. ఇంకా ఆమె తెలిపిన విషయాల వివరాలు క్రింద పొందు పరుస్తున్నాము.

1983 సంవత్సరంలో మ్యూజిక్ ప్రొడ్యూసర్లను 58 ఏళ్ల సర్వీసు-పెన్షను సదుపాయం కావాలా? పెన్షను సదుపాయం లేకుండా "60 ఏళ్ళ సర్వీసు కావాలా? అంటే 60 ఏళ్ళ సర్వీసునే కోరుకుని-అదేమిటంటే? "సంగీతశిక్షణ" ద్వారా సేవచేయడానికి మరో రెండు సంవత్సరాలు పనికి వస్తుంది గదా! అనే వారట!

1985 సంవత్సరంలో "సంగీతశిక్షణ" ఇతరంగా మారుస్తున్నట్లు సంబంధిత అధికార్లు ఓలేటి గారితో చెప్పారు. 2 సంవత్సరాల పొడిగింపు కాంట్రాక్టు వస్తున్న తరుణంలో వారి అభిమాన పాత్రమైన సంగీత శిక్షణ కొనసాగించే అవకాశం ఇమ్మని వెంకటేశ్వర్లుగారు కోరారు. అలా వీలుపడదని నొక్కిచెప్పాక వారు మనస్తాపంతో సెలవు

పెట్టారు. సెలవు అయిపోయాక ఆఫీసుకువెళ్లగా 2ఏళ్ళ కాంట్రాక్టుమీద సంతకం పెట్టమని వారికి ఏ విధమైన ఇబ్బందులు వుండవని హామీ ఇచ్చారు. సరే! అని సంతకం పెట్టి జాయిన్ అయ్యారు ఓలేటి.

ఇంతలో హైదరాబాదు అకాశవాణివారు కార్యక్రమంలో కోరారని-వారినందుకు పంపటం లేదని "అనారోగ్య కారణంగా రావటంలేదని' ' రాసివ్వమని ఆదేశించారు. ఇంతదారుణంగా నిర్దేశించడం, ఆదేశించడం చూసి బాధతో ఓలేటి తిరిగి సెలవు పెట్టేసారు. ఇంకా 4నెలలు సెలవు వుందని పొడిగిద్దామని ఆఫీసుకు వెళ్ళగా సెలవు పొడిగించడానికి అంగీకరించమని తెగేసి చెప్పి - వెంటనే జాయిన్ అయి 3నెలలు పనిచేసి వాలంటరీ రిటైరుమెంటును పెట్టుకోమని సలహాయిచ్చారు. అలాకాని పక్షంలో ప్రావిడెంటు ఫండు రావటంలో ఇబ్బందులు పాలవవలసి వస్తుందని హెచ్చరించారు. ఘర్షణకు దిగటం ఇష్టంలేని ఓలేటి 1987 మే 25న వాలంటరీ రిటైర్మెంటయి బయటకు వచ్చేసారు. మానసికంగా విపరీతవ్యధ చెందిన ఓలేటి "సాంస్కృతిక రాజధాని" అని పిలువబడే విజయవాడలో మనలేక పోయారు. ఆగడ్డమీద తనబోటివారికి స్థానం వుండదని భావించి "ఆకాశవాణి కాలనీ"లోని బంగారంలాంటి గృహాన్ని తెగనమ్మి ప్రశాంత వాతావరణం కోపం హైదరాబాదు తరలి వెళ్ళారు. ఏదోకారణంగా విజయవాడ నించి బలవంతంగా తరలిపోయిన కళాకారులు ఇదివరలోను వున్నారు.

ఓలేటిగారి రికార్డు హైదరాబాదుకు చేరకపోవంతో అకాశవాణి అధికార్లను వెళ్ళి అడిగారు. ఓలేటి, అపరిస్థితుల్లో వారి వద్దనున్న పేపర్లు చూపారు-దాంతో హైదరాబాదు ఆకాశవాణివారు బి-హై వారు పాడే కార్యక్రమం ఖాళీగా ఉంది. పాడతారా? అని అడిగారు అందుకుగూడా ఒడబడి దానిని వారు పాడారు. తిరిగి 1989 అక్టోబరులో కాంట్రాక్టుపంపారు. తిరిగి దానిని కేన్సిలు చేస్తు నవంబరునెలలో "సంగీత శిక్షణ" కాంట్రాక్టు యిచ్చారు. ఓలేటి ఆనందానికి అవధులులేవు. 1990 ఫిబ్రవరిలో తిరిగి "సంగీత శిక్షణ." యిస్తా మన్నారు. ఇంతలో 1990 జనవరి 22 పాడమని తిరిగి కాంట్రాక్టు పంపారు. ఇది గూడా లోగడమాదిరే రద్దు చేసి "సంగీత శిక్షణ" కాంట్రాక్టు వస్తుందని వారు వూహించారు. ఆకారణంగానే అంగీకారం పంపలేదు. 1989 డిసెంబరు 29 తేదీ ఆకాశవాణి వారు పోస్టులో కవరు పంపారు. కూతురిని పిలచి అదేదో చదవమన్నారు. తీరా అది ఉదయం. 8.30గం॥ రాత్రి 9.30కు పాడమన్న వారి జాబుకు అంగీకారం వెంటనే పంపమని వ్రాసిన రిమైండరు ఉత్తరం. "అయితే ఫిబ్రవరిలో గూడా సంగీతశిక్షణ లేదన్నమాట" అన్నారు ఓలేటి, ఆయన నోటివెంట వెలువడ్డ ఆఖరి మాటలవీ. అంతే! వెంటనే ఆయన ప్రాణం అనంతవాయువుల్లో కలసి పోయింది. ఓలేటి మరణవార్త దావానలంలా వ్యాపించగానే - బ్రతికివున్నంతకాలమూ పట్టించుకోని విభిన్న రంగాలవారు గూడా సానుతాపం తెలిపారు. టెలివిజన్, రేడియో, పత్రికలు, సభలు, కళాకారులు ఒకరేమిటి? అందరూ సంతాప సందేశాలందజేసారు. "అందకు మేము కృతజ్ఞలమే అనుకోండి" అన్నిటికన్న వింత ఏమిటంటే - టెలివిజను వారు అర్జంటుగా వారుపోయిన మూడో రోజునవచ్చి అసలు మనిషి కరువైన తరుణంలో కుటుంబీకులు విషాదంలో మునిగివుండగా ఓలేటి గారి ఫోటోలు, వారి చేతికర్ర, చెప్పులు పొడుండబ్బీ, పాతమంచాలు, నిచ్చెన వగైరాలన్ని తీసిచూపి శ్రద్ధాంజలి ఘటించారు. వారికీ సంఘటనతో మరింత బాధ గలిగింది. ఇంతకీ ఆమేబాధ ఏమంటే-ఓలేటి బ్రతికుండగా అంతటి మహావిద్వాంసునికి జరిగిన అన్యాయం గురించి ఎవరూ పట్టించుకోలేదని-సభలుగాని, కళాకారులుగాని, పత్రికలుగాని న్యాయం చేకూర్చలేదని (గానకళతో సహా) వారుపోయాక మాత్రం అందలం పడుతున్నారని. భవిష్యత్తులో ఈ స్థితి ఏ కళాకారునికి రాకుడదని తెలియజెప్పటానికే యింతమేరకు చెప్పడం జరగుతున్నదని - అందరికి యిది కనువిప్పు గావాలని వారి మనోవ్యధను వ్యక్తం చేసారు. పై విషయాలు చెపుతున్నప్పుడు చాలాసార్లు ఆమె కళ్ళలో నీరు తిరిగింది. వింటూంటే మాకూ బాధనిపించింది.

(డిసెంబరు 29 ఓలేటి వర్ధంతి సందర్భంగా శ్రీమతి వోలేటి విజయలక్ష్మి గారి ఆవేదనను ప్రచురిస్తున్నాము. వారిమనోవ్యధను మేము పూర్తిగా అర్థం చేసికొన్నాము. పత్రికలు గూడా అప్పటిలో మరింతగా ఉద్యమించవలసి వుందేమో అనేభావన "గానకళ" యాజమాన్యంకి గూడా యిపుడు కలుగుతున్నది. చేయగలిగినంత చేయలేదనే వారి మనో వేదన మమ్ము కదలించి వేసింది. మావల్ల లోపంవుంటే మన్నించవలసిందిగా పత్రికా ముఖంగా మేము వారిని కోరుతున్నాము).

- సంపాదకుడు.

(గానకళ నుండి పునర్ముద్రణ)

## ప్రఖ్యాత సంగీత విద్వాంసునికి సన్మానం: రజతోత్సవ సంచిక "శ్రుతి రవళి" విడుదల

భారతదేశ ప్రధమ ప్రధాని చాచానెహ్రూ జన్మదిన సందర్భంగా పాలకొల్లు శ్రీ త్యాగరాజ గానసభ వారు 14-11-2000న మహాకవి సుబ్రహ్మణ్య భారతి గారి మనుమడు ప్రఖ్యాత అంతర్జాతీయ సంగీత విద్వాంసుడు శ్రీ రాజకుమార్ భారతి గాత్ర కచేరీ ఏర్పాటు చేశారు. ఈ కచేరీకి పాలకొల్లు, నర్సాపురం, భగ్గేశ్వరం తదితర గ్రామాల నుండి సంగీతాభిమానులు, కళాకారులు విచ్చేసి రాజ్‌కుమార్ గారి గానమాధుర్యానికి, రాగం, నెరవు, స్వరం వగైరాలలో వారు చూపిన నైపుణ్యానికి మంత్రముగ్ధులయారు. ఈ విద్వాంసుడ్ని, సంగీతాభిమాని గాదె జనార్ధన గుప్తగారు ఘనంగా సన్మానించారు. సభాధ్యక్షులు ఈరంకి సూర్యనారాయణ గారు రాజకుమార్ భారతి గారిని సభికులకు పరిచయం చేశారు.

వింజమూరి వరదరాజ అయ్యంగారి స్మృత్యర్థం గత తొమ్మిది సహకారము శ్రీ అంపోలు మురళీకృష్ణ మృదంగ సహకారం శ్రీ పి.

సతీష్‌కుమార్ ఘటంపై శ్రీ యస్.హనుమంతరావు చక్కని సహకారాన్ని అందించి కచ్చేరీ దిగ్విజయం చేసారు. ఆనాటి ముఖ్య అతిథి డా॥ కె.యస్.యన్.చారి, యం.యస్., యం.సి.హెచ్., కళాకారులను సన్మానించారు. సంస్థ అధ్యక్షులు శ్రీ యన్. విశ్వేశ్వరరావు కళాకారుల ప్రతిభా విశేషాలను సభకు పరిచయం చేసారు.

బి.ఎస్.ఆర్.శాస్త్రి

## చి॥ నీలిమ నాట్య ప్రదర్శన

స్థానిక యం.వి.పి. కాలనీ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యమున "బి.వి.కె. నృత్య కళాభారతి" విద్యార్థిని చి॥ నీలిమ నాట్య ప్రదర్శన దసరా పండుగ సందర్భంగా జరిగింది. (7-10-2000) నాటి ఈ ప్రదర్శనకు సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తిగారు ముఖ్య అతిథిగా విచ్చేసారు. శ్రీ యం. వెంకట్రావు (గాత్రం) శ్రీ కె.వి.యస్. ప్రసాద్ (వాయులీనం) శ్రీ వై.పి.యస్. మధుబాబు (మృదంగం) సహకారం అందించారు.

నట్టువాంగం శ్రీ అవసరాల రుక్మాజీరావు, కుతలాడ సుగుణారాణి (ఆహార్యం : శ్రీ సూర్యారావు, నిర్వహణ : శ్రీ టి.ఎ.రాజు) విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్య, పరమశివ, దుర్గామాత, శ్రీకృష్ణ స్తుతిపరమైన సంప్రదాయ శ్లోకాలను విద్వాన్ మధురై యన్. కృష్ణన్ ఘనరాగమాలికగా స్వరపరచగా, శ్రీ అడయార్ కె. లక్ష్మణన్ నృత్యరూపకల్పన చేసిన అంశం "స్తుతి పంచరత్నం"తో నాట్యప్రదర్శన ప్రారంభమయినది. అభోగి రాగంలో జతిస్వరం, రూపము జూచివలచి వచ్చితిని. తోడి రాగ పదవర్ణం, సూర్యవందనం, బ్రహ్మ కడిగిన పాదము (అన్నమయ కృతి) దశావతార కీర్తన రాగమాలిక అంశాలు ఆ తరువాత ప్రదర్శితమయినవి. ముఖ్య అతిథిగా పాల్గొన్న సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తిగారు చిరంజీవి నీలిమ నృత్య పాటవాన్ని మెచ్చుకుంటూ "పిల్ల పదేళ్ళ వయస్సుదైనా ఆమె నృత్యం వెనుక ఒక యాభై ఏళ్ళ కృషి కనపడుతోంది. హావభావాలు ముఖంలో ప్రదర్శించడం అనేది వయస్సుతో బాటు వచ్చే పరిణతి కానీ చిన్న వయసులో చక్కని గురువు వద్ద మంచి క్రమశిక్షణతో నాట్యకళను అభ్యసిస్తున్న నీలిమ కృషి ఆదర్శప్రాయమైనదనీ, సంగీతం, నృత్యం వంటి కళలు ప్రతి కుటుంబంలోనూ వెల్లివిరియాలనీ, మన ఈ సంస్కృతి మనకి రక్ష అనీ అన్నారు. సూపర్‌కిడ్ అవార్డులు, అనేక ప్రథమ బహుమతులు, ఉత్తమ నాట్య కళాకారిణి పురస్కారాలు, మద్రాలు తెలుగు అకాడమీ వారి ఉగాది పురస్కారం స్వర్ణపతక సమ్మానాలు అందుకున్న చి॥నీలిమ తల్లిదండ్రుల పవిత్రాశయాన్ని కృషిని, అభినందిస్తూ వారిని ఆలయ కమిటీ పుష్పమాలతో సత్కరించింది.

చి॥నీలిమకు ఆలయ కమిటీ తరపున శేషవస్త్రం, పుష్పోపహారం, సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తిగారి సువర్ణహస్తాల మీదుగా స్వామివారి అక్షతలతో అందుకోవడం చిన్నారి నీలిమ అదృష్ట విశేషం. ఆలయ కమిటీ అధ్యక్షులు వై.యస్.వి. రామారావు చౌదరిగారు ముఖ్య అతిథి శ్రీ నేదునూరిని దుశ్శాలువతో సత్కరించారు. శ్రీ యం.వేణుగోపాల్, శ్రీ రామచంద్రన్ ధర్మకర్త శ్రీ ప్రసాదరావు ప్రభృతులు కార్యక్రమ నిర్వహణలో పాలు పంచుకున్నారు.

గురువు శ్రీ అవసరాల రుక్మాజీరావుగార్కి, వ్యాఖ్యాతకూ స్వామి శేషమాల, శేషవస్త్ర బహుమానాన్ని అందజేసారు. ఆలయ కమిటీవారు ఆలయ పురోహితులు శ్రీ నర్శింహాచార్యులుగారు వేదోక్త ఆశీస్సుల నందించారు.

డా॥ పేరాల బాలమురళీకృష్ణ

## కర్ణరంజనమైన గురివిల్లి అప్పన్న నాదస్వరఝరి

స్థానిక విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యమున విశాఖ నాదస్వర కళాకారుడు గురివిల్లి అప్పన్న గారి నాదస్వర సంగీత సభ సహృదయ రంజనంగా సాగింది. (10-10-2000) కళాభారతి.

దసరా సందర్భంగా నవరాత్రుల ప్రతీకగా నవరాగ మాలికాలంకారం సంగీతాన్ని 'వలచి వచ్చిన' శ్రోతలకు కర్ణరంజన 'స్వర మాలికాలంకారం'. నాటి నాదస్వర సభ. వలచి వచ్చిన (నవరాగమాలిక) వర్ణంతో ప్రారంభమైన కచ్చేరీలో వాంఛతోను, చక్కని రాజమార్గము (ఖరహరప్రియ) మున్నగు అంశాలు చోటుచేసుకున్నాయి.

కర్ణరంజని రాగాల్పాపన కరుణరసరంజనమై భాసిందించి. దేవుణ్ణైనా త్వరగా రమ్మని వేడుకోవాలంటే 'గరుడగమన సమయమిదే' లాంటి సర్వ లఘు రచనలు 'నాగస్వరావళి' వంటి రాగంలో మంచి టెంపోలో పాడాలి/వాయించాలి అనేట్లు వినిపించారు. మోహన సమ్మోహన స్వరూపం మూర్తికట్టే విధంగా ఆలపించారు శ్రీ అప్పన్న. సుషిర వాయిద్యానికి కళాకారుడి ఊపిరే ఊపిరి! కంటికి సుందరతరమగు రూపం కనపడితే ఏం చేస్తాం! నిలబడిపోయి చూస్తుంటాం! అందుకే అన్నట్లు 'కంటికి సుందరతరమగు రూపం వద్ద' నెరవల్ స్వరకల్పనతో ఖరహర ప్రియలో చక్కని రాజమార్గము శ్రోతల హృదయాలకు వేసిన నాదమార్గం అయింది. శ్రీ అప్పన్న మనోధర్మాన్ని ఆకళింపు చేసుకుని, ఆయన నాదం అడుగుజాడల్లో సహనాద సహకారం అందించిన శ్రీ యన్. వెంకటరమణ మంచి భవిష్యత్తున్న కళాకారుడు. గురివిల్లి దుర్గారావుగారి డోలువాద్యం, తని ఆ ఉత్సాహం ఆ ఆవేశం, ఆ నడక ఉత్సవమాత దుర్గాదేవి ఆవహించిందీ అన్నట్లుంది. విశాఖలో మంచి ప్రజ్ఞా పాటవాలున్న డోలు విద్వాంసులలో వీరొకరు. డోలుకు సహకారం అందించిన గుంటూరు ఆంజనేయులుగారు తమదైన శైలిలో ముచ్చటైన సహకారంఅందించారు.

నాటి సభకు వి.యం.డి.ఎ. ట్రస్టీ శ్రీ టి.యస్. రాజేశ్వరన్ (సంబంధన్ అండ్ కంపెనీ) విశాఖగారు ముఖ్య అతిథిగా విచ్చేసి కళాకారులను సత్కరించారు. ఈ విలేఖరి సమీక్షతో కార్యక్రమం ముగిసింది.


డా॥ పేరాల బాలమురళీకృష్ణ

# విజ్ఞాపన

## శ్రీ సరస్వతీదేవి ఆలయము, నూజివీడు

(నిర్మాణము జరుగుచున్నది)

మామిడిపండ్లకు ప్రపంచ ప్రసిద్ధి గాంచినది నూజివీడు. ఇచట అడవి



ఆంజనేయ స్వామి ఆలయము ఎంతో పురాతనమై ప్రసిద్ధి గాంచినది. ఇటీవలి కాలములో భక్తుల సహకారముతో శ్రీ అడవి అంజనేయ స్వామి దేవాలయము మనోహరముగా పునః నిర్మాణము గావింపబడినది. శ్రీ అడవి అంజనేయస్వామి ఆలయం దగ్గరనే అష్టలక్ష్మి దేవాలయం నిర్మించడమైనది. ఇట్టి పవిత్ర పుణ్య క్షేత్రమునందు ప్రస్తుతం అంజనేయస్వామి, అష్టలక్ష్మి దేవాలయముల మధ్య ప్రదేశమునందు శ్రీ సరస్వతి దేవాలయం నిర్మాణం సంకల్పింపబడి గర్భగుడి, విమానము, మందిర నిర్మాణము పూర్తి చేయబడినది.

ఆలయ లోపలి భాగమంతయు సరస్వతీదేవి విగ్రహముతో బాటు, శ్రీ విఘ్నేశ్వర, శ్రీ వ్యాస ప్రతిమలతో బాటు తెల్లని పాలరాతితోనే పూర్తి చేయు సంకల్పము. ఆలయము సర్వాంగ సుందరముగా పూర్తి యగుటకు సుమారు 25 లక్షలు రూపాయలు అగునని అంచనా వేయబడినది. ఇది అంతయు భక్తుల సహకారము వలననే జరుగవలసి యున్నది.

ఒక భక్తుడు శ్రీ సరస్వతిదేవి పాలరాతి విగ్రహమును జయపూరు నుండి తెప్పించి ఇచ్చుటకు పూనుకున్నారు. భక్తులు అందరు ధన, వస్తు రూపములో ఉదారముగా సహకరించియున్నారు. ఇంకను ఆలయ నిర్మాణము పూర్తియగుటకు 25 లక్షలు షుమారుగా కావలసియున్నది.

ఆలయ నిర్మాణము పూర్తియగువరకు అందు రంభాఫల యజ్ఞము 'ఓం వాణి శ్రీవాణి జయజయవాణి' అను నామ సంకీర్తనముతో నిరాటంకముగా నిరంతరాయముగా జరుపబడుచున్నది. రంభాఫల యజ్ఞం అనగా ఆవరణములో అరటి పిలక పాదుకొల్పిన నాటి నుండి పండ్లు కాచి సహజ సిద్ధముగా రాలిపోవు వరకు చేయు యజ్ఞము. ఆలయములో ఇంకను పూర్తి గావింపవలసిన సరస్వతీ విఘ్నేశ్వర వ్యాస విగ్రహముల ప్రతిష్ఠ, లోపలి భాగము అంతయు స్థంభములతో బాటు సంపూర్ణముగా తెల్లని పాలరాతిని పరచుట, విద్యుత్, ధ్వజస్థంభ, జల సౌకర్యములు వంటశాల పూజారి గృహ నిర్మాణము వంటి పనులు గలవు.

భారతదేశంలో నిర్మింపబడిన శ్రీ సరస్వతీ దేవి ఆలయములు కాశ్మీరము, బాసర కాకినాడ యందు మాత్రమే ఉన్నట్లు తెలుస్తున్నది. ఇప్పుడు దేశములో ఈ ఆలయము నాల్గవది కావచ్చును. "యత్ర శ్రీ తత్రన విద్య, యత్రవిద్యతత్రనశ్రీ" అను ఆర్యోక్తి ననుసరించి నిర్మాణ కార్యక్రమమునకు ధన వస్తు రూపములో సంపూర్ణ సహాయ సహకారములు అందించి తరింప ప్రార్థించుచున్నాము. విరాళములు చెక్కుల రూపంలో గాని డి.డి.ల ద్వారా గాని, వస్తువులను గాని స్వయముగా గాని ఈ క్రింది చిరునామాకు అందజేయ ప్రార్థన.

పి. గోపాలకృష్ణయ్య
అప్సర థియేటర్ ఎదురుగా, నూజివీడు - 521 201.
ఫోన్ : 08656 - 33819
క్రిష్ణా డిస్ట్రిక్ట్. ఆంధ్రప్రదేశ్

## ఆశ్రమ శ్రావణిలో సంగీత నీరాజనం

స్థానిక త్యాగరాజ సేవాసమితివారు ప్రతీ నెలా నిర్వహించే "ప్రజల వద్దకు శాస్త్రీయ సంగీతం" ఆశయానికి అనుగుణ్యంగాను, సేవానిరతితోను 28-10-2000న సంగీత కళాకారులు రసవత్తరమైన కార్యక్రమం అందించారు. 3 గంటలపాటు ఆశ్రమవాసులకు సేద తీర్చిన యీ నీరాజనం శ్రీ అల్లంరాజుసోమేశ్వరరావు గానం చేసిన పంచరత్న కీర్తనతో మొదలైంది. తరువాత వైయక్తికంగా సర్వశ్రీ కె.వి.రాఘవాచార్యులు, బూరా శేషగిరిరావు, వి. శ్రీరామచంద్రమూర్తి, యు. శ్రీహరిప్రసాద్, రాయవరపు సంజీవరావు, కె.కె. చైతన్యప్రభు, జి.వి.ఆర్. కుమార్, శ్రీమతులు సి.హెచ్. సూర్యకుమారి, ఎ. భాస్కర రాజ్యలక్ష్మి, ఎం. పార్వతీ సోదెమ్మ, డా॥ టి. శేషుకుమారి, తాడేపల్లి సత్య, కుమారీలు కె. శ్రీరంగనాయకి, కె. సంగీతలక్ష్మి, ఎం. హరిత గానం చేయగా శ్రీ ఎం.వి.రంగాచార్యులు వేణుగానం వినిపించారు. సహకార వాద్యమందించిన వారు సర్వశ్రీ అల్లంరాజు సోమేశ్వరరావు, కె.వి. రాఘవాచార్యులు, వి. శ్రీరామచంద్రమూర్తి, యు. శ్రీహరిప్రసాద్ వయొలిన్ నందివాడ మల్లికార్జునరావు, వి. శ్రీనివాస్, ఎం. ఫణికుమార్ మృదంగం బూరా శేషగిరిరావు, ఎం. ఫణికుమార్ కంజీర.

సేవాసమితి అధ్యక్షులు శ్రీ రాయవరపు మృత్యుంజయరావు వాద్య కళాకారులను సత్కరించారు.

ఆశ్రమ శ్రావణి పక్షాన సర్వశ్రీ వద్దిపర్తి వీర్రాజు, బళ్ళ పెదకాపు, శ్రీమతి నందుల సుశీలదేవి మున్నగువారు చక్కగా నిర్వహించారు. కార్యదర్శి శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## రంగాచార్యులు ప్రసంగం

కాకినాడ గాంధీనగరంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో 22-10-2000న శ్రీ వైష్ణవ సంఘ సమావేశంలో 'నాదం' అనే అంశంపై శ్రీమాన్ ఎం.వి. రంగాచార్యులు సంగీత సోదాహరణ

ప్రసంగం చేసారు. ఈ సందర్భంగా త్యాగరాజ కీర్తనలలో కొన్నిటిని ఉదహరించి వాటిలో భావార్ధాన్ని విశదీకరించారు. కీర్తనల గానంలో కుమారి కె. శ్రీరంగనాయకి శ్రావ్య గళంతో సహకరించారు. ఈ కార్యక్రమాన్ని శ్రోతలు ఆసాంతం ఆసక్తికరంగా విని అభినందించారు.

## విరజిమ్మిన "కాంతి" నాట్య హేల

రాజమండ్రి కళాదర్బార్‌లో జరిగిన రాష్ట్రస్థాయి నృత్యపోటీలలో



యస్. కాంతి భరతనాట్య విభాగంలో ప్రధమ బహుమతిని గెలుపొందింది. 'నాట్య బాల' అవార్డును బంగారు పతాకాన్ని గెలుచుకుంది. ఈమె కాకినాడ ఆంధ్రా పాలిటెక్నిక్‌లో ఎలక్ట్రానిక్స్ విభాగంలో తృతీయ సంవత్సరం చదువుతున్నది. ఈమె శ్రీరామ సమాజ ఉచిత సంగీత పాఠశాలలో (కాకినాడ) సంగీతం (గాత్రం) అభ్యసిస్తున్నది. భరత నాట్యం 'జ్యోతి నృత్య కళానికేతన్ (కాకినాడ)లో నేర్చుకుంటున్నది. 1999లో ఇదే పోటీలలో యీమె నాట్యరాయంచ అవార్డును కూడా పొందింది.

## తిరుపతి ధర్మ ప్రచార పరిషత్‌లో కుమారి వరలక్ష్మి గానం

కుమారి కె.ఎ.టి. వరలక్ష్మి-కాకినాడ, గాత్ర కచేరీలో 18-10-2000న నగుమోము-అభేరి, వరరాగలయ-చెంచు కాంభోజి మొదలైనవి పాడి రాగాలాపన, స్వరకల్పనలతో మామవతు శ్రీసరస్వతి ప్రధానాంశముగా తీసుకొని రసజ్ఞులను శ్రోతలను, భక్తులను రంజింపచేసారు.

## మృదంగ విద్వాంసులు శ్రీ కె.వి. జగన్నాధాచార్యులుకు సన్మానం

ఏలూరులో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయమున 10-11-2000న వడ్డి శ్యామసుందరంగారి అధ్యక్షతన శ్రీ కె.వి. జగన్నాధాచార్యులు గారికి సన్మానము, బిరుద ప్రదానము మరియు నాట్య విదుషీమణి కుమారి ఎ. పార్వతీ రామచంద్రన్ గారికి బిరుద ప్రదానం, ముందురోజు సంగీత కార్యక్రమాలు జరిగాయి.

శ్రీ వీరా భీమేశ్వరరావు వారి కుటుంబ సభ్యులు యీ కార్యక్రమ నిర్వాహకులు.

## శ్రీ మహంకాళి సూర్యనారాయణ శర్మ శిష్యురాండ్ర నాట్య విన్యాసం

విజయవాడలో 6-10-2000న మల్లికార్జున స్వామివారి దేవస్థానం లోను, 29-11-2000న కన్నడ సేవాసంఘం, నటరాజ ఆర్ట్సు అకాడమీల సంయుక్తాధ్వర్యంలోను (ఇక్కడ కళాకారులందరినీ సన్మానించారు.) జ్ఞాపికలనందించారు. విజయవాడ దూరదర్శన్‌లో 14 నవంబరు కోసం 8-11-2000న రికార్డు చేసారు. ఇందు వివిధ నాట్యరీతులలో చాచా నెహ్రూకు నివాళిగా 20 నిమిషముల ప్రదర్శన. 24-11-2000 తిరుపతిలో పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల సందర్భంగా జరుగును.

నర్తకీమణులు ఎం.వి.ఎస్. రశ్మి అంజని, జి. రాజిత, జి. రచిత, జి. రచిత.

## రాజమండ్రిలో రాష్ట్రస్థాయి సంగీత పోటీలు

శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో 2000 డిసెంబరు 6 బుధవారం జరుగును. శ్రీ నాదబ్రహ్మ శ్రీ త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవ సమితి 24వ వార్షికోత్సవ సందర్భంగా ఈ పోటీలు ఏర్పాటు చేసారు.

కర్ణాటక సంగీతం సీనియర్సు, జూనియర్లు. లలిత సంగీతంలోనూ సీనియర్లు, జూనియర్లు ప్రవేశ రుసుము లేదు.

పోటీల రోజున కూడా ధరఖాస్తులు స్వీకరిస్తారు.

## సుస్వర, మద్రాసు 12వ వార్షికోత్సవం

11-11-2000 నుండి 15-11-2000 వరకు చక్కని కార్యక్రమాలు ఏర్పాటు చేసినారు. బీసెంటు నగర్‌లోని శ్రీ రత్నగిరీశ్వరన్ దేవాలయంలో యీ ఉత్సవాలు జరగటం విశేషం. డా॥ వి.వి. శ్రీవత్స, శ్రీ సామవేదం షణ్ముఖ శర్మలను ఈ సందర్భంలో సన్మానించారు. శ్రీమతి కె. రుక్మిణి, శ్రీ ఎస్. ప్రసన్న వెంకటేష్, శ్రీమతి లతాంగి రామనాధన్‌ల గాత్ర కచేరీలు శ్రీ ఐ.విజయ వెంకటేశ్వర్, వయొలిన్ సోలో మరియు శ్రీమతి శ్రీ కళాభారత్ బృందం నాట్యం ఏర్పాటు చేసారు. డా॥ టి. లోకనాధశర్మ, ఈ సంస్థ వ్యవస్థాపకులు గౌరవ కార్యదర్శి, మేనేజింగు ట్రస్టీ - సుస్వర ట్రస్టు. వీరు శ్రీ రత్నగిరీశ్వర్ దేవాలయం ఆస్థాన సంగీత విద్వాంసులు కూడా.

## నవ్య నాటక సమితి, హైదరాబాదు వారి 34వ అఖిల భారత సంగీత నృత్య పోటీలు

వై.ఎం.సి.ఏ. వారి సౌజన్యంతో జనవరి 2001లో జరుగును. ఇందు కర్ణాటక సంగీతం సీనియర్లు గాత్రం, వీణ, వయొలిన్, మృదంగం మరియు గాత్రంలో జూనియర్లు, సబ్ జూనియర్లు విభాగం వుంది. హిందూస్థానీ సంగీతంలో సీనియర్లకు, గాత్రం, సితార్, తబ్లాలకు పోటీలు. నాట్యంలో భరతనాట్యం, కూచిపూడిలలో వేర్వేరుగా సీనియరు, జూనియరు, సబ్ జూనియరు.

ఆంధ్ర నాట్యం-సీనియరు, జూనియర్, కథక్-సీనియరు, జూనియరు, ధరఖాస్తులు 30 నవంబరు 2000 లోపున అందజేయాలి.

## సుగంధికుంతల డివోషనల్ మ్యూజిక్ ఎక్స్‌పొజిషన్ భక్తి సంగీత గాత్ర పోటీలు

శ్రీమతి ప్రఖ్య సుగంధి కుంతల 102వ జయంతి సందర్భంగా ప్రాంతీయ పోటీలు హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ,

తిరుపతిలలో జరుగును. ఫైనల్సు హైదరాబాద్‌లో. 5 నవంబరు నుండి కళాభారతి, 40-పిఠాపురం కాలనీ, విశాఖపట్నం - 3.కు వ్రాసి వివరాలు తెప్పించుకోవచ్చును. 5 డిసెంబరు వరకు దరఖాస్తులు తీసుకుంటారు.

## విశాఖ మ్యూజిక్ అకాడమీవారి 31వ వార్షిక సంగీత నృత్యోత్సవం

30-11-2000 నుండి 4-12-2000 వరకు 5 రోజులు చక్కని కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. వరుసగా శ్రీ ఎం. జనార్దన్ (మద్రాసు) సితార్, శ్రీమతి నిత్య శ్రీమహదేవన్ గాత్రం, శ్రీమతి ఇ. గాయత్రి, వీణ, శ్రీ టి.వి. గోపాల కృష్ణన్ గాత్రం, (వీరికి సంగీత కళాసాగర బిరుదాన్నిస్తున్నారు) శ్రీమతి స్వాతి సోమనాథ్ బృందం, సోలో మరియు 'రాసగోపాలం' నృత్య నాటిక ఏర్పాటు చేసారు.

(వివరాలు వచ్చే సంచికలో)

## శ్రీ రామాయణ కథాగానసుధ కేసెట్లు ఆవిష్కరణ

శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాస కథా గానకళా పరిషత్, గుంటూరు మరియు ఆ ఆదిభట్ల నారాయణదాస శిష్య ప్రశిష్య సంఘం, విజయవాడ వారు ఎంపిక చేసిన వాగ్గేయకారుల రచనలు, రామాయణ విశేష, ఉదంతాలను ఆవిష్కరించేలా రూపొందించిన యీ కేసెట్లను 5-11-2000న ఉదయం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్‌లో శ్రీ నేతి శ్రీరామశర్మగారి కనకాభిషేక శుభ సందర్భంలో డా॥ ఎం. బాలమురళీకృష్ణగారి అమృత హస్తాలతో ఆవిష్కరింపచేసారు. ప్రతి కేసెట్ 90 నిమిషాలు వుంటుంది. వీటిని పొందగోరువారు శ్రీ నేతి శ్రీరామశర్మ (ఫోన్ : 7664653 లేదా శ్రీ ఎన్.వి.ఎన్. శర్మ 7051020 నెంబర్లను సంప్రదించి పొందవలెను.

## పాలకొల్లులో రాజకుమార్ భారతి గానం

భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా శ్రీ త్యాగరాజ గానసభ పాలకొల్లువారు 14-11-2000న శ్రీ రాజకుమార్ భారతి (మహాకవి సుబ్రహ్మణ్య భారతి మనుమడు) గాత్ర కచేరీ ఏర్పాటు చేసారు.

ప్రఖ్యాత రాజకీయవేత్త జన్మదినాన సంగీత కచేరీ ఏర్పాటు చేసే సత్సంప్రదాయాన్ని నెలకొల్పిన సభవారిని అభినందించాలి.

## అరుణ, పద్మల కచేరీ పరంపరలు

ఆకాశవాణి, హైదరాబాదు కేంద్రం నుండి బి.హైగ్రేడులో పాడుతున్న ఈ సోదరీమణులు జులై నెలలో తిరుపతిలోను, సెప్టెంబరు 2న టి.విలో గంట కార్యక్రమం పాడారు. మద్రాసు 'నాదోపాసన' సభలో డిసెంబరు 7న పాడబోతున్నారు. కాకినాడ సంగీత విద్వత్సభ వారి 55వ వార్షికోత్సవ సంక్రాంతి గాన సభలలో 16-1-2001న కచేరీ చేస్తున్నారు. ఈ యువ సోదరీమణులు అచిరకాలంలోనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని ఆశిద్దాం. వీరి విలాసం. అరుణ, పద్మ 2-2-1105/78, కాక్స్ మోడల్ స్కూల్ దగ్గర, తిలక్ నగర్, హైదరాబాదు - 44.

## సంగీత కళా సమితి, విశాఖ

ఆధ్వర్యంలో 22-10-2000న శ్రీ ఎన్.సి.మాధవ్ వయొలిన్ సోలోకు శ్రీ వంకాయల వెంకట రమణమూర్తి మృదంగ సహకారం అందించారు.

## కాకినాడలో దీక్షితరు వర్ధంతి

సంగీత స్రవంతి అధ్వర్యంలో సరస్వతీ గానసభవారి సౌజన్యంతో 25-10-2000న అత్యంత విజయవంతంగా నిర్వహించారు. విద్వాన్ పాలెపు బాపిరాజు దీక్షితులవారి రచనలలోని వైభవం గురించి మొదటగా ప్రసంగించారు. అనంతరం ఆకెళ్ళ ప్రభాకరమూర్తి, అల్లంరాజు సోమేశ్వరరావు, కె.వి. రాఘవాచార్యులు, వి. శ్రీరామ చంద్రమూర్తి, కె. వీరభద్రరావు, ఇ.వి. కృష్ణమాచార్యులు, అడ్డాల లలితాదేవి, పెద్దాడ సూర్యకుమారి, పుష్పా రాంమోహన్‌రావు, పుణ్యమూర్తుల లక్ష్మీకుమారి, డా॥ఎస్. జగదీశ్వరి, డా॥టి. శేషుకుమారి, డా॥ టి. గంగాదేవి మున్నగువారలు దీక్షితులు వారి కృతులు గానం చేసారు.

సహకారాలు : సర్వశ్రీ అల్లంరాజు సోమేశ్వరరావు, కె.వి. రాఘవాచార్యులు, వి. శ్రీరామచంద్రమూర్తి, పి. సత్యనారాయణ, వి. శ్రీనివాస్, డా॥ సి.హెచ్. శశికాంత్, కె.ఎస్.ఆర్. పవన్‌కుమార్, మల్లాది ఫణికుమార్ పాల్గొన్నారు. శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి విజయవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సద్గురు సంగీత సభ, రాజమండ్రి

నిర్వహణలో 21-10-2000న కాకినాడ వాస్తవ్యురాలు శ్రీమతి చావలి సూర్యకుమారిగారి గాత్ర సంగీత కచేరీ జరిగినది. వీరు ప్రఖ్యాత సంగీత విదుషీమణి శ్రీమతి పెద్దాడ సూర్యకుమారిగారి శిష్యురాలు. ప్రక్కవాద్యాలు శ్రీ వి. శ్రీరామచంద్రమూర్తి, కాకినాడ వయొలిన్ శ్రీ వారణాశి శ్రీనివాస్ కాకినాడ, మృదంగం, రీతిగౌళ ఆదితాళ వర్ణంతో కచేరీ ప్రారంభించిన శ్రీమతి చావలి సూర్యకుమారి కుంతల వరాళి రాగంలో భోగీంద్ర శాయినం కీర్తనతో శ్రోతలను ఆకట్టుకున్నారు. మెయిన్ అయిటమ్‌గా ఖరహరప్రియ రాగంలో ప్రక్కల నిలబడి త్యాగరాజ కీర్తనలో రాగం, నెరవు పాడి స్వరకల్పన రాగమాలికగా చేసి శ్రోతలను ఆనందింప చేసిరి.

వీరి గాత్ర కచేరీ మొదటినుండి చివర వరకు ఒకే విధంగా శ్రావ్యత, గంభీరత, కలిగి వుండడం విశేషము. ప్రక్కవాద్యాలు శ్రీరామచంద్రమూర్తి, వయొలిన్ శ్రీనివాస్ మృదంగ సహకారంతో శ్రోతల మెప్పుబడసినారు. చివరగా నీలాంబరి రాగంలోని ఉయ్యాలలూగవయ్యా, త్యాగరాజకీర్తన కచేరీకి హైలైట్‌గా వున్నది.

## ముత్తుస్వామి దీక్షితులు వర్ధంతి సభ

25-10-2000న నరకచతుర్ధశినాడు ఉదయం గం. 10-00లకు శ్రీ ముత్తుస్వామి దీక్షితులవారి 165వ వర్ధంతి సభ నర్సాపురం హిందూ స్త్రీ పునర్వివాహ సహాయక సంఘం అనుబంధ సంస్థ, ఆంధ్రా యూనివర్సిటీ గుర్తింపు పొంది ప్రతి సంవత్సరము డిప్లొమా పరీక్షలు నిర్వహింపబడుచున్న నూలి సుబ్బరాజు జమీందారిణి సంగీత, నృత్య కళాశాల యందు అతి వైభవముగా నిర్వహింపబడినది. ముందుగా భీమవరం 'గానరసఝరి' బృందం వ్యాఖ్యా సమేతంగా దీక్షితుల వారి కృతులు గానం చేసిరి. శ్రీమతి నూలి వెంకట లక్ష్మీదేవి, కుమారి సి.హెచ్.బాలా కుమారి, కె. సత్యలక్ష్మి గానం చేయగా శ్రీ నార్లపాటి శశిధర్ ఫ్లూట్‌పై అనుసరించారు. తరువాత కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ టి. శేషు తల్లిగారు దీక్షితుల కృతులు వీణపై వాయించిరి. శ్రీ కె. సూర్యనారాయణ, శ్రీమతి సువర్చల, శ్రీమతి పద్మావతి తదితరులు దీక్షితార్ కృతులను గానం చేసిరి. కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ సభ శ్రీమతి నూలి కామాక్షి గారి వందన సమర్పణతో ముగిసింది.

## సందేహాలు - సమాధానాలు

సంగీత అభిరుచి కలవారికి అనేక సందేహాలు కలుగుతూ ఉంటాయి. వాటి నివృత్తికి అవకాశం ఉండదు.

మన 'గానకళ' అక్టోబరు 2000 సంచికలో 'సందేహాలు-సమాధానాలు' శీర్షికలో వెలువరించిన సందేహాలు నాకూ ఉన్నవి. సమాధానాలు తెలిసి ఆనందించాను.

ఉపయోగంగా ఉన్న ఈ శీర్షిక కొనసాగిస్తారని ఆశిస్తున్నాను.

వి.వి.ఎల్.ఎన్. శాస్త్రి, కాకినాడ

## అన్నమాచార్యుల రచనలను కచేరీ స్థాయిలో గానం చేసిన డా॥ శ్రీమతి సీతారామలక్ష్మి

బెంగుళూరులోని శంకరపురము నందలి శంకర మఠమువారు నిర్వహించిన "వాగ్గేయకార స్మరణ - గీతకు సుమాంజలి" కచేరీలలో మొట్టమొదటి రోజున అనగా 6-11-2000న డా॥ శ్రీమతి టి. సీతారామలక్ష్మి (రీడర్ ఇన్ మ్యూజిక్, బెంగుళూరు యూనివర్సిటీ) గారి గాత్ర సంగీత కచేరీ ఏర్పాటు చేయబడినది. అందు గురుస్తుతి అనంతరం హంసధ్వని రాగములోని వందేహం జగద్వల్లభంతో కచేరి ప్రారంభమైనది. శ్రీ అన్నమాచార్యుల సంకీర్తనలు కచేరి గాన యోగ్యమైనవి కూడానని, నిరూపిస్తూ పూర్వీ కల్యాణి, భైరవి, హిందోళం, బృందావని మొదలగు రాగాలాపనలు, స్వరకల్పనలతో శ్రోతల ప్రశంసలందుకొన్నారు. సహకారములలో శ్రీమతి సూర్యప్రభ వైలెన్, శ్రీ శ్రీనివాస్ మృదంగంపై సహకరించారు. ప్రథమ వాగ్గేయకారులైన శ్రీ అన్నమయ్య (పదకవితాపితామః)తో ప్రారంభమైన వారోత్సవాలలో శ్రీ పురందర, శ్రీ త్యాగరాజ, శ్రీ ముత్తుస్వామి దీక్షితులు, శ్రీ శ్యామాశాస్త్రి మున్నగువారి సంకీర్తనా కచేరీలు ఏర్పాటు చేయబడినవి. డా॥ సీతారామలక్ష్మీగారు నిస్వార్థ సేవతో శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల కీర్తనలను పలుచోట్ల సంగీత కచేరీ ఫక్కీలో చేస్తూ సుమారు నూరుకు పైగా విద్యార్థులను తయారు చేసారు.

## పోపూరి శ్రీనివాస శర్మ గారికి "పంచ శత వీణా గాన రత్న" బిరుదు ప్రధానం

25-10-2000న పోపూరి శ్రీనివాస శర్మగారు 500 కచేరీలు పూర్తి చేసిన సందర్భంగా ప్రముఖ కళాసంస్థ గోల్డెన్ స్టార్ ది యూత్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ బింగి. నరేందర్ గౌడ్‌గారు బాగ్‌లింగంపల్లి సుందరయ్య కళా నిలయంలో సన్మానం మరియు సంగీత కచ్చేరీ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ విద్యాశాఖ మంత్రి పి.వి. రంగారావుగారు పోపూరి శ్రీనివాసశర్మ గారికి "పంచ శత వీణాగాన రత్న" బిరుదు ప్రధానం చేసారు.

సభా కార్యక్రమానికి ముందుగా పోపూరి శ్రీనివాసశర్మ గారిచే వీణ మరియు గాత్ర కచేరి జరిగింది. ఈ కార్యక్రమములోనే శర్మగారి తండ్రి మరియు గురువులైన పోపూరి శంకరశర్మ గారిని కూడా మంత్రివర్యులు సన్మానించారు.

నవంబరు 5న సుందరయ్య కళానిలయంలో శ్రీపోపూరి శ్రీనివాసశర్మ వీణ కచ్చేరి జరిగింది. ఈ కార్యక్రమమును "సృజన ఆర్ట్స్ థియేటర్స్‌వారు ఏర్పాటు చేసారు. శర్మగారికి మృదంగంపై సోమయాజులుగారు సహకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయశాఖ మంత్రి శ్రీ చంద్రశేఖర్, టి.వి. నిర్మాత శ్రీ డి. సురేష్‌కుమార్‌లు పాల్గొన్నారు. శర్మగారి వీణాగానం వీనుల విందుగా జరిగిందని వక్తలు కొనియాడారు. చివరగా మంత్రివర్యులు శర్మగారిని ఘనంగా సత్కరించారు.

## మీరా శివరామకృష్ణన్, ఉషారాజగోపాలన్ వయొలిన్ యుగళం

స్థానిక ఎ.వి. అసెంబ్లీ హాలులో విశాఖ మ్యూజిక్ అకాడమీ, ఎ.యు. కల్చరల్ ఫోరమ్ సంయుక్తాధ్వర్యంలో 28-10-2000 శ్రీమతి మీరా శివరామకృష్ణన్ శ్రీమతి ఉషా రాజగోపాలన్ వయొలిన్ యుగళ కచేరీ చక్కని సంప్రదాయాన్ని, చక్కని మనోధర్మాన్ని, ప్రతిబింబించి, శ్రోతల మనస్సుల్లో చిరకాలం నిల్చే విధంగా సాగింది. వీరికి కారైక్కుడి శ్రీ కె. జయరామన్ మృదంగ సహకారం, పుదుక్కోటై శ్రీ యన్. రామారావు ఘటం సహకారం అందించారు.

లాల్గుడి జయరామన్‌గారి వలజివర్ణంతో ప్రారంభమయిన ఈ సభలో మరి వేరె (ఆనందభైరవి) మనవి ఆలకించ (నళిన కాంతి) మున్నగు అంశాలు చోటు చేసుకున్నాయి. గతినీవని (తోడి) ప్రధానాంశంలో కళాకారుల విశిష్టమైన ప్రతిభ, సాధన వ్యుత్పత్తులు ప్రతిఫలించాయి. ఆచార్య రామలింగశాస్త్రి (అధ్యక్షులు వి.మ్యూ.అ) తమదైన శైలిలో మనోహరమైన సమీక్ష చేసారు. కార్యదర్శి శ్రీ యం.యస్. శ్రీనివాస్,

సంయుక్త కార్యదర్శి శ్రీ శ్రీపాద వెంకన్న శ్రీ ఎ.ఆర్. రావు ప్రభృతులు కార్యనిర్వహణలో పాలు పంచుకున్నారు.

డా॥ పేరాల బాలమురళీకృష్ణ

## సమ్మోహనం కస్తూరి రంగన్ గానం

"స్వరఝరి" నెలవారీ కార్యక్రమాలలో భాగంగా విజయవాడ రోటరీ ఆడిటోరియంలో 14-10-2000న చెన్నైకి చెందిన శ్రీ కస్తూరి రంగన్ గాత్ర సభ శ్రోతలను ఆనందసాగరంలో ఓలలాడించింది. ఇంతటి మంచి కచేరీని ఏర్పాటుచేసిన సంస్థవారు అభినందనీయులు. త్యాగరాజస్వామి వారి కీర్తన చక్కని రాగాలాపన, స్వరకల్పనలతో రాజు వెడలె (తోడి) ప్రధానాంశంగా మోహన రాగాలాపన అనంతరం తానం, రాగమాలికగా పల్లవి రారా రాజీవ లోచన, మొదలగు అంశాలు చోటు చేసుకుని శ్రోతలను సమ్మోహితులను చేసి కరతాళ ధ్వనులు అందుకున్నాయి. కాలం తెలియకుండా 3 గం॥లకు పైగా కచేరీ సాగి శ్రోతలను మంత్రముగ్ధులను చేసింది. గంభీరమైన నాదంతో శృతిశుభ గంగా చక్కని మనోధర్మంతో ప్రతి అంశాన్ని అనుభవిస్తూ పాడి శ్రోతలను రంజింపచేసారు.

వారికి ఆకాశవాణి నిలయ కళాకారులు శ్రీ అంపోలు మురళీకృష్ణ వాయులీనం, శ్రీ పత్రి సతీష్‌కుమార్ మృదంగంతో దీటైన వాద్య సహకారం అందించి కచేరీ శోభను ద్విగుణీకృతం చేసారు. బేహాగ్ తిల్లానాతో కస్తూరిరంగన్ తమ గానాన్ని ముగించారు. వీరికి ఉజ్వలమైన భవిష్యత్ ప్రసాదించాలని ఆ పరమాత్ముని ప్రార్థిద్దాం.

## సందేహాలు - సమాధానాలు

ఈ శీర్షిక క్రింద సంగీతానికి సంబంధించిన ప్రశ్నలకు సంగీతకళానిధి,. పద్మభూషణ్, డా॥ శ్రీపాదపినాకపాణి గారు సమాధానా లీయడానికి దయతో సమ్మతించారు. దయచేసి మీ సందేహాలను డా॥ శ్రీపాదపినాకపాణి ఎం.డి., - 40/806 -ఎఫ్.I. శ్రీనివాసనగర్ - కర్నూలు - 518004కు వ్రాయలెను. ఫోన్.నెం.26262.

పినాకపాణి గారి నోటేష్టతో వున్న అతిముఖ్యమైన కృతులు అతిత్వరలో వరుసక్రమంగా ప్రకటించనున్నామని తెలుపడానికి సంతోషంగా వుంది.

-సంపాదకుడు

## గానకళకు విరాళాలు

పత్రిక మీద అభిమానంతో సంవత్సర చందా రూ.125/ అయినప్పటికీ కొందరు ఉదారులు అధికతరంగా విరాళాలు పంపుతున్నారు. రూ.150/కు తక్కువ లేకుండా పంపిన మొత్తాలకు పత్రికా ముఖంగా కృతజ్ఞతను తెలుపుకుంటాము.

ఇటీవల అందిన విరాళాల వివరాలు:-శ్రీమతి పి.సూర్యకాంతం, హైదరాబాదు రూ. 341, డా॥ ఎస్.టి. రామచంద్రా చారి, హైదరాబాదు రూ. 250/- విశాఖ మ్యూజిక్ అకాడమి, విశాఖ రూ.200/- ఎస్. కృష్ణవేణి, విశాఖ రూ.200/- ఎ.సునంద, నల్లగొండరూ.200/- డా॥ కె.అనూరాధ, రాజమండ్రి రూ.200/- జె. సాంబశివరావు భీమవరం రూ.200/-లు, వంకాయల నరసింహం (గుడిలోవ) 200/-లు, ఎం.సుధాకర్, విజయవాడ రూ. 150/- ఎం.శ్రీనివాస నరసింహమూర్తి విశాఖరూ.150/- పి.శ్రీనివాసశర్మ, హైదరాబాదు రూ. 150/- తూలుగు లింగరాజు,తిడ్డిమి రూ.150/- దూసి బెనర్జీ భాగవతార్ శ్రీకాకుళం, రూ.150/- శ్రీమతి టి.సీతా రామలక్ష్మి బెంగుళూరు -రెండు సంవత్సరాలకు రూ.300/- వి. అచల (హైదరాబాద్) రూ. 150/- అందజేసారు. వారందరికి కృతజ్ఞతలు.

-సంపాదకుడు.

## వైణిక విదుషి కుమార్తె వివాహం

శ్రీమతి వసుందరాదేవి, శ్రీ అంకాల సత్యనారాయణ రావు (స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ (రిటైర్డ్)ల కనిష్ఠకుమార్తె చి॥ సౌ॥ అపర్ణను చి॥వెంకట శ్రీనివాస విజయకుమార్‌కు యిచ్చి 29-10-2000న కాకినాడలో అతివైభవంగా వివాహం జరిపించారు.

వధూవరులకు గానకళ యాజమాన్యం శుభాశీస్సుల నందజేస్తున్నది.

- సంపాదకుడు

## సంగీత విద్యత్సభ (రి) కాకినాడ వారి 55వ వార్షికోత్సవ సంక్రాంతి గానసభలు

2001 జనవరి 15వ తేదీనుండి 24 వరకు 10రోజులు రోజుకు రెండు కార్యక్రమాలు చొప్పున 20కార్యక్రమాలు ఏర్పాటు చేసినది. ఇందు మధురై టి.ఎస్.శేషగోపాలన్, టి.ఎం.కృష్ణ, సంగీత శివకుమార్, శ్యామలా వెంకటేశ్వరన్, గాయత్రి శంకర్, పద్మ శేషాద్రి సోదరీమణులు (రంథిని, రోషిణి) గాత్రకచేరీలు, ఎం.చంద్రశేఖరన్ (వయొలిన్ సోలో) తారామోహన్ (వీణ) శ్రీనివాసకళ్యాణం (నృత్యనాటిక) డా॥ వి.బి. సాయికృష్ణ యాచేంద్ర - సంగీత గేయధార (సంగీత అవధానం) సాయంత్రం 6-45 కార్యక్రమాలు. ప్రతిరోజు సా॥ 5నుండి 6-30 వరకు మొదటి కార్యక్రమాలు వుంటాయి. ఇందు సర్వశ్రీ కర్నూలు సోదరులు పి.వి. సుబ్బారావు, డి.వి. సురేష్‌రావు, కె. కూర్మనాథ్, శ్రీమతులు బి.వి. ఎస్.ఎస్.లక్ష్మి, ఒ.ఎన్.శైలేశ్వరి, అరుణ, పద్మ సోదరీమణులు, కుమారి డి.పల్లవి గాత్రం, శ్రీ కోలంక అనిల్‌కుమార్ సోదరుల వయొలిన్ యుగళం శ్రీమతి ఎస్.భారతి హరికథ గలవు. ఇవే గాక రాష్ట్రస్థాయి సంగీత పోటీలు, సోదాహరణ ప్రసంగాలు, క్విజ్ కార్యక్రమం ఏర్పాటు చేయు ప్రయత్నంలో వున్నారు. సంగీత ప్రియులకది సువర్ణావకాశము.

## 'సంగీతానంద' శ్రీ నేతి శ్రీరామ శర్మ గారి సన్మానోత్సవం సంగీత సాగరమయిన వేళ

నాడు నవంబర్ 5వ తేదీ. సుందరయ్య విజ్ఞాన కేంద్రం (బాగ్ లింగంపల్లి, హైదరాబాద్) అతి సుందరంగా సంగీతాన్ని ఆరాధించే

విజ్ఞుల మరియు నిష్ణాతుల సంగమమైన ఆ శుభముహూర్తాన, పద్మవిభూషణ్ మరియు సంగీత కళానిధి డా॥ మంగళంపల్లి బాలమురళీకృష్ణ, వారి సంగీత సోదరులు మరియు సహాధ్యాయి అయిన నేతి శ్రీరామ శర్మగారిని 'సంగీతానంద' బిరుదుతో సత్కరించి, సువర్ణ ఘంటా కంకణ ప్రదానం చేయగా పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ నృసింహ భారతీ స్వామి వారి కరకమల మీదుగా మొదలైన కనకాభిషేకం; శ్రీ శర్మగారి శిష్య ప్రశిష్యులూ. హితులూ, సన్నిహితులూ, సంగీత శిఖామణులూ కనకాభిషేకం. కావించిన ఆ వేళ - నిజంగా సంగీత సాగరంలో ఆవిర్భవించిన మహదానంద కోలాహలం; "ఈ మధ్య హైదరాబాద్ నగరంలో ఒక సంగీత నిష్ణాతునికి కనీవినీ ఎఱుగని రీతిలో మరీ మరీ మళ్ళీ మళ్ళీ తలచుకునేటట్టు జరిగింది' ' అని భావిస్తూ ఆనాటి మహోత్సవంలో పాల్గొన్న ప్రతిఒక్కరూ ఆనంద డోలికల్లో ఓలలాడారు.

వాగ్గేయ కారులు, సంకీర్తనాచార్యులు అందరూ గురు మహిమని పరి పరి విధాల కొనియాడారు. ఎందువల్ల నంటే, వారందరూ సద్గురువుల అనుగ్రహ దీక్షణ చేతనే భగవత్సాన్నిధ్యాన్ని చవి చూడగలిగారు గనక. భగవత్కృపవల్లనే, అంతదుర్లభమైనదైనా, పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారు సద్గురువుగా దొరకటం నేతి శ్రీరామశర్మ గారి జీవితంలో చేసుకున్న మహాభాగ్యం. పారుపల్లి వారు ప్రేమతో, దయతో నేర్చిన సంగీత విద్యని. భావితరాలకి అందజేసే తపనతో, బోధనే తపస్సుగా తన జీవితాన్ని కొనసాగిస్తున్న సంగీత విద్వన్మణి నేతి శ్రీరామశర్మ గారు సంగీత సామ్రాజ్యంలో ప్రవేశించి అరవై వసంతాలు నిండిన సందర్భంగా, శ్రీ శర్మగారి శిష్యులూ, స్నేహితులూ బహుముఖీ ప్రజ్ఞా వంతులైన సంగీత విద్వాంసుల్నీ, సంగీత ప్రియుల్నీ ఒకచోట చేర్చి యీ ప్రముఖ వాయువీన గాత్ర విద్వాంసులైన శ్రీరామశర్మగారి 'సంగీత షష్ట్యబ్ది పూర్తి' సువర్ణ ఘంటా- కంకణ ప్రదాన, కనకాభిషేక మహోత్సవం, జరిపించారు. ఎంతో వైభవోపేతంగా -

ఆనాటి సభ నలంకరించిన మహానుభావులు-పుష్పగిరి పీఠాధిపతులు, డా॥ బాలమురళీకృష్ణ, శ్రీ అన్నవరపు రామస్వామి, శ్రీ కౌతాలలితా మనోహర్ మరియు డా॥ బోయిన వెంకటేశ్వరరావు గారు (రాష్ట్ర సాంస్కృతిక విభాగ సంచాలకులు.

డా॥ మంగళంపల్లి బాలమురళీకృష్ణ మాట్లాడుతూ, శ్రీరామశర్మగారి తండ్రిగారు, హరికథాకేసరి కీ॥శే॥ నేతి లక్ష్మీ నారాయణ భాగవతార్ గారు తనను సైతం తన తనయునిగా అత్యంత ఆదరాభిమానాలతో చూచేవారనీ, తామిద్దరం అన్నవరపు వారితో సహా శ్రీపారుపల్లి రామకృష్ణ పంతులుగారి వద్ద విద్యాభ్యాసం చేసే భాగ్యానికి నోచుకున్నామనీ తెల్పారు. శ్రీ శర్మ సంగీతమే సర్వస్వంగా భావించిన చక్కని విద్వాంసుడనీ, తన వయోలిన్ తరంగాలతో తీయని స్వరసందేశాన్ని అందిస్తూ గాత్ర సంగీతంలోనూ పండిత పామరులను చవులూరింపజేసిన మహనీయుడు అని కొనియాడుతూ! మా సోదరునికి జరగుచున్న యీ వైభవం అంతా మా అయ్యగారి చలవే అని సంతసిస్తూ, సమయోచితంగా "అయ్యా! గురువర్యా" అంటూ "సుషమ" అనే రాగంలో స్వీయకీర్తనని చెప్పనలవి కానంత హృద్యంగమంగా ఆలపించారు.

పుష్పగిరి స్వామి వారు అనుగ్రహభాషణంలో యీ విశేష సన్మాన సభ "సంగీత సంస్కృతికి నీరాజన సభవంటిది" అన్నారు.

డా॥ బోయిన వెంకటేశ్వరరావు గారు యీ సందర్భాన వెలువరించిన ప్రత్యేక సంచికని ఆవిష్కరించి, మంగళంపల్లి వారు, నేతివారు మరియు అన్నవరపు వారు విశేష ప్రజ్ఞాపాటవాలు గల గొప్పకళాకారులని కొనియాడారు.

ధార్మికవేత్త శ్రీ కౌతా లలితా మనోహర్ సభకి అధ్యక్షత వహిస్తూ, గురు శిష్య పరంపరా వైవిష్యాన్ని కొనసాగించటంలో శ్రీ నేతివారిని అభినందించారు.

అన్నవరపు రామస్వామి గారు, యీ మహోత్సవానికి అసలు నాంది పల్కిన మహానుభావులు వారితో కలిసి సంగీత విద్యాభ్యాసం చేసిన సోదరులు శ్రీ శర్మగారికి శిష్యులూ, స్నేహితులూ యి విధంగా వైభవోత్సాహాలతో సత్కరించటం సంగీత సరస్వతిని సత్కరించటం వంటిది అన్నారు.

నేతి శ్రీరామ శర్మగారు, శ్రీ పారుపల్లి వారి వద్ద గాత్ర సంగీతంలోనూ వాయులీనంలోనూ నిష్ణాతులై, 30సం॥ ఆకాశవాణి నిలయ విద్వాంసులుగా ఉంటూ, ఎందరో మహా సంగీత విద్వాంసులుకు పక్కా వాద్యంగా సహకరించారు. అధిక సంఖ్యలోనున్న వీరి శిష్యులలో, చక్కగా పేర్కొంది, వివిధ సంగీత పోటీలలో ఉత్తీర్ణులైన వారు పలువురున్నారు.

శ్రీ శర్మగారి ధార్మికగుణానికి తార్కాణంగా అర్హత గల బీద విద్యార్థులకు ఉచితంగా సంగీతం బోధించటయే కాక, వారికి యితర విద్యలకు కూడా ధనసహాయ మందించడం పరిపాటి అంతేగాక, ఏ ప్రక్రియలో నున్న కళాకారుడైనా (హరికథకులో, వాద సహకారం మందించే వారో) సమీపించినప్పుడు పాత్రనెరిగి ఉచితరీతిన సత్కరించి సహకరించటం, శర్మగారు వారి తండ్రిగారు మరియు గురువుగారి కడ నేర్చుకున్న కొనియాడ దగ్గ సదలవాటు.

శ్రీరామశర్మగారు సద్గురువులని సదామదిలో పదిలంగా తలచు కుంటూ, వారి సంస్మరణార్థం మరియు ప్రవృద్ధమాన శిష్యపరంపరకు పాటకచేరీ స్థాయి అనుభవం అంచెలంచెలుగా అలవరచటానికి "సద్గురువర్యుల ఆరాధనోత్సవాలు" ప్రతి సంవత్సరం జరుపుతూ, ప్రస్తుతం 2/3 మాసాల కొకసారి విశేష ప్రజ్ఞగల కళాకారులచే కార్యక్రమం నిర్వహించి, శిష్యపరంపరకు ఆ అనుభవం కూడ కలిగేటట్లు చేయటానికి "గాయక సార్వభౌమ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు సంగీత సభ"ను అక్టోబరు 2000లో నెలకొల్పి, మొదటి

కచేరీగా శ్రీమాన్ డి.శేషాచారి శ్రీమాన్ డి.రాఘవాచారి (హైదరాబాద్ సోదరులు) గార్ల గాత్ర యుగళంతో కార్యక్రమాలు మొదలుపెట్టటం జరిగింది.

సంగీత షష్ట్యబ్ద పూర్తి మహోత్సవ సన్మానానికి స్పందిస్తూ "పలు వర్ధమాన గాయనీ గాయకులను తయారు చేయటం ద్వారా సంగీత విద్యావ్యాప్తి చేయటమే నా జీవిత మహదాశయం" అన్నారు.

శర్మగారి శిష్యుడు శ్రీ పార్థసారధి "గురుదేవోభవ" అనే పేరుతో వెలువరించిన కేసెట్‌ను శ్రీబాలమురళిగారు ఆవిష్కరించారు.

ఈ సన్మానసభ సంరంభం అంతా శ్రీమతి శోభారాజు ఎంతో భక్తితో ఆలపించిన అన్నమయ్య హరికీర్తనతో ప్రారంభం కావటం విశేషం.

ఈ సన్మానసభకి వచ్చిన ప్రముఖులలో సర్వశ్రీ నూకల చిన సత్యనారాయణ, పాలగుమ్మి విశ్వనాధం, నైషధం ప్రభాకర రావు మున్నగువారు శర్మగారిని ప్రశంసిస్తూ ప్రసంగించారు. విశేషమైన ప్రతిభగల హైదరాబాద్ సోదరులు, సోదరీమణులు, పేరి వారు, ఈలపాట శివప్రసాద్, చిత్తరంజన్, బాలకృష్ణ శాస్త్రి యింకా ఎందరో విద్వాంసులు! మరియు మృదంగ సామ్రాట్ డా॥ఎల్లా వెంకటేశ్వరరావు సభకి విచ్చేసారు. విశేషంగా సి.వి. పద్మనాభన్ గారు, చీఫ్ కమీషనర్ ఆఫ్ ఇన్‌కమ్‌టేక్స్ ఈ సన్మాన సభలో ఆసాంతం ఆనందంతో పాల్గొన్నారు.

- జొన్నలగడ్డ సూర్య ఈశ్వర ప్రసాద్

## త్యాగరాజ ఆరాధన ట్రస్టు విశాఖ - శ్రీముత్తుస్వామి దీక్షితర్ 165వ వర్ధంతి

స్థానిక కళాభారతి ఎసి ఆడిటోరియంలో 25/10/2000న సంగీత శిరోమణి, ఆచార్య ఎస్.ఆర్. జానకీరామన్ (మ్యూజికాలజిస్టు, మ్యూజీషియన్, చెన్నై) వారి "లెక్చర్ డిమో కమ్‌కాన్సర్ట్" ఘనంగా జరిగింది.

జూలై 1928లో తమిళ నాట జన్మించిన శ్రీ ఎస్.ఆర్.జె తన పదవ ఏటనుండీ సంగీతాభ్యాసం మొదలుపెట్టారు. సంగీత కళా నిధి శ్రీ టైగర్ వరదాచారి, శ్రీ బుడలూర్ కృష్ణమూర్తి,శాస్త్రి, శ్రీ టి.కె. రామస్వామి అయ్యంగార్, శ్రీ కల్పకం స్వామి నాధన్, శ్రీ ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్, తిరుపాంబరం శ్రీస్వామినాథ్ పిళ్ళై, మాయవరం శ్రీ వి.వి. కృష్ణ అయ్యర్, శ్రీమతి టి.బృంద వంటి మహా సంగీత విద్వాంసుల వద్ద ఈ సామవిద్యా సారాన్ని ఆకళింపు చేసుకున్నారు. 26ఏళ్ళ పిన్న వయస్సులో తొలిసారిగా మద్రాసు మ్యూజిక్ అకాడమీలో పాడిన శ్రీ ఎస్.ఆర్.జె. సంగీత శిరోమణి, సంగీత విద్వాన్ ప్రధమ శ్రేణిలో ఉత్తమ వర్గంలో డిస్టింక్షన్‌తో ఉత్తీర్ణులయ్యారు. సంగీత కళా శాస్త్ర రహస్య పరిశోధనలో శ్రీ ఎస్.ఆర్.జె.కి స్ఫూర్తిగా నిలిచిన మహామహులు ప్రొఫెసర్ పి.సాంబమూర్తి, ప్రొ॥పి.బాలకృష్ణాచార్య బ్రహ్మశ్రీ పి.కె. రాజగోపాల అయ్యర్ మున్నగువారు, ఉత్తమ సంగీత అధ్యాపకులుగా మూడు దశాబ్దాలుపైగా గణనీయమైన సేవ చేశారు శ్రీ యస్.అర్..జె. తిరుపతి శ్రీ వేంకటేశ్వరా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల సంగీత విభాగం అధిపతిగానూ, ఆ తర్వాత మద్రాసు మ్యూజిక్ అకాడమీ రీసెర్చి స్కాలర్‌గా 5 సం॥లున్న శ్రీ యస్.అర్.జె. ఎఐఆర్, దూరదర్శన్‌లలో టాప్ రాంకింగ్ కళాకారుడు. మహా వైద్యనాథ శివన్ విరచిత 72 మేళరాగమాలిక ను Varnas thru Ages శీర్షిక గల 14 గంటల వీడియోగా భారతీయ సంగీత భవితకు అందించిన కారణజన్ముడు శ్రీ యస్.అర్.జె.

శ్రీ యస్.అర్.జె. సోదాహరణ ప్రసంగం కచ్చేరీకి వయొలిన్‌పై శ్రీ యన్.సి. మాధవ్ (నిలయ విద్వాంసులు (ఎ గ్రేడు) ఎఐఆర్ విశాఖ) మృదంగంపై శ్రీ కె. జ్ఞానానందం, (నిలయ విద్వాంసులు ఎ గ్రేడ్ ఎఐఆర్ విశాఖ, సహకరించారు.

శ్రీ ముత్తుస్వామి దీక్షితులవారి తలిదండ్రులు వంశపరంపర, జననం బాల్యం మొదలైన వివరాలు ఉటంకిస్తూ శ్రీ యస్.అర్.జె. తమ సోదాహరణ ప్రసంగ సంగీత సభ మొదలుపెట్టారు. 72 మేళకర్త రాగముల నామకరణంలో ఫార్మర్ కనకాంబరి / లేటర్ కనకాంబరి నామెన్‌క్లేచర్‌ని పూర్వాపరాలు విశదీకరించారు. ఇది ఒక యల్.డి.సి. కార్యక్రమం అంటే లోయర్ డివిజన్ క్లర్కు కాదు లెక్చర్ డిమా కమ్ కాన్సర్ట్ అంటే చమత్కరించారు. నాటి యల్.డి.సి.లో శ్రీ యస్.అర్.జె. ముత్తుస్వామి దీక్షితుల వారి ఏకైక రాగకృతుల గురించి వివరించడం, విశ్లేషించడం, గానం చేయడం ప్రధానాంశంగా ఎన్నుకున్నారు. రాగచూడామణి (శ్వేత గణపతి) మలహరి (పంచమాతంగ ముఖ గణపతినా) వేగవాహిని (వీణా పుస్తకధారిణీ) మార్గదేశి (మంగళ దేవతా) నాటకురంజి (బుధమాశ్రయామి) ఆనందభైరవి, హిందోళ, (నీరజాక్షి, కామాక్షి, ధవళాంగి (శృంగార నవరసాంగి బృహదంబ) సామంతం (ప్రణతార్తి హరాయ) రేవగుప్తి (సదావినత) అంశాలు శ్రీ యస్.అర్.జె. విశ్లేషించి వినిపించిన తీరు "ఈలాగని వివరింపలేను చాలా స్వానుభవ వేద్యమే. "సంగీతపరంగా వీరు చెప్పిన సాంకేతిక విషయాల గురించి వ్రాయాలంటే ఈ విలేఖరి నిరక్షరాస్యుడే. కానీ శ్రీ యస్.అర్.జె. ఒక్కొక్క రాగం యొక్క పూర్వ స్వరూపం గురించి వివరించి, పాడి, ఆరాగం ఏ కాలంనుంచీ ప్రాచుర్యంలో ఉందో పరిణామక్రమం ఏమిటో నేడు ఎలా పాడుతున్నారో, ఎలా పాడకూడదో, బాగా పాడుతూనే ఏం చేస్తే సడెన్‌గా ఆ రాగం అదృశ్యమైపోతుందో వివరించి, ఆ పిమ్మట ఆ రాగంలో శ్రీ ముత్తుస్వామి దీక్షితుల కీర్తనలో సాహిత్య గాంభీర్యాన్ని విశ్లేషించి, ధాతుమాతు కల్పనలోని లోతుపాతుల్ని తాను అనుభవించి, ఆ స్వరసాహిత్య సౌందర్యాల్ని తాను దర్శించి, ఆహుతులైన ప్రేక్షక శ్రోతల అనుభవంలోకి తెచ్చిన తీరు, ఆవిష్కరించిన వైనం ఏమని వర్ణింతును రేవగుప్తి స్వరూపం వివరిస్తూ స్వరభాగం సాహిత్య భాగం ప్రక్క ప్రక్కనే అంటూ - ఆనంద పారవశ్యంలో "రిగా పాదసారిగరీ" అంటూ సాహిత్య భావం విరించి "రేవగుప్తి షడ్జ బికమ్స్ ద 'రి' ఆఫ్ ద రిసల్టెంట్" వాక్యాల్ని

★ అమెరికాకు ఇంగ్లండుకు ఎయిర్ మెయిల 10 డాలర్లు ★

శ్రీమతి ఆర్. సూర్యలక్ష్మి, M.A., Phil., (M.A. Music)

కళానికేతన్ నిర్వహణలో యువజనోత్సవం

RNI. No.5956 **GANAKALA** Regd. H/KD - 7



హైదరాబాదులో జరిగిన నేతి శ్రీరామశర్మగారి సన్మాన సందర్భంగా వారి శిష్యుడు పార్థసారధి రూపొందించిన "గురుదేవోభవ" కేసెట్‌ను ఆవిష్కరిస్తున్న డా॥ బాలమురళి.



హరినాగభూషణంగారి ఆరాధనోత్సవాలలో గానం చేస్తున్న శ్రీమతి సుధా రఘునాథన్. శ్రీమతి వి. కృష్ణవేణి, శ్రీ పి. సతీష్‌కుమార్ సహకారాలు.



త్యాగరాజ గానసభ, పాలకొల్లువారు సుప్రసిద్ధ గాయకుడు శ్రీ రాజకుమార్ భారతిని సన్మానించిన దృశ్యం.



శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం, గుంటూరులో గానం చేసిన శ్రీ ఎస్.కస్తూరి రంగన్. సహకారాలు సర్వశ్రీ అంపోలు మురళీకృష్ణ, పత్రి సతీష్‌కుమార్, ఎస్. హనుమంతరావు.

Edited, Published & Owned by
**MUNUGANTI SRIRAMAMURTY,**
Rangaiahnaidu Street, Kakinada - 533 001
(PHONE : 0884 - 373616)
*Book Printed at*
**SRINIVASA OFFSET PRINTERS**
KAKINADA - 533 001. Ph : 373196, 368259

To

Sri N.RAMANATHAN
New-35; Old 18, 4th Main Road,
Raja Annamalaipuram,
CHENNAI-600 028.

# గానకళ


## సంగీత మాసపత్రిక

సంపాదకులు : మునుగంటి శ్రీరామమూర్తి




డిశంబరు 2000

సంవత్సర చందా రూ. 125/-







విశాఖ మ్యూజిక్ అకాడమీవారు కొమాండూరి కృష్ణమాచారి గారిని సన్మానించిన దృశ్యం. ఎడమ నుండి కుడికి ఆఫీస్ బేరర్లు, మెంబర్సు, వెనుక సర్వశ్రీ ఎస్.జి.కె. కిషోర్,ఐ.ఏ.ఎస్., వి.సి. (వు.డా) శ్రీ ఎస్.కె. మొహంతి, ఐ.ఆర్.ఎస్., (కమీషనర్ ఆఫ్ ఇన్‌కంటాక్స్) హెచ్.కె. పాడి, చీఫ్ పేట్రన్ (వి.మ్యూ.అ.)



వరంగల్ విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి.వి.ఎస్. శేషయ్యశాస్త్రికి సన్మానం చేసిన చిత్రం. కుడి నుండి ఎడమవైపుకు మేయర్ శ్రీ టి.రాజేశ్వరరావు, ఆడిటర్ శ్రీ టి. గోపీచంద్, భద్రకాళి దేవస్థానం పక్షాన శ్రీ గణేశరావు, ఇ.ఒ. శ్రీ పి. వీరభద్రరావు.



విశాఖ మ్యూజిక్ అకాడమీవారు కుమారి పంతుల రమకు 2000 సంవత్సర ప్రతిభా అవార్డును శ్రీ నిరాఘాటం రామకృష్ణ శాస్త్రి గారిచే అందచేస్తున్న దృశ్యం. కార్యదర్శి శ్రీ శ్రీనివాస్ మరికొందరు సభ్యులు ఇందున్నారు.




శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం, గుంటూరులో గానం చేసిన డా॥ ఆర్. గణేష్. శ్రీ వి.వి. శ్రీనివాసరావు వయొలిన్. శ్రీ బాబు రాజశేఖర్ మృదంగం.

# గానకళ
శ్రీ సంగీత మాసపత్రిక



గౌరవ సంపాదకులు
డా॥ అవంత్స సోమసుందర్

సహాయ సంపాదకులు
శ్రీ ధర్మాల వెంకటేశ్వరరావు, ఎం.ఏ.,
శ్రీ మునుగంటి వెంకట్రావు, ఎం.ఏ.,
శ్రీ అకొండి శ్రీనివాస రాజారావు, బి.ఎస్.సి.,

అసోసియేట్ ఎడిటర్స్
సంగీత సామ్రాట్
శ్రీ ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ
శ్రీ సి.ఎన్.రంగస్వామి
(ఛార్టర్డ్ అకౌంటెంట్, విజయవాడ)



సంపుటి - 40 డిసెంబరు 2000 సంచిక - 7


## ఈ సంచికలో......


మునుగంటి వెంకట్రావు పంతులు
- ఆకాశవాణి సౌజన్యంతో

సుప్రసిద్ధ నాట్యాచార్యులు
మహంకాళి సూర్యనారాయణశర్మ - పుష్యమి

కర్ణాటక సంగీతము-గాత్ర ధర్మము
- శ్రీ పి.వి.ఎస్. శేషయ్యశాస్త్రి

కళారాధనలో సామాజిక వ్యవస్థ-నాడు-నేడు
- డా॥ శ్రీమతి టి. సీతారామలక్ష్మి

కర్ణాటక సంగీతము - ప్రజాదరణ
- శ్రీ కె. సద్గురు చరణ్

సంగీతంలో వినాయక స్తుతి - కుమారి వై.వి. అనూరాధ

ఏలూరు సోదరీమణుల సంగీత సౌరభం -

క్షేత్రయ్య - యతీంద్ర

సంగీత సభల కార్యకలాపాలు - విహారి


ముఖచిత్రం

విశాఖ మ్యూజిక్ అకాడమివారి 31వ వార్షికోత్సవ సంరంభంలో 'సంగీత కళాసాగర' బిరుదాన్ని శ్రీ టి.వి. గోపాలకృష్ణన్‌కు అందజేస్తున్న కార్యదర్శి శ్రీ ఎం.ఎస్. శ్రీనివాస్


★ గానకళ సంవత్సర చందా రూ. 125/- ★

★ అమెరికాకు ఇంగ్లండుకు ఎయిర్ మెయిల్ 10 డాలర్లు ★



సంపాదక వర్గం :
డాక్టర్ శ్రీపాద పినాకపాణి
శ్రీ కొమాండూరి శేషాద్రి, ఎం.మ్యూజిక్
శ్రీ టి.కె.యల్. నరసింహాచార్యులు
శ్రీ పి.వి.ఎస్.శేషయ్యశాస్త్రి
శ్రీ బుర్రా సీతారామశాస్త్రి
శ్రీ తాతపూడి వెంకట సుబ్బరాయశాస్త్రి
శ్రీ మండా కృష్ణమోహన్
శ్రీ కె.వి.బ్రహ్మానందం
శ్రీ కె. సత్యనారాయణరావు
శ్రీ నేతి శ్రీరామశర్మ
శ్రీ వాసా గోపీనాథరావు
శ్రీ మైలవరపు శ్రీనివాసు
శ్రీ జి.వి. సుబ్బరాయశర్మ

సారధ్య సంఘం :
కళాప్రపూర్ణ డా॥ ఎస్.టి. జ్ఞానానందకవి
శ్రీ జోస్యుల సూర్యనారాయణ
డా॥ పేరాల బాలమురళీకృష్ణ
శ్రీ రెబ్బాప్రగడ వెంకటరాజేశ్వరరావు, ఎం.ఏ.,బి.ఎల్.,
శ్రీ ధూళిపాళ శివరామకృష్ణశర్మ భాగవతార్
శ్రీ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం, ఎం.ఏ., (మ్యూజిక్)
శ్రీ ఎం.అచ్యుత రామయ్య
శ్రీ రేగిళ్ళ సుబ్బారావు
శ్రీ ఎన్.వి.రమణ
శ్రీ కె.వి.వి.ఎస్.ఎన్.మూర్తి
శ్రీమతి పిచ్చుక సీతామహలక్ష్మి
డా॥ శ్రీమతి టి. సూర్యకాంతం
శ్రీమతి అర్. సూర్యలక్ష్మి, M.A., Phil., (M.A. Music)

# మునుగంటి వెంకట్రావు పంతులు

మునుగంటి వెంకట్రావు పంతులుగారు సంగీత కుటుంబంలో జన్మించారు. వారి జనకతండ్రి మంగు రంగయ్య అనే రామదాసు అప్పటిలో మంచి మృదంగ వాదకులు. దత్తత తండ్రి మునుగంటి వెంకట శ్రీరాములు పంతులు వయొలిన్ మరియు గాత్ర విద్వాంసులు వీరు పట్నం సుబ్రహ్మణ్య అయ్యరు శిష్యులైన కాకినాడ కృష్ణయ్యర్ శిష్యులు (ఉద్యోగరీత్యా వారు కాకినాడ రావడం జరిగింది). అ విధంగా శ్రీరాములుగారు త్యాగరాజ పరంపరకు చెందిన సంగీత విద్వాంసులయారు. మంగు రామదాసు, మునుగంటి వెంకట శ్రీరాములు బంధువులే కాక మంచి స్నేహితులు. సహ విద్వాంసులు. అకారణంగానే రామదాసుగారు తమ కుమారుడు వెంకట్రావు పంతులును శ్రీరాములుగారికి దత్తతకు ఇచ్చారు. శ్రీరాములుగారు, రామదాస్‌గారు కలసి 105ఏళ్ళ క్రిందట శ్రీరామ సమాజాన్ని కాకినాడలో స్థాపించారు. శ్రీరాములుగారు ఎంతో విలువైన భవనాలను దానం చేయగా వారి భార్య సుభద్రమ్మగారు పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలోని 4 1/2 ఎకరాల సుక్షేత్రమైన భూమిని వ్రాసి ఇచ్చారు. అందువారు స్థాపించిన ఉచిత సంగీత పాఠశాల నిరంతరాయంగా నడవడానికే ఆ పుణ్యదంపతులు యీ వదాన్యత చూపారు. నేటికీ ఆ పాఠశాల దిగ్విజయంగా సాగుతూనే ఉంది. ఆ పాఠశాల నుండి ఎందరో సంగీతజ్ఞులు ఆవిర్భవించారు. ఎందరికో అది జీవనోపాధి చూపించింది. ఆకాశవాణిలో నిలయ విద్వాంసులుగా పని చేసిన స్వర్గీయ ఎం.ఎల్. వెంకట నరసింహం కూడా యీ పాఠశాల విద్యార్థే. శ్రీరామ సమాజంలో అతనికి సంగీతం నేర్పిన శ్రీ అల్లంరాజు సోమేశ్వరరావూ సమాజం శిష్యులే! అనాడే శ్రీరాములుగారు సేవాభావంతో ఎక్కువమంది వెనుకబడిన తరగతులవారికి (కళావంతులు, నా యీ బ్రాహ్మణులు) శిక్షణ గరపి, బస సమాజ భవనంలో సమకూర్చి అవసరం వెంబడిని భోజనం కూడా వారింట్లోనే ఏర్పాటు చేసేవారు. బ్యాండు అంటే ఏమిటో తెలియని ఆ రోజుల్లో బొంబాయి నుంచి బ్యాండు వాద్య పరికరాలు తెప్పించి, నేర్పి మొట్టమొదటగా వారికి ఉపాధినేర్పాటు చేసిన మహా పురుషుడాయన.శ్రీరాములుగారు వారి శిష్యులు పానకాలరావుగారు (ఆనాడే సరస్వతీ గానసభలో కచేరీ చేసినవారు యీ పానకాలరావుగారు) కలసి సంగీత శాస్త్రానికి సంబంధించిన రెండు ప్రామాణిక గ్రంథాలను వ్రాసారు. ఎందరో శిష్యకోటిని తయారుచేసారు. కులస్త్రీలు సంగీతాన్నినేర్చుకోరాదన్న కట్టడాలను త్రెంచుకుని .ఎంతోమంది శ్రీరాములు గారివద్ద, పానకాలరావుగారి వద్ద సంగీత శిక్షణ పొందారు. కొందరు కచేరీ చేయగల స్థాయికే ఎదిగారు. ఈ 105 ఏళ్ళ నుండీ శ్రీరామసమాజంవారు గణపతి వుత్సవాలను కూడా నిరంతరాయంగా నిర్వహిస్తున్నారు. హరికథ కళను కూడా గుర్తించి ఆనాటినుంచి ఈనాటివరకు గణపతి మహోత్సవాలలో హరికథా గానానికి సముచిత స్థానాన్ని కలుగజేస్తూనే వున్నారు. సాయంకాలం సీనియరు సభలు, హరికథలే కాక సుమారు 40 సంవత్సరాలుగా గణపతులు 10 రోజులు, 1 గంట వర్ధిష్ణు కళాకారులను కేటాయించి యువతను ప్రోత్సహిస్తున్నారు. శ్రీరాములు గారు సంగీతానికి ఎనలేని సేవ చేసి సార్థకజన్ములై 40 సంవత్సరాలు నిండకుండానే పరమపదించారు.

1894లో శ్రీరాములుగారు స్థాపించిన శ్రీరామసమాజాన్ని వారి నిర్యాణం తరువాత వారి దత్తత కుమారులు వెంకట్రావు పంతులుగారు సమాజం భవనాలను, భూములను 1923లో సమాజపరం గావించారు.

తండ్రిగారు చెప్పే సంగీత పాఠాలను వినడం, సరస్వతీ గానసభలో అనాడు పాల్గొన్న దిగ్గంతులవంటి మహా విద్వాంసుల కచేరీలు విని ఏక సంథాగ్రాహియైన వెంకట్రావుపంతులు సంగీత కళను ఆకళింపు చేసికొన్నారు.

తనదైన శైలిని స్థిరీకరించుకొన్నారు. వారి అభిమాన శిష్యులగు ఓలేటి వెంకటేశ్వర్లు గారి మాటలలో చెప్పాలంటే "మా గురువుగారు వర్ణాలు నాకు నేర్పే సమయానికే నాకు స్వరం చెప్పగల స్థాయిని ఏర్పరచారు. కొన్ని చాదస్తపు శిక్షణా విధానాలను బ్రద్దలు కొట్టి ప్రతిభను వెలికితేగల ప్రక్రియలు కొనసాగించిన విప్లవాత్మక మేధావి మా గురువుగారు' అన్నారు. వెంకట్రావు పంతులుగారి వద్ద శిక్షణ పొందటానికి వచ్చినపుడు ఓలేటి వయసు 8 ఏళ్ళు మాత్రమే. చాలా సన్నగా, రివటలా వుండేవాడపుడాయన !

ఒకవిధంగా చూస్తే వెంకట్రావు పంతులుగారు సంగీత పరంగా కొన్ని విప్లవాత్మక భావాలు గలవారు. హిందుస్థానీ సంగీతమన్నా చక్కని అవగాహన కలిగినవారు. వారి వద్ద ఉస్తాద్ కరీమ్‌ఖాన్ పాడిన రికార్డులెన్నో వుండేవి. కాస్త జారు గమకం పలికితేనే కర్నాటక సంగీతం అపవిత్రమైపోతుందనే ఛాందసవాదం వారికి గిట్టదు. అవసరమైనంత మేరకు ఉత్తర, దక్షిణబాణీల మేలు కలయిక హర్షింపతగినదే అనేవారు. వారి ప్రదర్శనలో అలాంటి ప్రయోగాలెన్నో చూపేవారు. వైవిధ్యం కానరాని స్వరాన్ని "వూక దంపుడు" లేక కాలక్షేపం స్వరమనేవారు. స్వరాల పొందికలు ఎన్ని రకాలు చూపవచ్చునో అన్ని రకాలు చూపగలిగేవారు. "సర్వ లఘు స్వరం' 'వయ్యారంగా తీర్చిదిద్దడంలో వీరు దిట్ట. అలాగే రాగప్రస్తారం కూడా ఒక క్రమపద్ధతిలో సాగాలనేవారు. వారలా ఆలపించేవారు. సంగీతంలో సాహిత్యభావం కూడా చాలా అవసరమనే సిద్ధాంతం వారిది. ఒకసారి డా॥ శ్రీపాద పినాకపాణిగారు - వారి చిన్నతనంలో పంతులుగారిని

"రంజని" రాగం పాడమని కోరగా అలవోకగా విస్తరించి పాడగా విన్న మధుర భావాలను క్షణాలను యీనాటికి మర్చిపోలేనంటారు. తన సమకాలీన విద్వాంసులందరితో ఎంతో ఆప్యాయతగా, స్నేహభావంతో మెలిగే స్వభావం వారిది. సాటి విద్వాంసులకు వెంకట్రావుపంతులు గారంటే అభిమానము, గౌరవమూ వుండేది. విజయనగరం మహారాజా వారి సంగీత కళాశాలలో గణపతుల సందర్భంగా వెంకట్రావు పంతులుగారు తమ కచేరీలో పాడిన "కల్యాణి" రాగం గురించి యిప్పటికీ కొందరు ప్రస్తావిస్తూనే వుంటారు. డా॥ ద్వారం వారు ప్రిన్సిపాలుగా వున్నపుడు ఏర్పాటు చేసిన కచేరీ అది. మహావాది వెంకటప్పయ్య, క్రోవి సత్యనారాయణ, ద్వారం నరసింగరావు, కోలంక వెంకట్రాజు, ఈదర నాగరాజు, తాడిగడప శేషయ్య మున్నగు వారంతా వీరికాత్మీయులే. గాయక సార్వభౌమ శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారు విచ్చేసి ఇంద్రసభలా వెలుగొందిన పంతులుగారి సన్మానసభలో కాకినాడ అన్నదాన సమాజ భవనంలో "గాయక సమ్రాట్" బిరుదాన్నొసగడం మరపురాని మహనీయ ఘట్టం.

వెంకట్రావు పంతులుగారు కాకినాడ పి.ఆర్.కాలేజీలో పెద్దాడ రామస్వామిగారు ప్రిన్సిపాల్‌గా వున్న తరుణంలో, ఇంటరు, బి.ఏ.లకు మ్యూజిక్ లెక్చరరుగా పని చేసారు. అపుడు ఈమని శంకరశాస్త్రి, అనసూయ, సీత, పి.శేషాచలం మున్నగువారంతా విద్యార్థులే.

అంతేగాక చిత్తజల్లు సత్యవతి, వారి సీనియరు శిష్యురాలు. రికార్డిస్టు ఆకాశవాణి పెక్స్ చేసిన మర్ల సూర్యనారాయణమూర్తి, ఓలేటి వెంకటేశ్వర్లు, నాదస్వర విద్వాంసులు గాడవిల్లి పైడిస్వామి, ఖండవల్లి జనార్ధనాచార్యులు, నటకుడు మద్దూరి బుచ్చన్న శాస్త్రి, సంకిస రామశాస్త్రి, మద్దూరి నారాయణ, పిల్లలమర్రి రామదాను, మున్నగువారు వీరి శిష్యులే!

ఇంకా ఆకెళ్ళ ప్రభాకరమూర్తి అడ్డాల లలితాదేవి, పదాలు నేర్చిన అల్లంరాజు సోమేశ్వరరావు వీరంతా రేడియో కళాకారులే.

గణనీయమైన సంఖ్యలో అపురూపమైన క్షేత్రయ్య. సారంగపాణి పదాలను రసరమ్యంగా పాడగలదిట్ట వెంకట్రావు పంతులు. మొట్టమొదట తెలుగులో తీసిన సాంఘిక చిత్రం 'ప్రేమ విజయం' లో సంగీత దర్శకులు వీరు. ఆ చిత్రానికి గౌతమి కోకిల వేదుల సత్యనారాయణ శాస్త్రి పాటలు వ్రాసారు.

మద్రాసులో వీరు గ్రామఫోన్ రికార్డు లిచ్చారు. మద్రాసు రేడియో కేంద్రం ప్రారంభమైన కొత్తలోనే ప్రత్యేకంగా ఆహ్వానింపబడి అక్కడనుండి ప్రసారాలు కొనసాగించారు.

రాష్ట్ర రాష్ట్రేతరంగా కచేరీలు చేసి అనేక సన్మానాలు, సత్కృతులూ పొందారు.

వీరు నిష్కపటి. స్నేహపాత్రులు. ఇతరుల ప్రతిభను మెచ్చే వుదారభావం గలవారు. ఒకసారి వీరి కచేరీకి శ్రీ చదలవాడ కుమారస్వామి అద్వితీయంగా వయొలిన్ వాయించగా వెంటనే వేదిక మీదనే తమ వేలికున్న వజ్రపుటుంగరాన్ని తీసి ఆయనకు తొడిగిన మహామనీషి. నిజంగా సామ్రాట్‌గా వెలుగొందిన శ్రీ వెంకట్రావుపంతులు తమ 63వ ఏట 1964 జూన్ 7వ తేదీన పరమపదించారు. కర్నాటక సంగీత లోకాన ఒక ధృవతార అస్తమించింది.

వీరికి ఇద్దరు కుమార్తెలు. ఒక కుమారుడు. కుమార్తెలిద్దరూ గాయనిలు కాగా, కుమారుడు మునుగంటి శ్రీరామమూర్తి సంగీత రంగానికి యథోచిత సేవచేస్తున్న ఔత్సాహిక గాయకుడు.

(ఆకాశవాణి, విజయవాడ కేంద్రంవారి సౌజన్యంతో)

## సుప్రసిద్ధ నాట్యాచార్యులు
## మహంకాళి సూర్యనారాయణ శర్మ

సుప్రసిద్ధ కూచిపూడి గ్రామంలో యక్ష గానచక్రవర్తి మహంకాళి సత్యనారాయణ, కామాక్షి దంపతులకు శ్రీ సూర్య నారాయణశర్మ 1-7-1951న జన్మించారు. వంశానుగతంగా వచ్చిన ప్రతిభతో చిన్నతనం



నుండీ కూచిపూడి, నాట్యంలోని సోలో అంశాలు, యక్షగానాల్లో పాత్రలు పోషించి రసజ్ఞుల మన్ననలు పొందారు. వీరు కూచిపూడి, భరతనాట్యం తండ్రిగారు - డా॥ వెంపటి చినసత్యం, శర్మ, డా॥ వేణుగోపాలకృష్ణశర్మ, డా॥ వేదాంతం పార్వతీశంల వద్ద నేర్చారు. సంస్కృతంలో సాహిత్య విద్యా ప్రవీణలో ఉత్తీర్ణులయ్యారు. వీరికి సంగీతంలో కూడా చక్కని ప్రవేశం ఉంది.

గౌతమ్ బాల విహార్, మిర్యాలగూడలో వీరు నాట్యోపాధ్యాయ వృత్తి ప్రారంభించి, అనంతరం గుంటూరులో శ్రీ కె.ఎస్.ఆర్. ప్రసాదరావు పిలుపుమేర నాగార్జున మ్యూజిక్ కాలేజీ, గుంటూరులో 15 సంవత్సరాలు పనిచేసారు. గుంటూరులోని ఇతర నాట్య శిక్షణా సంస్థలలోను పనిచేసారు.

అనంతరం వీరి స్వంత సంస్థలు - డైరెక్టరు హోదాలో - తిరుమల ఆర్ట్స్ అకాడమీ, శ్రీ వెంకటేశ్వర కల్చరల్ అసోసియేషన్ ద్వారా విద్యార్థులకు కూచిపూడి, భరతనాట్యాలలో డిప్లమో - వున్నత శ్రేణులలో వుత్తీర్ణులయేలా శిక్షణ గఱుపుతున్నారు.

27 ఏళ్ళ వీరి అనుభవంలో సుమారు 2000 మందికి శిక్షణ

అందించారు. 1000 అంశములకు పైగా కంపోజు చేసారు. సుమారు 30 నృత్య నాటికలను ఆవిష్కరించారు.

వీరి నేతృత్వంలో సుమారు 2000 ప్రదర్శనలనిచ్చారు వీరి శిష్యకోటి. ఢిల్లీ, శ్రీనగర్ కోట, విజ్ఞానభవన్ తృతీయ ప్రపంచ తెలుగు మహాసభలు, బెంగుళూరు, నాగపూర్, హైదరాబాద్, బొంబాయి, త్రివేంద్రం, జబల్‌పూర్, మైసూరు, మంగుళూరు, చంద్రాపూర్, కర్వార్ - తిరుపతి బ్రహ్మోత్సవాలు. శ్రీశైలం, విజయవాడ, విశాఖపట్టణం మున్నగు అనేక నగరాలలోను 1986లో భూటాన్‌లో ఐ.సి.సి.ఆర్. స్పాన్సరు చేయగాను ప్రదర్శనలిచ్చారు. ఇస్తున్నారు. వీరి శిష్యులు దూరదర్శన్‌లో ప్రదర్శనలిచ్చారు. సాంఘిక సంక్షేమ నాటకాలు, నాటికలు, డా॥ మంగాదేవి వ్రాసినవి దూరదర్శన్‌లోను, అకాశవాణిలోను ప్రసారమైనవి.

వీరికి 'నాట్యకళాప్రపూర్ణ' 'నాట్య కళానిధి' బిరుదులు నందజేసాయి నంస్థలు. అనేక నంస్థలు, అనేక నగరాలలో గ్రామాలలో సన్మానించాయి.

చిలకలూరిపేట, విజయవాడ, కూచిపూడి, గుంటూరు, నాగపూర్ మున్నగుచోట్ల సన్మానాలు జరిగాయి.

'ఆడది ఆదిశక్తి అయితే' ఇదే మన భారతం' అనే సినిమాలకు వీరు నృత్య దర్శకులు.

అనేకచోట్ల నాట్య పోటీలకు వీరు న్యాయనిర్ణేతగా ఆహ్వానించబడ్డారు. (జిల్లా, రాష్ట్ర, అఖిల భారత స్థాయి పోటీలకు వీరు నిర్ణేతగా వున్నారు.)

సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్, నాగపూర్‌వారు గుంటూరులో శాస్త్రీయ నృత్య సాధనా శిబిర్‌కు అసిస్టెంట్ డైరెక్టరుగా నియోగించగా 1-3-90 నుండి 30-3-90 వరకు నిర్వహించారు.

వీరికే గాక వీరి శిష్యకోటికి కూడా 'నాట్యమయూరి' నాట్యరాణి' మున్నగు బిరుదులు రావడం విశేషం.

సూర్యనారాయణ శర్మగారు మరిన్ని వున్నత స్థానాలను అధి రోహించాలని, ఉజ్వల భవిష్యత్తుతో ప్రకాశించాలని భగవానుని కోరుకుందాము.

"పుష్యమి"

పాఠకులకు నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
— గానకళ యాజమాన్యం —

## కర్ణాటక సంగీతము-గాత్ర ధర్మము

ప్రపంచంలో అనేక రకాలైన సంగీతాలున్నాయి . ఆయా దేశాలననుసరించి వారి వారి సంగీతాలు ఒక ప్రత్యేకతను కలిగి వుంటాయి. ప్రతీ సంగీతంలోనూ గాత్ర సంగీతం , వాద్య సంగీతం రెండూ వుంటాయి. ఈ రెంటిలో గాత్ర ధర్మం వేరు, వాద్య ధర్మం వేరు.

గాత్ర సంగీతం ఆయా సంగీతాలను బట్టి పాడే విధానం వేరు వేరుగా వుంటుంది. ఏ సంగీతానికైనా శృతి, లయలే ప్రధానం . గాత్ర సంగీతం గాయకుని గాత్రాన్ని అనుసరించి వుంటుంది.

కర్ణాటక సంగీతంలో గాత్ర సంగీతం గురించి చెప్పాలంటేముందుగా కర్ణాటక సంగీతం యొక్క విధానాన్ని మనం తెలుసుకోవాలి. ఏ ఇతర సంగీతాలలో లేని గమకవిధానం కర్ణాటక సంగీతంలో వుంది. చాలా వరకు హిందుస్తానీ ,కర్ణాటక సంగీతాలు గమక ప్రధానమైన భారతీయ సంగీతాలుగా చెప్పుకొన్నా, కర్ణాటక సంగీతంలో కొంత కష్టమైనగమక విధానం వుంది.

కొన్ని ఇతర సంగీతవిధానాల మాదిరిగా మన సంగీతంలో కేవలం గాత్ర సంపదతో ముందుకు దూసుకు పోయే విధానం కాదు. గాత్ర ఎంత అనుకూలమైనదైనప్పటికీ మన సంగీతాన్ననుసరించి తగిన విధంగా, తగినంత సాధన చేస్తే కానీ సంగతులు పలకవు . ఆ ఇబ్బందిమన గమక విధానం లోనే వుంది. అయితే ఈ విధమైన గమకాలతో కూడుకొన్న సంగతులు పలికించడానికి విశేషమైన అనుభవం గడించిన మన పూర్వవిద్వాంసులు వారి వారి గాత్రధర్మాన్ని అనుసరించిన విధానాలను పరిశీలించినట్లు అయితే మనకు కొంతఅవగాహన ఏర్పడటానికి అవకాశం వుంది.

ముఖ్యంగా నేటి విద్యార్థిలోకం ఈ విషయాన్ని గమనించవలసిన అవసరం ఎంతైనా వుంది. మొదట తన గాత్ర ధర్మాన్ని తాను అర్థం చేసుకోవాలి. లేదా అనుభవజ్ఞులైన గురువుల నుంచి తెలుసుకోవాలి.

కర్ణాటక సంగీతశైలిని, సంపదను మనకందించిన మహా విద్వాంసులైన అరియకుడి, జి.ఎన్.బి,మధురై మణియ్యర్, ముసిరి , చెంబై, టైగర్, చిత్తూరు సుబ్రహ్మణ్యంపిళ్ళై, శమ్మంగుడి, పినాకపాణిగార్లను మానం గమనించినట్లయితే విభిన్నమైన గాత్ర ధర్మాలతో కూడుకొన్న వారందరూ కర్ణాటక సంగీతప్రపంచంలో ఉన్నత శిఖరాలను అధిరోహించినట్లు మనకు తెలుస్తుంది.

త్యాగరాజ శిష్యపరంపరలోని వారైన మహావైద్యనాధయ్యర్, పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ గార్ల గాత్ర ధర్మాలు కూడా చాలా విభిన్నంగా వున్నట్లు చరిత్ర చెప్తోంది.

గాయకుడు మొదట తాను ఏరకమైనా గాత్ర ధర్మాన్ని కలిగియున్నాడో అర్థం చేసుకుని పూర్వ విద్వాంసులలో దేనికి దగ్గరగా వుందో

గమనించి అమార్గంలో అభ్యాసం చేస్తే తాను అనుకున్నది సాధించగలడు.

కొన్ని సందర్భాలలో తనకు నచ్చిన గాత్ర ధర్మం ఒకటి, తన గాత్రధర్మం వేరొకటి అవుతుంది. అంతమాత్రంచేత తన గాత్ర ధర్మాన్ని అనుసరించకుండా వేరొక గాత్ర ధర్మాన్నిఅనుసరించడానికి ప్రయత్నించినట్లయితే జీవితకాలమంతా సంగీతంలో సాధించే దానికన్నా గాత్రాన్నిలొంగదీసుకోవడానికి చేసేప్రయత్నంలోనే సమయం గడిచిపోతుంది. గాత్ర సంగీతాన్ని అభ్యసిస్తున్న యువకులంతా ఈ విషయాన్ని గమనించాలి. అన్ని గాత్రాలలోనూ అన్ని గమకాలూ పలకకపోవచ్చును. మనది చాలా విశాలమైన సంగీతం.

స్త్రీ గాత్రానికి ,పురుష గాత్రానికి చాలా వ్యత్యాసం వుంటుంది. స్త్రీల గాత్రం హెచ్చుశృతిలోవుంటూ కొంత సౌలభ్యాన్ని కలిగి వుంటుంది. పురుషగాత్రాలలోచిన్నతనంలో హెచ్చు శృతిలో వుంటూ కొంత వయసు రాగానే గాత్రంలో మార్పు జరిగి తగ్గుశృతిలోకి మారిపోతుంది. ఈ సమయంలోమగవారు మంద్రసాధన చేస్తూ, సాధ్యమైనంత వరకు 1 1/2 లేక2 శృతులో పాడే విధంగా సాధన చేస్తే ఆయా శృతులలో గాత్రం స్థిరపడే అవకాశం వుంది. అలా కాక గొంతు బొంగురుగా వుందనో , పైనపలకటంలేదనో 6 లేక 7 శృతులలో సాధన చేస్తే అక్కడే స్థిరపడి పోయే అవకాశం వుంటుంది. ఈ విషయాన్ని- సంగీతసాధన చేసే పురుషులు ముఖ్యంగా గమనించవలసివుంది.

గాత్రంలో మృదుత్వం పోకుండా తగినంత వాల్యూమ్‌తో మాత్రమే సాధన చేయాలి . అలాగే స్థాయిని బట్టి, పాడే విధానంలో కొంత మాడ్యులేషన్ ఉపయోగించాలి. తారస్థాయి లో పాడేటప్పుడు పూర్తి గాత్రంతో గానం చేస్తే సంగతులు సరిగా పలకక కొంత ఇబ్బంది కలుగుతుంది.

అందువల్ల స్థాయిని బట్టి మాడ్యులేషన్‌లో మార్పులుచేసుకుంటూ ఎవరి గాత్రానికి సరిపడే విధంగా వారు సాధన చేస్తూ మహా విద్వాంసుల గాత్రాన్ని గమనిస్తూ సాధన చేయాలి. ఒక్కొక్కగాత్రం ఏ స్థాయిలోనైనా పూర్తి గాత్రంతో పాడగలిగే సౌలభ్యం కలిగివుంటుంది. వారి గాత్రంలో పూర్తి గొంతుతో పాడినా అరచినట్లు కాకుండా మాధుర్యంగా వుంటుంది. అలాంటిగాత్రాలుచాలా అరుదుగా వుంటాయి. అలాంటి గాత్రానికి చక్కని ఉదాహరణ ప్రసిద్ధ నేపధ్యగాయకులు కీ॥శే॥ ఘంటశాల వెంకటేశ్వరరావుగారు. నేడు సంగీతం చాలా అందుబాటులోకి వచ్చింది.

పూర్వపు రోజుల్లో రేడియోలు చాలా తక్కువ. ఏకొద్దిమందిధనవంతుల ఇళ్ళల్లో మాత్రమేవుండేవి. అలాగే అకాలంలో విద్వాంసుల కేసెట్స్ లేవు. కేవలం గురుముఖతః నేర్చుకున్న సంగీతాన్ని సాధనచేస్తూ, అక్కడక్కడ జరిగే మహా విద్వాంసుల సంగీత కచేరీలను విని తమ జ్ఞానాన్ని పెంచుకుంటూఅహోరాత్రులు కృషి చేసి అనేక ఒడిదుడుకులకునిల్చి మనకు మార్గదర్శకులైన మన ముందుతరం విద్వాంసులను మనం ఎంత అభినందించినా చాలదు.

ఏది ఏమైనప్పటికీ గురుముఖతఃకొంత స్థాయి వచ్చే వరకూ సంగీతాన్ని అభ్యసించిననాడే ఏనాటికైనా ఆదర్శవంతమైన విద్వాంసుడు కాగలడు. అంతేకాని కేవలం ఈనాడుమార్కెట్టులో పుష్కలంగా దొరికే టేపులు వినడంద్వారా కేవలం వినికిడి సంగీతంతో విద్వాంసుడు కావాలనుకుంటే అది జరిగే పనికాదు. ఎవరైనా సరే కొంత కాలం గురువును ఆశ్రయించి గురుముఖతః సంగీతాన్ని అభ్యసించిన నాడే ఏ మార్గాన్ని అవలంబించినా జ్ఞానస్థుడు కాగలడు. లేకపోయినట్లయితే తన తప్పులు తాను తెలుసుకోలేకపోగా ఎదుటి వారు చెప్పినా అర్థంచేసుకోలేని స్థితిలోనే వుండిపోయే ప్రమాదంవుంది. ప్రతి విద్యార్థి విచక్షణతో నేర్చుకుంటూ తగినంత సాధన చేయగలిగిన నాడే తాను అనుకున్నది సాధించగలుగుతాడు.

ముఖ్యంగా విద్యార్థులకు తగినంత పాఠాంతరం లేకపోవడం కూడా కొంత అభివృద్ధి నిరోధకమే . ఎన్నో రాగాలలో తగినంత కీర్తన పాఠం వుంటేనే జ్ఞానంపెరిగి వారి ఆలోచన్యా విధానంలో మార్పు వస్తుంది. మనకు వాగ్గేయకారులు ఎంతో అద్భుతమైన సంగీతరచనా సంపదనందించారు. వివిధ రకాలైన శైలితో కూడుకొన్న అనేక రచనలు మనకున్నాయి.అవన్నీ పాఠం చేయటం ద్వారా ముందు తరం వారికి మన సంగీతసంపదను అందించిన వారము కాగలము. ముఖ్యంగా నేటి సంగీత విద్వాంసులు పై విషయాలను గమనించి మన దేశంలోని మహా విద్వాంసులను గమనిస్తూ వారి సంగీతాన్ని వారసత్వంగా అందుకొని ప్రతిభా వంతులైన కళాకారులుగా ఎదిగే ప్రయత్నం చేయాలి. అరవ దేశంలో మాదిరిగా మన ధేశంలో కూడా ఏనాటికైనా వివిధ స్థాయిలలో వున్న విద్వాంసుల సంఖ్యగణనీయంగా పెరిగి , మన దేశంలోని విద్వాంసులు కూడా సంగీతమే వృత్తిగా , సమాజంలో ఉన్నతశ్రేణి పౌరుడుగా నిలవగలిగే రోజు రావాలని ఆశిద్దాం.

శ్రీ పి.వి.ఎస్. శేషయ్యశాస్త్రి, ప్రిన్సిపాల్
మహరాజా ప్రభుత్వ సంగీత కళాశాల, విజయనగరం

## కళారాధనలో సామాజిక వ్యవస్థ నాడు-నేడు

డా॥టి. సీతారామలక్ష్మి, బెంగుళూరు.

కళలు సమాజానికి పట్టుకొమ్మలు. కళారాధన కళాకారుల జీవనవ్యవస్థకు ఆధారము . అకళలే సమాజాభివృద్ధికి ముఖ్య దోహదకారులు అగుటచే అనాటి ప్రభువులు, జమిందారులు, ధనవంతులు కళలను మన్నించి సమాజసేవ చేయాలనుకునేవారైరి. అంతమాత్రానికేవారే సర్వస్వం అనుకొని వారినే ఆరాధిస్తూ, వారిమోచేతినీరే తాగాలని అనుకున్న వారెంతమందైనా ఉండవచ్చు. కానీ మహామహా వాగ్గేయకారులైన అన్నమయ్య, పురందర దాసు, శ్యామశాస్త్రి, త్యాగరాజు,ముత్తుస్వామి దీక్షతర్‌లాంటి వారలాఅనుకోక సకలమునకూ సృష్టికర్త అయిన దేవుణ్ణే ఆశ్రయించాలిగానీ

ఈహీనమానవులు, దుష్ప్రభులు, నిధినొసంగురాజాశ్రయాలు మాకొద్దుఅని నొక్కి చెప్పినవారు.

దైనందిన జీవనోపాధికి ఆశ్రయించడం అటుంచి కడుపునిండిన వారుకూడా తమకు టైటిల్స్ కావాలని, అవార్డులు కావాలని, కీర్తినికొనుక్కునిపెంచుకునే కళాకారులు ఎక్కువైనారీనాటి సమాజంలో.

తాళ్ళపాక అన్నమయ్య సూక్తి: 1) తలమేల కులమేల తపమేకారణము ఎలమి హరిదాసులు ఏజాతియైననేమి"

కాకమువల్ల పుట్టదాఘనమైనఅశ్వర్థముదాగొనిగుల్లలో పుట్టదా ముత్తెము చొకైనవిషలతనే జన్మించద నిర్విషము ఎక్కడ మహానుభావులు ఎందు బుట్టిరేమి.

"బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే"

2)నిండారరాజు నిద్రించునిద్రయునొకటే అండనే బంటునిద్ర అదియూ నొక్కటే నిండైన బ్రాహ్మణుడుని మెట్టభూమి నొక్కటే

ఛండాలుడుండేది సరిభూమి ఒకటే

3) అతడేపరబ్రహ్మం అతడే లోకనాయకుడుఅతనికంటే మరి అధికులు లేరయ్యా

అందరూ నుండెడి భూమి అన్యులకూ గలదా

అందవుగోవిందునికే ఆదాయగాకచెందిన భగీరథ శ్రీపాదాలకలదా మందర ధరుడైన మాధవునికేగాక

పురందరదాసు సూక్తి

ధనికరహించాగలియల్లినాయి తరహోకాయె - ధుర్భరస్థితి రానీయకయ్య శ్రీహరీ అని వేడుకున్నాను.

సూక్తి 1) "దుష్రభువుల కోరి వినుతింపగవరంబొసగు ఓజగదంబనన్ను' త్యాగరాజు సూక్తి 2)"నిధిచాలాసుఖమారాముని సన్నిధి సేవాసుఖమా? నిజముగదెలుపు మనసా"

దీక్షితర్ సూక్తి 3) "హీనమానవాశ్రయం త్యజామిహిరణ్మయం లక్ష్మీ? సదాభజామి"

సనాతనకాలపు మహానుభావుల వాక్కులనుంచి అలా వెలువడితే ఈ ప్రస్తుతం సొసైటీలో ప్రతిక్షణం ప్రతిపనికి, ప్రతి అవసరానకి ఒక మానవుడింకో మానవుని ఆశ్రయించడవే ధ్యేయంవృత్తి అయిపోయిధ్యానం, భక్తి, దృఢనమ్మకం తగ్గిపోయి క్షణికా నందంకోనంప్రభుత్వాధి కారులను,నమాజాధి కారులను, ధనవంతులను ఆశ్రయించడం ఎక్కువైంది. ఇహసుఖంకోసంఅధిక ధనార్జనకోసం తమవద్దనున్న ధనంలోంచే లంచాలిచ్చి ఉద్యోగాలు, లంచాలిచ్చి వస్తుగ్రహముతో బాటుఒకమనిషిపై మరొక మనిషికి ఈర్షద్వేషాలు, ఓర్వలేనితనంతో తమ స్వలాభాలకు మరొకరికి హానిచేయడానికి కూడా వెనకాడని సమాజమయిపోయిందీనవీన సామాజికవ్యవస్థ, స్థితి ఇటువంటి దుఃస్థితిని దాటాలంటే పూర్వజుల పద్ధతులను కొంతవరకు గౌరవించి అయినంత తృప్తిని పెంచుకొని సమాజసేవతో కళారాధన కళోపాసనచే తాను తన పరిసరాలను అయినంత సంతోషపఱచుటయందుప్రయత్నము చేయుటయే అపరబ్రహ్మధర్మప్రవర్తకులను అచారవిహార వుపానకులను కళామయులనునమయమును చూసి తప్పక కాపాడును. కళోపాసకులు తాము ఆనందమనుభవించుచూ ఇతరులకు కూడ ఆనందమందజేయుదురు గాక.

## కర్ణాటక సంగీతము - ప్రజాదరణ

శ్రీ కె. సద్గురు చరణ్

ఈ టీవీలూ, ఛానల్సూ వచ్చిన తర్వాత ఇంకా ఈ సంగీత కచేరీలూ, కథా కాలక్షేపాలూ ఎవరిక్కావాలండీ! ఇది దేశం అంతటా ముఖ్యంగా ఆంధ్రదేశంలో నంగీత కళాకారులూ, నభానిర్వాహకులూ ఎదుర్కొంటున్న జవాబు తోచని, తోచినా ఎలా చెప్పాలో తెలియని చిక్కుప్రశ్న. వేరే జీవనాధారం లేకుండా సంగీతాన్నే వృత్తిగా చేసు కోవాలంటే ఈరోజుల్లో చాలా గుండె నిబ్బరం, మనోధైర్యం అవసరం. మా అబ్బాయి బాగా సంగీత సాధన చేస్తున్నాడండీ అంటేపాపం చదువబ్బలేదు కాబోలు అనుకునే స్థాయికి చేరుకుంది ప్రజల దృష్టిలో శాస్త్రీయ సంగీతం యొక్క విలువా, ఆదర గౌరవాలున్నూ గుమాస్తాగిరీ అయినా సంపాదించి పెట్టలేని, సుఖజీవనానికి కావలసినంత డబ్బు సంపాదించి పెట్టలేని విద్యగా సంగీతాన్ని పరిగణిస్తున్నారు. ఈరోజుల్లో శాస్త్రీయ సంగీతాన్ని నూటికి తొంభైశాతం మంది తరతరాలుగా సంగీతం నరనరానా జీర్ణించుకుపోయిన సంగీత కుటుంబాలలో సైతం మేం పడ్డకష్టాలు చాలు మాపిల్లల్ని చక్కగా ఏ ఇంజనీర్లనో, డాక్టర్లనో చేసి ఏ అమెరికాకో పంపిస్తే సుఖపడతారని అనుకుంటున్నారంటే అది పూర్తిగా కళాకారుల తప్పని కూడా అనలేం. ఈ సందర్భంలో వైజ్ఞానిక, తర్క దృక్పథంతో ఆలోచించే వారికి శాస్త్రీయ సంగీతలోకాన్ని కొన్ని ప్రశ్నలతో నిలదీయాలనిపిస్తుంది.

మొదటిది : ప్రస్తుత ప్రపంచీకరణ యుగంలో ప్రతి వస్తువుకూ, సేవకూ దానియొక్క ఆర్థిక ప్రయోజనం బట్టివిలువ కడుతున్న తరుణంలో శాస్త్రీయ సంగీతానికున్నఅర్థికపరమైన విలువ ఎంత? అది ఎంత విదేశ మారక ద్రవ్యాన్ని సంపాదించగలదు? పై ప్రశ్నలకు సమాధానం చెప్పేముందు ఒక ముఖ్యమైనవిషయాన్ని గుర్తుంచుకొవాలి శాస్త్రీయ సంగీతం యొక్క పరమావధి డబ్బు మాత్రమే కాదు. అయితే మనిషి మనుగడకు డబ్బు చాలా అవసరం . తినడానికి తిండి, కట్టుకోవడానికి గుడ్డలేని స్థితిలో కళాకారుడు నిధిచాల సుఖమా? రాముని సన్నిధిసేవ సుఖమా? అని ఆర్తిగా పాడలేదు అయితే కళాకారులనెవరు పోషించాలి? ఎందుకు పోషించాలి?

స్వాతంత్ర్యానికి పూర్వం ఈ పనిని రాజులు,జమిందారులు చేసేవారు. నేటి ప్రజాస్వామ్య యుగంలో ఆ పనిని ప్రభుత్వాలు ప్రజలే చేయాలి కళాకారుడు మన దేశ సంస్కృతి సంపదకు ప్రపంచ వ్యాప్త రాయబారి సంపద, రాజకీయాధికారం మాత్రమే ఒకవ్యక్తికి లేదా దేశానికి సంతృప్తి నీయదు.ఒకజాతి లేదా దేశం తనకంటూ ఒక గుర్తింపునూ, ప్రత్యేకతనూ కోరుకుంటుంది . వీటిని సంపాదించిపెట్టేది అజాతి లేదా దేశ సంస్కృతి దాని పరిరక్షణ , వ్యాప్తిపైననే, దానికి లభించే గుర్తింపుపైననే ఆజాతి యొక్క అస్తిత్వం, విలక్షణత ఆధారపడి ఉంటాయి. కళలు ఈ సంస్కృతిలోని ముఖ్యమైన అంతర్భాగాలు. కళాకారుల దీక్ష, కృషి, పట్టుదల వలననే ఇవి పరిరక్షింపబడతాయి, వ్యాప్తి చెందుతాయి . ఇవి ఆర్థిక దృష్టికి అందని అర్థిక ప్రయోజనాలకతీతమైన అంశాలు. ఈరోజు అనేకమంది పాశ్చాత్యులు మన శాస్త్రీయ సంగీతం వైపు ఆకర్షితులవుతున్నారంటే అది మన కళలయొక్క, వాటిని కాపాడుతూ వస్తున్నకళాకారులగొప్పదనం మాత్రమే . మనకున్న సంపదకంటే , మన సంస్కృతీ సంప్రదాయాలే ప్రపంచదేశాల మధ్యమన దేశం యొక్క గౌరవప్రతిష్టలను ఇనుమడింపజేసాయి.

రెండవప్రశ్న : లలిత, జానపద, పాశ్చాత్య, సినిమా సంగీతాలకు శాస్త్రీయ సంగీతం కంటే ఎక్కువ ఆదరగౌరవాలు లభిస్తున్నాయంటే దీనిలోలేని గొప్పదనం ఏదోవాటిలో ఉండి ఉండాలికదా దాని గురించి ఆలోచించకుండా శాస్త్రీయతకు ఆదరం లభించట్లేదని ప్రజలనాడి పోసుకోవడమెందుకు? అని దీనికి సమాధానం చెపేముందు ఒక చిన్న ఉదాహరణను జాగ్రత్తగా పరిశీలించడం అవసరం.

విమానాన్నెవరు కనిపెట్టారని అడిగితే 3వ తరగతి విద్యార్థి కూడా తడుముకోకుండా రైట్‌బ్రదర్స్ అని టక్కున సమాధానం చెప్తాడు. ఈయితే విమానం ఎగరడానికి ఆధారభూతమైన బెర్నల్ సూత్రం గురించి మనలో కూడా చాలా మందికి తెలియదు. అయితే ఇక్కడ గమనించవలసిన విషయాలు నాలుగువున్నాయి.

1.సాధారణ పౌరునికి విమానం కనిపించినంత అందంగా, ఆకర్షణీయంగాబెర్నల్ సూత్రం వుంటుంది. కానీ బెర్నల్‌సూత్రం కనుక్కొనబడకపోయి వుంటే విమానం సాధ్యపడేదికాదు. 2. విమానం యొక్కఉపయోగం గాలిలో ఎగరడం మాత్రమే కానీ బెర్నల్ సూత్రంయొక్క పరమావధి విమానం తయారు చేయడం మాత్రమేకాదు. విజ్ఞానశాస్త్రంయొక్కఅనంతమైన ప్రయోజనాలలో పెక్క చోట్ల బెర్నల్ సూత్రం ముఖ్యమైన పాత్రను పోషిస్తోంది. 4. ముఖ్యమైన విషయం ఏమిటంటే విమానంలో ప్రయాణంచేసేవారికి , నడిపేవారికి బెర్నల్ సూత్రం తెలియాల్సినఅవసరం లేదు. తెలుకోవడం అంత సులభంకాదు. కాని బెర్నల్ సూత్రంగురించి తెలుకొన్నవారికి విమానం గురించి తెలిసే వుంటుంది. తెలియకపోయినా తెలునుకోవడం అంతకష్టమేమీకాదు. నిస్సందేహంగా విమానంయొక్కఆవిష్కరణచాలా గొప్పవిషయం . కానీ ఇంత గొప్ప ఆవిష్కరణకు మూలమైన బెర్నల్ సూత్రం ఇంకెంత గొప్పదో మనం తెలుసుకోవాలి. పై ఉదాహరణలో విమానాన్ని శాస్త్రీయేతరసంగీతంతోనూ, బెర్నెల్ సూత్రాన్ని శాస్త్రీయ సంగీతంతోనూ పోల్చిచూస్తే శాస్త్రీయ సంగీతం యొక్క ఉత్కృష్టత మనకర్థం అవగలదు. పైన వివరించినట్లే శాస్త్రీయేతర బాణీలు కూడా నిస్సందేహంగా గొప్పవే. వాటిని తక్కువచేసి చూపడం నా ఉద్దేశ్యంకాదు. శాస్త్రీయ సంగీతం యొక్క గొప్పదనాన్ని నలుగురికీ అర్థమయ్యేరీతిలో వివరించాలనే నా ప్రయత్నం . లలిత , లలిత శాస్త్రీయ, సినిమా మొదలైన సంగీతాలన్నీ శాస్త్రీయ సంగీతంనుండి బయల్వెడలిన కాలువలవంటివి. కొన్ని వేళ్ళున్నవి. కొన్ని లేనివి.

దేశదేశాలలోని సంగీతజ్ఞులు, విమర్శకులు భారతీయ శాస్త్రీయ సంగీతాన్ని అత్యంత ప్రామాణికమని ఒప్పుకోవడానికి కారణం రాగం, తాళం, మనోధర్మం వంటి అంశాలు శాస్త్రీయంగా నిరూపించబడి, అత్యంత నిర్దుష్టంగా పాటించడమే మన సంగీతాన్ని నేర్చుకొన్న వారెవరైనా ఏ ఇతర బాణీనైనా సులభంగా అభ్యసించి ప్రదర్శించ గలగడం దీనియొక్క సార్వజనీనతకు నిదర్శనం. ముఖ్యంగా కర్ణాటక సంగీతంలో వివరించబడిన తాళ ప్రకరణం యెహూదీ మెనూహిన్ వంటి వుత్తమశ్రేణి పాశ్చాత్య సంగీతవిద్వాంసుల ప్రశంసలనందుకుంది. శాస్త్రీయేతర సంగీతంనుండి కొన్ని కొన్ని నిబంధనల్లను సడలిస్తేశాస్త్రీయేతర బాణీలు ఏర్పడుతూ ఉంటాయి. అయితే అనేక రాగ, తాళ నిబంధనలలో బధింపబడడంవలననే శాస్త్రీయ సంగీతం సామాన్యునికి అందుబాటులో లేకుడా పోతోందనే విమర్శ లేకపోలేదు. అయితే ఇప్పటికే పామాన్యులకు అందుబాటులో అనేక శైలున్నాయి. ఒక తేలికైన క్షణికమైన అనందాన్నివ్వడంకోసం శాస్త్రీయ సంగీతంలోని నియమాలను సడలించి దాని అస్థిత్వాన్ని చెరిపెయనవసరంలేదు. కొంచెం ధ్యాసపెట్టివాటిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తే అనేకములైన ప్రాపంచికానందాల కంటే అనేకవేల రెట్లు శాశ్వతానందాన్ని పొందవచ్చు క్షణికమైన తాత్కాలికమైన ఆనందంకోసం అర్రులు చాచి, శాశ్వతానందాన్ని వదులుకోవడం విజ్ఞుల లక్షణం కాదుకదా.

సామవేద సారమే భారతీయసంగీతం వీణ, వేణువు, మృదంగం , సారంగి, సితార్‌మొ. వాయిద్యాల ధ్వనులు బ్రహ్మాండంలోని అనేక లోకాలలో నిరంతరం ధ్వనిస్తూవుంటాయి. ఆయా వాద్యాలమధుర నాదాన్ని వేదోక్తమైన సంగీత బాణీలో వినడం మనకు ఎనలేని శాశ్వత ఆధ్యాత్మిక లాభాన్ని చేకూరుస్తుంది.

సంగీతంలో ప్రావీణ్యం సంపాదించిన వారికి గణితంలో కూడా తెలివితేటలు అభివృద్ధి చెందుతాయని జర్మన్ శాస్త్రవేత్తల బృందం

ఇప్పటికే నిరూపించింది. ప్రఖాత శాస్త్రవేత్తలనేకమందికి సంగీతంలో కొద్దొగొప్పోప్రావీణ్యం ఉండడం గమనిందగినవిషయం . అల్బర్ట్ ఇన్‌స్టయిన్ మంచి వయోలిన్ వాదకుడు, సర్.సి.వి రామన్ సంగీత వాద్యాల శ్రావ్యతపైపరిశోధనలు చేసారు. మనస్తత్వంపై సంగీతం ఎంతో ప్రభావాన్ని చూపిస్తుంది. శాస్త్రీయ సంగీతం సత్వ గుణాన్ని ప్రేరేపిస్తే పాప్, రాక్ విన్ రోల్ వంటి బాణీలు తమోగుణాన్ని ప్రేరేపిస్తాయి.

ఈరోజు విన్నలలిత సంగీతం లేదా సినిమా పాటలనూ కొద్దిరోజుల్లోనే మర్చిపోతున్నాం.ఇంకో కొత్తపాట మోజులో పడిపోతున్నాం.కానీ 250 సంవత్సరాలక్రితం రాసి, స్వరపర్చబడిన త్యాగరాజాది వాగ్గేయకారుల కీర్తనలూ నేటికి సజీవంగా ఉండడం శాస్త్రీయ సంగీతం యొక్క శాశ్వతత్వానికి సజీవ తార్కాణం . రాగ,తాళ బద్ధంగా రచింపబడిన లాలిపాటలు, పాత సినిమా పాటలూ కొన్ని నేటికీ మన నోళ్ళలో నానుతూండడం నియమబద్ధ సంగీతం యొక్క చిరంజీవిత్వానికి మరో ఉదాహరణ మాత్రమే.

ఔత్సాహికులైన విదేశీయులనేక మంది మన శాస్త్రీయ సంగీతం యొక్క ఔన్నత్యాన్ని గురించి నేర్చుకుంటున్నతరుణంలో తమోగుణ ప్రధానమైన పాశ్చాత్య సంగీతపు మోజులో మనం కొట్టుకుపోవడం అనేది చింతించవలసిన విషయం . కళాకారులందరూ తమపిల్లలు శాస్త్రీ యతకు దూరం కాకుండా జాగ్రత్తపడాల్సిన అవసరం ఎంతైనా వుంది. మన సంస్కృతిని మనం పరి రక్షించుకోవఢం, తర్వాత తరాల్లకు పరిపూర్ణంగా అందజేయడం కూఢా దేశ సేవే అవుతుంది.

## సంగీతంలో వినాయక స్తుతి

భారతీయ సంస్కృతిలో లలిత కళల కిచ్చినంత ప్రాముఖ్యం ప్రపంచంలోని మరే ఇతర దేశంలో ఇవ్వలేదని చెప్పటం అతిశయోక్తి కాదు. భారతీయ సంస్కృతిలోని ఈవిశిష్టత యావత్ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోంది. లలిత కళలన్నింటిలోను సామాన్య మానవుడు సైతం ఆకళింపు చేసుకుని ఆనందించగలిగేది ఒక్క సంగీతం మాత్రమే. అటువంటి భారతీయ సంస్కృతికి అలవాలమైన సంగీతంలో మొదటి నుండి భక్తితత్వం ఎక్కువగా కనిపిస్తోంది.

ఓంకారము నుండి నాదం జీవం పోసుకున్నదని నిదర్శనం కల సాంప్రదాయ భారతీయ సంగీతం తొలుత నుండి భక్తితత్వాన్ని ప్రభోధిస్తూ వస్తోంది. సామవేదాన్ని అభ్యసించడానికి పూర్వీకులు అనాది నుండి సంగీతాన్ని ఒక మార్గంగా నిలుపుకున్నారు. అలా తమలోని భక్తిని భగవంతునికి నివేదించడానికి సంగీతాన్ని ఒక వారధిగా మలచుకున్నారు భారతీయులు.

ముక్కోటి దేవతలలో ఆదిదేవునిగా కొలువబడే విఘ్ననాయకుడైన గణపతిని సంగీతంలోనూ వేర్వేరు వాగ్గేయకారులు వివిధ రకములుగా వర్ణించి తమ భక్తిని క్రొంగ్రొత్త భావాలతో అభివర్ణించారు. ప్రాచీన గ్రంధాలు, తామ్రపత్రాలపైన, తాటాకులపైన వ్రాసిన కృతులు, కీర్తనలు అన్నీ కూడా వినాయకుని ప్రార్ధనతో మొదలయినవని మనకు కనబడుతున్నది.

ఏ శుభకార్యమైనా వినాయకుని ప్రార్థనతో తప్ప మొదలు పెట్టని హిందూ సంస్కృతికి ప్రతిబింబంగా భారతీయ సాంప్రదాయ సంగీతంలో ముఖ్యంగా దక్షిణ భారత సంప్రదాయమైన కర్ణాటక సంగీతంలో విఘ్నేశ్వర స్తుతి ఒక ప్రముఖ స్థానాన్ని ఏర్పారుచుకుంది. కర్ణాటక నంగీతానికి తలమానికమైన కృతులనందించిన త్యాగరాజస్వామివారు సౌరాష్ట్రరాగంలో వినాయకుని ప్రార్ధిస్తూ రాసిన ఈ క్రింది కృతి బహుళ ప్రాచుర్యం పొందింది. పలువురు సంగీత విద్వాంసులు త్యాగరాజ పంచరత్నములు గానం చేసేముందు ఈ కృతిని ముందు పాడడం ఒక ఆనవాయితీగా నిలుపుతూ ఉన్నారు. ఈ కృతిలో త్యాగరాజస్వామి వినాయకుని పూజా విధానమునే కాక, నృత్య గణపతి రూపునుకూడా బహు అందమైన పదాలలో వర్ణించారు.

ప॥శ్రీ గణపతిని సేవింపరారే శ్రిత మానవులారా॥

అ॥ప॥వాగాధిపతి సుపూజల చేకొని బాగా నటింపుచు వెడలిన॥

చ॥పనస వారికేళాది జంబూ ఫలముల నారగించి ఘన
తరంబుగను మహిపై పదములు ఘల్లు ఘల్లుమన నుంచి
అనయము హరి చరణయుగము హృదయాంబుజ మున నుంచి
వినయము గను త్యాగరాజ వినుతుడు వివిధ గతుల ధీత్తళాంగుమని
వెడలిన॥

విఘ్నేశ్వరునికి అత్యంత ప్రీతికరమైనది "హంసధ్వని" రాగంలో కొన్ని వందల కీర్తనలను, కృతులను పలువురు వాగ్గేయ కారులు రచించారు. ముత్తుస్వామి దీక్షితర్ గారు హంసధ్వని రాగంలో అత్యంత ప్రజాదరణ పొందిన "వాతాపిగణపతింభజేహం" కృతిలో

అ॥స॥భూతాది సంసేవిత చరణం - భూత భౌతిక ప్రపంచ భరణం

వీతరాగిణం వినుత యోగిణం - విశ్వకారణం విఘ్నవారణం॥

వినాయకుడు సురులచేత మునులచేత ఆదిదేవునిగా కొలువబడే వాడనీ, విశ్వమునకు ఆదిదైవమని, నకల విఘ్నములను హరించేవాడని, కోరిన వరములనను గ్రహించేవాడని అపరిమిత భక్తితో స్తుతించారు.

'చామరం' రాగంలోని మరియొక కృతిలో

ప॥సిద్ధి వినాయకం అనిశం చింతయామ్యహం। ప్రసిద్ద గణనాయకం
వివిష్టార్ధ దాయకం వర॥

అ॥సిద్ధ యక్ష కిన్నరాది సేవితం అఖిల జగత్ప్రసిద్ధమూల పంకజ
మధ్యస్థం మోదకహస్తం॥

చ॥భాద్రపద మాస చతుర్థ్యాం - బ్రాహ్మణాది పూజితం పాశాంకుశ

ధరం. ఛత్ర చామర పరివీజితం రౌద్రభావ రహితం - దాస జన హృదయ విరాజితం
రౌహిణే యానుజార్చితం - ఈషణ వర్జితం
అద్రి రాజ సుతాత్మజం - అనంత గురు గుహాగ్రజం
భద్రప్రద పదాంబుజం భాసమాన చతుర్భుజం॥

అంటూ విశిష్టమగు వరములనొసగే కల్పతరువు అయిన వినాయకుడు సిద్ధ, యక్ష, కిన్నరులచే కొలువబడేవాడు. పంకజాసనుడై ఉండ్రాళ్ళు హస్తమందు కలిగి యున్నవాడని ప్రస్తుతించారు. అంతేకాక వినాయకచవితి నాడు వినాయకుని పూజించే విధానాన్ని కూడా సరళంగా అర్థమయ్యే సంస్కృత భాషలో వివరించారు. 'అద్రిరాజ సుతాత్మజం' అన్న ప్రయోగంలో గిరిరాజ పుత్రిక పార్వతీదేవి పుత్రుడైన వినాయకుని ప్రార్థిస్తున్నాను అన్న భావాన్ని లయానుగుణంగా భాషావ్యాకరణంలో ఏమాత్రం తేడా రాకుండా చక్కని పదములతో సాహిత్యానికి కూడా న్యాయం చేశారు దీక్షితుల వారు.

ముత్తుస్వామి దీక్షితుల వారు 'కనకాంగి' రాగంలోని మరియొక కృతి శ్రీగణనాథం భజామ్యహం కృతిలోని చరణంలో

'రంజిత నాటకరంగతోషణం - శింజిత పరమణిమయ భూషణం ఆంజనేయావతారం సుభాషణం - కుంజరముఖ త్యాగరాజ పోషణం' అన్న కృతిలో అంజనేయుని ప్రతిరూపంలో వినాయకుని స్తుతించి వినాయకుని ప్రాశస్త్యాన్ని విభిన్నంగా వర్ణించారు. కుంజరముఖ అన్న అపూర్వ ప్రయోగంతో గజముఖ అనే పదానికి కొత్తపర్యాయ పదమును వాడి విశేష వర్ణన మరియొక వాగ్గేయకారుడు పల్లవి గోపాలయ్య "వినాయకా నిను వినాబ్రోచుటకు " అనే పల్లవితో మొదలు పెట్టి

అ॥ప॥అనాథ రక్షక నీవే కావా ఆదరించి నను బ్రోవరాదా
చ॥సరసీరుహారుణ యుగ చరణా - సతతం శ్రిత జన సంకట హరణా
పరమకృపాసాగర వర సుగుణా - పాలిత జన గోపాల దాసనుత ॥

అంటూ వినాయకుని పాదములను పద్మములతో పోల్చి, ఆర్తుల వేదనను తీర్చే ఇలవేల్పుగా వినాయకుని ప్రస్తుతించి, వాగ్గేయకార ముద్ర (గోపాల దాసనుత) ను భావ భేదం రాకుండా, సరళమైన భాషలో సునిశితంగా ఇమిడ్చారు.

కృష్ణుని విభిన్న లీలలను వివరంగా వర్ణించిన "కృష్ణలీలా తరంగిణి' 'సృష్టికర్త నారాయణ తీర్థులవారుకూడా, ఆ కృతిని మంగళాచరణంలో వినాయక ప్రార్థనతో మొదలుపెట్టి, ఈ క్రింది శ్లోకంలో వినాయకుని వర్ణించి, విఘ్నం కలగకుండా తనకు సహకరించమని అర్థతతో ప్రార్థించారు.

హిమగిరి తనయాపత్యం హేమాచల చాప సముదితం తేజః
కీమపి మహత్తమమాద్యం స్మర్తవ్యం విఘ్నతిమిర హరణాయ॥
గిరిరాజ సుతాసూనుః కరిరాజ వరాననః
పరిపంథి గణధ్వంసీ సురసేవ్యోవిరాజతే॥

వినాయకుని వైశిష్ట్యాన్ని ఒకరికొకరు విభిన్నరూపాలలో వర్ణించారు. ప్రతి వాగ్గేయకారుడు ఆ మూర్తిలోని ఒకక్రొత్త అంశాన్ని తమ కృతికి అలంకారంగా నిలిపారు.

నారాయణతీర్థులవారు తమ గ్రంథంలోని మొదటి తరంగంలో వినాయకుని గురించి వ్రాసారు.

ప॥జయజయ స్వామిన్ జయ జయ॥
అ॥ప॥జయ జయ జితవైరి వర్గ ప్రచండ
జయ జయ జయముఖ గజ వక్రతుండ
చ॥ శక్రాది సురముని సన్నుత చరణ, శాత కుంభమణి దివ్యా భరణ।
ధిక్కృత ఘన విఘ్న తిమిరాహరణ, ధీర నారాయణ తీర్థసుకరుణ॥

అంటూ శాత కుంభమణు అనే అమూల్యమైన రత్నమును మెడలోని హారములో ధరించిన వానిగను, విఘ్నమనే చీకటిని తొలగించే వానిగను వర్ణించారు.

మరియొక వాగ్గేయకారుడు హరికేశపుర ముత్తయ్య భాగవతార్ మోహన కళ్యాణి రాగంలోని "సిద్ధివినాయకం" అనే కృతిలో,

అ॥ప॥బుద్ధదేవివరం - బోధి కంకణం కరం శుద్ధకళేబరం - సోమ కళాధరం ॥

పైకృతిలోన కల విద్యలకు ఆదిగురువు వినాయకుడని, స్వచ్ఛమైన దేహంతో, చంద్రునికి సమానమగు తేజస్సు గలిగిన గణనాధునిగా విఘ్నేశ్వరుని వర్ణించారు.

కర్ణాటక సంగీతానికి అభ్యసించుటకు వీలుగా, ఒక నిర్దుష్ట పద్ధతికి రూపకల్పన చేసి, కర్ణాటక సంగీత పితామహునిగా ప్రసిద్ధి చెందిన శ్రీపురందరదాసు, సున్నితమైన కన్నడ భాషలో లిఖించిన తమ "దాసర పదగళు" లోని ఒక పదములో వినాయకుని ఈక్రింది విధముగా ప్రస్తుతించినారు.

ప॥గజవదనా బేడువె గౌరీ తనయ త్రిజగవందితనె సుజనర పొరెవనె
అ॥ప॥పాశాంకుశ ధర పరమ పవిత్ర, మూషిక వాహన మునిజన ప్రేమ
చ॥మోదది నిన్నయ పాదవతోరో సాధువందితనె అదర దిందలి
సరసిజనాభ శ్రీపురందర విఠలన నిరతనెనెయువంతె దయమాడో

అంటూ వినాయకుని చరణములు గాంచిన వెంటనే ఆనందము కల్గెనని, సురులను, మునులను, మానవులను అనుగ్రహించె దృష్టి కలిగిన ఓ వినాయకా నన్ను కూడా దయతో నిరతము కాపాడుమని భక్తితో విన్నపము చేశారు.

చెప్పుకుంటూపోతే ఎన్నెన్నో కృతులు, కీర్తనలు వినాయకుని ఆదిదేవునిగా వర్ణిస్తూ అలనాటి వాగ్గేయకారుల వాక్కు నుండి వెలువడ్డాయి.

అధునిక వాగ్గేయకారులు, కవులు, గేయ రచయితలు పెక్కుమంది పలుకృతులను, గీతాలను పండిత పామరులను సైతం అలరించే రీతిలో వినాయకుని స్తుతిస్తూ రచించారు.

భక్తి ప్రపత్తులతో దైవారాధన యందు మిక్కిలి ప్రీతి కల్గిన భారత దేశములో తొలివేల్పుగా ఆది దేవునిగా పూజింపబడే వినాయకుడు ఏ పేరుతో పిలిచినా ఏ విధంగా కొలిచినా తన నారాధించే భక్తులకు సదా అభయమొసగి వారియందు అనుగ్రహము కలిగి ఉంటాడు. అటువంటి వినాయకుని తమ ఇష్టానుసారంగా ఆరాధించు కునేందుకు వీలుగా తమదైన భాషలో, తమ భావాలను కీర్తన రూపంలో గానం చేస్తూ ఆరాధించిన, ఆరాధిస్తున్న భక్తులు ఆ వినాయకునికి అత్యంత ప్రీతిపాత్రులు కాగలరు.

కుమారి వై.వి. అనూరాధ, M.Sc., M.ED., Dip. in Music

## సంగీత కుటుంబంలో వివాహ వైభవం

(సంగీత విద్వత్సభ కాకినాడ మహిళా విభాగం, ఉపాధ్యక్షురాలు కె.ఎస్.ఎస్. లక్ష్మిగారు గాయని. ఆమె అక్క శ్రీమతి రమాప్రభ గాయని. రమాప్రభగారి అత్తగారు, భర్త సంగీతజ్ఞులు. పెండ్లికూతురూ గాయనే! అమె తండ్రి శ్రీ కె.వి.అర్.మోహన్ సంగీత ప్రియులు. ప్రముఖ సంగీత సభాకార్యకర్త శ్రీమతి కె.ఎస్.ఎస్. లక్ష్మి, శ్రీ కె.వి.అర్.మోహన్ ద్వితీయ కుమార్తె చి॥సౌ॥ సూర్యప్రభ వివాహం చి॥ రఘుకుమార్‌తో 21-12-2000న కాకినాడలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో వైభవోపేతంగా జరిగింది. పట్టణ ప్రముఖులెందరో విచ్చేసి వధూవరులనాశీర్వదించారు. గానకళ యాజమాన్యం నూతన దంపతులకు శుభాకాంక్షల నందజేస్తున్నది.

## సద్గురు శ్రీ త్యాగరాజస్వామి ఆరాధనోత్సవములు

సంగీత సన్మండలి విజయవాడ ప్రతీ ఏడు నిర్వహిస్తున్న సద్గురు శ్రీ త్యాగరాజస్వామి వారి ఆరాధనోత్సవాలు ఎంతో వైభవంగా 14, జనవరి 2001 నుండి 20 జనవరి 2001 వరు వారంరోజులు శ్రీ శివరామ కృష్ణక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు తెలియజేసారు. ఈ సంవత్సరం ఈ ఉత్సవాలను ప్రముఖ సంగీత విద్వాంసులు అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన డా॥ మంగళంపల్లి బాలమురళీకృష్ణగారు ప్రారంభిస్తున్నట్లు ముందురోజే ఉదయం ఉంఛవృత్తి ఊరేగింపుతో ఉత్సవాలు ప్రారంభిస్తున్నట్లు సంస్థ వారు తెలిపారు. చివరిరోజు ఉదయం శ్రీ త్యాగరాజస్వామి వారి పంచరత్న కీర్తనల బృందగానం అదేరోజు కార్యక్రమాల చివరి అంశంగా స్వామివారి దివ్య నామసంకీర్తనల బృందగానం ప్రత్యేకతలుగా ఉంటాయి అని నిర్వాహకులు తెలియజేసారు. దేశంలో నలుమూలల నుంచి ఎందరో ప్రముఖ విద్వాంసులు స్వచ్ఛందంగా ఈ ఉత్సవాలలో పాల్గొంటున్నట్లు, వారందరికి ప్రత్యేక వసతి, భోజన సౌకర్యాలు ప్రతీ ఏడులాగానే కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేసారు. సుమారు 250 మంది గాత్రం వాద్య విద్వాంసులు ఈ ఉత్సవాలలో పాల్గొంటున్నట్లు తెలియజేసారు.

పంచరత్న కీర్తనల బృందగానాన్ని అకాశవాణివారు ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేసారు. ఉత్సాహవంతులు, సంగీతాభిమానులు, అందరూ ఈ ఆరాధనోత్సవాలలో పాల్గొని త్యాగరాజస్వామివారి ఆరాధ్య దైవం శ్రీరామచంద్రుని కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు అందరికీ ఆహ్వానాన్ని అందిస్తున్నారు. ఈ ఆరాధనోత్సవాల పట్ల ప్రతీ ఏడు ఆదరణ పెరుగుతోంది. ఎందరో వదాన్యులు తమంత తాముగా సహాయ సహకారాలు అందిస్తూ ఉత్సవ శోభకు ఇతోధికంగా తోడ్పడుతున్నారు. వారందరూ ఎంతో అభినందనీయులు.

టి.కె.యల్.ఎన్.


## హంసధ్వని

(ప్రఖ్యాత సంగీత కళాకారుల జీవిత విశేషాలు)

"గానకళ" గౌరవ సంపాదకులు, విఖ్యాత రచయిత డా॥అవంత్స సోమసుందర్ "గానకళ"లో వెలువరించిన ప్రముఖ సంగీత కళాకారుల జీవిత విశేషాలను సంకలనం చేసి ప్రచురించిన పుస్తకమే హంసధ్వని. ఇందులో 19 మంది కర్నాటక, హిందుస్థానీ విద్వాంసుల చరిత్రలను 231 పేజీలలో పొందుపరిచారు. వెల కేవలంరూ. 25/- మాత్రమే. పోస్టేజి ప్రత్యేకం. ప్రతులకు "గానకళ" కార్యాలయం నెం. 30-1-29, రంగయ్యనాయుడు వీధి, కాకినాడ - 1కు వ్రాయవచ్చును.

(ADVT)

## భీమవరంలో త్యాగరాజోత్సవాలు
## నవంబరు 12 నుండి 15 వరకు

12న కుమారి పంతుల రమ - గాత్రం (విశాఖ)
శ్రీ ఎం.శ్రీనివాస నరశింహమూర్తి - వయొలెన్ (విశాఖ)
శ్రీ వంకాయల వెంకటరమణ - మృదంగం (విశాఖ)
ఈ కార్యక్రమములో సబ్ ఐటమ్‌గా "పూర్వీకళ్యాణిలో జ్ఞానమొసగ రాదా" మెయిన్ ఐటమ్‌లో "చక్కని రాజ మార్గము" ఖరహరప్రియ రాగంలో పాడి అందరిని అలరించారు. ఎం.ఎస్.ఎన్.మూర్తి గారి వయొలిన్ సహకారం వి.వి.రమణ గారి మృదంగ విన్యాసం అద్భుతంగా సాగినవి
13న శ్రీరాజ్‌కుమార్ భారతి (చెన్నై) -గాత్రం
శ్రీద్వారం సత్యనారాయణ రావు (హైదరాబాదు - వయొలిన్)
శ్రీ పికామరాజు (హైదరాబాదు - మృదంగం)
ఈ కార్యక్రమంలో సబ్‌అయిటమ్‌గా "శంభో మహదేవ" పంతువరాళి లోను మెయిన్ అఠేరి రాగంలో "నగుమోము"తో హాలు ప్రతి ధ్వనించినది. వెరైటీ వాయిస్‌తో అందరిని ఎంతగానో ఆకట్టుకున్నారు. కర్ణ రంజని రాగంలో "శ్రీదత్త దత్త ప్రభో" అనే కీర్తన పాడినప్పుడు కరతాళ ధ్వనులతో మార్మోగినది హాలు.
14న శ్రీమతులు వి.సరస్వతి, వి.కృష్ణవేణి గార్ల (విజయవాడ) గాత్రం శ్రీ కొమాండూరి కృష్ణమాచారి - వయొలిన్ శ్రీ వంకాయల వెంకటరమణ - మృదంగం వీరు సబ్‌అయిటంగా "సంగీత వాజ వినోదిని" లలిత రాగంలోను మెయిన్ "శ్రీరంగసాయి" కాంభోజిలో చక్కటి రాగాలాపన, స్వరకల్పన చేసి ప్రేక్షకుల హృదయాలను రంజప చేసారు.
15న శ్రీ టి.ఎం. కృష్ణ (చెన్నై) - గాత్రం
శ్రీ కె. కృష్ణమాచారి (విశాఖ) - వయొలిన్
శ్రీ ఎం.లక్ష్మీనారాయణ రాజు (విజయవాడ) - మృదంగం
ఈ కార్యక్రమంలో "క్షీరసాగరశయన" దేవగాంధారిలోను మెయిన్ ఐటమ్ గా తోడిరాగంలో " కద్దను వారికి" కీర్తనతో స్వరకల్పన నెరవులతో వుత్తమ స్థాయిలో జరిగినది. అందరు మంత్ర ముగ్ధులయ్యారు.

గానకళ ప్రతినిధి
భీమవరం (కృష్ణంరాజు)

## శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘము గుంటూరు

నవంబర్ 26న స్థానిక ఓంకార క్షేత్రములో ప్రతినెలా జరిపించే కార్యక్రమాలలో భాగంగా కీర్తి శేషులు శ్రీ మహరాజపురం సంతానం గారి శిష్యులు డాక్టర్ ఆర్-గణేష్ (మద్రాసు) గాత్ర సంగీత కచ్చేరి రసజ్ఞులైన శ్రోతలను మూడుగంటల పాటు పరవశులను గావించినది. వారి కచ్చేరి ఆద్యంతం గురువుగారైన సంతానం గారి సాంప్రదాయం వారి రాగాలపన స్వరకల్పన పోకడలుతో ఎంతో ముగ్ధులను గావించినది. "భువిని దాసుడనే" "శ్రీవెంకటేశం" మరియు ఆయన ప్రధానాంశముగా రారా రాజీవలోచన (మోహన) మైసూరువాసుదేవా చారి రచన- రాగాలాపన స్వర కల్పనలు ఎంతో ప్రతిభావంతముగా పాడారు. సంస్థ అధ్యక్షులు శ్రీ ఎన్.విశ్వేశ్వరరావు, కళాకారుల ప్రతిభా విశేషాలను సభకు పరిచయం చేశారు. సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ ఎ.రఘుపతి రావు (రిటైర్డ్ ఎం.ఆర్.ఒ.) బ్యాంక్ మేనేజరుగారిని జ్ఞాపికతో సత్కరించారు. శ్రీ వి.సత్యనారాయణమూర్తి, ఎస్. గిరిజా శంకర్, ఎ.సుకుమార్, ముకుంద బాబు మొదలైనవారు కచ్చేరికి సహకరించారు. శ్రీ వి.వి.శ్రీనివాసరావు-వయొలిన్‌పై శ్రీ బాబు రాజశేఖర్-మృదంగంపై, వెల్లూరు రామచంద్రన్ గారి శిష్యులు అద్భుతమైన సహకారాన్ని అందించారు.

బి.ఎస్.ఆర్. శాస్త్రి.

## కళాకారుని సహాయార్ధం సాంస్కృతిక కార్యక్రమం

ప్రముఖ రంగస్థల నటులు, ప్రస్తుతం హైద్రాబాదు నివాసి శ్రీ పృధ్వీ వెంకటేశ్వరరావు సహాయార్ధం చీరాల, రోటరీ సర్వీస్ ట్రస్ట్ అధ్వర్యంలో ప్రముఖ సంగీత విద్వాంసురాలు శ్రీమతి రాధాపద్మనాభన్ గాత్ర కచ్చేరి 3-12-2000న అర్యవైశ్య కళ్యాణమండపంలో జరిగింది. ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసులు శ్రీ బి.వి.రామన్, శ్రీ బి.వి.లక్ష్మణ్‌ల శిష్యురాలైన శ్రీమతి రాధ తనకున్న గాత్ర సంపదతో సమాజసేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవడం ఆహుతులందరినీ ఆలోచింపచేసింది. వీరి కచ్చేరితో "కళ్యాణిరాగం"లో శ్రీత్యాగరాజ స్వామి కీర్తన "నీ మహిమ పొగడతరమా" రాగాలాపన, నెరవల్ చేసి, స్వరకల్పన చేసి కచ్చేరిని తారస్థాయికి చేర్చారు. చివరిగా "హిందోళం"లో తిల్లానాతో కచేరి ముగించారు. వీరికి చక్కని వయొలిన్ సహకారం శ్రీద్వారం సత్యనారాయణరావు (హైదరాబాదు) అందించగా, మృదంగ సహకారం శ్రీ వై. శ్రీనివాసగోపాల్ (హైదరాబాద్) అందించి సభకు నిండుదనం తెచ్చారు.

అనంతరం "శ్రీమతి రాధా పద్మనాభన్"ను ముఖ్యఅతిధిగా విచ్చేసిన రాష్ట్ర వాణిజ్య శాఖా మాత్యులు శ్రీమతి జాగర్లమూడి లక్ష్మీ పద్మావతి ఘనంగా సన్మానించారు. ప్రేక్షకుల నాడి తెలిసికొని తన కచ్చేరిని మలచుకొని ఆహూతులమన్ననలను పొందడం ఈ కార్యక్రమంలోని విశేషం.

అనంతరం "దుర్యోధన" ఏకపాత్ర శ్రీరంగా సింహాళ్వాచారి నిర్వహించారు. చివరిగా శ్రీ కృష్ణరాయబారం "పడకసీను" చక్కగా ప్రేక్షకులకు అందించారు. కృష్ణ పాత్రలో శ్రీ పృధ్వీవెంకటేశ్వరరావు, దుర్యోధన పాత్రలో శ్రీ రంగా సింహాళ్వాచారి, అర్జున పాత్రలో శ్రీ డి.జంగయ్యాగౌడ్ నటించి ప్రేక్షకులను అలరించారు.

పై కార్యక్రమాలన్నీ ట్రస్టు అధ్యక్షులు RTN మేడూరి బాపనయ్య,

కార్యదర్శి RTNకె.శివరంగనాయకులు గుప్త పర్యవేక్షణలో జరిగాయి. రోటరీ, ఇన్నర్ వీల్, లైన్స్ క్లబ్ సభ్యులు, పలువురు సంగీత ప్రియులు, వ్యాపారస్తులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఎన్.ఎస్. భాగి, "గానకళ" ప్రతినిధి-

## బాపట్లలో వర్ధని కచేరీ

29-9-2000న శ్రీభావపురి సంగీత సభ ఆధ్వర్యంలో కుమారి డి.వర్ధని కచ్చేరి జరిగింది. లలిత రాగంలో అన్నమాచార్య కీర్తన 'షోడశ కళానిధి'కి తో ప్రారంభమైన కచ్చేరీ, 'ఊరకేగల్గునా' అనే త్యాగరాజ కీర్తన శహనరాగంలో అద్భుతంగా పాడడంతో శ్రోతలను ముగ్ధులను చేసారు. అపూర్వరాగమైన "విజయ సరస్వతి" రాగంలో ముత్తయ్య భగవతార్ కీర్తన 'శరణం విజయ'ను, అత్యంత ఆహ్లాదల కలిగేలా పాడారు. ఈ కచ్చేరీకి వాయులీనంపై శ్రీమతి్వి.వి.దుర్గాభవాని, మృదంగంపై శ్రీమతి కె. జగన్మోహిని అద్భుతమైన ·రీతిలో సహకరించారు. ఈ కళాకారులను తొలుత సభ శక్రటరీ శ్రీనివాస శర్మ పరిచయం చేయగా, ఛివర వైస్ ప్రెసిడెంట్ శ్రీ డి.వి.పి. [illegible] దక్షిణామూరి [illegible]

పంపవలెను. వయస్సు 18సం॥నుండి 45సం॥లోపు ఉండాలి. దరఖాస్తులు డి.వి.పి.రంగారావు, సెక్రటరీ, డి.ఎస్.ఆర్.ఎం. మ్యూజిక్ కాలేజి, బాపట్ల-522101 ఫోన్. 23306కు పంపవలెను.

## సంగీత సేవా నిరతుడు
## ఎం. రామచంద్ర అప్పారావు నిర్యాణం

మద్రాసులోని బర్కిట్‌రోడ్‌లో (టి.నగర్) తన స్వంత భవనంలో ఎన్నో సంగీత కచేరీలు ఏర్పాటు చేసి దక్షిణాది విద్వాంసులనే గాక, ఆంధ్ర దేశంనించి కూడా విద్వాంసులు ఆహ్వానించి తనకుతోచిన రీతిలో సంగీత సేవ గావించారీయన.

త్యాగరాజమందిరం అనే భావనతో 'అరియకుడి రామనుజయ్యంగార్ లాటి విద్వాంసులు గూడా ఏదో సత్కృతి జరుగుతుందని గాకుండా 'స్వామివారి పేరు మీద' వచ్చి పాల్గొనేవారు.

ఒక విధంగా మద్రాసులో తెలుగు విద్వాంసులు వేదికను కల్పించిన వారుగా రామచంద్ర అప్పారావు గారిని అభివర్ణించవచ్చు. మద్రాసు వెళ్లిన తెలుగు విద్వాంసులకీయన భోజన వసతులు గూడా కల్పించేవారు. యధోచిత చిరు సన్మానాలను వీరు చేసారు.

ఏ వూళ్లో సంగీత సభలు జరుగుతున్నా యీయన తప్పక హాజరయేవారు. వీరు నాకు చిరకాల మిత్రులు. స్నేహ పాత్రులు. 17-9-28న జన్మించిన వీరు 14-11-2000న పరమపదించారు. త్యాగరాజస్వామి ముంగిట వీరు భక్త్యావేశంతో మసలుతుంటారు.

మునుగంటి శ్రీరామమూర్తి

## విజ్ఞాన విహార వారి భారతీ కళావిహార (సంగీత పాఠశాల) గుడిలోవ

'సంగీత కళానిధి' పై సంగీత కళాశాలవారు నవంబరు నెల 8వ తేదీన 'సంగీత కళానిధి' 'కళాప్రపూర్ణ' ద్వారం వెంకటస్వామి నాయుడగారి 107వ జయంతి భక్తి ప్రపత్తులతో జరుపుకొన్నారు. నాటి సభకు కళాశాల ప్రధానాచార్యులు శ్రీ వంకాయల నరసింహం అధ్యక్షత వహించారు. వీణ అధ్యాపకురాలు కుమారి మంగతాయారు జ్యోతి ప్రజ్వలన [illegible] సంగీత విద్వాంసలు, విజ్ఞాన విహార సంగీత [illegible]

శ్రీ నాయుడు గారి జీవిత విశేషాల్ని వైదుష్యాన్ని వివరిస్తూ విద్యార్థి చి॥శ్రీ తేజ ప్రసంగించారు.

చి॥బి.హర్షవందన సమర్పణ తరువాత, సంగీత సుమాలతో నాయుడుగారి అర్చన జరిగింది.

తొలిగా విద్యార్థులు చి॥లు బి.ఉమా భరణి, సి.సౌమ్య, కె.రస్మిత, యు.కామేష్, ఎ.అభిషేక్, జె.సాయిరాం, సిహెచ్. ఆదిత్య శ్రీరాం లు డా॥ బాలాంతప్రురజనీకాంతరావు గారు అమృతవర్షిణి రాగంలో నాయుడుగారిపై రచించిన గీతం ఆలాపించారు. వీరికి చి॥ పి.కృష్ణచైతన్య మృదంగం సహకారం చేసేడు.

తరువాత మిశ్ర చాపుతాళంలో లయచిత్ర ప్రదర్శన జరిగింది దీనిలో చి॥లు డి.మదన్ మృదంగం, పి.శ్రీకాంత్ ఘటం, జె.మణి రాంఖోల్ వాయించారు.

చివరిగా శ్రీ తర్లాడ విజయభాస్కర్ కుమారి సుదర్శనం మంగతాయారు

గార్ల గాత్రయుగళ కచేరి జరిగింది. వీరికి శ్రీ అంజనీ కిశోర్ వయొలిన్, చి॥మండపాక రవి మృదంగంతో సహకరిరంచారు.

సంగీత విద్యార్థులతో బాటు, పెక్కుమంది సంగీత అభిమానులు కూడా సమావేశానికి వచ్చి కళాకారుల్ని ప్రశంసించారు.

## 'మాస బహుళ పంచమి'

16-11-2000న శ్రీ సరస్వతీ సంగీత విద్యాలయము 'న్యూనల్లకుంట ఆధ్వర్యంలో శ్రీరామ ఎడ్యుకేషన్ సొసైటీ భవనంలో' శ్రీ త్యాగరాజ మాస బహుళ పంచమి ఎంతో ఘనంగ జరిగింది. ముందుగ స్వామి వారి అష్టోత్తర పూజా కార్యక్రమము. ఎ.లావణ్య మరియు హరిణులు చదువుతుండగ విద్యార్థినీ విద్యార్థులు మరియు ప్రిన్సిపాల్ తదితరులు పూజ నిర్వహించారు. తరువాత విద్యాలయ ప్రిన్సిపాల్ పోపూరి శ్రీనివాస శర్మ మరియు విద్యార్థులతో పంచరత్న కీర్తనల గోష్ఠిగానం ఎంతో శ్రావ్యంగా జరిగింది.

తరువాత వసుంధర మరియు హరిణిలచే గానం జరిగింది. వీరికి వైలెన్‌పై భరద్వాజ మృదంగంపై పి.విజయకృష్ణ సహకరించారు. ముఖ్య అతిధిగ విచ్చేసిన ప్రముఖ సంగీత విద్వాంసురాలు శ్రీమతి బృందా లక్ష్మిగారు మాట్లాడుతూ 'పుష్య బహుళ పంచమి' నాడే కాకుండ ప్రతినెల మాస బహుళ పంచమిని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి రావడం తన అదృష్టంగా భావిస్తున్నాని ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ వ్యవస్థాపకుడు పి.శంకరశర్మ; శ్రీమతి కిరణ్మయి శ్రీనివాస్; వి.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర సంస్కృతీ సమితి, బరంపురం

ఆధర్వర్యంలో శ్రీసత్యనారాయణ స్వామి వారి ఆలయంలో కార్తీక మాస ఏకాదశి 7-11-2000న సుప్రసిద్ధ హరికధకులు, శ్రీ ధర్మపురి భాగవతార్ బి.ఎ., బి.ఇడి., "సుభద్రా పరిణయం" కథా గానం చేసి శ్రోతలమన్నల నెంతగానో పొందగలిగారు. సమితి కార్యదర్శి శ్రీ అర్థిరఘునాధ వర్మ భాగవతార్‌గారిని సభకు పరిచయం చేశారు. ఉపాధ్యక్షులు డాక్టరు శ్రీపాద వెంకట నరసుగారు భాగవతార్‌గారిని ఘనంగా సత్కరించారు. సమితి ఉపకార్యదర్శి శ్రీ జల్లూరి కృష్ణారావు కళాప్రతిభను గూర్చి ప్రశంసించారు. కధకు శ్రీత్యాగరాజ భక్త సమితి అధ్యక్షులు డాక్టర్ కోకా సత్యనారాయణరావు గారు, మహా పండితులు డాక్టర్ పండితారాధ్యుల వీరేశలింగంగారు, వివిధ కళా సంస్థల పెద్దలు విచ్చేసి కృష్ణమూర్తిగారిని అభినందించారు. యర్ర పాలయ్యగారు హార్మోనియంతోను - గంపల కృష్ణారావు గారు - మృదంగంతో చక్కగ సహకరించి కధను రక్తి కట్టించారు.

## బలరామశాస్త్రి కచేరీ

11-11-2000న కవిటీలో శ్రీచంద్రశేఖర కళాపీఠం వారి ఆధ్వర్యంలో వీరి కచేరీ జరిగింది. శ్రీతిరుపతి గోపాలకృష్ణ, శ్రీ కె.యోగీష్, శ్రీ కె.వి.ఎస్.ఎన్. మూర్తి సహకారములు. 12-11-2000న శ్రీకాకుళం, అమృతవర్షిణి అనే నెలవారీ గానసభలో వారి కచేరీ చి.సతీష్ కాషియో కచేరీ జరిగాయి. శ్రీ తిరుపతి గోపాలకృష్ణ, శ్రీ కె.యోగీష్ సహకారమూ 13-11-2000న పర్లాకిమిడిలో వెంకటేశ్వర ఆధ్యాత్మిక సంస్థలో వీరి కచేరీ జరిగింది. శ్రీ ఆనందరావు శ్రీ బి.కృష్ణారావు, శ్రీ కె.వి.ఎస్.ఎన్.మూర్తి కంజీర సహకారములు 22-10-2000న, మంచిర్యాల సత్యసాయి మందిరంలో వీరి కచేరీ జరిగింది. శ్రీ శ్రీనిరాఘాటం శ్రీరామకృష్ణశాస్త్రి, ఎస్. హనుమంతరావు సహకరించారు.

## గుంటూరులో శాస్త్రీయ సంగీత విభావరి

చి॥ల॥సౌ॥వాణి,చి॥ వెంకట శ్రీధర్‌ల వివాహ సందర్భంగా గుంటూరు శ్రీ కొత్తమాసుప్రసాదరావు కల్యాణ మండపంలో 17-11-2000న సంగీత విద్యార్థినీ విద్యార్థుల సంగీత విభావరి జరిగింది. చి॥వల్లూరి కృష్ణకిశోర్ చేసిన వీణగాన కచేరీ శ్రోతలను ఆనంద పరవశులను చేసింది. ఆర్.వి.యోగీష్ ఫణికుమార్ కాసియో మీద కొన్ని గీతాలను వాయించారు.

చి॥లు పోలేపెద్ది మాధవి, తంగిరాల జ్యోతిర్మయి పాడిన పాటలు బంధువుల నాకట్టుకొన్నాయి. శ్రీ సుందరం, జగన్నాధం సన్నాయి మీద "ఎందరో మహానుభావులు కీర్తనను" వాయించారు. వారికి శ్రీ సత్యనారాయణ డోలు మీద సహకరించారు.

మన భారతీయ సంస్కృతులలో ప్రధాన భాగమైనది వివాహం కనుక, ఈ కార్యక్రమంలో సంస్కృతిలో ప్రధానమైన సంగీత విభావరి నేర్పాటుచేశామని, తమ కుటుంబానికి కర్ణాటక సంగీతం పట్ల గల అభిమానమే ఇందుకు కారణమని వరుని తల్లిదండ్రులు శ్రీమతి ప్రతాప అన్నపూర్ణ, శ్రీపూర్ణానందంగార్లు మన గానకళతో అన్నారు.

-డా॥ పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి

## సద్గురు సంగీత సభ రాజమండ్రి

నిర్వహణలో 12-11-2000న కాకినాడ వాస్తవ్యులు శ్రీమతి ములుకుట్ల లలితా కృష్ణగారి గాత్ర సంగీత కచేరి జరిగినది. శ్రీమతి లలిత రాజమండ్రి వాస్తవ్యులు, ప్రసిద్ధ న్యాయవాదులు శ్రీ వి.ఎల్.ఎన్. వెంట్రామయ్య, కామేశ్వరి గారల కుమార్తె మంచి సంగీత కుటుంబం నుంచి వచ్చిన ఈమె వివాహం 1979లో శ్రీ ఎం.వి.ఎస్.కృష్ణ బి.కాం., ఎఫ్.సి.ఎ. ఛార్టర్ ఎకౌంటెన్ట్ గారితో జరిగినది. ఈమె మామగారు శ్రీములుకుట్ల వెంకటశాస్త్రి, Ex.MLC, మరియు కాకినాడ సరస్వతీ గానసభ కార్యదర్శిగావుండి ఎన్నో మంచి సంగీత కార్యక్రమాలు

ఏర్పాటు చేసిన ప్రసిద్ధులు. శ్రీమతి లలిత తొలుత రాజమండ్రిలో వారి అమ్మమ్మగారు పురాణం లలితాంబగారి వద్దను తల్లి కామేశ్వరి గారి వద్దను సంగీతంలో ప్రాథమిక శిక్షణ పొంది తదుపరి ప్రసిద్ధ సంగీత విద్వాంసులు సంగీత సామ్రాట్ శ్రీ ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మగారి వద్ద సంగీతంలో మెరుగులు దిద్దుకున్నారు. వివాహానంతరం కాకినాడలో శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి గారి శిక్షణలో సంగీతంలో ఆంధ్రా యూనివర్శిటీ నుంచి డిప్లొమా పొంది కచేరీలు చేయుచున్నారు. వీరు బి.ఎస్.సి. ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణులు మరియు బొంబాయిలో 1988లో అమెరికన్ కంప్యూటర్స్‌లో డిప్లొమా చేసిరి.

శ్రీమతి లలిత తమ కచేరీలో ఆరభిరాగం రూపక తాళంలో ఏకదంతం భజే అనే కీర్తనతోనే శ్రోతలను ఆకట్టుకున్నారు. తదుపరి వీరు పాడిన శ్రీహరి వల్లభేమాంపాహి, శ్రీ వెంకటేశంభజేహం కీర్తనలు మంచి రంజకంగా వుండి శ్రోతలను ఆనందపరిచినవి. సహకారాలు శ్రీ ఉపద్రష్ట శ్రీహరి ప్రసాద్ వయోలిన్, శ్రీ చైతన్య రమేష్ మృదంగం గాత్రానికి అనుగుణంగా వుండి శ్రోతలను ఆనందపరచినవి.

## మాజీ మంత్రి యింట వయోలిన్ త్రయం కచేరీ

శ్రీ ముత్తా గోపాలకృష్ణ (మాజీమంత్రి) కాకినాడ కనిష్ట కుమారుడు చి॥ గౌతమ్ వివాహం చి॥సౌ॥ సునీతతో 6-12-2000న వరంగల్లులో జరిగిన సందర్భంగా 8-12-2000న కాకినాడలో ఏర్పాటయిన బ్రహ్మాండమైన రిసెప్షన్‌లో శ్రీ పేరి సుబ్బారావు, శ్రీ పేరి శ్రీరామమూర్తి, శ్రీ పేరి త్యాగరాజుల వయోలిన్ త్రయ కచేరీ అద్భుతంగా జరిగింది. అందరి ప్రశంసలు పొందింది. (తాత, తండ్రి, మనమడు - వీరు మూడు తరాల కళాకారులవటం విశేషం). శ్రీ ఎం.ఎల్.ఎన్. రాజు మృదంగం, శ్రీ పి.వెంకటరమణ ఘటంలో కచేరీ రసవత్తరంగా సాగింది.

అసంఖ్యాకంగా విచ్చేసిన పట్టణ ప్రముఖులు శాస్త్రీయ సంగీత కచేరీ ఏర్పాటుచేసిన శ్రీ ముత్తా గోపాలకృష్ణ గారిని అభినందించారు. ముందుముందు ఈ ఒరవడి అందరికీ ఆదర్శం కావాలి.

వధూవరులకు గానకళ యాజమాన్యం శుభా శీస్సులనంద జేస్తున్నది

- సంపాదకుడు.

## మృదంగ కళాకారుని గృహప్రవేశం

వేణు వాదకులు శ్రీ ఎం.వి.రంగాచార్యులు, శ్రీమతి ప్రమీలాదేవిల కుమారుడు, మృదంగ వాదకుడు శ్రీ శ్రీనివాస్ శ్రీమతి రాఘవలక్ష్మి, చెన్నై నగరంలో గృహప్రవేశం 10-12-2000న చేసుకున్నారు. వారికి మా శుభాకాంక్షలు.

- సంపాదకుడు

## గాత్రజ్ఞుని గృహప్రవేశం

సంగీతజ్ఞులు శ్రీ అవసరాల రాజారావు శ్రీమతి లావణ్యాగారలు 30-11-2000న కాకినాడ లోని వలసపాకలలో గృహప్రవేశం అయ్యారు. వారికి మాశుభాశీస్సులు.

- సంపాదకుడు.

## సంగీత విదుషి గృహప్రవేశం

సంగీతజ్ఞురాలు శ్రీమతి సీత, డా॥ ఎస్.వి.రావు గారలు 6-12-2000న కాకినాడ నాగార్జున రోడ్‌లో గృహప్రవేశ సందర్భంగా విందు ఏర్పాటు చేశారు. వారికి మా శుభాభినందనలు.

- సంపాదకుడు.

## సంగీత సభా కార్యకర్త షష్ఠిపూర్తి మహోత్సవం

ఆంధ్రప్రదేశ్ సంగీత సభల సంఘం, కార్యవర్గ సభ్యులు, త్యాగరాజ నారాయణ దాససేవా సమితి రాజమండ్రి, కార్యదర్శి శ్రీ వాడ్రేపు వెంకటరమణ రావు షష్ఠిపూర్తి 10-12-2000న వారి నూతన గృహంలో రాజమండ్రిలో వైభవంగా జరిగిన సందర్భంగా శ్రీ అయ్యగారి సత్యప్రసాద్ వీణ కచేరీకి శ్రీ జి.స్టీవెన్ రాజు మృదంగంతో అనుసరించారు. అనంతరం జరిగిన శ్రీ మోదుమూడి సుధాకర్ గాత్ర కచేరీకి శ్రీపాలపర్తి నాగేశ్వరరావు వయోలిన్, శ్రీ కె.యోగీష్ మృదంగంలో సహకరించారు. వెంకటరమణరావు గారికీ శుభసందర్భంగా అభినందిస్తూ, చిరకాలం వారు సంగీత సేవలందిచగలిగేలా చూడమని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

- సంపాదకుడు

## సంగీత కోవిదులు పి.వి.ఎస్. శేషయ్యశాస్త్రిగారికి 'సంగీత కళావిద్వన్మణి' బిరుదు ప్రదానం

5-12-2000న వరంగల్ విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్‌గా 4సం॥లు పనిచేసి బదిలీపై విజయనగరం మహారాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రధానాచార్యులుగా వెళుతున్న పి.వి.ఎస్.శేయ్య శాస్త్రి గారికి వరంగల్లు పట్టణంలోనివారి అభిమాన సంఘం, విద్యార్థులు, పుర ప్రముఖులు ఏర్పాటు చేసిన సన్మాన, అభినందన, వీడ్కోలు సభ ఆద్యంతం ప్రేమానురక్త హృదయార్పణలతో ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా స్థానిక పోతన విజ్ఞాన పీఠంలో ఏర్పాటు చేసిన సభ కుమారి బాజారు సౌజన్య ప్రార్థనా గీతంతో ప్రారంభమైంది. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ ఆడిటర్ త్రిపురనేని గోపిచంద్ గారు శాస్త్రిగారితో వారికున్న ప్రగాఢమైన అనుబంధాన్ని వివరిస్తూ వారి స్నేహ, సౌశీల్య, వాత్సల్యపూరిత వ్యక్తిత్వాన్ని కొనియాడారు. వరంగల్లుతో శాస్త్రిగారి అనుబంధం ఎన్నటికీ కొనాగాలని కోరారు.

ఆయన అధరాల నుంచి ఒక పదం వెంటనే వెలువడింది.

మోహన రాగంలో, "మగువ తన కేళికా, మందిరము వెడలెన్, వగకాడ, మాకంచి, వరదా, తెల్లవారెన్"

తిరిగివచ్చి పండితుల ముఖాలు ఓటమిని సూచించడం గమనించి తను ఇచ్చిన సమస్య పూరించి, వాళ్ళని చకితుల్ని చేసాడు.

ఆయనని భక్తునిగా మార్చిన క్షేత్రయ్య భార్య రుక్మిణి భర్తలోనే మువ్వగోపాలుని చూసింది. ఆయన తిరిగి వచ్చేసరికి రుక్మిణి ఇకలేదని తెలుసుకున్నాడు. పద రచనకై ప్రోత్సహించిన మోహనాంగి కూడా లేదు. నా ప్రేమను పూర్తిగా నీవు నీవైపు మళ్ళించేందుకిలా చేశావా స్వామీ అనుకున్నాడు.

ఆయన వదనం చుట్టూ ఓ తేజం అలుముకుంది. అఖండ ఖ్యాతి గడించిన క్షేత్రయ్య పదగానం జరుగుతూండగానే స్వామి సమక్షానయశః కాముడయాడు. జాతి జీవింతినంతకాలం క్షేత్రయ్య పదం సజీవంగా నిలుస్తుంది. - శ్రీమతి కల్లూరి శ్రీదేవి

## సంగీత విద్వత్సభ (రి) కాకినాడ వారి 55వ వార్షికోత్సవాలు - సంక్రాంతి గానసభలు

జనవరి 15నుండి 24 వరకు 10 రోజులు రోజుకు రెండు కార్యక్రమాల వంతున జరుగనున్నవి. ఇందు సర్వశ్రీ టి.ఎన్.శేషగోపాలన్, టి.ఎం.కృష్ణ శ్రీమతులు శ్యామలా వెంకటేశ్వరన్, సంగీత శివకుమార్, గాయత్రీ శంకర్, కుమారీలు రంధిని, రోషిణి (పద్మ శేషాద్రి సోదరీమణులు గాత్ర కచేరీలు, శ్రీ ఎం.చంద్రశేఖరన్ (వయోలిన్ సోలో) శ్రీమతి తారామోహన్ (వీణ) (అందరూ మద్రాస్) శ్రీనివాస కల్యాణం (నృత్యనాటిక) శ్రీయల్లా జ్యోస్యుల రామకృష్ణ నిర్వహణ, శ్రీ డాక్టర్ వి.బి.సాయికృష్ణ యాచేంద్ర (సంగీత గేయధార) మెయిన్ కార్యక్రమాలలో ఏర్పాటుచేసారు.

మొదటి కార్యక్రమాలలో సా॥ 5 నుండి 6-30 వరకు సర్వశ్రీ పి.వి.సుబ్బారావు, డి.వి.సురేష్ రావు, కె.కూర్మనాధ్, కర్నూలు సోదరులు (ఎస్.వి.రమణమూర్తి, పి.బి.పి. శ్రీనివాస్) శ్రీమతులు ఒస్.శైలేశ్వరి, బి.వి.ఎస్..లక్ష్మీ, అరుణ, పద్మ సోదరీమణులు, కుమారి డి. పల్లవి గాత్ర కచేరీలు, శ్రీ కె. అనిల్ కుమార్, కె. సాయి కుమార్ (వయొలిన్ యుగళం) శ్రీమతి ఎస్. భారతి, కధాగానం ఏర్పాటు చేయబడ్డవి.

అంతేగాక శ్రీ కొమండూరి శేషాద్రి (ప్రిన్సిపాల్ ఎస్.వి. మ్యూజిక్ కాలేజి, తిరుపతి) మరియు డాక్టర్ నిర్మలా సుందర రాజన్ చెన్నై గారల సోదాహరణ ప్రసంగాలు, రాష్ట్రస్థాయి సంగీత పోటీలు - సీనియర్సు (వీణ, గాత్రం) (16 - 28 మధ్య వయస్కులకు) ఆటతాళ వర్ణం 2 కాలాలు, రాగం, కృతి, నెరవు, స్వరం పాడాలి. వాయించాలి. సమయం 25 నిమిషాలు, దరఖాస్తు రుసుము లేదు. ఎవరి ఖర్చులు వారు పెట్టుకుని రావలెను. (భోజన వసతులు వారే చూసుకోవాలి) 20-1-2001 ఉదయం 8-30 గంటలకు స్థానిక సూర్యకళా మందిరంలో జరుగును.

వీటితో బాటు 21-1-2001న ఉదయం 9గంటలకు సంగీత క్విజ్ కార్యక్రమం వుండును. స్పాట్ బహుమతులీయబడును. నిర్వహణ - శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, శ్రీ మునుగంటి వెంకట్రావు.

అనేక విశిష్ట కార్యక్రమాలతో ఏర్పాటు చేసిన యీ బృహత్తర కార్యక్రమాన్ని వుదారంగా విరాళాలిచ్చి ప్రోత్సాహ పరచవలసినదిగా కార్యకర్తలు కోరుతున్నారు.

## విశాఖ మ్యూజిక్ అకాడమీ 31వ వార్షికోత్సవ సంగీత సభలు

స్థానిక గురజాడ కళాక్షేత్రంలో విశాఖ మ్యూజిక్ అకాడమీ మరియు వి.యు.డి.ఎ. సంయుక్త ఆధ్వర్యాన వి.మ్యూ.ఎ. 31వ వార్షికోత్సవ సంగీత సభా పరంపర పండిట్ జనార్దన్ మిట్టా సితార్ కచ్చేరీతో 30-11-2000న ప్రారంభమయింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన వి.యు.డి.ఎ., వి.సి శ్రీ కిషోర్ ఐ.ఎ.ఎస్. జ్యోతిప్రజ్వలన చేసి సభా కార్యక్రమం ప్రారంభించారు. సభాధ్యక్షులుగా విశాఖ మ్యూజిక్ అకాడమీ అధ్యక్షులు ఆచార్య రామలింగశాస్త్రి, కార్యదర్శి శ్రీ ఎం.ఎస్. శ్రీనివాస్ ప్రియాతిధులుగా శ్రీ ఎస్.కె. మహంతి ఐ.ఆర్.ఎస్. శ్రీ హెచ్.కె. పాడి (DRM Railways) శ్రీ కిషోర్ ఐ.ఎ.ఎస్.లు కచేరీ ముందు జరిగిన సభా కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యసందేశాల్ని అందజేశారు. సీనియర్ వయోలిన్ విద్వాంసులు కొమండూరి కృష్ణ మాచారి గారిని సన్మానించడం, ఆనాటి మధు సన్నివేశం! డాక్టర్ పేరాల పఠించిన ప్రఖ్యాపన పత్రాన్ని కార్యదర్శి శ్రీ ఎం.ఎస్. శ్రీనివాస్ అందజేయగా, అధ్యక్షులు ఆచార్య రామలింగశాస్త్రి, స్వర్ణ పతకాన్ని శ్రీ కొమండూరి గళసీమ నలంకరించారు. నగరంలోని ప్రముఖ సంగీత విద్వాంసులు, వివిధ సంగీత సభల ప్రతినిధులు, ప్రముఖ వ్యక్తులు శ్రీ కొమండూరిని పుష్పమాలలతో, దుశ్శాలువలతో సత్కరించిన సన్నివేశం ఆర్ద్రంగా సాగింది.

చల్లనిగాలి, ఆరు బయలు కళారంగం, ఆకాశంలో తళుకులీనే తారల మధ్య సితార్ వాదనం! విశాఖ సంగీత రసజ్ఞుల డైరీలో అదో మధుర జ్ఞాపకం! ప్రతి అంశం ముందుగా వివరణ చేస్తూ! కచ్చేరీ చేయడంతో విజ్ఞానం బోనస్ అయింది ఆరోజు - వినోదం తో బాటు రాగ్ పూర్వీ కళ్యాణ్‌తో నాటి సితార్‌వాదన సభ మొదలయింది. కర్ణాటక సంప్రదాయంలోని పూర్వీ కళ్యాణిలో ఇంచుమించుగా కలిసే, రాగం కావడంతో మన యింటి చిన్నారి ఔత్సరాహ సంప్రదాయంలో 'స్వరాభరణ' భూషితమై అలరించిన ఆనందంవెల్లి

సంగీతంలో సర్వశ్రీ బాలమురళీ, నేదునూరి, శంకరన్ నంబూద్రి, కె.శివరామకృష్ణన్, నాగవల్లి నాగరాజ్, సరస్వతి విద్యార్థి, అనూరాధ కృష్ణమూర్తి, శంకరి కృష్ణన్ గాత్రం, ఎస్.కాశిం, శివ (నాదస్వరం) వి.వి. సుబ్రహ్మణం, (వయొలిన్) కొమాండూరి శేషాద్రి (వయోలా) సరస్వతి రాజగోపాల్, వీణ, జి.రాజనారాయణ్ (మురళి) పాలఘాట్ రఘు (మృదంగం) పళని వేణు (డోలు) గలవు.

## శ్రీ సంగమేశ్వర సంగీత సమాఖ్య, పిఠాపురం

ఆధ్వర్యంలో 25-11-2000న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయ కల్యాణ మండపమున శ్రీమతి ఎం. శుభప్రద, కుమారి ఎం.రత్న మంజూష (కాకినాడ)ల వీణా యుగళ కచేరీ రసవత్తరంగా సాగింది. (వీరు శ్రీమతి ఎ.పుష్పారాంమోహనరావుగారి శిష్యురాండ్రు).


ఈ కచేరీకి చి॥ మల్లాది ఫణికుమార్ మృదంగం, చి.అర్. జయదేవమణి ఘటంతో సహకరించి కచేరీ రక్తికి దోహదం గావించారు. వీరు కాకినాడ వాస్తవ్యులు శ్రీ పెద్ధగంధం సత్యనారాయణ శిష్యులు. పిఠాపురంలో సంగీత వాతావరణాన్ని పాదుగొలుపుతున్న. సభా నిర్వాహకులు అభినందనీయులు.

## తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు

22-11-2000 నుండి 1-12-2000 వరకు పెద్ద ఎత్తున జరిగాయి. ధర్మ ప్రచార పరిషత్, టి.టి.డి. తిరుపతివారి నిర్వహణలో ఇవి జరిగాయి. ఉదయం 8గం.ల నుండి రాత్రి 10గం.లవరకు ప్రతిరోజు విష్ణు,లక్ష్మీ సహస్ర నామపారాయణ, ధార్మికోపన్యాసం, సంకీర్తన, అన్నమయ్య విన్నపాలు, ఆధ్యాత్మికోపన్యాసం, పురాణ ప్రవచనం, హరికధ, ప్రత్యేక సంగీతం, ఊంజల్ సేవ, నృత్యం, హరికధ, ఈ విధంగా కార్యక్రమాలు భక్తకోటిని అలరించాయి.

## ఏలూరు సోదరీమణుల సంగీత సౌరభం

వానపల్లి మహతీరమ్య, వానపల్లి కృష్ణ భావన సోదరీమణులు ఏలూరులో కుమారి



ఎ.జయలక్ష్మిగారి వద్ద సంగీత శిక్షణ పొందుతున్నారు. ఇంటరు, 10వ తరగతి చదువుతున్న వీరు కోఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారు శ్రీ వి.సుబ్రహ్మణ్యేశ్వరరావు కుమార్తెలు. 15 సం॥ల కృష్ణభావన 1-5-1996లో మొదటి కచేరీ చేసింది. అన్నమాచార్య సంకీర్తనా పోటీలలో జోనలు స్థాయిలో మచిలీపట్నంలో ప్రధమ బహుమతి పొందినది. డా॥ బాలమురళీకృష్ణ సమక్షంలో గాత్రం, వీణ కచేరీ చేసి ఏలూరులో వారి ఆశీర్వాదం పొందింది. 21-1-97న తిరువయ్యూరులో ఆరాధనోత్సవాలలో గానం చేసింది. ఏలూరులో అనేక సందర్భాలలో జరిగిన పోటీలలో ఉత్తమ బహుమతులు పొందినది. అన్నమాచార్య ప్రాజెక్టు వారి పోటీలలో 11-1-99న 17-1-2000న జిల్లా స్థాయిలో ప్రధమ బహుమతి పొందినది. ఫైన్ ఆర్ట్సు అకాడమి ఏలూరు వారు నిర్వహించిన జూనియర్సు విభాగంలో ప్రధమ బహుమతి అలాగే ఇంకా ఎన్నో పొందినది.

వానపల్లి మహతీ రమ్యకు 18 సంవత్సరాలు. గత పదేళ్ళుగా ఈమె కుమారి ఎ.పార్వతి రామచంద్రన్ గారి వద్ద కూచిపూడి, భరతనాట్యం, అభ్యసిస్తున్నది. గాత్ర శిక్షణ కుమారి ఎ. జయలక్ష్మిగారి వద్ద పొందుతూ సోదరి కృష్ణ భావనతో కలసి గాత్ర కచేరీలు చేస్తున్నది.

తాడేపల్లిగూడెంలో 'సిరిమువ్వ' కళాకేంద్రం నిర్వహించిన రాష్ట్రస్థాయి కూచిపూడి నాట్య పోటీలలో ద్వితీయ బహుమతి పొందింది.

1998లో సిమ్లాలో జరిగిన జూనియర్ రెడ్‌క్రాస్ వారి అఖిల భారతస్థాయి పోటీలలో నృత్యంలో బహుమతి పొందింది. అన్నవరం, గూడెం, భీమవరం, నిడదవోలు, గుంటూరు మున్నగు పట్టణాలలో ప్రదర్శనలిచ్చి మెప్పు పొందినది.

1999లో తిరువయ్యారు ఆరాధనలో పాడినది. 1999 డిసెంబర్‌లో కున్నక్కుడి అర్.వైద్యనాధన్ గారి రాగా రీసెర్చి సెంటర్‌లో సహోదరి గళ-సంగమం కార్యక్రమంలో సోదరి భావనతో కలసి పాడిన కచేరీ సంగీతజ్ఞుల మెప్పును పొందినది.

చిన్నవయసులోనే కార్యక్రమాలలో బహుకృతులు పొందిన యీ "ఏలూరు సోదరీమణులు" భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసారా ఆశీర్వదించుదాం!

'యతీంద్ర'

## క్షేత్రయ్య

(కిందటి సంచిక తరువాయి)

తను ప్రాణప్రదంగా ప్రేమించిన వరదరాజ స్వామి సేవాభాగ్యం అబ్బినందుకు మహదానందం పొందిన క్షేత్రయ్య అక్కడే ధ్యానంలో కూచున్నాడు ఓ మూల.

ఆయనని చూడక తలుపులు మూసి అర్చకులు వెళ్ళిపోయారు. ధ్యాననిష్టలో వున్న క్షేత్రయ్యకి అందెల రవళి వినిపించింది. కళ్ళు విప్పిన క్షేత్రయ్య గర్భగుడి తలుపులు తెరుచుకుని పేరిందేవి స్వామి శయనమందిరానికి వెళ్ళటం దర్శించాడు. ఇరువైపులా ఇరువురు చెలికత్తెలు కైదండలీయగా మెల్లగా పదములిడుతోంది ఆతల్లి. వెంటనే క్షేత్రయ్య ఆ దేవికి సాష్టాంగం పడ్డాడు.

ఆ అపూర్వ సన్నివేశం, అతని హృదయంపై చెరగని ముద్రవేసింది.

విరిసింది అంతటా! రాగ్ జోగ్, రాగ్ బాగేశ్వరిల కలయికయిన రాగ్ జోగేశ్వరి రెండవ అంశం. గంధర్వుల ప్రేమలిపి సితార్ తరంగా లేమో అన్నట్లు సాగింది. రాగ్ జోగేశ్వరి! శ్రీ జనార్ధన్ ఎన్నో చిత్రాలకు సితార్ సహకారం అందించిన మేటి!బాగేశ్వరిలో అటు హిందీలోనూ ఇటు తెలుగులోనూ ప్రతి తరం శ్రోతనూ పట్టి ఊపేసే మధుర గీతాలెన్నో ఎన్నెన్నో (అలిగితివా సఖీ ప్రియా, మంటలు రేపే నెలరాజా) సంప్రదాయ సంగీతంతో ఏమాత్రం పరిచయంలేని శ్రోతైనా సరే నాటి భోగేశ్వరి రాగా నందలహరిలో విచిత్రమైన విరహవేదన అనుభవించి పరవశించారు. రాగ్‌పీలూ, ఆధారంగా రాగమాలిక తరువాయి అంశం! ఇది ఒక 'జావళిరాగం' అవడంతో సునాయాసంగా భావ స్ఫూర్తి కలగడం సహజం. అదలా ఉంచితే, ఇందులో అనేక రాగాలను రాగమాలికగా పొదిగిన తీరు అద్భుతం! అదొక రసరమ్యమైన భావనామాధురి! ప్రతి రాగం తెలిసినట్లే ఉంటుంది. ప్రతి సంగతీ మనల్ని ఎదలోయల్లో ఎక్కడో పలకరించి పులకరింప జేస్తుంది. సింధుభైరవి లోని ఒక రచనతో ముగించారు శ్రీ జనార్ధన్. ఇటువంటి మధుర-సితార ప్రయాణం చేయించిన ఈ కళాకారుడు పండిట్ రవి శంకర్ శిష్యుడు అని వేరే చెప్పనక్కర్లేదు ఆచార్య రామలింగశాస్త్రి గారు (అధ్యక్షులు వి.మూ.అ.) తమ సమీక్షలో "పండిట్ రవిశంకర్ వంటి మహనీయులు '4th Dimension of Swara' ను దర్శించారని - అట్టి మహా గురువు వద్ద నుండి Scientific intricacies of Hindusthani Music ఆకళింపు చేసుకుని శ్రీ మిట్టా జనార్దన్ విశిష్టమైన సితార్ కళాకారుడిగా రాణిస్తున్నారని ప్రశంసించారు. శ్రీ రాజేష్ ధావ్‌లే (హుబ్లీ) మంచి తబలా సహకారం అందించారు. శ్రీ జనార్ధన్ తనవంతు కృతజ్ఞతగా విశ్వకవి రవీంద్రుని Quotation వినిపించారు. I thank Him whom I cannot Grasp, I touch His feet with my song ఎంత అర్ధమైన ఆధ్యాత్మిక భావన! అది!

## 1-12-2000న నిత్య శ్రీమహదేవన్ గాత్ర సంగీత సభ

రెండవ నాటి ఉత్సవం శ్రీమతి నిత్యశ్రీ మహదేవన్ గాత్ర కచేరీ శ్రీముట్నూరి శ్రీనివాస నరసింహ మూర్తి '(వయొలిన్), మృదంగ సహకారం అందించిన వారు సాక్షాత్తు శ్రీమతి నిత్యశ్రీ తండ్రి శ్రీ ఐ.శివకుమార్, శ్రీనేమాని సోమయాజులు, (ఘటం), తండ్రిగారి వైపు నుండి చూస్తే నిత్యశ్రీ 'గాన సరస్వతి' శ్రీమతి డి.కె. పట్టమ్మాళ్ మనుమరాలు! తల్లి వైపు నుండి చూదామా అపూర్వ మృదంగ వాదన చక్రవర్తి శ్రీ పాల్ఘాట్ మణిఅయ్యర్ మనుమరాలు! రెండు అపురూపమైన సంగీత సద్వంశాల కలయిక సిరి ఈ నిత్యశ్రీ! ఆమె పొందిన బిరుదులు, గెలుచుకున్న అవార్డులు అనేకం! భావ స్ఫూర్తి - రాగరక్తితో సాగిన అలాపన ఒక సాంత్వన - ఒక అరామ ప్రశాంతతనిచ్చింది. ఈ శనే-కనకసభ ఈశనే-కోటి సూర్యప్రకాశనే-అనందనటరాజనే (నళినకాంతి) పట్టుగా సాగింది. తరువాత పాడిన ఆనందభైరవి - అది 'ఒక యోగ వైభవం' - "ఆనంద యోగ వైభవం' '- 'నాదా నంద యోగ వైభవం' 'త్యాగరాజ యోగ వైభవం' కృతి విని, 'అలా' విని చాలా కాలమయింది! బిలహరి! అదొక విలక్షణమైన బిలహరి! ఒకరాగం 'ఇలా' పాడారు (అలా' పాడారు అని చెప్పడానికి భాషలోని విశేషణాలు పని చెయ్యవు అని చెప్పడానికి నాటి నిత్యశ్రీ కచ్చేరీ ఒక మంచి ఉదాహరణ! 'దొరకునా' ఇటువంటి బిలహరి అనిపించింది! సంగీత సభను సమీక్షిస్తూ అచార్య రామలింగ శాస్త్రి గారు అన్నమాటలూ చిరస్మరణీయాలు! ఒక ఎం.ఎస్. ఒక డి.కె.పి. ఒక ఎం.ఎల్.వి. వాళ్ళ Quintessence ని ఆకళింపు చేసుకుని Smt Nityshri Carved a Nichie for herself"....."a Subhme splendour" అంటూ వారు చెప్పిన ప్రతి పదం-ప్రతి వాక్యం కరతాళధ్వనుల నందుకుంది. అటువంటి కచ్చేరీ ఆనాటిది! వయోలిన్‌పై శ్రీముట్నూరి శ్రీనివాస నరసింహమూర్తి తనదైన బాణీలో: గాయని ఆవిష్కరించిన ప్రతి అందాన్ని ప్రతిబింబిస్తూ - తన 'మనోధర్మం' అనే అలంకారాన్ని జతచేసి అందించిన మాధుర్యాలు ఎం.ఎస్. అంటే 'మాధుర్య శ్రీనివాస' నర్సిమూర్తి అతడని మరోసారి ఋజువు చేశాయి. శ్రీ శివకుమార్, శ్రీనేమానిలతని అదొక ప్రత్యేకమయిన అందంగా భాసించింది. విశాఖ సంగీత ప్రియులకు నిత్యశ్రీ కచ్చేరీ మరో మరువలేని రసానుభూతి.

## 2వ తేదీ శ్రీమతి గాయత్రి వీణా వాదన సభ

వీరికి మృదంగ సహకారం - శ్రీ ముళ్ళపూడి శ్రీరామమూర్తి ఘటసహకారం శ్రీ జి.వెంకటరావు - ఒక పశ్చాత్తప్త హృదయంలాంటి 'శుభపంతువరాళి'లో ఎన్నాళ్ళూరకే' ఈ అంశంలో స్వరకల్పన సాహిత్య భావానికి తగిన ఒక అంత: పరిశీలనా స్ఫూర్తితో సాగింది! 'ముఖారి' వివరమైన ఆలాపనతో ఏమని నీ మహిమ (శ్రీ సుబ్బరాయశాస్త్రి సాహిత్యం)-నెఱవు స్వరకల్పన అంశాలతో ఒక ప్రధాన అంశంగా వినిపించారు. శ్రీమతి గాయత్రి శంకరా భరణంలో రాగం తానం పల్లవిలో 'స్వరరాగ సుధారస' ఆనాటి హైలైట్ - ముఖ్యంగా తానమాలికగా వినిపించిన పంతువరాళి, కానడ - ఆరభి- మధ్య మావతి బహుచక్కగాఅమరి - వింత శోభనిచ్చాయి. వి.మూ.అ. అధ్యక్షులు ఆచార్య రామలింగ శాస్త్రి "అది ఒక శాంత ప్రశాంత రసానుభూతి- 'Flow of Chaste Melody' ఆ నాదాను భవం వెనుక ఆమె పాండితీ ప్రతిభ ప్రస్ఫుట మవుతోంది"-అంటూ శ్రీమతి గాయత్రి వీణావాదన కౌశలాన్ని సముచితంగా సమీక్షించారు. ఇక మృదంగ సహకారం అందించిన ముళ్ళపూడి శ్రీరామ మూర్తి గారిని గురించి చెప్పిన మాటలు అక్షరసత్యాలు! "మృదంగం పాడుతోందా వెనుక'

' అన్నపుడు శ్రోతలు వేసిన తాళం - ఆనంద కరతాళం! మృదంగ వాదన కొక ప్రత్యేక 'ఘరానా' కీ॥శే శ్రీముళ్ళపూడి లక్ష్మణరావు గారిది! వారి కుమారులయిన శ్రీరామమూర్తిగారి మృదంగ సహకారం నాటి సభకొక ప్రత్యేక శోభను కూర్చింది. "ఉపవాద్యంగా చక్కని లిమిట్స్‌లో శ్రీ జి.వెంకట్రావు ఘటం పై ఒక విశిష్టమైన సహకారం అందించారు.

## టి.వి.గోపాలకృష్ణన్ గాత్ర కచేరీ

నాలుగవరోజు ప్రముఖ గాత్ర సంగీత విద్వాంసులు శ్రీ 'టి.వి.జి.'కి సంగీత కళాసాగర' బిరుదు ప్రదానం అనంతరం శ్రీ టి.వి.జి. గాత్ర సంగీత సభ జరిగాయి. శ్రీ సి.ఎస్. శాస్త్రి (ఛైర్మన్, ఎం.డి., డి.సి.ఐ.) ముఖ్య అతిధిగా విచ్చేశారు. 'వి.మూ.అ.' అధ్యక్షులు ఆచార్య రామలింగశాస్త్రి గారు సభాధ్యక్షత వహించి, శ్రీ టి.వి.జి.ని బంగారు పతకంతో సత్కరించగా, వి.ఎం.ఎ. సెక్రటరీ శ్రీ ఎం.ఎస్. శ్రీనివాస్, తాను రచించిన Citation ను శ్రోతలకు వినిపించి, శ్రీటి.వి.జి.కి సమర్పించారు. నగరంలోని ప్రముఖ సంగీత విద్వాంసులు, వివిధ సంగీత సంస్థల ప్రతినిధులు శ్రీటి.వి.జి.కి పుష్పమాలలు, పుష్పగుచ్ఛాలు, సమర్పించారు. వి.ఎం.ఎ. విశిష్టపురస్కారం "సంగీత కళాసాగర" తనకు లభించడం పట్ల శ్రీ టివిజి ఎంతో ఆర్ద్రంగా స్పందించారు. ఈ గౌరవం తన గురువులదనీ - వారికి ప్రణమిల్లు తున్నానని- వేదికకు - అశేష ప్రేక్షక సందోహానికి వినమ్రంగా వంగి నమస్కరించి, తనదైనశైలిలో చక్కని చిక్కని మాటలతో భావజలంతో తన సంతోషాన్ని వెలిబుచ్చారు. ఆచార్య టివిజి గాత్ర కచ్చేరికి శ్రీ టివిజి కుమార్తె శ్రీమతి దేవి గాత్ర సహకారం- శ్రీ ఎస్. వరదరాజన్ (టివిజి శిష్యుడు - వైలెన్) శ్రీవంకాయల వెంకటరమణ (మృదంగం) తిరుపతి శ్రీ ఎ.సత్యనారాయణ (ఘటం) సహకారాల్ని అందించారు. తమ గురువుగారు శ్రీ బెంబై వైద్యనాథ భాగవతర్‌ను సగౌరవంగా తాను తల్చుకుంటూ శ్రోతల తలపులుకూ తెచ్చి సద్గురు వందనం చేశారు. శ్రీటివిజి కొద్దిపాటి ఆలాపనతో వరాళిలో పాడిన కనకనరు చిరా-స్పష్టమైన ఉచ్చారణతో - పంచరత్న శోభకూర్చింది. అసలే బహుదారి-అందునా ఎంత క్రిందికైనా అవలీలగా వెళ్ళే గాత్రం-బహుదారి ఆలాపన గుండెలోతుల్లోకి చొచ్చుకు వెళ్తోందా అనిపించింది! బ్రోవభారమా! అంటూ అంతలోతుల్లోంచి పిలుపునిస్తేనే పరమాత్మ ప్రత్యక్షమవుతాడు "బ్రోవభారం కాదు నాయనా" అనిపించింది.

ఆ తరువాత అంశం మోహనలో - మోహనరామ - అదిరాగం కాదు అది కీర్తనకాదు - గోపాలకృష్ణుని సమ్మోహ నాస్త్రం. తారస్థాయి - మంద్రం - అనుమంద్రం ఒక లీలగా హేలగా చేసిన ప్రస్తారాలు - ఆయన ప్రతిభకు, పాండితికీ, అద్దంపట్టాయి. ఆనందం వెల్లివిరిసిన ఆమోహన ఆలాపన తరువాయి, 'మోహనరామ ముఖ జిత సోమా' అని "ఎదురుగా రాముణ్ణి చూస్తూ" పాడుతున్నారా అనిపించే - భావమాధుర్యంలా ఉట్టిపడేట్లు గానం చేశారు. తరువాయి 'తని'లో "శబాష్-బలే-బలే బలే రమణమూర్తీ" అంటూ Repeated గా మెచ్చుకుంటూ శ్రీటివిజి తాను తాళం వేస్తూ - ఉండగా-మృదంగ సహకారం అందించిన శ్రీవంకాయల వెంకటరమణ హృదయం చప్పుడు-ప్రేక్షకుల కరతాళ ధ్వనిగా ప్రతిధ్వనించింది! కళాకారుడి ప్రజ్ఞకూ, ప్రతిభకూ అటువంటి గుర్తింపు-అటువంటి మెప్పు అలా ప్రకటించిన ఆ సన్నివేశం అద్భుతం- తని అవగానే-శ్రీటివిజి అన్న మాటలు 'Venkata Ramana Played with me the first time-but he shared my 'komais'-reminded me of then-which I mysrlf played long ago-he is a very sensitive and understanding musician,' ఘట సహకారం ఎ.సత్యనారాయణ గారి గురించి అలాగే so also Satyanarayana on ఘటం- played as if thery were accompanying me long శ్రీ టివిజి స్వయంగా ఒక ప్రముఖ మార్దంగి కాగ్రేసర చక్రవర్తి-అటువంటి వ్యక్తినోట Sincereగా సభా ముఖంగా Spontaniousగా వెలువడిన ఆ వాక్కులు విన్న-ఆ వెంకటరమణ-ఈ శ్రోతలు ఇరువురూ ధన్యులు-నీటి సభలో ప్రేక్షకులుగా ఉన్న వంకాయల నరసింహంగార్కి కలిగిన పుత్రోత్సాహం-జనులాపుత్రుని కనుగొని పొగడగ-కలిగినది! వాయులీన సహకారం అందించిన శ్రీ వరదరాజన్ తన శిష్యుడే అయినా-తన హృదయ స్పందనను వెనువెంటనే-అడాడా-అహ అహ-వరదరాజ అంటూ శ్రీ టి.వి.జి. మెచ్చుకుంటుంటే RAPPORT with the Accompanists కచ్చేరిని ఎలా మృదుమధురోపేతం చేస్తుందో అనుభవంలో అర్థమయింది! తరువాత ధర్మవతిలో ఒక Short Demonstratiohn RTP చక్కగా చిక్కగా వినిపించారు-"నీ ఋణము దీర్ప నాతరమా నీ వె గతియని నమ్మితని" మీ ఋణం తీర్చుకోలేము అంటూ శ్రీ బెంబై- శ్రీ అరైక్కుడి-శ్రీ శెమ్మంగుడి-నితల్చుకొన్న సన్నివేశం-అర్థంగా భాసించింది. టివిజి అంటే తత్వ విద్యా గురు అనిపించింది. వి.మ్యూ.అ. అధ్యక్షులు ఆచార్య రామలింగ శాస్త్రి సమీక్షతో సభ సుసంపన్నమయింది.

డా॥పేరాల బాలమురళీ కృష్ణ.

## మృదంగ శిరోమణి శ్రీ కోలంక అస్తమయం

16-12-2000న ఉదయం వార్తలలో శ్రీ కోలంకవారి పరమపద వార్త సంగీత లోకాన్ని కుదిపివేసింది. వెంటనే కాకినాడ శ్రీరామ సమాజంలో మధ్యాహ్నం 3గంటలకు వారి సంస్మరణ సభ సీనియరు విద్వాంసులు శ్రీ అల్లంరాజు సోమేశ్వరరావు, అధ్యక్షతను జరిగింది. సర్వశ్రీ పెద్దగంధం

సత్యనారాయణ, నందివాడ మల్లికార్జునరావు, కె.వి.రాఘవాచార్యులు, వి.శ్రీరామచంద్రమూర్తి, వి.శ్రీనివాస్, ఆర్.ఎం.జయరావు, వి.ఎస్.ఎన్.మూర్తి మున్నగు వారు పాల్గొన్న యీ సంతాపభలో కోలంక వెంకట్రాజు గారు అప్పట్లో అధికతరంగా శిష్యకోటిని తయారుచేసారని, క్రమ శిక్షణ వారి సొత్తనీ, సమయ పాలనకు విలువనిచ్చేవారని, ఆతరం సీనియరు విద్వాంసులందరికీ మృదంగ సహకారం అందించారనీ వేనోళ్ల కొనియాడారు. శ్రీమునుగంటి శ్రీరామమూర్తి తను ప్రసంగంలో "మా నాయనగారు గాయకసామ్రాట్ మునుగంటి వెంకట్రావు పంతులుగారితో వెంకట్రాజుగారికి వున్న సన్నిహితత్వం యింకా అంతాగాదని- వారికి పరస్పర గౌరవాభిమానా లుండేవని-ఒకానొక వూహించని సంఘటన జరిగినప్పుడు 10,15, రోజులు వెంకట్రాజుగారిని వెంకట్రావు పంతులుగారు అక్కున చేర్చుకున్నారని వివరించారు. ఇంకా పినాకపాణీ గారి మాటలలో "శ్రీ వెంకట్రాజు మితభాషి, వెంకట్రావు పంతులుగార్రి ప్రస్తావన వస్తే మాత్రం "పెద్ద వారిగా వారిని మన్ననచేసి తమ అనుభవాలను చెప్పేవారు" అన్నారు.

లెక్కకు మిన్నగా బహుకృతులు, సన్మానాలు పొందిన శ్రీ వెంకట్రాజు నిరాడంబరంగా జీవితాన్ని కొనసాగించేవారని నివాళులర్పించారు.

ఆయనకున్న సిద్ధాంతాలు ఆయనకుండేవి. వాటిని వారు ఎన్నడూ సడలించుకోలేదు. రాజీపడలేదు. కొన్ని అభిప్రాయాలకు కట్టుబడి వుండేవారాయన! వారి 91వ ఏట సుదీర్ఘ సంగీత సేవ చేసిన అనంతరం తనువు చాలించిన అవిశ్రాంత సంగీత సేవా దురంధురుడీయన! 2 నిముషములు మౌనం పాటించిన అనంతరం సంతాప తీర్మానాన్ని ఆమోదించి వారి కుటుంబ సభ్యులకు దానిని అందజేయుటకు తీర్మానించారు.

## శ్రీమాన్ ఎన్.పి.వి.జగన్నాధా చార్యుల వార్కి స్మృత్యంజలి రాష్ట్రస్థాయి సంగీత పోటీలు

ప్రతీ ఏడు నిర్వహిస్తున్న విధంగానే ఈఏడు 12-11-2000న విజయవాడ శివరామకృష్ణ క్షేత్రంలో ఎన్.సి.వి. సంగీత పరిషత్ శ్రీమాన్ జగన్నాధా చార్యులవారి స్మృత్యంజలిగా రాష్ట్ర స్థాయి సంగీత పోటీలు నిర్వహించింది. కర్ణాటక శాస్త్రీయ సంగీతంలో జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో, లలిత సంగీతం, సీనియర్స్ పురుషులు, స్త్రీల విభాగాలలో రాష్ట్రస్థాయిలకు నగరంలోని వివిధ కళాశాలలకు నగరస్థాయిలో బృందగానాలు పోటీలు నిర్వహించింది. ఉదయం 8గంటలకు చిన్మయ మిషన్ అధ్యక్షురాలు శ్రీమతి డి.ఇందుమతి జ్యోతిని వెలిగించి ఈ పోటీలను ప్రారంభించారు.

సాయంత్రం 5గంటల వరకు ఈ పోటీలు సాగాయి. పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం జరిగే ముందు క్రితం సంవత్సరం సీనియర్స్ విభాగంలో కర్ణాటక శాస్త్రీయ సంగీతంలో ప్రధమబహుమతి విజేత విశాఖకు చెందిన కుమారి డి.పల్లవి గాత్ర సంగీత సభ శ్రోతలను అలరించింది. ఈమెకు శ్రీ ఆర్.దివాకర్ (గుంటూరు) వయొలిన్, శ్రీ ఎస్. కిరణ్‌కుమార్ (ఉయ్యూరు) మృదంగం పై చక్కని వాద్య సహకారం అందించారు. ఈమె కచేరీలో "ద్విజావంతిలో 'చేత శ్రీబాలకృష్ణ", ప్రధాన అంశాలుగా కల్యాణి రాగాలాపన, నెరవులు స్వరకల్పన లతో "అమ్మరావమ్మ" మొదలగు అంశాలు చోటుచేసుకుని శ్రోతలను అలరించాయి. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభకి సంగీత సాహిత్యకళానిధి శ్రీమాన్ ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యులు వారు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిధిగా గాయక సార్వభౌమ సంగీత పరిషత్ అధ్యక్షులు శ్రీ టి.ఎస్. రామచంద్రరావు వక్తలుగా శ్రీ సంగీత సన్మండలి అధ్యక్షులు ప్రముఖ విద్వాంసులు శ్రీ పి.సూర్యారావు, ఆకాశవాణి నిలయ విద్వాంసులు ప్రముఖ విద్వాంసులు శ్రీమల్లాడి సూరిబాబు పాల్గొని శ్రీజగన్నాధాచార్యుల వారి గుణగణాలను, వ్యక్తిత్వాన్ని గురించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ప్రతీ ఏడు ఇరువురు విద్వాంసులను సన్మానించడం పరిషత్ ఆచారం. ఈనాడు పరిషత్‌వారు ప్రముఖ వాయులీన విద్వాంసులు, సంగీత కళాశాల భవన నిర్మాణంకు అవిరళ కృషి చేసి సాధించిన కె.వి.రెడ్డి గారిని సంగీతానికి ఎనలేని కృషి చేస్తున్న గుంటూరుకు చెందిన ప్రముఖ విద్వాంసులు బుర్రా సీతారామశాస్త్రి గారిని సన్మానించింది. సంస్థ పక్షాన శ్రీమాన్ కృష్ణమాచార్యులవారు శ్రీరామచంద్రరావుగారు విద్వాంసులను సన్మానించారు. సన్మానపత్రాలను శ్రీ మోదుమూడి సుధాకర్, శ్రీ డి.వి. శర్మలు చదివి సన్మానితులకు అందజేసారు. నగరంలోని ఎందరో విద్వాంసులు, అభిమానులు, సన్మానితులను ఇరువురిని పూలమాలలతో శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ సి.వి.పి శాస్త్రి నిర్వహించారు. సంస్థ కార్యదర్శి శ్రీ ఎన్.సి.హెచ్.బి. ఆచార్య ముందుగా స్వాగతం పలుకగా, శ్రీ టి.కె.ఎల్. నరసింహాచార్యులు వందన సమర్పణ చేసారు. చి॥ ఎన్.సి. కౌశిక్ చక్కని ప్రార్ధనా గీతాన్ని ఆలపించారు. అనంతరం పోటీలలో విజేతలకు షీల్డు, నగదు బహుమతులు అందజేసారు. ఎందరో అభిమానులు వదాన్యులు ఈ కార్యక్రమానికి తమ సౌజన్యం అందించి కార్యక్రమం వైభవంగా జరగడానికి సహకరించారు. వారందరికి పరిషత్ కృతజ్ఞతలు తెలిపింది.

శాస్త్రీయ సంగీత పోటీలకు శ్రీ ఎన్.సి.టి. ఆచార్య (హైదరాబాద్) శ్రీ

మల్లాది సూరిబాబు, లలిత సంగీతం, బృందగానాలకు శ్రీమతి లక్ష్మీ నరసమ్మ, శ్రీమతి రాజ్యలక్ష్మి సంపత్ కుమార్ (హైదరాబాదు) న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

విజేతల వివరాలు

శాస్త్రీయ సంగీతం : సబ్ జూనియర్స్ : ప్రథమ బహుమతి కె. సింధూరి (కాకినాడ), ద్వితీయ బహుమతి : డి. నళిని, ప్రత్యేక బహుమతి : ఎం. సౌమ్య.

జూనియర్స్ : చి॥ బి.ఎల్.ఎన్.తేజ : ప్రథమ బహుమతి (శ్రీకాకుళం)

చి॥ కస్తూరి కమల (విశాఖ) - ద్వితీయ

చి॥ మానస (గుంటూరు) - ప్రత్యేక బహుమతి

సీనియర్స్ : శ్రీ యు.వి. మోహన వంశీ - ప్రథమ బహుమతి

కుమారి ఆర్. రాగ మయూరి (గుంటూరు) ద్వితీయ బహుమతి

లలిత సంగీతం : పురుషులు విభాగం ప్రథమ బహుమతి : శ్రీ వి. శ్రీకృష్ణ ద్వితీయ బహుమతి శ్రీ సి.వి.యస్. శర్మ.

లలిత సంగీతం :స్త్రీల విభాగం : ప్రథమ బహుమతి : కుమారి బి. సుహాసిని, ద్వితీయ బహుమతి : కుమారి యం. శిల్ప.

బృందగానాలు : ప్రథమ బహుమతి : సిద్ధార్థ మహిళా కళాశాల

ద్వితీయ బహుమతి : శారదా జూనియర్ కళాశాల

ఒక సంగీత విద్వాంసునికి స్మృత్యంజలిగా ప్రతీ ఏడు పోటీలు నిర్వహించడం ఆ కార్యక్రమంలో భాగంగా కొందరు ప్రముఖ విద్వాంసులను సన్మానించడం, మొదటి సంవత్సరం విజేత సంగీత కార్యక్రమాన్ని ఈ ఏడు ఏర్పాటు చేయడం వంటి ప్రత్యేకతలతో ఎంతో కన్నుల పండువగా కార్యక్రమం నిర్వహించడం ముదావహం. దీనికి పరిషత్ వారు సహకరిస్తున్న వదాన్యులు, అభిమానులు అందరూ అభినందనీయులే.

టి.కె.యల్.ఎన్.

## స్వాతి సోమనాథన్ నృత్యం

4-12-2000న విశాఖ మ్యూజిక్ అకాడమీ 31వ వార్షికోత్సవాలు 5వ రోజున కుమారి స్వాతి సోమనాథన్ బృందం నృత్య ప్రదర్శనతో అపురూపమైన ముగింపుకు వచ్చాయి. స్వయంగా స్వాతి సోమనాథన్ దర్శకత్వం వహించిన ఈ నృత్య కార్యక్రమానికి నట్టువంగం రేణుకా ప్రసాద్; గాత్ర సహకారం-నుఃశ్వేత రవీంద్ర నాథ్, శ్రీ గరిమెళ్ళ గోపాలకృష్ణ (సంగీత దర్శకత్వం); మృదంగం-శ్రీ శ్రీధరాచారి; వయొలిన్-అశోక్ గురజాల; ఫ్లూట్-మురళి; మేకప్ శ్రీరమేష్; లైటింగ్-శ్రీసుదర్శన్ కార్యక్రమంలోని పూర్వార్థం-కుమారిస్వాతి సోమనాథ్ కూచిపూడి నృత్యం స్వాతి సోమనాధన్ ప్రతిభ, వ్యుత్పత్తి, సాధన ఉట్టిపడే రీతిన, సముచితమైన హావభావ ప్రదర్శనా చాతురితో ప్రదర్శించిన పుష్పాంజలి, సీతాకళ్యాణ వైభోగమె (త్యాగరాజకృతి) తిల్లాన అంశాలు ఆద్యంతం ప్రేక్షకుల ప్రశంసకు పాత్రములై రంజకంగా సాగాయి. రెండవ భాగంగా ప్రదర్శితమైన అంశం 'రాసగోపాలం' డ్యాన్స్ బ్యాలె సుష్మా మహంతి కృష్ణుడుగా, స్వాతి సోమనాథ రాధగా అపర్ణ నాయుడు సఖిగా, సుహాసిని, రంజని, దీప, సుప్రియలు గోపికలుగా మరియు చిఃసుయోధన్ జయదేవుని పాత్రలు పోషించిన ఈ 'రాసలీల' అంశం గురజాడ కళాక్షేత్రాన్ని 'బృందావనం' చేసి ఒక మధురభక్తి సందేశాన్ని నాట్యరూపాన అందించిన కళారూపంగా చిరకాలం గుర్తుండే రీతిగా ప్రదర్శించబడింది. దశావతార వర్ణన, తరువాత గోపికలతో కృష్ణుడు ఆనందంగా రాసలీల సాగించే తీరును చెలికత్తె రాధకు వర్ణించడం-వృక్షలతామితానాల శోభ, ఆదిత్య పరిమళ శోభితమైన ప్రకృతి, పరవశమైన గోపికల తీరుతెన్నులు వర్ణిస్తూ, రాధను కూడా ఆ ఆనందడోలకు సమాయత్తం చేయడం, గోపికలతో ఆనందంగా ఆటలాడుతున్నా కృష్ణుడు రాధను గమనించకపోవడం-రాధబాధ-హృదయగత వేదనకుపితయై శాధ నిష్క్రమించడం, తరువాయి రాధ కృష్ణుల విరహం, సఖి కృష్ణుని వెంట బెట్టుకుని రాధ వద్దకు తీసుకురావడం, కోపంగా ఉన్న రాధను కృష్ణుడు అనునయించడం చివరకు రాధ మృదుపదాన్ని తనతలపై నుంచుకొని-ప్రేమాతిశయాన్ని తెలియజేయడంతో రాధా కృష్ణుల సమాగమం-ఈఅంశాలను కళాకారులు చక్కగా ప్రదర్శించారు. రాధికా కృష్ణారాధికా, కింధనేన, ధీరసమీరే ఇలా సుపరిచితమైన జయదేవుని అష్టపదులకు నయనానందకరమైన నృత్యం జోడై విశాఖ మ్యూజిక్ అకాడమీ 31వార్షికోత్సవాలకు ఒక ముచ్చటైన ముగింపు నిచ్చింది.

వర్ధిష్ణు కళాకారులను, ప్రతిభావంతులైన యువకళాకారులను ప్రోత్సహిస్తూ వి.మ్యూ.అ. ప్రతి ఏటా నగదు పారితోషికంతో ప్రశంసాపత్రాన్ని ప్రదానం చేస్తుంది. అందులో భాగంగా గత సంవత్సరం వి.ఎం.ఎ. నిర్వహించిన సంగీత కార్యక్రమాలలో సీరీస్ నుండి డాక్టర్ ద్వారం త్యాగరాజు (గాత్రం) శ్రీ ఎస్.ఎల్.గణపతి (వయొలిన్) శ్రీమతి బి.హెచ్.కరుణ, బి.హెచ్.మాధవి (గాత్ర యుగళం) శ్రీ ఎస్.సుబ్రమణ్యం (మృదంగం), ఐ.మౌనిక, అంజనా మోహన్ (నాట్యం) అంశాలలో ప్రశంసాపత్రాల్ని, ఒక్కొక్కరికి రూ.516-నగదు బహుమతిని అందుకున్నారు. 'టాలెంట్ ఆఫ్ ది ఇయర్' గా ఉత్తమ పురస్కారాన్ని కుమారి పంతుల రమ (రూ.1116-00నగదు, ప్రశంసాపత్రం), ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీ నిరఘాటం రామకృష్ణ శాస్త్రిగారి సువర్ణ హస్తాలు మీదుగా అందుకున్నారు. కార్యక్రమ నిర్వహణలో శ్రీ ఎ.ఆర్.రావు, శ్రీశ్రీ పాద వెంకన్న, శ్రీశర్మ

శ్రీబబ్లూ, శ్రీమతి పద్మ, శ్రీమతి భారతి ప్రభృతులు పాల్గొన్నారు.

## కళాభారతి లో కర్ణాటక సంగీత క్విజ్ ప్రోగ్రాం

టి.వి.సీరియల్స్, కరోర్‌పతీ ప్రోగ్రాంలు, మనుష్యుల ఖాళీ సమయాన్ని పూర్తిగా మింగేసే ఈరోజుల్లో - సంగీతం, అందునా కర్ణాటక సంగీతం- అందులో 'క్విజ్‌ప్రోగ్రాం'-వింతగా ఉంది కదూ! స్థానిక కళాభారతి ఎ.సి. ఆడిటోరియంలో 'విశాఖ మ్యూజిక్ అండ్ అకాడమీ, ఆంధ్ర విశ్వవిద్యాలయ సంగీత విభాగం వారి సంయుక్త ఆధ్వర్యాన ఈ వినూత్న ప్రయోగాత్మక కార్యక్రమం ఆద్యంత రసవత్తరంగా సాగింది. 25 నవంబర్ సాయం సమయాన జరిగిన ఈ కార్యక్రమానికి A.U. Rector Prof బి.సత్యంగారు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ముందుగా డాక్టర్ వి.గౌరీ రామమోహన్ (కోఆర్డినేటర్, సంగీత విభాగం-ఎ.యు) కార్యక్రమ ఉద్యేశ్యాన్ని పంథాను వివరించారు.

ఈకార్యక్రమంలో అయిదు టీములు పాల్గొన్నాయి. ప్రతి టీములో నలుగురేసి మెంబర్లు వెఱసి 20మంది యువ సంగీత విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. టీముల పేర్లు కూడా 'సలక్షణం'గా సందర్భోచితంగా పెట్టారు. 'రంజని' 'పావని' 'కళ్యాణి' 'మోహన' 'వసంత' స్కోరర్ మరియు జడ్జి పాత్రలను శ్రీమతి లక్ష్మీప్రభ, శ్రీమతి ఒ.ఎన్.ఎస్. శైలేశ్వరి గార్లు అత్యంత ప్రతిభావంతంగా పోషించారు. అంత్యాక్షరి, సంగీత శాస్త్ర సంబంధిత ప్రశ్నలు, ఆడియో, విజువల్ అని నాల్గు అంశాలు గా విభజించి ఒక్కొక్క అంశంలో మూడేసి రౌండ్స్ చొప్పున నిర్వహించారు. డాక్టర్ గౌరీ రామ్మోహన్ గారు నిర్వహించిన అంత్యాక్షరి మూడు రౌండ్స్, అన్ని టీమ్‌లు పూర్తి గా సమానమైన స్కోర్ సంపాదించి, పోటా పోటీగా పాల్గొన్నాయి.

తరువాతి ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో సంగీత శాస్త్రంలోని ఎన్నో చక్కని నిశితమైన ప్రశ్నలకు చాలా వాటికి సరియైన సమాధానలిచ్చిన టీమ్ మెంబర్ నిజంగా మంచి స్టాండర్డ్ తో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ రౌండ్ శ్రీమతి అనూరాధగారు నిర్వహించారు. ఇక తరువాత అంశం - ఆడియో-ఇందులో వివిధ ప్రసిద్ధ విద్వాంసుల గాత్ర, వాద్యభాగాలు టేపు ద్వారా వినిపించి కనుక్కోమనడం, స్వరస్థానాల అని, కనుక్కోమనడం, కొన్ని గమకాలను అని వీటి పేర్లను గుర్తించమనడం వంటి చక్కని అంశాలతో ఉత్కంఠభరితంగా సాగింది. ఈఅంశాన్ని సమర్ధవంతంగా నిర్వహించారు. శ్రీమతి సరస్వతీ విద్యార్థి ఇందులో మరొక Excellent innovation "చీటీలు తీసుకోవడం"- ప్రతి టీము ఒక పెట్టెలోంచి లాటరీ లాగ ఒక చీటీ తీసుకోవాలి. ఆ చీటీలో ఉన్న రాగం పేరు చూసుకుని, నిర్ణీత సమయంలో వీలైనన్నీ ఎక్కువ కృతులను చెప్పగలగాలి. ప్రతి Correct Answer కీ పది మార్కులు! ఈ ఎవెన్‌టెర్ వసంత 'టీమ్ ఎనిమిది కీర్తనలు చెప్పడంతో అజేయమైన స్కోరు సాధించి కడవరకూ అధిక్యాన్ని నిలబెట్టుమన్నారు. 'విజువల్స్' రౌండ్ కుమారి మండపాక శారదగారు నిర్వహించారు. ఓ.హెచ్.పి. ద్వారా ప్రముఖ సంగీత విద్వాంసుల చిత్రాలను, చిత్ర విచిత్ర సంగీత వాద్యాల బొమ్మలను ప్రదర్శించి Identity చేయమనడం-ఈ రౌండ్‌లోని అంశం అన్ని అంశాలలోనూ అటు స్టేజ్ మీద పాల్గొన్న వారి ఉత్కంఠ ఉత్సాహం ఇటు ఆడియన్సులోనూ వెల్లి విరిసాయి. ప్రేక్షకశ్రోతలు కూడా ఎంతో సంయమనంగా, తమకు తెలిసిన ప్రశ్నల సమాధానాలు బిగ్గరగా అని రసభంగం చేయకుండా-కార్యక్రమ విజయానికి ఇతోధికంగా సాయపడ్డారు. తనుదాకా వచ్చిన ప్రశ్నలకి పోటీలు పడ్డా ఉత్సాహంగా సమాధానాలు చెప్తూ, ఆడియన్స్ పాల్గొన్న తీరు, చూచి తీరవలిసిందే! తొమ్మిదింపావు వరకూ జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి క్షణం ఒక అనుభవైక వేద్యమైన ఆనందహేల! శాస్త్రీయ సంగీతం పాడితే విని ఆనందించడం సహజం.

కానీ, ఇలాంటి క్విజ్ ప్రోగ్రాం ని ఆడియన్స్ చివరి వరకూ ఉండి ఎన్‌జాయ్ చేయడం చూస్తే-ఈ మోడ్రన్ సొసైటీలో స్పీడ్ యుగంలో విశాఖ ప్రజకి శాస్త్రీయ సంగీతం మీద ఇంత అభిమానం, ఆసక్తి; నిగూఢంగా ఉన్నాయా అని ఒకింత ఆశ్చర్యం, ఎంతో ఆనందం కలిగాయి. ఈ కార్యక్రమాన్ని గురించి దాదాపు మూడు నెలలు పై చిలుకు, ఆలోచించి, ప్లాన్ చేసి నగరంలో వివిధ సంగీత శిక్షణల వారితో, గురువరేణ్యులలో సంప్రదించి, విద్యార్థులను కూడ గట్టి ప్రతి అంశం చాలా హృద్యంగా భావించి, చక్కని ప్రశ్నలను రూపొందించి, వివాదాలకు తావులేకుండా ఆద్యంతం ఆసక్తికరంగా కన్‌డక్ట్ చేసిన శ్రీమతి గౌరీ రామ్మోహన్‌గార్కి, శ్రీమతి సరస్వతీ విద్యార్థి, శ్రీమతి అనురాధ, కుమారి మండపాక శారద గార్లను, శ్రీమతి ఓ.ఎన్.ఎస్.శైలేశ్వరీ వెఱసి ఎ.వి.సంగీత విభాగానికి, లక్ష్మీప్రభ గార్లకు-విశాఖ సంగీత రసజ్ఞులు కలకాలం ఋణపడి ఉంటారు.

ఈ క్విజ్‌లో వసంత 'టీమ్‌కు మొదటి బహుమతి, పావని టీమ్‌కు రెండవ బహుమతి వచ్చాయి. శ్రీ సంగీత జనకులం అధిపతి ఐ.వి.ఎల్. శాస్త్రిగారు విజేతలకు బహుమతులు, పాల్గొన్న వారికి మెమోంటోలు అందజేశారు. కార్యక్రమ నిర్వహణలో కార్యదర్శి శ్రీ సుసర్ల గోపాలశాస్త్రి అధ్యక్షులు శ్రీ సి.ఎస్.ఎన్.రాజు ప్రభృతులు పాల్గొని జయప్రదం చేశారు.

డాక్టర్॥ పేరాల బాలమురళీకృష్ణ


**శ్రీ విఘ్నేశ్వరా జ్యోతిషాలయం**

జ్యోతిష్కులు : వక్కలంక రామకృష్ణ

జాతక, వాస్తు, శుభముహూర్తములకు సంప్రదించండి.

అడ్రసు : వక్కలంక రామకృష్ణ, డో.నెం. 59182,
మర్రెవారి వీధి, జగన్నాథపురం, కాకినాడ - 2.
తూ॥గో॥జిల్లా. ఫోన్ : 368179

# "మేళ రాగమాలిక"

(మహావైద్యనాథ శివన్ రచించిన)

అపురూప గ్రంధము వెలువడినది. గ్రంధకర్త శ్రీపాద పినాకపాణి, ఇందు నొటేషనుతో వ్రాయబడిన సాంప్రదాయపు పాఠాంతరము మాత్రమే గాక, పరబ్రహ్మ స్వరూపమైన 'ఓం' కారము నుండి నాదము, తదుపరి పరమశివుని పంచముఖముల నుండి స్వరసప్తకము మొదలు వెంకటమఖి 72మేళకర్త రాగములను నిర్ధారించే పర్యంతము సంగీత శాస్త్ర వివరణ (Theory); 72 మేళకర్త రాగములను, (ముఖ్యముగా వాటిలోని వివాది స్వర మేళములను) లెస్సగా స్వాధీనము చేసుకోవడానికి ఉపకరించే ఆ, యా, రాగస్వరూపముల ప్రదర్శించే సంచారీ స్వరములు కూడా చేర్చబడినవి. ప్రతీ ప్రౌఢ సంగీత పిపాసి సేకరించవలసిన ఉద్గ్రంధమిది. త్వరపడండి.

ప్రకాశకులు గ్రంధకర్తయే. వెల 105 రూపాయలు. త్వరపడండి.

గ్రంధము దొరికే చిరునామా:

**డాక్టరు శ్రీపాద పినాకపాణి**

40/806 F1, శ్రీనివాసనగర్,


కర్నూలు 518004. ఫోను; 26262, ఎస్.టి.డి. 08518




విశాఖ మ్యూజిక్ అకాడమీ వుత్సవాలలో 'రాసగోపాలం' నృత్యనాటికలో స్వాతి సోమనాధ్ వారి శిష్యబృందంతో (నృత్య భారతి, హైదరాబాద్) ఒక సన్నివేశం



రాజమండ్రి సద్గురు సంగీత సభలో గానం చేసిన శ్రీమతి ములుకుట్ల లలితా కృష్ణ, శ్రీ ఉపద్రష్ట శ్రీహరిప్రసాద్ వయొలిన్, శ్రీ కె. చైతన్య రమేష్ మృదంగం.




శ్రీ సంగమేశ్వర సంగీత సమాఖ్య, పిఠాపురంలో వీణా యుగళ కచేరీ చేసిన శ్రీమతి ఎం. శుభప్రద, కుమారి ఎం.రత్నమంజూష. సహకారాలు చి. మల్లాది ఫణికుమార్ మృదంగం, చిరంజీవి రాయవరపు జయదేవమణి ఘటం



గుడిలోవలో ద్వారం వెంకటస్వామి నాయుడిగారి 107వ జయంతి సందర్భంగా కుమారి సుదర్శనం మంగతాయారు, శ్రీ టి.విజయ భాస్కర్ గాత్ర యుగళం. శ్రీ తిరుపతి అంజనీ కిషోర్ వయొలిన్, శ్రీ మండపాక రవి మృదంగం.

## విశాఖ మ్యూజిక్ అకాడమి వారి 31వ వార్షికోత్సవ కార్యక్రమాలు





శ్రీ టి.వి. గోపాలకృష్ణన్ గాత్ర కచేరీ,
శ్రీమతి దేవి (సహకార గానం)



శ్రీమతి ఇ.గాయత్రి వీణావాదనం.
శ్రీ ముళ్ళపూడి శ్రీరామమూర్తి మృదంగం




శ్రీమతి నిత్యశ్రీ మహదేవన్ గానం.
శ్రీ ఐ. శివకుమార్ మృదంగం.




పండిట్ జానార్దన్ మిట్ట సితార్ కచేరీ.
శ్రీ రాజేష్‌ధవ్లీ - తబలా

Edited, Published & Owned by
**MUNUGANTI SRIRAMAMURTY,**
Rangaiahnaidu Street, Kakinada - 533 001
(PHONE : 0884 - 373616)

*Book Printed at*
**SRINIVASA OFFSET PRINTERS**
KAKINADA - 533 001. Ph : 373196, 36825

To


Sri N.RAMANATHAN
New-35; Old 18, 4th Main Road
Raja Annamalaipuram,
CHENNAI-600 028.



విశాఖ మ్యూజిక్ అకాడమీ వుత్సవాలలో 'రాసగోపాలం' నృత్యనాటికలో స్వాతి సోమనాథ్ వారి శిష్యబృందంతో (నృత్య భారతి, హైదరాబాద్) ఒక సన్నివేశం



రాజమండ్రి సద్గురు సంగీత సభలో గానం చేసిన శ్రీమతి ములుకుట్ల లలితా కృష్ణ, శ్రీ ఉపద్రష్ట శ్రీహరిప్రసాద్ వయొలిన్, శ్రీ కె. చైతన్య రమేష్ మృదంగం.



శ్రీ సంగమేశ్వర సంగీత సమాఖ్య, పిఠాపురంలో వీణా యుగళ కచేరీ చేసిన శ్రీమతి ఎం. శుభప్రద, కుమారి ఎం.రత్నమంజూష. సహకారాలు చి. మల్లాది ఫణికుమార్ మృదంగం, చిరంజీవి రాయవరపు జయదేవమణి ఘటం




గుడిలోవలో ద్వారం వెంకటస్వామి నాయుడిగారి 107వ జయంతి సందర్భంగా కుమారి సుదర్శనం మంగతాయారు, శ్రీ టి.విజయ భాస్కర్ గాత్ర యుగళం. శ్రీ తిరుపతి అంజనీ కిషోర్ వయొలిన్, శ్రీ మండపాక రవి మృదంగం.

## విశాఖ మ్యూజిక్ అకాడమి వారి 31వ వార్షికోత్సవ కార్యక్రమాలు




శ్రీ టి.వి. గోపాలకృష్ణన్ గాత్ర కచేరీ,
శ్రీమతి దేవి (సహకార గానం)



శ్రీమతి ఇ.గాయత్రి వీణావాదనం.
శ్రీ ముళ్ళపూడి శ్రీరామమూర్తి మృదంగం



శ్రీమతి నిత్యశ్రీ మహదేవన్ గానం.
శ్రీ ఐ. శివకుమార్ మృదంగం.




పండిట్ జనార్దన్ మిట్ట సితార్ కచేరీ.
శ్రీ రాజేష్‌ధప్లీ - తబలా

Edited, Published & Owned by
**MUNUGANTI SRIRAMAMURTY,**
Rangaiahnaidu Street, Kakinada - 533 001
(PHONE : 0884 - 373616)
*Book Printed at*
**SRINIVASA OFFSET PRINTERS**
KAKINADA - 533 001. Ph : 373196, 368259

To

Sri N.RAMANATHAN
New-35; Old 18, 4th Main Road
Raja Annamalaipuram,
CHENNAI-600 028.

# శ్రీ గానకళ

సంగీత మాసపత్రిక



గౌరవ సంపాదకులు
డా॥ ఆవంత్స సోమసుందర్

సహాయ సంపాదకులు
శ్రీ ధర్మాల వెంకటేశ్వరరావు, ఎం.ఎ.,
శ్రీ మునుగంటి వెంకట్రావు, ఎం.ఏ.,
శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు, బి.ఎస్.సి.,

అసోసియేట్ ఎడిటర్స్
సంగీత సామ్రాట్
శ్రీ ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ
శ్రీ సి.ఎన్.రంగస్వామి
(ఛార్టర్డ్ అకౌంటెంట్, విజయవాడ)



సంపుటి - 40 మార్చి 2001 సంచిక - 10


*ఈ సంచికలో......*


సంగీత సాహిత్య సంబంధము
- శ్రీ ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యులు

త్యాగరాజ సూక్తిసుధ
- డా॥ పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి

మార్దంగి వాగ్గేసరులు కోలంక వెంకట్రాజుగారు
-శ్రీ వంకాయల నరసింహం

ప్రాచీన వాగ్గేయకారుల రచనలు - ఒక పరిశీలన
- వి. రామలక్ష్మి

శ్రీమతి బెంగళూరి నాగరత్నమ్మ
- శ్రీ కె.వి. రాఘవాచార్యులు

సంగీత సభలు కార్యకలాపములు - విహారి


ముఖచిత్రం

విజ్ఞానసమితి, హైదరాబాదు నిర్వహించిన శ్రీ త్యాగరాజ ఆరాధన ఉత్సవాలలో పంచరత్న కీర్తనల గానం చేసిన శ్రీ నేతి శ్రీరామశర్మ శ్రీమతి మాలతీ పద్మనాభరావు, హైదరాబాదు సోదరులు,శ్రీ కొక్కొండ సుబ్రహ్మణ్య శర్మ, శ్రీమతి నీత, శ్రీమతి శేషులత, శ్రీమతి అరుణ కుమారి, కుమారి పద్మ తదితరులు పాల్గొన్న దృశ్యం.


★ గానకళ సంవత్సర చందా రూ. 125/- ★

★ అమెరికాకు ఇంగ్లండుకు ఎయిర్ మెయిల్ 10 డాలర్లు ★



సంపాదక వర్గం :
డాక్టర్ శ్రీపాద పినాకపాణి
శ్రీ కొమాండూరి శేషాద్రి, ఎం.మ్యూజిక్
శ్రీ టి.కె.యల్. నరసింహాచార్యులు
శ్రీ పి.వి.ఎస్.శేషయ్యశాస్త్రి
శ్రీ బుర్రా సీతారామశాస్త్రి
శ్రీ తాతపూడి వెంకట సుబ్బరాయశాస్త్రి
శ్రీ మండా కృష్ణమోహన్
శ్రీ కె.వి.బ్రహ్మానందం
శ్రీ కె. సత్యనారాయణరావు
శ్రీ నేతి శ్రీరామశర్మ
శ్రీ వాసా గోపీనాథరావు
శ్రీ జి.వి. సుబ్బరాయశర్మ

సారథ్య సంఘం :
కళాప్రపూర్ణ డా॥ ఎస్.టి. జ్ఞానానందకవి
డా॥ పేరాల బాలమురళీకృష్ణ
శ్రీ జోస్యుల సూర్యనారాయణ
డా॥ పేరాల బాలమురళీకృష్ణ
శ్రీ ధూళిపాళ శివరామకృష్ణశర్మ భాగవతార్
శ్రీ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం, ఎం.ఏ., (మ్యూజిక్)
శ్రీ ఎం.అచ్యుత రామయ్య
శ్రీ రేగిళ్ళ సుబ్బారావు
శ్రీ ఎన్.వి.రమణ
శ్రీ కె.వి.వి.ఎస్.ఎన్.మూర్తి
శ్రీమతి పిచ్చుక సీతామహలక్ష్మి
డా॥ శ్రీమతి టి. సూర్యకాంతం
శ్రీమతి ఆర్. సూర్యలక్ష్మి, M.A., Phil., (M.A. Music)
శ్రీమతి నూలి వెంకట లక్ష్మీదేవి, యం.ఏ., ట్రిబుల్
కుమారి బి.వి. సుబ్బలక్ష్మి, యం.ఏ., ట్రిబుల్

# సంగీత సాహిత్య సంబంధము

"సంగీత సాహిత్య కలానిధి"
శ్రీ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు

భద్రాచలం ఉపాధ్యాయ విద్యాకళాశాల వారు వారి నెలవారి కార్యక్రమంలో 26-2-2001న పై శీర్షికను గూర్చి నా ప్రసంగం ఏర్పాటు చేశారు. ఆ ప్రసంగసారాంశమును నేనిక్కడ పొందుపరుస్తున్నారు.

"సంగీతమపి సాహిత్యం సరస్వత్యాస్సనద్వయం! ఏక మాపాతమధురం అన్యదాలోచనామృతం"= సంగీతము, సాహిత్యమును సరస్వతీదేవి పాలిండ్లు. మొదటిది చెవికిసోకగానే రుచిగా నుండును. రెండవది ఆలోచించినచో ఆనందము నిచ్చును' అనే ఆభాణకము పండితులలో పరంపరగా వచ్చుచున్నది. దీనినిబట్టి సంగీత సాహిత్యాలకు ఒక పరస్పరసంబంధమున్నట్లు బాహాటమే. దీనిని కొంచెం సమగ్రంగా ఆలోచిద్దాం. సాహిత్యమంటే భాషకు సంబంధించినది. సంగీతమంటే స్వర భేదానికి సంబంధించినది. అనాదిసాహిత్యము వేదము. దీనికి ఉదాత్త, అనుదాత్త, స్వరితములనే మూడు స్వరములతో సంబంధమున్నది. ఈ స్వరాలను క్రమంలో రిషభ, నిషాద, షడ్జములుగా భావింపవచ్చును. దీనిని బట్టి అనాదిసాహిత్యమైన వేదానికి సంగీత సంబంధమున్నదని భావింపవచ్చును. వేదములలో నుత్తమమయిన సామవేదము సంగీతమునకు మూలపదార్థమని శాస్త్రము నిర్దేశించినది కూడ.

తరువాతి సాహిత్యము పురాణేతిహాసములు. ఇతిహాసశ్రేష్ఠము వాల్మీకి రామాయణము. దీనిని "అగాయతాం మార్గవిధానసంపదా"= కుశలవులు రామసభలో మార్గసంగీత పద్ధతిలో పాడిరి" అని వాల్మీకి చెప్పెను. అదీకాక "పాఠ్యేగేయేచ మధురం"= రామాయణము చదివినా పాడినా మధురమే" అని ప్రసిద్ధి గాంచినది. మరియు వేదవ్యాసవిరచిత భాగవతపురాణము నందు "భ్రమరగీతలు" "శ్రుతి గీతలు" అనే రెండు భాగములు లయ ప్రధానమయిన గేయములుగా పాడటానికి అనువుగా కూర్చబడినవి. కనుక దీనికిని సంగీతసంబంధము కలదు. తరువాత సాహిత్యము సంస్కృతకావ్యాలు. వీటిలో మాఘుకావ్యంలో మాఘుడు "రణద్భిరాఘట్టయా నభస్వతః" మొదలుగా నారదుని రాక, వాని వీణ, దానిస్వరములను గ్రహించి సంగీత ప్రసక్తిని తెచ్చెను. కాళిదాసు మేఘసందేశంలో "మద్గోత్రాకం విరచిత పదం గేయముద్గాతు కామా'= యక్షుని భార్య భర్తపేరుతో పాటరచించి పాడగోరినది" అని కథలో సంగీత ప్రసక్తిని దెచ్చినాడు. ఇక భోజరాజు తన చంపూరామాయణ ప్రారంభంలో "హృద్యాహి వాద్యకలయా కలితేవ గీతిః"= గద్యపద్యముల (వచనములు శ్లోకములు) కలయిక కలిగిన తనకావ్యము సంగీత వాద్యముల కలయిక కలిగిన పాటవలె ఇంపుగా నుండును" అని తన కావ్యమును మొత్తమును సంగీతముతో పోల్చినాడు. ఈ విధంగా సంస్కృత కవులు అత్యవసరము కాకున్నను తమ కావ్యముల యందు సంగీత ప్రసక్తిని తెచ్చిరి.

ఇక తెలుగు కావ్యములలో పెద్దనాదులు తమ కావ్యములలో సంగీత ప్రసక్తిని వదలక చేసినారు. వీరిలో వసు చరిత్రకారుడు రామరాజభూషణుడు "సంగీత కళారహస్యనిధి" ఇతడు తన వసు చరిత్రకారుడు రామరాజభూషణుడు "సంగీత కళారహస్యనిధి" ఇతడు తన వసు చరిత్రమునందు "అరిగా పంచమ మేవగించి" మొదలయిన పద్యాలలో సంగీత విద్యాప్రౌఢిమతో కూడిన వర్ణనములు చేసినాడు. "నాటకాంతంతు సాహిత్యం"= సాహిత్య రచనములో తుదిమెట్టు నాటకము" అది పండితులు తేల్చిన విషయము. ఈ నాటకములు తక్కిన కావ్యముల వలె కాక రంగస్థల ప్రదర్శన యోగ్యములయి పాత్రధారులగు నటులచే తప్పనిసరిగా రాగసంయోజనము చేసి పాడబడుట జగద్విదితమే. ఈ విధముగా సాహిత్యము అంగి (ప్రధానము) అయి సంగీతము అంగమయి రెండిటి అవినాభావసంబంధము తెలియుచున్నది

ఇక సంగీతము ప్రధానమయి సాహిత్యము దానికి అంగమయిన విషయమాలోచిద్దాం. సామవేదమునుంచి సంగీత ముత్పన్న మయినది శాస్త్రసిద్ధము. మొదట సామవేదమునుండి షడ్జాది స[illegible]స్వరా లేర్పడ్డాయి. క్రమంలో స్థానభేదాల చేత 12 స్వరాలు, [illegible]తరాంతర భేదాల చేత 22 శ్రుతులు, పైన చెప్పిన స్వర సందర్భముల (కూర్పులు) చేత షడ్జాది జాతులు, జాతుల సంయోజనము చేత రాగాలు ఏర్పడి సంగీత శాస్త్రము, అభ్యాసప్రణాళిక సుసంపన్నం అయినది.

ఇంత వరకు ఇది గాంధర్వము. తరువాత గానము అనే భేదమేర్పడినది. గాక మనగా వాగ్గేయకారుడు (తనదైన స్వరమెట్టుతో పాటలు రచించువాడు) చేసిన దేశభాషా పదములు (పాటలు) గానమయినవి. ఇది శాస్త్రము చేసిన నిర్దేశము. సంగీతమువలన ధర్మార్థకామమోక్షములనే నాలుగు పురుషార్థములు సిద్ధించునని, ధర్మము, దేవతాస్తుతి వలన సిద్ధించునని సంగీత శాస్త్రము నిర్దేశించినది. ఈదేవతాస్తుతికి గానము అవసరమయినది. ఇదే నవ విధభక్తులలోని "కీర్తన భక్తి"గా పరిణమించి మోక్షహేతువైనది. వాగ్గేయకారుడు గానరచనమునకు భాషారూపమయిన సాహిత్యము నాశ్రయించినాడు. ఫలితము రాగతాళ బద్ధమయిన పాట అయినది. భగవత్ స్తుతి పరమయిన పాట అయినది. అవిముక్తకములుగా (ఏపాట కాపాట విడివిడిగా) నుండి భగవత్ స్తుతి పరముగా నుండి మోక్షప్రదములయినవి. మోక్షప్రదములయిన వాటిని "మద్రకప్రబంధములు" అని సంగీత శాస్త్రము నిర్దేశించినది.

నిర్వచనము తెలియుటలేదు. వీటికి ఉదాహరణము అన్నమాచార్య పురందరదాస, త్యాగరాజాదుల కీర్తనములు,. ఒక కథా వస్తువును తీసుకొని పద్యగద్య గేయములతో ప్రబంధమును రచిస్తే అదియక్షగాన మనబడినది. వాటికి ఉదాహరణములు జయదేవకవి "గీతగోవిందము, నారాయణ తీర్థుల "కృష్ణలీలా తరంగిణి" సంస్కృతరచనములు. త్యాగరాజస్వామి "ప్రహ్లాదభక్తి విజయము", "నౌకాచరితము" తెలుగువి. పైన నుదాహరించిన అన్నిరచనములు సంగీత ప్రధానములుగా తోచుచున్నవి. కనుకనే వాటికి రాగతాళముల నిర్దేశమున్నది. సంగీత త్రిమూర్తుల రచనములు సంగీత ప్రధానములని చెప్పవచ్చును. ఆగేయాల సంగీతము ఆ వాగ్గేయకారుడు నిర్దేశించిన దానినే పాడవలసిన నియమమున్నది. సంగీత త్రిమూర్తులు తమ సంగీతమునకు సాహిత్యమును స్వీకరించినట్లు భావింపవచ్చును. తప్పలేదు. అందుచేతనే త్యాగయ్యగారు "స్వరరాగ సుధారసయుత భక్తి" "సంగీతజ్ఞానము భక్తివినా" "రాగసుధారసపానము జేసి" వంటి వాటిలో సంగీతమును ప్రధానముగా చెప్పినారు. అందుచేతనే వారి రచనములు రాగస్వరూప ముద్రలుగా సంగీత విద్వాంసులు ఉదాహరించెదరు. ఈ విధంగా ప్రస్తుతకాలంలో (చరిత్ర కందిన చివరి కాలంలో) సంగీతము సాహిత్యము స్వీకరించి సంగీత శాస్త్రజ్ఞులు నిర్దేశించిన గానశాఖ నాశ్రయించినది. ఈవిధమయిన సమగ్రచరిత్రలో త్యాగయ్యగారి కృతులు సంగీత సాహిత్య ఉభయసారభంతో విరాజిల్లుచున్నవి. దీనిని పురస్కరించుకొని "సంగీతమపి సాహిత్యం" అని నేను ఈ వ్యాసము యొక్క ప్రారంభంలో ఎత్తుకొనిన శ్లోకార్థమును ఇటునుంచి అటునడిపి వ్యాసమును ముగింతును.

శ్లో॥ ఆపాత మాధుర్యగుణం స్వరాణాం
ఆలోచనా స్వాద్యగుణం పదానాం
ఉద్వీక్ష్య వాణీపరమం ప్రహృష్టా
వక్షస్థలే తద్రచితాని ధత్తే॥ (స్వకీయము)

తా॥ త్యాగరాజకృతుల యందున్న ఆపాత మాధుర్యమనే సంగీత గుణమును, ఆలోచనామృతత్వమనే సాహిత్యగుణమును చూచి సరస్వతి మిక్కిలి సంతోషించినదై ఆకృతులను తన వక్షస్థలమందు ధరించుచున్నది. ఇతిశం.

నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు.
విజయవాడ-2

## త్యాగరాజ సూక్తిసుధ

డా॥పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి
M.A., M.Phil., Ph.D.
నరసరావుపేట.

త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు-ఈ ముగ్గురూ కర్ణాటక సంగీత త్రిమూర్తులు. వీరిలో త్యాగరాజు ప్రశస్తి చాల గొప్పది. త్యాగరాజు కేవలం వాగ్గేయకారుడు మాత్రమే కాదు. ఆయన సంగీత యోగి, మహాభక్తుడు. తాత్త్వికుడు, విశేషించి నీతి మార్గ ప్రబోధకుడు. ఆయనగారి కీర్తనలు సూక్తిసుధా సంభరితాలు. త్యాగరాజు రచించిన కొన్ని కీర్తనలలో ఈ సూక్తి శకలాలు అక్కడక్కడా తగులుతుంటై. మఱి కొన్ని కీర్తనలైతే మొత్తమూ సూక్తి మయాలే! వాటిలో కొన్నింటిని ప్రస్తావించుకొందాం!

త్యాగరాజు ఆరభి రాగంలో సాధించెనే ఓ మనసా! అనే కీర్తనను వ్రాశాడు. ఇది ఆయన గారి ఘనరాగ పంచరత్న కీర్తనలలో మూడవది. ఇందులో త్యాగయ్య సద్భక్తుల నడత లిట్లనెనే అంటూ మూడు విషయాలను తెలిపాడు.

అలుగవద్దనెనే అనేది మొదటిది. 'క్రోధోహిశత్రుః ప్రథమో నరాణాం' . మనిషికి మొట్టమొదటి శత్రువు కోపం. కాపురుష గుణాలను తెలుపుతూ విదురుడు కోపాన్నే మొదటి దానిగా చెప్పాడు.

కోపం రెండు విధాలుగా ఉంటుంది. మనకు కోపం రావటం ఒకటి. మనం ఇతరులకు కోపాన్ని తెప్పించటం మఱొకటి. విశ్వామిత్రుడు, దుర్వాసుడు లాంటి మహాతపోధనులే కోపానికి లోబడి తమ తప శ్శక్తిని కోల్పోయారు. పరీక్షిన్మహారాజు చచ్చిపోయిన పామును శమీకుడి మెడలో వేసి శృంగికి కోపాన్ని తెప్పించాడు. అతని చేత శపించబడి తక్షకుడి కాటువల్ల మరణించాడు.

విముఖులతో చేరబోకు మనెనే అనేది రెండవది. 'దుస్సంగ స్సర్వ థైవ త్యాజ్యః' అని నారద భక్తి సూత్రం. సత్సాంగత్యం వలన జీవన్ముక్తి వంటి శుభాలు సమకూరినట్లుగానే దుర్జనసాంగత్యం వలన అనేక అశుభాలు కలుగుతై. అందుకే త్యాగరాజు-

సారెకు దుర్విషయ సాగర మనుభవించు
వారి చెలిమి చేయనేర(ను)

అన్నాడు.

దుర్మార్గులతో సహవాసం చేయటం వలన మనలో బీజప్రాయంగా ఉన్న దుర్గుణాలు మహావృక్షాలైతై. గుణనిధి, నిగమశర్మ, సుకుమారుడు లాంటి వాళ్లు స్వతహాగా దుర్మార్గులు. దుస్సాంగత్యం వల్ల వారి దౌష్ట్యం అపరిమితంగా పెరిగిపోయి పతనమైనారు. దుర్జన మైత్రి వలన మఱొక నష్టమున్నది. సజ్జనులు మన వద్దకు రారు. రావటానికి జంకుతారు. దానివల్ల మనం ఎంతో నష్టపోవలసి వస్తుంది.

మూర్ఖుడు, మృదంగం-బోనంపెట్టి నంతవఱకే పనిచేయటం! ఎదుటి వాడికి డబ్బిచ్చి, దస్కమిచ్చి, అదిపెట్టి, ఇదిపెట్టి ఎంతకాలమని వాళ్ల స్నేహాన్ని నిలుపుకోగలం?? కుదరని పని!

వెతగలిగితే తాళుకొమ్మనెనే అనేది మూడవది. కష్టాలనేవి మనుషులకు కాక మాకులకు వస్తాయా? కనుక మనం కష్టసహిష్ణుతను అలవఱచు కోవాలి. కష్టసుఖాల రాకపోకలు చక్రభ్రమణం లాంటివి. కష్టాలే ఎల్లకాలమూ కాపురం చేయవు. కష్టాల మండుటెండలు వెళ్లిపోగానే సుఖాల చిఱుజల్లులు కురుస్తాయి. ఆనందాల పిల్లగాలులు వీస్తే మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగిస్తై

త్యాగరాజు తన అన్న జపేశుడి వలన, ఇరుగు పొరుగు వారి వలన

ఎన్నో బాధలు పడ్డాడు. అవమానాల ననుభవించాడు.

కాయజ జనక! నా ప్రాయము లెల్లను
మాయా పూరితులైన దాయాదుల చేత
సాయ పర్యంతము కాయక్లేశము చెందనాయె

అని రాముడికి విన్నవించుకొన్నాడు.

సరివారలలో చౌకజేసి, ఉ
దర పోషకులను పొరుగున జేసి
హరిదాస రహిత పురమున వేసి
దరి జూప

కున్నావు. అని దీనంగా గానం చేశాడు.

తల్లి దండ్రి భక్తి నొసగి రక్షించిరి.
తక్కిన వారలెంతో హింసించిరి

అంటూ రాముడికి విన్నవించుకొన్నాడు.

కనుక మనం చీటికి మాటికి కోపపడగూడదు. ఇతరులకు కోపాన్ని తెప్పించగూడదు. 'దుర్జనం దూరవర్జయేత్' అన్నట్లుగా దుష్టులతో స్నేహం చేయగూడదు. కష్టాలు వచ్చినప్పుడు సహనంతో మెలగాలి. దీని వల్ల మన జీవితాలు సుఖమయాలూ. ఆనంద సంభరితాలూ అవుతాయి.

* * * * *

మీగడ లాంటి మృదువైన, మధురమైన రాగం బేగడ. త్యాగరాజు ఈ రాగంలో భక్తుని చారిత్రము వినవే ఓ మనసా! అనే కీర్తన వ్రాశాడు. నిజమైన భక్తుడు జపతపములు తాజేసితి ననరాదు. మనలో గొప్పతన మంటూ ఏదైనా ఉన్నట్లయితే ఇతరులు దాన్ని గుర్తించి మనల్ని ప్రశంసించాలి. గానీ నేను ఆ జపం చేశాను, ఈ జపం చేశాను అని స్వోత్కర్షగా చెప్పకోగూడదు. చేసిన పుణ్యం పోతుంది.

అదే కాకుండా కపటాత్ముడు మనమై పల్కరాదు. కపటగుణం కలవాడిని, కల్లలాడే వాడిని - ఇతరుల సంగతినట్లా ఉంచండి- ఇంట్లో వాళ్లు కూడా నమ్మరు. వాడికి సమాజంలో గౌరవం లభించదు. అందరూహీనంగా చూస్తారు.

'సమానానా ముత్తమ శ్లోకోస్తు'-నీ సాటివారిలో నీవు ఉత్తముడుగా ఉండెదవు గాక! - అంటూ వేద విప్రులు మనల్ని ఆశీర్వదిస్తారు. దానితో మనం తృప్తిపడాలి. అంతేగాని 'ఈ ప్రపంచంలో నన్మమించిన వాడు ఇంకొకడుండనే ఉండగూడ'దని భావించగూడదు. అసలు ఏ రంగంలో నైనా మనం ఒక్కళ్లమే అద్వితీయులమెట్లా అవుతాం? తాడిని తన్నే వాడొకడుంటే వాడి తలను తన్నేవాడుంటాడు గదా! అందుకనే త్యాగరాజు-

ఉపమ తనకు లేక యుండవలెనని
ఊరూరా తిరుగగరాదు

అని హితబోధ చేశాడు.

చపల చిత్తుడై ఆలు సుతులపై
సారెకు భ్రమ కారాదు

అన్నాడు త్యాగయ్య.

ఆలు బిడ్డలను నమ్మెదరు వారి
కాశించి పరుల కొంపలు ముంచెదరు

అని కూడా అన్నాడు. భార్యా బిడ్డలు, తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్క చెల్లెళ్లు- వీరందరిపై మమకారం ఉండవలసిందే! లేకపోతే సంసారం జరగదు. కానీ వారే సర్వస్వం అనుకొని మిగిలినవారిని, మిగిలిన విషయాలను నిర్లక్ష్యం చేయగూడదు. దారసుతులకై ధనమునకై పాటుబడే కలినరులకు నీ మహిమలను తెలిపి ఏమి ప్రయోజనం? అని నిర్లిప్తంగా ప్రశ్నించాడు త్యాగయ్య.

ధన తరుణుల కాశించున దెల్ల
వెనుక తనువుల కలసేనే!

అని తీర్మానించాడు. పదవి అంటే ధన దార సుతాగార సంపదలు కాదు. నీ సద్భక్తి కలుగుటే పదవి అన్నాడు త్యాగయ్య.

భవ విభవము నిజమని యెంచగ రాదు అని త్యాగరాజవాణి. సిరిసంపదలు, దాస దాసీ జనాలు, అధికారాలు, హోదాలు-ఇవన్నీ శాశ్వతమైనవి కావు. దైవానుగ్రహం వలన, మన పురాకృత సుకృతంవలన ఇవన్నీ మనకు లభించినై. సంతోషమే! కానీ ఇవే సత్యం, ఇవే నిత్యం అనే భ్రమలో పడగూడదు. ఏదైనా కారణం వలన అవన్నీ పోతే తీరని దుఃఖం కలుగుతుంది.

శివ మాధవ భేదము చేయగరాదు అని త్యాగరాజు ఖండితంగా చెప్పాడు. 'యథా శివమయో విష్ణు రేవం మయ శ్శివః' అనే దాని భావమిదే! ఈ సత్యాన్ని తెలుసుకోలేని వారి వల్లనే మతకలహాలు జరిగినై. అది కూడదని త్యాగరాజు హితవు చెప్పాడు.

మత భేదమను సెగ నార్పక స
మ్మత వాక్కులు పల్కుట సుఖమా?

అని ప్రశ్నించాడాయన.

కోటి విద్యలూ కూటికొఱకే! కానీ దాని కోసం అన్యాయంగా, అక్రమంగా ప్రవర్తించగూడదు. నేను అంత గొప్పవాడిని ఇంత గొప్పవాడిని అని మనకు మనమే డప్పుకొట్టుకొంటే ఎబ్బెట్టుగా ఉంటుంది. లోకులు నమ్మరు. అపహాస్యం చేస్తారు. వెనక నవ్వుతారు. అందుకనే త్యాగయ్య-

భువన మందు తానే యోగ్యుడని
బొంకి పొట్ట సాకగ రాదు

అన్నాడు.

సత్వరజస్తమోగుణాలు మూడు. సత్వగుణం ఉత్తమం. రజోగుణం మధ్యమం. తమోగుణం అధమం. త్యాగరాజు రాజస తామస గుణములు కారాదు. అన్నాడు. మనం ఉత్తములుగా ఉండాలనే ఆయన భావన. అదే ఆయన ఉపదేశం.

రాజశిఖామణియైన-చంద్రరేఖను జటాజూటంమీద కలిగిన-శివుని సఖుడు శ్రీరామచంద్రుడు. అతడు భక్తి సులభుడు, భక్త సులభుడు. కనుక ఏక్షణంలో నైనా అతని పాదసేవను విస్మరించవద్దు అన్నాడు త్యాగయ్య.

ఆ విధంగా భక్తిమార్గంలో నడచి నట్లయితే సంసార సాగర తరణం

కడుపుకు పట్టినంత. పిడికెడు మెతుకులు.

తే॥ రేపటికి మేత ఎట్లని చూపులేని
దగుటచే ఆట పాటల నలరు పులుగు;
ముందు వచ్చు మూడు తరాల మంది బ్రతుకు
లరయు గాన సదా వ్యధ నందు నరుడు.

అన్నారు తెలుగు లెంక తుమ్మల. పక్షుల్ని చూడండి! వాటికి రేపటిని గుఱించిన ఆలోచనే లేదు. ఆకలైనప్పుడు దొరికిన చోట దొరికిన ఆహారాన్ని తీసుకొంటున్నై. ఆటపాటలతో కాలక్షేపం చేస్తున్నై. హాయిగా గాలిలో ఎగిరిపోతున్నై. మనిషికి ఆ అదృష్టమేది? లేదు. తన కోసం, తనకుంటుంబం కోసమే సంపాదన ఐతే మనిషి ఇంత కష్టపడవలసిన పనీలేదు. ఇన్ని అక్రమాలు చేయవలసిన అవసరమూ లేదు. విపరీతమైన కక్కుర్తితో కోట్లు కోట్లు సంపాదించాలనుకొంటున్నాడు. ఈ సంపాదన, ఈ ఆశ ఈ అత్యాశ మందు లేని వ్యాధిలాగా అతడిని బాధిస్తున్నది. అందుకే మనశ్శాంతి లేకుండా పోయింది. జీవితం నరకమై పోయింది. దుర్భరంగా మాఱింది.

దుకాణాలలో సంగతినట్లా ఉంచండి. మన ఇంట్లోనే రకరకాల వస్త్రాలు పెట్టెల నిండా బీరువాల నిండా ఉన్నై. అన్నీ ఒకరోజు కట్టగలమా? లేదు. రోజు కొకటి. తడవకొకటి. అందుకే త్యాగరాజు కోకలు వెయ్యున్న కట్టుకొనుటకొకటి గాని ఓ మనసా! అన్నాడు.

ఒక రాజున్నాడు.. సప్తద్వీప వసుంధరాధిపతి. ఒక ధనవంతుడున్నాడు. పెద్ద అగ్రహారికుడు. ఇటువంటి కామందు లందరు 'ఈ భూమి అంతా మాదే!' అంటారు. ఆ మాట విని భూదేవి నవ్వుతుంది. అన్నాడు వేమన. ఎవరు ఎన్ని రాజ్యాలకు, ఎన్ని గ్రామాలకు అధిపతులైనప్పటికీ పడుకోవటానికి కావలసిన నేల ఎంత? మూడు మూరలు. ఊరేలిన తాబండుట మూడు మూర తావుగాని అన్నాడు త్యాగయ్య.

ఒక రోజు ఉదయం ఒక యాచకుడు-అత్యాశాపరుడు-ఒక రాజుగారి వద్దకు వచ్చాడు. 'కొంత భూమిని తనకు దానమీయవలసింది'గా యాచించాడు. రాజుకితని సంగతి ఎవరి ద్వారానో తెలిసింది. ఆయన వాడిని తన రాజధానికి చివర ఉన్నమైదానానికి తీసుకొని వెళ్లాడు. 'ఒరే! ఇక్కడి నుండి పరిగెత్తటం ప్రారంభించు. సాయంత్రానికి తిరిగి ఇక్కడికే రా! ఈలోపల నీవెంత మేర పరిగెత్తుతావో ఆ భూమి అంతానీదే!' అన్నాడు. యాచకుడికి ఆశ పుట్టింది. పరిగెత్తటం ప్రారంభించాడు. ఎంత దూరం వెళ్లినా ఇంకా ఇంకా వెళ్లాలనే ఆశ పరిగెత్తాడు, పరిగెత్తాడు. అలసట వచ్చింది. గస పుట్టింది. ఆయాసం ఎక్కువైంది. క్రిందబడి మరణించాడు. రాజోద్యోగులతడిని శ్మశానానికి తీసుకొనివెళ్లారు. ఆఱడుగుల గొయ్యిని తీయించారు. అందులో అతడిని పూడ్చిపెట్టారు. కనుక మనిషికి నిజంగా కావలసిన నేల ఎంత? ఆఱడుగులే!

మన ఇంట్లోనే ఏదో పండగ, ఉత్సవం జరుగుతున్నది. రకరకాల పిండి వంటలు లెక్కకకు మిక్కిలిగా గంగాళాల నిండా చేయించాం. ఎన్ని చేయించినా మనం తిన గలిగిన వెన్ని? ఒకటి, రెండే! నూఱు భక్షణము లబ్బినా యెంతో నోటి కంతగాని అన్నాడు. త్యాగయ్య. ఒకనది. రెండు ఒడ్లకూ తనాయించి స్వచ్ఛమైన కమ్మని నీళ్లు ప్రవహిస్తున్నై. అన్నీ మన సొంతమా? మన ఇంటికి వస్తాయా? రావు. దాని వద్ద కెంత పాత్రను తీసుకొని వెళితే అంత వఱకే దక్కుదల. ఏఱు నిండుగ పాఱినా పాత్రకు తగు నీరు వచ్చుగాని అన్నాడు త్యాగయ్య.

మొదట్లో అనుకొన్నాం గదా! భగవదనుగ్రహం-త్యాగరాజు సన్నుతుడైన శ్రీరామచంద్రుని అనుగ్రహం అపరిమితమైనది. ఐతే మన కెంత వఱకు ప్రాప్తమో అంత వఱకు మాత్రమే లభిస్తుంది. ఈ సత్యాన్ని తెలుసుకొని మన మందరమూ అతని అనుగ్రహాన్ని అత్యధికంగా పొందటానికి తగిన యోగ్యతను సంపాదించుకోవాలి. త్యాగరాజు సూచించిన సన్మార్గంలో సాగిపోవటమే అందుకు మార్గం!!

(ఆకాశవాణి విజయవాడ కేంద్రం వారి సౌజన్యంతో)

# 'మార్దంగి కాగ్రేసరులు'

## కోలంక వెంకటరాజు గారు

-శ్రీ వంకాయల నరసింహం
ప్రిన్సిపాల్-భారతీకళావిహార, గుడిలోవ.

వీరు తూర్పుగోదావరి జిల్లాలోని ఏలేశ్వరంలో 1910లో సంగీతజ్ఞుల కుంటుంబంలో జన్మించారు. వీరి తండ్రి శ్రీపెదరామస్వామి, తాతగారు శ్రీ వెంకయ్యగారు కూడా ప్రసిద్ధిపొందిన మృదంగ విద్వాంసులు. దీని వల్ల వెంకటరాజుగారికి మృదంగ వాద్యంలో చిన్నతనం నుండి ఆసక్తి, అంకితభావం ఏర్పడినవి. వీరికి మృదంగంలో ప్రాథమిక శిక్షణ ఇచ్చిన వారు పినతండ్రి శ్రీ చినరామస్వామి తరువాత వీరు శ్రీ మురమళ్ల గోపాలస్వామి వారి శిష్యులైవారి సుశిక్షణలో మృదంగవాద్యంలో పరిణిత, పాండిత్యం పొందేరు. శ్రీ గోపాలస్వామి గారు ఆ తరంలో విఖ్యాత మృదంగ విద్వాంసులు, ఎందరో శిష్యుల్ని తయారుచేసిన సద్గురువులు.

ఒక సందర్భంలో జనాబ్ మహమ్మద్ మొయిద్దీన్ అనే ప్రసిద్ధ వైద్యుడు, 'బాలుడైన వెంకటరాజుగారి వాద్యంవిని ఎంతో ఆనందించి' ఈ యువకళాకారునికి ఎంతో ప్రోత్సాహంఇచ్చారు. ఆరోజుల్లో మహాపండితులైన ఎందరో సంగీత విద్వాంసులను వెంకటరాజుగారికి పరిచయంచేసి, వారితో మృదంగం వాయించే అవకాశాలు కల్గించేరు. (మతం వేరైతేను ఏమోయ్! మనసు లొకటై మనుషులుంటే!-గురజాడ)

సర్వశ్రీ తుమరాడ సంగమేశ్వరశాస్త్రి (పిఠాపుర సంస్థాన ఆస్థాన వీణ విద్వాంసులు) గారి సాన్నిధ్యంలో శాస్త్రీయ సంగీతంలోని ఎన్నో మెలకువలు గ్రహించి తన వాద్యానికి మెరుగులు దిద్దుకున్నారు శ్రీ వెంకటరాజుగారు, తన 8వ సంవత్సరంలో విజ్ఞులైన శ్రోతలముందు శ్రీవెంకటరాజు తన మొదటి కచేరి వాయించి అందరి మెప్పుపొందేరు. శ్రోతలలో ఖాసింకోట జమీందారు గారుకూడా ఉన్నారు. నాటినుండి ఎన్నో కచేరీల్లో ఎందరో ప్రసిద్ధులకు మృదంగవాద్య సహకారం చేసేరు.

సుగమ మవుతుంది. కనుక మన మందరమూ త్యాగరాజు సూచించిన విధంగా జీవన్ముక్తులైన ఆ సీతారామ భక్తులచరిత్రలను విని, తెలుసుకొని వారి మార్గంలోనే నడుద్దాం! అదే మనకు ఇహమూ పరం గూడా!!

* * * * *

మనస్సు-చాలా విశేషమైనది. విచిత్రమైనది. మనమూ, మన ఆలోచనలూ, మన అనుభూతులూ-ఇదంతా ఒక స్వయం సామ్రాజ్యం. దీనికి రారాజు మనస్సు. 'మన ఏవ మనుష్యాణాం కారణం బంధ మోక్షయోః' బంధానికి గానీ, మోక్షానికి గానీ, దుఃఖానికి గానీ, ఆనందానికి గానీ కారణం మనస్సే!

ఒకడు గాఢంగా నిద్రపోతున్నాడు. పెద్ద పామొకటి వాడి మీదుగా జరజరా పాకుతూ వెళ్లిపోయింది. వాడికి భయమే లేదు. ఎందుకని? ఆ సంగతి వాడి మనస్సు కెక్కలేదు కనుక! వాడే మెలకువతో ఉన్నాడు. చిన్న బల్లిపిల్ల వాడి మీద పడ్డది. అమ్మో! గుండె లదిరిపోయినై. ఎందుకని? ఈ సంగతి వాడి మనస్సు కెక్కింది కనుక! కాబట్టి ప్రశాంతతకూ, భయానికీ కారణం మనస్సే!

కురుక్షేత్రంలో అర్జునుడు చంచలంహి మనః కృష్ణ!కృష్ణా! మనస్సు 'చంచలమైనది. దీనిని బంధించటం గాలిని బంధించటం లాగా కష్టం అన్నాడు. కృష్ణుడు 'అసంశయం మహా బాహో' నిజమే! కానీ అభ్యాసం, వైరాగ్యం-ఈ రెండింటితో దాన్ని నిగ్రహించవచ్చును అన్నాడు. యోగశాస్త్ర కర్త పతంజలి కూడా 'అభ్యాసవైరాగ్యాభ్యాం తన్నిరోధః' అంటూ ఇదే భావాన్ని ఆమ్రేడించాడు.

ఈ మనస్సు ఎటువంటిది? అనలేకోతి. ఆ పై దానికి పిచ్చెక్కింది. దయ్యం పట్టింది. కల్లు త్రాగింది. ముల్లు గుచ్చుకొన్నది. నిప్పుతొక్కింది. ఇక దాని సంగతి చెప్పేదేమున్నది? అందుకే త్యాగరాజు-

మానస వనచర వర సంచారము నిలిపి
మూర్తి బాగుగను పొడగనే వా॥ఎందరో మహానుభావులు॥

అంటూ వారందరికీ నమస్కరించాడు.

అనగా అనగా ఒక వేశ్య. పవిత్రమైన మనస్సు కలది. తప్పనిసరి పరిస్థితులలో కులవృత్తిని చేస్తూ వీలు చిక్కినప్పుడల్లా భగవన్నామస్మరణం చేస్తూ కాలం గడుపుతున్నది. ఆ ఇంటికెదురుగా ఒకపర్ణశాల. అందులో ఒక ముని. ఆయన ఉదయమే స్నానాదులు పూర్తి చేసుకొని పర్ణశాల ముందు జపానికి కూర్చొనేవాడు. చేతిలో జపమాల తిరుగుతూనే ఉంటుంది. కానీ అతని ధ్యాస అంతా వేశ్య ఇంటిమీదనే! కొంతకాలానికి ఇద్దరూ మరణించారు. విష్ణు దూతలు వచ్చారు. వేశ్యను వైకుంఠానికి తీసుకొని వెళ్లారు. యమకింకరులు వచ్చారు. మునిని నరకానికి తీసుకొని వెళ్లారు. మన వృత్తి ఏమిటి? అనికాదు. ప్రవృత్తి ఏమిటి? అనేదే ప్రధానం.

ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొనే త్యాగరాజు

మనసు నిల్ప శక్తి లేక పోతే మధుర ఘంట విరుల పూజ ఏమి చేసును?

అన్నాడు. మనసు విషయ నట విటుల కొసంగితే
మా రాముని కృప కలుగునా? మనసా!

అన్నాడు. తను వొకచో మన సొకచో ఐన వారికి జయమగునా? అని ప్రశ్నించాడు. 'లేదు' అనే సమాధానం. ఒక గురువుగారున్నారు. విద్య, వినయం తక్కువ. ఆడంబరం, అహంకారం ఎక్కువ. ప్రక్కగ్రామంలో ఒక గొల్లవాడున్నాడు. వట్టి అమాయకుడు. పట్టుదల మాత్రం ఎక్కువ. వాడు రోజూ గురువుగారి ఇంటికి వచ్చి పాలుపోసి వెళుతుంటాడు. రెండు గ్రామాల మధ్య బ్రహ్మాండమైన వాగు. ఒక రోజు పీకలు దాటి వాగువచ్చి వాడు పాలుపోయటానికి రాలేకపోయాడు. గురువుగారది తెలుసుకొని ఒరే! రామ నామమున్నది గదరా! దాన్ని జపిస్తూ నీళ్లమీదుగా నడచి రావచ్చునే! అన్నాడు సరదాగా. వాడు దాన్ని వేదవాక్యం లాగా నమ్మాడు. మఱునాడు నీళ్లమీదుగా నడిచే వచ్చాడు. గురువుగారు ఆశ్చర్యపోయారు. అసూయ పడ్డాడుగూడా! 'పొట్టపొడిస్తే అక్షరం ముక్కలేని వాడే నీళ్లమీదుగా నడిచివస్తే ఇంత పండితుడిని. నేను నడవలేనా?' అనుకొన్నాడు. ఆర్భాటంగా అలంకరించుకొన్నాడు. శిష్యుల్నీ, ఊరువారి నందరినీ వాగు దగ్గరికి తీసుకొని వెళ్లాడు. 'రామా!రామా!' అంటూ నీళ్లలోకి దిగాడు. నిలువులోతు నీళ్లలో పడికొట్టుకొనిపోయాడు. ఇటువంటి వారి నుద్దేశించే త్యాగరాజు-

మనసు స్వాధీనమైన ఆఘనునకు
మఱి మంత్ర తంత్రములేల?

అంటూ గానం చేశాడు.

నిజమే! శ్రీకాళహస్తి కథ మనకు తెలుసును.

శా॥ ఏవేదంబు పఠించెలూత? భుజగం బేశాస్త్రముల్ సూచే?తా
నేవిద్యాభ్యసనం బొనర్చెకరి? చెంచే మంత్రమూహించె? అని

ప్రశ్నించాడు ధూర్జటి. మఱి ఆసాలె పురుగుకి, పాముకి, ఏనుగుకి, తిన్నడికి సాయుజ్యముక్తి ఎట్లా లభించింది? అనన్యభక్తి, చిత్తశుద్ధి, ఏకాగ్రచిత్తం వలన!

కనుక మనో నిగ్రహంచాల అవసరం. దాన్ని సాధిస్తే చాలు. మన జీవితాలు ప్రశాంతంగా గడిచి పోతై. తప్పకుండా ముక్తి లభిస్తుంది.

* * * * *

భగవదనుగ్రహం అపరిమితమైనది. అది సముద్రమంత ఘనమైనది. ఆకాశమంత విశాలమైనది. ఐతే మన కెంత వఱకు ప్రాప్తమో అంత వఱకే లభిస్తుంది. దీనినే వివరిస్తున్నాడు త్యాగరాజు.

రూకలు పదివేలున్న చే
రెడు నూకలు గతి గాని ఓ మనసా!

అన్నాడు త్యాగయ్య. దీన్ని వింటుంటే మనకు-

సీ॥ లక్షాధికారైన లవణ మన్నమెగాని
మెఱుగు బంగారంబు మ్రింగబోడు

అనే నరసింహశతక పద్యం గుర్తుకు వస్తుంది. మనకు బంగారం, వెండి ఆభరణాలు ధన కనక వస్తువాహనాలు పొలాలు ఇండ్లు-ఎన్నైనా ఎంతైనా ఉండవచ్చును. ఎంత ఉన్నా ఆకలైతే బంగారాన్ని బంగారం లాగా తినగలమా? అన్నమే గదా! తినేది. అదీ ఎంత?

నాటిమేటి విద్వాంసులలో కొందరు సర్వశ్రీ తుమరాడ సంగమేశ్వర శాస్త్రి, గోవిందస్వామిపిళ్లె (వేణువు), ఈమని అచ్యుత రామశాస్త్రి (శంకరశాస్త్రిగారి తండ్రి, వీణ) ఈమని శంకరశాస్త్రి, (వీణ), వి.దొరైస్వామి అయ్యంగార్ (వీణ), ద్వారం వెంకట స్వామినాయుడు (వయొలిన్), అరియక్కుడి రామానుజ అయ్యంగారు, చెంబై వైద్యనాథ భాగవతార్, (గాత్రం) పల్లడం సంజీవరావు (వేణువు), టి.ఆర్.మహాలింగం (వేణువు) జి.యన్.బాలసుబ్రహ్మణ్యం (గాత్రం), మైసూర్ టి.చౌడయ్య, మహారాజపురం విశ్వనాథ అయ్యర్, పారుపల్లి రామకృష్ణయ్యపంతులు, ముసిరి సుబ్రహ్మణ్యం మొ॥ నేటిమేటి విద్వాంసులైన సర్వశ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ, నేదునూరి కృష్ణమూర్తి, నూకలచిన సత్యనారాయణ వరిటి ప్రభృతులకు కూడా వీఘ మృదంగ సహకారం అందించారు. సంగీత చరిత్రలో శ్రీద్వారం వెంకటస్వామి నాయుడుగారి వయొలిన్‌తో వీరి మృదంగ సహకారం 'నభూతొనభవిష్యతి' శ్రీనాయుడుగారితో వీరు ఆకాశవాణి ప్రసారాలలో, మద్రాసు సంగీత ఎకాడమీ, సరస్వతీ గానసభ (కాకినాడ), గాయన సమాజ్ (మధురై), అఖిలభారత సంగీత సమాఖ్య (ముజఫర్‌పూర్), సంగీతసభ (మైసూర్), ఆంధ్రమహాసభ (బొంబాయి) వంటి విఖ్యాత సంస్థల సభలలో పాల్గొని నాయుడుగారి వయొలిన్‌కు దీటైనది కోలంక వెకంటరాజుగారి సహకారమే అనే ప్రసిద్ధిపొందేరు. మృదంగ విద్వాంసునిగా శ్రీ వెంకటరాజుగారు ఎన్నో సత్కారాలు, బిరుదులు పొందేరు.

నాటి రాష్ట్రపతి బాబూరాజేంద్ర ప్రసాద్, ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ వంటి వారి ప్రశంసలు పొందేరు. టేప్ రికార్డులు లేని రోజుల్లో ద్వారం వారి వయొలిన్ తో వీరి మృదంగ సహకార ప్రదర్శనను హెచ్.ఎం.వి.గ్రామపోను కంపెనీ 1943లో గ్రామఫోను రికార్డుగా విడుదల చేసింది. భారతీతీర్థ (విజయనగరం) వీరికి 'మార్దంగి గాగ్రేసర' అనీ సంగీతవిద్వత్సభ (కాకినాడ) వీరికి 'మృదంగ శిరోమణి' అని, విజయనగరం మహారాజా సంస్కృత కళాశాల వీరికి మృదంగ లహరి'అని, సంగీత కళాసమితి (విశాఖ) వీరికి సంగీత ప్రవీణ' అని, విశాఖ సంగీత ఎకాడమీ (విశాఖ) వీరికి 'సంగీత కళాసాగర'అనీ, బిరుదుల్ని అందజేసి తమకీర్తిని పెంచుకొన్నాయి. వీరు 'సంగీత కళాసమితి' కులపతి'గా వ్యవహరించేరు.

తుని రాజావారి అధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని సంగీత సంస్థలు సమావేశం తునిలో జరిపి శ్రీ ద్వారం వారి అధ్యక్షతలో వీరిని ఘనంగా సన్మానించేయి. శ్రీ వెంకటరాజుగారు మద్రాసు మ్యూజిక్ ఎకాడమీ సంగీతోత్సవాలలోను పాల్గొన్నారు. ఇంకా హైదారబాద్ వంటి ప్రదేశాలలో జరిగిన ఎన్నో సంగీత ఉత్సవాలకు వీరు అధ్యక్షత వహించేరు. 1975లో హైదర బాద్‌లో జరిగిన తొలి ప్రపంచ తెలుగు మహాసభలలో వీరికి సత్కారం జరిగింది. వీరు రాష్ట్ర, కేంద్ర సంగీత ఎకాడమీల ఫెల్లోషిప్ పొందిన ప్రసిద్ధులు, వీరు పొందినన్ని సత్కారాలు, వీరు అలంకరించినన్ని ప్రతిష్మాత్మకమైన పదవులు రాష్ట్రంలో మరే మృదంగ విద్వాంసులు పొందలేదంటే అతిశయోక్తి కాదేమో!.

అరియక్కుడిగారితో వీరి మృదంగ సహకారానికి ముగ్ధులైనాటి విజయనగరం మహారాజావారు వీరిని తమ సంగీతపాఠశాలలో మృదంగ అధ్యాపకులుగా నియోగించి గౌరవించేరు. ఈ పదవిలో వీరు చాల కాలం ఉన్నారు. తరువాత హైదరాబాద్ ప్రభుత్వ సంగీత కళాశాల అధ్యాపకులై 1968లో పదవీ విరమణ చేసేరు. ఆకాశవాణి ఆడిషన్ బోర్డు మెయిరుగా, ఆంధ్రప్రదేశ్ సంగీత కళాశాలలో పరీక్షాధికారిగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంగీత సలహాదారుగా ఇంకా ఎన్నో పదవులు అలంకరించి తన పదవికి న్యాయాన్ని చేకూర్చేరు.

శ్రీ వెంకటరాజుగారి మృదంగ వాద్య శిల్పం ప్రత్యేకమైనది. మృదంగ వాద్య కుడి ఎడమల సంధానంలో వీరితో సమానులు అరుదంటే అతిశయోక్తికాదు 'శృతి పక్వత, అందమైన పొందికైన అనుసరణ', వీరి ప్రత్యేకత. వీరి సహకారం ప్రదర్శన రక్తికి ఎంతో దోహదంచేసేది. వీరు మృదంగ నిర్మాణ కుశలత ఉన్నవారు. మృదంగం చేసే పనివారెందరికో అమూల్యమైన సూచనలిచ్చి, ప్రత్యక్షంగా చేసి చూపి, వారికి బ్రతుకుతెరవు చూపించేరు. మూత కుట్టడం, కరిణ వేయటం వంటి వనులు ఆయన చేయగలిగేవారు. వీరు మంచి శిల్పి. భావనాశక్తి గల మేధావి వీరు Plaster of Paris తో మలచిన శ్రీత్యాగరాజస్వామి విగ్రహం హైదరాబాద్‌లో శ్రీత్యాగరాయ గానసభలో నేటికి చూడవచ్చు. వీరు బాహ్య అంతశ్శుద్ధి గలవారు. అచ్చమైన ఆంధ్ర విద్వాంసుని కట్టుబొట్టులతో, మడతనలగని, మాపు ఎఱుగని వస్త్రధారణతో, చిరునవ్వు మొగంతో మృదుమిత భాషిత్వంతో అందరినీ ఇట్టే ఆకర్షించే మూర్తి ఆయనది.

ఎవరినీ విమర్శించటం ఆయన స్వభావంకాదు. ఆయన అభినవ అజాతశత్రువంటే అతిశయోక్తికాదు.

తాను బాధపడినా, ఎదుటివారిని నొప్పించటం ఆయన ఎరుగరు. ఆయన శిష్యవత్సలురు. ఆదర్శ ఆచార్యుడు, అధ్యాపకునిగా ఎందరోమేటి మార్దంగికుల్ని సంగీత ప్రపంచానికి అందించేరు శ్రీ వెంకటరాజుగారు. వారి శిష్యులు కొందరు సర్వశ్రీ చింతలపుడి త్రిమూర్తి, ప్రాతా కామేశ్వర శర్మ, విభూతి ప్రభాకరరావు, పెదగంధం సత్యనారాయణ, నందివాడ మల్లికార్జునరావు, సిరిపల్లి వెంకటరమణ, కోలంక లచ్చారావు, బి.ఎల్., నరసింహం, పుల్లేటి కుర్తిరామారావు, బి.సోమరాజు, మొ॥వారు.

ఇదివరలో పేర్కొన్నవిగా వీరి బిరుదులు; మృదంగ ఆదిత్య, గాంధర్వకళానిధి, సంగీత కళా ప్రపూర్ణ (హైదరాబాద్ సంగీత ఎకాడమీ), లయజ్ఞానమార్తాండ 'మృదంగ సార్వభౌమ', 'సప్తగిరి సంగీత విద్వాన్' గౌరవ కళాప్రపూర్ణ (తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్ 1994)

శ్రీ వెంకటరాజు ఆధునిక భావాల్ని గౌరవించే విశాల హృదయులు పండిట్ రవిశంకర్ (సితార్), శ్రీ ఈమని శంకర శాస్త్రి (వీణ)ల 'జుగల్ బందీలో వీరు మృదంగం వాయించగా చతుర్ లాల్ తబలా వాయించేరు.

మరొక సందర్భంలో బొంబాయిలో జరిగిన శ్రీ ఈమని శంకరశాస్త్రి (వీణ, ఆలీజఫర్‌ఖాన్ (సితార్)ల జుగల్‌బందీలో వీరు మృదంగం వాయించగా, శ్రీ కిషన్ మహారాజ్ తబలావాయించేరు.

ఒకసారి కలిస్తే, మరల మరల వారిని చూడాలని, వారితో మాట్లాడాలని, వారి అమూల్య అపురూపసూచనలను అందుకోవాలని ఎవరికైనా అనిపించే వ్యక్తి శ్రీవెంకటరాజుగారు పాయకరావుపేటలో ఆయన ఎడతెగనిబంధం ఏర్పరుచుకొని 'తుని వెంకటరాజుగారు అయేరు. ఆయన శిష్యులేకాక ఎందరో మార్దంగికులు ఆయన్ని గురుతుల్యునిగా, ఆదర్శవిద్వాంసునిగా గౌరవించి వారి సూచనల్ని పొందేవారు. వారి వాత్సల్యం అటువంటిది.

ఎనభై సంవత్సరాలు నిండేవరకు మృదంగరంగంలో చక్రవర్తిగా గౌరవం పొంది, గుండెపోటు సూచనరాగా వైద్యుల సలహామేరకు 'అస్త్రసన్యాసం' చేసిన భీష్మాచార్యులు వెంకటరాజుగారు. తుదివరకు యువకుల్ని ప్రోత్సహించి ఉత్తేజపరచి సంగీత సేవ చేసేరు. పెద్దకుమారుని అకాల మరణం వ్యధను తట్టుకున్నారు.

తన 90వ సంవత్సరంలో అస్వస్థులై 12-12-2000 తన స్వగృహంలో నాదబ్రహ్మైక్యం పొందేరీ 'నాదయోగి' 'మృత్యుర్మా అమృతంగమయ'

## ప్రాచీన వాగ్గేయకారుల రచనలు - ఒక పరిశీలన

మనం యిప్పుడు 21వ శతాబ్దములో వున్నాము. ఒక్కసారిగా మనం భూతకాలములోనికి సుమారు మూడు,నాల్గువందల సంవత్సరాలు వెనుకకు వెళ్లి, ఆరోజులలో వుండే దేశకాలపరిస్థితులు, దేశిపలుకుబడులు-భాషా పరంగా, సంగీతపరంగా, ఆరోజులలోని స్వరూపాలు-భేదాలు-నేటిస్వరూపాలు, సంగీతం మీద రాజకీయ, మతపరమైన ప్రభావాలు; అనేకమంది రాజులు వారి సామ్రాజ్యపుటెల్లలు మొదలైన అనేకాంశములు యీ క్రింద యివ్వబడిన ప్రాచీన సంగీత రచన పరిశీలించడానికి ముందు తెలుసుకోవడం అవసరమని నాకు అనిపించింది. సంగీతం, చరిత్ర, భాషలపై సాధికారము కలిగిన పండితులు చేసిన యీ రచనలలో అనేక విషయాలు మనకు తెలుస్తాయి.

వాసావారు భద్రపరచిన తాళ పత్ర గ్రంథం నాచేతికి అందింది అనే సంతోషంతో యీరచనలు సంగీతాభిమానుల ముందుకు తేవాలనే ఆత్రుతలోను నేను మొదలుపెట్టిన యీపని సాహసమైనదిగా యిప్పుడు నాకు అనిపిస్తోంది. ఈత కొట్టడం రాకుండా ఎకా ఎకిని సముద్రంలోనే యీతకొట్టడం ప్రారంభించినట్లుగా వుంది. ఏరచన తీసుకున్నా ఎటువైపు నుండి ప్రారంభించాలో తెలియని ఆయోమయ పరిస్థితినాది. అయినా సంగీత ప్రియులు ఒకింత చేయూత యిస్తారనే ఆశకూడా వుంది. నిజానికి యీ మాటలు ముందుగా నేను వ్రాయవలసింది. దిగితేకాని లోతు తెలియలేదు. వరుసగా ఒకదాని తరువాత ఒకటిగా నేను మీ ముందుకు తేవడానికి ప్రయత్నిస్తున్న యీ ప్రాచీన రచనలో ఆంధ్ర మహాసామ్రాజ్యాన్ని పరిపాలించిన సంగీతాభిమానులైన రాజులు, వారిచే గౌరవ పురస్కారములు పొందిన విద్వాంసులు, సంగీత వాద్యములు, రాగములు వాని యొక్క పరిణామములు మొదలైన అనేక అంశములు యీ రచనల చుట్టు పరిభ్రమిస్తూ వుండడం చేత, వారి జీవిత చరిత్రల గురించి కూడా కొంత యిక్కడ వ్రాయడం సమంజసము, అవసరము అనికూడా అని పించింది.

ప్రాచీన కాలంలో యిప్పటివలె ముద్రణా సౌకర్యంలేదు. గురువువద్ద నేర్చుకొని ప్రతివిషయం కంఠస్థంచేసి, జ్ఞాపకం వుంచుకోవాలి. అందువల్ల కొందరుకవులు, విద్వాంసులు 'నిఘంటు' ప్రక్రియని అనుసరించి రచనలు చేసేరు. నిఘంటుపద్యములు యీరకానికి చెందినదే. రచనలో కవితాప్రదర్శన లేకుండా విషయం క్లుప్తంగా, స్పష్టంగా వుంటుంది. కొన్ని పదములకు నానార్థాలు కూడా వుంటాయి. 16వ శతాబ్దంలో వున్నటువంటి యీనిఘంటు పద్యముల వలెనే బహుశాకొన్ని రచనలను బయకారులు చేసినట్లుగా కనబడుతున్నాయి. అందువల్ల జాగ్రత్తగా విశ్లేషించవలసిన అవసరం కూడా వుంది.సంగీతము, సాహిత్యం భాషలలో పాండిత్యము గలవారు మాత్రమే యీ విధమైన రచనలు చేయగలరు.

నిఘంటువు- ఆవ్యవస్థను నివారించి, స్థిరత్వమును చేకూర్చేవి నిఘంటువులు, జ్ఞానము, ప్రామాణికతను వృద్ధి చేస్తాయి. అనుశాసనము, అభిదానము, కోశము అని నిఘంటువునకు వేర్లు, విషయమును సూటిగా, స్పష్టముగా చెప్పేది నిఘంటువు. "కోశమైనా చూడు-అథవా దేశమైనా చూడు" అని తెలుగుసామెత, "కోశవాన్ ఆచార్య" కోశము కలవాడు పండితుడు, భాషకు కోశము నిఘంటువు. రాజుకు కోశము ధనాగారము. ఈరెండు కోశములు యిద్దరికీ అత్యావశ్యకమైనవే. రాజు యొక్క కోశము ఒక ప్రత్యేక స్థలములో వుంచి రక్షించబడుతుంది. పండితుల యొక్క కోశములు వారి హృదయములోనే వుండి. వారితోబాటు తిరుగుతూ సురక్షితంగా వుంటాయి. అందువల్లనే వారు నిఘంటువులు కలిగిన తిరిగే గ్రంథాలయాలని చెప్పవచ్చును.

ఆంధ్రదేశము యీరెండు రకములైన కోశములను కలిగివుంది. అనేకమంది రాజుల ఆదరణలో విద్వాంసులు అనేక సంగీతరచనలు, సంగీత శాస్త్రగ్రంథాలను చేసేరు. ప్రతి ఒక్కరచన ఒక ప్రత్యేకమైన లక్ష్య లక్షణములను కలిగి వుంటుంది. గీతములు, ప్రబంధ గీతములు, ప్రబంధములు, రాగమాలికా గీతములు, లక్షణ గీతములు, దరువులు, జక్కిణి దరువులు మొదలైన రచనలు చేయబడినాయి. వివిధ రకాలైన వాద్యములు వాని పరిణామములు, వానికి ఒకస్థిరమైన స్వరూప నిర్ణయముచేసిన సంగీత శాస్త్రలక్షణకారులూ వున్నారు.

చరిత్రః 15వ శతాబ్దము నుండి ప్రారంభంచేస్తే, కళింగరాజ్యాన్ని పాలించిన ప్రతాప రుద్రగజపతి (1497-1538)వీణావాదన తెలిసినవాడు సంస్కృత భాషను కవి పండితులను ఆదరించినవాడు శ్రీకృష్ణదేవరాయలు 1509-1529 వరకు కర్ణాటక ఆంధ్ర

మహాసామ్రాజ్యమును పాలించేడు. స్వయముగా వీణ నేర్చుకొనిన వాడు. ఇతని వీణా గురువు బండారు లక్ష్మీనారాయణ/లక్ష్మీధరుడు సంగీత సూర్యోదయం అనే సంగీత శాస్త్రగ్రంధాన్ని వ్రాసి కృష్ణదేవరాయలకు అంకితంయిచ్చాడు. దీనికి "లక్ష్మణభరతసారం' ' అనే పేరు కూడావున్నది. ఇతనికి సూక్ష్మభరతాచార్య, రాయబయకార అనేబిరుదులు వున్నాయి.

అచ్యుతదేవరాయలు: శ్రీకృష్ణదేవరాయలకు సవతి తమ్ముడు ఓ బాంబికాపుత్రుడు. క్రీ॥శ॥ 1530-1542 వరకు విజయనగర సామ్రాజ్యాన్ని పాలించేదు. పండితులను, సంగీత విద్వాంసులను పోషించేడు. స్వయముగా తాళశాస్త్రమందు పండితుడై 'తాళకళావర్ధని' అనే గ్రంధాన్ని వ్రాసేడు. సంస్కృత ఆంధ్రా భాషా పండితుడు రామామాత్యుడు యితని ఆస్థానములో వుద్యోగి.

అళియరామరాయులు: శ్రీకృష్ణదేవరాయులకు అల్లుడు అచ్యుతదేవరాయులకు తరువాత విజయనగర సామ్రాజ్యాన్ని క్రీ॥శ॥ 1564 వరకు పాలించేడు. 90సంవత్సరాలు జీవించాడు. రాజసమూర్తి అయినా సాధుప్రియుడు అమితధైర్యశాలి. మహమ్మదీయులు దక్షిణాపధము పైకి రాకుండా నిరోధించాడు. జనరంజకముగా పాలించాడు. బహుభాషా కళాభిమాని తన ఆస్థాన వుద్యోగి, సంస్కృతము, ఆంధ్ర భాషలలోను, సంగీతమునందును పండితుడైన, వైణికుడైన రామామాత్యుని సంగీత శాస్త్ర గ్రంథములు వ్రాయుటకు ప్రోత్సహించాడు. తన కుమార్తెలకు రామామాత్యునిచే వీణను నేర్పించాడు. గోల్కొండ కుతుబ్షాహీ వంశస్థాపకుడైన కులీ కుతుబుల్ముల్కునకు ఆరవ కుమారుడైన ఇబ్రహీం కుతుబ్షాకు కొంతకాలం ఆశ్రయం యిచ్చాడు. ఇతడు రామరాయల సహకారంతో 1543-1550 వరకు గోల్కొండను పాలించి మల్కిభ రాముడని పేరుపొందాడు. రామరాయలు/రామరాజు/దొడ్డరాజు/బడే రామరాజు/ బడే రామప్ప మొదలైన పేర్లతో ఇతనిని జనులు పిలిచేవారు.

కల్లీనాధుడు: తండ్రి లక్ష్మణాచార్యుడు. తల్లి నారాయణీదేవి. తాత తాకేశ్వరుడు క్రీ॥శ॥ 1448-1468 వరకు విజయనగరం పాలించిన ఇమ్మడి దేవరాయలచేత సన్మానగౌరవములు పొందాడు. రామామాత్యుడు తన మాతామహుడు కల్లపదేశికుడనియు, దత్తిలునివంటి వాడనియు చెప్పుటను బట్టి యితడు ఆంధ్రునివలె కన్పట్టు చున్నాడని చీమకుర్తి శేషగిరిరావుగారు అభిప్రాయపడిరి. కల్లీనాధునకు రాయబయకార, తోడరుమల్లు, అభినవ భరతాచార్య బిరుదులు కలవు. కల్లీనాధుడు సంగీత రత్నాకరము పై సంస్కృతములో వ్యాఖ్యను వ్రాసాడు. ఇది మిగిలిన వ్యాఖ్యానములకంటె ప్రసిద్ధమైనది.

రామామాత్యుడు: అచ్యుతదేవరాయులు, అళియరామరాయల కాలములోని వాడు. పెనుగొండ పాలకునిగా, కొండవీడు దుర్గాధ్యక్షునిగా వుద్యోగములను నిర్వహించిన రాజనీతజ్ఞుడు. తిమ్మామాత్యుని కుమారుడు. తెలుగునియోగి బ్రాహ్మణుడు. అభినవభరతాచార్యుడు, రాయబయకారుడు, తోడరుమల్లు అనునవి యితనికి బిరుదనామములు. 'తోడరుమల్లు' అను వంశములో కల్లీనాధుడు, రామామాత్యుడు జన్మించినట్లుగా సుబ్బరామదీక్షితులవారు అభిప్రాయపడినారు. (సంగీత సంప్రదాయ ప్రదర్శిని. Volume I) నియోగ బ్రాహ్మణులలో తోడరుమల్ల వంశమున్నట్లు కనబడదు. వైదీకి, నియోగి బ్రాహ్మణులు ఆంధ్రప్రాంతమునకు చెందినవారు. సంగీత లక్ష్మణకారుడు, వైణికుడైన రామామాత్యుడు అళియ రామరాయలకు వీణా గురువుగా నియమించబడెను. రామరాయల కోరికమీద 'స్వరమేళకళానిధి' అనే సంగీత శాస్త్ర గ్రంధాన్ని వ్రాసాడు. నాల్గుతంత్రుల వీణయితని కాలములో ఉన్నది. ధ్రువవీణ, చలవీణలపై శుద్ధ, మధ్యమ మేలము ద్వారా ఎన్నో శ్రుతి భేదములను కనుకొన్నాడు. శార్ఙ దేవుడు చెప్పిన 12వికృతి స్వరముకు వ్యతిరేకంగా 7మాత్రమే చెప్పెను. రాయబయకార, తోడరుమల్ల, అభినవ భారతాచార్య అనే బిరుదులు కల్గిన కల్లీ నాధుడే కల్లపదేశికుడై యుండవచ్చుననే అభిప్రాయం వున్నది. కల్లపదేశికుడు తన మాతామహుడనియు, సంగీతములోదత్తిలుని వంటి వాడనియు రామామాత్యుడు చెప్పేడు. "గంధర్వులు పాడేది గాంధర్వము యిది లక్షణ ప్రధానమైనది. దేశి సంప్రదాయములో బయకారులు జనరంజకముగా రచనలు చేసేది లక్ష్యప్రధానమైనది "అని వివరణయిచ్చిన రాయబయకారుడైన రామామాత్యుడు గీతములు, ప్రబంధరచనలు చేసేడు. ఇతని కాలములో వీణలకు కదిలేమెట్లు (సారికలు) వుండేవి. సమయమునకు అనుగుణముగా పాడుటకు వీణను శ్రుతిచేసి సారికలను రాగానుగుణముగా సవరించుకొని గానము చేసేవారట. వరూధినీ ప్రవరాఖ్య చరిత్రలో యీ విషయము చెప్పబడినది. ఇప్పుడు మనం చూస్తూవున్న వీణ 24స్థిరమైనమెట్లుతో, సప్తతంత్రులతో నిర్మాణము చేయడడింది. వీణకు యీస్వరూపం రావడానికి వెనుక అనేకమంది సంగీత విద్వాంసుల నిరంతర పరిశోధనా కృషి వుంది. సంగీతాభిమానులైన రాజులప్రోత్సాహమూ వుంది.

రామబయకారుని "వల్లకి మహిమ"

వల్లకి మహిమ ప్రకటితు రంజితురె - విచిత్ర మహిమానురె
అపారశ్రుతిభేద సడ్జ మధ్యమరె త్ర్యేకధరు రామభయకరు
వీణాధురందరురె సరస్వతి మంజులకర విపంచిధరురె వీణా
ధురంధరురె రామభయకరు వీణాధురంధరురె.

ఇది ఒక గీత రచనవలె కనబడుతోంది. సరళమైన సంస్కృతభాషలో నున్న యీ రచన చేసిన వాగ్గేయకారుని పేరు తెలియలేదు. ముద్రకూడా యిందున్నట్లు కనబడదు. రాగము పేరు వ్రాయబడిన తాళపత్ర భాగము శిథిలమైనది. ప్రయోగములను బట్టి రాగము తెలిసికొనవలసిన అవసరం వుంది. తాళము "మఠిమ"మగా చెప్పబడినది.

తాళము:- క్రీ॥శ॥ 14-15శతాబ్దముల మధ్యకాలములో జీవించిన

శ్రయమువలన అధికమగునని అర్థము.

2) శ్లో॥ అదిరాజయశోబిమ్బ మాదర్శం ప్రాప్యవాఙ్మయమ్
తేషామ సన్నిధానే పి నస్వయం పశ్యనశ్యతి”

పూర్వరాజుల 'కీర్తి' అనేబింబము-“వాఙ్మయమ్” అనే అద్దాన్ని పొందినప్పుడు ఆరాజులు లేకపోయినా (గతించినా) తాను (కీర్తి) నశించలేదు. ఇక్కడ వైణికుడు, లక్షణికుడు, బయకారుడైన రామామాత్యుని ఆదరించి గౌరవించుట వలన-అతడు చేసిన వీణా వాద్యము, మేళము (రాగము) వలన చిరకాల యశస్సు అచ్యుతరాయలు పొందేడు.

అచ్యుతరాయమేళము కనుగొని, అచ్యుతరాజేంద్రవీణ నిర్మాణము చేసిన రామామాత్యుడు బయకార, లక్షణకార, వీణావాదనా కుశలునిగా, రాజనీతి కోవిదునిగా రాజులచరిత్రలోను, సంగీత లోకములోను యశస్సును పొందేడు. రామామాత్యుడు చేసిన రచనలు నేడు కనుపించుటలేదు.

“వల్లకి మహిమ” రచన చిన్నదియైనను అందులో అంతులేని సంగీత శాస్త్రమును నిక్షిప్తముచేసి మనకు అందించిన ఆవాగ్గేయ కారుడు (బయకారుడు) సంగీతప్రియులకు సర్వదామాన్యుడు.

“సరస్వతి మంజులకరవిపంచి”కి అక్షర సుమాంజలి.

వేమూరి రామలక్ష్మి.

## శ్రీమతి బెంగళూరి నాగరత్నమ్మ

శ్రీ కె.వి.రాఘవాచార్యులు, శ్రీరామసమాజ ఉచిత సంగీత పాఠశాల అధ్యాపకులు, కాకినాడ.

'విద్యాసుందరి' 'గానకళావిశారద' శ్రీమతి బెంగళూరి నాగరత్నమ్మ జన్మస్థానము మైసూరు సంస్థానము. కన్నతల్లి శ్రీమతి పుట్ట లక్ష్మమ్మగారు. ఈమె తమకుమార్తె నాగరత్నమ్మకు ఎనిమిది సంవత్సరముల వయస్సు వచ్చునరికి-మైసూరు ఆస్థానవిద్వాన్ 'సంగీత, సాహిత్య, కవితావిశారద' శ్రీగిరిభట్ట తమ్మయ్యశాస్త్రి వారి సహాయముతో త్రికాండ అమరము, మూడుభాషలు, స్వరములు నేర్పించిరి తదుపిర 'అ' కార 'ఉ' కార సాధకము, సంగీత స్వరజ్ఞానము వీరికి శ్రీబిడారం కృష్ణప్పగారి శిష్యరికము వలన కల్గెను. తరువాత ఈమె తల్లిదండ్రులు 'శ్రీమునుస్వామి అప్ప' అను సంగీత విద్వాంసుని వద్ద వప్పగించిరి. ఆ మహనీయుని అనుగ్రహమువలన ఈమెకు 13సంవత్సరములు వయస్సు వచ్చునరికి చిన్నచిన్న పాటకచేరీలు చేయుట ప్రారంభించిరి.

మైసూరు మహారాజావారు శ్రీ చామరాజు వుడైరు గారు వీరి గానము గురించివిని, వారి దర్బారుకు ఆహ్వానించి, సంస్థానములోని విద్వద్నాయక, వైణిక శిఖామణులతో గూడిన దర్బారు హాలులో గానసభ జరిపించి గొప్పవైన వస్త్రములు ధనముతో సమ్మానించిరి. శ్రీ చామరాజవుడైరు గారు సంగీత విద్వాంసులు వీరు శ్రీమతి నాగరత్నమ్మ గారిని తమరాజాస్థాన విద్వాంసురాలిగా నియమించిరి. శ్రీత్యాగరాజస్వామి వారి శిష్యులు వాలాజాపేట వెంకటరమణ భాగవతులు, వీరి కుమారులు శ్రీ కృష్ణస్వామి భాగవతులు, వీరి శిష్యుడు శ్రీ మునుస్వామప్ప, వీరి శిష్యురాలు శ్రీనాగరత్నమ్మ వీరిది త్యాగస్వామివారి మూడవ శిష్యపరంపర. కొంత కాలమునకు చెన్న పట్టణములో శ్రీనివాస అయ్యర్ వీధిలో గృహము కొని, చెన్న పట్టణమునకు నివాసము మార్చిరి. వీరికుల దైవము శ్రీ వెంకటాచలపతి ఒకనాడు సంగీతవిద్వాన్ వుమయాళ్పుర పంచాపకేశ భాగవతులు శ్రీత్యాగరాజస్వామి పటమును ఈమెకిచ్చి స్వామిని పూజింపవలెనని ఆదేశించిరి. 13సంవత్సరములు స్వామిని పూజించిన తర్వాత ఒకరాత్రి శ్రీత్యాగరాజస్వామి స్వప్నమున సాక్షాత్కరించి ఆశీర్వదించినట్లుగా చేతులుపైకెత్తి, అదృశ్యమైనారట.

ఈమె తంజావూరు ప్రాంతమున గానకచేరీకి పోయినపుడు శ్రీబిడారం కృష్ణప్పగారి నుండి జాబువచ్చినది. అందు శ్రీనాగరత్నమ్మ గారిని “తిరువయ్యారులోని శ్రీత్యాగరాజస్వామివారి సమాధి కట్టడము ప్రారంభించితే బాగుండును. దానివలన మైసూరు సంస్థానమునకే ఖ్యాతి వస్తుంది”. అనిఉన్నది. ఆమెకు వచ్చిన స్వప్నము, గురువుగారి వద్దనుంచి వచ్చినజాబులోని విషయమును పర్యాలోకించి, హరికథకులు నాగరాజ భాగవతులు, మరియు సంగీత సమాజ కార్యదర్శి మునుస్వామినాయుడు గారిని తోడ్కొని 'తిరువయ్యారు' వెళ్ళిరి. అచట శ్రీత్యాగరాజ వంశీయులు రాముడు భాగవతులను కలసి, స్వామి సమాధిస్థలమును దర్శించి, వెంటనే వలయుసామగ్రి తెప్పించి స్వామి వారి గురువులగు శ్రీశొంఠి వెంకట రమణయ్యగారి సమాధి, స్వామివారి సమాధులను జీర్ణోద్ధరణగావించి శ్రీత్యాగరాజస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ ద్వారమున కుడిప్రక్క భోగ గణపతి, ఎడమప్రక్క శ్రీయోగాంజనేయస్వామిని ప్రతిష్ఠించిరి. తరువాత గానకచేరీలు చేసి సంపాదించిన ధనముతో మహాకుంభాభిషేకము జరిపించిరి. తదాది సంవత్సరమునకు ఒకసారి పుష్యబహుళ పంచమి నాడు మొదలు నిర్విఘ్నంగా శ్రీస్వామివారి ఆరాధన ఉత్సవములు శ్రీమతి బెంగళూరి నాగరత్నమ్మ గారు కట్టించిన గుడివద్ద జరుగుచున్నవి.

అనేకులు సంగీత విద్వాంసులు శ్రీత్యాగరాజ కీర్తనల గానముతో జీవనము గడుపుచున్నారు. తన జన్మసాఫల్యము నొనరించుకొని తన సంపదనంతను ధారపోసి త్యాగరాజు సమాధియొద్ధ, తిరువాడి యందు స్థిరచరాస్తులను చేర్చి, దివ్యభవనము నిర్మింపజేసి, నేటికిని అచ్చట నిత్యదీపారాధనాది కైంకర్యములు, ఆరాధనలు నిరాఘాటంగా జరుగునేర్పాట్లను గావించిన శ్రీమతి నాగరత్నమ్మ గారెంతయో పుణ్యమూర్తి, ధన్యురాలు.

(క్రీశే॥ శ్రీ కె.యం.కృష్ణమూర్తి, బి.యే, బి.యల్., అడ్వకేటుగారు రచించిన “శ్రీత్యాగరాజ గీతార్థము” అనుపుస్తకములోని రచన ఆధారంగా కూర్చబడినది.)

## శ్రీరామగానసభ-హైదరాబాదు

32వ వార్షికోత్సవాలు 10-2-2001 నుండి 20-2-2001 వరకు 11రోజులు హైదరాబాద్ కొత్తనల్లకుంట శ్రీరామాలయ

ప్రాంగణములో, అత్యంత వైభవంగా జరిగాయి. మొత్తం 130 మంది కళాకారులు పాల్గొన్నారు.

మొదటిరోజు నాదస్వర మంగళ వాద్యానంతరం, శ్రీకౌతా లలితా మనోహరశర్మ జ్యోతి వెలిగించి ఉత్సవ ప్రారంభంచేశారు. అసిస్టెంటు సెక్రటరీ కె.యస్.శ్రీనివాస్ సభను ఆహ్వానించారు. మహామహోపాధ్యాయ డా॥ నూకల చినసత్యనారాయణ సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీరామాలయంలో 32సం॥లుగా త్యాగరాజ ఉత్సవాలు జరగడం హర్షనీయమని, వ్యవస్థాపక కార్యదర్శి కొటికె సత్యనారాయణరావు నిస్వార్థంగా, నిజాయితీతో సభను నిర్వహిస్తుండడాన్ని కొనియాడారు. ప్రముఖ పాత్రికేయులు శ్రీచాగంటి కపాలేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీరామగానసభతో మూడు దశాబ్దాలుగా తనకు పరిచయంగలదని, సభ దినదినాభివృద్ధిగాంచుట ఆనందదాయకమన్నారు. శనగవరపు ఆంజనేయశాస్త్రి గారి వేదపఠనంతో సభ ఆరంభమైనది.

శ్రీమతి కె.యస్.యల్.సరోజిని శిక్షణలో 15మంది చిన్నారులు త్యాగరాజ దివ్యనామ సంకీర్తనలు, మృత్యుంజయస్తోత్రం, (రాగమాలిక) గానంచేశారు. ఈ బాలబాలికల బృందగానం శ్రోతల ప్రశంసలు పొందింది. అనంతరం ఆలిండియారేడియో నిలయ విద్వాంసులు కోట బుచ్చిబాబు, క్లారినెట్ కచేరి, ఎన్. వేణుగోపాలరావు వయొలిన్, నారణాసి కాశీప్రసాదబాబు మృదంగ సహకారంతో సునాదంగా జరిగింది. బుచ్చిరాజు, వాతాపిగణపతింభజేహం, ఎందరో మహానుభావులు వంటి కృతులు వాయించి శ్రోతల నాకర్షించారు.

రెండవ రోజు కార్యక్రమంలో ఉదయం 9గం॥ నుండి సాయంత్రం 6.30గం॥ వరకు వర్ధిష్ణు గాయనీగాయకులచే అఖండత్యాగరాజ కృతుల గానం జరిగింది. షుమారు 35 మంది గానం చేశారు. శ్రీ ఆర్కాట్ కేశవరావు, వయొలిన్ పైన కె.యస్.శ్రీనివాస్ మృదంగం పైన సహకరించారు.

సాయంత్రం డా॥ యస్.వెంకట్రామన్, శ్రీమతి రాధా పద్మనాభన్ గారల కచేరీలు జరిగాయి ఈ కచేరీలకు శ్రీమురళీధరాచారి వయొలిన్ శ్రీనివాస గోపాలన్ రాఘవేంద్ర ప్రసాద్ మృదంగ సహకారం అందించారు.

మూడవరోజు ఉదయం కుమారి కె. ప్రపుల్ల, రాధా శిరీష, కుమారి బండి సుబ్బలక్ష్మి, గానంచేశారు. శ్రీ ఉమాశంకర్ వయొలిన్‌పై శ్రీ డి.అనంత్ మృదంగంపై సహకరించారు.

సాయంత్రం సీనియర్‌గాయిని డా॥ కె.స్వరాజ్యలక్ష్మి గానం చేశారు. మోహనలో "రామానిన్నే నమ్మిన" సింహేంద్ర మధ్యమలో 'నతజనపరిపాల' మున్నగు కృతులు శ్రావ్యంగా గానం చేశారు. చివరిగా శ్రీవాసా గోపీనాథ్, తన కచేరీలో 'రఘునాయక' (హంసధ్వని) జయంతశ్రీలో మరుగేలరా మున్నగు కృతులు చక్కని రాగాలాపన స్వరకల్పనలతో హృద్యంగా గానం చేశారు. ఈ కచేరాలకు శ్రీమతి శారదా చలం వయొలిన్‌పైన, పి.వి.రమణమూర్తి, మృదంగంపైన సహకరించారు.

4వరోజు ఉదయం శ్రీనివాస యాదవ్ (ఎం.ఏ. మ్యూజిక్) హార్మోనియం పై త్యాగరాజ కృతులు అద్భుతంగా పలికించి శ్రోతల నాశ్చర్యపరిచారు. అనంతరం జరిగిన శ్రీమతి యన్.సి.లక్ష్మి గానానికి యన్.సి.రామానుజం వయొలిన్‌పైన కె.యస్.శ్రీనివాస్ మృదగంపైన సహకరించారు.

సాయంత్రం ఉమావెంకటేశ్వర్లుగారి వేణుగాన కచేరి రసవత్తరంగా సాగింది. హంసధ్వనిలో రఘునాయక, శ్రీరంజనిలో 'సొగసుగా' మున్నగు కృతులు వాయించారు.

ఈ రోజు చివరిగా శ్రీమతి యమ్.వి.కమలారమణి కచేరి ఆద్యంతం రసవత్తరంగా సాగింది. వల్లభనాయక (బేగడ) వరాళిలో ఏటిజన్మమిదిరా, మున్నగు కృతులు, స్వర శుద్ధముతో, రాగాలాపనలతో గానంచేసి రంజింపచేశారు. ఈ కచేరీలకు చారు లతారామానుజం, యన్.సి. అనంతకృష్ణ వయొలిన్‌పైన, టి.పి.బాలసుబ్రహ్మణ్యం మృదంగం పైన సహకరించారు.

5వరోజు ఉదయం కార్యక్రమంలో, శ్రీనేతి శ్రీరామశర్మ శిష్యురాండ్రు శ్రీమతి వైరమాప్రభ, పద్మగోవర్ధన్, శ్రీదేవి గానం చేశారు. వీరికి శ్రీమతి మంజులా మోహన్‌రాజ్ వయొలిన్‌పైన, శ్రీ కె.యస్.శ్రీనివాస్ మృదంగంపైన సహకరించారు.

సాయంత్రం ప్రథమకచేరీలో శ్రీమతి టి.చంద్రభాను తోడిలో "ఎందుకు దయరాదురా" పూర్వికల్యాణిలో పరిపూర్ణకామ మున్నగు కృతులు రాగం, నెరవల్, స్వర కల్పనలతో పాడి శ్రోతలనాకట్టుకున్నారు. చివరగా శ్రీనేతి శ్రీరామశర్మ గానంలో వర్ధని రాగంలో 'మనసా మనసామర్థ్యమేమి', సింహేంద్ర మధ్యమలో 'నీదు చరణముతో' మున్నగు కృతులు రాగాలాపన, స్వరకల్పనలతో పాడి తమ, సువిశాల కృతి జ్ఞానం వ్యక్తం చేశారు. వీరి కచేరీకి కొక్కొండ సుబ్రహ్మణ్య శర్మ వయొలిన్, పి.వి.కామరాజు మృదంగం వాయించారు.

6వ రోజు జరిగిన ఉదయం కచేరీలలో డా॥ కనకవల్లి, శ్రీమతి రాధికాకృష్ణ, శృతి పక్వంగా గానంచేశారు. వీరికి శ్రీమతి సీతామహాలక్ష్మి ఎన్.సి. రామానుజం వయొలిన్ వాయించగా శ్రీ కె.ఎస్. శ్రీనివాస్ మృదంగం వాయించారు. అనంతరం కొటికె సత్యనారాయణ రావు, మునిపల్లె సుబ్రహ్మణ్య కవి (17వ శతాబ్ది) రాసిన అధ్యాత్మరామాయణ కీర్తనలు సంప్రదాయ శైలిలో గానం చేస్తూ, ఆ కీర్తనలలోని అధ్యాత్మిక తత్వాన్ని అక్కడక్కడా త్యాగరాజ కృతులు ఉటంకిస్తూ సుబోధకంగా వివరించారు. నమశ్శివాయతే (ధన్యాసి)అంటూ పార్వతీ దేవి శివుణ్ణి రామాయణ కథ వినుపింపుమని, "ఈ సంశయమునారింపవే (మోహన) అడుగుతుంది. "అందముగా యీ కథవినవే (కానడ) అంటూ మహా శివుడు ఆమెకు రామతత్వాన్ని బోధించడం, 'నేధన్య నైతిని' అని పార్వతి ఉప్పొంగటం, శ్రీ సత్యనారాయణ ఆసక్తికరంగా వివరించారు. చివరిగా "వ్యాసోనైగమ చర్చయా మృదుగిరా వల్మీక జన్మామునిః" అనే శ్లోకాన్ని హృద్యంగా వినిపించి, త్యాగరాజు వేదవిజ్ఞానంలో వ్యాసుడే, వైరాగ్యంలో శుకమహర్షియే, సంగీత

సాహిత్యాలలో బ్రహ్మనారదులే, భక్తి విషయంలో ప్రహ్లాదుడే అని శ్రోతల ఆసక్తిని ఆకట్టుకుంటూ వివరించారు. శ్రీమతి కె.ఎస్.ఎల్. సరోజిని గాత్ర సహకారం, శ్రీమతి సీతాలక్ష్మి వయొలిన్, సోమయాజులు మృదంగంపైన సహకరించారు.

సాయంత్రం శ్రీ శ్యాంకుమార్ వయొలిన్ లేకుండానే, శ్రీనివాస గోపాలన్ మృదంగ సహకారంతో, శ్రీధరాచారి ఘటంతో, గంభీరంగా గానం చేశారు.

ఆరోజు చివరి కార్యక్రమం శ్రీమతి లలితా కురుల్ కర్ హిందుస్తానీ గాత్ర సంగీతం శ్రోతలను మాధుర్య దీప్తితో అలరించింది. శ్రీ బల్వంత్‌రావ్ కుల్‌కర్ణి హార్మోనియం, శ్రీనుహాన్‌శాస్త్రి తబ్లపై సహకరించారు.

7వరోజు ఉదయం సుప్రసిద్ధ వైణికురాలు శ్రీమతి బండి శ్యామల కుమార్శు శర్మ ప్రతిభావంతంగా గానంచేశారు. శ్రీమతి అనసూయ మూర్తి పంతువరాళిలో అప్పరామభక్తి మున్నగు కృతులు రమ్యంగా పాడారు.

ఈ కచేరీలకు ఉమాశంకర్ వయొలిన్ కె.ఎస్.శ్రీనివాస్ మృదంగంతో సహకరించారు.

సాయంత్రం కచేరీలలో శ్రీమతి అచలా శంకర్‌నాథ్ వీణా గానము, చివరిగా యువకళాకారిణి జయప్రదరామమూర్తి వేణుగానము కర్ణానందంగా సాగింది. కాపీరాగంలో ఇంత సౌఖ్యమని, ఎన్నాళ్లు ఊరకే (శుభపంతువరాళి) మున్నగు కృతులు వేణువుపై సుస్వరంతో పలికించారు. యం.వి.యన్. ప్రసాద్ వయొలిన్ కాపా శ్రీనివాసరావు మృదంగ సహకారం, కచేరీకి వన్నెకూర్చాయి.

8వరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు అఖండకృతిగాన కృతువు హృద్యంగాసాగింది. ఈ కృతిగాన యజ్ఞంలో కొన్ని అపురూప కృతులు చోటు చేసుకొన్నాయి. షుమారు 40మంది గానామృతాన్ని చిలికించారు.

సాయంత్రం బి.ఆర్.సి.అయ్యంగారి శిష్యుడు యన్.రామమూర్తి నాదోపాసన (బేగడ) వెంకటేశనిను (మధ్యమావతి) మున్నగు కృతులు పాడి శ్రోతలకు శుద్ధమైన కర్ణాటక సంగీతం వినిపించారు. అనంతరం పాడిన పి.వి.సుబ్బారావు (పశుపతిగారిశిష్యుడు) దేవగాంధారిలో క్షీరసాగరశయనా మున్నగు కృతులలో వైవిధ్యమైన స్వరకల్పన ప్రదర్శించారు. రామమూర్తి, సుబ్బారావు, యిరువురికి మంచి భవిష్యత్తు కలదని చెప్పవచ్చు. ఈ కచేరీలకు ఎన్.సి. అనంతకృష్ణ వయొలిన్, అనంత్, శ్రీనివాసగోపాలన్ మృదంగ సహకారం అందించారు.

9వరోజున ఆదివారం ఉదయం డా॥ నూకల చినసత్యనారాయణ గారు త్యాగరాజు వేషధారియై ఉంఛవృత్తి సాంప్రదాయంగా నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో పంచరత్న కీర్తనలు గోష్ఠి గానం జరిగింది. ఇందులో 100మంది కి పైగా ముక్త కంఠంతో పాడడం విశేషం.

సాయంత్రం కార్యక్రమాలు వర్ధిష్ణుగాయిని కురవి లలిత కచేరీతో ప్రారంభమైనాయి. ఎన్నో పురస్కారాలందుకొన్న లలిత వాగధీశ్వరిరాగంలో "పరమాత్ముడు వెలిగే" ధేనుకరాగంలో "తెలియ లేరు రామభక్తి" మున్నగు కృతులలో ధారాళమైన స్వర కల్పనతో గానపటిమ ప్రదర్శించారు. వీరికి వయొలిన్ పై చారులత రామానుజం కాపా శ్రీనివాసరావు మృదంగంపై సహకరించారు.

చివరిగా నాటి ప్రధానాకర్షణ మహామహోపాధ్యాయ నూకల చిన సత్యనారాయణ గాత్ర సంగీత కచేరి వైదుష్యం-మాధుర్యం జంటగా నడిచాయి. వీరికి పూనర్లమనోరమ వయొలిన్ డా॥ యెల్లా వెంకటేశ్వరరావు మృదంగం, అత్యంత యుక్తమైన హంగులుగా అమిరాయి. శ్రీరంజని రాగాలాపనతో "సొగసుగా మృదంగ తాళము' ' రమణీయంగా సాగింది. నళిన కాంతిరాగంలో నూతన కాంతులు ప్రకాశింపజేశారు. సంగీత మర్మాలను సోదాహరణంగా వివరించారు. కచేరి ఆద్యంత్యం శ్రావ్యంగా సాగింది.

10వరోజు శ్రీమతి ఎం.వి.లక్ష్మీదేవి గాత్రకచేరీ బెంగుళూరు వాస్తవ్యులు డాక్టరు యు.లక్ష్మీనారాయణ, మాండొలిన్ కచేరీలు చక్కగా సాగాయి. ఆరోజు చివరిగా అభినవ చక్రవర్తి జొన్నలగడ్డ ఈశ్వర ప్రసాద్ "సీతాకల్యాణం" నృత్యసంకీర్తనం ప్రత్యేక ఆకర్షణగా సాగింది. త్యాగరాజ, రామదాసాది కీర్తనలకు అలవోకగా అభినయంచేసి ప్రసాద్ ప్రశంసలు పొందారు. శ్రీమతి చిద్రూపలక్ష్మి గాత్ర సహకారం రమణీయం. తరుచు కరతాళ ధ్వనులతో శ్రోతలు స్పందించారు. ఆంజనేయస్తుతి, మంగళ గానంతో కె.యన్.శ్రీనివాన్ వందన సమర్పణతో ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి. శ్రీహరిరావు, శేషాద్రి అయ్యంగార్, పి.వి.సుబ్బారావు మున్నగువారు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

11వరోజు క్షేత్రయ్య కళా సమితి, శ్రీ కృష్ణతత్వ అధ్యయన సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో క్షేత్రయ్య వర్ధంతి ఉత్సవం జరిగింది.

కొణికి సత్యనారాయణరావు, చాగంటి కపాలేశ్వరరావు క్షేత్రయ్య పదరచన, అందలి సంగీత సౌరభాల్ని గూర్చి ప్రసంగించారు. బండి సుబ్బలక్ష్మి, అనసూయ మూర్తి, ఇందిర, మోహన్ కృష్ణ మున్నగు వారు క్షేత్రయ్య పదములను హృద్యంగా గానంచేశారు. రవికుమార్ వందన సమర్పణ చేస్తూ క్షేత్రయ్య పదముల వ్యాప్తికి అందరి సహకారం అర్థించారు.

## శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం

గుంటూరు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25వ తేదీన గుంటూరు బ్రాడీపేట సిద్ధేంద్ర పీఠ ఓంకార క్షేత్రములో మద్రానుకు చెందిన శ్రీ ఒ.ఎస్.అరుణ్ గాత్ర సంగీత కచ్చేరి రెండున్నర గంటలపాటు రసజ్ఞులైన శ్రోతలను ముగ్ధులను గావించినది. షణ్ముఖప్రియ రాగాలాపన గ్రహభేదము చేసి పాండితీ ప్రకర్షణగా పాడి "మఱివేరె దిక్కెవరయ్యరామ" స్వరకల్పనలతో శ్రోతల కరతాళ ధ్వానాలు నందుకున్నారు. ప్రధానాంశముగా "అక్షయ లింగవిభో (శంకరాభరణం) దీక్షితర్ కృతి పాడి మృదంగమునకు తని ఇవ్వగా, శ్రీ ఉమయాల్పురం మాలి అద్భుతముగా వాయించి శ్రోతల కరతాళ

ధ్యానాలనందుకున్నారు. శ్రీ యం.జి.చంద్రమౌళి వయొలిన్ పై చక్కని సహకారాన్ని అందించారు. శ్రీ జె.ఎస్.ఆర్.మూర్తి మేనేజర్ ఎస్.బి.ఐ. మద్రాసు కళాకారుల ప్రతిభా విశేషాలను గురించి సభకు తెలియజేశారు. సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ ఎ.రఘుపతిరావు కళాకారులను సన్మానించారు.

బి.ఎస్.ఆర్.శాస్త్రి.

## పరవళ్ళుతొక్కుచూ, ఎగసి పడే గోదావరిలా సాగిన శ్రీ శర్మ గాత్ర కచ్చేరి

ప్రకాశంజిల్లా, పర్చూరు గ్రామంలో స్వర్గీయ శ్రీవానిరాజు సీతారామయ్య ఆవరణములో సంగీత సద్గురు శ్రీత్యాగరాజస్వామి వారి ఆరాధనోత్సవము 18-2-2001న జరిగింది. ఉదయం 10గం॥లకు శ్రీత్యాగరాజస్వామి చిత్రపటంతో గ్రామంలో ఊరేగింపు చేసి, తర్వాత పూజలు నిర్వహించారు. అనంతరం చీరాల, శ్రీవాణీ కళానికేతనము (సంగీత-విద్యాలయం) విద్యార్థినీ, విద్యార్థులు శ్రీత్యాగరాజస్వామి పంచరత్న కీర్తనలను ఎంతో మధురంగా, భక్తితో ఆలపించారు. శ్రీ ఎం.ఎన్.బాలసుబ్రహ్మణ్య శర్మగాత్ర కచ్చేరీ జరిగింది. వయస్సుకు వృద్ధాప్యం వచ్చినా, విద్వత్తుకు వృద్ధాప్యంరాని శ్రీశర్మగాత్ర కచ్చేరి అద్యంతం ఆహూతులను ఉర్రూతలూగించింది. వీరు తమ కచ్చేరీలో "అభోగి"లో "మనసు నిల్పశక్తి లేకపోతే" ఉపప్రధానాంశంగ తీసుకొని "సోమిదమ్మ సొగసు గాండ్రను కోరితే, సోమయాజి స్వర్గార్హుడౌనా?" అనేతావున నెరవల్ చేసి, స్వరకల్పన చేసిన తీరు ఆహూతులను ఆనందపరవశులను గావించింది. వీరు ప్రధానాంశంగ గానం చేసిన "అభేరి" రాగంలో శ్రీత్యాగరాజస్వామి కీర్తన "నగుమోము" ఎంతో ఆర్తితో కూడుకొని "జగమేలే పరమాత్మ' అనే తావున శ్రీత్యాగరాజస్వామి నిజంగ వీరిలో ప్రవేశించి పాడిస్తున్నారనే ఆలోచన శ్రోతల మనస్సులలో కల్గింది. లయను శాశించే తీరులో సాగిన 2 1/2 గం॥ల కచ్చేరీని వీరు డా॥ బాలమురళీ కృష్ణ తిల్లానాతో ముగించారు. వీరి కచ్చేరికి భవాని (విజయవాడ) వయొలిన్ పై, శ్రీ కె.సద్గురుచరణ్ (విజయవాడ) మృదంగంపై చక్కగా సహకరించి కచ్చేరీని రక్తికట్టించారు.

శ్రీ చంద్రపాటి రామకోటేశ్వరరావు శ్రీ శర్మగారికి సహకార గాత్రం అందించారు. అనంతరం పల్నాడు ప్రాంతంలో జంగమేశ్వరపురం వాస్తవ్యులు బ్రహ్మశ్రీ ధూళిపాళ శివరామకృష్ణ శర్మ "భక్తరామదాసు' కథాగానం చేశారు. గంభీరమైన గాత్రసంపదతో, అహూతులకు ఎన్నో తెలియని విషయాలను విపులీకరిస్తూ కథను రక్తికట్టించారు. వీరికి శ్రీకూరపాటి యల్లమందరాజు (తెనాలి) వయొలిన్‌పై, శ్రీషేక్ జానీ (మురికిపూడి) మృదంగంపై చక్కటి వాద్య సహకారమందించారు. పై కార్యక్రమాలకు పర్చూరు మరియు పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని జయప్రదం చేసినందులకు శ్రీత్యాగరాజ ఆరాధనోత్సవ సమితి నిర్వాహకులు శ్రీ మల్లాది లక్ష్మీనారాయణ శాస్త్రి సభాముఖంగ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీయన్.యస్.భాగి, గానకళ-ప్రతినిధి.

## కలకత్తా ఆంధ్రా ఎసోసియేషన్ లో త్యాగరాజ ఆరాధన

జనవరి 13,14, తేదీలలో ప్రతి సంవత్సరము వలెనే చాలా ఘనంగా జరిగింది. మొదటి రోజు త్యాగరాజ స్వామి పూజ అనంతరం పంచరత్న కీర్తనలు త్యాగరాజ సేవా సమితి సభ్యులు గానము చేసిరి. తదుపరి శ్రీమతి సూరి సావిత్రి వయొలిన్ కచేరీ జరిగింది. వీరికి శ్రీ ఎం.వి.శ్రీనివాస్ మృదంగ సహకారాన్ని అందచేసారు. ఆమె 'రేవతి' రాగంలో నానాటి బ్రతుకు "అన్నమాచార్య కీర్తన", "చేసిన దెల్ల మరిచితివో" తోడి రాగంలో స్వరం, నెరవు వేసి శ్రోతలను ముగ్ధులను చేసారు. పంచరత్న సేవలో పాల్గొన్నవారు శ్రీమతులు పి.రాజేశ్వరీ రావ్, సూరి ఉష, సీతాలక్ష్మి, రమాశ్రీ, రాధారాణి, లత, మాష్టర్ టి,సూర్యకిరణ్. వీరికి మృదంగంపై శ్రీ ఎం.వి.శ్రీనివాస్ తమ సహకారాన్ని అందచేసారు. 14వ తేదీ సంగీత ప్రియులు కొంతమంది పాల్గొని ఒక త్యాగరాజ కృతి, అన్నమాచార్య కీర్తనలు గానం చేసారు. ఇందులో పాల్గొన్న వారు చిరంజీవులు సూర్యకిరణ్, పల్లవి, అభిషేక్, సూర్యతేజ్‌లు. తదుపరి సూరి శోభన్ గారి గాత్ర కచేరీ జరిగింది. ఆయన "జయంత శ్రీ" రాగంలో "మరుగేలరా" అన్న త్యాగరాజ కృతితో ప్రారంభించి 'పంతువరాళి' రాగంలో ఎన్నగాను రామభజన' ఆలాపన, స్వరం పాడి సభ్యులను ఆనంద పరవశులను చేసారు. చివరిగా ఆంజనేయ ఉత్సవము జరిపి అందులో "శ్రీ హనుమాను గురుదేవు చరణములు" సామూహిక గానం తో ముగించడం జరిగింది.

ఈ కార్యక్రమము ఆంధ్ర అసోసియేషన్, అధ్యక్షులు శ్రీ వి.మురళీకృష్ణ సాంస్కృతిక ప్రతినిధి శ్రీమతి పి.రాజేశ్వరీ రావ్ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది.

## విజయశంకర ప్రభుత్వ సంగీత నృత్యపాఠశాల వ్యవస్థాపకులు శ్రీనార్ని కేదారేశ్వరుడు 15వ వర్ధంతి

26-2-2001 సాయంత్రం రాజమండ్రిలోని శ్రీవేంకటేశ్వరా ఆనంకళా కేంద్రంలో, శ్రీనార్ని కేదారేశ్వరుడు కళావేదికపై పాఠశాల వ్యవస్థాపకులు నార్ని కేదారేశ్వరుడు గారి 15వ వర్ధంతి జయప్రదంగా జరిగింది. ముఖ్య అతిధిగా చేబియ్యం వెంకటరామయ్యగారు విచ్చేశారు. ఆర్.టి.సి. రీజనల్ మేనేజరు శ్రీ ఎస్.వి.సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధి తమ సందేశంలో నార్నికేదారేశ్వరుని గురించి వారు కావించిన కళాకారుల సన్మాన, సత్కారములను గురించి శ్లాఘించడం జరిగింది. శ్రీ నార్నిగారు సంగీత, నృత్య లలిత కళలపై నున్న అపార అభిమానంతో కళారులంటే దైవంగా భావించి వారిని ఉప్పొంగి పోయేంతగా సన్మానించి, సత్కరించి తన స్థితికి మించి ఖర్చు చేసేవారని అటువంటి నిస్వార్థ కళాసేవతత్పరులు, రాజమహేంద్రవరంలో 'ఆయనకాయనే సాటి' అని పించుకొన్నారని వారి సంస్మరణ జరగడం ముదావహమన్నారు. అధ్యక్షులు ఆర్.టి.సి. మేనేజరు వి. సుబ్రహ్మణ్యంగారు తాను సంగీత కళారాధకుడనని, మంచి సంగీతం

అంటే మక్కువని, విద్యార్థులు చక్కటి సంగీతం, క్రమ శిక్షణతో నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి యేటా నార్ని వారి వర్ధంతికి ఒక కళాకారుని సత్కరించడం జరుగుతున్నందున ఈసారి గాత్ర వైలెన్ కళాకారులు తీపర్తి ప్రకాశరావుగారిని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ సి.హెచ్. శ్రీరామచంద్రమూర్తి నూతన వస్త్రాలు, శాలువతో యధోచిత సత్కారము జరిపారు. సత్కారము తరువాత తీపర్తి వారి జీవిత విశేషాలను ప్రిన్సిపాల్ వివరించారు. సభాకార్యక్రమ అనంతరం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులచే కర్ణాటక, గాత్ర, వీణ, వైలెన్ విద్యార్థుల కళా ప్రదర్శనము, కూచిపూడి నృత్య విభాగ విద్యార్థులచే కబీర్‌దాస్, సూరదాస్ వారి భజనలు జరిగాయి. చివరగా పాఠశాల కూచిపూడి నృత్య సహోపన్యాసకులు పసుమర్తి శ్రీనివాస శర్మగారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## ప్రజల వద్దకు సంగీతం

త్యాగరాజ సేవాసమితి, కాకినాడ వారు (స్థానిక కళాకారులందరు కలిసి నిర్వహిస్తున్న సంస్థ) తమ నెలవారీ కార్యక్రమాన్ని 25-2-2001న విద్యుత్ నగర్‌లోని శ్రీమతి అవసరాల సుబ్బలక్ష్మి (గాయని) శ్రీరామారావు (సంగీత ప్రియులు) దంపతుల సౌజన్యంతో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి విద్యుత్‌నగర్‌లో ప్రతి యింటికి ప్రాతినిధ్యం వహించి శ్రోతలు పాల్గొన్నారంటే అతిశయోక్తి గాదు. ఆహ్లాదకర వాతావరణంలో చల్లని పిల్ల వాయువులు సోకుతుండగా డాబామీద అత్యంత వైభవంగా జరిగింది.

సీనియరు విద్వాంసులు శ్రీ అల్లంరాజు సోమేశ్వర రావు నిర్వహణలో పంచరత్న కీర్తన 'ఎందరో మహానుభావులు' బృందగానం కర్ణపేయంగా సాగింది. అనంతరం వైయక్తికంగా పాల్గొన్న వారిలో గాత్రం సర్వశ్రీ అల్లంరాజు సోమేశ్వరరావు, కె.వి.రాఘవాచార్యులు, బూరా శేషగిరిరావు, యు.శ్రీహరిప్రసాద్, వడలి ఫణినారాయణ, పి.వి.హెచ్.ఆర్.ఎస్.శర్మ రాయవరపు సంజీవ్, బి.కాళీ కృష్ణచైతన్య ప్రభు, శ్రీమతులు చావలి సూర్యకుమారి, అవసరాల సుబ్బలక్ష్మి, కుమారి అవసరాల సత్యశ్రీ, బేబీ అవసరాల రేవతీ విష్ణుప్రియ (ఏర్పాటు చేసిన దంపతుల కుమార్తె) పాల్గొని కార్యక్రమానికి నూతన సొయగాలు అందించారు.

సహకారాలలో శ్రీయుతులు అల్లంరాజు సోమేశ్వరరావు, కె.వి.రాఘవాచార్యులు, యు.శ్రీహరిప్రసాద్ వయొలిన్, సర్వశ్రీ నందివాడ మల్లికార్జునరావు, వారణాసి శ్రీనివాస్ మృదంగంతో రక్తితో రసరంజితం గావించారు. శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి వందన సమర్పణగావిస్తూ - పదేళ్లుగా శాస్త్రీయ సంగీతాన్ని సేవా సమితివారు పేటపేట్‌లో ప్రచారం చేయటంవలన, శాస్త్రీయ సంగీతాభిరుచి విశేషంగా పెరిగి, స్థానిక సూర్యకళామందిరంలో జరిగే శాస్త్రీయ సంగీత కార్యక్రమాలకు జనసందోహాలు ఇబ్బడి ముబ్బిడిగా రావటానికి కారణ భూతమవుతూంది అన్నారు. అవసరాల దంపతులను అభినందించారు.

## త్యాగరాజ విగ్రహ ప్రతిష్ఠ ప్రథమ వార్షికోత్సవం

24-2-2001న కాకినాడ, భానుగుడి సెంటరు వద్ద, రిజర్వులైనులో నున్న శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో ప్రతిష్ఠింపబడిన పాలరాతి స్వామివారి విగ్రహ ప్రథమ వార్షికోత్సవ సంరంభంతో శ్రీ ఆకెళ్ల ప్రభాకరమూర్తి, శ్రీమతులు అడ్డాల లలితాదేవి, పుష్పారాంమోహన రావు గానం చేయగా సర్వశ్రీ వి.శ్రీరామచంద్రమూర్తి, యు.శ్రీహరి ప్రసాద్ వయొలిన్, వి.శ్రీనివాస్, సి.హెచ్.శశికాంత్ మృదంగంతోను సహకరించారు. అనంతరం శ్రీత్రిదండి శ్రీరంగరామానుజయ్యరు స్వామి గారి ప్రవచనం అనంతరం మరికొందరు కళాకారులు సంగీత గోష్ఠిలో పాల్గొన్నారు. శ్రీమతి ఎం.విజయకుమారి విగ్రహస్థాపకురాలు.

## వడలి ఫణినారాయణ గాత్ర కచేరీ

శ్రీ త్యాగరాజ ఆరాధన గానసంఘ నెలవారీ జయంతి కార్యక్రమంలో, కాకినాడ రిజర్వులైనులోని కోదండరామాలయ ప్రాంగణంలో 1-3-2001న శ్రీవడలి ఫణినారాయణ గాత్ర కచేరీ మనోహరంగా జరిగింది. శ్రీ ఉపద్రష్ట శ్రీహరి ప్రసాద్ వయొలిన్, శ్రీముళ్లపూడి లక్ష్మణరావు (సుప్రసిద్ధ మృదంగ విద్వాంసులు ముళ్లపూడి శ్రీరామమూర్తి గారి కుమారుడు) మృదంగంతో సహకరించారు. రసజ్ఞులగు శ్రోతలు ఫణి నారాయణను అభినందించారు. సహకారాలను మెచ్చుకున్నారు. అధ్యక్షులు శ్రీ ఆచంట సర్వేశ్వర దక్షిణామూర్తి స్వాగతం పలుకగా, గానకళ సంపాదకులు శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి ప్రసంగించారు. కళాకారులను ప్రస్తుతించారు.

## మహాశివరాత్రికి అన్నమాచార్య ఆరాధన

సత్యకళావాహిని (భక్తిరస సంగీత సంస్థ) కాకినాడ, నిర్వహణలో 21-2-2001న వారి స్వంత భవనం సత్యభాస్కర కళామందిరంలో 'షిర్డీ సాయిబాబా భజన మందిర' ప్రారంభం, హనుమాన్ చాలీసా, అన్నమయ్య కీర్తనల పోటీలు, కీర్తనాంజలి, దేవతా వేషధారణ పోటీలు, "కైలాస శంఖారావం" సంగీత, నృత్య, దృశ్యరూపకం, లింగోద్భవ దీపారాధన, సంగీత, కళాత్మక, ఆధ్యాత్మికక్విజ్, భక్తి గీతాంజలి ప్రభాతసేవతో శివరాత్రి జాగరం సమాప్తం.

## లయవేదిక, విజయవాడ నిర్వహణలో మృదంగపోటీలు

15-4-2001న విజయవాడలోని శ్రీ శివరామకృష్ణ క్షేత్రంలో ఉదయం 8గం॥ల నుండి ఇవి జరుగును. సీనియర్లకు, జూనియర్లకు వేర్వేరు పోటీలు. జూనియర్లు 15ఏళ్లలోపు ఆదితాళం వాయించాలి. 10నిమిషాలు అవకాశం. సీనియర్లు 15-30 వయసు, 4తాళాలు వ్రాసి ఇవ్వాలి. ఇందులో ఒకటి అభ్యర్థి వాయించగా మరొకటి తీర్పరులు అడుగుతారు. 15నిమిషాలు లో వాయించాలి. దరఖాస్తు రుసుము రూ.20/-వయో నిర్ధారణ పత్రం విధిగా వుండాలి. రేడియోలో గ్రేబెడ్ కళాకారులు ఇందు పాల్గొన వీలులేదు.

జూనియర్లకు ప్రథమ - రూ 300/- ద్వితీయ రూ 200/- సీనియర్లు ప్రథమ రూ. 600/- ద్వితీయ రూ. 300/- ప్రశంసా పత్రం గూడా యివ్వబడును. 15-4-2001న బహుమతి ప్రదానం. దరఖాస్తులు

శ్రీమతి డి. సుమతిరాంమోహనరావు, 23-35-27 ఎ, ఓంకార సదనం. దండమూడి రామమోహనరావు వీధి-లక్ష్మీనగర్-విజయవాడ-520011, ఫోన్. 534829

## సంగీత కళాసమితి, విశాఖ 26వ వార్షికోత్సవం

శ్రీ సద్గురు బ్రహ్మరామదూత మందిరంలో 25-2-2001న ఏర్పాటు చేసారు. మృదంగకళా శిరోమణి "వి.కమలాకరరావు గారికి" మృదంగ విద్యాప్రవీణ" బిరుదాన్ని, సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తిగారు అందజేయుటకు, శ్రీ ఎస్.విజయకుమార్ ముఖ్యఅతిధిగాను ఆహ్వానింవబడినారు. అనంతరం లయువిన్యాసం- శ్రీ వి.కమలాకరరావు మృదంగం, శ్రీ పత్రి సతీష్‌కుమార్ కంజిర తో ఏర్పాటు చేసారు.

## చెన్నైలో నాదసప్తాహం

చెన్నైలోని అనంతపద్మనాభ స్వామిదేవాలయంలో (అడయారు) ధర్మపరిపాలనాసభ, సుస్వరల సంయుక్త ఆధ్వర్యంలో 23ఫిబ్రవరి నుండి 1మార్చి వరకు "నాదాంజలి" అనే మకుటంతో, లోకకల్యాణార్థం గుజరాత్ బాధితులు సత్వరం కోలుకొనడానికిగాను రోజుకు 23కచేరీల వంతున 7రోజులు 159 కచేరీలు బ్రహ్మాండంగా జరిగాయి. దక్షిణాదిలోని 'Top' ఆర్టిష్టులందరూ ఇంచుమించు యిందు పాల్గొన్నారు. ఇది అనితర సాధ్యమైన ప్రయోగం., 23వుదయం 8.30గంటలకు సంకల్పకర్త డా॥ తాడేపల్లిలోకనాథ శర్మచే సంకల్పంతో యీ కార్యక్రమాలు ప్రారంభమయాయి. అఖరిరోజు రాత్రి 7.30 గంటలకు ముగింపు సభ, రాత్రి 8.30కు ఆంజనేయవుత్సవంతో యీ బృహత్తర కార్యక్రమం ముగిసింది.

## కళాప్రియులింట వివాహం

సర్కార్ ఎక్స్‌ప్రెస్, దినపత్రిక సంపాదకురాలు శ్రీమతి జి.కృష్ణకుమారి, శ్రీ జి.సత్యమూర్తి (రిటైర్డ లెక్చరర్)ల ఏకైక కుమార్తె చి॥సౌ॥రూప వివాహం చి॥సతీష్‌తో కాకినాడ లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో 28-2-2001న వైభవంగా జరిగింది. 27-2-2001న విందు సందర్భంగా శ్రీ ఎ.శివప్రసాద్ సంగీత విభావరి వీనులవిందుగా జరిగింది. పట్టణ పెద్దలెందరో విచ్చేసి వదూవరులను ఆశీర్వదించారు. గానకళ యాజమాన్యంనూతన దంపతులకు శుభాకాంక్షలందిస్తున్నది.

-సంపాదకుడు.

## నాట్య వతంసి వివాహం

సుప్రసిద్ధ కళాకారులు, కళాప్రియులు శ్రీ జి.ప్రకాష్ కుమార్తె చి॥సౌ॥ జయశ్రీ వివాహం చి॥కమలాకర్‌తో 28-2-2001న బరంపురంలో జరిగింది. కాకినాడలో 4-3-2001న రిసెప్షన్‌కు పలువురు మిత్రులు, కళాప్రియులు విచ్చేసి వధూవరులనాశీర్వదించారు. గానకళ తన శుభాకాంక్షలు తెలుపుతూంది.

-సంపాదకుడు.

## వర్ధిష్ణు కళాకారిణి కుమారి బి.వి.సుబ్బలక్ష్మి

సుప్రసిద్ధ వీణా విదుషి శ్రీమతి బండి శ్యామల, సంగీత ప్రియులు శ్రీ బండి బాలసుబ్రహ్మణ్యం (ఆర్.బి.ఐ.) గారల కుమార్తె కుమారి సుబ్బలక్ష్మి.

వీరి సంగీత శిక్షణ మొదట తల్లి గారివద్ద, తరువాత అనుభవజ్ఞులు డా॥నూకల చిన సత్యనారాయణగారివద్ద, ఆ పిమ్మట మరొక సీనియరు విద్వాంసులు కొక్కొండ సుబ్రహ్మణ్యశర్మ గారివద్దయిపుడు, శిక్షణ కొనసాగిస్తున్నారు. వీరు త్రిబుల్ ఎం.ఏ. పాసయ్యారు. ఉస్మానియా విశ్వవిద్యాలయాల నుండి ఇంగ్లీషులోను, తెలుగు విశ్వవిద్యాలయం నుండి సంగీతంలోను, ఎం.ఎ. (అలంకార్) మహారాష్ట్రమండల్, గంధర్య మహావిద్యాలయ, బొంబాయి నుండి తీసికొన్నారు. డిస్టింక్షన్‌లో పాసయ్యారు. వీణా వాద్యంలో డిప్లమా పాసయ్యారు. మానవ వనరుల శాఖ, ఢిల్లీవారి రిసెర్చి మరియు ట్రైనింగు స్కాలర్‌షిప్ (సి.సి.ఆర్.బి.) పొందారు. జంట నగరాల సంగీత సభలలో కచేరీలు చేస్తున్నారు. ఆకాశవాణి హైదరాబాదునుండి యువవాణి కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. యువకళాకారులు స్థాపించిన 'నాదభారతి' సంస్థలో చురుకైన పాత్ర వహించి పదిమంది మెచ్చేలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ పాలుపంచుకుంటున్నారు. వీరికి బంగారు భవిష్యత్తుందనడంలో ఎంతమాత్రం సందేహం లేదు.

## నాదభారతి హైదరాబాదు ఆదర్శాలు, ఆశయాలు

ముఖ్యంగా సంగీతానికి, యువతను ప్రోత్సాహపరచడానికి, సంగీత కచేరీలు, సోదాహరణ ప్రసంగాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించడానికి, బహూకృతులందజేసి ప్రోత్సాహపరచడానికి, వృద్ధ కళాకారులకు ఆర్థిక సహాయము, ప్రతిభావంతులగు యువతకు స్కాలర్‌షిప్‌లు, మ్యూజిక్ మరియు లిటరరీ లైబ్రరీ స్థాపన, సంగీత పాఠశాల నెలకొల్పిదానిలో గాత్రం, వీణ, వయోలిన్, మృదంగం మున్నగు తరగతులు నిర్వహించడం. డి.డి. కాలనీలోవున్న అహోబిలమఠంలో నెలకు రెండు కచేరీలు (1గాత్రం, 1వాద్యం) ఏర్పాటు చేయడం, యువతకు ప్రోత్సాహము, పరిచయము గావించడం, యువజనోత్సవాలు నిర్వహించడం, ఇప్పటికే వీరు 80కచేరీలు ఏర్పాటు చేసారు. స్థాపించి సంవత్సరమే అయింది. ద్విభాషా మాసపత్రిక ప్రచురణ కూడా వీరి ఆశయాలతో ఒకటి-జాతి సంస్కృతిని చాటిచెప్పే కళల స్థావరంగా 24గంటల చానల్ గూడా ఏర్పాటు చేయాలని వీరి ఆశయం. 22 సెప్టెంబరు 2000న వీరు సంగీత పాఠశాలను స్థాపించి యున్నారు. వీరి ఉద్యమాలకు యధోచిత సహకారం అందించడానికి 'గానకళ' ఎప్పుడూ ముందడుగు లోనే వుంటుంది.

## ఎస్. శ్రీవాణి వీణా వైదుష్యం

ఆకాశవాణి, విశాఖపట్నం కేంద్రం నుండి యీమె డైరక్ట్‌గా బి.హై గ్రేడు పొందారు. ఆంధ్రలో యువకళాకారులు (ఎక్కువగా కళాకారిణులు) ప్రతిభావంతంగా ముందుకు సాగడం ముదావహమైన

విషయం. వీరికి మంచి భవిష్యత్తుండగలదని నిస్సంకోచంగా చెప్పవచ్చు.

వీరి వీణ కచేరీ 10-2-2001న విశాఖపట్నంలోని 'సంగీత జనకులం' సంస్థలో రాఘవేంద్రస్వామి ఆలయంలో జరిగింది. 'బిలహరి రాగంలో చక్కని పనిధర్మంచూపి, రాగం, తానం, పల్లవికి షణ్ముఖప్రియరాగాన్ని ఎన్నుకొన్నారు. రక్తిగా, సంప్రదాయంగా సాగిన వీరి వీణ కచేరీ వలువురు రసజ్ఞులగు శ్రోతలనెంతగానో ఆకట్టుకొంది. ఆశీస్సులందుకొంది శ్రీవాణి.

## పుస్తక సమీక్ష

త్యాగరాజగేయార్థకుంచికః- 'సంగీత సాహిత్య కళానిధి' శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుల వారు వివరణ కర్తగారూపొందిన 687పేజీల ఉద్గ్రంధం ఇది. త్యాగరాజస్వామి వారి 655 కృతులకు వీరు సాధికారమైన వివరణయిచ్చారు. సరైన సాహిత్య పాఠంఎలా వుండాలో అవిధంగా ఎడనెడ నవరించారుగూడ! ఇటువంటి సమగ్రమైన పుస్తకం ఇదివరలో రాలేదు. సాహిత్యభావంతో గానం చేయాలనే భావంగల కళాకారులకు, సాహితీశుద్ధిని కోరే శ్రోతలకు యీపుస్తకం మకుటాయమానమైంది. చక్కని పేపరు మీద 1/8 డెమ్మీ సైజులో, మంచిటయిపులో, సుస్పష్టంగా ముద్రితమైన అపూర్వ పుస్తకరాజమిది. దేవులపల్లి వారి పాటలలాగా, అచార్యుల వారు కొంచెం తాత్సారం చేస్తారేమోననే భావనతో (అందులో నిజం వుండదను కుంటాను.) వారి ప్రియాతి ప్రియ శిష్యులు, వయోలిన్, గాత్ర విద్వాంసులు, ఆకాశవాణి, విశాఖపట్నం నిలయ విద్వాంసులు శ్రీముట్నూరి శ్రీనివాస నరసింహమూర్తి, గట్టిపట్టుపట్టి (స్వామి వారే వ్రాసారా సంగతి) సంగీతలోకానికి మహోపకారం చేసిపెట్టారు. చిరస్థాయిగా వుండే పనిసాధించారు. ప్రతులకుః- శ్రీ ఎం.ఎస్.ఎన్.మూర్తి, 49-4-2 లలితానగర్-విశాఖపట్నం-530016. ఫోన్.0891, 750590. పుస్తకం వెల రూ.300.

రఘు వంశముః మహాకవి కాళిదాసకృత 'రఘువంశాని'కిది వచనామ వాదము. పటిష్టమైన గ్రాంధిక భాషలో అనువదించిన యీ కావ్యము, సామాన్యునికి గూడ అర్ధమయేరీతిగా, అత్యంతసరళంగా వుంది. వీరి రచనా సామర్థ్యాన్ని గురించి, వెంపరాల సూర్యనారాయణశాస్త్రి గారు, విశ్వనాధ సత్యనారాయణగారు ఏనాడో ప్రస్తుతించారు. మీదు మిక్కిలి యీ గ్రంధానికి పేరాల భరతశర్మగారు పీఠిక వ్రాసారు. అందీ రచయిత్రిని ఘనంగా ప్రస్తుతించారు. సంస్కృతంలో ప్రవేశంలేని వారికి 'కాళిదాస హృదయం' అవగాహన అగుటకు యీ పుస్తకాన్ని తప్పక చదవాలి. అమెరికా వాస్తవ్యులు డా॥ భద్రిరాజు శ్రీరామచంద్ర మూర్తి M.Tech, Phd. (డా॥భద్రిరాజురామకృష్ణరావు, శ్రీమతి వెంకట రమణమ్మ గారల కుమారుడు) యీ గ్రంధాన్ని ప్రచురించడం ముదావహమైన విషయం. డెమ్మి1/8లో చూడ చక్కని ముఖచిత్రంతో వెలువడిన యీ పుస్తకం ఖరీదు రూ.50, ప్రతులకు- డా॥ బి.రామకృష్ణరావు, 11-5-12, గోపాలకృష్ణవీధి, రామారావుపేట, కాకినాడ-533004, ఫోన్.364259.

నాలుగుదిక్కుల నడిరాత్రి సూర్యుడుః- "దీర్ఘకవిత"అని దీనిని అభివర్ణించారు. రచయిత శ్రీ వేదుల శ్రీరామశర్మ(శిరీష), నిజానికి ఇందులోవున్నవి కొంచెంపెద్ద హైకూలు. పుస్తకం పేరు చూడగానే కొంచెం గజిబిజిగావున్నట్లుతోచినా, పుస్తకం చదివేటప్పటికి 'ఎంతచక్కనిపేరు అమిర్చారో రచయిత" అనిపిస్తుంది. ఇంతకీ యిందులో రచయిత తీసికొన్న ఇతివృత్తం "జర్నలిష్టు". శిరీషగూడా చక్కని జర్నలిష్టు. అనుభవాలన్నీ పండించుకొన్న వ్యక్తి, ఎన్నికోణాలలో "జర్నలిష్టుని"మెరిపించారో వూహకందదు. సృజనాత్మకతకు జీవంపోసారీ రచయిత. ఇందులో సెటైరువుంది. కరుణవుంది, ఇరకాటంలో పడ్డ పరిస్థితివుంది. సాహసించే ప్రవృత్తి వుంది. సంఘాన్ని మరమ్మతుచేసే చేవా వుంది. అలా అలా ఎన్నో-ఎన్నెన్నో డా॥ నారాయణరెడ్డిగారి మాటల్లో-"శిరీష సాధించినవస్తు నవ్యతకూ, అభివ్యక్తి నిపుణతకూ నా హార్ధికాభినందన" ఇది అక్షరసత్యం-ఇదే విధంగా పెద్దలెందరో వారి అభిప్రాయాలు చక్కగా వ్రాసారు. ప్రతి 'బిట్'లోనూ కావలసింది దొరికే పుస్తకంయిది. దీని వెలరూ.18/- ప్రతులకు-వి.ఎస్.ఆర్.శర్మ, 66-5-20, అశోక్‌నగర్, కాకినాడ-533003, ఫోన్.364859 - మరియు విశాలాంధ్ర బ్రాంచీలన్నిటిలో దొరకును.

హరివిల్లుః- బాలగేయాలు. రచయిత శ్రీఆకొండి శ్రీనివాసరాజారావు ఇందులో చిన్నపిల్లలకు అర్ధమయే రీతిలో-సైన్సు విషయాలను ఏర్చిగూర్చి హృద్యంగా మనసుకు పట్టేలాగ అల్లారు. ఇందులో, నీతిని బోధించే అంశాలు గూడా ఇమిడ్చారు. "పిల్లలందరు బడికిపోయిరి. చిన్నచిలుక, చిట్టిచీమలు, తేనెటీగ పనిలోయున్నవి. ఏ పనియును లేకనేనే, కాలమంతయు వ్యర్థపుచ్చుచు గడుపుచుంటిని" లాటివి చిన్న పిల్లలకు కావలసినవే! బాలసాహిత్యం కరువైపోతున్న తరుణంలో రాజారావుగారు చక్కని పుస్తకాన్ని వెలువరించారు. అందుకు వారభినందనీయులు ఈ పుస్తకం వెల రూ.15/- దొరకు చోటుః- శ్రీమతి ఎ.ఎల్.కామేశ్వరి, 69-3ఎ-11హెచ్, 'ఆదిత్య హృదయము,శ్రీరామన్నవీధి దగ్గర- నాగవనం-కాకినాడ-533 003, ఫోన్. 0884-370078.

నేపాల్ రుద్రాక్షలు-వాటి మహిమలుః- ప్రాచీన కాలంనించి రుద్రాక్షల కున్న ప్రాధాన్యత - వాటిమహిమలు - రుద్రాక్షలలోని రకాలు-రుద్రాక్షల గూర్చి సందేహాలు వాటి వివరణలు-మొత్తంమీద రుద్రాక్షలకు వివరాలు వున్న పుస్తకం ఇది సంబంధించిన దీని ఖరీదు రూ. 5/- ప్రతులకు కనుమూరి రవీంద్రనాథ్ - 30,1,27, రంగయ్యనాయుడు వీధి, కాకినాడ-533 001. ఫోన్. 372806.

## రసమయి (సాంస్కృతిక మాసపత్రిక)

శ్రీనండూరి పార్థసారధి సంపాదకత్వంలో అక్టోబరు 2000న వెలువడింది. 'భారతి'లాంటి ప్రఖ్యాత మాసపత్రిక ఆగిపోయిందనే తపన పడుతున్నవారికి యీ 'రసమయి' సేద తీర్చేదిగా వుంది. ఆకర్షణీయమైన టైటిల్‌పేజీ, చక్కని పేపరుమీద అచ్చు,

నిర్దుష్టమయిన చిత్రముద్రణ-సంగీతము, నాట్యము, శిల్పము, నాటకం మున్నగు అంశాలమీద ప్రఖ్యాతులగు వారు వ్రాసిన వ్యాసాలతో సాధికారంగా ప్రచురింపబడుతున్న యీ పత్రిక చాలా ఆకర్షణీయంగా వుంది.

పత్రికలు చదవడం అలవాటు తక్కువగావున్న మన ఆంధ్రదేశంలో శ్రీనండూరి పార్థసారధిచాలా చొరవ చేసి యింతమంచి పత్రికను ప్రారంభించారు. మంచి అభిరుచులతో ప్రారంభమైన యీ పత్రిక జేగీయమానంగా వెలగొందాలి, ఆదర్శవంతమైన పత్రికగా మనగలగాలని మనసారా కోరుతున్నాము. విడిప్రతి రూ.35వ సంవత్సర చందా రూ.350/- అమెరికా విడిప్రతి 5డాలర్లు సంవత్సర చందా 50డాలర్లు. విలాసం. రసమయి సాంస్కృతిక మాసపత్రిక నండూరి పబ్లికేషన్సు -ఎ-21, జర్నలిష్టుకాలనీ, జూబిలీహిల్స్, హైదరాబాదు-33. ఫోన్.3548352

## "నాదభారతి" నిర్వహణలో ధర్మాల రామమూర్తి 90వ జయంతి పుస్తకావిష్కరణ

2-3-2001న శ్రీత్యాగరాయ గానసభ, హైదరాబాద్ నందు జయప్రదంగా జరిగింది.

ముందుగా శ్రీమతి రాధాపద్మనాభన్ బృందం వారి గాత్ర సంగీత కచేరీ బాగా జరిగినది. 7.30గం॥లకు సభాకార్యక్రమము ప్రారంభమయినది. శ్రీ పి.శ్రీనివాస గోపాలన్ నాదభారతి మేనేజింగు ట్రష్టీ అతిధులను వేదికమీదకు ఆహ్వానించగా శ్రీధర్మాల వెంకటేశ్వర రావు పూలమాలతో గౌరవించిరి. ముఖ్య అతిధిగా జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, పద్మభూషణ్ డా॥శ్రీనారాయణరెడ్డి, A.P. Cultural Council Chairmanగారు వేదికనలంకరించిరి. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య ఎన్.గోపి, తెలుగు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు సభాధ్యక్షులుగా విచ్చేసిరి. శ్రీమతి రాధపద్మానాభన్ జ్యోతివెలిగించి సభా ప్రారంభం చేసినారు. ఎన్.గోపిగారు అధ్యక్ష ప్రారంభోప న్యాసములో రామమూర్తిగారి 90వ జయంతి జరుపుట చాలా సంతోషమని, ఈనాటి రెండు గ్రంధాలు ఆవిష్కరణ జరుగుటకు దర్మాల వెంకటేశ్వరరావు గారు చేసిన కృషిని శ్లాఘించిరి. అనంతరం సి.నారాయణరెడ్డిగారు, The Theory and Prectice of Mridanga ద్వితీయ ప్రచురణ గ్రంధము ఆవిష్కరించిరి. మృదంగం చాలా గొప్పవాద్యమని, తనకు మృదంగం అంటే చాలా అభిమానమని తాను V.C.గా తెలుగు విశ్వవిద్యాలయంలో ఉన్నప్పుడు మృదంగంలో బి.ఎ.కోర్సు ప్రవేశ పెట్టానని, తన పద కవిత్వం మృదంగంతోనే ప్రారంభించానని, ఎంతో శ్రమపడి ఎన్నో విషయాలు గ్రంథంలో ముద్రించిన ధర్మాల వెంకటేశ్వరరావు గారిని అభినందిస్తున్నానని, తండ్రి పేరు నిలబెడుతూ, తను చక్కని విద్వాంసుడుగా ఖ్యాతి సంపాదించారని అభినందించిరి. ఇంత పెద్ద గ్రంథం ఏ భాషలోను ముద్రించబడలేదని చెప్పిరి. అనంతరం ఎం.కమల్‌నాయుడుగారు "సూర్యోపాసనా సర్వస్వం" అనుగ్రంధము తృతీయ ముద్రణ ఆవిష్కరిస్తూ సూర్యుడు సర్వప్రాణకోటికి జీవనాధారమని, ప్రత్యక్ష దైవమని, అట్టి సూర్యభగవానునికి సంబంధించిన సర్వ విషయాలు క్రోడీకరించిన, సూర్య నమ స్కారములు చేసిన ధర్మాల రామమూర్తిగారు అభినందనీయులని, వాటిని వెలుగులోనికి తీసుకొనివచ్చి అందరి కీ గ్రంధరూపమున అందించిన వారి కుమారులు శ్రీ వెంకటేశ్వరరావు ఎంతో అభినందనీయులని, ప్రజలకు చాలా మేలు చేసినారని తెలిపిరి. మృదంగంలో ఇంగ్లీషులో గ్రంధము ఎంతో పరిశోధన చేసి ఇంతపెద్ద గ్రంధమును 20సం॥ల కృషిలో ప్రచురించిన ధర్మాల వెంకటేశ్వరరావు గార్కి డాక్టరేట్ తెలుగు విశ్వవిద్యాలయం వారు తప్పక ఇవ్వాలని V.C.గారిని సభా ముఖముగా కోరిరి. సూర్యుని చూడందే కమలం వికశించదు. అందు చేతనే కమలనాయుడకి సూర్యుడంటే చాలాభక్తి అని తెలిపిరి. తరువాత కొతాలలితా మనోహర్‌గారు సూర్యభగవానుని గురించి రామాయణ, భారత, భాగవతములలో సూర్యుని ఆరాధించుటచే జయముకలిగినదని చాలా విపులముగా ఉపన్యసించిరి. దర్మాల వెంకటేశ్వరరావుగారిని డాక్టర్ సి.నారాయణరెడ్డిగారు శాలువతో సన్మానించిరి. నాదభారతి సభ తరపున పి.శ్రీనివాసగోపాల్, శ్రీ వెంకటేశ్వరరావు దంపతులను దుశ్శాలువాలతో మెమొంటోతోను సన్మానించిరి. రావుగారి శిష్యులు ఇ.తాండవ కృష్ణ, ఎం.సోమయాజులు, జనార్ధన్, భరద్వాజ శ్రీరావు దంపతులను శ్రీ వేంకటేశ్వరస్వామి వారి రంగుల చిత్రపటము, శాలువాలతో ఘనంగా సన్మానించిరి. గోపాలన్ వందన సమర్పణ ముందు రావుగారు యధోచితముగా తనకు జరిగిన సన్మానముకు కృతజ్ఞత తెలిపిరి.

## గాయత్రి మహిళా సంగీత సన్మండలి

గుంటూరు ఆధ్వర్యంలో 14-2-2001న స్థానిక బ్రాడీపేట శ్రీనివాస కళ్యాణ మండపములో శ్రీమతి సరస్వతుల శారద (మ్యూజిక్ టీచర్, పెద్దాపురం) కచేరీ శ్రీమతి పి.మహాలక్ష్మి సౌజన్యంతో జరిగింది. మరివేరె దిక్కెవయ్య, కద్దనువారికి, ప్రక్కల నిలబడి ఇత్యాది కీర్తనలను శ్రావ్యంగా, సంప్రదాయ బద్ధంగా గానం చేసారు. శ్రీ ఆర్.వి.ప్రసాద్ వయొలిన్ పైనా, శ్రీఅవ్వారి విశ్వనాధం మృదంగంపైనా సహకరించారు. డా॥శ్రీమతి సూర్యకాంతం వందన సమర్పరణతో సభ జయప్రదమైనది.


## బహుముఖ ప్రజ్ఞాధురీణి శ్రీమతి నూలివెంకట లక్ష్మీదేవి రంగారామ్

భీమవరం వాస్తవ్యులగు వీరు ఎం.ఎ. (ఇంగ్లీషు) ఎం.ఎ. (సంస్కృతం) ఎం.ఎ.(తెలుగు) మరియు హిందీ ప్రవేశిక, వీణలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి డిప్లమా పొందారు. అనేక సాంస్కృతిక, సేవా కార్యక్రమాలతో వీరి భాగస్వామ్యం చెప్పకోతగ్గంత, కోఆపరేటివ్ వుద్యమంలోను వీరున్నారు. మునిసిపలు కౌన్సిలరు చేసారు. ఆర్యవైశ్య కార్యకలాపాలెన్నింటిలోనో వీరికి సన్నిహితత్వం వుంది.

శ్రీత్యాగరాజ జయంతి ఉత్సవకమిటి, గాంధీ కస్తూరిబా మహిళా సేవా సంఘం, అనేక విద్యాసంస్థలు, 'రసమాధురి' రైల్వేస్టేషన్ సలహాకమిటి, హిందూస్త్రీ పునర్వివాహ సహాయకసంఘం, నరసాపురం, భాగస్వామ్యం, మరియు ఉత్తమ బోధకురాలుగా గణుతికెక్కారు. 28-7-1948న వీరు తటవర్తిశ్యామల, కీ॥శే॥ తటవర్తి నర్సింహారావు (మాజీమున్సిపల్ ఛైర్మన్, భీమవరం)ల అల్లారు బిడ్డగా జన్మించారు. వీరి అత్తమామలు, నూలిరత్నావతి, నూలినరసింహమూర్తి గారలు (పెనుగొండ) భర్త శ్రీ నూలి రంగారామ్, ఎన్నో సేవా కార్యక్రమాలలో వీరు పాల్గొంలూ పరిగణన పొందుతున్నారు. వీరి కుమార్తెలు శ్రీమతి గ్రంధి షర్మిల,ఎం.ఎ., అల్లుడు రాము, M.Tech, కాకినాడ. రెండవకుమార్తె శ్రీమతి నాగవరపు రాధిక ఎం.ఎ, అల్లుడు శ్రీరాధాకృష్ణ గణపతి బి.కాం., రాజమండ్రి, కుమారుడు (ఒక్కరు) శ్రీనూలి నాగవెంకట నర్సింహమూర్తి (మూర్తిబాబు) బి.కాం., సేవా కార్యక్రమాలతో వుత్సాహంగా పాల్గొంటున్నారు.

## వెంకటలక్ష్మీదేవిగారి సంగీత విన్యాసాలు

తిరువయ్యూరు, తణుకు, సరిపల్లె, నరసాపురం, వుండి, మచిలీపట్నం, భీమవరం మున్నగుచోట్ల త్యాగరాజో త్సవాలలోను, మరియు



భీమవరం, నరసాపురంలలోను భీమవరం దేవా లయాల ఉత్సవాలలో బృందగానాలు, మరియు వీణా, వేణువాదనా కార్యక్రమాలు అమలాపురం, భీమవరం, ద్వారకాతిరుమల మున్నగు చోట్ల చేసారు. టి.టి.డి.వారి ధర్మప్రచార పరిషత్ కార్యక్రమాలలోను వీరు పాల్గొంటున్నారు.

వీరి సంగీత గురువులు శ్రీ ఉప్పలపాటి సూర్యనారాయణ, వీణలో శ్రీ వలవల రామారావు, శ్రీమతి టి.కృష్ణకుమారి, కుమారి టి.శేషుతల్లి అనేక రంగాలలో సేవచేస్తున్న కళారాధకురాలు శ్రీమతి వెంకటలక్ష్మి దేవిని, వారి కన్నివిధముల సహకరిస్తున్న వారి భర్తగారు రంగారామ్‌గారిని, గానకళ యాజమాన్యం హృదయపూర్వకంగా అభినందిస్తున్నది. -సంపాదకుడు.

వీరి విలాసం : 23-1-14 సర్రాజువారివీధి, భీమవరం-534201. ప.గో.జిల్లా. ఫోన్. 08816 - 33013, 34013.

## విజ్ఞాన సమితి, హైదరాబాదు

కీ॥శే॥వేమూరి ముక్తేశ్వరరావుగారు 1977లో విజ్ఞాన సమితిని స్థాపించారు. ఆనందనగరు, వెంకటరమణ కాలనీ, పద్మావతి నగరులలోని సంగీత సాహిత్యాభిమానులను సభ్యులుగా చేర్చి వేదవేదాంత సంగీత సాహిత్య సభలను నిర్వహించారు. అవికాక ప్రత్యేకంగా ప్రతి సంవత్సరం పుష్యబహుళ పంచమినుండి శ్రీత్యాగబ్రహ్మ అరాధనోత్సవములు కూడా నిర్వహించేవారు వారి తదనంతరం కూడా అదే స్ఫూర్తితో ఈ కార్యక్రమాలు నిర్వహించుచు విజ్ఞాన సమితిని ముందుకు నడిపించుచు 24వ సంవత్సరంలోకి ప్రవేశించారు.

ఈ సంవత్సరం శ్రీత్యాగబ్రహ్మ 154వ ఆరాధనోత్సవములు జనవరి 14నుండి 18వరకు యథావిధిగా వేదోక్తముగా వైదిక సంప్రదాయానుసారంగా ఆనందనగరు కమ్యూనిటి హాలులో నిర్వహింపబడ్డాయి. ముందుగా జనవరి 7వతేదీ నాడు జొన్నలగడ్డ ఈశ్వరప్రసాదుగారు 'ఉంఛవృత్తి' కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 9.00గం॥నుండి మధ్యాహ్నం 2.00గం॥వరకు కాలనీలలో త్యాగరాజ స్వామి కృతులు గానంచేస్తూ అనేక మంది సంగీతజ్ఞులు సంగీత ప్రియులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జనవరి 14నుండి 18వరకు ఐదురోజులు మధ్యాహ్నపూట 2.30గ॥ల నుండి 5.30గం॥ వరకు మహిళా మండలి వారు సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో సుమారు 150మంది ఔత్సాహికులు, విద్యాంసులు శ్రీత్యాగరాజకృతులు గానంచేసారు. ఈ కార్యక్రమాలను శ్రీమతి యన్.సి.దేవీకృష్ణ నిర్వహించారు.

జనవరి 14పుష్యబహుళ పంచమి రోజున ఉదయం పంచరత్న కీర్తనల గానం జరిగింది. ఇందులో శ్రీయుతులు నేతి శ్రీరామశర్మ, హైదరాబాదు సోదరులు, శ్రీమతులు మాలతీ పద్మనాభరావు, శేషులత, నీత, ఉమాదేవి, అరుణ, పద్మ, భారతి, సుందరి జానకీరామన్ మొదలగు వారు పాల్గొన్నారు. శ్రీయుతులు కాపా శ్రీనివాసరావు రాఘవేంద్రప్రసాద్, బాలసుబ్రహ్మణ్యం, అరుణ కుమార్ వాద్యసహకారం చేసారు.

సాయంత్రం వెంకటేశ్వర నాద బృందంవారు నాదస్వర కచేరీ చేసారు. తరువాత పి.వి.యస్.శేషయ్య శాస్త్రిగారు (విజయనగరం సంగీత కళాశాల ప్రిన్సిపాల్) గాత్ర కచేరీ జరిగింది. కాంభోజి, నాగస్వరావళి, మొన్నగు రాగాలలో త్యాగరాజస్వామి కృతులు గానంచేసి శ్రోతలను అలరించారు. 15న శ్రీమతి యన్.ఉమాదేవి (తెలుగు విశ్వవిద్యాలయం) గాత్ర కచేరీలో దేవగాంధారి, తోడి మున్నగు రాగాలలో కృతులు పాడి కచేరీ పూర్తి చేసారు. తరువాత శ్రీమతి బి.సరస్వతి, కృష్ణవేణి సోదరీమణులు (విజయవాడ) గాత్ర కచేరీ చేసారు. శృతి రంజని, కాంభోజి, మున్నగు రాగాలతో ప్రశిద్ధములైన త్యాగరాజ కృతులు గానం చేసారు.

16న శ్రీమతి బండిశ్యామల వీణకచేరీ జరిగింది. వాచామగోచర, చక్కనిరాజమార్గము, మున్నగు కృతులు మధురంగా వినిపించారు. వీరిసోదరి శ్రీమతి సుబ్బలక్ష్మి వీణ మీద సహకరించారు. తరువాత శ్రీ డి.వి.మోహనకృష్ణ గాత్ర కచేరీలో దుర్మార్గ చరాధములను, క్షీరసాగరశయన మున్నగు కృతులు భావ పూరితంగా గానం చేసారు. 17న శ్రీమతి టి.చంద్రభాను. (నేతి శ్రీరామశర్మగారి శిష్యురాలు) గాత్రకచేరీ జరిగింది. రాగసుధారస, రామానీవాదుకొందువో మున్నగు కృతులను శ్రావ్యంగా వినిపించారు. తరువాత శ్రీమోదుమూడి సుధాకర్ (విజయవాడ) గాత్రకచేరీలో ఏదారి సంచరింతురా, ఏరాముని నమ్మితినో, ఎంతముద్దో, మున్నగు కృతులు గానంచేసి కచేరీ రక్తికట్టించారు.

భావంతో తత్కళాభివృద్ధికి అనేక మార్గాంతరాల ద్వారా దేశ విదేశాల్లో కృషి చేస్తున్నారంటే ఎవరికైనా ఆశ్చర్యం కలుగకమానదు. అది ఆమె శిక్షణలో ఉన్న విలక్షణత, ప్రత్యేకతలని చెప్పక తప్పదు.

ప్రాచీన వేదా ధ్యయన పద్ధతి స్ఫూర్తితో విద్యార్థులను గంటల తరబడి తన ఇంట్లోనే ఉంచి, వారికి కావలసిన సదుపాయాలను అందజేసి వారిచే సాధన చేయించడం, ఏదోపాఠశాలగా కాక గృహవాతావరణాన్నీ కల్పించి ఆత్మీయతను పంచడంలో ఆమెకామే సాటి అని ఏ శిష్యులను కదిలించినా చెబుతారు. కుటుంబ పరిస్థితుల దృష్ట్యా చాలా చిన్నవయసులోనే సంగీత అధ్యాపనను వృత్తిగా స్వీకరించినా అదృష్టవశాత్తూ ఆమె ప్రవృత్తి కూడా సంగీతమే కావడం వల్ల అధ్యాపకత్వంలో అసాధారణమైన నేర్పు ఏ 'అధ్యాపక శిక్షణ' యోగ్యతాపత్రాల అవసరం లేకుండానే ఆమె స్వంతమైంది. ఆమెకి అజన్మసిద్ధమైన నేర్పు, నిజాయితీలు అచిర కాలంలోనే ఆమెకి 'మంచిగురువు' అన్న కీర్తి ప్రతిష్ఠల నార్జించి పెట్టేయి. ప్రారంభంలో ఓ పదేళ్లపాటు విద్యార్థుల ఇండ్లకు వెళ్లి పాఠాలు చెప్పిన తర్వాత ఆమెలో అంతర్మధనం ఆరంభమైంది. ఇలా ఒక్కొకరికే విద్యాబోధన చేయడంలో వృధా అవుతున్న విలువైన కాలం, విద్యార్థి సంపాదిస్తున్న స్థాయి బేరీజు వేసికొంటే నిరాశా నిస్పృహలే ఫలితమైనాయి. ఇక ఇది పద్ధతికాదని తమ ఇంట్లోనే సంగీత తరగతులు నిర్వహించడానికి నిశ్చయించుకొన్నారు. వైయక్తికంగా కాక సామూహికంగా బోధన జరపడంలో విద్యార్థికి లభించే లాభాల గూర్చి తల్లిదండ్రులకు వివరించేరు. ముఖ్యంగా సామూహిక శిక్షణలో విద్యార్థులందరికీ శ్రుతిలయల మీద స్వాతంత్ర్యం, అధికారం సంప్రాప్తిస్తాయనీ, కళాకారులుగా రూపొందడం త్వరిత గతిన సాధ్యమౌతుందనీ, అంతేగాక "స్పర్థయావర్థతేవిద్యా" అనే ఆర్యోక్తి ననుసరించి అందరూ పురోగతిని సాధించడానికిది అవకాశాన్ని కలుగజేస్తుందనీ వారికి నచ్చజెప్పారు. తమపిల్లల్ని అంతవరకూ గుమ్మంకదలవలసిన అవసరంలేకుండా సంగీతం నేర్చుకొన్నవారిని, బయటకు పంపాలంటే మొదట్లో చాలామంది మొగ్గు చూపలేదు. ఒక్కసారిగా సగానికి సగంపైగా ఆదాయం తగ్గిపోయినా చలించక, ఆర్థికమైన ఆటపోటుల్ని తట్టుకొని దృఢనిశ్చయంతో తనబోధనా విధానం నచ్చినవారు తన వద్దకే వస్తారనే విశ్వాసంతో వచ్చిన వారిలో విద్యా ప్రమాణాలను పెంచడానికి ప్రయత్నించేరు. అంతవరకు బాలికలకు 'పెళ్ళి సంగీతం' అనే భావనను చెరిపివేసి అకళలో 'స్థాయి' నందుకోవాలనే 'మోటివేషన్' కలిగించడానికి ఆమె ఆద్యురాలని చెప్పడంలో అతిశయోక్తిలేదు.

అఖండమైన ఆత్మవిశ్వాసంతో సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ వంటి వివిధ స్థాయిల్లో ఉన్న విద్యార్థులను కలిపి గంటల తరబడి 'త్రిస్థాయి సాధన' చేయిస్తూ, వారితో కలిసి తనూ చేస్తూ 'మొనోటనీ' సాధకుల్లో కలుగకుండా విద్యార్థులను ఉత్తేజితుల్ని చేయడం ఆమె శిక్షణలోనున్న మఱొక విశిష్టత. క్రిందస్థాయి వారి పాఠం అయిపోయినా, వారిని ఇళ్లకు పంపివేయకుండా సీనియర్ విద్యార్థుల పాఠాల్ని వినమని చెప్పడం వలన అవగాహనా శక్తిని విద్యార్థిలో పెంపొందింప జేయడం మరొక 'టెక్నిక్' అయితే సంగీత పోటీలకు విద్యార్థుల్ని ప్రోత్సహించి, ప్రతి చిన్న పోటీకి ఎంత తక్కువ స్థాయిలో ఉన్న విద్యార్థి చేతనైనా 'సీన్నియర్'గా తన కళ్లఎదుటే సాధన చేయించి ఏదో ఒక బహుమానం కైవసం చేసికొనే స్థాయికి పెంచడం వల్ల చిన్నతనంలోనే విద్యార్థికి ఒక ఆత్మ విశ్వాసాన్ని కలిగించి ఎన్ని అవాంతరాలు వచ్చినా, సంగీతం మానివేయవలసిన వచ్చినా కూడా సాధనమానరాదనే సత్సంకల్పాన్ని ప్రోదిచేసేవారు అందుకే - కారణాంతరాల వల్ల నంగీత అధ్యయనం మానివేసిన ఆమె విద్యార్థుల ఇండ్లలో కూడా వారి స్వంత వీణలను ఈనాటికీ చూడగలం. అలాగే సీనియర్ విద్యార్థుల చేత సబ్‌జూనియర్స్‌కి అప్పుడప్పుడు సాధన చేయించడం మరొక ప్రత్యేకత. పూర్వకాలు గురుకులాల్లో ఈ పద్ధతిని 'చింతన' అని పేరుతో వ్యవహరించేవారు. ఈ 'చింతన' పద్ధతివల్ల - అంటే గురువు చెప్పిన పాఠాన్నే ఒక సీనియర్ విద్యార్థి జూనియర్ విద్యార్థిని తిరిగి సాదన చేయించడం, ద్వారా ఇద్దరికీ ఎంతోమేలు కలుగుతుంది. జూనియర్ విద్యార్థి పాఠాన్ని మరోసారి 'మననం' చేసికోవడం జరిగితే సీనియర్ విద్యార్థిని తను తెలిసికొన్న విషయాన్ని మరొకరికి సంక్రమింపజేసే 'సులువు' తెలుస్తుంది. కాలాంతరంలో వారు చక్కని అధ్యాపకులుగా రూపొందడానికి ఈ పద్ధతి దోహదం చేస్తుంది.

ఆమె శిక్షణలో తయారౌతున్న శిష్యుల ప్రతిభ చూసి అనతికాలంలోనే విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. చిన్న చిన్న అవకాశాన్ని కల్పించి 'వీ;ణాయుగళం', 'వీణాత్రయం' 'వీణా పంచకం', 'వీణా సప్తకం', 'వీణానవకం', 'వీణా పంచదశి', 'వీణా షోడశి,' 'అష్టాదశవీణా ఝరి' వంటి కార్యక్రమాల్లో తాను పాల్గొనక కేవలం తన శిష్యులకే శిక్షణ నిచ్చి దిగ్విజయంగా నిర్వహించిరసజ్ఞుల ప్రశంసల నందేరు. వివిధ స్థాయిల్లో ఉన్న విద్యార్థులు సైతం ఒకే వేదికమీద ఒకే కార్యక్రమంలో పాల్గొనడం, పాల్గొని కార్యక్రమాన్ని రక్తికట్టించడం సామాన్యమైన విషయంకాదు. దీనివల్ల విద్యార్థుల్లో సైతం ఒక క్రమశిక్షణ, ఆత్మీయతలు పెంపొందేయి. మొన్నమొన్నటి వరకు ఆమె వద్ద నేర్చుకొన్న శిష్యులంతా ఆమెను 'అక్కొ' అని సంబోధించడమే దీనికి నిదర్శనం. ఆమెకంటే వయోధికులు సైతం ఆమె 'సంగీతం అక్కగారు' గానే ప్రసిద్ధురాలు కావడం ఒక మనోజ్ఞమైన సన్నివేశం. ఇకపైన పేర్కొన్న వీణా కార్యక్రమాల 'రిహార్సల్స్' వారింట్లోనే జరిపేవారు. ఆరోజుల్లో ఏదో శుభకార్యం జరుగుతున్న అనుభూతినే చూచేవారు కూడా పొందేవారు. సాధన చేసే విద్యార్థులు ఇళ్ళకు వెళ్ళివస్తే సమయం వృధా అవుతుందని సమయాన్ని బట్టి అల్పాహార, భోజనాదులు కూడా తమ ఇంట్లోనే ఏర్పాటు చేసి, రాత్రివేళల్లో ప్రొద్దుపోయే వరకు సాధన చేయవలసిన సందర్భాల్లో నిద్రావసతులు కూడ కల్పించి మరునాటి ఉదయమే వారిండ్లకు పంపే పద్ధతి విజయలక్ష్మిగారింట్లో తప్ప మరే అధ్యాపకుల ఇళ్ళలో సాధారణంగా చూడం.

రహదారికి చేరుస్తాం ఆరేళ్ళలో అక్కడి నుండి ఆ విద్యార్థి తగిన గురువుని వెతుక్కుని, గమ్యాన్ని ఎంచుకుని, కళాకారులుగా తయారుకావడానికి ప్రయత్నం చేయాలి. ఇంకొక ముఖ్య విషయం. సంగీత కళాశాలల్లో విద్వాంసులు తయారుకావడం లేదనే అభియోగం. ఆంధ్రదేశంలో 11సంగీత పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయి.. ఇందులో సుమారు 200మంది అధ్యాపకులున్నారు. అందులో నూరు మంది ఈ ప్రభుత్వ కళాశాలల్లో విద్యాభ్యాసం చేసిన వారేనని చెప్పడానికి నేను చాలా గర్విస్తున్నాను. ఇవాళ ఈ కళాశాలల్లో పనిచేస్తూన్న ఎంతో మంది అధ్యాపకులు దేశవిదేశాల్లో ప్రఖ్యాతి గాంచిన కళాకారాలు. అది సగర్వంగా మనవి చేస్తున్నారు. అని తమ ప్రసంగం ముగించారు.

అనంతరం రామదాన కీర్తన పోటీల విజేతలకు నగదు బహుమతులను ముఖ్య అతిథి అందజేశారు.

సీనియర్లు మొదటి బహుమతి - కుమారి మైలవరపు రాధిక-రూ. 3500/-, రెండవ బహుమతి - కుమారి మల్లాది వాసవి రూ.2500/-, మూడవ బహుమతి-కుమారి కె.రాజ్యలక్ష్మి, రూ.1500/- జూనియర్లు మొదటి బహుమతి బి.వి.యస్.యస్.సంతోష్‌కుమార్ 1200/-, రెండవ బహుమతి, జి.సాయిసింధు రూ.800/- మూడవబహుమతి బి.ఆర్.వి.యస్.పవన్‌కుమార్ రూ.500/- తరువాత కళాశాల తరపున వేదిక మీది అతిథులకు కళాశాల అధ్యాపకులు సత్కారంచేశారు. అనంతరం కళాశాల విద్యార్థుల సంగీత నృత్య కార్యక్రమాలు జరిగాయి వరుసగా.

1) శ్రీమతి హరిప్రియ శిష్యులు గాత్ర కచేరీ జరిగింది. మైథిలి, రమాసుందరి, సావిత్రి, స్వరాజ్యలక్ష్మి, సీతాదేవి, ఝాన్సీలక్ష్మి, నాగేశ్వరి, శకుంతల, కనకదుర్గ, మంజులత, పద్మశ్రీ, శ్రీమతి ఎ.శారద శిష్యులు వీణా వాదనం యం.వి.సువర్చల, పి.రాజరాజేశ్వరి, టి.సౌమ్య, యం.విష్ణుప్రియ హెచ్.బి.ఛవాన్ గారి శిష్యులు తబలా సోలో వాయించారు. యం.కె.ప్రేమ్‌కుమార్, కె.గోపీనాథ్, దారాశేషశాయి, కె.లక్ష్మీకాంత్, బి.సుబ్రహ్మణ్యంగారి శిష్యుల హిందుస్థానీ గాత్రం ఆర్.నాగరాజ్ పి.బి.శశికిరణ్, కె.సత్యానంద్, స్వర ఝుంకార్, పాండురంగముతాలిక్ గారి శిష్యులు ప్రదర్శించారు సితార్ సంజీవ్ పవార్ యం.శిల్ప పి.సుమలత్, యస్.నరేందర్, వయోలిన్, పేరి త్యాగరాజు, జానకీరమణ, శివకృష్ణస్వరూప్, భూమలింగం, టి.చిన్న, తబలా, రవికాంత్, మృదంగం రామచంద్రశర్మ, శ్రీమతి ఐ.చెల్లాయి శిష్యురాలు కుమారి కౌతా కృష్ణకుమారి కర్ణపేయంగా వీణా వాదనం చేశారు. వీరికి మృదంగం పైన శ్రీ జయకుమారాచార్య సహకరించారు. పి.రామచంద్రశర్మ గారి శిష్యుల లయ విన్యాసం కొనుగోలు; యం. బాలభాస్కర్, మృదంగం; యం. అభిలాష్, శ్రీమతి మంజులా శ్రీనివాస్ గారి శిష్యుల భరతనాట్య ప్రదర్శన జరిగింది. గాత్రం శ్రీమతి సుబ్బలక్ష్మి వయొలిన్ శారదా చలం మృదంగం జయకుమారాచార్య విద్యార్థులు ఇందిరా కుమారి, జ్యోత్స్న, లలిత, డి.ఉమ, నాగకపిల.

అనంతరం కళాశాల పరీక్షలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ శారదా కృష్ణాజీగారు బహుమతులు అందజేసి, వందన సమర్పణ గావించారు. మంగళంతో ఈ ఉత్సవాలు దిగ్విజయంగా ముగిసాయి.

## గానకళకు విరాళాలు

శ్రీ కొణికి సత్యనారాయణరావు (శ్రీరామగానసభ, హైదరాబాదు) రూ. 250/-లు మరియు సి.హెచ్. కిరణ్మయి (సికిందరాబాదు) రూ. 150/-లు అందజేసారు. వారికి కృతజ్ఞతలు. సంపాదకుడు

## వచ్చే నెలలో పాణిగారి స్వరంలో కృతులు

ఏప్రియల్ 2001 నుండి సంగీత కళానిధి, పద్మభూషణ్, డా॥ శ్రీపాద పినాకపాణిగారు స్వరపరచిన కృతులను వరుస క్రమంగా ప్రచురిస్తామని తెలియజేయడానికి సంతోషంగా ఉంది. -

## ధూళిపాళ వారికి ఎ గ్రేడు

సుప్రసిద్ధ హరికథా వతంసులు శ్రీ ధూళిపాళ శివరామకృష్ణ శర్మ భాగవతులవారికి (జంగమేశ్వరపురం) విజయవాడ ఆకాశవాణి కేంద్రం నుండి 'ఎ' గ్రేడు వచ్చింది. హరికథా శ్రోతలందరికీ ఆనందదాయకమైన సమాచారం ఇది. శర్మగారికి 'గానకళ' శుభాకాంక్షలు తెలుపుతోంది. సంపాదకుడు

**వంకాయల నరసింహంగారికి ప్రథమపుత్ర వియోగం**

సుప్రసిద్ధ మృదంగ విద్వాంసుడు వంకాయల నరసింహంగారి ప్రథమ పుత్రుడు లక్ష్మణస్వామి 17-3-2001 పరమపదించారు. నరసింహం గారికి, వారి కుటుంబ సభ్యులకు 'గానకళ' యాజమాన్యం సంతాపాన్ని తెలుపుతున్నది. సంపాదకుడు


## నేపాల్ రుద్రాక్షలు

మావద్ద రుద్రాక్షలు, సాలిగ్రామములు, పూజా శంఖములు, దక్షిణావృత శంఖములు మరియు సముద్రపు గవ్వలతో తయారైన గృహోపలంకార వస్తువులు కూడా లభించును.

దొరుకు చోటు : ప్రొ॥ కనుమూరి రవీంద్రనాథ్, డో.నెం. 30-1-27, రంగయ్యానాయుడువీధి, కాకినాడ - 533 001. ఫోన్ : 372806



4వ ఫారం - 8వ రూలు

### గానకళ డిక్లరేషను

ప్రదేశము : 30-1-29 రంగయ్యానాయుడు వీధి - కాకినాడ-1

అచ్చువేయువారు : శ్రీనివాసా ఆఫ్‌సెట్ ప్రింటర్సు - కాకినాడ-1


ప్రచురణకర్త - అధిపతి - సంపాదకుడు - మునుగంటి శ్రీరామమూర్తి

30-1-29, రంగయ్యానాయుడు వీధి - కాకినాడ-1

పై విషయములు యదార్థములు

కాకినాడ
1-3-2001

మునుగంటి శ్రీరామమూర్తి
ప్రచురణ కర్త సంపాదకుడు




వాగ్దేవీ సంగీత సభ సాలూరులో గానం చేస్తున్న శ్రీ ఎన్.వాకృతిరాజు, వయొలిన్ శ్రీ టి. విజయ భాస్కర్, మృదంగం శ్రీ బి.సాంబశివరావు.



భారతీయ కళాసమితి, హైదరాబాదులో గాత్ర కచేరీ చేసిన కుమారి బండి.వి. సుబ్బలక్ష్మి




లాస్యాలయ, సికందరాబా వారి త్యాగరాజోత్సవ సంరంభం. (విద్యార్థినీ విద్యార్థులు)



శ్రీరామ గానసభ, హైదరాబాదు వార్షికోత్సవాలలో బాలబాలికలచే త్యాగరాజ కీర్తనల గానం.



మాచర్లలో జరిగిన త్యాగరాజోత్సవాలలో పాల్గొన్న ఎడమ నుండి కుడికి సర్వశ్రీ శ్రీరామచంద్రమూర్తి, షేక్ చినలాలూసాహెబ్, మామిడాల నాగేశ్వరరావు, చింతలపాటి వెంకటేశ్వర శర్మ, పోలిశెట్టి వెంకట నారాయణ, ధూళిపాళ శ్రీనివాస్.



శ్రీమతి కూరెళ్ళ సీతామహలక్ష్మి అవార్డు (విశాఖపట్నం), (శాస్త్రీయ నాట్యంలో) అందుకున్న కుమారీలు ఎం. ప్రవీణ, (M.Sc.) ఎం. పవిత్ర (M.Sc.) సోదరీమణులు. (వీరు గానకళానిధి శ్రీమాన్ వింజమూరి వరదరాజయ్యంగారి మనుమరాండ్రు) శ్రీమతి ఎం. దేవకి (అడ్వకేటు) కుమార్తెలు



మృదంగ విశారదులు శ్రీ ధర్మాల రామమూర్తి 90వ జయంతి కార్యక్రమం హైదరాబాదు శ్రీ త్యాగరాయ గానసభ హాలులో జరిగిన సందర్భంగా పాల్గొన్న ప్రముఖులు. ఎడమనుండి కుడికి సర్వశ్రీ ఎం.కమల్‌నాయుడు, ఆచార్య ఎన్.గోపీ, డా॥ సి.నారాయణరెడ్డి, శ్రీమతి రాధా పద్మనాభన్, ధర్మాల వెంకటేశ్వరరావు, ధర్మాలవారి మృదంగ గ్రంథాన్ని ఈ సందర్భంగా సినారె ఆవిష్కరిస్తున్న దృశ్యం.



సికిందరాబాదులోని శ్రీ భక్త రామదాస ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల వారు నిర్వహించిన శ్రీ త్యాగరాజ, భాత్కండే ఉత్సవాల సందర్భంగా ప్రసంగిస్తున్న శ్రీ మాడుగుల నాగఫణిశర్మ ఇంక ఇతరులు



పరుచూరు త్యాగరాజోత్సవాలలో గానం చేసిన సంగీత సమ్రాట్ శ్రీ ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ, వయొలిన్ శ్రీమతి దుర్గాభవాని, శ్రీ కె. సద్గురు చరణ్ మృదంగం.



వైణిక విదుషి శ్రీమతి రామవరపు విజయలక్ష్మి గారికి, సంగీత స్రవంతి, కాకినాడవారు ఘన సన్మానం జరిపారు. శ్రీమతి ఎ. పుష్పా రాంమోహన్‌రావు సత్కరిస్తున్న దృశ్యం. ఈ చిత్రంలో శ్రీమతులు అడ్డాల లలితాదేవి, పెద్దాడ సూర్యకుమారి, డా॥ ఎస్.జగదీశ్వరి గలరు.

Edited, Published & Owned by
**MUNUGANTI SRIRAMAMURTY,**
Rangaiahnaidu Street,Kakinada - 533 001
(PHONE : 0884 - 373616)
*Book Printed at*
**SRINIVASA OFFSET PRINTERS**
KAKINADA - 533 001. Ph : 373196, 368259

To

Sri N.RAMANATHAN
New-35; Old 18, 4th Main Road
Raja Annamalaipuram,
CHENNAI-600 028.